శ్రీ తాళ్ళపాకవారి పదసాహిత్యము – సంపుటము 23

# శృంగార సంకీర్తనములు

(పెదతిరుమలాచార్య విరచితములు)

పరిష్కర్త :

డాక్టరు పి. టి. జగన్నాథరావు

తిరుపతి

తిరుమల-తిరుపతి దేవస్థానముల బోర్డు ఆఫ్ ట్రస్టీస్‌వారి తరపున

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారగు

శ్రీ పి. యస్. రాజగోపాలరాజు, B. A., B. L, గారిచే

ప్రకటింపబడినది.

తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రచురణ, తిరుపతి.

1976

సర్వహక్కులు
తిరుమల తిరుపతి దేవస్థానములవారివి

మొదటి ముద్రణ 1,000

తిరుమల-తిరుపతి దేవస్థానముల ముద్రాక్షరశాల
తిరుపతి

# మనవి

శ్రీ వేంకటేశ్వర పద పద్మారాధనలో తాళ్ళపాక వంశ సాహిత్యసుమ సమూహము నుండి, దేవస్థానము సమర్పించిన ఇరువది మూడవ పూజా కుసుమమిది.

పదకవితా పితామహుడు, రాశీభూత సారస్వత క్షీర సముద్రమైన పదునైదవ శతాబ్దకవి, శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల ఆనతి ననుసరించి, ఆయన కుమారుడు పెద తిరుమలాచార్యులవారు దినమున కొక్కటిగా సమర్పించిన సరసశృంగారగీతి కాసుమహారమీ సంపుటి. అన్నమయ్య యంతటి ప్రతిభ లేకున్నను, యావచ్ఛక్తి, పితృవాక్యపాలనము, అయన యంతటి భావోద్వేగము కల్గిన శ్రీ వేంకటేశ భక్తుడు శ్రీ తిరుమలాచార్యుల వారు.

ఇక ఈ పరిష్కరణ కార్యనిర్వాహకులు, డా॥ పి. టి. జగన్నాథరావు గారు వైద్యమే ప్రధాన వృత్తిగా గలిగియు తమకుగల దైవభక్తి, సాహిత్యాభిలాష తోడుగా 18, 21, సంపుటములను లోగడ పరిష్కరించిన వీరు సాహితీలోకమునకు చిరపరిచితులే. వీరి దీక్షకు, పరిశ్రమకు ఈ పీఠిక ఒక నిదర్శన మనవచ్చు.

ఈ తాళ్ళపాక సాహిత్యమును కృతులరూపమున నాట్యాకృతుల రూపమున భక్తిరసైకలోలురకు అందజేయవలెనని దేవస్థానము చేయు ప్రయత్నముల గూర్చి పునరుక్తి అక్కరలేదు. తన ప్రయత్నమునకు శ్రీ వేంకటేశపదారవిందమకరందమత్తులగు భక్త భృంగముల చేయూతదొరకినచో ఈ సారస్వత కల్పవల్లి కలకాలము మన మధ్య నిలిచి వర్ధిల్లు.

పి. యస్. రాజగోపాలరాజు,

ప్రకాశకులు

# పీఠిక

శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు తమ యవసానకాలమున తమ కుమారుఁడగు పెదతిరుమలాచార్యులను దిన మొక సంకీర్తన శ్రీ వేంకటేశ్వరాంకితముగా నుడువు మని యాదేశించిన మేరకు శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల నిర్యాణదినమగు శా. శ. ౧౪౨౪ అగు దుందుభినామ సంవత్సర ఫాల్గుణబహుళ ద్వాదశి మొదలుగా శ్రీ తాళ్ళపాక పెద తిరుమలాచార్యులవారు శ్రీ వేంకటేశ్వరున కంకితముగా రచించిన శృంగార సంకీర్తన లీ సంపుటమునందుఁ జేర్పఁబడినవి. ఈ కీర్తనలు 1 నుండి 100 వఱకు సంఖ్యగల రాగిరేకులపై వ్రాయఁబడి యున్నవి. అందు 51 నుండి 60 వరకు సంఖ్యగల పది రేకులు లేవు. మిగిలిన రేకుల నుండి కీర్తన లుద్ధరింపఁ బడినవి. ఈ గేయ రచనయందు శ్రీ తాళ్ళపాక పెదతిరుమలాచార్యులు తా మభ్యసించిన గ్రాంథిక భాషను లక్షణమును కట్టిపెట్టి, తమ తండ్రి శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులవారి యడుగు జాడలలో మెలఁగి, వ్యావహారిక భాషయందు తమతండ్రియొక్క రచనా పద్ధతినే యవలంబించెను.

శ్రీ పెదతిరుమలాచార్యులవారు, తాము పర్యటించిన స్థలములఁ గల పుణ్యక్షేత్రము లందలి మూర్తులు స్మృతి పథమునఁ దోఁప, నా మూర్తులను శ్రీ వేంకటేశ్వరునం దారోపించి కీర్తించిరి. కడపరాయఁడని (కీ. 5, 30, 44, 67, 294, 295, 296, 386), చేఁగలమట్టి చెన్నుఁడని (కీ. 12) విజయనగర కోనేటి వేంకటేశుఁడని (కీ. 33 343), శ్రీరంగ మందలి రంగనాథుఁడని (కీ. 101, 302), చిందనూరు కనకరాయఁడని (కీ. 126), మందెము రాయఁడని (కీ. 141, 154), పందరంగి విట్ఠలుఁడని (కీ. 288, 289), శ్రీకృష్ణుఁడని (కీ. 144, 206, 234, 251), చొక్కనాథుఁడని (కీ. 297), అహోబలపునృసింహుని ఓబుళేశయని (కీ. 395) తిరుపతి గోవిందరాజులని (కీ. 405), శ్రీ వేంకటేశ్వరుని కీర్తించిరి.

"నివ్వెఱఁగు లిఁక నేల నీవే నేనైన మీఁద" కీ 358
"నెలపై నీ కితవైతే నీవే నే నవుదువా" కీ 369
"తనువులే వేరుగాని తలఁపు లొక్కటేరా" కీ 379

గేయ రచనల యందుఁ గూడ నంత్యప్రాసను శ్రీ పెద తిరుమలాచార్యులీ క్రింది విధముగాఁ బ్రయోగించిరి.

పదియారువన్నెబొమ్మ పట్టపు వోలకేమమ్మ

* * * * *

అతనుఁ గన్నకొమ్మ హరి యెఱచేతి విమ్మ

* * * * *

ఋాపిఁ గల్పకపురెమ్మ యింటిలో దాఁచిన సొమ్మ కీ. 396

తురుమున రాలెడి పువ్వుల

తొంగేటి నెలవుల నవ్వుల

* * * * *

చెక్కుల చెమటల జారుల

చంద్రిక మోవుల తీరుల

* * * * *

రతులనే చొక్కిన మరపుల

రచనల సరసపు టూరుపుల కీ. 409

## కొన్ని విశేష పద ప్రయోగములు

1. ప్రథమా విభక్తి ప్రత్యయలోపము.

ప్రహ్లాదు కీ. 308

చందురు కీ. 523

### ఈ ప్రయోగములు సాధువులు

2. పదములందు వర్ణభేదము

అద్దమరేతిరి కీ. 144

చందురుఁడు   కీ. 147, 523

నిద్దిరించు   కీ. 374

(ఈ పదము నిద్దురించు అని యుండవలెను.

నిద్ర=నిద్దుర; నిద్రించు=నిద్దురించు.)

ముద్దిరించు   365

(ముద్ర=ముద్దర; ముద్రించు=ముద్దిరించు)

రాతిరి   కీ. 101

రేతిరి   144

రుకుమిణి   520

లకిమి   230

(గణపతినిఁ బ్రార్థించు వర్ణమునఁ గల 'అకుమికర' వంటి వీ ప్రయోగములు)

వరుషించు   488

(సంవత్సరపరముగ వరుషమను ప్రయోగమే కలదు. వర్ష= వరుష అయినది.)

సుక్కరారము   97, 526

సుక్కురారము   497

శుక్ర=చుక్క=సుక్క తేక సుక్కర అయి; శుక్రుఁడు=సుక్కురుఁడు అయి; వారములోని వకారము లోపించి వ్యావహారికమునఁ బ్రయోగము గల వీ పదములు.)

8. "మౌనాన" యను పదము మౌనమున నను నర్థమున కీ. 78 యందు సాధురూపమునఁ బ్రయోగించి, కీ. 357 యందు "మోనాన" యని ప్రయోగించుటవలన, లాక్షణికులు వ్యవహార భాషా రచనకుఁ బూనుకొన్న ప్రయత్నము విదిత మగుచున్నది. అన్నియెడల నీ కీర్తనలందు మోనాన యను బ్రయోగమే కలదు. (మోనప్ప అనుపేరు వ్యవహార మందున్నది)

ఇటులనే 'చెలులార' యని 502 వ కీర్తన యందుండి తదితర కీర్తనలందు చెలులాల యని గలదు.

4. "దేవులు" అను పదము దేవి, దేవేరి యను నర్థమునఁ బ్రయోగింపఁబడినది. కీ. 113

5. "ఏఁటికి" యను పదము ఏమిటికి యను నర్థమున సర్వత్ర ప్రయోగింపఁబడినది. కీ. 440, 441. గలిగితే యనుటకు బదులుగా గలితే ఉన్నదాన యనుటకు బదులుగా ఉందాన యనియు, గొనఁగా యనుటకు బదులుగా గొంగా యనియుఁ గల ప్రయోగములు వంటిదియై యుండవచ్చును.

6. వైతాళికుఁడు = మేలుకొలుపువాఁడు అను పదమునుండి మేలుకొలుపులను నర్థమున "వైతాళాలు" అని కీ. 161 యందు స్వతంత్ర ప్రయోగము కలదు.

7. పెలుచన = కోపము అను పదమునుండి కోపము గలది కోపన యనురీతిని, పెలుచన గలది పెలుచ అని గ్రహింపఁబడి "పెలుచవు" అను స్వతంత్ర ప్రయోగము కీ. 211 యందుఁ గలదు.

8. ఎకసక్కెము అనుటకు బదులు ఎగసక్కెము అని ప్రయోగింపఁబడి, 'గ' ప్రాస చెల్లించఁబడినది. కీ. 401.

9 కృష్ణుఁడు + యశోద = కృష్ణుఁ డెశోద యని కీ. 371 యందు దుష్సంధి ప్రయోగము కలదు. కాని వ్యవహారమున యశోద యను పదము ఎశోదయై యుండవలయును. వ్యావహారికభాషకుఁ బ్రాధాన్యము నీ ప్రయోగము వలన నొసఁగఁబడినట్లు గ్రహింపవలెను.

10. శ కారము వర్ణాంతర మను భావమున నీ క్రింది ప్రయోగములు గలవు.

| | | |
|---|---|---|
| అలులు | (అళులు) | కీ. 147, 511 |
| ఓబులేశ | (ఓబులేశ) | కీ. 395 |
| కాళిమ | (కాలిమ) | కీ. 501, 527 |
| కేలి | (కేళి) | కీ. 14 |
| జాళె | (జాలె) | కీ 334 |
| తాలము | (తాళము) | కీ. 388 |

ఇదే ప్రయోగము శ్రీ అన్నమాచార్యుల కీర్తనలలో సం. 18 కీ. 121, 215 లందుఁ గలదు. తత్సమపదము లన్నింటి యందును గొన్ని దేశ్యపదములందును ల ళ ఱ సమాన వర్ణ ములై రూపాంతరము నొందుచున్నవి. బహువచనమందు కలుగు ళ కారము మాత్రము భిన్నమై యలఘు వగుచున్నది. దీనికి రూపాంతరము లేదు. కాని బహువచనములందు ళ్ల ళ్ళ రెండును సాధువులును, రూపాంతరములు నగుచున్నవి.

11. ద్రావిడభాషా సంపర్కము గల పదములు గొన్ని ప్రయోగింపఁ బడినవి.

| | |
|---|---|
| తాయిమక్కళాలే | కీ. 303 |
| తిరుమాళాకు | కీ. 405 |
| నాంచారు | కీ. 315, 316 |
| చాత్తు | కీ. 320, 527, 528 |

12. ఈ క్రిందిఁ ప్రయోగములకు సరియైన యర్థములు తెలియలేదు.

| | |
|---|---|
| "సావివోయి వుమినాకీ చవుతమా యింక" | కీ. 44 |
| "ఉప్పరాలై అగ్గళ్ళు వురికిన దానవా" | కీ. 109 |
| "చింతకాయల కజ్జాయము" | కీ. 111 |
| (దీనియందు అభిప్రాయభేదము కలదు) | |
| "మద్దకా సిన్నెకా" | కీ. 438 |

## మాఱుమూల పదములు

| | | |
|---|---|---|
| అచ్ఛలము | కోపము | కీ. 48 |
| అణాకించు | అపహసించు | 218 |
| అద్దలించు | (అద్దించు) ఊహించు | 67 |
| అపలపించు | మఱుగువెట్టు | 167 |
| అప్పటి | (పునః ర్థకము) మఱల | 63.5 మొ॥ |
| అసిమి | గోణి సంచి | 284 |
| ఆఁక | అడ్డము | 417 |
| ఆనకము | మేఘము | 69 |
| ఆరు | రోమరాజి | 469 |
| ఆసారము | నిస్సారమైనది | 127 |
| ఈటి | (ఈటు) పట్టి | 15 |
| ఉద్దాలు | చెప్పులు | 344 |
| ఉపతాపము | కలఁత | 79 |
| ఉపారము | కానుక | 307 |
| ఉప్పరము | ఆకాశము | 109 |
| ఉఱుకు | దాటు | 109 |
| ఎగవు | గర్వము | 63 |
| ఏఁపు | బాధ | 53 |
| కమ్మరించు | (కమ్ముకొను) ఆచ్ఛాదించు | 291 |
| కవణము | దాణా (ఉలవ శనగ మొ॥) | 180 |
| కాఁచు | నాటు | 269 |
| కిల్లాకు | లేఖ | 541 |
| కుసిగుంపు | బాధ శ్రమము | 483 |
| కోలు | కొల్ల | 539 |

| | | |
|---|---|---|
| గల్లము | (గల్లా) చెక్కిలి | 48, 265 |
| గవులు | గవుకు ? | 127 |
| గిఱుపు | కన్నుత్రిప్పు | 159 |
| గోణాము | గోచీ | 532 |
| చట్టువము | పాత్ర | 316 |
| చాఁదు | రుద్దు | 14 |
| చూళికఁడు | నేపథ్య ప్రసంగము చేయువాఁడు | 415 |
| చెంగు | పేరగు | 67 |
| చేల | కొద్దిగా | 398 |
| చోఁపు | కలఁచు | 387 |
| జంగాళము | నిడువాటు | 398 |
| జునుఁగు | జుణుఁగు పెదమోము | 272 |
| జోటి | చెలి | 105 |
| తేలించు | జయించు | 191 |
| తొడుకు | దొంగలిండి | 416 |
| తొల | తొన | 75 |
| దాక | పాత్రము | 143 |
| దార | క్రమము | 176 |
| దువ్వటము | (దువ్వలువ) కోక | 120 |
| నవకము | సుకుమారము | 111 |
| నిక్కలి | నిజముగుకల | 64 |
| నీరాడు | కూరాటిలో పోయు వేడినీళ్ళు | 183 |
| నేటి | నిశ్చయము | 441 |
| పురుఁడు | సమానము | 9 |
| పెట్టులు | వెండియు : మఱల | 71 |
| పొర | కపటము | 65 |
| పోఁచి | మణికట్టుపైభాగము | 230 |

| | | | |
|---|---|---|---|
| బిందువు | దంతక్షత విశేషము | | 420 |
| బిమ్మటి | స్వవశముగాని బుద్ధిగలది | | 417 |
| బేరి | వ్యవహారము | | 404 |
| రెంటెము | ధోవతి | | 23 |
| రెమ్మ | దూయు | | 336 |
| వంద | స్వైరిణి | | 117 |
| వరగు | (వరవు) | దాసి | 64 |
| వావాలు | (పావాలు) | పాదుకలు | 480 |
| ఏటివోటు | వైరము | | 418 |
| వెడ్డు | వంచన | కపటము | 52 |
| వేలము | శిబిరము | | 148 |
| సవదరించు | వహించు | ధరించు | 20 |
| సవరని | చక్కని | | 4 |
| సాకిరి | సాక్షి | | 10, 77 |
| సావి (సవి) | సమయము | | 44 |

**ఈ పదములలోఁ గొన్ని కొందరకు వాడుకలో నుండవచ్చును.**

## క్రొత్తపదములు

| | |
|---|---|
| అరసత్తి | 367 |
| అవిలేసి | 291 |
| అనిపట్టి | 188 |
| అసోదము | 120, 132, 364 |
| ఉముకి | 156 |
| ఒణకె (ఓణి) | 471 |
| ఒట్టుబాగు | 209 |
| ఓరికొట్ల | 65 |
| కపురా | 135 |
| కిమ్ముల | 390 |
| కొదలు (కొదరు?) | 53 |
| కొనబు | 363, 537 |
| కోలుముందు | 111, 288 |
| గజరు | 138, 343 |
| గుద్దిరాన | 397 |
| గొరిబు | 394 |
| గోదిలు | 394 |
| గోర్చి | 536 |
| చవుతము | 44 |

| | |
|---|---|
| చంద్రిక | 409 |
| చేఁకట | 34 |
| జరము | 368 |
| తనాచారి | 415 |
| తాయిమక్కళారే | 303 |
| తిక్కు | 317 |
| తోవలు | 58 |
| దైలువారు | 240 |
| దోమటి | 194, 195, 215, 338. |
| నిదురు | 280 |
| పచ్చారు | 420 |
| పతివెట్టు | 80 |
| పరిజించి | 230 |
| పానిపట్టి | 372 |
| పీఁగుచు | 306 |
| మయికిములు | 263 |
| మేకులు | 19, 315 |
| రాఁగి | 38 |
| రాఁగిన | 306 |
| రాఁగు | 345, 369 |
| లక్కకపురు | 210 |
| వహామానము | 248 |
| వాగమై | 160 |
| వెంటాలవెల్లి | 207 |
| సూడుఁబాడు | 278 |
| సొదగిలు | 446 |


## లిపి రూపములు

| లిపిరూపము | సాధురూపము | కే. సంఖ్య |
|---|---|---|
| అందుకొని | అండగొని | 387 |
| అతివెతు | అతివతు | 398 |
| అదు | అఁదు | 315 |
| ఆయిత్తపదు | ఆయత్తపడు | 316 |
| ఆవభావము | హావభావము | 284 |
| ఉందాన | ఉన్నదాన | 425, 521 |
| ఎగసక్కెము | ఎకసక్కెము | 373 |
| ఎదుగా | ఎదుగుగా | 397 |
| ఎరపరికము | ఎఱపటికము | 103 |
| ఎఱఁగ | ఎఱుఁగ | 311 |

| లిపిరూపము | సాధురూపము | శి. సంఖ్య |
|---|---|---|
| ఏఁగు | ఏగు | 289 |
| కాఁగిలించు | కౌఁగిలించు | 305 |
| కుచ్చల | కుచ్చెల | 341 |
| కొాడు | కొనియాడు | 489 |
| గగ్గు త్తిక | డగ్గుత్తిక | 62 |
| గన | ఘన | 423 |
| గలితే | గలిగితే | 334 |
| గాఁటము | గాటము | 311, 522 |
| గొంగా | గొనఁగా | 369 |
| గొఠగు | గొఱుగు | 315 |
| గొర | కొఱ | 2 |
| చాటెఁడు | చేటెఁడు | 334 |
| చాదు | దాఁదు | 14 |
| చిడుముడి | చిడిముడి | 314 |
| చేఁగ | చేగ | 349 |
| చేఇ | చేయి | 2 |
| జగ (రంగు) | జిగి | 506 |
| జాళె | జాలె | 334 |
| తాబేళ | తాబేళ్ళ | 240 |
| తుమ్మిద | తుమ్మెద | 368 |
| తోఁటి | తోటి | 80 |
| దిబ | దిబ్బ | 240 |
| నాచారు | నాంచారు | 316 |
| నిచ్చన | నిచ్చెన | 388 |
| నిద్దిరించు | నిద్దురించు | 374 |
| నివ్వెరగు | నివ్వెఱఁగు | 331 |
| నెరువేరు | నెఱవేఱు | 249 |
| నెరుసు | నెంసు | 538 |
| పటికెంపు | పటికంపు | 316 |

| లిపిరూపము | సాధురూపము | కీ. సంఖ్య |
|---|---|---|
| పూఁప | పూప | 523 |
| పెదరికెము | పెద్దరికము | 361 |
| బదుకు | బ్రదుకు | 76 |
| బాయిటికి | బయటికి | 303 |
| బిగ్గె | బిగ్గ | 327 |
| బిమ్మిటి | బిమ్మటి | 417 |
| బోదిఁచు | బోధించు | 105 |
| మచ్చావతారు | మచ్ఛావతారు | 500 |
| మనికితాలు | మనికితపాటు | 106 |
| మరఁగు | మఱఁగు | 352 |
| మాఁటు | మాటు (ఉ) | 10, 20 |
| మోనము | మౌనము | 357 |
| యఁడ | ఎండ | 371 |
| యన్నఁదే | ఎన్నఁదే | 303 |
| యట్టిన | ఎట్టిన | 326 |
| యాల | ఏల | 71, 321 |
| రంటికి | రెంటికి | 464 |
| రాఁగ | ఱాఁగ | 336 |
| రాఁగి | రాగి | 315 |
| రుణము | ఋణము | 318 |
| రెంబి | రెమ్మ | 336 |
| రేఁడు | ఱేఁడు | 408 |
| వాఁత | వ్రాఁత | 354 |
| విరివోటు | విఱివోటు | 418 |
| వెల్లవిరి | వెల్లివిరి | 337, 502 |
| వెళ | వెళ్ళ | 380 |
| వ్రిక్ష | వృక్ష | 488 |
| (క్రిష్ణ, ద్రిష్టి, మొ॥) | | |
| శాద | సేద | 373 |

| లిపిరూపము | సాధురూపము | కీ. సంఖ్య |
|---|---|---|
| శాస | సేస | 365 |
| శింహ్వాల | సింహాల | 365 |
| సలిగె | సలిగ | 196 |
| సాపెన | శాపము | 420 |

ఈ పదములలోఁ గొన్ని నాఁటికాలపు వ్యవహార మందుండి యుండెనని తోఁచుచున్నది. ఉదా॥ అయిత్తము, కాఁగిలి, చిడుముడి, తుమ్మెద, మొ॥

1937 వ సంవత్సరమున ముద్రితమైన 3 వ సంపుటమున కొన్ని యన్నమాచార్యుల శృంగార సంకీర్తనలు మరికొన్ని పెదతిరుమలా చార్యుల శృంగార సంకీర్తనలును మిశ్రమముగాఁ బ్రకటితములైనవి. ఈ విషయమును 4, 5 సంపుటములలో నుపోద్ఘాతమున శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు, "ఆ ప్రకటనముకూడ కలగపులముగా నపక్రమ ముగా నివి యన్నమాచార్యుల రచనములు నివి పెదతిరుమలాచార్యుల రచనములు నని వేర్పాటు లేక యున్నది. ఉపక్రమమున మాత్ర మన్నియు నన్నమాచార్యుల రచనములే యగునట్టున్నది" అని వివ రించిరి. శ్రీ అన్నమాచార్యుల శృంగార కీర్తనల మొదటి 100 రేకుల లోని కీర్తనలలోను 3 వ సంపుటమునఁ గల వానిని వదలి మిగులు కీర్తనలను శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు 5 వ సంపుటమునఁ బ్రకటించిరి. 3 వ సంపుటమునఁ గల వానిని శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు పరిశోధించి 12 వ సంపుటమునఁ బ్రకటించిరి. ఇఁక శ్రీ పెదతిరుమలా చార్యుల శృంగార కీర్తనలు 3 వ సంపుటమున నన్నమాచార్యుల పేరనఁ గల వానిని, రాగిరేకులం దముద్రితములైన వానినిఁ జేర్చి యుద్ధరించి పరిశోధించి సక్రమముగా నీ సంపుటమునఁ జేర్చితిని. శ్రీ చినతిరుమలా చార్యుల యధ్యాత్మ శృంగార కీర్తనలన్నియు నశేషముగా 21 వ సంపు టమునను నీ 23 వ సంపుటమునను గలవు. ఇఁకపై శ్రీ అన్నమాచార్యుల

శృంగారకీర్తనలు సక్రమముగా ప్రకటితములు కాగలవు. 3 వ సంపుటమునందలి కీర్తనలు 12, 20 సంపుటములందుండుట వలన నిటుపై 3 వ సంపుటమును పునర్ముద్రింప నవసరములేదు.

## రాగిరేకులలిపి

శ్రీ అన్నమాచార్యులనాటి లిపిలో 'రాముడు' అను పదమును 'రాముదు' గాను, 'రాముఁడు' అను పదమును 'రాముండ్డు' గాను వ్రాయు ఆచారముండెడిది. మిగిలిన పద్ధతులన్నియు నాడును నేడును నొక్కటే యనవచ్చును. ఇక దాళ్ళపాక వారి గేయ రచనల రాగిరేకులపై గల, లిపిని గూర్చిన చర్చ మిగిలియున్నది. అది క్రీ. శ. 16 వ శతాబ్దారంభము విద్యానగర సామ్రాజ్యమున ఆంధ్ర కర్ణాటక భాషలు సమాన ప్రతిపత్తిగలిగి యుండినట్టి కాలము కన్నడ లిపియొక్క సామ్యము లీ రాగిరేకులందలి తెలుగు లిపిలో అవగతమగుచున్నవి. తెలుగు అక్షరము 'క' కు బదులుగా కన్నడ అక్షరము 'ಕ' సర్వత్ర వ్రాయబడియున్నది. ఊ యను స్వరసంజ్ఞ తెలుగులో 'ూ' అని యుండగా కన్నడసంజ్ఞ 'ೂ' సర్వత్ర కాన్పించుచున్నది. ఇత్వము ఈత్వము నొక్కసంజ్ఞచేతను, ఎత్వము ఏత్వము నొక్క సంజ్ఞచేతను ఒత్వము ఓత్వము నొక్కసంజ్ఞ చేతను ద్యోతకములగుచున్నవి. కన్నడ లిపిలో నీ స్వరములు గల దీర్ఘాక్షరములు ప్రత్యేకముగాలేవు. హ్రస్వ సంజ్ఞగల యక్షరమునకు ప్రక్కన ೨ యను దీర్ఘసంకేతమును చేర్చుదురు. హ్రస్వ సంజ్ఞల నుంచి, దీర్ఘసంకేతమును వదలివేసినందున హ్రస్వ దీర్ఘముల వ్యత్యస్తముకలిగినది. రాగిరేకులపై కీర్తనలను చెక్కినవారు తెలుగు నేర్చిన కన్నడీయులనక తప్పదు.

కొన్నిచోట్ల దయ్యము, సింహ్వాసనము, నింన్ను మొదలగు లిపిదోషములున్నవి. సి, సీ, సె, సే అను అక్షరములు సర్వత్ర శి. శీ, శె, శే, అని యున్నవి. సు సూ సొ సో లు యథా తథముగ నున్నను, మెలశుండగా, అలశుండగా, మొదలగు కొన్నిచోట్ల శకారమేయున్నది.

రేఫఱకారముల వ్యత్యస్తము విరివిగా నున్నది ఒక్క చరణ మందే ఎఱుఁగు, ఎరుగు, ఎఱుగు అను రూపము లున్నవి. ఇందువలననే శ్రీ తాళ్ళపాక పెద్ద తిరుమలాచార్యులు 'రేఫఱకారములు' అను చిన్ని గ్రంథమును రచించిరి. ప కారము వ కారముగ కొన్నిచోట్ల కాన్పించు చున్నది. ఉదాహరణమునకు 18 వ సంపుటమున

| | | |
|---|---|---|
| సతిని చేయివట్టి | కీ. 2 | పంక్తి 9 |
| కడఁబొద్దు వోదా | 12 | 2 |
| నీమీఁది భ్రమవట్టె | 13 | 6 |
| ఎదుఁదువోయీని | 15 | 4 |
| చేయివట్టి నిలిపితే | 26 | 7 |
| తలఁబాలువోసె | 38 | 12 |
| గదె వెట్టితి | 40 | 8 |

మొదలుగా వకారము లున్నవి.

లేనిచోట్ల అర్ధానుస్వారములున్నవి. అకు, గాటము, బేగ, తేట, నాటకము, నాటు, మాట, మూతి, మెటి రాగ, రాపు, వాకము వాటము మొదలగు వానియందు తరుచు అర్ధబిందువు కన్పించుచున్నది.

జగ-జెగ, జడ్డ-జెడ్డ, నట్టు-నెట్టు, దంచన-దెంచనము, నమలి-నెమలి, ప్రగడ-ప్రెగడ, మయి-మెయి, మొదలగు పదములందు మొదటి యక్షరమందే అ-ఎ లు వ్యత్యస్తములైనవి. ఇవి సాధురూపములుగా పరిగణింపబడినవి. తామర-తామెర, నిక్కము-నిక్కెము, నలిగ-నలిగె మొదలగు రూపములందు అ-ఎ లు పద మధ్యమందును, పదాంతమందును వ్యత్యస్తములైనవి, ఇవి అసాధురూపములు. శ్రీ అన్నమాచార్యుల కీర్తనలందిట్టి రూపములున్నవి, వీనిని వ్యావహారికము లందురు.

12 వ సంపుటమున పీఠిక యందు శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారు ఇట్లు వ్రాసియున్నారు. "ఆయన (అన్నమాచార్యులు)

రసావేశముతో పాడిన పాటలు విని వ్రాతకెక్కించినవారు, రేకుల పై చెక్కినప్పుడు చెప్పినవారు, చెక్కినవారును శబ్దస్వరూపములు సంధులు మొదలగు విషయములందు వారివారి వ్యుత్పత్తికని అభ్యాసమునకును తగినట్లు ఎన్నో మార్పులు చేసియుండక తప్పదు. అరసున్నల, బండి రాల ప్రయోగ విషయమున పద్ధతియు పట్టుదలయు రేకులు గీసిన వారి కున్నను వ్యుత్పన్నమైన నియమమున్నట్లు గానరాదు. రేఫఱకార నిర్ణ యమును ఎంతో శ్రద్ధతో చేసి విధించిన పెద్దతిరుమలాచార్యుల అధ్యక్షత క్రిందనే జరిగిన యీరేకుల లేఖనములో ఆరెంటి విషయమునంగాన వచ్చు అవ్యవస్థ వింతగా తోంపకపోదు. ని-రే, లలోని పాఠములు సా-రే, లలోను, వానిలోనివి పె-రే, లలోను కొంత కొంత సవరించి నట్లున్నవి. ఇట్టి స్థితిలో అన్నమాచార్యులనుగ్రహించిన శబ్దరూపముల యాథాతథ్యము నిర్ణయించుట అసాధ్యము."

శ్రీ అన్నమాచార్యులు ప్రయోగించిన వ్యావహారిక అపూర్వ పదములకు వ్యుత్పత్తిని వ్యాకరణము వలన సాధించుట కష్టసాధ్యము. పదసారూప్యము, (analogy) అర్థ సామీప్యము (Nearness in Meaning), ఊహాకల్పనము, (Speculation) ఉచ్చారణ సౌలభ్యము (Easiness of Pronunciation) మొదలగు వానిని ఆధారములుగా గొని అర్థమునుగాని పదసౌష్టవమునుగాని నిర్ణయింప దగియుండును. నిఘం టువుల వలన చాలినంత ప్రయోజనము కానరాదు. ఆకాలపు వ్యావ హారిక భాషయందు సాటి గ్రంథములునూ లేవు.

ఈ తాళ్ళపాకవారి గేయ రచనా పూర్వక భగవద్భాగవత కైంక ర్యమునకుం దోడ్పడు శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానముల ట్రస్టీలును ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును తదితర సహకారులును వందనీయులు.

తిరుపతి
1-3-64

ఇట్లు
పి. టి. జగన్నాథరావు

శ్రీరస్తు

శ్రీ వేంకటేశాయ నమః

# శ్రీ తాళ్ళపాక పెదతిరుమలాచార్యుల

# శృంగార సంకీర్తనలు

౨౩–వ సంపుటము

శాలివాహన శకవరుషంబులు ౧౪౨౪ అగు నేఁటి దుందుభి సంవత్సర ఫాల్గుణ బ॥ ౧౨ మొదలుగాను, తాళ్ళపాక అన్నమాచార్యులుంగారు తమ కొమారుఁడు తిరుమలాచార్యులను దినమొక్క సంకీర్తన శ్రీ వేంకటేశ్వరునకు అంకితము చేసి చెప్పుమనఁగాను, విన్నపము సేసిన సంకీర్తనలు.

1–వ రేకు సాళంగనాట

ఎటువంటి మోహమో యింతి నీపై నతనికి
తటుకన నురమున ధరియించె నిన్నును ॥ పల్లవి ॥

కామిని నీ [1]నడపులు గజగమనము లని
కామించి నీ పతి కరిఁ గాచెను
కోమలపు నీ పిరుఁదు చక్రభావ మని
నేమమై చక్రము చేత నిలిపినాఁ డతఁడు ॥ ఎటు ॥

నెలఁత నీ నిలయము నీరజ మనుచుఁ బ్రియ
మలరి జలజనాభుఁ డాయ నతఁడు
కలికి నీ గళము శంఖముఁ బోలునని తాఁ
దలఁచి పాంచజన్యధరుఁ డాయ నతఁడు ॥ ఎటు ॥

---

రేకునందలి పాఠమునకు 'రే.పా.' యను సంకేత మియ్యఁబడినది.

1. నడక = రా. నడపు, నడుపు: నడత.

నిరతి నలమేల్మంగ నీ కుచులు నటు పని
అరుదార నీలవర్ణుఁ డాయ నఁటఁడు
గిరికుచవని నిన్నుఁ గెంలి కౌఁగిటఁ గూడె
పరగ శ్రీ వేంకటపతి యాయ నఁటఁడు ॥ ఎటు ॥ 1

శంకరాభరణం

ఈపాటి కీపాటి యెంత సేసేవే
చేపట్టితే నది [1]గొఅసేయక మానేవా ॥ పల్లవి ॥

నగుతా నీ తురుము మిన్నక జారఁ దీసితేను
సగము చూపులఁ జూచి సాదించేవే
పగటున నిఁక నిన్నుఁ బట్టి పెనఁగేటి వేళ
బిగిని వీర రసాలు చిందక ఉందేవా ॥ ఈపా ॥

తప్పితారి నీ చన్నులు తగ నా [2]చేయి దాఁకితే
ముప్పిరి నాపై బొమ్మలు ముడి వెట్టేవే
పిప్పిగాఁ గౌఁగిటఁ బట్టి బిగియించే యట్టివేళ
చొప్పుల నీ మొన లెల్లాఁ జూపక వుందేవా ॥ ఈపా ॥

మనసు మర్మము సోఁక మంతనానఁ గూడితేను
వానరి పైకొని నాపై వాళ్లు లేసేవే
ఘన శ్రీ వేంకటేశుఁడ గన నేఁ గొసరేవేళ
తనిసి వుపరిసురతాన మించ కుందేవా ॥ ఈపా ॥ 2

సామంతం

ఇంత సేసె నని యాపె నేల దూరేవు
రంతు సేసి నిన్నుఁ గడు రవ్వసేయఁ జెల్లదాఁ ॥ పల్ల ॥

1. తే. పా. గొర 2. తే. పా. చేఇ

చెప్పిన నీమాట లెల్లా చెవి యొగ్గి వినఁబోతే
కప్పురపులప్పకైనాఁ గాఁక రేఁగుఁబో
దప్పిదేర నాపె చేతి [1]తామర విసరెఁ గాని
చెప్పరాని చేఁత లేమి నేసినానుఁ జెల్లదా ॥ ఇంత ॥

నెట్టనఁ బచ్చిమైయున్న నీ మేను సొఁగితేను
పెట్టిన వెన్నెలకైనా వుడుకెత్తుఁబో
పెట్టిన తనపాదపు పెండెమున వేసెఁ గాని
యట్టె తరవాతిపను లాపె నేయఁ జెల్లదా ॥ ఇంత ॥

కందువ నీ కౌఁగిటిగాలి మీఁదఁ బారితేను
అంది యాఁడు బొమ్మకైనా నాస పుట్టుఁబో
యిందుకే శ్రీవేంకటేశ యీపె నిన్నుఁ గూడెఁ గాని
యెందులకు నైనా యిట్టె యెలయించఁ జెల్లదా ॥ ఇంత ॥ 3

## శంకరాభరణం

నిప్పుల మీఁదటఁ దెచ్చి నీ శ్లైంత చల్లినాను
వొప్పుగా నంతటిలోనే వుడు కారునా ॥ పల్లవి ॥

మనసు నొచ్చినదాన మాటలాడు మంటేను
వనితరో నా కెట్టు వాకు వెళ్లీనే
యెనయక విరహాన యేఁచి యిప్పు డిట్టె వచ్చి
చన విచ్చి కూడితేనే చవు లౌనా రతులు ॥ నిప్పుల ॥

సవతులుగలదాన సారెకును నవ్వు మంటే
యివల నా కెటువలె యితవయ్యీనే
తివిరి కోపము రేఁచి తిరుగ బుజ్జగించితే
సవరనిదొరమైతే చల్ల నౌనా నామేను ॥ నిప్పుల ॥

---

1. తే. పా. తామెరె

వాసికి బదికేదాన వద్ది కిట్టె రమ్మంటే
యీసు దేరఁ దా రాక నే నెట్టు వచ్చేనే
ఆసల శ్రీ వేంకటేశుఁ డంతలోన నన్నుఁ గలసె
పోసరించి కూడితేనే పోవునా తమకము ॥ నిప్పుల ॥ 4

హిజ్జిజి

మానరాని మాయలు
కానీ యందు కేమి కలసీఁ గాని ॥ పల్లవి ॥

చాలురా నీ సన్నలు నా
కాలు దాఁకీఁ గదియకు
కాలమందె యిన్నిఁ గంటిమి నా
చేల విడువరా చెప్పీఁ గాని ॥ మాన ॥

వద్దురా చల్లువలపూ యింత
ముద్దు లేల పల్లు మోఁచీని
అద్దొ కాలు దొక్కే వప్పటి వాక
కొద్ది నుండరా కూడీఁ గాని ॥ మాన ॥

చెల్లురా నీచేఁతలు నా
వొళ్లి చెమ టంటీ నొరయకు
తొల్లి కడపలో దొరసితి నా
వుల్లపు శ్రీ వేంకటోత్తముఁడా ॥ మాన ॥ 5

2—వ రేకు శంకరాభరణం

తప్పక చెప్పరా వోరి దాఁచక నీవు
యెప్పుడు నీవద్దఁ గాక యెడసి వుండెనా ॥ పల్లవి ॥

సందెకాడ రమ్మనఁగా జాముపోయి వచ్చితివి
విందువలె నెవ్వతెకు వెచ్చమైతివో
అందుకు వగవ నే నాపె నంటిన కౌఁగిలి
యిందుఁ గలపే వంటా యింత లోఁగేను ॥ తప్పక ॥

పిలువనంపినచెలిఁ బెట్టు కూడితి విందాక
తలఁపు నీ కక్కడనే తమకించెనో
చలము నీతోఁ గాదు చవి దప్పినందుమీఁద
బలిమిఁ గలయఁబోతే పస లేవు పనులు ॥ తప్పక ॥

కప్పురమే యంపు మంటే గందవొడి యంపితివి
అప్పు డెక్కడికిఁ బరాకై వుండితివో
యిప్పుడు శ్రీ వేంకటేశ యిటు నన్నుఁ గూడితివి
నెప్పున నే కడమయినా నీకే నెలవూ ॥ తప్పక ॥ 6

## నాదరామక్రియ

ఇన్నిటా నేరుపరివి యి దెఱుఁగ వయితివి
విన్నవారెల్లా నవ్వేరు విడువ నీ మాటా ॥ పల్లవి ॥

దగ్గరి వచ్చినదే తప్పు నేసి నీవు నాతో
కగ్గి కాలు దాఁకె నంటా గడియించేవు
యెగ్గనక ఆడుకొనే విదొక పెద్దరికమా
సిగ్గువడ కిందరిలో చీచీ యీ మాటా ॥ ఇన్ని ॥

అట్టె నీతో మాటాడినదేక్షయపరాధముగాఁ జేసి
తిట్టితినంటా నానలు తెగి పెట్టేవు
గుట్టున నుండక నలుగురి సాకిరి వెట్టేవు
అట్టె అణఁచుకోవైతి వయ్యో యీమాట ॥ ఇన్ని ॥

నెమ్మది నవ్వినదే నెపము చేసినా
తమ్మ మీఁదఁ బడె నంటాఁ దమకించేవు
యిమ్ముల శ్రీ వేంకటేశ యిటు నన్నుఁ గూడితివి
యెమ్మెల పంతము లాడే వేలరా యీ మాటా ॥ ఇన్ని ॥ 7

ముఖారి

ఆయ నాయ నీద సరి యాఁక లేఁటికి నీ
వే యింతికి వలచిన యీడకే తెచ్చే నయ్యా ॥ పల్లవి ॥

చిత్తమొకవంకఁ బెట్టి చేరి నీవు నాకు వట్టి
బత్తు లెంత నేసినాను ఫల మేది
హత్తి నీకు నేనెంత ఆయములు ముట్టినాను
కత్తిఁ గోసి నట్టే కాక కరఁగీనా మనసు ॥ ఆయ ॥

చూపు లొకతెపైఁ బెట్టి సొరిది నాతోఁ బెదవి
పైపయిమాట లాడితే పస లేదు
మాపుదాఁకా ని న్నెంత మంచానకుఁ దీసినాను
కోపము వేసటే కాని కూటమి చాలదయ్యా ॥ ఆయ ॥

కాఁక లొకతెకుఁ జేసి కాయము నాపై వేసితే
మాఁకువలె నుండుఁ గాక మర్మ మంటీనా
యేఁకటతో శ్రీ వేంకటేశ నన్నుఁ గూడితివి
ఆఁకటిరతి వేళకు ఆపెనే నే నయ్యా ॥ ఆయ ॥ 8

భైరవి

ఏమైనాఁ జేతువు గాక యింత నేతురా
బూమిలోనివారి నన్నుఁ బురుఁడు వెట్టుదురా ॥ పల్లవి ॥

చిత్తము రాకుండితేను చేర రాకు మందు గాక
పొత్తులయాకె చేఁతలు పొగడింతురా
వొత్తి నాతోఁ గోపమైతే వూరక తిట్టుత గాక
మెత్తిన యాడో గందము మేనఁ బూయవలెనా ॥ ఏమైనా ॥

అంత వొల్లకుండితే నా ఆయాలు దాఁకింతు గాక
వింతసతిపొత్తునకు వేడుకఁ బిలుతురా
చెంతల నా కలిగితే నెలవు వెట్టుత గాక
పొంతవారి నాయెదుటె పోది సేయవలెనా ॥ ఏమైనా ॥

యీయకోలైతే నా యింటికి విచ్చేతు గాక
రాయడివారిండ్లకు రమ్మందురా
చాయల శ్రీ వేంకటేశ చన విచ్చి కూడితివి
మాయలు తొల్లిటి వెల్లా మరపింతురా ॥ ఏమైనా ॥ 9

## కేదారగౌళ

ఇన్నియును నాయెఁ బోయె యిందుకా నేను
వెన్నెలలో విరహపు వేదనకా నేను ॥ పల్లవి ॥

పిలువ వచ్చేవు నీ ప్రియురాండ్ల చేతి
వులివచ్చి మాట లోర్చి యుండనా నేను
పలుక వచ్చేవు నాతో పలుమారు నీ వాదే
చలివేఁడి సటలకు సాకిరా నేను ॥ ఇన్ని ॥

పట్టఁ జూచేవు బలిమి పడఁతులఁ బొంది పొంది
వెట్టయిన నీ మేని వేఁడికా నేను
చుట్టమవై దగ్గరేవు సొరిది నీ వొక మాటు
ముట్టిన దేవుళ్లలోని మూఁకకా నేను ॥ ఇన్ని ॥

నగవచ్చేవు నాతోను నాలినేసి వేగినంతా
వెగటు జాగరమున వీఁగనా నేను
నిగిడి శ్రీ వేంకటేశ నీవు నన్నుఁ గూడితివి
మొగము చూచి చూచి మొక్కనా నేను ॥ఇన్ని॥ 10

## పాడి

చెల్లఁబో నీ గుండె రాతఁ జేసిరా వోయి
యెల్లవారుఁ గన్నపని కిఁక నేఁటి కోయీ ॥పల్లవి॥

మాటలాడ వలదా మా యింటికి రాకుండినా
పోటి దారవై తేనే పొందు వోయెనా
కోటులాయ నీ చలము కొండలాయ నా చన్నులు
యేటి కిఁక నలుకలు యెందాఁకా నోయి ॥చెల్ల॥

చూడనైనా వలదా సుద్దులు చెప్పకుండినా
వాడలు దవ్వయితేనే వావి వోయెనా
నీడ నీమెయి చెమరించె నిక్క నామెయి పులకించె
యేడకేడకొ నీవాళ్లెందాఁకా నోయి ॥చెల్ల॥

మేలమాడ వలదా మెరమెచ్చునకునైనా
కాలు దొక్కనంతలోనె కళ దాఁకెనా
జాలువాగె మోవిఁదేనె సరి నీవు గూడఁగాను
యేల శ్రీ వేంకటపతి యెందాఁకా నోయి ॥చెల్ల॥ 11

3–వ రేకు సామంతం

సిగ్గుగల యాఁటదైతేఁ జేర వచ్చునా
వొగ్గి నేఁ గా నీతో నొక్కటైతిఁ గాకా ॥పల్లవి॥

వొంటి వేగించఁగా లేక వొద్దికి వచ్చితిఁ గాక
యింటికివచ్చిన మోహ మితవయ్యీనా
మంట దేర నీతోను మాటలూ నాదేఁ గాక
కంటకపు నీతో పొందు కానిదే కాదా ॥ సిగ్గు ॥

చిత్తము నిలుపలేక నెలవి నవ్వితిఁ గాక
బత్తి సేయ నీమీఁద పాపము గాదా
తత్తర మాపఁగలేక తప్పక చూచితిఁ గాక
హత్తి నీతో మొగమోట మారడి కాదా ॥ సిగ్గు ॥

పొందు మరిగితిఁ గాన పొత్తుకు వచ్చితిఁ గాక
చెంది వేగిరించ నీతోఁ జెల్లునా నాకు
కందువఁ గూడితివి దాఁగలమట్టి చెన్నుఁడవై
అందపు శ్రీ వేంకటేశ అరుదా నాకు ॥ సిగ్గు ॥ 12

## దేసాళం

ఏఁటికి నిన్నుఁ గొసరే మింకా నేల
ఆటల నీయిచ్చ రాజవై బదుకవయ్యా ॥ పల్లవి ॥

కన్నులనే నిన్ను నవ్వి కాఁకల వలపు చల్లి
చన్నుల నొరసి యాపె చలి వాపెను
కన్నచోట్లఁ దెగినగాలిపడగవై నీవు
పన్ని మా దీవెన నిట్టె బదుకవయ్యా ॥ ఏఁటికి ॥

ముద్దుటుంగరము చూపి మోవిమీఁద మాటలాడి
బద్దులు నిన్నాపె నేరుపరిఁ జేసెను
వుద్దండాన నీ విఁక వూరువాడే చెలమవై
తిద్దుబడి నిట్టే ఆరితేరి బదుకవయ్యా ॥ ఏఁటికి ॥

కందువ మర్మములంటి కౌఁగిటనే చిమ్మి రేఁచి
సందడినే నిన్ను నాపె జట్టిగొనెను
యిందె కూడితి శ్రీ వేంకటేశ యలమేల్మంగను
కందువాసి నద్దమవై కని బదుకవయ్యా ॥ఏఁటికి॥ 13

దేసాళం

ఎప్పుడు నీవోజ లిఁక యేల మానేవు
తప్పు లెంచ నీకు నిట్టే దయ్య మిచ్చెఁగా ॥పల్లవి॥

వెట్టి జాగరాలు నీతో వేగినంతాఁ జేసి చేసి
అట్టే పవ్వళించితే నపరాధమా
తిట్టేవు నీ వప్పటిని దీని కింత గర్వమని
బట్టబయలాడుకొని పాఁటఁ బోయఁగా ॥ఎప్పుడు॥

దవ్వుల నీతో నవ్వి తసిసి యిన్నిటా నాపె
అవ్వలిమోమైనదే యపరాధమా
రవ్వగాఁ బ i చాదేవు రాజసము చూపె నని
నెవ్వగలు గడియించ నీవు దేవరవుగా ॥ఎప్పుడు॥

కాయజ కేలిని నీకత వెల్లాఁ గని కని
ఆయములు గరఁగితే నపరాధమా
యీయెడ శ్రీ వేంకటేశ యింతి నిట్టే కూడితివి
చాయల మెచ్చులు మెచ్చ స్వామివే కావా ॥ఎప్పుడు॥ 14

వరాళి

చాలురా నీపొందులు సటలకు వచ్చెనా
జాలువారేఁగన్నీళ్లు చక్క నీవుఁ జూడరా ॥పల్లవి॥

నేను నీవుఁ గూచుండఁగా నిక్కి చూచి జగడించి
నీ నెలఁత యేమన్నా నీవంట గాదా
కానికాని వొట్లతో కదిసితి మిద్దరము
మోనాన నూరకుండితే మొత్తు మంట గాదా ॥ చాలురా ॥

హితవై సరసము నే నిటు నీతో నాడఁగా
సతి జంకించినది నీ [1]సలిగ గాదా
పతిగా సాకిరిమాట పలుకు మంటే నవ్వేవు
మతకానఁ బగ దీర్చేమాయ నీది గాదా ॥ చాలురా ॥

యెకసక్కేనకు నాపై యీటి చూపు చూడఁగాను
మొకమోటాన నుంటే నీ ముద్దులే కాదా
వెకలివై యిద్దరి శ్రీ వేంకటేశ కూడఁబట్టి
వాకటఁ గాఁగిలించితి వోడఁబాటు గాదా ॥ చాలురా ॥15

## ఆహిరి

అంతేపో మంచివాఁడ వౌదు వయ్యా
యింత నీ పంచెను బూతా లెఱుఁగవా అయ్యా ॥ పల్లవి ॥

చిత్తజకేలికి నిన్నుఁ జేవట్టి తీసిన తప్పు
కత్తిగోరు దాఁకె నంటా గడించవయ్యా
బత్తితోఁ బానుపుమీఁదఁ బవళింపించిన తప్పు
హత్తి నే దొబ్బితి నంటా నాడుకొనవయ్యా ॥ అంతే ॥

అంది పువ్వులు ముడిచి అంగము లంటిన తప్పు
ముందల వట్టితి నంటా మొరయవయ్యా
విందుగాఁ బొత్తునకు నే వేడుక రమ్మన్నతప్పు
చెంది నిన్ను నెంగిలి సేసితి ననుకోవయ్యా ॥ అంతే ॥

1. తే. పా.—సలిగె

బిగ్గెఁ గౌఁగిలించుకొని పెనఁగిన యాతప్పు
దిగ్గన నే గబ్బి నంటాఁ దిట్టవయ్యా
సిగ్గుదేరఁ గూడితివి శ్రీ వేంకటేశ్వర నిన్ను
యెగ్గా తప్పో యిందుకు నేమైనాఁ జేయవయ్యా ॥ అంతే ॥ 16

ఆహిరి

అంతే నీ వేమైనా నంటివి గాని
జంటయై మీరుండఁగాను సరిఁ జూడరాదుగా ॥ పల్లవి ॥

పోపో నీ వాపె నెంత పొడవు లెక్కించినాను
రాపుల నాపెకు మొక్కరాదుగా నాకు
కోపగించి నిన్ను నాపె గొణఁగి తిట్టె నంటా
యేపున నే వెఱవఁగ యింత పని లేదుగా ॥ అంతే ॥

అవులే నీతో నాకె అలిగివుండిన దంటా
రవళిప్రియాలు చెప్పరాదుగా నాకు
జవదాఁట కాపెపంపు సారె నీవు నేసే వంటా
యివల నే నందులకు నిచ్చగించఁ జాలఁ గా ॥ అంతే ॥

కాతరాన నాకె నీవు కదసి పెండ్లాడే వంటా
రాతిపెల్లా వేగించరాదుగా నాకు
యీతల శ్రీ వేంకటేశ యిటు నన్నుఁ గూడితివి
తోతో నిన్నిఁక నేను దొమ్మి సేయరాదుగా ॥ అంతే ॥ 17

4–వ రేకు శంకరాభరణం

అయినప్పు డయ్యీఁ గాని యిన్నిపనులును మీఁద
దయలేనివానితోడఁ దగవా నాకు ॥ పల్లవి ॥

రెప్ప లెత్తి చూచితేనే రేసులు వుట్టె నీతో
తప్పు లెంచి కొసరఁగ తగవా నాకు
చప్పని వలపుతోడ చవిగానివేళ నిన్ను
తప్పని బాస లడుగఁ దగవా నాకు ॥ అయిన ॥

భ్రమసి యెక్కడనో పరాకై వున్న నీపై
తమకించి చేయి చాఁచఁ దగవా నాకు
చెమటలమేనితోడ చిందువందయి రాఁగాను
తమల మడుగనైనఁ దగవా నాకు ॥ అయిన ॥

సారె సారె నీవు నాతో సమ్మతి నాన వెట్టఁగా
తారుకాణకుఁ బిలువఁ దగవా నాకు
కూరిమి శ్రీ వేంకటేశ కూడితివి నన్ను నిట్టె
దార దప్పఁ బెనఁగఁగఁ దగవా నాకు ॥ అయిన ॥ 18

బౌళి

మేలుగాని మేకులు నీ
వాలుఁజూపు లట్టె వంచేవు ॥ పల్లవి ॥

చెంది ని న్నాతఁడు చెనకఁగా నేమె
కందువ లంటక కసరేవు
యిందులోనే కొన్ని యెమ్మెలా, పీడె
మంది యిమ్మనఁగానే అలసేవు ॥ మేలు ॥

పేరుకొని నిన్నుఁ బిలువఁగా నవునే
కూరిమిఁ బలుకక కొంకేవు
నేరుచుకొంటివే నిట్టు పతి
గోర గీరితేనే గొణఁగేవు ॥ మేలు ॥

నిండుఁగౌఁగిటనే నించఁగా చనుఁ
గొండల నొత్తక గుని సేవు
అండనే శ్రీ వేంకటాధీశుఁడు గూడి
మెండుకొనఁగానే మించేవు ॥ మేలు ॥ 19

వరాళి

నెలఁతఁ బాసి వుండ లేను నిమిష మెందు నేఁడు నాకు
తలఁపులో నీవలెనే రతుల తరుణిఁ గలయు టెన్నఁడే ॥పల్లవి॥

ముదిత నాయెదుట నిలిచి మోసులువార నవ్వు నవ్వి
కదలుఁజూపులఁ జూచి నాకు కన్ను లార్చు టెన్నఁడే
వదలుఁబయ్యద సవదరించి వలపుతేట చవులు చూపి
కొదలు మాటల ముద్దు గునిసి కూరిమి గొసరు టెన్నఁడే ॥నెల॥

చెలియ సిగ్గున మోము వంచి చెక్కునఁ జేయి మాటు నేసి
పులసి పీడె మిచ్చి ఆకు మడిచి యిచ్చు టెన్నఁడే
పలుద చన్ను లురము మోఁపి వాసన యూర్పు చల్లిచల్లి
కలయ మోవితేనె లొసఁగు కంచము పొత్తు లెన్నఁడే ॥నెలఁత॥

యింతి నన్నుఁ జేరఁ బిలిచి యింటిలోని పరపు మీఁద
దొంతికళలు రేఁగ నంటి దొమ్మి సేయు టెన్నఁడే
వింత లేక యిపుడె శ్రీ వేఁకటేశ్వరుఁడనైన
పొంతనున్న నన్నుఁ గూడ పొద్దు దెలియు టెన్నఁడే ॥నెల॥20

పాడి

ఈపెతోడి సాటికి నీ వేల పెనఁగేవు నేఁడు
మోపుదాఁకా గాజు గాజే మాణికెము వేరే ॥ పల్లవి ॥

ఆఁటది గోపగించితే అంతా నంత వలపే
తేటలు మగవానిని తేలిపొయ్యేవే
మేటి కస్తూరి నూరితే మిక్కిలిఁ బరిమళించు
గాటానఁబువ్వులు పిసుకఁగఁ బసురయ్యేదే ॥ ఈపె ॥

అంగనలు దిట్టితేను ఆయములు గరఁగేవే
కంగి మగవానితిట్టు గాలిఁ బొయ్యేదే
బంగారు గరఁగితేను పైపై వన్నె యెక్కేదే
వంగుచు నిత్తడి కాఁక పన్నె దీసేదే ॥ ఈపె ॥

మగువ లలిగితేను మచ్చికల కెక్కేవే
మగవానియలుక కమ్మటి లోఁగేదే
జిగి నలమేల్మంగను శ్రీ వేంకటేశ కూడితి
తగినవెన్నెలయుఁ జందమామయు నొకటే ॥ ఈపె ॥ 21

ఆహిరి

అయ్యో మంచితగవరు లౌదురే మీరు
దయ్యమునైనా దూరఁ దగదా నాకు ॥ పల్లవి ॥

తలఁచినప్పుడు రాక తడసి వున్నందుకు
తలవంచుకొననైనాఁ దగదా నాకు
చలివాసి యాపెఁ దాను సంగడినున్నందుకు
తలుపుమాటునకుఁ బోఁ దగదా నాకు ॥ అయ్యో ॥

చిప్పిలి తానెక్కడో పెంజెమటతో నుండఁగాను
తప్పక చూడనైనాఁ దగదా నాకు
ముప్పిరిఁ గాఁగినచేత ముట్టి నన్ను రాఁగాను
తప్పించుకోనైనాను దగదా నాకు ॥ అయ్యో ॥

వుమ్మగిలికాని మాట లొండొకటి యాడఁగా
తమ్ములమ్ముమియ లేవఁ దగదా నాకు
కమ్మర శ్రీ వేంకటాద్రి ఘనుఁ డిట్టె నన్నుఁ గూడె
తమ్మిమోము విచ్చి నవ్వఁ దగదా నాకు ॥ అయ్యో ॥ 22

శంకరాభరణం

అంటుముట్టుకు నే నోప నంతే కాని
యింటింటఁ దనకే యివి యితవవుఁ గాని ॥ పల్లవి ॥

పుక్కిటితమ్ముల మటువో నుమిసి రమ్మనవే
యెక్కడిదో పీడెము నే నిచ్చేఁ గాని
అక్కడ నేడవో వుద్దాల టూడిచి రమ్మనవే
గక్కునఁ బాదాలు నేఁ గడిగేఁ గాని ॥ అంటు ॥

ఆవలఁ జెంగావిరెంటె మటు వెట్టి రమ్మనవే
యీవిగాఁ బచ్చడము నే నిచ్చేఁగాని
పూవులు తురుము లెల్లాఁ బో దులిపి రమ్మనవే
యీవలఁ గమ్మని జాజు లిచ్చేఁ గాని ॥ అంటు ॥

తోఁగుఁ జెమ టెక్కడిదో తుడుచుకో రమ్మనవే
కౌఁగిటఁ గమ్మర నేనే కమ్మించేఁ గాని
వీఁగక శ్రీ వేంకటాద్రివిభుఁ డిట్టె నన్నుఁ గూడె
పాఁగిన తమకమునఁ బదరకు మనవే ॥ అంటు ॥ 23

5—వ తేకు ముఖారి

ఆతని నన్ను నన్నట్టే యనరాదా
తోతో వలపక్షము దోసము గాదా ॥ పల్లవి ॥

ఉప్పటించి యాతఁడు నన్నొకటొకటె యాఁడగా
అప్పటి నన్నే కోపించే వవునే నీవు
రెప్పలచూపుల వాఁడే రేసులు పుట్టించఁగాను
చెప్పేవు నాకే బుద్ధి చెల్లునా నీకు ॥ అతని ॥

చలము సాదించి వాఁడే[1] చెంతకు వచ్చి యుండఁగా
తలవంచుకొమ్మనేవు తగునేనీవు
మలసి నవ్వులు నవ్వి మన సుడికించఁగాను
కలయు మనేవు నన్ను కటకటా నీవు ॥ అతని ॥

వింతవాసనలతోడ వీఁడె వద్దఁ గూచుండఁగా
యెంతయినా నలుగనీవు యేమే నీవు
పంతపు శ్రీవేంకటాద్రిపతి నన్నుఁ గూడఁగాను
కొంత వెఱఁ[2]గంద నీవు గొణఁగ నేలే నీకు ॥ అతని ॥ 24

సామంతం

ఏమి సేతు నాతనికే యెదవెట్టుకొనఁ బట్టె
నామేనివెద గాదు నన్ను నే నేమందునే ॥ పల్లవి ॥

కన్నీరు వెట్ట వెఱతు కాంతునిఁ బాసినందుకు
నన్నిటానాతని దూరే రందరు నంటా
చిన్నఁ[3]బోయి వుండఁ జాల చెలు లాకోపానఁబోయి
తిన్ననిమాటల వాదు దీశే రంటాను ॥ ఏమి ॥

నిట్టూర్పు నించ వెఱతు నేఁ డాతఁడు రా నందుకు
దట్టమైన వుసు రట్టె తాఁకె నంటా
వెట్టఁ బొరలఁగఁ జాల వేఁడె నా మే నాతఁడు
ముట్టి చూచితే కాఁక ముంచునో యంటాను ॥ ఏమి ॥

మొత్తానఁ బానుపుమీఁదమూలఁ బండఁగ వెఱతు
చిత్తమునొచ్చి పతికి సిగ్గౌనో యంటా
ఇత్తల శ్రీవేంకటేశుఁ డింత సేసి నన్నుఁ గూడె
కొత్తలు సేయ వెఱతు కొంకునో యంటాను ॥ ఏమి ॥ 25

---

1 రే. పా. చండకు 2 రే. పా. వెరగంద 3 రే. పా. బోష 4 రే. పా. నెందుకు

బౌళి

నిక్కము గల్లతోడ నిజ మోవ దన్నమాట
యిక్కడనే చెల్లఁబెట్టె నిఁక నేఁటికే ॥ పల్లవి ॥

తననోరే ఘనమే తగవరిఁ దానే
అనువుగా నన్ను మాటలాడ నీఁడే
అనక తొలుతే మీతో నాన లెన్నియైనాఁ బెట్టి
కినిసి నే నితనితో గెలువఁగఁ గలనా ॥ నిక్కము ॥

జగడగాఁడూఁ దానే సాకిరిమానిసీఁ దానే
పగటున నే నాతని [1] ప్రతివాదినా
మగువలాల మీవద్ద మంచి వాఁడై యున్నాఁడు
బిగిసి నే నితనితో పెనఁగఁ గలనా ॥ నిక్కము ॥

సేసినచేఁతాఁ దనదే చెల్లుబడీఁ దనదే
దోసము నా కోప మిఁక తుద కెక్కేనా
ఆసల శ్రీవేంకటేశుఁ డంకెల నన్నుఁ గూడె
వేసాల నితని వోజ విడిపించఁ గలనా ॥నిక్కము॥ 26

మంగళ కౌశిక

మొక్కే లేవయ్య నీ వేల ముసుఁగు వెట్టు కొంటివి
చిక్కించి యాపె నంటేను చింత గాదా నీకును ॥ పల్లవి ॥

యెంత కెంత చూడవో నే నెదురాడ వచ్చునా
జంతలైన నీ మోహపు సతుల తోడ
పంతాన వారు వరచే పాట్లనే పడే నీకు
సంతోసము సేయ నైతి చాలు నాదే నేరమీ ॥ మొక్కే ॥

అయ్యయ్యో పాపము గాక ఆదరించ వచ్చునా
గయ్యాళిని వ్రాడిగాలకాంతల నెందు
చెయ్యార నోరిచి వారిచేత మాటఁబడే నిన్ను
నెయ్యాన నవ్వించ నైతి నీ వలుగ వలదా ॥ మొక్కే ॥

---

1 రే. పా. పరి

చెల్లఁబో నీవు గూడఁగా చేరి దూర వచ్చునా
కల్లరులయిన నీ భోగపు టింతులా
మెల్లనే యా ముసుఁగు నామీఁదఁ వేసి కూడితివి
యెల్లగా శ్రీవేంకటేశ యిది యెఱుఁగనైతి ॥ మొక్కే ॥ 27

నాదరామ క్రియ

అయ్యో యింకా నేలే అన్నియుఁగాన వచ్చెను
నెయ్యములేనిచోట నేరుపులు గలవా ॥ పల్లవి ॥

వలపుగలుగుచోట వడిఁ గొసరుట గాక
చలము సాదించుచోట సరి గేఁటికే
పిలువనంపినచోట బిగియవచ్చుఁ గాక
వలసి నొల్లనిచోట వాసు లెంచ నేఁటికే ॥ అయ్యో ॥

యేకతమై వున్నచోట నేమన్నా నమరుఁ గాక
సాకిరివెట్టేటిచోట సాదించ నేలే
రాకపోకగలచోట రతి సమకూడుఁ గాక
కూకులు వత్తులు నైతే కూటములు గలవా ॥ అయ్యో ॥

మొగమోడేవానితోడ ముచ్చటాడవచ్చుఁ గాక
తెగనాడేవానితోటి తెరు వేఁటికే
అగపడి శ్రీవేంకటాధిపతి నన్నుఁ గూడె
తగులాయ సారె సారె తప్పు లెంచ నేఁటికే ॥ అయ్యో ॥ 28

సామంతం

పెనఁగకురే మీ రింత ప్రియునితోఁ బలుమారు
తనకు నిచ్చయినవేళ తలఁపు గలిగీని ॥ పల్లవి ॥

వలచి యలిగిన యలుక వడిఁ దేర్చవచ్చుఁ గాక
వొలసి నొల్లని యలుక లొకరి వశమా
మెలఁగి నిద్రించు విభుని మేలుకొలుపవచ్చుఁ గాక
తెలిసి వుండిన నిదుర తెగి లేపవశమా ॥ పెనఁగ ॥

చనవుగలిగినమాట చవిసేయవచ్చుఁ గాక
మనసు లెనయనిచోట మరుప వశమా
వినరే యాఁకటిపతికి విందు చెప్పవచ్చుఁ గాక
తనిసివుండినయపుడు తమ రేఁచ వశమా ॥పెనఁగ॥

పాయరాని చుట్టరికము పట్టి పెనఁగవచ్చుఁ గాక
కాయకపు వావులకుఁ గలయ వశమా
యీయెడల శ్రీవేంకటేశుఁ డిటు ననుఁ గూడె
చాయలనాతనివేలు జవకట్ట వశమా ॥పెనఁగ॥ 29

6 వ రేకు ముఖారి

కాంతునిఁ దప్పక చూచి కన్నులెల్లా యల్లినాయ
యెంతయినా మానదు కాఁక యిఁక నేమి సేతునే ॥పల్లవి॥

తా నిందాఁకా రానెందుకు దగ్గరి నే వాదు సేసి
వూని యంత దిట్టినాను పోదు గోపము
అనవెట్టి రమణునియంగము పచ్చిసేసినా
మానదు నా చల మిఁక మఱి యేమి సేతునే ॥కాంతుని॥

సారె బొంకినందుకు సంగడివా రెల్లాఁ జూడ
చేరి పాదానఁ జిమ్మినా చింత వాయదు
కూరిమి నాపతి నిట్టె కుచములఁ గుమ్మినాను
తీరదు నా[1] నెంజిలి దీని కేమి సేతునే ॥కాంతుని॥

ఆకడఁ దాఁ బరాకైనయందుకు నెగడవెట్టి
వాకిటఁ దన్ను నాఁగినా వగపు పోదు
కైకొని శ్రీవేంకటాద్రికడపరాయఁడు గూడె
వాకున నాడక మానవదె నేమి సేతునే ॥కాంతుని॥ 30

పాడి

ఆఁడువారు కడుఁ గొప్పు లవుట నీ వెఱుఁగవా
నేఁడు గొత్తలుగా బూమి నేర్చుక వచ్చేరా ॥పల్లవి॥

1 రే. పా. నెంజెరిలి.

వలచినయాఁడువారు వాదులాటకు వచ్చిన
చలము సాదించువాఁడు జాణఁడా వాఁడు
కలయ నీరాకతోడ కమ్మటి నీలిగి పోఁగా
పిలిచి మాటాడకున్న ప్రియుఁడా వాఁడు ॥ ఆఁడు ॥

చనవు గలుగువారు సణఁగులఁ దిట్టఁగాను
కనలి యెగ్గువట్టితే ఘనుఁడా వాఁడు
గునిసి సవతులపై కోపాన పతి నంటేను
విని నవ్వకుండేవాఁడు విభుఁడా వాఁడు ॥ ఆఁడు ॥

పాయరానియట్టివారు బలుములు చూపితేను
నాయాలఁ బెట్టెడివాఁడు నాథుఁడా వాఁడు
యీయెడ శ్రీవేంకటేశ యింతి నిట్టె కూడితివి
చాయకు రాకుండువాఁడు సరసుఁడా వాఁడు ॥ ఆఁడు ॥ 31

పాడి

మగువలాలా సందిమాట లేలే యింకా
తగిలేయట్టిమేలు తడవూ గాదే ॥ పల్లవి ॥

మనసు మనసుఁ గూడె మచ్చికయితేఁ జాలు
తనువుఁ దనువుఁ దానె తగుల మౌనె
చనవు విచ్చి తామే జాణ లైతేఁ జాలు
పానుఁగ నిండు మరుఁడు వూఁటకాఁపే ॥ మగువ ॥

పెలువూ నిలువూఁ దమకే ప్రియములైతేఁ జాలు
చలిమీ బలిమీ నట్టె సతము లౌనే
అలుకలేనికూట మమరి వుంటేఁ జాలు
తలిరువంటి వయసు తరవుకాఁడే ॥ మగువ ॥

అదనూఁ బదనూ నెఱిఁగి అండ నుంటేఁ జాలు
చదురుఁ బదురు నొక్క సమ్మ తౌనే
కదిసి కూడె శ్రీవేంకటవిభుఁడూఁ నన్ను
చెదరెకుండేయాస సేసపాలే ॥ మగువ ॥ 32

రామక్రియ

ఇతవు సేసినవారి కిది వాటా యమ్మలాల
కతలు చెప్పఁగఁ బోతే కాఁక రేఁగీ నితఁడు ॥ పల్లవి ॥

కడు దప్పిదేరఁగాను కప్పుర మియ్యఁగఁ బోతే
వుడికి తిట్టఁగవచ్చీనో యనుమ్మ వీఁడు
వడియుఁ జెమట తుడువఁగఁబోతే పయ్యెదను
తడిపాఁత మెడ గొంత తలమనీ నితఁడు ॥ ఇతవు ॥

కురులు చెదరినవి కూడఁ జెరుగఁగఁ బోతే
విరసాల విదలించివేసీనే వీఁడు
సరుగఁ గస్తూరిబొట్టు చక్క దిద్దఁ బోతేను
వురిసీ నందుకుఁ దో డుప్పని నితఁడు ॥ ఇతవు ॥

సిగ్గుతో విజనగరసింగారవనములోన
వెగ్గలించి కొనేటి శ్రీవేంకటేశుఁడు
నిగ్గుల నన్నుఁ గూడఁగా నిజాన మెచ్చఁగఁ బోతే
వొగ్గి మాటలబెల్లాల కొడిగట్టీ నితఁడు ॥ ఇతవు ॥ 33

ఆహిరి.

వద్దికి నేనిట్టే రావలె నంటాను
కొద్దిమీర యెమ్మెలకే కొలవాయ నితఁడు ॥ పల్లవి ॥

వొల్లనే వాకిట నన్ను వొరసుకొంటాఁబోయి
యిల్లు చొచ్చి పవళించీ నెంతచనవే
పల్లదానవాక్రపపుబరణి దీసి చెలుల
నెల్లాఁ బిలిచి పెట్టీ యెమ్మెలకే యితఁడు ॥ వద్దికి ॥

బెట్టి మాటలాడుమంటా పెంపుడు నా గోరవంకఁ
గొట్టఁ బోయీ బోఁదెకోలఁ గుచ్చితానను
అట్టె అదియునుఁ గాక ఆకు చుట్టీ యిచ్చేచెలి
వొట్టు వెట్టి పిలిచీని వూరకే తా నితఁడు ॥ వద్దికి ॥

కాఁకలు నిలుపలేక కడపమీఁదికివచ్చి
చేఁకట లెస్సాయు నంటాఁజేయివట్టీని
సోఁకఁగ శ్రీవేంకటేశుఁ జూచి నే నే కలసితి
మాఁకుపడి కమ్మటిని మంచమెక్కీ నితఁడు ॥ వద్దికి ॥ 34

నాదరామక్రియ

నీ వేమి సేతువే ని న్నింత సేసె నతఁడు
రావిఁ జూచెదో బొమ్మరాకాశిఁ జూతురో ॥ పల్లవి ॥

చెప్పకువే ని న్నాతఁడు చేరి పెద్దసేయఁగాను
వుప్పఁగప్పరము లాయు నో యమ్మా
ముప్పిరి నేమి చూచేవే ముందరిచెవులకంటే
గొప్పలై వెనకవచ్చే కొమ్ములు వాఁడాయనే ॥ నీవేమి ॥

నగకువే నీ కతఁడు నంటునఁ జన వియ్యఁగా
చిగురున కెక్కెఁ జాగ చెల్లు నమ్మా
తగుఁ దగ దన నేల దాని కేమి పైఁడితో
జగములో గురిగింజ సరిఁ దూఁగెఁ గదవే ॥ నీవేమి ॥

నిలువు రాజస మేలే ని న్నాతఁడు గూడఁగాను
కలి దచ్చ వెన్నాయఁ గదవమ్మా
యెలమి శ్రీవేంకటేశుఁ డింతలో నన్నుఁ గలసె
మలసి మయిలవోయి మణుఁగాయఁ గదవే ॥ నీవేమి ॥ 35

హిజ్జజి

7 వ రేకు

లేవే యెంత లేదు యీ లేఁతమాయులు
వావు లేల చెప్పవచ్చీ వద్దు వద్దు యింకను ॥ పల్లవి ॥

మానిని వానితో మాటలాడే వప్పటిని
పూని నిన్న వచ్చెనా పో పో తాను
తానే పనికి వచ్చీ తలవాకిట మొక్కవే
ఆన లెన్ని వెట్టుకొన్నా నవి నేఁడు నిజమా ॥ లేవే ॥

పిలిచి వానికే పీఁట వెట్టే వప్పటిని
సొలసి వాఁ డున్నజాడచూడవా నీవు
నిలిచి పోకుండితేనే నీ కేల దయ వుట్టీనే
కులసాజమే వానికి గామిడితనములు ॥ తేవే ॥

అట్టె వాఁడు వెనక నడ్డమురా వప్పటిని
గుట్టున నేఁ డింతలోనే కూడెఁగా తాను
యిట్టె శ్రీవేంకటేశు నిందుల కింక మెచ్చవే
కట్టినచలము చెల్ల పైకొనెఁగా నన్నును ॥ తేవే ॥ 36

శ్రీరాగం

తన కౌను నా కౌను తగులు దాఁకాఁ బోదు
యినుమడించెను వల పేమి చెప్పేరే ॥ పల్లవి ॥

మనసులో కాంతాళము మాటలాడక పోదు
తనువుమీఁదటికాఁక దగ్గరక పోదు
మునుకొన్న కన్నులాస మోము చూడక పోదు
యెనలేని యడమాట లేమి చెప్పేరే ॥ తన ॥

పెదవులపై తీఁట పిలుచుదాఁకాఁ బోదు
కొదలు బీరము గోరికొనఁగాని పోదు
గుదిగొన్న తమకము కూడినదాఁకాఁ బోదు
యెదు రైతి మింక బుద్ధు లేమి చెప్పేరే ॥ తన ॥

వేడుక సెలవినవ్వు వెల్లివిరి గాక పోదు
మేడెపు రతులమేలు మెచ్చక పోదు
యీడనే శ్రీవేంకటేశుఁ డింతలో నన్నుఁ గలసె
యేడలేని వినయాలు యేమి చెప్పేరే ॥ తన ॥ 37

పాడి

చవిగాని పనులకు చాయ సేసుకొంటే మేలు
తివిరి వో రమణుఁడ తెలుసుకో నీవే ॥ పల్లవి ॥

కూరిమి గొసరుకంటే గుట్టున నుండుటే మేలు
  చేరి వేరేయొకకాంతఁ గోరేవానితో
  యీరసానఁ దిట్టుకంటే యిచ్చక మాడుటే మేలు
  నీరువంక తుంగవంటి నిను బోఁటితోను ॥చవి॥

పట్టి పెనఁగుటకంటే పరాకు సేయుటే మేలు
  కట్టకడ కెందో పాయ్యేఘనునితోడ
దిట్టయై పెనఁగుకంటే దీమసాన నుంటే మేలు
  పట్టరాని మొయిలువంటి బలిమి నీతోను ॥చవి॥

కాఁగిటఁ బెనఁగుకంటే కన్నుల మొక్కుటే మేలు
  [1]రాగి యేమేమో తలపోయు రమణునితో
  యేగి వచ్చి శ్రీవేంకటేశ నన్నుఁ గూడితివి
  చేగలో చిగురువంటి సిగ్గరి నీతోను ॥చవి॥ 38

వరాళి

ఏమీ నెఱుఁగని నన్ను నింత సేసీనే వీఁడు
  సాములు నేరిపె నంటా చవులు వుట్టించీనే ॥పల్లవి॥

గందము వూసే నంటా కప్పురమిచ్చే నంటా
  కందువ లంటి మనసు గరగించీనే
  పందెము వేసే నంటా పాపట దువ్వే నంటా
  చిందరవందర చేసి సిగ్గు విడిపించీనే ॥ఏమీ॥

సంగడిఁ గూచుండే నంటా సరులు దిద్దే నంటా
  చెంగటనే వలపులు చిమ్మి రేఁచీనే
  సంగాతము నేర్తు నంటా జవ్వనపుదాన నంటా
  సంగవించి పొగడి న న్నాసలఁ బెట్టీనే ॥ఏమీ॥

యేకత మాడే నంటా యిందరినీ యంపు మంటా
  పైకొని న న్నిటు గూడి భ్రమయించీనే
  ఆకు చుట్టి యిచ్చే నంటా అందల మెక్కించే నంటా
  యీకడ శ్రీవేంకటేశుఁ డిల్లాలిఁ జేసీనే ॥ఏమీ॥ 39

---

1. రే. పా. తాఁగి - ఇది శిల్పిం తప్పు. రాగి = అనురాగము గలది. తాఁగ= ధూర్తస్త్రీ—తాఁగిపదములేదు. మొదటి పంక్తిలోని కౌఁగిట పదములోగల అర్థానుస్వారమును చూచి మిగత మూడు పంక్తులందును శిల్పి చేర్చెను.

రీతిగౌళ

తానే యెఱుఁగును రమణుఁడు తన కెదు రాడేనా
నానెనుఁ జెమటలఁ బులకలు నటనకుఁ బనిలేదే ||పల్లవి||

కోపమూ కన్నుల నున్నది కూరిమి మదిలో నున్నది
యేపునఁ బతి కింక నుత్తర మేమని చెప్పదునే
తీపులు మాటల నున్నవి తెగువలు కాఁకల నున్నవి
రాపుగఁ బతివద్దికి నే రాకుండుట మేలే ||తానే||

జంకెలూ బొమ్మల నున్నవి చనవులు మొక్కుల నున్నవి
బింకముతోఁ బేర్కొని తనుఁబిలువఁగఁ జో టేదే
మంకులు వొట్టుల నున్నవి మర్మము పైపై నున్నది
యింకా బుద్దులు మీ రిఁక నేమని చెప్పేరే ||తానే||

వలపులూ కౌఁగిట నున్నవి వాసులు సిగ్గుల నున్నవి
తల దడిసెను చలి వాసెను తా నేమనఁ గలఁడే
వలె నని శ్రీవేంకటపతి వడదేరిచి ననుఁ గూడెను
నిలువున ముంచెను మరపులు నేరము లెంచకురే ||తానే|| 40

సామంతం

ఎదురైనమాత్రమున యెన్ని గడించుకొనీనే
యిదె మారుమాట నీతో నేమని నే నందునే ||పల్లవి||

కాంత మగవానెదుట కనురెప్ప వేసినాను
చెంతల నదినో సన్నసేసే నందురు
అంతఁ దప్పక చూచితే నాసపడే నందురు
చింతతోనూరకుండితే చిమ్మిరేఁగె నందురు ||ఎదురై||

ముంచి చెలితోఁ జెలిముచ్చట లాడితేను
కొంచక తమ్మనే ఆడుకొనీ నందురు
చంచున నూరకుండితే సమ్మతించె నందురు
వంచినచే యెత్తితేను వచ్చే ననే నందురు ||ఎదురై||

మగువ వేరొకసతి మాటున నిలిచితేను
జిగిఁదొల్లిటి పొందులసిగ్గు లందురు
అగడై శ్రీవేంకటేశుఁ డందులకే నన్నుఁ గూడె
నగుతా మునుఁ గిడితే ననుపుది యందురు ॥ ఎదురై ॥ 41

8-వ రేకు శ్రీరాగం

ఇంత నేరకుండిన నదేఁటి యింతి
వింతచెలులవెరపు విడిపించే దింతి ॥ పల్లవి ॥

తనిసిన మగవాని తమిరేఁ చినదే యింతి
కొనగోరిసోఁకు లియ్యకొనఁ జేసినదే యింతి
కనుమూయించి నిద్దురకలలోఁ గూడిన దింతి
తననేరుపుపిమ్మటఁ దలఁపించే దింతి ॥ ఇంత ॥

కూడి తెల్లవారుటకు గుండె బెదరించే దింతి
ఆడఁ జేయరాని వినయాలు సేయించే దింతి..
వాడుమోముతనుఁ గంటివడిఁగళ రేఁచే దింతి
జోడువాసినఁ గన్నీరు జొబ్బిలించే దింతి ॥ ఇంత ॥

వన్నెప్రాయము తనకే వ్రతము పట్టించే దింతి
యెన్నికె నిక్కవనుండి యెదురు చూపించే దింతి
యున్నిటా శ్రీవేంకటేశు నిట్లానే చేసి కూడె
నెన్నఁగ నలమేల్మంగ యీకెపో యింతి ॥ ఇంత ॥ 42

కొండమలహరి

ఆతఁ డంపిననే గాక నందాఁకాఁబదర నేల
నీతి గాదు మొదలనే నీకుఁ గోప మేటికే ॥ పల్లవి ॥

మొక్కితే నేమాయనే మోహపుఁ బతికేవేళ
మొక్కిన చేయిగోరిమీఁద ముక్కపోయీనా
నిక్కి ప్రియముచెప్పితే నేఁటిలో నేమాయనే
దిక్కన కప్రపునోరఁ దినరాదా కారము ॥ ఆత ॥

కన్నుల నవ్వితే నేమే కపటాలు గంటేను ఆ
కన్నులనే కాఁక చల్లఁ గా దనేరా
సన్నల మెచ్చితే నేమే సరవి దప్పినవేళ
సన్నసేసినపతిని జంకించరాదా ॥ ఆత ॥

కాఁగిట నించితే నేమే గర్వము చూపినవేళ
కాఁగిటి రతులలోనే కరఁచ రాదా
పాఁగిన శ్రీవేంకటాద్రిపతి నన్ను నిట్టే కూడె
వీఁగ నలమేల్మంగను వెఱగంద రాదా ॥ ఆత ॥ 43

దేసాళం

ఏలే తనకు నాకు నేటిమాటలే నన్ను
దేలించి యెడమాటాడేతెరవతోడఁ గాక ॥ పల్లవి ॥

లేవే నేఁ బిలిచితే లెక్కసేసీనా తాను
సావిహోయి వుమినాకీ? చవుతవూ? యింక
వావాతఁ దాను నేను వాదించితే నవ్వరా
వేవేలునాయుఁ బోయి వెనకకే పనులు ॥ ఏలే ॥

ఔనే తనకూ నాకు నంతపొందా తిట్టీని
మానిపండ్లు రాలితేను మానికిందనే
తా నొకటీ నే నొకటీ తలపోఁతలా యింక
నానాఁటిమోహము లెల్లా నామువేసీఁ గాక ॥ ఏలే ॥

పద్దేనాతో నింక వట్టివట్టిసరసము
అద్దో ముంజేతికంకణాన కద్దమా యింక
గద్దించి శ్రీవేంకటాద్రికడపరాయఁడు గూడె
పొద్దు వొద్దు వింతలును భోగములే కాకా ॥ ఏలే ॥ 44

కొండమలహరి

కంటిమి నీగుణమెల్లా కానీలేరా నిన్ను
నంటుకోనిచ్చినదాని కది వద్దలా ॥ పల్లవి ॥

యెక్కడెక్కడో కోప మెవ్వరిమీఁదనో వేసి
యిక్కువ లంటితే నన్ను యీసడించేవు
గుక్కుచు కూడు వేఁడెయితే కూరపై చేఁ చాచినట్టు
మక్కళింపువెడమాయ మామీఁదనో వోరి ॥కంటివి॥

మనసులోపలిచింత మాటలలోనఁ బొదిగీ
చెనకితే నామీఁద చిమ్మి రేఁగేవు
గొనకొన్నజవ్వనము కుచములై వెళ్ళినట్లు
మని మని నేరుపు మామీఁదనా వోరి ॥కంటివి॥

కాయముమీఁదటికాఁక కనుఁగొనల కెక్కించి
చాయల నేఁ గూడఁ గానే చల్ల నయ్యేవు
పాయపు శ్రీవేంకటేశ పరుసము సోఁకినట్టు
మాయని నీ మహిమలు మామీఁదనా వోరి ॥కంటివి॥ 45

## హిజ్జిజి

అంటె తా ననేఁ గాక అవునే తాను
దంటయై తనగుణాలు తడవితినా ॥పల్లవి॥

చెప్పనీవే నావంక సేసినకల్ల లేమయినా
నిప్పంటే నోరు వొక్కనేరదు గదే
తప్పు గాదు దాని కేమి తనమీఁదనేఁ దొలుత
నెప్పున నలిగీ నదీ నిజమా యడుగరే ॥అంటే॥

యిదినో తనతగవే యిందరితోఁ జెప్ప వచ్చి
యెదురులేనిమాట కదురు గదే
వొదిగి యూరకుండితే వొకటొకటే రేఁచి
తుద నావంటిసతులు దొరకేరు తనకు ॥అంటే॥

సారె సారె తానే నాతో సరసములాడఁగాను
గోర గీరినవి యెల్లా యేరు లాయనే
వేరతో శ్రీవేంకటాద్రిమేటి నన్ను నిదె కూడె
తారుకాణ లైనవి తానే యెఱుఁగునే ॥అంటే॥ 46

శ్రీరాగం

హరి యెమనెనే హరి యేమనెనే అలిగెనో
విరహినై నే వేగించఁగా వేగించఁగా యాల రాఁడాయ యాల
రాఁడాయ ॥ పల్లవి ॥

మఱచీ తప్పీ తను మాటాడితినా
యెఱుకగలవిభుఁడు యేమనెనే
తెలువలే వచ్చిరి తెరలుచుఁ దా రాఁడు
యెఱిగితిఁ దనకత లేమనెనే ॥ హరి ॥

వాకిటి కిందాఁక వచ్చి తిరిగె నట
యేకారణ మిదీ యేమనెనే
రాకలఁబోకల రాతి రాయ నిదే
యాకడ తుదమా టేమనెనే ॥ హరి ॥

తలఁపులో ప్రియము తానే యెఱుఁగును
యెలుఁగెత్తి యొకమాటు యేమనెనే
బలిమి శ్రీవేంకటపతి దా విచ్చేసి
యల ననుఁగూడెను యేమనెనే ॥ హరి ॥ 47

9 వ రేకు శ్రీరాగం

వచ్చేనని రాకుందురా యేమే నీవు
అచ్చల మేమి గల్లాను అప్పుడే యాడరాదా ॥ పల్లవి ॥

యీడనుండే యింత సేతురా పూవుటెంతి
వాడఁబెట్టి ముడిచితే వాసన గద్దా
వేడుకలు వెతసేతురా పతి
నాడ నెదురు చూపించినది పెద్దరికమా ॥ వచ్చే ॥

ఆసలనే యలయింతురా గాలి దెచ్చి
మూసిపెట్టి తెరచితే మూల నుండునా
పాసి కూడి పగ లౌదురా యేమే యిఁక
వేసాలు మాని యాడకే విచ్చేయఁగదవే ॥ వచ్చే ॥

డగ్గరియుఁ దల వంతురా యీా నీరు
బుగ్గవంటిపాయ మిది పొల్లు సేతురా
కగ్గి శ్రీవేంకటవిభుఁడు నిన్నుఁగూడె
యెగ్గులెల్లా మఱచితి వెడమాట లేఁటికే ॥ వచ్చే ॥ 48

పాడి

లోకులు మెచ్చవలసి లోఁగితిఁగాని అతఁ
డేకడ నీపతి యేఁాట యెఱుఁగమే నేము ॥ పల్లవి ॥

కోప మేలే తాప మేలే కొమ్మ నీకు నతఁడు న
న్నేపున యేమే యంటి యేమంటినే
పోపో చిల్లో యంటెపాల్లో యనేవు నీవు
యీాపాటిదానవౌట యెఱుఁగమే నేము ॥ లోకులు ॥

మాట లేలే మూట లేలే మగువ యాతఁడునిన్ను
యేటికో పిలిచితే నే నియ్యకొంటిని
గాటమున కయ్య మంటే కాలు దవ్వే వింతకుఁగా
యేటవెట్టే నీ వుండే దెఱుఁగమేనేము ॥ లోకులు ॥

సన్న లేలే చాయ లేలే సతి శ్రీవేంకటపతి
వున్నతిఁగూడఁగనే వొద్ది కైతినే
యెన్నికె నాతఁడు నీవు నే మౌదురో తొల్లి
యిన్నేసి వెడమాయ లెఱుఁగమే నేము ॥ లోకులు ॥ 49

సాదరామక్రియ

ఇంతిరో నీ కేల చింత యింతలో పనికిఁగా
వింతగా మరేమనినా వినఁబొయ్యేరా ॥ పల్లవి ॥

పచ్చిగా వలచినట్టి పతికినీ సతికిని
విచ్చనవిళ్ళే కాక వెఱ వున్నదా
యెచ్చుకుందులైన బుద్ధు లెవ్వ రెంత చెప్పినాను
మచ్చరమై తోఁచుఁ గాకఁమానఁ బొయ్యేరా ॥ ఇంతి ॥

జవ్వనభారముచేత జడిసేటి విరహాలు
యువ్వల నెగ్గులు సిగ్గు లెఱుఁగుదురా
రవ్వలుగా నింటివారు రాయు డెంత చేసినాను
మవ్వపు తెగువె కాక మానఁబొయ్యేరా ॥ ఇంతి ॥

యెక్కువ శ్రీవేంకటేశుఁడెవ్వరిఁజేపట్టినాను
గక్కన మన్నించుఁగాక కడ మయ్యీనా
నిక్కి నీకడకు వచ్చి నిన్నుఁగరఁగించి కూడె
చక్కని మీరిద్దరిలో జవదాఁటేరా ॥ ఇంతి ॥ 50

## ముఖారి

వాకిట రమణుఁ డేవచ్చి యున్నాఁడు
జోకలెల్లా వారు వారే చూచుకొనే రిఁకను ॥ పల్లవి ॥

అలిగి లోని కేఁగియుట్టె గడెవెట్టుకొని
పలుకదు పిలిచినా పతితోను
తలుపు దెరవరే దండనున్న వూడిగపు
చెలులాల మన కేల చెల్లదు నిష్టూరము ॥ వాకిట ॥

తిద్దరానిజగడాన తెఱవ మేడపై నెక్కె
మిద్దెమీఁదికిఁదీయించె మె ట్లెల్లాను
వొద్దు నిచ్చెన వేయరే వూడిగపుచెలులము
యిద్దరికి సమమే యేఁటికి నిష్టూరము ॥ వాకిట ॥

ఆడకే శ్రీవేంకటేశుఁ డానలెట్టి రప్పించి
కూడె నీ సతిని మన కొరత లేల
వూడిగపు చెలులము వొకరొక రేమనినా
యీడకు నిచ్చలాడరే యేఁటికి నిష్టూరము ॥ వాకిట ॥ 51

## పాడి

వెడ్డువెట్ట కంత నీవు వెఱతు నేను
యెడ్డనా నే నేమయినా యింతలోనిపనికి ॥ పల్లవి ॥

రమ్మనవే చెలియా రమణుని నీడకే
ఇమ్ములనే నాడ కేల యెవ్వ రుందురో
నెమ్మది(జన్నులు రాసి నీవు నేను(బెన(గ(గా
అమ్మరో నన్ను(దియ్యకు ఆడనున్నా( డత(డు ॥వెడ్డ॥

అదన నేమాటయినా నాడు మనవే తానే
యెదురుమాట నా కేల యే మందునో
పెదవుల తీ(టె పో పిలువ(గ( బిలువ(గ
అదివో నాతో( జెప్పకు మంతేసి కే నోపను ॥వెడ్డ॥

మొక్కకు మనవే తాను మొదలనే నన్ను( గూడె
యెక్కుడు నేనే మొక్క యేపనికైనా
అక్కరో శ్రీవేంకటేశు( డరచేతిమాణికము
ఇక్కువలు గర(గించే వింతే పో మాటా ॥వెడ్డ॥ 52

వరాళి

రారాదా యింకనైనా రవ్వలు మేలా
ఆరితేరి యడమాట లాటడి మేలా ॥పల్లవి॥

వేతే యలిగి యొకచో వేగించినా( గొంత కాక
తూటి దవ్వులనుండే తుందుడుకు మేలా
తేటిచూచి వొండొరుల తిట్లయినా( గొంత కాక
మాటుమోములై వుండేటి మంకులు మేలా ॥రారాదా॥

కదిసి మచ్చరములకా(కలైనా( గొంత గాక
యెదురుచూచే యాసల యే(పులు మేలా
కొదలుచు( గనుకలి( గొసరినా( గొంత గాక
యెదలోన గుబ్బతిలే యిూసులు మేలా ॥రారాదా॥

కొంతవుచేకత్తి గోరి కుమ్మెలయినా( గొంత గాక
చెంతల( జేరకుండేటిసిగ్గులు మేలా
ఇంతలో శ్రీవేంకటేశ యిూ కూటమె మేలు గాక
చింతతో( బానుపుమీ(దివేరులు మేలా ॥రారాదా॥ 53

10-వ రేకు సాళంగం

మచ్చి కెఱుఁగుదుఁగాని మన సెఱుఁగ, నన్ను
మెచ్చు టెఱుఁగుదుఁ గాని మీఁదేమీనెఱుఁగా ॥ పల్లవి ॥

కామించి పతిరూపే కను టెఱుఁగుదుఁ గాని
ఆమీఁదటిపను లవి యెఱుఁగా
నా మో మతఁడు చూచి నవ్వు టెఱుఁగుదుఁ గాని
యేమని పలికెనో యేమియు నే నెఱుఁగ ॥ మచ్చి ॥

కదిసి నే నతని దగ్గరు టెఱుఁగుదుఁ గాని
నిదురో పరవశమో నే నెఱుఁగ
కొదలేక యతఁడు పై కొను టెఱుఁగుదుఁ గాని
యిది యది యని నే నేమియు నెఱుఁగ ॥ మచ్చి ॥

వన్నెల నామోవి చవిగొన్న దెఱుఁగుదుఁ గాని
యున్నవ చిలుకవోట్లవు టెఱుఁగ
వున్నతి కాఁగిటఁ గూడి వుండు టెఱుఁగుదుఁ గాని
యెన్నఁడు శ్రీవేంకటేశు నెడసి నే నెఱుఁగ ॥ మచ్చి ॥ 54

కాంబోది

ఇందరిచే నారడిపో యిందువంకను, తొల్లి
యెందరి నేఁచితివి నీ విందువంకను ॥ పల్లవి ॥

కోమలిని వలపించి గుట్టునఁ బాయుఁ గ నీ
కేమి వెద్దరిక మాయ యిందువంకను
ప్రేమమునఁ జెలిచేతఁ బిలువనంపినా రావు
యేమేలు నీకుఁ జేరె యిందువంకను ॥ ఇందరి ॥

మన్ననలు చెలి కిచ్చి మరి వేరేసతిఁ దెచ్చి
యెన్ని కేమి సేసుకొంటి విందువంకను
నిన్న నేఁటి పొందు గాదు నీకు నాపెకు, నేఁడు
యెన్నరానితలపోఁతే యిందువంకను ॥ ఇందరి ॥

మంతనాన చెలిఁజేరి మాటలజోలిఁ బెట్టఁగ
నెంత నేరుపరి వైతి విందువంకను
పంతపు శ్రీవేంకటేశ పడఁతిఁ గూడఁగ నేఁ
డెంతయు నమరె నీ కిందువంకను ॥ఇందరి॥ 55

సాళంగనాట

ఏమిటి కేమి సేసితి నిస్సీ నేను
యీ మతకము ముందరి కెఱు కాయ నాకు ॥పల్లవి॥

అద్దో యెవ్వతెనో నీ వండఁ బెట్టుకొని యుండి
పెద్దరికానకు నన్నుఁ బిలిపించితి
కద్దు లేరా నీవంక కల్ల నీవు దొరవంటా
వొద్దికివచ్చినతప్పు వొక్కటే నాకు ॥ఏమిటి॥

చెల్లఁబో నాచేత వాకు చేరి మడిపించుకొని
వొల్లనే యాకె కిచ్చితి వోరి నీవు
చెల్లులేరా నీ వేమి సేతువు నా నేర మింతే
మొల్లమి వీడె మిచ్చుటే మోస మాయ నాకు ॥ఏమిటి॥

పో పో నాతో బొంకి పొలఁతిఁ దెరలో దాఁచి
పై పై న న్నిటు గూడి భ్రమయించితి
బాపుర శ్రీవేంకటేశ పంతగాఁడ నీ మోవి
తీపులు మరిగినదె దృష్టమాయ నాకు ॥ఏమిటి॥ 56

నాదరామక్రియ

ఎదురు రానైతి నంటా యేల దూరేవు
వెదకి తిరుగఁ బోతే వెఱ్ఱిదాన ననరా ॥పల్లవి॥

తలఁపు దెలిసి కాక దగ్గరి నీతో నాకు
వలసినట్టు పెనఁగ వచ్చునా యీడ
బలిమినె మగవాఁడు పైకొనఁగఁ జెల్లుఁ గాక
చెలి యింత సేయఁ బోతే సిగ్గులేని దనరా ॥దురు॥

తెరమరఁ గుండఁగానె తెగ నీ వలపు చల్లి
వరుస దప్పి నవ్వఁగవచ్చునా నాకు
తరుణితో రమణుఁడు తమకించఁ జెల్లుఁగాక
మరల నంటె నాఁటది మందెమేళ మనరా ॥ ఎదురు ॥

యీవల నావలనుండి యింటి కిట్టె వచ్చే నంటా
వావులు దెలుప నీతో వచ్చునా నాకు
శ్రీవేంకటేశ్వర నీవే చెలిఁ గూడితివి గాక
చేవ మీఱితే నాఁటది చేఁతలాఁడి యనరా ॥ ఎదురు ॥ 57

## పాడి

ఈ చనవు లీ వలపు లెందుఁ గన్నవి గావు
చేచేతఁ దప మెంత చేసెనో చెలియా ॥ పల్లవి ॥

పడఁతి తనవదనమున బాగాలు నించిఁ నీ
వెడనెడల నాకు మడిచి యియ్యఁగాను
తొడమీఁదఁ దొడ వేసి తొదలు (?) మాటాడి, నీ
కడ చూచె నిది యెంత కలికియో కాని ॥ ఈచన ॥

బంగారుమేడలో పరపుపై చెలికి, నీ
వంగములఁ గస్తూరి యలఁదఁగాను
ముంగయి మురువులు నీ ముంజేత నిడి, మోవి
యెంగిలిగాఁ జేసె నిది యెంతటిదో కాని ॥ ఈచన ॥

నిండు రాజసముతో నీమీఁద నొరగుకొని
అండనే నీవు తను నలమఁగాను
బెండుపడి రతి నిన్నుఁబెనఁగె శ్రీవేంకటేశ
కొండగొనె నిది యెంత కూర్మియో కాని ॥ ఈచన ॥ 58

## శంకరాభరణం

నే నొకతె నంటా నుంటి నేఁడు నీ కాపె గలిగె
మోనాన నుండక నీతో ముచ్చటలాడితిని ॥ పల్లవి ॥

అట్టె నాతో మాటలాడి యాడి నడుమనడుమ
ముట్టి వచ్చితే నాకెమోము చూచేవు
దట్టమై చుట్టాలు నీకు దండ నుండు టెఱుఁగము
వెట్టికే మాటలాడితి వేగినంతా నేను ॥ నేనొక ॥

నంటున నన్ను నవ్వించి నవ్వించి యంతలోనే
కంటకానఁ గన్నుసన్న గావించేవూ
వెంట నీకె తవరులు వేరే వచ్చు టెఱుఁగము
యింటికిఁ బిలుచుకొంటి యేడ కేడో నేను ॥ నేనొక ॥

కూరిమిఁ గౌఁగిట నన్ను కుచ్చి కుచ్చియెడనెడ
చేరి చేరి యాకెమీఁద చేయి వేసేవు
వూరట శ్రీవేంకటేశ వూడిగాలవారి నింత
గారవించు టెఱుఁగను కలసితి నేను ॥ నేనొక ॥ 59

11-వ రేకు కేదారగౌళ

ఎంత లేదు తలపోఁత యెంచి చూడ నెవ్వరికి
యింతటే నీసతి ననే దిది చాలదా ॥ పల్లవి ॥

చూపుల దవ్వుల నిన్నుఁ జూచితేనే నవ్వితివి
యీపాటికీపాటి యింత చాలదా
వోపి కొండశిలవలె నో యంటే నో యంటివి
ఆ పలుకు కీ పలుకు అంత చాలదా ॥ ఎంత ॥

సోవలఁ దాపపు నన్నుఁ జూడఁ జెలి నంపితివి
యీవాడ కావాడ యింత చాలదా
నీవు వీది నుండఁగాను నిక్కి నిన్నుఁ జూచితేనే
ఆవలిమోా మీావ లైతి వంత చాలదా ॥ ఎంత ॥

ప్రేమము నీవే యెఱిఁగి పిలిచి నన్నుఁ గూడితి
నీ మేలు కా మేలు యింత చాలదా
నేమపు శ్రీవేంకటేశ నీ రతియు నా రతియు
ఆమనిపై నామ నాయ నంత చాలదా ॥ ఎంత ॥ 60

ముఖారి

వలవనేరుతుఁగాని వాదించ నేరరా
మెలఁగి నీ వెట్టుండినా మెచ్చ కుండలేను రా ॥ పల్లవి ॥

బిగిసి నీవు రాకున్నా పిలువ రా నేర్తుఁ గాని
తెగి నీతో నలిగి సాదించ నేరరా
వొగి నిన్నుఁ గానకున్నా వుసురన నేర్తుఁ గాని
వెగటై యెందుంటి వని వెంగెమాడ నేరరా ॥ వలవ ॥

నీటున నీ వుండితేఁ గన్నీరు నించ నేర్తుఁ గాని
తేటల నేమి సేసినాఁ దిట్ట నేరరా
నాఁటి నీ సుద్దులు విని నవ్వుకొన నేర్తుఁ గాని
మాటల నీ పొందు లిఁక మాన లేను రా ॥ వలవ ॥

చీఱి చేయి వేసితే సిగ్గువడ నేర్తుఁ గాని
మాఱుమోము చేసుకో మరి నేర రా
ఆఱడి శ్రీవేంకటేశ అన్నిటాఁ గూడితి నన్ను
వూఱడించితివి నిన్ను వొంటిఁ బాయ లేను రా ॥ వలవ ॥ 61

ఆహిరి

ఏమి సేతు రమణుఁడ యెవ్వరి నేమనఁ జాల
కామించి నీవు గన్నదే కాను పింతే కాకా ॥ పల్లవి ॥

నాటకపు నినుఁ జూచి నగవు రావలదా
పాటించి నా కోప మడ్డపడీఁగాకా
కూటమై నోరికి మాట కొంత దోఁచవలదా
యేఁటికో గగ్గుత్తిక నన్నింత సేసీఁగాకా ॥ ఏమి ॥

యెదుట నే నిన్నుఁ గని యెదురుకో వలదా
వదలని నా చలము వద్దనీఁ గాకా
పొదిగి నీ వలమితేఁ బులకించ వలదా
వదరు నా వొట్టు నన్ను వాసి రేఁచీఁ గాకా ॥ ఏమి ॥

నిరతపు నీ రతికి నిన్ను మెచ్చ వలదా
పరవశములు నన్నుఁ బరచీఁ గాకా
గరిమె శ్రీవేంకటేశ కలసితి విటు నన్ను
వొరయుఁగ వలదా నే నొక్క టయితిఁ గాకా ॥ఏమి॥ 62

శంకరాభరణం

అప్పటి సరసాలాడే రాపె నీవు నిస్సిరో
యెప్పటివలెనే వున్నా రిద్దరుఁ దక్కరులే ॥ పల్లవి ॥

కందువఁగన్నులఁ గంటే కాఁగిలించవలెఁ గాక
ముందువెనక లెంచితే మోహమా యది
పొందుల మాటలాడితే పులకించవలెఁ గాక
యిందరివలె నుండితే యెగవులే కావా ॥ అప్పటి ॥

పక్కన నవ్వు నవ్వితే భ్రమయుఁగవలెఁ గాక
వక్కణ లడుగఁబోతే వలపా యది
చిక్కని యెలుఁగు వింటే చెమరించవలెఁ గాక
చొక్క కుండితే వెలితి చూపులే కాదా ॥ అప్పటి ॥

మేలమాడినంతలోనె మే మరువవలెఁ గాక
తాలిమి చేసుకొంటే తగులా యది
ఆలించి శ్రీవేంకటేశ అంతలో నన్నుఁ గూడితి
వీ లీలఁ గాక వుండితే యీడు జోడే కాదా ॥అప్పటి॥ 63

మంగళకౌశిక

దోసము లేదను తొయ్యలిని
వాసుల సిగ్గులు వంచెద నీకు ॥ పల్లవి ॥

నిక్కల గంటిని నిను నా పాదము
తక్కక యేఁటికో తాఁకె నని
యిక్కడ మేల్కొని యింతలో వరగై
మొక్కె నిదివో మునుకొని నీకు ॥ దోసము ॥

నెమ్మది నే నట నీ వదనమునను
యిమ్ముల దమ్ముల మిడితి నటా
కమ్మి యందులకే కడిగెదఁ బన్నీట
చిమ్ముల పంతము చేరును నీకు ॥ దోసము ॥

చెందినకాఁగిటి చే తలలో నట
కిందు పరచి జంకింతు నటా
యిందుకే శ్రీవేంకటేశ్వర నిజముగ
పొందితి విచ్చలఁ బొస గితి నీకు ॥ దోసము ॥ 64

ముఖారి

ఇంతియయినఫలము యింతటిది గావలదా
పంతపు నిన్నుఁ దనబంటుఁ జేసినది ॥ పల్లవి ॥

తెలిగన్ను లరమోడ్చి తేరకొన నినుఁ జూచి
చలిమోవి యటు చూపి సన్న చేసి
యెలయించి పానుపున కింతలో నినుఁ దీసె
నలరుఁ గొంతలలోన నదియు పో జాణా ॥ ఇంతి ॥

చిఱుఁజెమట నొసలితో సెలవిఁ బారఁగ నవ్వి
కలికిమర్మము [1]గొంతుకాడఁ బలికి
తలి నీ మనసు గరఁచి తనమీఁద నొరగించె
నెఱతనం బిది యెంత నేర్చెనో చెలియా ॥ ఇంతి ॥

సారె జాఁరు దురుము నిలిపి చనుమొనలఁ దాఁకించి
వోరి కోట్ల ?ఁ దనవుదుటు చూపి
యీరీతి శ్రీవేంకటేశ నినుఁ గలసెఁజెలి
యీ రమణి కీఁక సరి యెంచ మరి కలదా ॥ ఇంతి ॥ 65

12 వ రేకు కొండమలహరి

ఇద్దరి మీ జగడాలు యింకమాకా పనిగాదు
తిద్దలేము నిను నాపె తిట్టకుండేనా ॥ పల్లవి ॥

---

1 రే. పా. గొంతగాండ

పెట్టరాని యానలెల్లాఁ బెట్టుకొని వచ్చితివి
యిట్టె కలసెనని యింతి తోడను
చుట్టి చుట్టి చెలులతో జూజమీద నాడేవు
రట్టుసేయ నీడ కాపె ఇట్టె రాకుండేనా ॥ ఇదర్ది ॥

చెప్పరాని యాకతాలు చెప్పితి వంతటిలోన
యిప్పుడువచ్చెనని యింతి తోడను
అప్పటి వసంతమాడే వతివలతోడ నీడ
చొప్పు లాపె మేడలెక్కి చూడకుండేనా ॥ ఇద్దరి ॥

అక్కరఁ గాఁపురమెల్ల అండఁబెట్టి వచ్చితివి
యిక్కడనే వుండెనని యింతి తోడను
యిక్కువ శ్రీవేంకటేశ యేమి దలఁచోయీపెను
మిక్కుటమై కూడితివి మెచ్చకుండేనా ॥ ఇద్దరి ॥ 66

రామక్రియ

ఇన్నిటా దొరవు నీవు యిందరు నున్నారీడ
పన్నినీకతలు బట్ట బాయిట వేయింతునా ॥ పల్లవి ॥

నీవేమి సేసినాను నిన్ను మెచ్చఁగలఁ గాక
కావి కన్నులను నిన్నుఁ గసరఁగఁ గలనా
యీవేళ నీవు బొంకితే యిది నిజమందుఁ గాక
భావించి నిన్నుఁ గల్ల పరచఁగఁ గలనా ॥ ఇన్నిటా ॥

వొద్ద నీవు గూచుండితే వోరుచుకోఁగల గాక
అద్దలించి నిన్ను వెంగెమాడఁ గలనా
పొద్దువోయి వచ్చినాను పొదిగి చేకొందుఁ గాక
వద్దువద్దనుచు నీతో వాదించఁ గలనా ॥ ఇన్నిటా ॥

కొంగువట్టి తీసినాను కూరిమిఁ జేకొందుఁ గాక
చెంగిచెంగి పానుపుపై సిగ్గువడఁ గలనా
రంగుగా శ్రీవేంకటేశ రతులఁ గడపలోన
అంగవించితివి ముద మణఁచుకోఁ గలనా ॥ ఇన్నిటా ॥ 67

సామంతం

ఇందరి మెచ్చించరాదా యిదెవో మాటా
అందుకే కోపించితి నదివో మాటా ॥పల్లవి॥

గొప్ప గొప్ప కన్ను లానె కొమ్మ నీతో మాటలాడె
యిప్పుడు లేదని బొంకే విదివో మాటా
ముప్పిరి నీ వల పెల్లా మోవిమీఁదనుండఁగాన
అప్పటి మానవు నాతో నదివో మాటా ॥ఇందరి॥

యింతిపాదము లత్తుక యిదెవో నీమేన నంటె
నింతలోనే మొఱఁగేవు యిదివో మాటా
వింతగాఁ గస్తూరిబొట్టు వెసఁ జెక్కుమీఁద నదే
అంత చెల్ల దింక నీకు నదెవో మాటా ॥ఇందరి॥

శ్రీవేంకటేశ నీవు సేసిన దెల్లాఁ జేసి
యీవల పంత మిచ్చే విదివో మాటా
భావపు నీ రతులలో పరవశమై నే
నావ లెల్లా మఱచితి నదివో మాటా ॥ఇందరి॥ 68

శంకరాభరణం

అన్నియు మఱచితిఁబో అందుకే నేను
యెన్నుకొందు నీ గుణము లిందుకే నేను ॥పల్లవి॥

పట్టి నేఁ గోపగించితే పైపై వేఁడుకొనేవు
అట్టెఁవలచితి బో అందుకే నేను
దిట్టనై వెంగె మాడితే తేటగా నవ్వేవు నీవు
యెట్టు నిన్ను మానఁగల యిందుకే నేను ॥అన్ని॥

అలిగి పూరకుండితే ఆయము లంటుదు నీవు
అలరి పాయఁగ లేను అందుకే నేను
మలసి పల్కకుండితే మాటలాడింతువు నీవు
యెలమిఁ గరఁగుదుఁబో యిందుకే నేను ॥అన్ని॥

నే నాడకు రాకుండితే నీవే విచ్చేతువు
ఆనందాన నుండుదుఁబో అందుకే నేను
ఆనకవు శ్రీవేంకటాధిప నన్నుఁ గూడితి
వీ నిజము మెచ్చితిఁబో యిందుకే నేను ॥అన్ని॥ 69

రామక్రియ

ఇప్పటికాలమువారు యేమీ నేరరు
అప్పటనుండియు వెఱఁగందితిఁబో నేను ॥ పల్లవి॥

కన్నుసన్నలనే నిన్ను కైవశము చేసుకొనే
కన్నెపడుచా యిది కలికి గాక
వన్నెల మాటలే ఆడి వద్ద నుండి మీతోను
యెన్ని కతలు గరచె యింతలోనే తాను ॥ఇప్పటి॥

యిక్కువ చెప్పి యంపి ని న్నింటికి రప్పించుకొనె
దిక్కుల యింతిమాత్ర మా దేవర గాక
పక్కన తా నవ్వి నీవు పైకొంటే జంకించీని
యెక్కుడిమాయలు వన్ని యేమందు నేను ॥ఇప్పటి॥

కప్పురనుమోవి నిచ్చి కొఁగిట నిన్ను బిగించె
యిప్పుడు నీకుఁ దక్కువా యెక్కుడే కాక
ముప్పిరి శ్రీవేంకటేశ మొగి నన్నుఁ గూడితి
తప్పు లెంచి నన్ను నాపెదంటతన మెట్టిదో ॥ఇప్పటి॥ 70

భైరవి

ఇందుకా తొల్లిమాటలనే నిన్ను యియ్యకొలిపినది నీవు
కందువా నీవుసేసినగురుతు ఘాతలై మాయ దిదివో ॥పల్లవి॥

అంతవొద్దున నిన్నుఁ బిలువ [1] నంపఁగా రావైతివి గాక
యింతులు పైకొని వలచితే నింతకంటె నవురా
యెంతసేసిన నీ చిత్తమే కాని యెప్పుడూ నేఁ గోపగించరా
చెంతల నామేనికాఁక చేతనైనా ముట్టరా నీవు ॥ఇందు॥

---

1 రే. పా. నంపనా 'నంపినా' యనియు నుండవచ్చును

దొరవైతే మా యింటికి రా దోసమా యాలో వొల్లవుఁగాక
వొరసి తనుఁ దానే వచ్చినది వొల్లనాఁ బెట్టులురా
యిర వెఱఁగి నీవు న న్నిట్ల యెంచి యిచ్చకము మానరా నీవు
కరఁగిన నా యసురుసురులు కంటనైనాఁ జూడరా నీవు ॥ఇందు॥

కమ్మరా నా మోహము నీవే కనవా యేలో దాఁచేవు గాక
సమ్మతించి నా మేనవారివావి చవుకలై యుండురా
నెమ్మది శ్రీవేంకటేశ్వర నీవేఁనన్నుఁ గూడితివి నేఁడు
యిమ్మల నీవే మేరమీఱితివి యివి మరవకురా నీవు ॥ఇందు॥ 71

3-వ రేకు సామంతం

ఎంత చనవరో కాని యెవ్వతెరా
యింత గయ్యాళి చేఁతల దెవ్వతెరా ॥పల్లవి॥

వల్లెవాటుఁ బయ్యదతో వచ్చి నన్ను సన్నసేసీ
యెల్లవారుఁ జూడఁగా నెవ్వతెరా
తొల్లి నీకు పొందు గద్దో తొడిఁబడఁ బానుపుపై
యిల్లు చొచ్చి పవ్వళించె నెవ్వతెరా ॥ఎంత॥

వాడుఁ జూపుల కన్నుల వలపులు చల్లి నీతో
యీడనే నవ్వులు నవ్వీ నెవ్వతెరా
ఆడరానిమాట లాడి ఆయాలు దాఁక సంగడి
వీడుగాఁ గూచుండ వచ్చీ నెవ్వతెరా ॥ఎంత॥

కప్పురము మోవి నిచ్చి కాఁకలతోఁ దమకించి
యిప్పుడె [1] యాఁకారీని నెవ్వతెరా
ముప్పిరి శ్రీవేంకటేశ ముందర నన్నుఁ గూడితి
వెప్ప డాకె నిన్నుఁ గూడె నెవ్వతెరా ॥ఎంత॥ 72

సౌరాష్ట్రం

ఇద్దర మాడువారమె యిస్సీ రోఁత
వొద్దిక మాలో నేమే వొత్తి నవ్వితిమిరా ॥పల్లవి॥

---

1 ఆఁక + అరు=ఆఁకారు

పవ్వళించి నీవు నేనుఁ బానుపుపై నుండఁగాను
యెవ్వతో నీవంటా నన్ను నిటు లేపెరా
రవ్వగా నీవే నన్ను రతికిఁ బిలిచేవంటా
నెవ్వగఁ గౌఁగిలించితి నిదురకన్నులను ॥ఇద్దర॥

కదిసి నీవును నేను కౌఁగిలించుకుండఁగానె
సుదతి నీ వంటా నన్ను చో టడిగెరా
మదనపరవశాన మఱి నీ వంటా నాపె
వదనమున వీడెము వడి నే నిడితిరా ॥ఇద్దర॥

ముచ్చట నీవును నేను ముసుఁగు వెట్టుకుండఁగా
మచ్చికె నీవంటా నాతో మాట చెప్పెరా
యిచ్చకుఁడ శ్రీవేంకటేశుఁడ నీవంటా నాపె
నచ్చి నన్నుఁ గూడఁగా నడుమ నీ వుంటివి ॥ఇద్దర॥ 73

## కాంబోది

ఇందాఁకా నేడ నుంటి వేరా వోరి
నిందల నీ సుద్దు లెల్లా నే నెఱుఁగనా ॥పల్లవి॥

కవ్వ కవ నవ్వుకొంటా కన్నులు దేలించుకొంటా
అవ్వల నొక్కతె చేత నా కందు కొంటా
జవ్వనపుమదముతో సంపతిలిఁసారెతిలి
యివ్వల నిప్పుడుగా మా యింటికి విచ్చేసితి ॥ఇందా ॥

పైపయి మలసుకొంటా బంగారుపావాలు మెట్టి
చాపలోన వూవుబంతి సారెఁ దిప్పతా
రాపుగా చెమటలతో రాజసాన వీఁగుకొంటా
యీపొద్దుగా నీవు మా యింటికి విచ్చేసితి ॥ఇందా॥

మీసాలా దీరుచుకొంటా మీఁదుఁ గిందుఁ జూచుకొంటా
వేసాలకు నన్ను నిట్టె వే డుకొంటాను
ఆసల శ్రీవేంకటేశ అట్టె నన్నుఁ గూడితివి
యీ సిరులతోనే మా యింటికి విచ్చేసితి ॥ఇందా॥ 74

వరాళి

ఇందుకుఁగాఁ గోపించ నేల నీకు
ముందుగల కోపమెల్లా ముగిసెఁ బోరా ॥పల్లవి॥

కొమ్మ నీ కుచము లివి కొనవాండ్లా యింత
యెమ్మె లేల నీకు నందు కేమి వోదురా
అమ్మడు జక్కవలంటా నడిగితినే వోరి
కమ్మర మానవు నే మంగడివారవా ॥ఇందుకు॥

పొలఁతి నీ మోవిపండు పుల్లనో తీపో వోరి
తొలరా నీ కే లందుతోడి చింత
వెలవెట్టె యందు కేమి వెలపాయనా నీకు
వలపుగంపల నమ్మ వచ్చితినా నేను ॥ఇందుకు॥

వనిత నా కౌఁగిలి వదలకువే యిట్టె
తనిసితి మిద్దరికిఁ దగులాయను
వినవె శ్రీవేంకటవిభుఁడ నేను అన్నిఁ
గనుఁగొంటి విఁక నేమి కడ మాయరా ॥ఇందుకు॥ 75

ఆహిరి

సాగిన సబలలోన సరివారిలోన నెల్లా
యీగతి మన్నించితివి యీపెదెపో బ్రదుకు ॥పల్లవి॥

చేయి వట్టి తీసి యింతిఁ జేరఁ బిలుచుకొంటివి
చాయల నిందరూఁ జూడఁ జాలదా యింత
పాయనిమోహ మెఱఁగి పైఁ జేయి వేసి నేఁడు
యీ యెడ మన్నించితివి యీపెదెపో బ్రదుకు ॥సాగిన ॥

వంచిన చెలిశిరను వడి నెత్తి పలికించి
చంచలించక నవ్వితి చాలదా యింత
కొంచ కాపెగుణములు కొనియాడి కొలువులో
యెంచి మన్నించితి విట్టె యీపెదెపో బ్రదుకు ॥సాగిన॥

చెక్కు నొక్కి నిమ్మపండు చేతి కిచ్చి బుజ్జగించి
చక్క సరస మాడితి చాలదా యింత
దక్కితి శ్రీవేంకటేశ తరుణి కౌఁగిటనే
యెక్కుడు మన్నించితివి యీపెదెపో బదుకు ॥సొగిస॥ 76

సామంతం

సరుస దిష ములకు సాకి రేలరా
మరుతంత్రములలోన మఱుఁగులు గలవా ॥పల్లవి॥

యేకతాన ఆకె నిన్ను నిద్దరినేఁ బొడగంటె
నాకు చుట్టి యిచ్చె నింతే యని బొంకేవు
మేకొని పువ్వులలోన మెదలే తుమ్మెదదా
నాకడఁ బరిమళము లంట నంటే నిజమా ॥సరుస॥

యీదెస మంచముమీఁద ఇంతి నీకు యాడ దంటే
పాద మొత్తెచెలి యంటా బాస సేసేవు
పోదితోడ గుంపు మాని పొంత నున్న వూవుఁ దీగె
ఆదిగొని కొమ్మ గొమ్మ నలమక వుండునా ॥సరుస ॥

వురముపైని కొమ్మ వున్న దిది యాడ దంటే
గరిమ బంగారులో సింగార మనేవు
నిరతి శ్రీవేంకటేశ నీకు భూమిదేవి నేను
దొరసితి నిందిరయు తోడు నీకు వలెఁగా ॥సరుస॥ 77

14.వ రేకు మాళవిగౌళ

కుచ్చితాలే నీ వైతే కూడపెట్టుకొందు గాని
యిచ్చకురాల నే నైతే యింతపని కోపరా ॥పల్లవి॥

మాట గోరువోయీ నంటా మౌనాన నుందువు గాని
నీటున ముచ్చటాడక నే మానరా
సూటి దప్పి పోయీ నంటా చూడను లోఁగేవు గాని
గాటమున నిన్నుఁ జూచి కన్ను మూయఁ జాలరా ॥కుచ్చి॥

చల మంతా దేరీ నంటా సరసమాడవు గాని
మలసి నేఁ బైకొనక మాన లేనురా
వెలిఁబడే నవ్వంటా వెస నణఁతువు గాని
వొలసి నే నైతే నవ్వకుండ లేనురా ॥కుచ్చి॥

కాయ మరగీ నంటా కౌఁగిలించ కుందు గాని
ఆయ మంటి కౌఁగిలించ కాఁప లేనురా
చేయార శ్రీవేంకటేశ సిగ్గునఁ గూడితి గాని
వేయైనా నీవురముపై వెల్లివిరి యైతిరా ॥కుచ్చి॥ 78

భైరవి

నేఁడుగా నా నుడిమాట నీవల్ల నిజ మాయ
వేఁడి యంటేఁ జల్ల నీవు వెస నూదుకోరురా ॥పల్లవి॥

వన్నెల నే వాడలోనివనితల నాడుకొంటే
నిన్ను సోఁకి రాదు గదా నీ వేల నవ్వేవు
అన్నిటా గుమ్మడికాయ లన్న సుద్ది దడవితే
పన్ని నేఁడు నీ బుజాలు పట్టి చూచుకోకురా ॥నేఁడు॥

మోము లొకరొకర మిమ్ముల నేము చూచుకొంటే
నీ మైఁదప్పు లేదు గదా నీ వేల నవ్వేవు
వోముచు నే నుప్పంటే వుపతాపానఁ బడేవు
యేమిరా నీకు నీకే యింత వెఱపేలరా ॥నేఁడు॥

ఆవల నలసినవా రట్టె విసరించుకొంటే
నీ వలసిరావు గదా నీ వేల నవ్వేవు
భావించి శ్రీవేంకటేశ పట్టి నన్నుఁ గూడితివి
చేవలు దేరిన మీఁద చిగురు గా నేలరా ॥నేఁడు॥ 79

శుద్ధవసంతం

ఎమ్మెకాఁడవై తిరుగ నింత దొర కేఁటికి
దిమ్మరిమాటల నాచేఁ దిట్టించుకోవలెనాఁ ॥పల్లవి॥

పూరకున్న నన్నుఁ దెచ్చి వోరి నీవు వలచిన
వూరసతులఁ జూపి న న్నుడికించేవు
మేరతో నీ కితవైతే మెడఁ గట్టుకొందు గాక
వారి నన్ను సరిచేసి వాదువెట్టవలెనా ॥ఎమ్మె॥

దవ్వులఁ గూచున్న నన్నుఁ దలఁపించి వారిచేత
యెవ్వతెంటా నడిగించి యీసు రేఁచేవు
యెవ్వతె మన్నించినా నీ వేమైనా నిత్తువు గాక
రవ్వగాని యాఁడువారి రాఁపుసేయవలెనా ॥ఎమ్మె॥

తతి నిన్ను నేఁ గూడి తనిసితే నీ తోటి
సతులచే మొక్కించి జంట సేసేవు
సతమై శ్రీవేంకటేశ సవతులయినవారిఁ
బతివెట్టవలెఁ గాక పచ్చిసేయవలెనా ॥ఎమ్మె॥ 80

శ్రీరాగం

మంచ మదె యిల్లదె మాట లేటికే
నించినవేడుకతోడ నిద్దిరించు లోనను ॥పల్లవి॥

యింటికిఁ జెప్పి యంపితి నిందాఁకా నేల రావైతి
వంటఁ గాక తొలఁగితి నట్టె వుండరా
వెంట వచ్చినచెలిచే వింటిమి నీ సుద్దు లెల్లా
వొంటినైనాఁ బవ్వళించు వొక్కఁడవే లోనను ॥మంచ॥

చూచియైనాఁ బొమ్మంటేఁగా సుద్దులు చెప్పి యంపితి
వీ చాయకు రాకు మంచ మెక్కి వున్నదాన
నీచేఁత లన్నియును నీ వెంటనే వచ్చె
కూచుండరా యిఁకనైనా కుదురయి లోనను ॥మంచ॥

యెదురు చూచితిఁగా నీ వేడ నుంటివో కాని
పదరకురా యిది పంతము గాదు
పొదిగి శ్రీవేంకటేశ పోనీక నన్నుఁ గూడితి
వుదుటై యెఁదునుఁ బోక వుండరా యీ లోనను ॥మంచ॥ 81

సామంతం

ఆన లేల పెట్టుకొనే వప్పటి నీవు
లోని కేల తీసేవు లోకమెల్లా నుండఁగా ॥పల్లవి॥

యింటికి నే రాఁగానే యెదురు విచ్చేసితివి
యింటిలో నెవ్వతెనైనా నిడుకొంటివో
వెంటగా నిద్దరము నీ పెండ్లి చవికెలోన
వుంటిమిగా ఆడ కేల వొద్దయ్యా సోదించను ॥ఆన॥

తప్పక నేఁ జూచితేను తలవంచుకొంటివి
తప్ప నీమీఁద నేమైనాఁ దగిలినదో
వొప్పగ మేడ యెక్కుద మూరకే తెర దియ్యఁగ
నప్ప దేమి బయలౌనో అంతేసికి నోపను ॥ఆన॥

కాఁగిట నేఁ గూడఁగనే కడు వెఱఁగందితివి
కాఁగిటిలో నాపెరతి గంటివో నీవు
చేగదేరఁ గూడితివి శ్రీవేంకటేశ్వర యిట్టె
ఆగేవు రతుల నన్ను ఆస యంతో నీకు ॥ఆన॥ 82

శ్రీరాగం

అంతటిది గాకుండితే అది ని న్నిందరిలోన
నింతకు దెచ్చెను చాలు నిందుకే మెచ్చితిని ॥పల్లవి॥

సమ్మాళిగెలు మెట్టి సతి రాజసముతోడ
కమ్మి యొకచెలిమీఁదఁ గరము చాఁచి
తమ్మిమోము విచ్చి నీతో తలవాకిటనే వుండి
యెమ్మెలకే మాటలాడి యేమనేరా నిన్నును ॥అంత॥

వుక్కిటివీడెముతోడ బోలుఁ గొప్ప వెడ జార
వొక్కింత వజ్రాలకమ్మ లొగిఁ గదల
పక్కన నీడకు రాఁగా బారితెంచి చేచేత
జిక్కించి లోన నేరీతిఁ జొక్కించెరా నిన్నును ॥అంత॥

చిగురుఁబెదవి మోపి శ్రీవేంకటేశ నిన్ను
మొగపుల మొలనూలు మోఁ బంచెను
బిగువు గాఁ గిటఁ గూడి పిప్పి సేసె నీ మేను
యెగసక్కాలకు నేఁడు యెవ్వతెరా నిన్నును ॥అంత॥ 83

15.వ రేకు పాడి

మమ్ము నేల చెనకేవు మాటి మాటికి
కమ్మర నిట్టే బండి కాలఁ దన్నవయ్యా ॥పల్లవి॥

పొద్దు వోకుండితే దొడ్డపొంత కయినాఁ బోవయ్యా
వొద్ద నుండి మమ్ము నొకటొక టాడక
వుద్దండాన వెన్నదిన్నవుబ్బు నీకు గలిగితే
కొద్దినాలి నీవు పెద్దకొండ లెత్తవయ్యా ॥మమ్ము॥

చే యూరకుండ కుండితే చీరలు [1]దొంగిలవయా
యీా యెడ మాపై గో శ్శేల చిమ్మేవు
సేయరానిపనులకు చెల్లుబడి గలిగితే
పాయపుగొల్లెతలనే పట్టుకొనవయ్యా ॥మమ్ము॥

మనసు దనియ దంటే మడుగులు చొరవయ్యా
పెనఁగీనా చెమటలే ప్రియ మనక
యెనసితివి శ్రీవేంకటేశ్వరుఁడ నారతి
అనువై నీ కొక్క మనసాయఁ గదవయ్యా ॥మమ్ము॥ 84

శ్రీరాగం

చెలువుఁడ వింక నీ చిత్తము గాక
వలవంత నే నొకరివంటిదాననా ॥పల్లవి॥

కులుకుఁ జూపుల నిన్నుఁ గొసరు టింతే కాక
అలుగ నీతోనే నంత దాననా
మలసీ సొలసీ నిన్ను మాటల దూరుట గాక
అలరి నీ కెదురాడే యంతదాననా ॥చెలువు॥

1 రే పా దొంగులు

నిండినకాఁకలతోడ నివ్వెఱఁగందుట గాక
అండ నిన్నుఁ [1]గైకొనేయంతదాననా
దండియైన తమకాన తలవంచుకొంట గాక
నిండుదొరవైన నీతో నీటుదాననా ॥చెలువు॥

శ్రీవేంకటేశ నీతో సిగ్గున నుండుట గాక
ఆవలిమోమై వుండేయంతదాననా
ఆవటించి కూడితివి అలమేలుమంగ నింతే
వేవేలైనా నీకు వింతదాననా ॥చెలువు॥ 85

శ్రీరాగం

అందరుఁ జూడఁగ నీవురా నీవు
అందుకోలు జాణ వేరా నీవు ॥పల్లవి॥

చాయల కొలువు సందడిలోనే
ఆయము లంటేవు అవురా నీవు
రాయడి మద్దెల రవళి లోనే
కాయజువేదము గర్పించే వేరా ॥అందరు॥

నిలువుటద్దము నీడలలోనే
అల మోవి యానే—వౌరా నీవు
సొలసి యాడే జూజాలలోనే
యులమేవు చన్ను లౌరా నీవు ॥అందరు॥

చెందమ్మిపాదాలు చే నొత్తఁగానే
అందందే కూడేవు అవురా నీవు
విందువలెనే శ్రీవేంకటేరాయ
అందుకే మెచ్చే వేరా నీవు ॥అందరు॥ 86

బౌళి

ఎంత వోరిచిన నెఱుంగడు తన
వింత సుద్దు లెల్లా విడిపింతునా ॥పల్లవి॥

---

1. రే. పా. గైకొని

చూడరే వీని సుద్దులూ చను
జోడు నుంచి మొనచూపె నటా
యేడ నేరిచెనే యింతేసి తన
వీడెపుమోవి వెలయింతునా ॥ఎంత॥

మానఁడే తనమాటలూ నా
సోన చూపు తను సోఁకె నట
యేనెపమునేసీ నిందుకు తను
గాని తిట్లనే కరగింతునా ॥ఎంత॥

వినరే వీనివైనాలు తనుఁ
ననిచి నామోము నవ్వె నటా
యెనసి శ్రీవేంకటేశ్వరుఁడు యిట్టె
చన విచ్చె యింక సాదింతునా ॥ఎంత॥ 87

బౌళి

చెప్పితిఁ జెప్పితిని మాతోఁ జెల్లదు నీ కింకను
ముప్పిరి నున్నది ముందర నిదివో [1]ముసళ్ళపండుగరా ॥పల్లవి॥

అంతేసి నవ్వకురా వోరి అదె నిజమయ్యీని గొల్ల
దొంతులవావులదోమటి దొడుక దోసము నీ కేలరా
యింతకు నే నోపను నీకు యిచ్చకాలు నేరరా
కంతుని దీమపు కంచుఁ బదనులకామిని నింతేరా ॥చెప్పితి॥

కాఁకలు సేయకురా కైతప్పు లే మవునో
పోఁకకుఁ బుట్టేఁడు యెక్కడ చూచిన పాల తుల మోహము
వేఁకపుజవ్వనిని నీ వేసాలు మోసాలురా
మాఁకులమీఁదట ననలవాఁడికి మారుమలతుమురా ॥చెప్పితి॥

కడు బిగించకురా నీ కందువ కౌఁగిటను
వెడగు నాకుచగిరులు నీకును వీఁపున వెడలురా
తడిసెఁజెమటలా మనతనువు లిద్దరికి
తడవిడిచితి శ్రీవేంకటేశ్వర దక్కితి నే నీకురా ॥చెప్పితి॥ 88

---

రేకు. [1] పా. ముసళ

వరాళి

ఆఁటదానిబదుకింత ఆరడి గద్దా
కూటములలోపనులు గుట్టు సేయవలదా ॥పల్లవి॥

దేవునే విన్నవించిన తియ్యముచ్చట లెల్లా
ఆవల నానతిత్తురా ఆకెతోడను
చేవ మీరి నీకు నేఁజేసినసేవలెల్లా
యేవలనైనా రచ్చ కెక్కేటివా ॥ఆఁట॥

చిత్తగించ నవధరించిననాతో పొందు లెల్లా
నిత్తెమును నాటి కవి నేరువుదురా
హత్తి నీ కతలకు లోనైనరహస్యము లెల్లా
కొత్తగాఁ బరులకు వూఁకొనవచ్చేవా ॥ఆఁట॥

కూడేవేళ నేఁ జేసిన గుఱుతైన వూడిగాలు
సూడిదెగా నాపె కవి చూపవచ్చునా
యీడనే శ్రీవేంకటేశ యెనసితి విటు నన్ను
వేడుకపడేదే కాక వెనకతీసేవా ॥ఆఁట॥ 89

ఆహిరి

ఇట్టె పొద్దు గడపీ నెంత మోహమో
పట్టి యేకాంతము లాడీ పై నెంతమోహమో ॥పల్లవి॥

పొలఁతి ని న్నంపుతానే పుక్కిటివీడెపుచద్ది
యెలమిఁ బెట్టీ న దిది యెంత మోహమో
చెలఁగి తాఁ గప్పుకొన్నచెంగావిదుప్పటము
నిలువుఁగాసె వోసెను నీ కిదెంతమోహమో ॥ఇట్టె॥

నిన్నుఁ బొమ్మనఁగ లేక నిలుచుండి కాఁ గిలించి
యెన్నికగా మోవి యిచ్చె నెంత మోహమో
కన్నులఁ దప్పక చూచి కంటసరి మెడలోఁబెట్టి
ఫన్నితలవంచుకొన్నభావమెంతమోహమో ॥ఇట్టె॥

పొంచి తనచెవి తట్టుపుణు'గు నీ చెక్కులను
ఇంచు కించుకే చమరె నెంత మోహమో
కొంచక శ్రీవేంకటేశ కోమలి గూడితి విట్టె
ముంచి వేగమే రమ్మని మొక్కె నెంత మోహమో ఇట్టె 90

16-వ రేకు కేదారగౌళ

అనరే యిట్టె యెనసి దోస మనరే చెల్ల దనరే మీ రాతనితోనే(డు, నా
మనసెల్ల( దనవెంట వెంటనే మరపె నే నెట్టు మఱతునే ॥పల్లవి॥

యేల రా(డే రమణు(డు తన కేమి సేసితినే
వేళతో( దా నిన్నా ళ్లింతకు విచ్చేసు( దా నీడకు
మేలునా యది వలచినవారి మేకుల( బెట్టేది
నాలికా(డు నాచన్నులు కొనగోర నా(టించె నే నింక నేమిసేతునే ॥అనరే

నా(డు నా(డే యీ సుద్ది చెప్పిన నాయంత నే నుందును
వే(డివే(డి కా(కలు రే(చి వెతలు సేయింతురా
ఆ(డుదాననై మూల నుండితే నాసలెల్లా మానునా
నే(డు తనమోవి యిచ్చి కత లెల్ల నేరిపె నే నెట్టు విడుతునే ॥అనరే॥

చాలదా యింతతడవు నాతో సరసము దనకు
ఆలించి యాడ( బొంచు వినీనో అంత మాయకా(డు
తాళ మంటి నట్టు శ్రీవేంకటేశు(డు దగ్గరి నన్ను గూడెను
యేలో నాకు నవ్వు లివే ముంచుకొనె నేడ నుంటి వని యడుగరే॥అనరే

శ్రీరాగం

వేళ గాదు పోకురే వెల(దులు లోపలికి
మేలిమి( దా మిద్దరే మేడపై నున్నారు ॥పల్లవి॥

వాడు( బువ్వులకొప్పుతో వన్నెల మోవులతోడ
తోడ( జిట్లుగందాల దుమ్ములతోడ
వీడెపు సెలవులతో విభు(డు తాను నద్దపు
నీడలు చూచుకొంటా నిలుచున్నా రదివో ॥వేళ॥

చెఱుఁ జెమటలు గార సిగ్గుల నవ్వుల దేర
నెఱుల చిక్కులు దీసి నివురుకొంటా
గిఱుకుఁగన్నుల నిద్రకేఁ గేలఁబులుముకొంటా
మొఱఁగుల నవ్వులతో ముచ్చటాడే రదివో ॥వేళ॥

తిమిరి వొక్కరొక్కరు తేటలమోములు చూచి
సమమోహములు పైపైఁ జల్లుకొంటాను
అమర శ్రీవేంకటేశుఁ డలమేల్మంగయుఁ దాను
తమిఁ గూడి లోలోన దైవారే రదివో ॥వేళ॥ 92

సామంతం

నన్ను వాఁడెఱుఁగు వాని ననుపు నే నెఱుఁగుదు
యెన్నికలు వేరే యాల యెంచీరే చెలులు ॥పల్లవి॥

తొలుతే మోహపుపతి తోడుకరా నంపనేల
తలఁపులే తమకమే తరవు గాదా
మలసి మలసి లోలో మర్మములు సళుపఁగా
యెలమి నిందుకు రా కెటుండనే వాఁడు ॥నన్ను॥

యేకమైన దేహములు యెక్కడ నుండినా నేమి
దాకొన్నప్రాణము లొక్కతగులే కాదా
పైకొనీ గుండెలు మోఁచి పంచబాణము లుండఁగా
చేకొని విరహములు చిమ్మిరేఁచ కుండునా ॥నన్ను॥

యిద్దరముఁ గూడినప్పు డెవ్వరిఁ గొసర నేల
నుద్దులముచ్చటలే సూట్లు గావా
వొద్దికాయ శ్రీవేంకటోత్తముఁడు విచ్చేసి
పొద్దువొద్దున కన్నిటా భోగములే కావా ॥నన్ను॥ 93

రామక్రియ

గబ్బిగొల్లెతలముద్దు ఘనమాయ మాకు నేఁడు
వుబ్బుచు నే చేఁతకైనా నూరకుండే బాలుని ॥పల్లవి॥

యెంగిలి తమ్ములమంటే నెవ్వతె ముద్దాడెనే
బంగారువంటిచెక్కుల పసిబాలుని
బొంగగార మోవితేనె సోఁకించె నెవ్వతే
ముంగిటనిధానమై ముద్దుగారే బాలుని ॥గబ్బి॥

అండఁ జెమటచన్నుల నద్దుకొన్న దెవ్వతే
దండిగా నీరార్చిన తగుబాలుని
నిండుబూతు బండుం డిట్టు నేరిపిన దెవ్వతే
వొండేమి నెఱుఁగక వూరకుండే బాలుని ॥గబ్బి॥

కొప్పుపువ్వు మెడదండ గుచ్చి కట్టె నెవ్వతే
వొప్పుగ దేవరవలె నున్న బాలుని
తిప్పి తిప్పి వీధులెల్లాఁ దిరిగించె నెవ్వతే
ముప్పిరి శ్రీవేంకటాద్రిమూలనున్నబాలుని ॥గబ్బి॥ 94

శుద్ధవసంతం

కొత్తలు గదే వీని కొండుకబాలముద్దులు
చిత్తరుబొమ్మలవద్ద జేరి యాడెఁ గృష్ణుఁడు ॥పల్లవి॥

నీరాటిలోనఁ దన నీడచూచి బాలుఁడంటా
రా రమ్మని పిలిచి రాకుండఁగా
కారించి కడవనీరు కలఁచి చేత వెదకి
వూరకె కానక పొంచివున్నాఁడు [1] కృష్ణుఁడు ॥కొత్తలు॥

నీలపుఁ గంటసరులు నేరేడుబం డ్లంటా
గోలయై నమలఁబోయి కొరుక రాక
వోలి మెత్తగాను వొలిచి యిమ్మని తల్లి
చేలకొంగువట్టి తీసి చెప్పరాని కృష్ణుఁడు ॥కొత్తలు॥

ఆకసముచందురుని నదె వెన్నముద్ద యంటా
ఆకడ చేయి చాఁచి యందఁగ రాక
శ్రీకాంతలోడఁ గూడి శ్రీవేంకటాద్రి యెక్కె
పైకొని పెచ్చుపెరిగి ప్రౌఢాయఁ గృష్ణుఁడు ॥కొత్తలు॥ 95

---

1 రే. పా. క్రిష్ణుండు

ఆహిరి

ఒక్కరీతి వుండినట్టే వుండనియ్యరా నీవు
చక్కనుండ లేవు నేను సమ్మతించఁ జాలను ||పల్లవి||

అలిగి వుండినజాడ నటునే వుండేఁ గాని
బలిమిఁ బట్టకురా సాగిలి మొక్కేను
వెలయు నీ సుద్దు లెల్లా వినినప్పు డెల్లాను
పలుమారుఁ దాపమున బడల నేఁ జాలను ||ఒక్క||

పాసివున్నతమకానఁ బచ్చివొట్టు వెట్టుకొంటే
దోసము గట్టకురా నీ తొత్త నయ్యేను
ఆసల నెవ్వతనైనా నంటక నీ వుండ లేవు
గోసనాసచేసి నిన్నుఁ గోపగించఁ జాలను || ఒక్క||

అంతే వేడుకైతే నీ కేమైనాఁ జేసెఁ గాని
కొంత వూరకుండరా నీ కొమ్మ నయ్యేను
చెంతలఁ గూడితి నన్ను శ్రీవేంకటేశ్వర
యింతటివాడవుఁ నీకు యెదురాడఁ జాలను ||ఒక్క|| 96

17-వ రేకు నాదరామక్రియ

చూడనిచ్చినంతలోనే సుక్కురారమా
యేడ కేడ తనకు నా కిది యేమే విందు ||పల్లవి||

మిక్కిలి బడలే నీ మేనిది యేమంటే
చిక్కితి నీ పాల నంటా చేత మొక్కీనే
వొక్కటంటె వొకటాడి వుండఁ బట్టదో కాని
యెక్కడి కెక్కడి సుద్దు లిది యేమే వీఁడు ||చూడ||

చెదరె నీ యలకలు చిన్నఁబోయె మొగమంటే
అది నీకే సెలవంటా నప్పగించీనే
పొదిగి నావెంట వెంట పొద్దువోదో కాని, నే
నెదురంటె కదురనీ నిది యేమే వీఁడు ||చూడ||

చెంతల శ్రీవేంకటేశ చేయి వట్టే వేమంటే
కొంత గొంత సన్నచేసి గోర నొత్తినే
యింత జాణ గాకుండితే యిన్ని వుపమల నన్ను
యెంత కెంత సేసి కూడె యిది యేమే వీడు ॥చూడ॥ 97

ఆహిరి

ఇంకా నేఁటికి జోలి యేల సేసే విటునాతో
సుంకుల యెంతటిజాణో చూపరా నాకు ॥పల్లవి॥

కొప్పున సంపెంగలు కోరి నీకు ముడిచితి
నప్పటి సేమంతు లున్నవవి యేడవి
యిప్పుడు యెవ్వతో నాపై యీరసాన కింత చేసి
చొప్పు మార్చిన జాణను చూపరా నాకు ॥ఇంకా॥

సరిఁబదకము నీకు చక్కఁగా నేఁ బెట్టితి
నరుదై యున్నది కంఠహార మేడది
వరుస నెవ్వతో నా వలపు తడఁబరచి
చొరువకు వచ్చి నాపెఁ జూపరానాకు ॥ఇంకా॥

చెలఁగి కస్తూరి నీ చెక్కుటఁ బూసితి నింతే
యెలమి నీ తట్టుపుణుఁ గేల వచ్చెను
నెలవై శ్రీవేంకటేశ నిన్నుఁ గూడితి నాచే
సొలయింపించిన జాణఁ జూపరా నాకు ॥ఇంకా॥ 98

కాంబోది

తలవాతిమాట లెల్లా దయ్యె మెలుఁగు
యెలుఁగనిదానఁ గాను యేమందు నేను ॥పల్లవి॥

మంతనము లాడుకొంటా మంచముపైఁ గేరుకొంటా
యింతదడవు నుండరా యిద్దరు మీరు
అంతలో నే రా గానుఁఆపెఁ జూపె యెవ్వ తెంటా
యెంత కెంత న న్నడిగే వేమందు నేను ॥తల॥

అంగము లురసుకొంటా నాయములు ముట్టుకొంటా
యెంగిలిపొత్తొందుకోరా యిద్దరు మీరు
సంగడి నేఁ గూచుండఁగా సతి నా చెలి యనుచు
యింగితానఁ బే రడిగే వేమందు నేను ॥తలు॥

కమ్మి కౌఁగిలించుకొంటా కాయము లుబ్బించుకొంటా
యిమ్ములఁ గూడి యుండరా యిద్దరు మీరు
పమ్మి నే దగ్గరఁ గాను పైకొని కూడితి విట్టె
యెమ్మెల శ్రీవేంకటేశ యేమందు నేను ॥తలు॥ 99

శంకరాభరణం

ఇప్పు డేల పండఁ బడే వేడ బాద నీకు నాపై
గప్పిన యింపు [1]గలిగితే కరుణింతు గాని ॥పల్లవి॥

నవ్వులనే యుండాఁక నాతో వేగించితివి
దివ్వెల వెలుఁగుననే తెల్లవారెను
రవ్వగా నదియుఁ గాక రతి సేసి వచ్చితివి
మువ్వంకఁ బన్నీరు చల్లే మోము చూపవయ్యా ॥ఇప్పు॥

యిచ్చకము నాతో నాడి యెంత నోరు నొచ్చెనో
కొచ్చి యుండవయ్యా నీ చెక్కులు నొక్కెను
ముచ్చటలాడి వచ్చితి మొదల నందరితోడ
పిచ్చుగా ముద్రలు వెట్టెఁ బెదవి యేదయ్యా ॥ఇప్పు॥

కన్నులిఁ జూచి చూచి కౌఁగిట నన్ను నించితి
వెన్న నున్న నూరఁగా వేడు కాయను
యిన్నిఁ జేసి శ్రీవేంకటేశ నన్ను మన్నించితి
వన్నువఁ బాదము దొక్కె నప్ప ణియ్యవయ్యా ॥ఇప్పు॥ 100

బౌళి

రంగ రంగ రంగపతి రంగనాథ, నీ
సింగారాలే తలువాయ శ్రీరంగనాథ ॥ పల్లవి॥

---

1 రే. పా. గలితే

పట్టపగలే మాతోఁ బలచఁగా నవ్వేవు
వొట్టు లేల పెట్టుకొనే వో రంగనాథ
వట్టిమాకు లిగిరించు వడి నీ మాటలు వింటే
అట్టడి పీమేర మీఱకు రంగనాథ ॥రంగ॥

చేతులు చాఁచేవు నీవు చేరి నా చన్నులమీఁద
రాతిరి మాయింటికి రా రంగనాథ
యీతల నీ నవ్వులకే యిక్కువలు గరఁగితి
బూతులఁ దిట్టకుమీ పోపో రంగనాథ ॥రంగ॥

కావేరీరంగమున కాంతపై పాదాలు చాఁచి
రావు పోవు యెక్కడికోయి రంగనాథ
శ్రీవేంకటాద్రిమీఁద చేరి నన్నుఁ గూడితివి
యేవలచూచిన నీవే యిటు రంగనాథ ॥రంగ॥ 101

శంకరాభరణం

ఎదురు గొసరితే యేది వలపు
యెదలోఁ గపట ముంటే యిఁక నేది వలపూ ॥పల్లవి॥

కాంత నీతో నలిగితే కడుఁ బ్రియము చెప్పక
యింతలో మా రలిగితే నేది వలపూ
పంతానకు చెలి నీతో పలుకక వుండితేను
వంతుల కూరకుండితే యేది వలపూ ॥ఎదురు॥

వొంటి నీ మనసు చూడ వువిద యిందు రానంటే
యింటికి నేఁగకుండితే యేది వలపూ
అంటకు మంటాఁ జెలి అదలించు కొంటాఁ బోతే
వెంటఁ దగులకుండితే వెస నేది వలపూ ॥ఎదురు॥

సటలకు నినుఁ జూచి జలజాక్షి తిట్టితేను
యిటులా మొక్క కుండితే నేది వలపూ
ఘటన శ్రీవేంకటేశ కాఁగిటఁ గూడితి వాకె
తటుకున మీకె కాక ధరనేది వలపూ ॥ఎదురు॥ 102

18-వ రేకు శ్రీరాగం

[1] ఎరపరికము లింక నేటికయ్య
పొరుగు వొంతలనే పొసఁగఁగ వలదా ॥పల్లవి॥

నగవున నీతో నమువు నటించఁగ
మగువతోఁబరాకు మానవయ్య
సగముదెగువతో సరసము లాడఁగ
నిగిడి రాజసము నెరపఁగ వలెనా ॥ఎర॥

వంతుకు నీపై వలపులు చల్లే
యింతితోడ బిగు విడేలయ్య
మంతనమున నిను మర్మము లంటఁగ
సంతకూటములు జరపఁగ వలెనా ॥ఎర॥

చెక్కు నొక్కి పై సేసలు చల్లఁగ
మక్కువ వెలఁగులు మానవయ్య
యెక్కువ శ్రీవేంకటేశ కూడితివి
తక్కక రతిఁ జెలిఁ దరమఁగ వలెనా ॥ఎర॥॥ 103

మాళవిగౌళ

మాపై నింత కరుణైతే మంచి దాయను
చూపుల నీ పాటి నన్నుఁ జూచితివిగా ॥పల్లవి॥

నీవు గలిగియుండఁగా నివ్వెఱఁగేల
చేవ దేరి యుండఁగాను చిన్నఁబో నేల
కావరాన న న్నేల గరిసించేవు
యీ విధి బుజ్జగించ నీ కేమౌదు నేను ॥మాపై॥

చేరి నీవుఁ వేడుకోఁగా చెక్కు చే యాల
గారవించఁగా నాకు కన్నీ రేల
వూరకే న న్నేల యింక వొడి వట్టేవు
నారుకొన్నసతులు శానలు గారా నీకు ॥మాపై॥

---

1 ఈ పదము 'ఎఱపఱికము' అని యుండవలెను. మార్చిన ప్రాసచెడును

కాఁగిట నీవు గూడఁగా కాంతాళ మేల
మాఁగినమో వియ్యఁగా మారాడ నేల
దాఁగినఁ బోనీక నన్ను దక్కఁ గొంటివి
పాఁగిన శ్రీవేంకటేశ పంతమింత వలెనా ॥మాపై॥ 104

ఆహిరి

ఏఁటికి నీ మనికితా లింతేసి నీకు
జోటికి నీ వజ్రాంగి జోడనై వుండరాదా ॥పల్లవి॥

మాట లాడనేర దంటా మగువనుఁ బొగడేవు
నీటున నీవైనాఁ గొన్ని నేరుపరాదా
చాటువతో చిన్ననాఁడు చదువని కడమలు
[1]నేటనే యాపెమారు నీవే చదువరాదా ॥ఏఁటికి॥

కడు ముద్దరాలు చెలి కన్నె యంటాఁ బొగడేవు
[2]చిడిముడి నీవు ప్రౌఢఁ జేయఁగరాదా
పొడవుగా వారివారు బోధించేబోధలెల్లా
వడిగా నీ వవి యెల్ల వ్రాసుకొనరాదా ॥ఏఁటికి॥

కపటము నేరదంటా కాఁగి లించే వాపెను
వుపమ లాపెకుఁ జెప్పి వొనరరాదా
యిపుడే శ్రీవేంకటేశ యిదె నన్నుఁ గూడితివి
రపమాయ నాపెనిందు రప్పించ రాదా ॥ఏఁటికి॥ 105

సామంతం

ఔనయ్య మరి యడుగ నేఁటికి
నా నీ వయసులు నయము లిచ్చే ॥పల్లవి॥

కొలువులోపలికొమ్మ మాటాడితే
నిలువెల్ల నిదె నీకుఁ జెమరించె
చెలు లవి చూచి సిగ్గులు వడిరి
చలివాపె నేఁడు జంటవలపు ॥ఔనయ్య॥

---

1 రే. పా. నేఁట 2 రే.పా. చిడుముడి

సరసము నీతో సతి ఆడితే
అరయఁగ గురులాయఁ జెనకులు
పొరుగువారెల్ల పొరచి చూచిరి
తెరదీసి నిదె తెగ నాసలు ॥జాణయ్య॥

కాఁగిటిలో నిన్ను కాంత గూడితేను
మాఁగి నీ మోవిని మంచితేనె చిందెను
ఆఁగిరి శ్రీవేంకటాధిప సతులు
యేఁగుఁ బెండ్లిసేసె నీడనే రతులు ॥జాణయ్య॥ 106

శ్రీరాగం

బోన మెల్లా చల్ల నారి పొద్దు వోయను
పూని నేము నీకు నిట్టె బుద్ధి చెప్పవలెనా ॥పల్లవి॥

పొత్తుకుఁ బిలిచితేను పొలఁతి దా సిగ్గువడి
చిత్తములోఁ గొంకి చెక్కు చేతఁ బెట్టీని
హత్తి యాపెకు నీమీఁదియాసలెల్లాఁ బెట్టేవు
బత్తి గలిగితే చెయ్యిఁవట్టి తియ్యరాదా ॥బోన॥

కడి చేసి చేతి కియ్య గా నింతి నవ్వుకొంటా
చిడిముడి మారుమోము సేసుకొనీని
అడరి రాదాయ నంటా నాపెతో నలుక లేల
కడు నీకు వేడుకైతే కమ్మి మొక్కరాదా ॥బోన॥

సతిఁ గాఁగిలించి పట్టి చవులు నోరి కియ్యఁగ
రతి బువ్వ మారగించి రమణి మెచ్చె
యితవై శ్రీవేంకటేశ యీ యలమేలుమంగను
మతకానఁ గూడితివి మరి వేళ లేదా ॥బోన॥ 107

ఆహిరి

ఇంతలో నిట్లనైతే యింతి గేలిసేయదా
చింత దీర నాపె కిట్టె చెప్పరాదా ప్రియము ॥పల్లవి॥

తురుము నలఁగను నీతొడ మీఁదఁ బవ్వళించి
తరుణి నీ కెమ్మోవి తప్పక చూచి
సిరిమించ నవ్వితేనే చెక్కులెల్లాఁ జెమరించె
నరగన్ను మోడ్చి చూచే వాడరాదా మాటా ॥ఇంతలో॥

గక్కన వాలారుగోళ్ళ గడ్డము వట్టి యూఁచి
మిక్కిలి కామిని నీతో మేలమాడఁగా
నిక్కి నీకడకు వచ్చి నివ్వెఱఁగై కరఁగుచు
యెక్కువ మై పులకించే వియ్యరాదా వీడెము ॥ఇంతలో॥

పేఁపునఁజన్నులు మోపి వెలఁది కౌఁగిటఁ గూడి
యేపునఁబెక్కు చేఁతల నెలయింపఁగా
ఆఁపలేక శ్రీవేంకటాధిప నీవే యాకె
పై పైనే కూడేవు పట్టరాదా మనసు ॥ఇంతలో॥ 108

భైరవి

ఏ వలపుదానవే యిందులో నీవు
యీవల నావలను నీ యెమ్మె లేమి చెప్పెనే ॥పల్లవి॥

చెప్పరాదే నీ వలపు సిగ్గు విడిచి యేమైనా
గొప్పలుగా నచ్చు వ్రాసుకొన్నదానవా
అప్పటి మానవే నీవు అతనిఁ గానని వేళ
వుప్పరాలై (?) అగ్గళ్ళ వురికినదానవా ॥ఏ వలపు॥

ఆయ లేవే నీ వలపు అతనికి సెలవుగా
చేయార ముంగురు లందిచ్చిన దానవా
వేయి నేల చెప్పేవే విభునికి సొమ్మెల్లా
పాయక యెదురు వెట్టి పనిగొన్నదానవా ॥ఏ వలపు॥

యింత యేలే నీ వలపు యింటివారి మఱపించి
పొంతఁ దప్పు పైఁడివట్టి పొందేదానవా
యింతలో శ్రీవేంకటేశుఁ డితఁడిట్టె నన్నుఁ గూడె
వెంతఁ దప మిందుకే సేసినదానవా ॥ఏ వలపు॥ 109

19-వ రేకు హిజ్జిజి

అప్పటి నాకు మోహించే వదియుఁ జాలక నీవు
ముప్పిరిగొనె నిట నీముందరఁ గోరికలు ॥పల్లవి॥

యువ్వల నావల నీకు నిద్దరు సతులపొందు
వువ్విళ్ళూరఁ గలిగెఁగా వొక్కమాటే
వువ్వులు దొంతరలై వూఁచుఁ గాక తమవులు
కువ్వని పేరులవలె గూడేది యరుదు ॥అప్పటి॥

ముద్దుముద్దువలె నీకు మూఁకగొల్లెతలపొందు
వొద్దనుండఁ గలిగెఁగా వొక్కమాటే
యెద్దులబంతి గట్టుదు రెండైనా మగువల
కొద్దిమీఱ బంతిగట్టి కూడేదే యరుదు ॥అప్పటి॥

బలిమి నన్నుఁ గలసి పదారువేలసతుల
వొలిసి కూడితివిగా వొక్కమాటే
కలగూరగంప గద్దు గాక శ్రీవేంకటేశ్వర
కులములొక్కటిగాఁ గూడేదే యరుదు ॥అప్పటి॥ 110

రాయగౌళ

ఏల నీకు జాణతనా లింతలో నాతో
కోలుముందై తియ్యఁబోతే గోడపై సున్నాలు ॥పల్లవి॥

మగనాలివాటలు మంచినీటితేటలు
తెగనాడ రట్టే మోవితేనెపూటలు
సొగసి కొలనిదరిఁ జూచితివి తొల్లి నీవు
నగ నేల నీ వలపు నానని సనిగెలు ॥ఏల॥

వెలయాలిచేఁతలు వింతబయలింతలు
కొలదిఁ వెట్టరు కొనగోరిగీఁతలు
కలుగుఁబో యింకా నీవు గడియించుకొంటేను
పిలిచిపెట్టఁగఁ బోతే బియ్యపుఁబణ్యారము ॥ఏల॥

జవరాలిపొందులు చలివేఁడివిందులు
నవకపుచన్నులు గౌనాలగొందులు
యివల శ్రీవేంకటేశ యెనసితి విటు నన్ను
కవగూడకున్న చింతకాయలకజ్జాయము॥ఏల॥ 111

రామక్రియ

ఏమిటికి నింతేసి యింత కోపఁగలనా
వోముచుఁ దాఁగలఁడని వుండేదే చాలదా ॥పల్లవి॥

యెగసక్కెలకు నేము యిద్దరము దగ్గరితే
తగవు దేరిచేవాఁడు తానే కదే
తెగువలు నెరపఁగా తియ్యనిమాట లాడి
వగపులు దీర్చేటివాఁడు దానే కదవే ॥ఏమిటి॥

చయముగ నేను వారు జగడాల నలసితే
దయఁ దలఁచేవాఁడు తానే కదే
నయ మెఱుఁగనిమమ్ము నంటునఁ జుటాలఁ జేసి
ప్రియముచెప్పేటివా డుఁబెరసి తానే కదవే ॥ఏమిటి॥

అలరి కోపముతోడ నాపె నేను గొసరితే
తాలిమితో నుండేవాఁడు తానే కదే
యీవల శ్రీవేంకటేశుఁ డిటు మమ్ముఁ గలసెను
వాలాయించి పంత మిచ్చేవాఁడు తానే కదవే ॥ఏమిటి॥ 112

ముఖారి

ఇంతకంటెనేమి సేతు నింకా నానతియ్యవయ్య
కాంత లిందరూ మెచ్చఁ గడమాఁ జేసెను ॥పల్లవి॥

చేకొని నీ వదనము చెంగలించవలె నంటా
నీకాంతఁ బొగడుదు నీ ముందరనే
ఆక డీకడ నీ మేనుబ్బై యుండవలె నంటా
జోకల నీదేవులసుద్దులే బొగడుదు ॥ఇంత॥

సారెకు నాతో నీ విచ్చకమ్మై నవ్వుదు వంటా
ఆరయ నీయాండ్లపై నానవెట్టుదు
ఆరీతి నీ విట్టె మాయండ నుండవలె నంటా
యేరా నీ మోహపువారి నింటికి నేఁ దెత్తును ॥ఇంత॥

గక్కున నా రతివేళ కరఁగుదువో యంటా
తక్కి నీ లేమల నేర్పు దలఁపింతును
యెక్కు వెఱిఁగి శ్రీవేంకటేశ నన్నుఁ గూడితివి
మక్కువ ప్రాణసతులమారై నేఁ జొక్కింతును ॥ఇంత॥ 113

రామక్రియ

ఎన్నటి కెన్నటి పొందు లేవే తాను
సన్నల తా వద్దనీని సాదా తాను ॥పల్లవి॥

మొక్కలాన నీవు నేను మోరతావు లాడఁగాను
చక్కట్ల చెప్పవచ్చీ సవతే తాను
వుక్కుమీరి నే నిన్ను వుద్దండాలు సేయఁగాను
దిక్కై వచ్చీ నీపాలి దేవరా తాను ॥ఎన్నటి॥

కొలఁది మీ రిద్దరము కొంగులు వట్టి తియ్యఁగా
సొలసి యడ్డాలు వచ్చీఁ జుట్టమా తాను
బలిమి నీచేత నేను బాసలు సేయించుకోఁగా
యెలమి ని న్నదలించీ యేలికా తాను ॥ఎన్నటి॥

జట్టిగొని మనలోన సరసము లాడఁగాను
అట్టె యందులకు వచ్చీ నాలా తాను
నెట్టన శ్రీవేంకటేశ నీవు నన్నుఁ గూడఁగాను
గుట్టున బుద్దులు చెప్పే గురువా తాను ॥ఎన్నటి॥ 114

సామంతం

సారిది మీా సరితలు చూతము గాక
అరిది మమ్మేల సాకి రడిగేరు మీారు ॥పల్లవి॥

చెలిమికాఁడ వు గాన చెలి నీకు వెట్టెఁదమ్మ
మలసి నవ్వులు నవ్వ మాకేల
బలిమికాఁడవు గాన పట్టి నిన్నుఁ దియ్యఁగాను
అలరి యడ్డాలు రా నంత మా కేలా ॥సారిది॥

చేకొద్దివాఁడవు గాన చెప్పె నీకుఁ బను లెల్లా
మాకు నిన్ను గేలిసేయ మఱి యేలా
పైకొన్నవాఁడవు గాన పడతి రాకొట్టు గొట్టె
కైకొని మీమాటలు వంకలు దిద్ద నేలా ॥సారిది॥

మేనఁవాడ వటు గాన మెడఁగట్టుకో నిచ్చె
తానే యలమేలుమంగ తమక మేలా
పూని శ్రీవేంకటేశుఁడ పొందుగా మ మ్మేలితివి
కానీలే మి మ్మెఁఱిగితి కడమ లింకేలా ॥సారిది॥ 115

## 20-వ రేకు ముఖారి

అంగన నీపతి రప మాయఁ గదవే
ముంగిటి సిగ్గులు పెద్ద మోపాయఁ గదవే ॥పల్లవి॥

నగవుకొలఁది గాదు నాలి నీ చెక్కుచెమట
దగదొట్టి పయ్య దంతాఁ దడిపెఁ గదే
పగటు నీ చన్ను లంటి బట్టబాయటఁ బడెను
వొగి నొకటి సేయంగ నొకటాయఁ గదవే ॥అంగన॥

పెనఁగేకొలఁది గాదు పెట్టుకొన్న నీ తురుము
పనివడి విడువా ముడువా బట్టె గదవే
నమువున నందు వంక నా టి కొనగోరి వాఁడి
గువిసీ కలకాలము గుఱుతాయఁ గదవే ॥అంగన॥

కూడినకొలఁది గాదు గుంపులైన పులకలు
ఆడనే సొమ్ములు బిగువాయఁ గదవే
తోడ శ్రీవేంకటేశుఁడు దొమ్మిరతులఁ గలసె
చూడఁ జూడ నవ్వ లెల్లా నూడిదాయఁ గదవే ॥అంగన॥ 116

పాడి

నెట్టన యీ మాటలకు నేనా నీకు
యెట్టవెదురుకట్ల నింక నేటి యానలు ॥పల్లవి॥

అండ నున్నచెలు లెల్లా అట్టే చుట్టాలై వుండఁ గా
నిండుకొన్న లాఁతిదాన నేనా నీకు
వండవండనట్లుగా వారిఁ జూచి నవ్వేవు
యెండ లెల్లా నీడ లాయ నింక నేటి యానలు ॥నెట్టన॥

యిరుగుపొరుగువారు ఇచ్చకము లాడఁగాను
నెరవుగా నిష్ఠూరిని నేనా నీకు
కరఁగి వెలిచే వా కతలెల్లా నీసొమ్ము
యెరవు పతములాయ నింక నేటి యానలు ॥నెట్టన॥

చొమ్మి డిగవువారు తొల్లే నీకు లోనుగాఁగ
నెమ్మినందుకుఁ దోడు నేనా నీకు
కమ్మర శ్రీవేంకటేశ కలసితి విటు నన్ను
యెమ్మె లెల్లా నెరవేరే నింక నేటి యానలు ॥నెట్టన॥ 117

శ్రీరాగం

మగవాఁడు ధీరుఁడు మనసు విప్పఁగ నోపు
నగవయ్యా ఆపెతోను నాథుఁడవు నీవు ॥పల్లవి॥

నేరుపరియైనదే నిండుకొని యుండ నేర్చు
నారీతి నాలిడికత్తె ఆడు వెంగేలు
మేరతోఁ గోపించ వద్దు మెచ్చ వద్దు అంతలోనే
ఆరితేరి నీచేతిది ఆఁటదానిగుణము ॥మగ॥

చనవరియైనది సమ్మతించు నన్నిటికి
పెనఁగి మంకువోజది పెచ్చువెరుగు
కినియఁగ వద్దు మళీ కిందుపడి మొక్కవద్దు
అనయము నీచేతిది ఆఁటదానిగుణము ॥మగ॥

వలపు గలిగి వడివడిఁ దా నింటికి వచ్చు
పెలుచుపంతాలది పిలిపించును
యెలమి శ్రీవేంకటేశ యింతి నిట్టే కూడితివి
అలరఁగ నీచేతిది ఆఁటదానిగుణమా ॥మగ॥ 118

ఆహిరి

నీవే యెఱుఁగుదువయ్యా నే నేమీ నెఱుఁగను
చేవదేరి యేమి మేలు సేయఁ గోరినాఁడవో ॥పల్లవి॥

వెక్కిటిచేతితోడ వెఱఁగు నూసియుండఁగా
మొక్కలానఁ బైకొని ముట్టఁ జూచేవు
దిక్కుల నీలో నింత తెగువ గలవాఁడవు
యెక్కడ నెవ్వతెవొద్ద నేమి సేసితివో ॥నీవే॥

మంతనాన యింటిలోన మఱచి నే నుండఁగాను
చెంత నావొద్దిబాగాలు చేతఁ దీసేవు
యింతేసి పనులకు నేవగించనివాఁడవు
వింతవారివొద్ద నెంత వెరవు మాలితివో ॥నీవే॥

సిగ్గుతో నెపా లూరకే సేసుకొని నే నుండఁగా
దగ్గరి న న్నిట్టే కూడి తమకించేవు
యొగ్గవక శ్రీవేంకటేశ యింతటివాఁడవు
వెగ్గళించి యెందెందు వెల్లివిరి య్యైతివో ॥నీవే॥ 119

సామంతం

ఇందరునుఁ జూడఁగా నీ కెంతబలువు
విందువెట్టె మోవితేనె విడు విడవోయి ॥పల్లవి॥

పవ్వళించి నా మీఁది పయ్యదకుఁ బెనఁగేవు
యెవ్వతె నీకుఁ జెప్పె నీ బుద్ధులు
దువ్వటపుచీర యిది తొల్లే కడు నునుపు
పువ్వువలె జారీ నిట్టే పో పో విడవోయి ॥ఇందరు॥

వింతవుంగరము వెట్టి వేలు వట్టి తీసేవు
యెంతతడవు నే నుండి యెంచుకొంటివో
చెంతల నా గో రున్నది చేయమ్మ్రికం బె వాఁడి
పంతములు మాతోనుఁ జెప్పక విడవోయి ॥ఇందరు॥

వొడివట్టి తీసి నన్ను వొక్కటై కాఁగిలించితి
వడరిఁ శ్రీవేంకటేశ అప్పుడే నీవు
జడియ గొండలవంటిచన్నులు మిక్కిలి నొత్తే
వెడఁగు నీయాసోదాలు విడువడవోయి ॥ఇందరు॥ 120

ఆహిరి

అందుకే లోఁగేఁ గాక అలిగితినా నేను
అందముగా నీమాట లడుగరే విభుని ॥పల్లవి॥

కోమలపుమేనివాఁడు కొండలవంటిచన్నుల
నేమని వొత్తుదునే న న్నేల పట్టీనే
దీమసపుతోడితాను దేవరవంటివాఁడు
యీమేరఁ దనమోవియెంగి లేమిసేతునే ॥అందుకే॥

పూని నల్లఁగలు వలపోగువంటి తనమీఁద
యేనిగెనడపుపాదా లెట్టువేతునే
పానఁబట్టినచూపుల జగములేలేటివాని
కొనలుకొనలుగాఁగఁగుచ్చి యె ట్టెత్తుదునే ॥అందుకే॥

శ్రీవేంకటేశ్వరుని చిగురు నా చేతుల
కావరించి నే నెట్టు కాఁగిలింతునే
ఆవటించి తానే కూడినటువంటి చెమట
వావిరి తనపై నెట్టు వడియింతునే ॥అందుకే॥ 121

21-వ రేకు శ్రీరాగం

ఇందర మున్నారము యెవ్వతె యేచూపు చూచె
అందముగా నీవే నా కానతియ్యవయ్యా ॥పల్లవి॥

సిగ్గువడ్డచూపులు చిఱుతలై మీఁదఁ బారు
దిగ్గన లోనైనచూపు తీగెసాగును
యెగ్గువట్టినచూపులు యీడా నాడా మలసును
దగ్గరి పైకొన్నచూపు తగులై నిలుచును ॥ఇందర॥

ఆసపడ్డచూపులు అంచలంచలై వచ్చు
వేసారుకొన్నచూపు వేళమే మళ్ళు
రోసపుచూపులు మించురూఢిఁ గడకండ్లను
వాసులచూపులు తమవద్దనే వుండును ॥ఇందర॥

వొలసీ నొల్లనిచూపు వోరలై కడఁబారు
వలసినచూపు పరవశ మందించు
యెలమి శ్రీవేంకటేశ యిటు నన్నుఁ గూడితివి
తెలును నన్నియు నీకే దిమ్మరివి గనక ॥ఇందర॥ 122

## పాడి

ఏమిరా నన్ను నే లనేవు నీవు
కామించినట్లానే కా దనేనా ॥పల్లవి॥

పిలువనా నిలువనా ప్రియముతో నీయెదుట
చెలుంచే నవ్వుటఁ జెప్పి యుంపనా ॥ఏమిరా॥

పెనఁగఁగ నేలరా బిగిసేవు నాతో
వినయముల నే నిన్ను వేఁడుకొననా ॥ఏమిరా॥

శ్రీవేంకటేశ నన్నుఁ జెలరేఁగి కూడితివి
దేవుఁడవు నీకు నే దేవులనే కానా ॥ ఏమిరా॥ 123

## కన్నడబంగాళం

వాఁడే నీపతి వాఁడే సరసుఁడు వాఁడే చతురుఁడు
నేడు నీ కీ సిరులు దొరకెను నీవుసేసినభాగ్యమే ॥పల్లవి॥

తమక మేటికే యాతఁడే యీడకు తానే రాఁగాను
రమణి నీవే విన్నవించవే రతిరహస్యములు
జమళి సిగ్గుల నాడఁజాలక సతుల నంపుదురా
కొమెర వయసిదే చేతి కబ్బెను కొంక నేమిటికే ॥వాఁడే॥

వినయ మేటికి ఆతఁడే నిన్నును వేఁడుకొనఁగాను
మనసు నీవే కరఁచఁ గదవే మర్మములు రేఁచి
చెనకువేళల నీవు లోఁగుచు చెలుల నంపుదురా
వినవే నేర్పులు నీకుఁగలుగఁగ వెనకతియ్యకువే ॥వాఁడే॥

నగవు లేటికే శ్రీవేంకటనాథుఁ డొరయుఁగను
అగడు నీవే సేయఁ గదవే ఆతనిఁ గుచములను
మగఁడు నీవునుఁ గూడి తగవులు మమ్ము నడుగుదురా
నిగిడి నీకే తెలుసునింకను నీవు లోఁగకువే ॥వాఁడే॥ 124

ముఖారి

బాపు బాపు నీ వింతపనివా డవైతిగా
తీవుల నాఁటదానిచే తీరుకువచ్చితివి ॥పల్లవి॥

కందువ నీచేతు లెల్లా గట్టులై వున్నవి వే
గందము దీసిత్తువా కాంతకు నీవు
అందమై వాచకపుమాట లాడేవు సారె నాపె
పొందులఁ జదివించునా పొస్తకములు నిన్ను ॥బాపు॥

యేకడనుఁ జూచినాను యెఱ్ఱనాయ నీ గోళ్ళు
ఆకు మడిచి యిత్తువా ఆమెకు నీవు
చేకొని నీ తురుమెల్లా చెదరి వున్నది నేఁడు
పోకుమని నీ నెత్తి పూవులు మోపించెనా ॥బాపు॥

అనుకొని నీపచ్చడ మదే పసపై వున్నది
పానుపుగా బరతువా పడఁతికిని
మోనాన శ్రీవేంకటేశ ముంచి నన్నుఁ గూడితివి
కానిమ్మని వలపులు కలయఁ బెట్టించెనా ॥బాపు॥ 125

భైరవి

తమక మేలే యింకను నీతలఁపు లాతఁ డెఱుఁగు
సముకమందు నేఁడు నీ చలములెల్లాఁ దీరీని ॥పల్లవి॥

సేయరాని బాస లతఁడే సేసెఁ గదవే నీకు
మాయదారియలుక యిటు మఱవఁ గదవే నీవు
ఆయ నాయ రావే అతఁ డదివో వున్నవాఁడు
కాయ మంటినపుడే నీ కపటమెల్లాఁ బాసీని ॥తమక॥

కన్నెనాఁడే యతఁడూ నీకుఁ గన్నునేసినాఁడూ
యెన్నరాని బిగువు యింక యేల సేయ నీవు
తన్నుఁదావే యిటకుఁ దగులఁదీసినపుడే
నిన్నమొన్నఁ గలవి తన నింద లెల్లఁ బాసీని ॥తమక॥

చిందనూరిలోన నీకు చేయి చాఁచె నితఁడూ
మందెమేళ మేలే వాని మానలేవు నీవు
కందు వలర నగుతా యిట్టె కనకరాయఁ డిపుడూ
విందువలెనే యెనసె శ్రీవేంకటేశుఁ డితఁడు ॥తమక॥ 126

లలిత

సొలు సొలు మాటలు సక్కనుండవు
జోలికాఁడ మమ్ము నేల సొలసేవు నీవు ॥పల్లవి॥

వుట్ల మీఁదటి సుద్దు లో హెూ యిన్ని యాసారాలు
సెట్లు శామలలోనిసేఁతలు మావి
వుట్లువూరువా లెత్తి పొగడుదునో వుండేవో
గట్లు మా సన్ను లేల కదిసేవు నీవు ॥సొలు॥

మందగోసుటాలలోనిమనికి నీవుండేది
పందిటిగవులలోనివడుక మాటి
చిందరవందరవని చెప్పదునో వుండేవో
అందనిపండ్ల కేల యఱ్ఱు చాఁచే విపుడు ॥సొలు॥

పిల్లఁగోవి రాగాలు పెలుసు నీ మాటలు
కొల్లగా మజీ పిక కూఁతలు మావి
యెల్లగా శ్రీవేంకటేశ యిట్టె మమ్ముఁ గూడితివి
సెల్లు నీకు నేమయినా సేయవయ్య యింకను ॥పాలు॥ 127

22-వ రేకు సామంతం

దొమ్మిసరసాలాడితే దొరతనాలు సెల్లునా
వుమ్మడినే సక్కనాయ నుండవయ్య [1] నాయఁడా ॥పల్లవి॥

వోసోసి నీవనఁగా వోరోరినేననఁగా
బేసిసరి మాట లివి బెరసి గారా
కాసు సేయని పనికి కల్లలు గారులు నీపై
మోసి రాఁగా మళ్ళీ మళ్ళీ మొక్కవద్దు నాయఁడా ॥దొమ్మి॥

సేయి నీవు లేయఁగా సెనకి కాలుఁదాఁకగా
నాయము వెంటవెంటనే నడసి గారా
ఆయములు సోఁక నాడి అలిగి నే నుండఁ గాను
...కాయకమై మా వేళ గాయముద్దు నాయఁడా ॥దొమ్మి॥

కాఁగిట నీ వంటఁగా సక్కని నాగోరు దాఁకఁగా
సేగలెక్కి వలపులు సిమిడి గారా
యేగి వచ్చి శ్రీవేంకటేశుఁడవై కూడితివి
బాగుగా యింతేసి కిందుపడవద్దు నాయఁడా ॥దొమ్మి॥ 128

రామక్రియ

ఇన్నిటా నాకుఁ జుట్టా లింక నెవ్వరు
మన్నించితివి వేళ మరి చెప్ప నున్నదా ॥పల్లవి॥

వెక్కసపుఁ గోరికల విరహమే నాది గాక
నెక్కొన్న తనువు కాఁక నీది గాదా
చెక్కునఁ బెట్టిన యట్టిచేయి నా డింతె కాక
చిక్కి దయదల చేటి చింత నీది గాదా ॥ఇన్నిటా॥

---

1 నాయఁడు = నాయకుఁడు. రే.పా. నాయిఁడా

చిమ్మిరేఁగేయట్టి చిఱుఁ జెమటలే నాది గాక
నెమ్మది నింతా మోఁత నీది గాదా
కమ్మి కాటుక కన్నుల కాలువలు నావి గాక
తమ్మిచేతఁ దుడిచేటి తడి నీది గాదా ॥ఇన్నిటా॥

దగ్గరి నిన్నుఁ గూడేటి తమకమే నాది గాక
నిగ్గులరతియలపు నీది గాదా
వెగ్గళపు నిట్టూర్పు శ్రీవేంకటేశ నాది గాక
బగ్గన నవ్విన నవ్వు పైపై నీది గాదా ॥ఇన్నిటా॥ 129

## సామంతం

కలగంప వలపాయ కాదా మరి
కల దెచ్చి పై వేసేవు కాదా మరి ॥పల్లవి॥

యెక్కడో యెవ్వతెసుద్దు లిటు నీమతిఁ బారితే
గక్కన నాతో నవ్వేవు కాదా మరి
దక్కియున్నయాపె మీఁది తమక మిట్టె తలఁచి
కక్కసించేవు రతికి కాదా మరి ॥కలగంప॥

ఉరమైన నీమోహ మిట్టె పైఁ గుమ్మరించి
కరఁగి చెమరించేవు కాదా మరి
యెరవుల కాతరాన యెదిరి ని న్నెఱుఁగక
గరువపు మా టాడేవు కాదా మరి ॥కలగంప॥

చలివాసి ఆపెనీడ సరిచేసు లాడుకొంటా
కలసితి విటు నన్ను కాదా మరి
చెలులెల్లా నొక్కటె శ్రీవేంకటేశ్వర నీకు
కలిగె నిద్దరి మేలు కాదా మరి ॥కలగంప॥ 130

## దేసాళం

పెట్టినవి నీ సొమ్ములు కట్టినది నీ రెంటెము
ఉట్టిదాన నేను యేమి చూచేవయ్యా ॥పల్లవి॥

కతలు చెప్పితి నీకు కైకొని వేగినంతాను
వెతల చెమట లార విసరితిని
మతిలో నున్నపనులు మఱి నే నేమి నెఱుఁగ
నతుల నాయింటి కేల సారె నంపేవయ్యా ॥పెట్టిన॥

నిద్దుర వోకుండఁగాను నీ వొద్దనే కూచుండితి
గద్దించి నీ కాఁక దేర కప్ప విచ్చితి
సుద్దులే కాని యింకా చుట్టరికా లెఱుఁగను
పెద్దరికాలకు నేల పిలిపించేవయ్యా ॥పెట్టిన॥

పానుపుపైఁ బొరలఁగా పడఁతి నీకుఁ దోడుగా
కానిమ్మని వెలయఁగాఁ గౌఁగిలించితి
మౌనాన నుండితి గాని మరి నిన్ను బాసడుగ
పూని శ్రీవేంకటేశుఁడ పొగడ నేలయ్యా ॥పెట్టిన॥ 131

ముఖారి

ఆసోదకాఁడవు నీ వన్నిటాను
ఆ సుద్దులే యడిగి నీ వానతియ్యవయ్యా ॥పల్లవి॥

చిడిముడి నాచేయి చేత [1]బిగ్గఁ బట్టుకొని
కడు నాపెచెవిలో నేకత మాడేవు
తడఁబడి వలపులు దండనుండి యిద్దరిలో
వడిసెఁ జెమటలు యెవ్వతెకుఁగా నయ్యా ॥ఆసోద॥

పంతమున నామీఁదఁ పాదములు చాఁచుకొనే
పొంత నాపె చన్నులపైఁ బొరలేవు
బంతి నున్నారము నేము పచ్చిపులకలు మీకు
దొంతులాయ చెక్కులనే తొయ్యలికి నయ్యా ॥ఆసోద॥

కనుసన్నలనే నన్ను కందువ కౌఁగిటఁ గూడి
వెనక నాపెనుఁ గూడి వెస నవ్వేవు
ఘనుఁడ శ్రీవేంకటేశ కలగల పాయ మేలు
ఘనమాయ కళలు యేకతలకు నయ్యా ॥ఆసోద॥ 132

---

1 బిగ్గ = బిగ

భైరవి

మేలే యిన్నియును నామీఁద మోఁపేవు
వాలాయించి నిన్ను మోచి వచ్చినవె కావా ॥పల్లవి॥

చెక్కు లేల చెమరించెఁ జెలియా
అక్కడ నీపతి కడ కంపఁగానే పో
పొక్కి నేలే నీమోవి పొలఁతి
నిక్కి వేఁడిమాట లెల్లా నీ వాడు మనవా ॥మేలే॥

కన్ను లేల యట్టినాయ కలికి
పన్ని కస్తూరి నాచేతఁ బతి కంపవా
విన్నక బుసకొట్ల మెఱసే వేలే
యిన్నిటా నాతనికడ కెడతాఁకించఁగఁబో ॥మేలే॥

కొప్పేల వెడ జాఱెఁ గోమలి
ముప్పిరి నీ వతనికి మొక్కు మనవా
యిప్పు డబ్బె శ్రీవేంకటేశు పొందులే
అప్పుడే నీవల్ల నాకు నందెనే యిన్నియును ॥మేలే॥ 133

23-వ రేకు గౌళ

ఇంతలోనే వేగిరమా యిదివో నీవు
పంత మిచ్చి యిప్పుడే పదరితి వయ్యా ॥పల్లవి॥

సిగ్గువడ్డదానికే చెలరేఁగుఁ బ్రియములు
వెగ్గళించినది యే వేళమే కిందు పడును
యెగ్గులు వట్టిన దిది [1] యియ్యకోలుకువచ్చు
తగ్గి యాపె కేల లోఁగి తమకించేవయ్యా ॥ఇంత॥

కోపగించుకొన్నదే కోరి శాంతానకు వచ్చు
చేపట్లకు వచ్చినదే సేవ లన్నియుఁజేసును
పైపై కొట్లాడినదే పలుకుఁ దేనెలు చిందు
యీపాటికి నిట్టే యాపె కేల లోఁగేవయ్యా ॥ఇంత॥

1 రే.పా. ఇయ్యకోళకు

బొమ్మల జంకించినదే వూచిఁ చిఱునవ్వు నవ్వు
నమ్మిక బాస గొన్నదే నంటున నుండు
యెమ్మెల శ్రీవేంకటేశ యీాపె యలమేలుమంగ
కమ్మి కూడే వింక నేకడ లోఁగేవయ్యా ॥ఇంత॥ 134

సాళంగనాట

అందు కేమి దోసము అంతవాఁడ వౌదువయ్య
గందము పూసినయట్టి కపురా (?) యిది ॥పల్లవి॥

అప్పుడే నాతో మాటలాడి యీాపెతో నాడేవు
కప్పురముదిన్ననోరి కపురా యిది
యిప్పటి నీ మేనిరేక లిటు నటు చాఁచేవు
తప్పనిరచ్చల దొరతనమా యిది ॥అప్ప॥

చాయల సన్నల రెంటా సరిఁదూఁగఁ దిరిగేవు
పాయపు మదముతోడి పంతమా యిది
చేయి చాఁచి వొండొరుల చేతులకు మొక్కించేవు
నీయంకెకు వంచుకొనే నేరుపా యిది ॥అప్ప॥

గక్కున నిద్దరి నిట్టె కౌఁగిలించుకొంటి విదె
పక్కనఁ బాలుదాగిన బలిమా యిది
మక్కువ శ్రీవేంకటేశ మమ్ము మెచ్చే వప్పటిని
మొక్కలపు రతులలో మోహమా యిది ॥అప్ప॥ 135

పాడి

ఏమి సేసితివో యయ్య యిందుఁ గాని పొద్దు వోదా
రామను వేఁడుకొందువు రావయ్య లోనికి ॥పల్లవి॥

వుండుండి దిగ్గన లేచి వువిద లోని కేఁగి
పండఁబడె చింతతోడ పానుపుమీాఁద
అండనే మేనిసొమ్ములు అవే పెట్టెలోనఁ బెట్టె
చండి సేసి యడిగిన చక్క నాకుఁ జెప్పదు ॥ఏమి॥

అప్పటి నంతటఁ బోక అంగన తెరలోనుండి
విప్పుచు నీపచ్చడము వెలివేసెను
తొప్పఁదోఁగేఁ జెమటకస్తూరిబొట్టు పట్టుగాఁగ
యిప్పుడే తా దిద్దుకొని యేఁటి కన్నా మానదు ॥ఏమి॥

నీ వింతలో మొక్కఁగాను నెలఁత చిఱునవ్వుతో
సేవచేసి కాఁగిలించె శ్రీవేంకటేశా
వేవేలు వచ్చెఁ గోపము వేగిరమే తీరె మీకు
దేవరలే మీరిద్దరు [1]దిష్టమాయ మాకును ॥ఏమి॥ 136

పాడి

మగరూపు గైకొన్న మగువ వంటి వాఁడవు
నిగుడి నిన్ను గెలువ నేఁడు మాతరమా ॥పల్లవి॥

మాటలునీవాడఁగానే మచ్చికలు నోరూరి
తేటల నీచేఁత లెంత తియ్య నుండునో
ఆఁటదాన నే నింత అన్నిటానుఁ జొక్కితిని
పాటించి పురుషు లెంత భ్రమతురో యింకాను ॥మగ॥

పొంచి నీవు నవ్వఁగానే పులకించె నామేను
చంచున నీ కాఁగి లెంత చలిగొనునో
మంచిదే యిల్లాలను మరిగితి ని న్నింత
అంచల వెలయాండ్లకు నాస యెంత పుట్టునో ॥మగ॥

గక్కనఁ గాఁగిలించఁగాఁ గడుఁ దరితీపు వుట్టె
చక్కని నీమోవి యెంత చవివుట్టునో
యెక్కువ శ్రీవేంకటేశ యిట్టె నన్నుఁ గూడితివి
దిక్కులవా రెంత నిన్ను తేలి పొందవత్తురో ॥మగ॥ 137

1 రే.పా. ద్రిష్టమాయ

సామంతం

కాతరపువాఁడవు గజరు నీకుఁ బట్టితే
నీతి యెఱిఁగినదాన నిన్నుఁ గా దనేనా ॥పల్లవి॥

చనవరికాంతతో సరసము లాడఁగాను
కొనమాట లందుకొనే కూళాఁ గద్దా
వినేటి విభుఁడవు వివరించుకో కుండితే
పనియెఱిఁగినదాన పలికేనా నేను ॥కాతర॥

మెఱసి వరుసకును మెలుఁత గాచుకుండఁగా
యెఱుకలు సేసుకొనే యెడ్డాఁ గద్దా
మొఱఁగుల మగఁడవు ముంద రెంచకుండితేను
వఱటులు వట్టేదాన వొరసేనా నేను ॥కాతర॥

నిన్నుఁ గూడినచెలి నివ్వెఱఁగుతో నుండఁగా
కన్నుమొఱఁగి కలిసే గబ్బిఁ గద్దా
నన్నుఁ గూడి శ్రీవేంకటనాయక నీవు నవ్వితే
మన్నింపించుకొన్నదాన మఱచేనా నేను ॥కాతర॥ 138

దేసాళం

నాటకపు నిన్నుఁ జూచి నవ్వు వచ్చీని
యేఁటికి వచ్చితి నేను యెంత సేసేవు ॥పల్లవి॥

నిద్దిరించనలెనంటా నీ కురులు దువ్వితేను
వొద్దఁ బండు మని యాల వొడి వట్టేవు
అద్దొ నీ పదాలు పిసిడి అట్టె నిన్ను జోకొట్టితే
కొద్దిమీఱ వలపులు గుప్పళించేవు ॥నాటక॥

బడలిక దీరుమని పాదములు నే నొత్తితే
బడినే పచ్చడము నాపైఁ గప్పేవు
కడవారు రాకుండా గడియ నేఁ బెట్టితేను
చిడిముడి తమకాన చిమ్మి రేఁగేవు ॥నాటక॥

ముందరిజడను వాయ ముసుఁగు నేఁ బెట్టితేను
అందులోనే నన్నుఁ గూడి అట్టె మెచ్చేవు
కందువ శ్రీవేంకటేశ కన్నులు నే మూసి తేను
చందముగా రెప్ప లెత్తి సన్న సేసేవూ ॥నాటక॥ 139

24-వ రేకు శంకరాభరణం

ఏసతిఁ బొందవలసో యిదొక నెపము వేసి
రాసి కెక్క వట్టె యాచారాలు సేసేవూ ॥పల్లవి॥

చివ్వనఁ దమ్మరసము చీరపై నీవే వుమిసి
అవ్వలఁ జెఱఁగు మాసె నని యాడేవు
జవ్వనమదము నీకు జాతీఁ జెంపలవెంటా
నవ్వు లెల్లా నేఁడే నీవు నవ్వఁగ వొద్దా ॥ఏసతి॥

స్వామివి నిమ్మపంటిరసము పానుపుపైఁ బిండి
ఆముకొని కళరేఁ గెనని యాడేవు
కామాంధకారము నీకుఁ గన్నులఁ గప్పి వున్నది
చేముంచి నీ వుద్దండానఁ జెనక వద్దా ॥ఏసతి॥

సరుస శ్రీవేంకటేశ జారించి నా పోఁకముడి
తెరవేయు మని సిగ్గుదేర నాడేవు
దొరతనపుగర్వము తొట్టీని నిలువెల్లా
నిరతి బలిమితోడ నిన్నుఁ గూడ వద్దా ॥ఏసతి॥ 140

పాడి

కానీవయ్యా దాని కేమి కలది గల ట్టయినీని
అనుకొని యింకా నెంత ఆసోదమో ॥పల్లవి॥

పొలఁతి నంపు మంటేను పూఁటలు న న్నడిగేవు
తెలిపి నిరతి యప్పు దిద్దఁ గలనా
యెలమి నాపెవలపు యెరవు నాపైఁ బెట్టేవు
చెలుల కింకా నెంత సిగ్గు వాట్లో ॥కానీ॥

వాడికెయింతికి కుదువగా న న్నుండు మనేవు
  కూడి వావి విడిపించుకొనీ వశమా
  మాడలవలె సతుల మారుపె ళ్లాడేవు
  తోడ నిట్టె యెందరిని దొడ్డఁబెట్టేవో ॥కానీ॥

కొమ్మను కాఁగిటఁ గూడి కొసరు న న్నడిగేవు
  కమ్మరఁ దగులు నేను కావలెనా
  దొమ్మి శ్రీవేంకటేశుఁడ తోడఁ బెండ్లాడేవు
  మ మ్మిందరిని ఇక్కడ మండెమురాయఁడవై ॥కానీ॥ 141

కాంబోది

ఇందరికి నీవే గుటీ యిదివో దిష్టాంతము
  కందువతోఁ జేయవయ్య కాఁపురములూ ॥పల్లవి॥

చేతికి లోనైనయట్టి చెలువుఁడు గలిగితే
  యేతులకు రమణు లేమేమి సేయరు
  గాతల నీ శిర సెక్కెఁ గామిని యొకతె దొల్లి
  యీతలఁ దమవారు యేమి సేతురో ॥ఇందరి॥

మగవాఁడు వలచితే మగువలయినవారు
  యెగసక్కేలకును యేమేమి సేయరు
  వెగటుగ నొక లేమ వీఁపున మోఁపించె నిన్ను
  యెగువదిగువసతు లేమి సేతురో ॥ఇందరి॥

శ్రీవేంకటేశ నీవు చిత్తగించి కూడితేను
  యేవనితలైనా నేమేమి సేయరు
  శ్రీవనిత వురముపైఁ జేకొని నిలిచె నీకు
  యీవల మాబోంటెల్లా నేమి సేతురో ॥ఇందరి॥ 142

రామక్రియ

నీవల్లనే వచ్చె నివి నేరమి యీపెకు నేది
  వేవేగ నింక నయినా వేఁడుకో నీ విపుడూ ॥పల్లవి॥

ఆకెతోడ మాటాడితి వంటానే పో, యింతి
దాకతోడఁ గంకణానఁ దాకచేసెను
మేకొని ఆపెసొమ్ము నీ మేన నుండఁగానే పో
కాకుసేసి వద్ద నున్న కాంతలతోఁ దిట్టెను ॥నీవల్ల॥

నగరానివార్తితోడ నవ్వితి నంటానే పో
పగదేర రొమ్ము దట్టి పంతమాడెను
అగడుఁ జెమట చూచి అంటుకొనే వంటానే పో
వెగటుఁ దామెరఁ గొని విసరె ని న్నిచటా ॥నీవల్ల॥

చెనకి యెందో సన్నసేసితి వంటానే పో
వొనరి పైకొని నీకు నొట్టు వెట్టెను
యెనసితివి శ్రీవేంకటేశ బలిమి నింతలో
అనుమాన మెల్లాఁ బాయ నందుకే తా మెచ్చెను ॥నీవల్ల॥ 143

సాళంగనాట

అవతారమందె నిదె అర్ధమరేతిరికాడ
భవహరుఁడు శ్రావణబహుళాష్టమిని ॥పల్లవి॥

వసుదేవుఁడు సేసిన వరతపముఫలము
పసల దేవకిపాలి భాగ్యరేఖ
దెసల సజ్జనులకు తిరమైన పుణ్యము
కొసరికె కంసుని గుండెదిగులు ॥ అవతార॥

నందగోపుని యెదుటి నమ్మిన యైశ్వర్యము
కందువ యశోదకు కనకనిధి
ముందరి గొల్లెతలకు మోహపుఁ బాలజలధి
సందడి శిశుపాలునిసంహారము ॥ అవతార॥

దేవతలమునులకు దివ్యమైన పరంజ్యోతి
భావించుదాసుల వజ్రపంజరము
శ్రీవేంకటాద్రిమీఁదఁ జెలఁగే కృష్ణుఁ డిదివో
దావతి నరకాసురు తలగుండుగండఁడు ॥ అవతార॥ 144

కాంబోది

వెరగుపడి చూచీ నీ విభుడు( ని న్నందుకే
అరసినీ వలపు అందరిపై( బూతురా ॥పల్లవి॥

నిగ్గుల నీ రమణు(డు నిన్ను నటు దిట్టితేను
యెగ్గులు వేరొకతెపై నేల పెట్టేవే
వొగ్గుచు ని న్నాత(డు వొడివట్టి తీసితేను
బగ్గన నాపెకొంగు పట్టించే వదేమే ॥వెరగు॥

తమకించి ని న్నాత(డు తప్పక చూచితే నే(డు
రమణిని( దెచ్చి ముందరను( దోసేవే
సముకాన కొనగోర నాకె నొత్తవచ్చితేను
అమర వేరొకతె మే నటు దా(కించేవే ॥వెరగు॥

శ్రీవేంకటేశ్వరు(డు చేరి నిన్ను( గూడితేను
వావిరి నాపెకు నేల వంతువెట్టేవే
నీ వలమేల్మంగవు ని న్నుర మెక్కించుకొంటే
భూవనిత( దెచ్చి యట్టె భుజ మెక్కించేవే ॥వెరగు॥ 145

25-వ రేకు పాడి

ఇందా(కా విరహమున యింతి బడలివుండెను
?ందువ వలపుదేర కౌ(గిలించవయ్యా ॥పల్లవి॥

మంచముమీ(దనుండి మటి నీవు రా(గా లేచి
నించి సెలవిని నవ్వె నీ నెల(త
అంచెల నీ వందుకు నావవెట్టినా మానదు
కొంచక వేగమే వచ్చి కూచుండవయ్యా ॥ఇందా(కా॥

వుద్దాలతో నిలుచుండి వూడ( జిమ్మె నిన్ను( గని
వొద్దికతో తల వంచుకున్నదే చెలి
గద్దించి నీ వంతలోన కదిసి మెట్టు మనిన
వొద్దని నాపెపాదాల నొనరింపించవయ్యా ॥ఇందా(కా॥

ముందరనిను( గని తమ్ముల ముమిసి తా మొక్కె
చెంది నలమేలుమంగ శ్రీవేంకటేశ
అందుకు మారుకు మారు అట్టే బాగాలు నీ విచ్చి
మందలించి ఆకు నీవు మడిచి యియ్యవయ్యా ॥ఇందా(కా॥ 146

కాంబోది

పతి( బాసి విరహాన భ్రమయకువే నిన్ను
మతకాన తమి రే(చి మన్నించే నత(డు ॥పల్లవి॥

నిండు' జందురు(డు గదే నీ మోము, నే(
డెండ లే(టికి నాయ నీ వెన్నెల
కొండలే కదవే బాగుల చన్నులు, ఆ
గండు(గోవెలకూ(త కారించె నటవే ॥పతి॥

కలికి బింబఫలము గదె నీ మోవి
పలుకుచిలుకలేల పగ లాయనే
అలులతురుము గదే అది నీకు
వలరాజు విలునారి వడి( బెట్టె నటవే ॥పతి॥

మెఱు(గుల తీగెగదె మేను నీది
వెఱపుటమ్ము లే(టికి వెగటాయనే
గుఱి శ్రీవేంకటేశు(డు కూడె నిన్ను
తఱితో మున్నిటివెల్లా తలంపించె నటవే ॥పతి॥147

పాడి

ఎంత గట్టు వాయవే యేమే నీవు వోరి
పంతాన నందులో నీవు పంచుకోరా సగము ॥పల్లవి॥

పట్టుకోవే కొంగు జారీ (గామిని, నీకు
గట్టి తమ్మ చెక్కులంటె( గడుగుకోరా
తొట్టి పెంజెమటలు తుడుచుకోవే నీవే
బెట్టాయ కెంపులతోడిపెదవి మూసుకోరా ॥ఎంత॥

చన్నులకు దిష్టి దాఁకీ సతి మూయవే, యాడో
కన్నెమేని పస పంటె కప్పించుకోరా
పన్ని నోర పచ్చి గారీ పలుకకువే, మేలు
నున్న నీ సిగ్గులు నీ కన్నులనే పడెరా ॥ఎంత॥

బెరయఁ బిఱుఁదువేఁగు పీఁటయెక్కవే, మంచి
వురము నీకు [1]వేలవు వోరుతువురా
నరుసఁ గూచుంటి వౌనే సరసతలా నన్ను
గరిమ శ్రీవేంకటేశ కలసితి వవురా ॥ఎంత॥ 148

పాడి

ఇంతటఁ గాని గురుతు యిందరు నెఱుఁగరా
చెంతల నీవే యింత సేసేటివాఁడవు ॥పల్లవి॥

పిప్పియై మేని కస్తూరి బేఁట్లెల్లా రాలఁగాను
యిప్ప డే మేకాంత మాడీ నింతి నీతోను
చప్పటై నీ వీఁపుమీఁద చన్ను లట్టె వొరయఁగా
కొప్ప నీ కేమి దువ్వీని కొలువులోను ॥ఇంతట॥

నిగ్గుల నీమీఁదనే నిట్టూర్పులు వారఁగాను
దగ్గర నేల కూచుండీ తరుణి నేఁడు
బగ్గన చేతి చెమట పలుమారు నంటఁగాను
తగ్గక పాదాలు గుద్దీ తా నదేమె ఇప్పుడు ॥ఇంతట॥

కొనగోర నీ మోవి గుఱుతుగా నాఁటఁగా
అనువుగా నాకు చుట్టి యందిచ్చీ నీకు
ఘనుఁడ శ్రీవేంకటేశ కలసితి విటు నన్ను
తనివోని నవ్వులను తా నేమి మెచ్చీని ॥ఇంతట॥ 149

---

1 రే.పా. వేళవు (వేలము + అగు)

కన్నడగౌళ

మా కేల వెఱపు మగఁడవు నీ వుండఁగా
యే కాలఁది కా కొలఁది యెనసేము గాకా ॥పల్లవి॥

హత్తి నీ వేమి సేసినా నటు వూరకుండఁగ
చిత్తరువు వ్రాసిన చెలులమా
మత్తిలి నీ మాటలకు మారు మాటాడ కుండఁగ
పుత్తడిఁ జేసినయట్టి బొమ్మలమా ॥మా కేల॥

మెలుపున నీ విట్టె మెలఁగినట్లా మెలఁగి
నిలుచుండఁగ నీతోడి నీడలమా
అలరి పెరసతుల నంటఁగా నివ్వెఱఁ గంద
బలువైన గోడచేర్పు ప్రతిమలమా ॥మా కేల॥

అంచెలఁ జెనకఁగా నే మట్టె సిగ్గువడ నీవు
కంచునఁ గట్టి పోసిన కరుగులమా
కొంచక శ్రీవేంకటేశ కూడి నన్ను నవ్వించేవు
పొంచి ప్రాణముపోసిన బొమ్మలమా ॥మా కేల॥ 150

వరాళి

ఎఱుఁగమైతి మయ్య యెట్టయిన నోరుచుకో
గిఱిగొన్న మాచేఁతలు గిలిగింత లవును ॥పల్లవి॥

బత్తితోడనే నీకు పాదము లొత్తఁగఁ బోతే
వొత్తి నుంగరా లంటా నొద్దుకొనేవు
చిత్తమురాని సతి సేవలు సేయఁగఁబోతే
హత్తినరమణునికి నపరాధా లవును ॥ఎఱుఁగ॥

నెప్పన వేడుకతోడ నీకు నేఁ గుంచె వేసితే
కొప్పుఁదా కీ వంగె నంటా కొంకి వీఁగేవు
తప్పి యింపుగా నీ చెలి దగ్గరి కొలువఁబోతే
చెప్పరాని నేరములు చేచేతనే అవును ॥ఎఱుఁగ

కడుఁ దమకాన నిన్ను కౌఁగిలించుకొంటేను
నడుముచన్నులు నిన్ను నాఁటె ననేవు
యెడయక శ్రీవేంకటేశ నే నిన్నుఁ గూడితే
సడియెందునుండో వచ్చి సమరతు లవును ॥ఎఱుఁగ॥ 151

26-వ రేకు మంగళకౌశిక

చెప్పరాదు నీ సిగ్గరితనము
ముప్పిరి గొంటె మోపెఁడు గాదా ॥పల్లవి॥

ఆసపడి ని న్నంటి చెనకితే
దోసమా మమ్మ దూరఁగఁ జూచేవు
వేసా లింతే కాక వెలఁదులు నీ మెయిఁ
జేసిన చేఁతలు చేటఁడు గావా ॥చెప్ప॥

నగుతా నిన్ను నాఁటఁగఁ దిట్టఁగ
తగవా యేమి తప్పక చూచేవు
బిగిసేవు గాక ప్రియురాండ్లు నిన్ను
వొగరు లాడేది వోదెఁడు గావా ॥చెప్ప॥

గారవించి రతిఁ గాలుచాఁచితే
నేరమా యిది నీ వనేవు గాకా
యీరీతి శ్రీవేంకటేశ నెల్లారిలోఁ
గోరినసతులు కోట్లు గారా ॥చెప్ప॥ 152

దేసాళం

ఎఱుఁగఁ దనవచ్చునా యిదివో తాను
చెఱఁగు మూసుకొనఁగాఁ జెక్కు నొక్కీ నిదివో ॥పల్లవి॥

నూటికి మొక్కిన చేయి నొసలిపై నుండఁగా
యేటికి నొడఁబరచీ నిప్పుడే తాను
కాటుకకన్నుల నీరు కడలనే వుండఁగా
నాటకపుమాట లాడి నవ్వించీ నదివో ॥ఎఱుఁగ॥

కుమ్మరించేటి సిగ్గులు గుబ్బలపై నుండఁగా
యెమ్మెలకుఁ గౌఁగిలించీ నిదివో తాను
అమ్మరో శ్రీవేంకటేశుఁ డలమేలుమంగ నేను
సమ్మతించ నను గూడి చన విచ్చె నదివో ॥ఏలుఁగ॥ 153

## పారాయణి

చెవులారా వినేఁగాని చెప్పవమ్మా నా కీ సుద్ది
జవళి వలపు లిట్టే చల్లుదురా ॥పల్లవి॥

యిరవై నన్నే తలఁతు నెప్పుడు నంటా నాడేవు
తరుణులఁ బొందేవేళ తలఁతువా
యెరవు లేక నాకే యెదురు చూతు నవేవు
కరఁగి చొక్కేవేళ కను విచ్చి చూతువా ॥చెవు॥

వనజాక్ష నారూపువాసి చూతు ననేవు
వనితలచన్నులపై వ్రాతువా
చనవున నాపేకే జపియింతు ననేవు
అనుగుఁగాంతఁబిలచేయప్పుడూ జపింతువా ॥చెవు॥

యెమ్మెలతో నా నేరుపు లెంతు నంటా నాడేవు
కొమ్మలతోడుత నిట్టే కొనియాడుదువా
మమ్ము శ్రీవేంకటేశుఁడ మండెమురాయఁడవై
సమ్మతి గూడే విట్టే చన విత్తువా ॥చెవు॥ 154

## హిజ్జజి

వట్టి యాఱడిఁ బడేవు వలపు లోనఁ బెట్టుక
నెట్టన నేఁడు నీకు నిద్ర వచ్చీనా ॥పల్లవి॥

చెలియను నీ నెరులచిక్కు దియ్యు మంటాను
పలికి యామెతొడపైఁ బవళించేవు
మలసి నీ మే నాపె మర్మములు సోఁకఁగాను
నెలకొని నీకు నేడు నిద్ర వచ్చీనా ॥వట్టి॥

పడఁతి నప్పటి నీదుపాదాలు గుద్దు మంటాను
బడివాయ కింటిలోనఁ బవ్వళించేవు
చిడిముడితో నాపె చేతులు నిన్ను సోఁకఁగా
నిడునాలుఁగన్నులకు నిద్ర వచ్చీనా ॥వట్టి॥

తొయ్యలిని నీవద్ద తోడు[1] వుండు మంటాను
పయ్యదపై కేలు చాఁచి పవ్వళించేవు
చయ్యన శ్రీవేంకటేశ సమరతు లాయ మీకు
నెయ్యపు మీ కిందువల్ల నిద్ర వచ్చీనా ॥వట్టి॥ 155

ముఖారి

నేరము లెంచక రావే ని న్నాతఁడు బిలిచీని
వూరకై నవలపులు వుమురఁ బెట్టేవు ॥పల్లవి॥

మగవాఁడెంత చక్కని మగువ గలిగినాను
మిగుల వేరొకతెతో మేలమాడును
తొగరుఁదామెరలలో తుమ్మెదవంటివాఁడు
వెగటున నీ వేల వెంగెము లాడేవే ॥నేరము॥

చెలువుఁ డెంతటి సతి చేఁతలఁదనిపినాను
చెలులచన్నులమీఁద చేయి చాఁచును
చెలఁగి వనములలో చిలుకవంటివాఁడు
కొలఁదిమీర నేల కోపగించేవు ॥నేరము॥

శ్రీవేంకటేశుఁడు శ్రీసతి వుర మెక్కినా
బూవానకుఁ బిలుచు భూరమణిని
భావించఁగ నటు గూడే పావురమువంటివాఁడు
తావుకొంటి వింక నేల తమక మందేవే ॥నేరము॥ 156

---

[1] రే.పా. వండుమంటాను

భైరవి

అంత వెల్లివిరిగా నాడింతురా యీ
మంతనపువిభుఁ డనీ మాటలు మానేవా ॥పల్లవి॥

మింటిమీఁదిచందురునిమేని కందింతురు గాక
కంటిలోనినలుపులు కానఁ బొయ్యేరా
గొంటరివై నా మదిలో కోపమే యెంచేవు గాక
దంట నీ చేఁతలలోనితప్పు లెంచేవా ॥అంత॥

వాలిన[1] చెఱకువింటివంకలే యెంచేవు గాక
నాలుకలో మలక లెన్నఁగ బోయేవా
వాలాయించి నీవు నా వాదులే యెంచేవు గాక
యీలాగు నీ గుణము లింక మానేవా ॥అంత॥

మరిగి యడవితేనె మధుర మెంతురు గాక
సరి మోవితేనెతీపుసాటి వచ్చునా
యిరవైన శ్రీవేంకటేశ నీ కౌఁగిట నన్ను
నిరతి న న్నేలితివి నీవు మఱచేవా ॥అంత॥ 157

27-వ రే.కు కాంబోది

ఆడనుం డేమి తగవు అంది చెప్పవే
వాడిక లిన్నియు నాయ వలపు నీకడమే ॥పల్లవి॥

పలికించ నేరుతువు పాదా లొత్త నేరుతువు
సొలసి వాకిలి ఢీసి చొచ్చి రా గదే
అలుక దీర్చఁగలవు ఆయము లంటఁ గలవు
బలిమి నీ పతితోడఁ బవళించఁగదవే ॥ఆడ॥

పగడసా లాడుదువు పక్కన నవ్వింతువు
మొగము చూ పితనికి మొక్కఁగదవే
పొగడుదు విచ్చకమై పొద్దులు గొంత పుత్తువు
మగనిముసుఁగు చొచ్చి మంతనమాడఁగదే ॥ఆడ॥

1 రే.పా. చఱకువింటి

పీడెము చేతి కిత్తువు వెఱపులు పాపుదువు
తోడఁ బెండ్లికూఁతురవై తొక్కవే కాలు
యీడనే శ్రీవేంకటేశుఁ డిప్పు డిట్టె నన్ను గూడె
జాడలనే అంతరంగసరస మాడఁగదే ॥ఆడ॥ 158

భైరవి

కలికి అదివో కన్ను గిలిపీని
పాలుపుతామెరలచేఁపూజసేసినట్లు ॥పల్లవి॥

యేమి గావలెనో కాని యింతి తనచెలులకు
వేమారు నిన్నుఁ దనవేలఁ జూపీని
కాముని యమ్ములకు చక్కని గుఱి నీ వని
చూపురల నిందరికీఁ జూపి చెప్పినట్లు ॥కలికి॥

యెంత పనికో కాని యిటు నిన్ను రమ్మని
సంతసాన తనచేత సన్న సేసేని
యింతలోనే తాను నీ యౌవనరాజ్య మెల్ల
రంతులోఁ జిగురున తోరణకట్టినట్లు ॥కలికి॥

యీవేళఁ గూడినందుల కిటు ని న్నాకి మెచ్చి
శ్రీవేంకటేశ నీ చెక్కు నొక్కీని
కోవిలకూఁతలు నీకుత్తికెలో కులుకఁగాను
యేవిధి మానుప రాక యిటు సేసి నట్లు ॥కలికి॥ 159

మేఁచబౌళి

నే గడించినవి గావు నీ సుద్దులు
వాగమై (?) నీవెంట వెంట వచ్చిన యీసుద్దులు ॥పల్లవి॥

చేరి నే విన్నవించఁగా చిత్తము నొవ్వదుగదా
కోరి యిందరును నాడుకొన్న సుద్దులు
యీరీతి నేనే గడియించితి నవవు గదా
బోరన నూరిలో నెల్లాఁ బుట్టిన వీ సుద్దులు ॥నేగడిం॥

వెల్లివిరిసేయఁగానె వెంగెమై తోఁచదు గదా
చల్లిలమ్మేచోటి జాజరసుద్దులు
యెల్లవారికిని యిదె యెత్తిచ్చె నవ్వు గదా
కల్లరితనమున చీఁకటిలోని సుద్దులు ॥నేగడిం॥

అందరిలోన నిట్టె ఆయాలు సోఁకవు గదా
నందుని మందలలోని నంటుసుద్దులు
యిందుకే శ్రీవేంకటేశ యెనసితి విటు నన్ను
నిందలే కావు గదా నిన్న మొన్న సుద్దులు ॥నేగడి॥ 160

శంకరాభరణం

వలెఁగాఁ యివి గొన్ని వైతాళాలు
చెలిమి సేసేయందుకు చెప్పింపవలెనా ॥పల్లవి॥

తన కేలే వెరపు తరుణి నింతే నేను
చెనకగానే వద్దని చేయి వట్టేనా
అనుమాన మెల్లఁ బోసిఅలుక లిన్నియుఁ దేరే
మొనసి కూటమికి నా [1]ముదల గావలెనా ॥వలెగా

యింక నేలే కొంకను యిదె నే చేతిలోదాన
కంకణాలచే నంటఁగాఁ గసరితినా
పొంకమాయఁ దనకు పొరుగుకు నే వచ్చితి
అంకెల సేసవెట్ట నా యప్పణ గావలెనా ॥వలెగా॥

ఆయ లేవే అగడు ఆలనై [2]వున్నదాన నేను
యీయెడ దా నన్ను గూడ నేటి కంటినా
యేయెడా శ్రీవేంకటేశుఁ డిరవాయ తానే నాకు
పాయనరతుల కొడఁబరచఁగ వలెనా ॥వలెగా॥ 161

ముఖారి

వరుస నెఱుఁగనట్లా వచ్చి యీడ నున్నాఁడవు
యెరవులవారికి మా యింటికినీఁ దెత్తురా ॥పల్లవి॥

---

1. రే. పా. ముదుల 2. వుందాన

కందువ నీ పానుపుపై కంకణము వడి యుండె
యుందవయ్యా నీ కాంతది యెవ్వతెదో
చిందిన తట్టుపుణుఁగు చేయెల్లా నంటె నిదె
పొందుగా నీ మేన నిట్టె పూసుకొనవయ్యా ॥వరుస॥

చిట్టంటుఁజెమట దోఁగి చెంగావిచీర యుండె
పట్టరాదా, యేవనిత గట్టుకొన్నదో
పట్టి చూచితే కప్పురపుబాగాలు మిగిలి యుండె
వెట్ట దేర నీవే, యివే వేసుకొనవయ్యా ॥వరుస॥

అచ్చట పువ్వులచెండు అదిగో నలఁగి యుండె
పుచ్చుకోవయ్య యెవ్వతె భోగించినదో
అచ్చుగా శ్రీవేంకటేశ అట్టె నన్నుఁ గూడితివి
మచ్చెము లిద్దరివి నీ మది నెంచుకోవయ్యా ॥వరుస॥ 162

శ్రీరాగం

ఇంటిదాన నేఁ దనకునేలినాఁడు నన్నుఁ దాను
దంటతనమున నేల తతిగొనీ నీతఁడు ॥పల్లవి॥

[illegible]ల పెంత గలిగినా వడ్డి కిచ్చుకొమ్మనవే
పాలవ నవ్వులు గాదెఁ బోయు మనవే
చలము బలిమిఁ [1]గలిగితే సాము సేయు మనవే
యెలమి నాతో నిట్టె యేమి చెప్పీ నీతఁడు ॥ఇంటి॥

నేరు పెంత గలిగినా నేలఁ బాఁతుకొ మ్మనవే
కోరికె లెల్లా వెలకుఁ గొను మనవే
వోరు పెంత గలిగినా వాడిఁ గట్టుకొమ్మనవే
యీరీతి నెందాఁకా నాతో నేమి చెప్పీ నీతఁడు ॥ఇంటి॥

బాసలెన్ని గలిగినాఁ బచరించు మనవే
వాసు లిద్దరికీ సరివంతుల వవే
యీసు లేక శ్రీవేంకటేశుఁడే తా నన్నుఁ గూడె
యే సుద్దు లప్పటి నాతో నేమి చెప్పీ నీతఁడు ॥ఇంటి॥ 163

1 రే.పా గలితే

28 వ. రేకు. పాడి

ఇద్దరము నిద్దరమే యేలే తనకు వెఱపు
దిద్దినగుణము మఱి తెప్పవచ్చీనా ॥పల్లవి॥

మనసు లెవ్వఁ డెఱుఁ గుమాటలే గుఱిగాక
తన నా సం దింత యేల తవ్వి చూచీనే
పెనచినపెదవులే ప్రియములె చెప్పఁగాను
కొనచూపు లింకా వేరే కోపగించీనా ॥ఇద్ద॥

వలపు లెవ్వఁ డెఱుఁగు వద్దనుంటే గుఱిగాక
చలపట్టి యింత యేల సాదించీనే
చెలఁగి నాచేతులే చెక్కు వేట్టి వేఁడుకోగా
కెలసినా బొమ్మలు జంకెన చూపీనా ॥ఇద్ద॥

యిచ్చక మెవ్వఁ డెఱుఁగు యెనయుట గుఱిగాక
పచ్చిచెనకులు యేల పాడు సేసేనే
యెచ్చె శ్రీవేంకటేశ్వరు నెనసిన రతు లివి
కుచ్చితపు సిగ్గు లింక గుంపుగూడీనా ॥ఇద్ద॥ 164

ఆహిరి

లక్ష్మీకల్యాణము లీలతోఁ బాడే మిదే నేము
లక్ష్మీనారాయణులే లలనయు నీవును ॥పల్లవి॥

చూపులు చూపులు మీకు సూసకము బాసికము
పూపచన్నుగుబ్బ లివి బూజగుండలు
తీపులమోవితేనెలు తీరని మధుపర్కము
దాపుగఁ బెండ్లి యాడరయ్య తగుఁ దగు మీకును ॥లక్ష్మి॥

మాటలుమీ కిద్దరికి మదనమంత్రములు
మేటితలఁబాలు మీలో మించు నవ్వులు
గాటమైన పులకలు కప్పురవసంతాలు
నీటునఁ బెండ్లాడరయ్య నెరవేరె మీకును . ॥లక్ష్మి॥

కాఁగిలి కాఁగిలి మీాకు కందువ పెండ్లిచవికె
పాఁగిన కోరికలే [1] పావ కోళ్లు
ఆఁగిన శ్రీవేంకటేశ అలమేలుమంగా నీవు
వీఁగక పెండ్లాడడయ్యు వేడుకాయ మీకును ॥లక్ష్మి॥ 165

రామక్రియ

ఇదివో నీ వొళ్లమేలు యింకా నేమి వున్నదో
యెదుట నిలుచుండితే నే మేమి సేతువో ॥పల్లవి॥

చక్కనివాఁడ వంటేను జాణతనా లాడేవు
ఇక్కువ లంటితేను యేమేమి సేతువో
మొక్కవీఁడ వంటేనే మోవితేనె లడిగేవు
అక్కరతోఁ బొగడితే నవు డెంత సేతువో ॥ఇదివో॥

నేరుపరి వంటేను నీటు లెల్లాఁ జూపేవు
గోరఁ జీరితే నెంత కొండ సేతువో
ఆరయ నాటడికాఁడ వంటేనే పెనఁగేవు
సారె చన్నుల నొత్తితే చల మెంత సేతువో ॥ఇదివో॥

చెలిమికాఁడ వంటేనే చేయి మీాఁద వేసేవు
కలిసితే నీ వెంత కరఁగుదువో
యెలమి శ్రీవేంకటేశ యిందుండే నన్నుఁ గూడితి
అలమి పెన ఁగితే ని న్నపు డెంత సేతువో ॥ఇదివో॥ 166

శంకరాభరణం

ఇంతి నేలుకొంటి వింక నెడయరాదు
చెంత నా విన్నపమిట్టే చేకొనవయ్యా ॥పల్లవి॥

చెలిమి సేయఁగరాదు చెలి విడువఁగరాదు
తలఁచి బాస వీరాదు తప్పఁగ రాదు
మలసి మన్నించరాదు మన్నించి చెరుపరాదు
వలవరాదు వలచి వదలరాదు ॥ఇంతి॥

---

1 రే.పా పావకొరళ్ళు

చన వియ్యరాదు యిచ్చి జాలిఁ బెట్టి యెంచరాదు
  కొనల కెక్కించరాదు కుంగించరాదు
  చెనకరాదు చెనకి సిగ్గులు వడఁగ రాదు
  మన సియ్యరాదు యిచ్చి మఱవరాదు ॥ఇంతి॥

ఆస వెట్టరాదు పెట్టి [1]యపలపించఁగరాదు
  పోసరించఁ జేయరాదు పోరాడరాదు
  నేసవెట్టి కూడితివి శ్రీవేంకటేశ కాంతను
  వాసిఁ బొందుసేసి మటి వంచించరాదు ॥ఇంతి॥ 167

నాదరామక్రియ

చెల్ల నీకే యిటువంటిసేఁత లెల్లాను
  యెల్లవారుఁ జూడఁగానే యిక్కువ లంటేవు ॥పల్లవి॥

వొద్దుకొనఁగానే చెలి నొడివట్టి తీసేవు
  యెద్దతన మనరా యెవ్వరైనాను
  వడ్డికిచ్చితివా నీవు వలపు లాపెకును
  అడ్డగించుకొని వచ్చి అంగడిఁ బెట్టేవు ॥చెల్ల॥

నెట్టన సిగ్గువడఁగానే చన్ను లంటేవు
  గుట్టువాయ వీఁడన కా కడ వారెల్లా
  జట్టి సేసికొంటివా సతితోడివేడుకలు
  పెట్టనివొట్లఁ బెట్టి పెనఁగు లాడేవు ॥చెల్ల॥

అండ నిట్టే మొక్కఁగానే అలయించి కూడేవు
  దుండగ మిది యనరా తోడివారెల్లా
  దండిగానింతి నేలి దయతో శ్రీవేంకటేశ
  కొండ సేసుకొంటివా యీ గురుతైన రతులు ॥చెల్ల॥ 168

రామక్రియ

నిక్కముగా నవ్వు వచ్చీ నీ మోము చూచితేను
  దిక్కు లెల్లా నిండె మేలు తేవయ్య వీడెము ॥పల్లవి॥

---

[1] రే.పా. అపలాపించు (వి. అపలాపము: క్రి. అపలపించు)

గద్దెమీఁదఁ గూచుండి కాంత నండ కుఁ బిలిచి
సుద్దు లెల్లాఁ జెప్పితివి చుట్టమువలెనే
బద్దు లింత నేరకుండితే భ్రమతురా కామినులు
తిద్దనేల నీ గుణము తేవయ్య వీడెము ॥నిక్క॥

చేముట్టి సరులు దిద్ది చెక్కుల జవ్వాది మెత్తి
నేమ మెల్లాఁ జూపితివి నేర్పరివలెనే
గామిడివింత గాకుండితే కరఁగుదురా సతులు
దీమసము నీకుఁ గద్దు తేవయ్య వీడెము ॥నిక్క॥

పరపుపైఁ బవ్వళించి పలుమారుఁ గౌఁగిలించి
యురవైతి వింటిలోన హితునివలెనే
గరిమ శ్రీవేంకటేశ కలసితి విటు నన్ను
తెరమరఁ గింక నేల తేవయ్య వీడెము ॥నిక్క॥ 169

29 .వ రేకు కేదారగౌళ

సిగ్గరికాంతల నింత చిమ్మి రేఁతురా
కగ్గులేనివారి నేల కాకుసేసే విపుడు ॥పల్లవి॥

మా నెక్కి పువ్వులుగోసేమగువలఁ జూచి, మోవి
తేనె లడిగేవు నీవు దిగువనుండి
తేనెలైతే పూవులపై తేఁటుల నడుగవలె
మానని తరితీపులే మావల్లఁ గలవు ॥సిగ్గరి॥

సరసిలో నీఁదులాడే సతులనుఁ జూచి, నీవు
విరు లడిగేవు నేఁడు దరినే వుండి
విరులు గావలసితే వెస వసంతము రానీ
మరిగించే తావులే మాయందుఁ గలవు ॥సిగ్గరి॥

వొప్పగు శ్రీవేంకటేశ వున్నవారి మమ్ముఁ గూడి
కప్పురము లడిగేవు కౌఁగిటనుండి
కప్పుర మెంతైనాఁ గద్దు కనకపుఁబెట్టెలను
దప్పిదీర్చేపలుకు విత్తరి మాకుఁ గలవూ ॥సిగ్గరి॥ 170

సౌరాష్ట్రం

ఎట్టు గెలువఁగఁ గల వీకెను నీవు
 యిట్టె మాటపట్లు నీ విచ్చితి విందరికి ॥పల్లవి॥

మచ్చిక నీ వాకెతోడ మాటలాడ దొరకొంటే
 పచ్చిగా నడుమ నీకె పాట వాడీని
 యిచ్చగించి నీ వప్పటి నింతివద్ద గూచుండితే
 తచ్చనతోఁ గొలువుకాంతలఁ బిలిచీని ॥ఎట్టు॥

తప్పక నీ వాకెదిక్కు తమకించి చూడఁబోతే
 కప్పి సురటి మరఁగుగా విసరీని
 చొప్పు లెత్తి యందుకు సొలసి నవ్వఁ బూనితే
 అప్పుడే క్రమము నోరి కందిచ్చీని ॥ఎట్టు॥

అక్కువ శ్రీవేంకటేశ ఆకెఁ గాఁగిలించితేను
 మొక్కుచుఁ బదకమురమునఁ బెట్టీని
 యిక్కువతో నీపె నేలి యిందరి మ మ్మేలితివి
 తక్కరీడఁ వాపెకంటె తా నిన్ను మెచ్చీని ॥ఎట్టు ॥ 171

మధ్యమావతి

ఎటువంటి మచ్చికలో యిద్దరికిని
 జొటజొట మోవితేనె జొబ్బిలి నీ కిపుడు ॥పల్లవి॥

పల్లకిమీఁదటనుండి పడ తిచనుమొనలు
 వొల్లనే బొటనవేల నొత్తితివి
 మొల్లమినందుల కాపె మోము దప్పక చూచితే
 జల్లన మైఁ బులకలు జాజుకొనె నిపుడు ॥ఎటు॥

రవ్వగా గుఱ్ఱము నెక్కి రాజసాన నీపాదము
 జవ్వని వొడిలోపలఁ జాఁచితివి
 వువ్విళ్లూర నాపె నిన్ను వొయ్యనే జంకించితేను
 నివ్వటిల్లె నీ చెక్కుల నిండెను చెమటలు ॥ఎటు॥

మేడమీఁద నెక్కుతాను మెడమీఁదఁ జేయి వేసి
వేడుకతోఁ గూడితివి వెలఁదిని
యీడుతో శ్రీవేంకటేశ యిందు కాపె నవ్వితేను
జాడతో నిట్టూర్పులు చల్లితివి రతులా ॥ఎటు॥ 172

మంగళకౌశిక

ఇంతేసి కాకు సేసీ నేమి సేతునే
కాంతలఁ దమి రేఁచీని కడు సాదా వీఁడు ॥పల్లవి॥

కొచ్చి నా బొడ్డు దమ్మిని గుంతపోఁక లాడే నంటా
పచ్చావి వేఁడుకొనీని బాలుఁడా వీఁడు
రచ్చ నా చన్నులు బొమ్మరాలు తా నాడే నంటా
పెచ్చురేఁగి కొంగు వట్టీ పిన్నవాఁడా వీఁడు ॥ఇంతేసి॥

అరసి నా పిరుఁ దిది ఆడే చక్రపుబి ల్లంటా
సరుసఁ బట్టనిమ్మనీ సన్నమా వీఁడు
గరిమఁ దొడలు ముట్టి కంబాలాట లాడే నంటా
పరగ నొడఁబరచీ పడుచా వీఁడు ॥ఇంతేసి॥

అలరి నా కౌఁగిట నప్పలప్పలాడే నంటా
పిలిచి కూడీని పిన్నబిడ్డ డా వీఁడు
అలమి శ్రీవేంకటేశుఁ డాలిమగనాట లంటా
చెలరేగి మోవెడిగీ చిఱుతా వీఁడు ॥ఇంతేసి॥ 173

వరాళి

వింత వింత మాట లివి వింటిమి నేము
పంతగాఁడ వింతేసి భ్రమతురా వోయి ॥పల్లవి॥

నడుమ నెవ్వతోఁజూచి నావలె నున్నది యంటా
బడిఁ దిరిగితి వట బాపురే నీవు
అడరి నాపేరఁ బిల్చి ఆవెకొంగు వట్టి తేను
కడు నవ్వె నట నిన్నుఁ గద్దా వోయి ॥వింత॥

నిద్దిరింపుచున్న యాడో నెలఁత నే నంటాఁ జూచి
వొద్దఁ బండుండితి వటక్షోహో నీవు
సుద్దులు నాతోవలె సూచించి చన్నులంటి
అద్దలించి మెచ్చె నట అవునా వోయి ॥వింత॥

నిలువుటద్దములో నా నీడ చూచి నే నంటా
అలరి పైకొంటివట అవురా నీవు
యెలమి శ్రీవేంకటేశ యిట్టె న న్నేలితివి
యిల నాపెఁ గూడెనట యితవా వోయి ॥వింత॥ 174

సౌరాష్ట్రం

నే నెఱుఁగనా విభుఁడ నీ సుద్దులు
నీ నయగారితనాల నెపాలుసేసేవు ॥పల్లవి॥

ఆనవెట్టి న న్నెక్కించి అట్టె తూఁగుమంచ మూఁచి
ఆనడుమ నాపెతో మాటాడేవు నీవు
పూని యప్పటి నీవు పువ్వుచెండున వేసి
మోనాన నంతలో నాపెమోవి యానితివి ॥నేనెఱుఁగ॥

చెక్కునొక్కి వేడుక నా చిక్కు దియ్యుచు
వుక్కునీూఱ నీ వాపె వొడి వట్టేవు
వెక్కసాన నింటిలోన విందు నాకుఁ బెట్టించి
గక్కన నాపెను నీవు కాఁగిలించేవు ॥నేనెఱుఁగ॥

పరగ నిద్రించు మని పచ్చడము గప్పి పెట్టి
సరవితో నేలితివి సంగడిదాని
యిరవై శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
సరుసనే ఆపెఁ దెచ్చి సంతసము సేసేవు ॥నేనెఱుఁగ॥ 175

30 వ. రేకు. గౌళ

పాయపువనిత నింత పచ్చి సేతురా
మూయక మూసీని చలముల నింతవలపు ॥పల్లవి॥

కుప్పగాఁ[1] గుచ్చెలవిడఁ గొంగు వట్టి తీసితేను
కొప్పునెరులఁ జెలి మైఁ గప్పుకొనెను
తప్పక వాలుఁజూపులతరుణిమోము చూచితే
రెప్పలు మూయుచు సిగ్గు రేఁగ నీక దాఁచెను ॥పాయపు॥

సారెకుఁ జేతులు చాఁచి చన్నులు నీ వంటఁగాను
కూరిమిఁ జేతుల మూసుకొనే నవ్వుచు
బీరాన నాపె మోవిఁ బెదవి నంటించఁబోతే
దార దప్పకుండ తన తమ్ములానఁ గప్పెను ॥పాయపు॥

బంగారు వొడ్డాణము పట్టి నీ వెడలించితే
అంగమున నీ రెంటె మంగలించెను
సంగతి శ్రీవేంకటేశ సకియ నీవు గూడితే
ముంగిటిమదనకళ ముప్పిరిగొలిపెను ॥పాయపు॥ 176

హిందోళవసంతం

ఆఁటదాని యూసోదాన కలవి లేదనియేటి
మాట నీవల్లఁ గంటిమి మతక మేమిటికి ॥పల్లవి॥

మోవిపండుతీపులతో ముంచి తేనెలు గారఁగా
రావిపండుచవు లౌనా రతివేళను
కైవసమై నా కితఁడు కామించి తా నుండఁగాను
యీవల నీ వేల యెలయించఁగ వచ్చేవే ॥ఆఁట॥

తమ్మిపూవు తేఁటకి నితావులై తా నుండఁగాను
తుమ్మిపూవు చెప్పి చూప దోసము గాదా
నమ్మించి యీ రమణుఁడు నావద్దనే వుండఁగాను
యిమ్ముల సన్న లితని కేల సేసేవే ॥ఆఁట॥

అంచకల్పకముపై నమరి క్రీడింపఁగాను
కొంచయేతెంచి తా నందఁ గూచుండినట్లు
యెంచఁగ శ్రీవేంకటేశుఁ డిట్టే నన్నుఁ గూడఁగాను
పంచ నీవుఁ గూడి యెంత బాఁతిపడేవే ॥ఆఁట॥ 177

రే. పా. కుచ్చుల (కుచ్చె=కుచ్చెల)

శంకరాభరణం

అంత నీకు వేడు కైతే సటు సేస చల్లరాదా
మంతనాన నున్నవారి మఱి కాఁకుసేతురా ॥పల్లవి॥

మరుతంత్రానఁ జెలితో మరిగి యాతఁడుండఁగా
తెర యేల తీసేవే తెల్లమిగాను
నిరతి నిద్దరుఁ జొక్కి నిద్దురింపుచుండఁగాను
విరుల నేల వేసేవే వెక్కసానను ॥అంత॥

యేపున గొనాల గొంది నిద్దరు మేలమాడఁగ
దీప మేల తెచ్చేవే దిష్టము చూడ
పైపై నిద్దరు లోలో బాగాలు చేసుకోఁగా
యీ పొద్దేల తొంగి చూచే వెగసక్కేలకును ॥అంత॥

మంచముపై నిద్దరును మర్మములు చెప్పకోఁగా
పొంచు లేల వినేవే చప్పుడు సేయకా
అంచుల శ్రీవేంకటేశుఁ డాకె నిన్ను గూడినాఁడు
మించి యేల నవ్వేవే మే లెల్లాఁ గలిగెను ॥అంత॥ 178

కాంబోది

నెఱజాణఁడవు నీవు నేరుపరివి
యెఱుఁగ నింకాఁ జేఁత లేమేమి నేరుతువో ॥పల్లవి॥

చెలఁగి పెక్కుచెలుల చీఁకటిమేడలోఁ బెట్టి
కలగంపగా విభుఁడ కలసితివి
వెలువడి వచ్చి యీ వెలఁదులు నవ్వఁగాను
తెలిసితి గాక నీవే తలఁచుకోఁగలవా ॥నెఱ॥

దామెరకొలనిలోన దప్పిదేర నీఁదుతాను
దోమటిరతుల లోలో దొరసితివి
యీమతకములు మీరే యెఱుఁగుదు రింతే కాక
గామిడి మీగు ట్టొరులు కనుఁగొనఁ గలరా ॥నెఱ॥

వనకేలి సేయుచోట వడి మంచు గప్పితేను
యెనసితివి శ్రీవేంకటేశ యింతుల
నను గూడితివి యిట్టే నావంటివారే కాక
పనివూని యితరులు భావించఁ గలరా ॥నెఱ॥ 179

ఆహిరి

చూడఁగొత్తలై వున్నవి సారిది నీ గుణములు
యీడుజోడై నాకుఁ జన విప్పుడే యిచ్చేవు ॥పల్లవి॥

ఆపె నిన్నుఁ దమి రేఁచి యంపెనో ని న్నీడకు
యీపొద్దు విచ్చేసితివి యిన్నాళ్లకు
తీవులు నీమోవిఁ బూసి తిట్టెనో ని న్నింతేసి
పైపైఁ దేనెలు గార బలికేవు నేఁడు ॥చూడ॥

బోదించి యెట్లా నాపె బుద్దులు నూరిపోసెనో
సాదువలె నేమని నా సమ్మతించేవు
కా దనక రతి నుబ్బుఁగవణము మేపెనో
నాదెస చూచి నీవు నవ్వులు నవ్వేవు ॥చూడ॥

చుట్టరిక మెల్లా నీకు సూటిగాఁ దెలిపెనో
గట్టిగా నిట్టే నన్నుఁ గాఁగిలించేవు
దిట్ట శ్రీవేంకటేశ్వర దిద్దెనో రతు లాపె
జట్టిగా నన్నందులోనే సాము సేయించేవు ॥చూడ॥ 180

సౌరాష్ట్రం

ఎంత తమకమో చెలి కేమి చెప్పేది
వింత వింత వేడుకలు వెల్లి విరిసేని ॥పల్లవి॥

సారె జారుఁబయ్యదతో సగముచన్నులు చూపి
నేరుపుల మాట లాడీ నెలఁత నీతో
కూరుములు గొసరుతా గోరఁ జెమట చిమ్ముతా
తారుమారై వలపుల తన్నుఁ దా నెఱుఁగదు ॥ఎంత॥

కడు గొప్ప దువ్వుకొంటా కరమూలములు చూపి
వెడయాస నవ్వు నవ్వీ వెలఁది నీతో
నిడువాలుఁజూపులతో నిన్నుఁ దా నొరసుకొంటా
తడబాటుచిత్తముతో తన్నుఁ దా నెఱుఁగదు ॥ఎంత॥

బిగ్గ నొడ్డాణము గట్టి పిఱుదిబటువు చూపి
అగ్గలమై కాలు దొక్కీ నతివ నీతో
నిగ్గుల శ్రీవేంకటేశ నిన్నుఁ గూడీ మొక్కు మొక్కీ
తగ్గని కోర్కులతోడ తన్నుఁ దా నెఱుఁగదు ॥ఎంత॥ 181

## 31 వ. రేకు సౌరాష్ట్రం

నీవు సేసినపనులే నీకేల భ్రమయను
కావించి కల గంటేనే కతలై నిలువవా ॥పల్లవి॥

జలజాక్షిచన్నులపై చందురులఁ బెట్టివేనీ
నెలవై కౌఁగిలించితే నిన్నే యంటేను
కలికి నా చేఁతు లని కాంతాళించే వప్పటిని
యిలపై నువ్వు చిందితే యినుమడి గాదా ॥నీవు॥

కాంతమోవిమీఁదటను కంతునిముద్రలు వెట్టె
బంతికిఁ బోతే నీ మోవిపై నంటెను
పంతమున నివి యాకెపను లంటేఁ గెరలేవు
పొంతనేపూవులలోనేపూఁపలుఁ బొడమవా ॥నీవు॥

యీ రమణికౌఁగిటిలో యిరవై నీవే కూడి
వూరటగా నవ్వితే నీ వుర మెక్కెను
ఆరయ శ్రీవేంకటేశ ఆపె నిట్టే మెచ్చేవు
సారెకు నేళ్లవెంటనే బాళ్లనుఁ గావా ॥నీవు॥ 1ర2

### రామక్రియ

ఇట్టివే తనగుణాలు యేల వొడఁబరపించీ
ముట్టి కట్టితే వెన్నెల మోపు లయ్యీనా ॥పల్లవి॥

పరగఁ గప్పురములో పరిమళ మింతే కాక
సరిఁ జవిగొనఁబోతే చప్పనే కాదా
ధరలోఁ దనవలపు తరితీపు లింతే కాక
బెరసి ముద్దు సేసితే బెల్ల మయ్యీనా ॥ఇట్టివే॥

మించైన బంగారము మెఱుఁగై తా నుండుఁ గాక
కంచానఁ బెట్టుకొంటే నాఁకలి దీరునా
పంచలఁ దనమాటలు బయలింత లింతే కాక
నించి వాడుకొనఁబోతే నీ రా డయ్యీనా ॥ఇట్టివే॥

మాయలపూవుటమ్ములు మర్మము నాటు నింతే కాక
కాయము మీఁదట గంటి గానవచ్చీనా
మా యలమేల్మంగఁ గూడి మరిగె నింతే కాక
యే యెడ శ్రీవేంకటేశుఁ డిచ్చకుఁ డయ్యీనా ॥ఇట్టివే॥ 183

## ముఖారి

ఇంతవాఁడవు గాకుండితే నిటు సేతువా
వింతలుగా నిట్టె విఱ్ఱవీఁ గేవు గాకా ॥పల్లవి॥

అట్టె నేఁ జూడఁగా నీ వాపెతో మాటలాడవా
వొట్టు వెట్టుకొనేవు గా కూరకే నీవు
చుట్టరికపుఁ దనాన సొమ్ములు మెడఁ బెట్టవా
చట్టువలె వెఱఁగంది సాదించేవు గాకా ॥ఇంత॥

ననుపుతో చెలితోడ నవ్వు లెల్లా నవ్వవా
పెనఁగుచు వట్టి సిగ్గు పెంచేవు గాక
తనివోక అప్పటి నీ తమ్ముల మొసఁగవా
చెనకి దొరతనాలు సేసేవు గాకా ॥ఇంత॥

గరిమె నప్పుడే ఆకెఁ గౌఁగిలించుకొనవా
విరసానఁ బందెములు వేసేవు గాక
యిరవై శ్రీవేంకటేశ యిట్టె నన్నుఁ గూడవా
మరిగి న న్నందుకే మన్నించేవు గాకా ॥ఇంత॥ 184

శ్రీరాగం

ఇరవుగ నెలుఁగుదు నెన్నికలు
సరికి బేసికిని జంకింతువుగా ॥పల్లవి॥

పలుకులు నీతోఁ బచరించఁగా
చెలఁగుచు గయ్యాళిఁ జేతువుగా
కొలువులు తరచుగ గోరి సేయుఁగా
చలమరి నని రచ్చల వేతువుగా ॥ఇరవు॥

వాసితోడ సేవలు సేయుఁగా
ఆసోదకత్తెని యందువుగా
సేసవెట్టి పైఁ జేయి చాఁచఁగా
వేసాలది యని వెలయింతువుగా ॥ఇరవు॥

యిట్టె శ్రీవేంకటేశ కూడఁగా
దిట్ట యనుచు సాదింతువుగా
గుట్టున నిటు నిను గోర నంటఁగా
అట్టడి యని యాఁఅడి నవ్వుదుగా ॥ఇరవు॥ 185

శ్రీరాగం

నేఁ డింత జాఁగతనము నేరిచినదానవు
నాఁడె యెచ్చరికెతోడ నడపఁగ వలదా ॥పల్లవి॥

యెందు వోతి వని పతి నిట్టె సాదించేదానవు
ముందేయాతనిపాయము ముద్రించరాదా
సందడి నాతనిపై మచ్చము సోదించే దానవు
తుందుడు కేల వజ్రాంగి దొడుగఁగవలదా ॥నేఁడింతు॥

గట్టిగాఁ జెలుల నట్టికము వెట్టేదానవు
దిట్టవై నీవే వెంటఁ దిరుగరాదా
బట్టబయలు చేఁతలు బావించేదానవు
పెట్టెలో నాతనిమతి కట్టి పెట్టవలదా ॥నేఁడింత॥

సొలసి యాతని మోవిఁ జొప్ప లెత్తేదానవు
వెలయ నీ శాసనము వెయ్యఁగరాదా
యెలమి శ్రీవేంకటేశఁ డిట్టే నిన్ను నన్నుఁ గూడె
కలిగినరతు లెల్లా గాదెఁ బోయ వలదా ॥నేఁడింత॥ 186

## మేఁచబౌళి

తనకే తెలుసుఁ గాక తలపోతే పను లెలా
చనవు మనవు లింకా సారెఁ జెప్ప నేఁటికే ॥పల్లవి॥

చెవి కింపుగానిమాట చిందరగొనేటిపాట
చవిగాని జాగరాలు సరియాఁకలు
ఆవలిమోమైన నవ్వు అడవిఁగాసే వెన్నెల
తనివి యాతని నెంతదడవు సాదించేనే ॥తనకే॥

అందీనందనిబొందులు ఆమనికాలపుఁబొల్ల
చెంది యుండనిరతి చిత్తరుఁవ్రాఁత
సందడిలో సరసము జలదిలోపలివాన
యిందుకై రమణుని యాలే దూరను ॥తనకే॥

తనివోనితమకము తవ్వక కన్నధనము
కినియని వలపు తంగేటిజున్ను
యెనపి శ్రీ వేంకటేశుఁడే యిప్పడే నన్ను
మన సొక్కటాయను మచ్చిక లీడేరెనే ॥తనకే॥ 187

32 వ రే.కు

## కన్నడగౌళ

అంగడివేతురా వల పందరుఁ జూడఁగను
చెంగట నాపెకునైనా సిగ్గు గొంత వలదా ॥పల్లవి॥

తా నింత నేర్పరి యాట తరుణు లెఱుఁగరా
ఆనిపట్టి ఆపెకు నాట నేర్పిని
వీనుల నిండాక నేను విని తల యూఁచనా
తానాలు దిద్దీని యట్టె దండ నిడికొనుచు ॥అంగడి॥

కన్నెపై బత్తి గలుగుత కానరావూరివారెల్లా
చన్నులొత్తగాఁగిన్నెర సాదింపించీని
సన్నలదాశాలు వాయించ జేయఁగనెచ్చనా
చిన్నిచేతులు వట్టి తా సిగ్గులు వడుచును ॥అంగడి॥

దిక్కుల తనసొమ్మవుట తెలియరా చెలు లెల్లా
చక్క మెడఁకు గట్టుకొని చదివించీని
చెక్కు నొక్కి నన్నుఁ గూడి శ్రీవేంకటేశుఁ డాపె
వక్కణలు చెప్పి చెప్పి వ్రాఁతలు వాయించీని ॥అంగడి॥ 188

వరాళి

ఏల సత్యములు సేసే వెట్టు నమ్మేది
తాలిమి నీకుఁ గద్దా తరుణులయెడను ॥పల్లవి॥

సముకాననుండి యాపె సారె వలపించఁగాను
భ్రమయకుండుదువా పలుమారును
చెమటలు సోఁక నటు చే వట్టి పెనఁగఁగా
తమకించకుండుదువా తతిఁ గూడను ॥ఏల॥

రాతిరిఁ బగలు నీకు రమణి వీడె మియ్యఁగా
కాతరించకుండుదువా కందువలను
పోతరించి యప్పటి నీ పొందులమాట లాడఁగా
యేతులఁ గూడ కుండేవా యెంతైనను ॥ఏల॥

పానుపువద్దనుండి పాదము లాపె వొత్తఁగ
కానిమ్మనకుండుదువా కౌఁగిటికి
పూని శ్రీవేంకటేశ్వర పొందితివి నన్ను నిట్టె
మానినితోఁ జెప్పక మానుదువా నీవు ॥ఏల॥ 189

కేదారగౌళ

ఈరీతి రతి గొనెను యింతికి నీపై వలపు
యేరీతిఁ బొద్దు గడపు నింటికి రావయ్యా ॥పల్లవి॥

---

రే.పా. గలుత

చిత్తరువు వ్రాయఁ బోతే చెలియకు నంతలోనే
హత్తి నీ రూపే తొరలీ హస్తములకు
మత్తిలి యెవ్వరితోడ మాటాడఁబూనినాను
బత్తితో నీ పేరే వచ్చీ పరగ నోరికిని ॥ఈరీతి॥

ఆలకించి వింటేను అన్నియు నీ పలుకులై
వేలసంఖ్యలై తోఁచీ వీనులకు
తాలిమి నిట్టూరుపుమొత్తములఁ జెలఁగితేను
మేలిమినీ వాసనే మెఱసీ ముక్కునను ॥ఈరీతి॥

పక్కన శ్రీవేంకటేశ బయలు కౌఁగిలించితే
అక్కున నీవే నిలిచే వంగములకు
యిక్కువలఁ దలపోసి యెటువలె భావించినా
మక్కువలై చవి వుట్టె మనసు నాకు ॥ఈరీతి॥ 190

శంకరాభరణం

తెలిసితి మింక నెంత తేలించేవే
కలికివి పతి నెంత కారించేవే ॥పల్లవి॥

తరితీపులే కావా తమకము వెంచేవీని
శిరసుమొక్కులే కావా చిమ్మి రేఁచేవి
సరసములే కావా చవులువుట్టించేవీని
తెరలో చూపులే కావా తెమలించేవి ॥తెలిసితి॥

మంచి మాటలే కావా మక్కువలు వుట్టించేవి
పొంచిన సిగ్గులే కావా పొడి సేసేవి
మించుమురిపేలే కావా మిగులఁ జొక్కించేవి
కొంచని బీరాలే కావా గుట్టు సేసేవి ॥తెలిసితి॥

తనువుసోఁకులే కావా తగులమి సేసేవి
ననుపురతులే కావా నమ్మించేవి
యెనసి శ్రీవేంకటేశుఁ డిదె ని న్నలమేల్మంగ
నినుపు నీటులే కావా నెయ్యము సేసేవి ॥తెలిసితి॥ 191

సామంతం

సుదతికి రాజసము చూపవలెనా
యెదురుగ నీవే చన వియ్యఁగ వలదా ॥పల్లవి॥

పదతి నీతో నిట్టే పందెము వేయఁగాను
వుడుగక నీవు చెయ్యి వొగ్గ వలదా
జడియక నీతోను సరసమాడఁగాను
నడుమ నీ వింతలోనే నవ్వఁగ వలదా ॥సుదతికి॥

కలపుకోలుగ నీకు కన్నుల మొక్కఁగాను
వెలయ దలపులు దీవించ వలదా
చలివాయఁ గెమ్మోవి చవి నీకుఁ జూపఁగాను
సొలసి నీ వందుకే చొక్కఁగ వలదా ॥సుదతికి॥

అంకెల రతుల నిన్ను అలమి కూడఁగాను
పొంకముగ మెచ్చి మెచ్చి పొదుగవద్దా
కొంకక యలమేల్మంగ కోరి శ్రీవేంకటేశుఁడ
లంకెలాయ నింక నీ లీలలు నించవలదా ॥సుదతికి॥ 192

ముఖారి

ఇటువంటి యాగడీని నేమి సేతునే
నటన నాపె బాసకు నాపై నానవెట్టీనే ॥పల్లవి॥

నమ్మి యడవాటలాడే, నామోవి ముట్ట నేలంటే
కొమ్మమాటకు నా మోవి గుఱి యనీనే
చిమ్మి కానుక లియ్యఁగా చె య్యాల పట్టే వంటే
వుమ్మడి నాపెకానిక కొడిగట్టె ననీనే ॥ఇటువంటి॥

దూతికనై మొక్కే నాతురు మేల పట్టే వంటే
రీతి నాపెమొక్కులే ధరించే ననీనే
నాతిఁ జెనకఁ బిలిచె, నా మర్మ మే లంటే వంటే
యేతుల నాపెమర్మాలే యీాడ నున్న వనీనే ॥ఇటువంటి॥

వూడిగ మిద్దరికిని వొనరఁ బాన్పు వేసితే
వేడుక నన్నుఁ గూడె శ్రీవేంకటేశుఁడే
జోడుగాఁ గూడే వాకెకు సుద్ది చెప్పి వచ్చే నంటే
జాడతోఁ దానె సుద్దులు సకియకుఁ జెప్పీనే ॥ఇటువంటి॥ 193

33.వ రేకు ఆహిరి

వెల్లివిరు లాయనోయి వేడుకలు నీకు నేఁడు
గొల్లదోమటి సేసిరి గొల్లెత లిందరును ॥పల్లవి॥

కలికి యొక్కతె నిన్నుఁ గైకొని పెండ్లియాడఁగా
తలఁబాలు తోడువోసీ తాను నొకతె
యెలమిఁ బెండ్లిపీఁటపై నిద్దరు గూచుండఁగాను
చలపట్టి పొరుగాలు సంగడిఁ గూచుండీని ॥వెల్లి॥

హత్తి నీబువ్వాన నొక్క యుంగన గాచుకుండఁగా
సొత్తులకు వేరొక్క పొలఁతి వచ్చె
బత్తితోడ మరొకతె బాగాలు చేతి కియ్యఁగా
మత్తిలి యంతలో నాకు మడిచి యిచ్చీని ॥వెల్లి॥

కొసరి యొక్కతె నిన్ను గోరి తెర వేసితేను
యొసగఁ బాన్పు వరచె నింతి యొకతె
పసగా శ్రీవేంకటేశ పాదా లొకతె వొత్తఁగ
యొసగి యలమేల్మంగ యిటు నిన్నుఁ గూడెను ॥వెల్లి॥ 194

హిందోళం

తమకపుతడఁబా టింతకు వచ్చెను
అమర గద్దెపై నీకు నటు నవ్వు వచ్చెను ॥పల్లవి॥

తరుణి నీశిరసునఁదట్టుపుణు గంటఁగాను
సరి నీచెక్కులు దనచన్నులు దాఁకె
పరగ బొట్టికి షయ్యెద బాహుమూలములఁ జిక్కె
దొరకొంటే మోవి మోవి దోమటిగల నేను ॥తమక॥

కొమ్మ నీ వీఁపునను కుంకుమునలఁగు వెట్టఁగ
పుమ్మడిఁ గుబ్బల సోఁకె నురమునను
చిమ్ముల నందుకుఁగా సిగ్గువడి కూచుండితే
కమ్మి తొడయుఁ దొడయుఁ గడు జంట లాయను ॥తమక॥

అలమేలుమంగ నీ మై నరె గంధ మలఁదఁగా
కలయికకుఁజేతులు కౌఁగిట నంటె
బలిమిఁ బెనఁగఁబోతే పక్కన శ్రీవేంకటేశ
పలురతిభావములై పాదుకొని వుండెను ॥తమక ॥ 195

పాడి

మా కేమి మీ కెట్టున్నా మంచిదే నేఁడు
పైకొని మీ వారమై బ్రదికేము నేము ॥పల్లవి॥

చెప్పినట్టు సేసేటి చేకొలది మగఁడాయ
అప్పుడే సరిగగల ఆల వైతివి
చెప్పరానిసంతోసాల చెలు లెల్లాఁ బొగడేరు
చిప్పిలఁగ నవ్వవమ్మా సెలవుల నింకను ॥మాకేమి॥

కచ్చుపెట్టి నీ కతఁడు కాఁపురము సేసీని
యిచ్చకురాలవు తొల్లే యితనికిని
వచ్చి వచ్చి చూచేరు వాడవా రెల్లా మిమ్ము
ముచ్చట లాడవమ్మా ముదితలతోడను ॥మాకేమి॥

దక్కి శ్రీవేంకటేశుఁడు తమ్ముల మిడెను నీకు
తక్కక నీ కట్టే మదన మెత్తెను
అక్కరతో నీ విభుని అంతలోనే కూడితివి
చొక్కుచుఁ బాడవమ్మాసోబానపాటలు ॥మాకేమి॥ 196

వరాళి

తెలుసునో తెలియవో తెల్లమిగా మీకు నివి
కలికిచేఁతలు చూచి కాంత లెల్లా మెచ్చేరు ॥పల్లవి॥

చెలి నీయెడకు వెలుపలనే సిగ్గులు గాని
తలఁపులోఁ జిక్కబెట్టి తమకములే
వలిపెపుఁబయ్యెదను వట్టిముసుఁగిడెఁ గాని
వెలి కురికినవే వింతవింత చూపులు ॥తెలుసునో॥

తరుణికొలువులోన తల వంచుకొనుఁ గాని
సిరుల నవ్వు దొలఁకీ సెలవులను
తెరమాటు సేసుకొని దీమసము చూపీఁ గాని
సరవులవూట లెల్లా చల్లీ వీనులకు ॥తెలుసునో॥

యిందుముఖిని కొఁగిట యిట్టే గుట్టు చూపీఁ గాని
చిందేటిచెమట లెల్లా చెక్కు లనవే
కందువ శ్రీవేంకటేశ కలసితి వీకెను
మందెమేళ మింతే కాని మరిగె నీ దేవులు ॥తెలుసునో॥ 197

## బౌళి

ఎంత నేరుపరి యీపె నేమి చెప్పేది
కాంతకు నీకు వలపు గాడిఁ గట్టీని ॥పల్లవి॥

కొమ్మా నీవుఁ గూచుండఁగా కొంగులు ముళ్ళువేసి
నెమ్మది నీకె చేయి వట్టి నిన్ను దీసీని
దొమ్మి నాకె వెంట వచ్చి తోడఁ బెండ్లికూతురై
చిమ్మి రేఁగి లోలోఁ దానే సిగ్గులు వడీని ॥ఎంత॥

చదరంగ మాడఁగాను జంటగా జిగు రంటించి
కదిమి తెరలోనికిఁ బద మనీని
సుదతి వెంటనే వచ్చి సూదివెంట దారమై
అదివో నివ్వెఱఁగంది అట్టే నవ్వీని ॥ఎంత॥

కైదండ యియ్యఁగా మొలక ట్టిద్దరిఁ దగిలించి
అదిగొని తన్నుఁ గూడుమని పట్టీని
పొదితో శ్రీవేంకటేశ పొలఁతిలోడినీడయై
యీదెస న న్నేలుటకు నిచ్చక మాడీని ॥ఎంత॥ 198

రామక్రియ

ఇప్పుడే యేల పెనఁగే వీకెతోను
ఱెప్పల క్రేవ మిచ్చి యలపు దీర్చవయ్యా ॥పల్లవి॥

కలకల నవ్వుతాను కాంత పరువున వచ్చి
బలిమిఁ గౌఁగిట నిన్ను నలముఁగాను
వెలయఁ గొప్పు వీడి విరులు జల్లన రాలె
ములువాఁడి గోళ్ళ దువ్వి ముడువవయ్యా ॥ఇప్పుడే॥

వొట్టు వెట్టి పోకు మని వొడివట్టుకొని నిన్ను
దిట్టయై తెరలోనికిఁ దియ్యఁగాను
గుట్టునఁ బయ్యెద దెదలి కుచములు గానవచ్చె
జట్టిగొని వూరడించి చక్కఁబెట్టవయ్యా ॥ఇప్పుడే॥

గయ్యాళితనము చేసి కళ లంటి రతిసేసి
నెయ్యపు మోవితేనెలు నించఁగాను
చయ్యన శ్రీవేంకటేశ సరులెల్లాఁ బెనఁగొనె
యియ్యెడఁ జిక్కు దీరిచి యేలుకొనవయ్యా ॥ఇప్పుడే॥ 199

24 వ రేకు శ్రీరాగం

వాడవారి మెప్పించవలెఁగా నీకు
వాడుదేరి మాటలాడవలెఁగా నీకు ॥పల్లవి॥

చెలియవలపు నీ చిత్తానఁ బట్టకుండినా
వలరాచపాది మాడవలెఁగా నీకు
సెలవులనగవులు జిగి మించకుండినాను
బలిమిఁ దెచ్చుకొనైనా వలెఁగా నీకు ॥వాడ॥

యీ వనితవూడిగాలు యింపులు గాకుండినాను
వావికి సరస మాడవలెఁగా నీకు
చేవదేరినయాసలు చిమ్మిరేఁగ కుండినాను
వావాత మొగమోట వలెఁగా నీకు ॥వాడ॥

తరుణిపై తలఁపు లాతల నీకు నుండినాను
వరునకుఁ గౌఁగిలించవలెఁగా నీకు
యిరవై శ్రీవేంకటేశ యింత సేసి కూడితివి
వరుఁడవైన కీర్తి వలెఁగా నీకు ॥వాడ॥ 200

పాడి

చూతము నీ నిజ మెల్లా సారిది నేఁ డందులోనే
ఆతల నాలికెను ము క్కంటుకొనరాదా ॥పల్లవి॥

కామించి యాపెచన్నులు కరముల నంటనని
నా మోము దప్పక చూచి నగరాదా
ఆమనిమోవితేనెల కాసపడ నని నీవు
ప్రేమపుటాపెపై నాన పెట్టుకోరాదా ॥చూతము॥

అంగనపొత్తున నీవు ఆరగించ నని వుమి
మింగక యే డడుగులు మెట్టరాదా
సంగతి నాకె కౌఁగిలి సమరతి సేయనని
చెంగట మరునికినీ చెయ్యెత్తరాదా ॥చూతము॥

పైకొని మీ రిద్దరు బాసలు సేసుకో మని
యీకడ లావణ్యావార్ధి నీఁదరాదా
చేకొని స స్నేరితివి శ్రీవేంకటేశుఁడ
తాకొన్న వలపులను తులఁదూఁగరాదా ॥చూతము॥ 201

భైరవి

అప్పుడేమీ ననకుమీ ఆయము లెందు మోచునో
చొప్పు లెత్తి నిదిగో యే చుట్టరికమో కాని ॥పల్లవి॥

నెలఁత యిదెవ్వతే నీవంటిదే మొగము
అలరు నీ చెల్లెలో అక్కో కాని
కొలచి చూచితే నీ గుబ్బలవంటివే యీకె
బలిమి చన్నుల కొక్కవడి యచ్చో కాని ॥అప్పుడే॥

తరుణి యెందుండి వచ్చె తగు నీ పొలికెలది
గరిమ నీ ప్రతిరూపో కరుగో కాని
సరసఁ బెట్టి చూచితే చాయ లొక్కరీతివే
సరిఁ గనుఁగల్వ లొక్కసరసివో కాని ॥అప్పుడే॥

పనిద యెట్టు వాడిమె వొక్కటనీ బాగులది
ఆవలమేనినీదో అమడో కాని
తవిలి కూడితి రిట్టె తానె శ్రీవేంకటేశుఁడ
యివల మీ వలపు లొక్క యెత్తువో కాని ॥అప్పుడే॥ 202

భౌళి

వొగ్గి నామాట వినవే వో వదినె
సిగ్గరిమఱఁది వవి చెవులు సోఁకవురా ॥పల్లవి॥

వొద్దికి వత్తునటనే వో వదినె వోరి
పొద్దువోని మఱఁదివి పొసఁగదురా
గద్దించకువే సందెకాడవదినె
ముద్దుల మఱఁది వింత మొక్కల మేఁటికిరా ॥వొగ్గి॥

వొల్లవదే వీడెవో వదినె వోరి
కల్లరిమఱదిఁవడి కారము లేరా
మెల్లనె గొణఁగకువే మేనవదినె
పల్లదపుమఱఁదివి పచ్చిగా నవ్వకురా ॥వొగ్గి॥

నోవరిలో వొడివట్టెనో వదినె వోరి
కైవసపుమఱఁదివి కైకొంటిరా
లావులు చూపకువే మేలపు వదినె
శ్రీవేంకటాద్రిమఱఁది చిమ్మి రేఁచ నేలరా ॥వొగ్గి॥ 203

సామంతం

జాణే యిది జాణతన మందుకే నే మెచ్చితిని
నా నోరఁ బలికే నంటే నవ్వు వచ్చీఁ గాని ॥పల్లవి॥

కానుకగాఁ దనకు నేఁ గప్పుర మంపితి నని
ఆనవాలు చెప్పెంపే న న్నందు కేమే
పూని తా వలచినట్టి పొలఁతిఁ దోడి తెమ్మంటే
దీనికే నే నియ్యకొని తేరాదు గాని ॥జాణే॥

అదరి సొమ్ము లిద్దర మట్టె మార్చుకొంటి మని
అడియాల మిచ్చి పంపి నందు కేమే
తడవి యేమైనాను తనకును నాపెకును
యెడ మిచ్చి పండఁ జోటియ్యరాదు గాని ॥జాణే॥

రంగున నేఁ గూడినట్టి రహస్యపువేళ దన
అంగపు గుఱుతు చూపినందు కేమే
యింగితాన శ్రీవేంకటేశుఁ డాకె తనపొందు
అంగవించి సాకిరైనా కనరాదు గాని ॥జాణే॥ 204

ముఖారి

ఏల బుద్ధి చెప్పేరే యెన్నిమారులైనా నాకు
వేళతోడ వానిపొందు విడువఁగ లేనే ॥పల్లవి॥

తలపోసి తలపోసి తనలో గుబ్బతిల్లితే
వలపు చల్లారఁబెట్ట వసమౌనటే
యిల నెదురుచూపుల నేచిన కాంక్షలు
కెలసి నీళఁ గడిగిన మానునటవే ॥ఏల॥

తడఁబాటు తమకము తనువునఁ బెరిగితే
వడి విరహము దాఁచ వసమౌనటే
బడివాయకుండఁగాను పరగిన ననుపులు
తొడికిపట్టి చీరఁ దుడువవచ్చునటే ॥ఏల॥

సంతతము కౌఁగిటిలో సారెఁ బెనఁగులాడితే
వంతులకు సిగ్గు దాఁచ వసమౌనటే
యింతలో శ్రీవేంకటేశుఁ డెన్నికగా నన్నుఁ గూడె
పంతములు పిడికిటఁ బట్టవచ్చునటవే ॥ఏల॥ 205

35.వ రేకు    రామక్రియ

బాపురే యెంతటి జాణ బాలకృష్ణుఁడు చూడఁ
బాపనివలె నున్నాఁడు బలరామకృష్ణుఁడు ॥పల్లవి॥

వొంటి గోపికలచన్ను లుట్లపై కుండ లంటా
అంటుచుఁ జేతులు చాఁచీ నదే కృష్ణుఁడు
వెంటనే అధరములు వెస మోవిపం డ్లంటా
గొంటరియై అడిగీని గోవిందకృష్ణుఁడు ॥బాపురే॥

సతులపెద్దకొప్పులు చక్కిలాలగంప లంటా
బతిమాలి వేఁడీ సప్పటిఁ గృష్ణుఁడు
చతురతఁ బిరుఁదులు చక్కెరదీబ లంటా
తఱిగొని యంటీని దామోదరకృష్ణుఁడు ॥బాపురే॥

అంగనలవొడికట్లు అరఁటిపండ్లంటా
సంగతిఁ గౌఁగిలించీ వేసాలకృష్ణుఁడు
అంగడి నింతులెల్లాను అలమేలుమంగ యంటా
చెంగలించి కూడీని శ్రీవేంకటకృష్ణుఁడు ॥బాపురే॥ 206

శ్రీరాగం

ఇది యేమి నీభావము యింతి చెప్పఁగదవే
మది నీ కిచ్చిన బాస మఱి పాయనా ॥పల్లవి॥

వెన్నెలఁగాయఁగా జూచి వెంబాలవెల్లి యనేవు
తన్నుఁ దానే పతిరాక తడసెనటే
పన్నుగాఁ గోవిలఁ జూచి పంపుడుభూత మనేవు
వన్ని యాతఁ డెక్కడికో వరా కాయెనా ॥ఇదియే॥

మానిపై చిగుళ్ళు చూచి మంట లంటా బెదరేవు
ఆనుకొని యాస చెప్పి అంపఁడటవే
పూని యళుల నాళవుటుంట లంటాఁ గసరేవు
లోనికి వచ్చి యతఁడు లోను గాఁ డాయనా ॥ఇదియేమి॥

హత్తి మల్లెమొగ్గ చూచి అదె పెట్లుగుం డనేవు
చిత్తజగురుఁడు యింత సేసెనటవే
అత్తల శ్రీవేంకటేశుఁ డలమేల్మంగవు నీవు
కొత్తగా ని న్నేలెఁ దనకూరిమి దలఁచేనా ॥ఇదియేమి॥ 207

ఆహిరి

దోసము లే దిందు కేమి దొడ్డవాఁడవు
ఆసల నెవ్వరైనా ని న్నాడుకొనేరా ॥పల్లవి॥

చెలరేఁగి యూపె నీపై సేసలు వెట్టఁగ వచ్చె
వలనుగా నీ శిరసు వంచవయ్యా
సలువంక నామాటకు నవ్వులు నవ్వేవు నీవు
కెలనివా రింతలో మొక్కితి వనేరా దోసము

కడఁగి అప్పటి నాపె కంకణము గట్ట వచ్చె
జడియక నీవు చేయి చాఁచవయ్యా
సిడిముడి యింతలో సిబ్బితిపడేవు నీవు
వొడికానఁ దమ్ములాన కొగ్గితి వనేరా ॥దోసము॥

కూరిమి నలమేల్మంగ గుబ్బ లొత్తఁగ వచ్చె
ఆరితేరి పురమున నానుకోవయ్యా
యీరీతి శ్రీవేంకటేశ యెనసియు లోఁగేవు
భారాన ని న్నిందరు మోపరి వనేరా ॥దోసము॥ 208

నాదరామక్రియ

ఏఁటికిఁ బంతాలు చూపే వింతితోను
ఆఁటదానిపలుకులు ఆదరించరాదా ॥పల్లవి॥

బింకా లాడవచ్చుఁ గాని పెనఁగుచు వనితల
వంకులు దేర్చఁగ రాదు మగవానికి
బొంకు లాడవచ్చుఁగాని పొదిగి యానవెట్టితే
పొంకానకుఁ దేరాదు పొసఁగనిమాట ॥ఏఁటికి॥

యెగ్గు లెంచవచ్చుఁ గాని యెంతైనా జవరాండ్ల
సిగ్గులు దేరుచరాదు చెలువునికి
వెగ్గళించవచ్చుఁ గాని వేసటవుట్టినవేళ
వొగ్గికొనవేయరాదు[1] వొళ్లిబాగుగుణము ॥ఏఁటికి॥

బాస లియ్యవచ్చుఁగాని పైకొని రతిఁ గూడితే
ఆస మానుపరాదు అతివలకు
సేసతో నలమేల్మంగ శ్రీవేంకటేశ కూడె
వ్రాసి చూపరాదు లోలో వలపు లిద్దరికి ॥ఏఁటికి॥ 209

సామంతం

ఏ మనీనే రమణుఁడు యింతిలో నేఁడు
నేమము దప్పకుండితే నిజమౌఁ గాకా ॥పల్ల॥

మతకారివలపులు మనసునఁ బట్టునా
తతితో నాస గలిసితే తగుతాఁ గాక
రతికెక్కనిమాటలు రసము లౌలుకునా
సతముగా నాడితేను చవులేఁ గాకా ॥ఏమనీనే॥

పుక్కిటిలేఁతనవ్వులు పొందులకు వచ్చునా
అక్కర గలిగితే వేడుకై యుండుఁ గాకా
లక్కకపురుప్రియాలు లాలనకు వచ్చునా
వొక్కజాడనే వుండితే వొద్దికలౌఁ గాకా ॥ఏమనీనే॥

వేసాల ఆస లెల్లా వెస నమ్మిక లౌనా
బాసలు దప్పకుండితే బలిమౌఁ గాకా
సేసవెట్టి నను గూడె శ్రీవేంకటేశుఁ డిట్టె
యీసరినే వుండితేను యెన్నిక లౌఁగాకా ॥ఏమనీనే॥ 210

రామక్రియ

వద్దు వద్దు మాతోను వట్టిమాయలు యీ
సుద్దులకే నవ్వేరు సుదతు లిందరును ॥పల్లవి॥

---

1. రే.పా. వొతెబాగు

పెలుచవై ఆపెతోడఁ బెనఁగులాడ ననేవు
మలసినమేనఁ జెమట యేడది
తలపుఁలోన విరహతాపము బొంద ననేవు
నెలకొన్ననిట్టూరుపు నీకు నేడదే ॥వద్దు॥

తక్కినవారిపొందులు తలఁచ నని యాడేవు
చెక్కుచేతితోడ యీ చింత యాడదే
వక్కణించి యన్వరికి వలవ నని చెప్పేవు
చిక్కని నవ్వులతోడ సిగ్గు లేడవి ॥వద్దు॥

రట్టుగాఁ బెరసతి నెఱుఁగ నని పలికేవు
గట్టిగా నీ మొగముకళ లేడవి
యిట్టె శ్రీవేంకటేశ యేలితివి నన్ను నేఁడు
రెట్టియైన నీ మేని రేక లేడవి ॥వద్దు॥ 211

36. వ తేకు ఆహిరి

చెలులాల విభునికిఁ జెప్పరే బుద్ధి
యెలమి మీ రిందరు న న్నేల బాదించేరే ॥పల్లవి॥

కల్ల నిదురలు పోఁగా కౌఁగిలించుకొందురటే
మల్లాడఁగా మోవిచవి మనసౌనటే
వుల్లాసము లేకుండఁగా వొడివట్టి
యెల్లవారుఁ గూడి యిప్ప డేల బోదించేరే ॥చెలులాల॥

బొమ్మల జంకించఁగాను పూఁచి విన్నవింతురటే
యెమ్మెఁ బెనఁగఁగా వీడె మిత్తురటవే
కమ్మి చప్పఁగాఁ జూడఁగా కానుక లింపొందురటే
యిమ్ముల న న్నిందుకుఁగా యేల బోదించేరే ॥చెలులాల॥

సగ్గి నవ్వకుండగానుఁ సరస మాడుదురటే
సిగ్గునఁ దప్పించుకోఁగా చే చాఁతురటే
అగ్గమై శ్రీవేంకటేశుఁ డాతఁడే యిదె కూడె
యెగ్గు లేదు యింకా మరి యేల బోదించేరే ॥చెలులాల॥ 212

నాదరామక్రియ

చెలులాల మీ లేల చెలువుని దూరేరే
తలఁపులో నతనికి దయవుట్టఁ గాకా ॥పల్లవి॥

మననురానిపని మాపుదాఁకాఁ జెప్పినాను
పనేటిజోలే కాని వేడుక లేదు
యెనయుని చుట్టరిక మెటువలెఁ బొదిగినా
పెనగులాటే కాని ప్రియ మొనకూడదు ॥చెలులాల॥

పలిసి నొల్లని యట్టి వలపు లొడిగట్టఁగట్టితే
బలవంతకోలె కాని పాయకొనదు
చలపట్టినచో నెంత సారె గిలిగించినాను
అలయికే కాని యించుకంత నవ్వురాదు ॥చెలులాల॥

తమిలేని కౌఁగిలి తా నెంత బిగించినాను
చెమటలే నిండు గాని సెలవు గాదు
అమర శ్రీవెంకటేశుఁ డంతలోనే నన్ను గూడె
ఎమరతులౌఁగాని చవి దప్ప దింకను ॥చెలులాల॥ 213

కాంబోది

అంతర మెఱుఁగవు ఆల నైతే నేమాయ
చెంతలఁ బనిగొనేవు చేకొలఁదిదాననా ॥పల్లవి॥

మగువకు నాచేత మాటలు చెప్పి పంపేవు
పగటున నిటు రాయబారినా నేను
మిగులా నాపెగుణాలు మెచ్చి బొగడు మనేవు
బగివాయక కొచ్చినబట్టుదాననా ॥అంతర॥

పొత్తుల నాకెతోనుండి పూఁచి వడ్డించు మనేవు
హత్తి మీకు నిద్దరికి నడబాలనా
చిత్తమురా నేఁ డీకెను సింగారించి తెమ్మనేవు
యిత్తల నీసెకుఁ జెలికత్తెనా నేను ॥అంతర॥

సరి నిద్దరికిని పచ్చడము గప్ప మనేవు
తరుణికి నూడిగెపుదాననా నేను
యిరవై శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టే
పరగ నే నేమైనా బైకొసరుదాననా ॥అంతర॥ 214

శంకరాభరణం

నీ వెఱుఁగవా వోయి నెఱజాణ విన్నిటాను
చేవ దేర నిందుకే నే సిగ్గుతో[1] నున్నదానను ॥పల్లవి॥

మగఁ డేమి సేసినాను మగువల కియ్యకోళే
వొగి సవతుల చేఁత కోరువరాదు
నగినవారితో మారు నగఁ బాడి యెవ్వరికి
జగడించేవారితోడ చవి గాదు గాని ॥నీవెఱుఁగ॥

కాముఁడెటు సేసినాను కాముకులనుఁ బోదు
ఆమని కోయిలలచే నలయరాదు
దోమటిదొడుకువారితోఁ బొత్తు గలయఁ జెల్లు
యేమిటా లాఁతివారితో నీడు గాదు గాని ॥నీవెఱుఁగ॥

శ్రీవేంకటేశుఁడ నీతో చెంది నేఁ బెండ్లాడఁగా
వేవేలు కాఁకల కెల్లా వేసరరాదు
వావాత మాటాడేటివారితో మాటాడవచ్చు
తోవరానివారితో సుద్దులు గావు గాని ॥నీవెఱుఁగ॥ 215

సామంతం

ఇంతలో నన్నుఁ జూచి యేల దాఁగేవు
అంతయు నే నెఱుఁగుదు నీవుఁగా దనేనా ॥పల్లవి॥

నిక్కముగా రమణుడుఁ నెలఁతకుఁ జెప్పేమాట
వక్కణ లడుగవే వ్రాసుకోనే
అక్కడనుండి వచ్చితి నా సుద్దు లెల్లాఁ జెప్పి
మొక్కవే చెలికత్తెవు మూంచి యూపెవారు ॥ఇంతలో॥

---

రే.పా.[1] నుండ్దానను

కానీవే యీాల లోఁగేవు కాంతునిచే వుంగరము
ఆనవాలిప్పించుకోవే ఆకేఁ దేవే
వూనుకొని[2] వున్నదానవు పోరానిచుట్టమవు
కానికెగానీవె టెంకాయ నీ వాపెమారు ॥ఇంతలో॥

వేళ యేమి చూచేవే శ్రీవేంకటేశుచెవిలోన
తాలిమితోడుత యీాకాంతము లాడవే
యేలినాఁడు నన్నితఁడిట్టే యింతి నీతనికి
ఆలిఁగాఁ జేసితి వీడె మందవే ఆకె మారు ॥ఇంతలో॥ 216

ముఖారి

ఆపె సేసేమేలుకు నమరునా నీసేఁతలు
మోపులు గట్టేవు యింతి మునుకొన్నసిగ్గులు ॥పల్లవి॥

చుట్టపువరుస నాకె సుద్దులు నిన్నడిగీ
అట్టె కప్పురము నోరి కంది యిచ్చెను
ముట్టి పయ్యెదకొంగు నీ ముంజేతఁ జుట్టుకొని
బట్టబయలీఁదించేవు పడతిచన్నులను ॥ఆపె॥

గుంచితనమునసే మచ్చికలు నీకుఁ జెప్పి
అంచగమున బాగాలు అంది యిచ్చెను
ముంచినవేడుకతోడ మునివేళ్ళ శిర సెత్తి
అంచలఁ దేలించేవు అంగనచూపులను ॥ఆపె॥

వొడఁబాటుతోఁ గూడి నివ్వెరసి యలమేల్మంగ
అడియాలమగు సొమ్ము లంది యిచ్చెను
తొడతొడ మోయఁ గాలు దొక్కి శ్రీవేంకటేశ్వర
వడియించేవు చెమట వనితదేహమునా ॥ఆపె॥ 217

37.వ రేకు కన్నడగౌళ

లోకపు నీ చేఁతలకు లోనే కాదా
నీకు మారుకొనియుండ నేరుపా నాకు ॥పల్లవి॥

---

2. వుంద్దానవు

వుడివోని జవ్వనము వొడిఁగట్టుకొని నీతో
నడిఁబెట్టి యలుగఁగ నంగతే నాకు
చిడిముడి కోరికలు చిత్తములో నుండఁగాను
తడసి నిన్నుఁ బాయఁగ తగునా నాకు ॥లోకవు॥

వుప్పతిల్లఁ జన్నులు వురమున మోచుకొని
చిప్పిల నీ నేరా లెంచఁ జెల్లునా నాకు
ముప్పిరి మొగమోటలు మోముమీఁద నుండఁగాను
అప్పుడే నిన్నణకించ ననువా నాకు ॥లోకవు॥

నిండుకొన్నజవ్వనము నిలువునఁ బెట్టుకొని
చండసేసి పెనఁగఁగ సరవే నాకు
అండనే శ్రీవేంకటేశ అంతలో న న్నేలితివి
అందు కాచి దూరఁ దగ వవునా నాకు ॥లోకవు॥ 218

వరాళి

ఈకె నేల పొమ్మనేవు యింటిలోనికి
నీకుగాఁను కట్టెదుట నిలుచుండుఁగాక ॥పల్లవి॥

వూడిగము సేసేచెలి నొద్దనఁగ వచ్చునా
వేడుక గలంతఁ జేసి వెలయుఁ గాక
నీడనుండి యందులకు నింద నీపై వేసీనా
వాడికైనదాఁకాను వలపించుఁ గాక ॥ఈకె॥

మంతనమాడేదాని మాను మనవచ్చునా
సంతసుద్దు లెల్లాఁ జెప్పి జరయుఁ గాక
వింతలుగా ని న్నిందుకు వెంగేలు ని న్నాడీనా
చింతవాయఁ జెనకుతా చిమ్మి రేఁచుఁ గాక ॥ఈకె॥

పానుపుపై నున్నదాని బడివాప వచ్చునా
మేను చెమరించఁ జేసి మెఱయుఁ గాక
వూని శ్రీవేంకటేశ్వర పొందితి వాకెను నన్ను
తా నిన్ను రతులచేఁ దనియించుఁ గాకా ॥ఈకె॥ 219

భైరవి

పతిమీఁదటిమోహము సతి కిట్టుండ వద్దా
సతతము నీ హితవే సారెఁ గోరీఁ దాను ॥పల్లవి॥

బలిమిఁ బయ్యదకొంగు పట్టి నీవు దీసితేను
నెలఁతకొప్పువిరులు నీపై రాలెను
అల మరుఁ డందులకు నమ్ములు గురిసె నంటా
కలికి భ్రమసి నిన్నుఁ గాఁగిలించుకొనెను ॥పతి॥

వొట్టి నీ వాపెతోను వొరసి పెనఁగితేను
తొట్టి నా మైకప్పురపుధూళి నిన్నంటె
నెట్టనఁ జందురుఁడు వెన్నెలచొక్కు చల్లె నంటా
గట్టిగాఁ దెలియలేక కాఁగిలించుకొనెను ॥పతి॥

యిమ్మల శ్రీవేంకటేశ యీపె నీవు గూడితే
నెమ్మిఁ జెమటబొట్టులు నీమై నిండెను
చిమ్మియందు నించిన సేసలు పైకొనె నంటా
కమ్మర నచ్చెరు వంది కాఁగిలించుకొనెను ॥పతి॥ 220

సామంతం

నీ కాపె గావలె నొండె నేనే కావలెఁ గాక
చేకొని యిద్దరు నైతే సిగ్గు లెల్లా రేఁగవా ॥పల్లవి॥

చనవరివలె నాపె సంగడిఁ గూచుండఁగాను
ననుపున నాతో నేల నవ్వ వచ్చేవు
వొనర దా నప్పటిని వొడివట్టుకుండఁగాను
చెనకుతా నాపై నేల చెయి చాఁచేవు ॥నీకాపె॥

వదినెవలెనే చేర వచ్చి సరస మాడఁగా
కదిసి నీవు నన్నేల కాలు దొక్కేవు
అదిమి నిన్నుఁ గాఁగిట నట్టే కాఁగిలించుకుండఁగాను
పెదవితేనెకు నేల పెనగేవుఁనీవు ॥నీకాపె॥

బత్తిగలదానివలె బాగాలు నీ కియ్యఁగాను
పొత్తుల నాతో నేల పొందు సేసేవు
తత్తరానఁ దెరలోన దాయక తా నుండఁగాను
యిత్తల శ్రీవేంకటేశ యెట్టు న న్నేలితివి ॥నీకా పె॥ 221

భైరవి

ఆపెపై బత్తి గలుత అందరు నెఱుఁగరా
యేపున మాకుఁ దోడై యిటు చెప్పరాదా ॥పల్లవి॥

చెలి నెత్తమాడి వోడి చిన్నఁబోయి వున్న దంటా
అలరి నీ వేల వుసు రనే విపుడు
వెలయఁ బాసిక చక్కవేయ నేరదంటాను
పొలువు మిగిలి యాల పొగిలేవు నీవు ॥ఆపెపై॥

తరుణి సారెలుదాఁకి తల వంచుకొనె నంటా
బెరసి నీ వేల కడు బెండుపడేవు
పరగ నాపెమీఁద పందెము మోచె నంటా
సొరిది నీ వేల వచ్చి సూడువట్టే విపుడు ॥ఆపెపై॥

సకి యాటసరి వచ్చి సంతోసించుకొనే నంటా
మొకమున చిరునవ్వు మొలపించేవు
వెకలివై యిద్దరి శ్రీవేంకటేశ గెలిపించి
వొకరొకరిఁ గాఁగిట నొనరించుకొనేవు ॥ఆపెపై॥ 222

లలిత

ఇల్లాలఁ గనక నీ యిచ్చలోనే మెలఁగేను
*వెల్లివిరియై వుండగా వెస నేమిసేతును ॥పల్లవి॥

వద్దనుండి వూఁకొనేటివారు గలితే నీవు
సుద్దు లెన్నైనాఁ జెప్పేవు సూటిపడను
అద్దుకొని యెవత్తెపై యాసాసలనో నీకు
నిద్దుర రాకుండితేను నే నేమి సేతును ॥ఇల్లాల॥

*రే. పా. వెల్లవిరి.

పవ్వళించి నీవద్ద పాయకుండేవారు గలితే
నవ్వు లెన్నైనా నవ్వేవు నడుమ నీవు
జవ్వనులఁ గూడి యాడి సంతోసాలు దలపోసి
యివ్వల సుమాళ మైతే యింక నే నేమి సేతును ॥ఇల్లా॥

లోకములో సారె నీకు లోనయ్యేవారు గలితే
పైకొని రతి సేసేవు పంతాన నీవు
యీకడ శ్రీవేంకటేశ యింతలో న న్నేలితివి
మైకొని బత్తి సేసేవు మఱి యేమి సేతును ॥ఇల్లా॥ 223

38.వ రేకు నాదరామక్రియ

మాతో నేల పంతపుమాట లాడేవు
యేతు లెల్లాఁ జూపఁగా యేలనేమా నేము ॥పల్లవి॥

దాయక పాయక పొందు తనకు నీకుఁ గద్దని
నీయెదుట నాపె యాడె నీవు వింటివి
యేయెడా మీచుట్టరికా లెఱుఁగుదుమా తొల్లి
వో యయ్య తెలుపుకోఁగా వొద్దనేమా నేము ॥మాతో॥

రాపుగాఁగా ముద్దుటుంగరము తనవేలను
చూపి నా గురుతుగాఁ జూచుకొంటివి
మాపుదాఁకా మీకతలు మాచేత నున్నవా
వోపి బాసచేసుకోఁగా వొద్దనేమా నేము ॥మాతో॥

అట్టె యాపె నీకు నాల నైతి నంటా నీకొంగు
పట్టి తీసితే సిగ్గువడితివి
మెట్టి పిండిసేసేమా మిమ్ము శ్రీవేంకటేశుఁడ
వొట్టుక మ మ్మేలితివి వొద్దనేమా నేము ॥మాతో॥ 224

గౌళ

ఇందుకు నీ వాపెను యెట్టు లాలించేవో కాని
పొందులు నెరపి సతిఁ బొదుగఁగవలెను ॥పల్లవి॥

మగువ నిన్ను దూరి మనసు నొచ్చెనో యని
పొగులుచు నటు చిన్నఁబోయి వున్నది
నిగిడి నిన్ను జంకించి నీకు లాఘవమో యని
వగలఁ బొరలి తల వంచుకొని వున్నది ॥ఇందుకు॥

భామిని నీతోఁ జెనఁగి పాదము దాఁకెనో యని
ఆముకొని అసురుసురయి వున్నది
చేముంచి వెంగెము లాడి సిగ్గువడితివో యని
యేమిసేతు నని మది నిట్టె చింత నున్నది ॥ఇందుకు॥

పడఁతి రతి గెలిచి నీ పంతము దప్పెనో యని
అడరి తనలో వెరగంది వున్నది
యడయక శ్రీవేంకటేశుఁడ నీ వుర మెక్కి
*చిడిముడి వినయాన చేత మొక్కుచున్నది ॥ఇందుకు॥ 225

సామంతం

ఏమి సేయవచ్చునే యింతులభాగ్యము గాక
నేమ మాతఁడు దప్పితే నిండుకుండు టే మేలు ॥పల్లవి॥

తగవెఱుఁగనివాఁడు దయదలఁచనివాఁడు
మొగఁడైతే మారాడక మొక్కేదే మేలు
మొగమోట లేనివాఁడు మునివలె నుండేవాఁడు
బిగిసితే నోర్చుకొని నగుటే మేలు ॥ఏమి॥

చే సూటికి రానివాఁడు సిగ్గు విడిచినవాఁడు
వాసి యెంచకున్నఁ దలవంచుటే మేలు
ఆస విడిచినవాఁడు ఆడికె కోడనివాఁడు
దోసము సేసితేను సంతోసించుటే మేలు ॥ఏమి॥

కక్కసీఁడైనవాఁడు కడు నిష్ఠూరైనవాఁడు
చిక్కకున్నా నాతనిపై చింతే మేలు
అక్కరో శ్రీవేంకటేశుఁ డలమేలుమంగ నేను
అక్కడ న న్నేలినాఁడు అన్నియును మేలు ॥ఏమి॥ 226

* రే.పా. చిడుముడి

గౌళ

ఇటు గాని వాడఁబాటు లేమి బాఁతి అట
మటుము లేల నన్ను మన్నించు మనవే ॥పల్లవి॥

నగవు రప్పించినదే నయమైన సరసము
మగఁడు మన్నించినదే మగువ
జగడము దీర్చినదే సమ్మతించిన తగవు
మొగ మోడించినదే మునుకొన్న చెలిమి ॥ఇటుగాని॥

యెరవు లేకుండినదే యింపైన చుట్టరికము
సరవి దప్పనిదే దొరతనము
విరసము లేనిదే వేడుకతోడి బదుకు
తరితీపై వుండినదే తమకపువలపు ॥ఇటుగాని॥

మనసు గరఁచినదే మచ్చికైన కాఁగిలి
తనివిఁ బొందించినదే తగినవిందు
*యెనసె శ్రీవేంకటేశుఁ డింతలో నన్ను నేఁడు
వినయముతో నున్నదే వెలలేని గుణము ॥ఇటుగాని॥ 227

సామంతం

ఆయలేరా యిప్ప డన్నీ నాడేవు గాక
యే యెడనైనా నీ తగ విట్టే నడపేవా ॥పల్లవి॥

అక్కడ వేరొకతెపై నాసలఁ బొరలే నీవు
చక్కెరవంటి నా మోవి సడ్డ సేసేవా
మక్కువ జవ్వనమదమత్తుఁడవై వున్నాఁడవు
తక్కక నా పొందులు తలఁపయ్యీనా ॥ఆయలే॥

చండతో నెవ్వతెయైనా సాటి వెట్టి యడిగితే
కొండలంత నా చన్నులు కొనియాడేవా
గండుమీరి మిక్కుటపు కాంక్షల నున్నాఁడవు
దండియైన నా రతులు తనివి యయ్యీనా ॥ఆయలే॥

---

*రే.పా. యనశే

సిగ్గులు వడుతా నాపెచెంగట నుండిననీవు
యెగ్గులేని నా మాటల కియ్యకొనేవా
అగ్గమై శ్రీవేంకటేశ అంతలో న న్నేలితివి
వొగ్గిన చేతుల కెల్లా వొడి గట్టేవా ॥ఆయలే॥ 228

సామంతం

నిన్ను నిందుకుఁగా వట్టి నేరము లెంచఁగ నేల
మన్నించి నీ విదియైనా మానుపఁగా రాదుగా ॥పల వి॥

వూరకే న న్నొల్లక నీ వుండినా నీ యాలి నని
పేరు చెప్పఁ గద్దుగా నేఁ బ్రేమతోడను
తేరకొన నీవు నాదిక్కు చూడకుండినాను
దూరాన నిన్నుఁ జూచి సంతోసించ గద్దుగా ॥నిన్ను॥

మాని నీవు సముకాన మాటలాడకుండినాను
వీనుల నీ చరితలు విందుఁగా నేను
చే నంటి పాదాలు సేద సేయ నియ్యకుండినాను
దానికి నా మనసులోఁ దలపోయఁ గద్దుగా ॥నిన్ను॥

గట్టిగా నే మొక్కితేను కరుణించకున్నా నీవు
గట్టినతాళి నామెడ గద్దుగా నాకు
యిట్టే శ్రీవేంకటేశ యేలితి వింతలో నన్ను
యెట్టయినా జుట్టరిక మెపుడునుఁ గద్దుగా ॥నిన్ను॥ 229

39. వ తేకు బౌళి

లకిమినాయకురాలి లలిమీఁదఁ బెండ్లాడి
వికవిక నవ్వీని విందు గదమ్మా ॥పల్లవి॥

పసపువన్నెచీర బలుకాశగాఁ గట్టి
పసురాకుదండ తలపై సుట్టి
మొసలిమొకముసొమ్ములు సెవులనుఁ బెట్టి
విసవిస నవ్వీని వీఁడు గదమ్మా ॥లకిమి॥

వాఁడిబిల్లకత్తి వలచేతఁ బరిజించి
పోఁడిమి బాలడసంకుపోఁచి నాడించి(?)
ఆఁడుదానిపేరి మచ్చ అరుతనే సవరించి
వేఁడిన వరము లిచ్చీ వీఁడు గదమ్మా ॥లకిమి॥

కావరపుపెనుఁబాము గట్టుమీఁద నెక్కి
కావిరెక్కబొల్లిపిట్టఁ గైకొని యెక్కి
శ్రీవేంకటేశుఁడు సేసవెట్టి కూడెను
వేవేలు వేసాలవాఁడు వీఁడు గదమ్మా ॥లకిమి॥ 230

సాళంగనాట

వొడివట్టే వేమోయి వో బావ యింత
వడిగా మాతో నవ్వవలెఁగా వో బావ ॥పల్లవి॥

వొద్దఁ గూచుండే వేమోయి వో బావ నీ
వుద్దండాలు మానవుగా వో బావ
వొద్దు సుమీ జాణతనా లో బావ నీ
సుద్దు లెల్లా విని విని చొక్కితి నో బావ ॥వొడి॥

వొల్లనే లోనికి వచ్చి వో బావ నా
వుల్ల మెల్లాఁ గరఁగించేవు వో బావ
వొల్ల ననరాదు పొందులో బావ
వెల్లివిరేల సేసేవు వేడుక లో బావ ॥వొడి॥

వుట్టిపడి న న్నేలితి వో బావ యింత
వొట్టు వెట్టిన మానవు వో బావ
వుట్టి కెక్కె నీ సిగ్గులు వో బావ యిక
గట్టియాయ ప్రేమ శ్రీవేంకటగిరిబావా ॥ ॥వొడి॥ 231

దేసాక్షి

వొద్దివా రెల్లా సాక్షి ఉపేంద్రుఁడా మన
వొద్దిక నీ వెఱుఁగవా ఉపేంద్రుఁడా ॥పల్లవి॥

వుడివోని వేడుకల ఉపేంద్రుఁడా యింత
వొడఁబరచవలెనా ఉపేంద్రుఁడా
వొడిగట్టితిమి నీకు నుపేంద్రుఁడా మా
వొడలిపై సొమ్ము నీవె ఉపేంద్రుఁడా ॥వొద్ది॥

వోడఁ గట్టినదూలమవై ఉపేంద్రుఁడా నీకు
నూడిగాలు సేసేము ఉపేంద్రుఁడా
వోడకుమీ రతికేలి నుపేంద్రుఁడా యింత
నూడదు నీ నా లంకె ఉపేంద్రుఁడా ॥వొద్ది॥

వొల్లనే నన్నుఁ గూడితి ఉపేంద్రుఁడా నా
వుల్లములో నీవే కావా ఉపేంద్రుఁడా
వుల్లసపు శ్రీవేంకట ఉపేంద్రుఁడా యిమ్మౌ
వుల్లునుకు తేనెమోవి ఉపేంద్రుఁడా ॥వొద్ది॥ 232

ధన్నాసి

గోవింద నందనందన గోపాల కృష్ణ నీ
భావము మాకుఁ జిక్కె గోపాలకృష్ణ ॥పల్లవి॥

కొంగువట్టే వదేమోయి గోపాలకృష్ణ మా
పంగెన కోపుదువా గోపాలకృష్ణ
గొంగతనాల నవ్వేవు గోపాలకృష్ణ
బంగారుకాశతోడి గోపాలకృష్ణ ॥గోవింద॥

కొమ్మల చీర లంటిన గోపాలకృష్ణ
పమ్మి నిన్ను దిట్టము గోపాలకృష్ణ
కుమ్మరించే వేల సిగ్గు గోపాలకృష్ణ
బమ్మెర పో కిందుల గోపాలకృష్ణ ॥గోవింద॥

కొసరకు మంత నీవు గోపాలకృష్ణ నీ
పస నే నెఱుఁగనా గోపాలకృష్ణ
పొసఁగ శ్రీవేంకటాద్రిఁ బొందితి నన్ను
పసి మెక్కె మొగము గోపాలకృష్ణ ॥గోవింద॥ 233

రే.పా. క్రిష్ణ

మలహరి

కేరక మా చీర లీవోయి కృష్ణరాయ మేని
గీర లేడవోయి నీకు కృష్ణరాయ ॥పల్లవి॥

కే లెత్తి మొక్కేమయ్యా కృష్ణరాయ మా
కీలు నీచేత నున్నది కృష్ణరాయ
గేలిసేసే వేల మమ్ముఁ గృష్ణరాయ నీకు
కేలికాయ మా సిగ్గులు కృష్ణరాయ ॥కేరక॥

గిరగిర గోర గీరే కృష్ణరాయ మాకుఁ
గెరలించేవు వలపు కృష్ణరాయ
గిరికుచము లివిగో కృష్ణరాయ నీకు
గిరవు లెట్టు కుందాన కృష్ణరాయ ॥కేరక॥

గెలిచితి విందరిని కృష్ణరాయ మమ్మి
కెలఁకులఁ గూడితివి కృష్ణరాయ
కెలయకు వెన్నముద్ద కృష్ణరాయ వి
క్కిలి శ్రీవేంకటాద్రిపై *కృష్ణరాయ ॥కేరక॥ 234

మధ్యమావతి

సాదించితివి విద్యలు సంకరుషణా మంచి
సాదువలె నుండే నీవు సంకరుషణా ॥పల్లవి॥

*సన్న లింకఁ దెలుసుకో సంకరుషణా మా
చన్నులపై కొంగు జారె సంకరుషణా
జన్నెవలపు చల్లేవు సంకరుషణా యింక
సన్న యేమి దొడ్డ యేమి సంకరుషణా ॥సాదించి॥

జాజరకాఁడవా నీవు సంకరుషణా కొప్పు
జాజులు పై రాలించేవు సంకరుషణా
జాజుకో నంబుల రేఁచే సంకరుషణా మా
సాజము నీకుఁ జెప్పేము సంకరుషణా ॥సాదించి॥

---

.రేపా. క్రిష్ణరాయ. *సంనలింక

సాములు మాతోడనా సంకరుషణా
జాము జాము కొకపరి సంకరుషణా
స్వామివి శ్రీవేంకటాద్రి సంకరుషణా
సామాన నన్నుఁ గూడితి సంకరుషణా ॥సాదించి॥ 235

**40.** వ రేకు నాదరామక్రియ

చిత్తములో రమణుఁడు చింతించీఁ జుమ్మీ
యుత్తలఁ దనపై భక్తి యూడేర్చి ననవే ॥పల్లవి॥

వొగిఁ జల్లగాలిఁ దన వూర్పుగా భావింతు
వగవుగాఁ దలఁతు చిన్నారివెన్నెలా
చిగురాకుఁ జూచి మోవిచెలువుగాఁ జింతింతు
నెగుల నా విరహము నొప్పించ దనవే ॥చిత్తము॥

కలువలఁ గని తనకన్నులుగా విచారింతు
అలికులములు నెరులని నమ్మెదు
చెలరేఁగి తామెరలు చేతు లని నెడుగుదు
బలు విరహము నన్ను బడలించ దనవే ॥చిత్తము॥

సోలి మెఱుఁగులు తనసొంపుగళ లని యెంతు
ఆలించి నాప్రాణము తా నని పోల్తును
యీలీల శ్రీవేంకటేశుఁ డే నలమేల్మంగను
యేలేఁ దొంటివిరహము యేమిఁ జేయు దనవే ॥చిత్తము॥ 236

భైరవి

విన్నప మేమీఁ జేయుకు విభుఁడు తానే యెఱిఁగి
తన్నుఁ దానే యూడకు రాఁదలఁపయ్యీఁగాని ॥పల్లవి॥

జవళి నిమ్మపండ్లు సరిఁ గాను కియ్యవే
అవి నాచన్నులఁ బోలు నని తలఁపయ్యీ గాని
తివురుచు నిటు జుంటితేనె గాను కియ్యవే
తవిలి నామోవితీపు తలఁపయ్యీఁ గాని ॥విన్నప॥

పొగడొందు( దామెరవువ్వు గాను కియ్యవే
  నిగనిగని నామోము నే(డు దల(పంయ్యా( గాని
  మొగి బచ్చెనచ్ర క *మిమ్ముల గాను కియ్యవే
  తగ నాపిఱు(దు మది( దల(పంయ్యా( గాని ॥విన్నప॥

పొలసి వేరొక్క పై(డిబొమ్మ( గాను కియ్యవే
  పలు*వన్నెల నారూపము దల(పంయ్యా(గాని
  అలమి శ్రీవేంకటేశు( డలమేల్మంగను నేను
  తలిరు చూపరే నన్నే తల(పంయ్యా( గాని ॥విన్నప॥ 237

ఆహిరి

విన్నవించే మిద్దరికి వినవయ్య చెలులము
  నిన్ననే కంటిమి మీ నిండుమోహము ॥పల్లవి॥

సారెకు నెంతేసి యాసల నెంచినాను
  నేరము లెంచనిదే నిండుమోహము
  గారవించి యేపాటి కౌ(గిలించినను
  నీరువలె( గర(గేదే నిండుమోహము ॥విన్నవించే॥

పిలిచితే( బలుకక బిగిసి వూరకుండితే
  నిలిచి వే(డుకొన్నదే నిండుమోహము
  చలము సాదించినను చవిసేసుకో మనసు
  నిలుకడ( బొగడేదే నిండుమోహము ॥విన్నవించే॥

తక్కక పరాకైతే తరితీపులోడుత
  నిక్కి నిక్కి చూచినదే నిండుమోహము
  ఇక్కడ శ్రీవేంకటేశ యిద్దరును( గూడితిరి
  నెక్కొనె మీయందే నిండుమోహము ॥విన్నవించే॥ 238

భైరవి

ఎటువంటి మోహమో యింతిపై నీకు
  విటరాయతనమున వినోదించేవూ ॥పల్లవి॥

---

*రే. పా. మింముల వెన్నెల

చెక్కుటద్దములనీడ చేరి నీవు చూచుకొంటా
తక్కక యాకెతో నేకతము లాడేవు
ముక్కునను తియ్యని మోవితావి గోలుకొంటా
మక్కువలు చల్లి చల్లి మాట లాడించేవూ ॥ఎటువంటి॥

పోదితో నును(జన్నులు బుజము లొరసుకొంటా
కైదండ వట్టుకొని దగ్గర( దీసేవు
ఆదిగొని మెల్లనే మాట లాలకించుకొంటా
సాదించి చేయి చా(చి సరసము చూపేవు ॥ఎటువంటి॥

కందువనుండి బిగ్గ( గౌ(గిలించుకొంటా
చందముగా రతులనే సాము సేసేవు
పందెము వేసుకొంటా పక్కన శ్రీవేంకటేశ
మందలించి పానుపుపై మన్నించేవూ ॥ఎటువంటి॥ 239

ఆహిరి

ఇద్దరి చుట్టరికేలు యెంచి యెంచి పోలుచరే
సుద్దులనే మోహము సూటిపడు( గాని ॥పల్లవి॥

సతివదనముపూర్ణచంద్రుని( బోలుచరే
అతనికన్నుల( గలువ లలరు( గాని
మితిలేని తురుము తుమ్మెదల(బోలుచరే
తతి( బతిమోవి(దేనె దైలువారు( గాని ॥ఇద్దరి॥

మించు(జన్ను లీకెవి తామెరల( బోలుచరే
ముంచివిభుచూపు(దేంట్లు మూ(గు( గాని
పెంచి యిసుక*దిబ్బగా( బిఱు(దు వోలుచరే
అంచల నీతనిమనోహంస వాలు( గాని ॥ఇద్దరి॥

తక్కక యాకెపాదాలుతా(బేళ్ల( బోలుచరే
నిక్కితని చెమటేరు నిండు(గాని
అక్కున నలమేల్మంగ యట్టే శ్రీవేంకటేశు(డు
చక్క(దనాలు వోల్చరే సమములౌ( గాని ॥ఇద్దరి॥ 240

---

*రే.పా. దిబ

కాంబోది

పతియే దైవము తనపతియే భాగ్యఫలము
వెతలేల చెలులాల విభుని దూరకురే ॥పల్లవి॥

చిత్తమురాఁ బతిమాట చేసితే వేడుక గాక
కత్తికోఁతఁ గొసరితే కాంత యింపేనా
హత్తి యిచ్చకురాలైతే నాతఁడే *మన్నించుఁ గాక
మొత్తానఁ దప్పు లెంచితే మోహము నిలుచునా ॥పతి॥

సమ్మతిగాఁ బెనఁగితే సతిఁ బాయకుండుఁ గాక
రొమ్మునఁ గుంపటియైతే రుచి వుట్టునా
పమ్మి ప్రియము చెప్పితే భావముఁగరఁగు గాక
యెమ్మెల విఱ్ఱవీఁగితే నెనయునా పొందులు ॥పతి॥

చాయపాటు చెవి నేలఁ జనుఁగాక గుమ్మడి
కాయంత ముత్తెమైతే గట్ట వచ్చునా
యీయెడ శ్రీవేంకటేశుఁడే నలమేల్మంగను
పాయక న న్నేలెఁ గాక పరులెల్లాఁ జాట్టాలా ॥పతి॥ 241

41.వ రేకు ఆహిరి

ఏమని చెప్పదునే యిటువంటి వేడుకలు
కామించి యాతఁడు నాకు కడుఁ జవి చూపెను ॥పల్లవి॥

తెరదీసి యాసలతో దిష్టించి చూచిన చూపు
వరుస నవ్వనివో మివ్వలైననవ్వు
పరువము దప్పకుండా పాసి కూడినకూటమి
సరుగ నిండుసిగ్గులు జారినప్పటిరీతి ॥ఏమని॥

కొంచక వొట్లువెట్టుకోఁగా వేఁడుకొనుటలు
మించి యలుకదీరినవీఁదిమాటలు
అంచవసంతము వేట్లాడేకాఁగిలి
యెంచి నాలునాళ్లు చేసి యెనయునాఁటితమి ॥ఏమని॥

*రే. పా. మంనించు

జడియక సురతము సలిపిననీఁదినిద్ర
యెడమాట లాడించే వొడఁబాట్లు
అడరి శ్రీవేంకటేశుఁ డన్నిటా నన్ను నేలి
యెడయని వలపుల యింపులు వుట్టించెనే ॥ఏమని॥ 242

## భైరవి

నా కేల నేరుపవచ్చినాఁడు తాను
చేకొని యెప్పుడుఁ దనచిత్తములోదానను ॥పల్లవి॥

తగవులఁ బెట్టేది తరితీపు సేసేది
మగనాలిసేఁతలా మాపుదాఁకాను
వెగటుగా నవ్వేది వెంగెముతో నుండేది
అగడు సేసేటవెలయాండ్లకుఁ గాక ॥నాకేల॥

పల్లదాన సొలసేది పంతములు మెరసేది
యిల్లాలివిద్యలు యివి యల్లాను
*వెల్లివిరై చెనకేది వేమారుఁ బెనఁగేది
చిల్లరసాధారణపుచెలులకుఁ గాక ॥నాకేల॥

వరుసకు బిలిచేది వాడికెలు చూపేది
*గరితెలగుణమా కను గొంటేను
యిరవై శ్రీవేంకటేశు డే నలమేల్మంగను
సరి గూడె నితరాలు జారులే కాకా ॥నాకేల॥ 243

## కాంబోది

తొయ్యలికిఁ బతికిని దోసము లే దెట్లుండినా
చయ్యాటాలు వద్దు గాని సరసము మంచిదే ॥పల్లవి॥

చలములు వద్దు గాని సతి రమణునితోడ
చెలఁగి యంతేసి సొలసిన మంచిదే
కలఁగి కోపించవద్దు గాని మొగము చూచి
చలివాయ బొమలను జంకించినా మంచిదే ॥తొయ్యలి॥

---

*రే.పా. వెల్ల, గరితెలి

జాలిఁబెట్టవద్దు గాని సరిగెతో నాయకుని
 కేల నంది యెంత పెనఁగిన మంచిదే
వోలవేసి మాటాడక వూరకుండవద్దు గాని
 పేలరియై యంత వొట్టువెట్టినాను మంచిదే ॥తొయ్యలి॥

గబ్బితనమే వద్దు గాని శ్రీవేంకటేశుఁడు
 గొబ్బునఁ జెఱఁగు పట్టుకొన్నాను మంచిదే
అబ్బురానఁ గూడితివి యలమేల్మంగవు నీవు
 సిబ్బితే వద్దు గాని చెలఁగినా మంచిదే ॥తొయ్యలి॥ 244

శంకరాభరణం

ఏమి సేతు నాభాగ్యము యెఱఁగీ నెఱుఁగ నీదు
 నా మోహమే మిక్కుటమై నన్నుఁ దడఁబరచెను ॥పల్లవి॥

భావించి నిన్నుఁ జూచితే పరవశమౌదుఁ గాని
 ఆవేళ నీతో సరసమాడ మఱతు
చేవమీఱఁ దలఁచితే చిత్తము గరఁగుఁగాని
 వోవరిలో గుబ్బల నిన్నొత్తి పట్ట మఱతు ॥ఏమి॥

గక్కన నీ వెదురైతే కడు సిగ్గు రేఁగుఁగాని
 పెక్కు వుపచారాల మెప్పించ మఱతు
తక్కక నీ వంటితేను తమకమే నిండుఁగాని
 చొక్కించి నాచేఁతలు చూపఁగ మఱతు ॥ఏమి॥

జట్టిగా నిన్నుఁ గూడితే సంతోసమే నిండుఁగాని
 గుట్టున నీమోవి చవిగొన మఱతు
యిట్టె శ్రీవేంకటేశ యే నలమేల్మంగను
 నెట్టన నీగుణాలు వర్ణించ మఱతు ॥ఏమి॥ 245

వరాళి

ఆతనిచిత్త మెఱఁగీ అని విన్నవించవే
 కాతరించి కొసరితే కడుఁ జవు లౌనా ॥పల వి॥

చనవుగలపాటినే సరసమాడుత గాక
  వినవే వెగ్గళమైతే వెగటు గాదా
  మనసువచ్చినరీతి మచ్చికె చల్లుత గాక
  ననచని సుద్దు లెల్లా నగుఁబాటు గాదా ॥ఆతని॥

తగవు నడపితేనే తడవుటా మేలు గాక
  అగడైతే వలపు వాయకు వచ్చునా
  మొగము చూచితేను మొక్కఁగ నమరుఁ గాక
  నొగియునిచోటను చోట్లు వెదకుదురా ॥ఆతని॥

కమ్మి చేతికి లోనైతే కౌఁగిలించుకొంట గాక
  వుమ్మడి నూరకుండితే వొగరు గాదా
  యిమ్ముల శ్రీవేంకటేశుఁ డే నలమేల్మంగను
  సమ్మతించ నన్ను నేలే సాదించవచ్చును ॥ఆతని॥ 246

హిజ్జిజి

రామునుఁ గనుఁగొంటేఁ గరఁగుకొంయి య్యైనాను
  ఆముకొని సేవ సేసి నాదరించవలదా ॥పల్లవి॥

సరిఁ జెక్కుచెమటలు చన్నులపైఁ జిందఁగాను
  తరుణి నీ కిందాఁకాఁ బాదము లొత్తెను
  పొరిఁబొరి నిట్టూర్పులు పుక్కిళ్ళ నించుకొంటాను
  యిరవుగాఁ జామరము లిందాఁకా విసరెను ॥రామను॥

వింతగాఁ గొప్పవిరులు వీఁపువెంటా రాలఁగాను
  యింతవడి నాలవట్టు మిడె నీకును
  కొంత గొంత పోఁకముడి కుచ్చులతో జాఱఁగాను
  వంతుకు నీమేన జవ్వాది పూసె నీడను ॥రామను॥

పొంచి తనతనువునఁబులకలు నిండఁగాను
  మంచముపై నీకు నాకు మడిచి చ్చెను
  యెంచఁగ శ్రీవేంకటేశ యీ యలమేలుమంగను
  మించి నన్నాఁ గూడితివి మెచ్చిఁ దా నిపుడు ॥రామను॥ 247

42వ రేకు రామక్రియ

ఏమి సేతుమయ్య నీవు యింతటి నాయకుఁడవు
మోము చూచి తొల్లే నీకు మోహించినదానను ॥పల్లవి॥

వలపించవలె నొండె వశము గాకుండితేను
చెలరేఁగి ప్రియమైనాఁ జెప్పవలెను
పిలువ నంపఁగవలె బిగిసి రాకుండితేను
కొలువుకు వచ్చి కొంత గొసరఁగా వలెను ॥ఏమిసేతు॥

మెప్పించుకోవలె నొండె మించి కరఁగకుండితే
వుప్పతించ కోర్పుతోడ నుండవలెను
చిప్పిలఁ బెనఁగ గవలె చెలికి లోఁ గాకుండితే
చెప్పినట్టె వూడిగాలు సేయఁగవలెను ॥ఏమిసేతు॥

వంచుకొనవలె నొండె వహవానమున నుంటే
కొంచక పంతము లిచ్చి కూడవలెను
యెంచఁగ శ్రీవేంకటేశ యే నలమేల్మంగను
పొంచి నన్ను నేలితివి పొగడఁగవలెను ॥ఏమిసేతు॥ 248

పాడి

అటువంటికాంత యీ యలమేల్మంగా
తటుకున సతులార తలఁచరే యీ మోహము ॥పల్లవి॥

సారెఁ జెలిచేఁ బతికి దూరి విన్నవింపించకా
మారుకొని పలుమారు మాట లాడక
యీరసపు సవతిపోలిక నీపైఁ జూపక
నేరుతోపు నున్నాపెకు *నెఱవేలు మోహము ॥అటువంటి॥

అడఁకువ లేక యెందుకైవా అడ్డాలు రాక
అడుగఁగరానిసుద్దు లడుగక
కడుఁ బరాకై తేఁ బతికపటాలు దలఁచక
బడివాయకున్నాపెకు పాదుకొను మోహము ॥అటువంటి॥

* రే.పా. నెరువేరు

తమకించి యతనిచిత్తము గలఁగించక
సమరతి నలసినఁ దమి మానక
అమర శ్రీవేంకటేశు నన్నిటాఁ జొక్కించి కూడి
తెమలకున్నాపెకు తిరమౌను మోహము ॥అటువంటి॥ 249

ఆహిరి

దివ్వె యెత్తినఫలము దేవర దింతే కదవే
యెవ్వతైనా నాయకుఁడు యేలేటివాఁడుఁ గదవే ॥పల్లవి॥

మతిలో సవతి వని మచ్చరము రేఁగినాను
అతనిఁ జూడవలెఁగా అవునే కదే
కతఁరి నిన్నుఁ జూచి కడుఁ జలము లెక్కినాను
పతిబత్తి సేయుఁగాను పదరరాదు గదవే ॥దివ్వె॥

వాలిననీసేఁత చూచి వాసి యెంత వుట్టినాను
లాలించి యతనిమాట చెల్లవలెఁ గదే
పాలుపడి నీ జాడకు పంతము నాకు నెక్కినాను
తాలిమితో నా గుణము దలఁచవలెఁ గదవే ॥దివ్వె॥

జోడై నీ వున్నందుకు సూ డెంత గలిగినాను
వేడుక నాతనిబుద్ధి వినేదే కదే
యీడనే శ్రీవేంకటేశుఁ డే నలమేల్మంగను
కూడె నిన్నుఁ జెల్లెలిఁగాఁ గూర్చుకోవలెఁ గదవే ॥దివ్వె॥ 250

వరాళి

మగవాఁడు భ్రమసిన మరి తెలుపఁగరాదు
నగుఁబాటు చూడరమ్మ నాటకీఁడు కృష్ణుఁడు ॥పల్లవి॥

కోవిల గుయ్యిఁగాను గోపిక పిలిచె నంటా
ఆవల దగ్గరఁ బోయి అందుఁ గానక
ఆవేళ నొక్కనెమలి యాడ నేగఁగాఁ జూచి
భావించి చెలి యనుచుఁ బట్టఁబోయిఁ గృష్ణుఁడు ॥మగ॥

తీగె యల్లాడఁగాఁ జూచి తెలువచేసన్న లివి
నాగతి ననుచుఁ జేరి యటు గానక
సోగల నందుఁ గొలనిసొంపుఁ దామెరను జూచి
భాగులఁ జెవిమో మని పట్టఁ బోయఁ గృష్ణుఁడు ॥మగ॥

చెట్టుపైఁ బూవులు రాల చెలి సేసవెట్టె నంటా
అట్టేఁ శ్రీవేంకటేశుఁ డాలకించఁగా
కట్టఁగడ నింతి యది గని నిజముగ వచ్చి
యెట్టయెదుటనే వుండె నేచి కూడెఁ గష్ణుడు ॥మగ॥ 251

శ్రీరాగం

నీ రమణు డిదె వచ్చి నెరి నీ విరహ మేలే
కూరిమిగలుగుచోటఁ గొసరేలే ॥పల్లవి॥

పులకమోసులు గాని పువ్వుబాణములు గావు
పలుమారు చెలి యేల భ్రమసేవే
కలయ నిట్టూర్పు గానిఁకడు జల్లగాలి గాదు
అలికి అలికి యేల అలసేవే ॥నీరమణు॥

మక్కుఁ జెమటలు గాని మదనరసాలు గావు
వెక్కసమై యింతి యేల వెఱచేవే
చెక్కులకాఁకలు గాని చిత్తజుమంటలు గావు
వొక్కమాటే యింత యేల వులికేవే ॥నీరమణు॥

కూడినరతులు గాని గుంపెనవాదులు గావు
యేడ కేడ వో చెలి యెంచి చూచేవే
యీడనే శ్రీవేంకటేశుఁ డింతలోనే నిన్నుఁ గూడె
వేడుకల నింతలోనే విట్టిపీ గేవే ॥నీరమణు॥ 252

పాడి

మెరపి చెప్పఁగఁ బోతే మేడిపంటిబోన మౌను
యెరవేల సతమౌను యేతు లింతే కాక ॥పల్లవి॥

అతనిఁ బిలువఁ బోతే నీయంగన నీ మోవి పొక్కె
వెతల నీ కది యెంత వేఁడో కాని
అతనికి వూవు లంప నవే నీ మీఁజేయినాఁటె
అతఁడే గతుల నీచే నందుకొనెనో ॥మెరసి॥

గందము నీ వియ్యఁ బోతే కాఁక నీ మై చెమరించె
యిందు నీవేళ గుణము యెట్టిదో కాని
కందువ వీడె మంపితే కన్నుల నీకుఁ గెంపెక్కె
అందు నిందు నాము లెక్కె ఆయ మెట్టు దాఁకెనో ॥మెరసి॥

తోవ కెదురంపితేను తొయ్యలి నీ కొప్పు వీడె
చేవదేర నాత డేమి సేసెనో కాని
శ్రీవేంకటేశ్వరుఁడు చేరి యిదె నన్నుఁ గూడె
భావములు నీయంద బయలాయఁ గాని ॥మెరసి॥ 253

43వ రేకు సామంతం

తా నేమి సేసునే తనవోజ లింతే కాక
నే నే వలచినదాననేఁ దన్ను దూరేనా ॥పల్లవి॥

వుప్పతించి యాఁటదాని వొలిసీ నొల్లనివాఁడు
చప్పఁగా మాటలాడి సాదించును
చిప్పిలఁగ నిమ్మపండు చేతికిఁ గాను కిచ్చితే
చొప్పలెత్తి పులుసంటా సోదించవచ్చును ॥తానేమి॥

గక్కనఁ జేతికి లోనుగానియట్టి రమణుఁడు
తక్కి వట్టివలపులు తవ్వించును
చిక్కించుకొని యప్పటిచేతికి వీడె మిచ్చితే
కక్కసించి యంతలోనె కార మాయ ననును ॥తానేమి॥

జాటుఁదనములవాఁడు సుదతులు నవ్వితేను
పాటించి యారజమని పచ్చిసేసును
యీటున శ్రీవేంకటేశుఁ డితఁడే నన్నుఁ గూడె
గాటపు నామోవితేనె కడుఁ దీపు లనును ॥తానేమి॥ 254

సామంతం

అటుగాన వుత్తమురాలైనది వోజతో నుండు
కిటుకులాఁడైనది కిందుపడి మెలఁగు ॥పల్లవి॥

పొందు సేయఁగఁ జేయఁగఁ బురిగొను మోహము
మందెమేళమైతేను మనసు రోసు
ముందర నెపుడు నుంటే ముంచి ఆయాలు గరఁగు
గొందినే యులుగఁ బోతే కొనసాగ వాసలు ॥అటుగాన॥

మాట లాడఁగ నాడఁగ మచ్చికెలు నా టుకొను
నీటున గర్వాన నుంటే నిండదు తమ
పాటించి కొల్చితేను పైపై గరుణ వుట్టు
గాటాన సాదించితేను కడు జల మెక్కును ॥అటుగాన॥

సారె గూడఁగ గూడఁగ చవులు వుట్టు రతులు
చేరక సిగ్గువడితేను చింత రేఁగును
యీరీతి శ్రీవేంకటేశ యెరిఁగి యలమేల్మంగ
కోరి నీ వుర మెక్కెను కోటిసేసు గుణము ॥అటుగాన॥ 265

దేసాళం

సిగ్గుతో నున్న దాన నంటా చేరి యా లానతిచ్చేవే
వొగ్గి గర్వమేలన్ని *వున్నదానఁ గాకా ॥పల్లవి॥

చనవుగలదంటాను సరిఁ బెనఁగులాడేదా
తనుఁ గూడి మెప్పించుకోఁ దగుఁ గాక
మన సెఱుఁగుదు నంటా మర్మము లెత్తి నవ్వేదా
వినయాన నే రతికి వేఁడుకొంట గాకా ॥సిగ్గుతో॥

తా నన్ను మన్నించే నంటా తమకించి కొసరేదా
పూని తనకే వేడుక వుట్టింతుఁ గాక
కానిమ్మని వినీ నంటా కన్నదెల్లాఁ జెప్పేదా
మోనానఁ గొలువు సేసి మొనయుట గాక ॥సిగ్గుతో॥

*రే.పా. నుందాన

నా కెంత నేరిపె నంటా నిటనలు చూపేదా
జోకగాఁ దనకాఁగిటఁ జొక్కింతుఁ గాక
యీకడ శ్రీవేంకటేశుఁ డే నలమేలుమంగను
చేకొనేవు మే లెల్లాఁ జింతింతుఁ గాకా "సిగ్గుతో" 256

శంకరాభరణం

ఇట్టి గుణవంతురాలు యీ యలమేల్మంగ
గుట్టు గలదానికి కోరికె ఫలించును "పల్లవి"

వోరుపు గలదానికి వొనరు దొరతనము
నేరుపు గలదానికి నిండు సిరులు
మేరతో నున్నదానికి మిక్కిలి కీర్తి గలుగు
భారీతనముదానికి పరు లెల్లాఁ జుట్టాలే "ఇట్టి"

ప్రియము గలదానికి పెనగొను సౌఖ్యములు
నయము గలదానికి నమ్ము లోకము
దయ గలదానికి దైవమైనాఁ దోడౌను
నియతి గలదానికి* నెఱవేఱుఁ బనులు "ఇట్టి"

తగవరైనదానికి తగులై యుండుజయము
మొగమోటదానికి మోహించుఁ బతి
నిగిడి శ్రీవేంకటేశ నీ కిన్నిటా నీకె గలిగె
తగులైనదానికి తప్పదు నీ కరుణ "ఇట్టి" 257

శంకరాభరణం

ఆయడ నేమరితి నే నంటెపట్టి నిలుప నైతి
కాయ మిదె ప్రాయ మిదె ఘనుఁ డెం దున్నాఁడో "పల్లవి"

కాంతుని నేఁ గలలోనఁ గాఁగిలించిన ట్లాయ
నంతలోనే పులకించిన ట్లాయను
చెంతల నా చెక్కు లెల్లాఁ జెమరించిన ట్లాయ
వింత లెల్లా మేనఁ గంటి విభుఁడెందున్నాఁడో "ఆయడ"

*రే.పా. నెరవేరు

మనసిచ్చి వానితోనే మాటలాడిన ట్లాయ
నను పై సెలవులనే నవ్విన ట్లాయ
కినిసి నే నాతనికి కిందుపడిన ట్లాయ
పను లెల్లా మేనఁ గంటి పతి యెందున్నాఁడో ॥ఆయడ॥

చక్కఁగా నాతనిమోవి చవిగొన్న యట్లాయ
సుక్కుఁదీర మై మఱచి చొక్కిన ట్లాయ
నిక్కి శ్రీవేంకటపతి నిక్కలగా నన్నుఁ గూడె
దక్కి నే నుర మెక్కితి తా నెందున్నాఁడో ॥ఆయడ॥ 258

కాంబోది

చెలియచిత్త మెఱిఁగి సేయవయ్యా అట్టే నీవు
నలరు జాణఁడవు నీ కాకెకునే తగును ॥పల్లవి॥

కాంత నీతో సన్నచేసి కన్నులకాటికె చూపె
రంతు మాని నిన్ను రాత్రి రమ్మనఁ బోలు
కాంతులచెంపలమీఁదిగందము నలఁచి వేసె
వంత నిక్కువ సింగారవనము గాఁబోలును ॥చెలియ॥

తరుణి సన్నలు సేసి తామెరలు ముడిచెను
అరయ పద్మినీజాతి ననఁ బోలును
సరుగఁ జెమటనీరు సారె గోరఁ జిమ్మె నదే
యురవై తొలఁగి నాల్గా శ్రీటు సేయఁబోలును ॥చెలియ॥

ఆరయ నింత కంటహార మిదె కట్టుకొనె
హారమై తా నీకు నుండె ననఁబోలును
యీరీతి శ్రీవేంకటేశుఁ డింత సేసి నిన్నుఁ గూడె
గారవపు శ్రీరమణి గాఁబోలును ॥చెలియ॥ 259

44వ రేకు ఆహిరి

ఎంత చనవరియైన యిచ్చకమే వలెఁ గాని
వింత వింత నేర్పుల వేసారుకోఁ దగదు ॥పల్లవి॥

పతితోడ సతికినీ పంతము లాడఁ దగదు
మితిమీరి గర్వమున మించఁ దగదు
తతితోడఁ గాతరించి తప్పులు నేయఁ దగదు
చతురత సారె సారె సాదించఁగఁ దగదు ॥ఎంత॥

సలిగె గల దంటాను సభలో నవ్వఁ దగదు
యెలమిఁ జెనకి యలయించఁ దగదు
చలములఁ గాఁక రేఁచి చండి పోరఁ దగదు
సొలసి యానలు వెట్టించుకొనఁగ దగదు ॥ఎంత॥

మక్కు వెంత సేసినాను మందెమేళము దగదు
కక్కసించి ముట్టి చెనకఁగఁ దగదు
యిక్కడ శ్రీవేంకటేశుని యలమేల్మంగ గూడె
తక్కిన సతు లేఁకారఁ దమ కింకఁ దగదు ॥ఎంత॥ 260

హిందోళవసంతం

ఎన్ని నేరుచుకొంటివి యెంత వొడఁబరచేవు
నిన్నటనుంటి వింటి నీ మాటలే కావా ॥పల్లవి॥

యెచ్చరించి యెచ్చరించి యెటువంటివారికైనా
మచ్చికె లూరించే నీ మాటలే కావా
పచ్చివొట్టు వెట్టుకొని పాసి వుండినవారి
నిచ్చకమై కలిపేవి యీ మాటలే కావా ॥ఎన్ని॥

తలపించి తలపించి తనివి దీరఁగనీక
మలసి నాటుకొనే నీ మాటలే కావా
చలపట్టినాఁ బోనీక సాదించి తెచ్చి కాఁగిటి
కెలయించి తగిలించే నీ మాటలే కావా ॥ఎన్ని॥

కరఁగించి కరఁగించి కడుఁ జవులు వుట్టించి
మరిగించే విందరి కీ మాటలే కావా
నిరతి శ్రీవేంకటేశ నే నలమేల్మంగను
యిరవుగాఁ బెండ్లి సేసే నీ మాటలే కావా ॥ఎన్ని॥ 261

నాదరామక్రియ

ఏమయ్యా నా సేవ లెస్స యీడేరెనా
ఆముకొన్న నీ తలఁపు లానతియ్యవయ్యా ||పల్లవి||

నిద్దిరించవలె నంటా నేఁ బాదము లొత్తితే
సుద్దు లేమి యడిగేవు సొరిది నీవు
వొద్దిక నల పారఁగ నెయ్యా నే విసరితే
కొద్దిమీఱఁ జెమటలు కురిసేవు నీవు ||ఏమయ్యా||

యెత్తుగా బటువుబిల్ల లిరువంకలాఁ బెట్టితే
హత్తి చన్ను లంటే వప్పటి నీవు
బత్తితోఁ బచ్చడము నీపై నిండాఁ గప్పితే
మొత్తమి నేల నవ్వేవు ముసుఁగులో నీవు ||ఏమయ్యా||

చేరి రంతుసేయకుండా చెలుల రానీకుండితే
ఆరయఁ గౌఁగిలించేవు అంతలో నీవు
యీరీతి శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
కోరికె లింపొందెఁ దొల్లె కూడవద్దా నీవు ||ఏమయ్యా|| 262

శంకరాభరణం

ముయికి ము యాయ నిదే ముచ్చట లిద్దరికిని
నయముల మీ యెడకు నవ్వు లేమి నవ్వము ||పల్లవి||

చింతాజలధిలోన చెలి సవళించె నాడ
పంతమునఁ బాలవెల్లిఁ బవ్వళించితివి నీవు
వంతునకు వంతాయ వగవఁగాఁ బని లేదు
యెంత కెంత యిఁక మీతో యెడమాట లాడము ||ముయికి||

విరహానలములోన వెలఁదికి నిరవాయ
అరిది రవిమండల మదే నీకు నిరవాయ
సరికి సరి యాయ మిమ్ము సాధింపఁ బనిలేదు
తరమిడి నిక మిమ్ము తగుఁ దగ దనము ||ముయికి||

రచనల యింతి మనోరథములకొండ లెక్కె
నిచట శ్రీవేంకటాద్రి యెక్కితి వీవు
పచరించ సమరతిబంధము లిద్దరి కాయ
యెచటా దేవుఁడవు నిన్ను యెన్నడును దూరము ॥ముంచి॥ 263

ఆహిరి

వచ్చు నట పోవు నట వాసి దప్పినా
యెచ్చరించు టింతే కాక యిందరుఁ జూడఁగాను ॥పల్లవి॥

పట్టిన చలమే కాక పంతము వే రొకటా
చిట్టకా లేమైనాఁ దానే సేసుఁ గాక
కుట్టి చూడ దోసపిందా కోరి మన సెవ్వరికి
యెట్టైనా నాయఁ గాక యిఁక నేలే పనులు ॥వచ్చునట॥

ఆడినదే మాట గాక అప్పటి వే రొకటా
వోడక తా నేడనైనా నుండుఁ గాక
ఆడ నీడా గొల్లచల్లా అక్కునఁ బోసిచూడఁగ
జాడ దెలుసుట గాక నట లేలే యిఁకను ॥వచ్చునట॥

కొన్నదే కోలు గాక కొంకు గొన రున్నదా
మున్నిటివలె నేనే మొక్కుట గాక
పన్నుగ శ్రీవేంకటాద్రిపతి నన్ను నిటు గూడె
అన్నమాట నాకు నెంచ నుచితమా యిఁకను ॥వచ్చునట॥ 264

భౌళి

ఇంకానా నాతో నినుమా రేఁటికి నీకు
కొంకు గొన రేమి గల్లాగోరఁ దీర్చేఁ గాని ॥పల్లవి॥

నిక్కి నిక్కి చూడకురా నీవు దొల్లి బలివద్ద
నిక్కి చూచినట్టి యీ నీటే చాలు
చక్క మాటలాడకురా సరి నవ్వుతము పంచే
చక్కటి నాడినయట్టి సటలేచాలు ॥ఇంకా॥

నవ్వకురా నీవు నాతో నాఁడు హిరణ్యకశిపు
నవ్వుతోఁ జీరినయట్టి నటనే చాలు
రవ్వఁ గాలఁ జిమ్మకురా రచ్చలోన బండికాల
నవ్వలఁ దుమురుసేసినదియే చాలు ॥ఇంకా॥

సిగ్గువడకురా నీవు చేరి పురసతులతో
సిగ్గు విడిచిన నీ చెలువే చాలు
వొగ్గి కూడి పాయకరా వొంటినే శ్రీవేంకటేశ
యెగ్గు లల్లా మఱచితి నింత నీకుఁ జాలు ॥ఇంకా॥ 265

45వ రేకు మాళవశ్రీ

ఏమని చెప్పుదుఁ జెలియా యిటువలె మన్నది తమకము
కాముకులకు మరుఁ డెటువలె గల్పించెనో కాని ॥పల్లవి॥

తలఁపునఁ బారును కౌఁగిట తా నను( గూడినకూటమి
కలవలెఁ దోఁచును యేరీతి కళవళమో కాని
పిలిచినయటువలె నుండును పేర్కొని నే నాలకించిన
వలపులు నాఁటిన నా భావము తగులో కాని ॥ఏమని॥

వినినటువలెనే వుండును వీనులకునుఁ దనమాటలు
చెనకినవిధ మౌ నా మచ్చికమరులో కాని
కనినటువలె నౌఁ దను నెక్కడ మొగమై చూచిన
అనిశము నేమును మరిగినయాందోళమో కాని ॥ఏమని॥

పక్కనే వున్నటు లుండును పానుపుపైఁ దా నెప్పుడు
అక్కున నలమే యప్పటి యలవాటో కాని
నిక్కము శ్రీవేంకటేశుఁడు నేనే యలమేల్మంగను
దక్కెను నా నోముఫలము తా నాయనో కాని ॥ఏమని॥ 266

ముఖారి

ఏమయా రావయా యెదురుచూచీఁ జెలియ
భామలము నిన్ను నోడఁబరచఁగఁ గలమా ॥పల్లవి॥

సొలతురా యిల్లాండ్లు సారిది రమణుని( జేర
బిలుతురా రమ్మనుచు( బ్రియుని రతికి
తల(తురా యిటువంటి తగవు నీ వేమైనా(
గల(తురా సతిమనసు కరుణింతు గాక ॥ఏమయా॥

ఆసలా సారె నిను నదరి తప్పక చూడ
వాసులా సీతోడ వడి( బెన(గను
రాసు లాయసు వలపు రమణి కొన(గినతొంటి
బాస లాలించి యిటు పైకొందు గాక ॥ఏమయా॥

కలసెనా కొ(గిటను కదిసి యలమేల్మంగ
వెలసెనా నగవు శ్రీవేంకటేశ
తెలిసెనా మా మాట తేటపడ నింకాను
వలసెనా యీకెకై వస మౌదు గాకా ॥ఏమయా॥ 267

రామక్రియ

ఎంత వేసాలు సేసేవు యెలయింపు సే(తలను
సంతోషించుకొంటి నీ(క( జనవియ్యరాదా ॥పల్లవి॥

మచ్చికెమాట లాడితే మనసులో( దనియునా
కుచ్చి బిగ్గ( గౌ(గిలించుకొంటే( గాక
మెచ్చి మెచ్చి పొగడితే మేసులు గదుసునా
పిచ్చిల( జెమటరే(గ( బెన(గితే( గాక ॥ఎంత॥

తప్పక చూచితేను తనిసినట్టే వుండునా
అప్పనపురతుల నోలలాడితే( గాక
కప్పురవీడె మిచ్చితే కడు నాస దీరునా
దప్పిదేర మోవి యిచ్చి తనిపితే( గాక ॥ఎంత॥

కను(గొని పచ్చడము గప్పిన( బంత మెక్కునా
ననుపున(గొనగోళ్ళు నా(టితే గాక
యెనసితివి శ్రీవేంకటేశ యలమేల్మంగను
చన విచ్చి కూడితే చవులే నావి గాకా ॥ఎంత॥ 268

సామంతం

చే(త లోకట: యుండ(గ చిత్త మొకరి దూరీని
మో(తలు నీ(డలు( జెలిమోహ మింతే కాక ॥పల్లవి॥

పదను( డెక్కడ నేసె మర్మము లెక్కడ( గా(డె
సుదతిచూపులే వా(డై చొచ్చి వెళ్ళీవి
పాదల పూ(దూపు లేడ భూమి( జెలికువి ల్లేడ
సదర మీ యింతిబొమ్మజంకెనలే కాక ॥చే(త॥

కోవిలకూ(త లేడ గుండెబెదరింపు లేడ
యీవల( జెలియెలు(గు లింతే కాక
తావి( జల్లగాలి యేడ తాపను వెంచే దేడ
తేవల( జెవినిట్టూర్పు దిష్ట మింతే కాక ॥చే(త॥

పున్నమచందురు( డేడ పొదికా(డై వచ్చు టేడ
మన్నన చెలిమోముమహిమ కాక
యిన్నిటా శ్రీవేంకటేశ యిది నీకే తెలుసును
సన్నల నాకె చేసినజాడ లింతే కాక ॥చే(త॥ 269

శంకరాభరణం

ఏమి చెప్పే మమ్మా మన మిద్దరి కి(క బుద్దులు
తాము( దాము నేకమే తమకములు వేరు ॥పల్లవి॥

తనువులే వేరు గాని తల(పు లొక్కటే పో
అను(గు రమణునికి నంగనకును
కను(గొనలే రెండు కనుచూపు లొక్కటే పో
పెన(గొన్న భావనలే భేద మింతే కాని ॥ఏమిచెప్పే॥

పాయములే వేరు గాని ప్రాణము లొక్కటే పో
చాయల విభునికిని సతికిని
ఆయెడ( జేతులు రెండు అంటు(గౌ(గిలొక్కటే పో
యీయెడ వినయములే యిన్నేసి కాని ॥ఏమిచెప్పే॥

భావపురతులే వేరు పరవశ మొక్కటే పో
శ్రీవేంకటపతికిఁ జెలియకును
ఆవల మోవులే వేరు అధరామృత మొక్కటే
కావిరిఁ గళలు పెక్కు కమ్ముకొనెఁ గాని ॥ఏమిచెప్పే॥ 270

నాదరామక్రియ

ఇది యెగ్గని చూడకు మింతిపై నీవు
వెదకే మీ యిద్దరికి వినోదము గాకా ॥పల్లవి॥

జలజాక్షిగన నీవు చంద్రదగావి గట్టఁ గాను
వలనై చూడక తలవంచెఁ గాకా
కులికి నీమీఁద నంత కోపమా చెలియకు
వొలిసి యొండొకటికి నొంటదని కాకా ॥ఇది॥

కోకిలవాణిగనక కోరి మేఘవర్ణ మైతే
నాకె నీతో మాటలాడ దాయఁ గాక
జోకల మీయిద్దరిలో సూడుఁబాడుపగలా
సైకమై యీరెంటికిఁ బొసగదని కాక ॥ఇది॥

జక్కవకుచగనక చంద్రాభరణవు ని
న్నిక్కడ జూచి కొంకీ నింతే కాక
చొక్కపు శ్రీవేంకటేశ సూర్యునిలో నుండే నిన్ను
తక్కక వుండనిదే తగ లానే కాకా ॥ఇది॥ 271

46వ రేకు ముఖారి

ఎక్కడి కెక్కడిసుద్దు లే మనేవు రా
వొక్కమారే యింతేసి యనొద్దు వొద్దురా ॥పల్లవి॥

మాటలనే కరఁగితి మన్ననకే పెరిగితి
యీటునఁ గోపించనేర నేమి సేతురా
నీటున నివ్వెఱఁగైతి నెయ్యానకే పొరుగైతి
నేటికి న న్నారసేవు యేడ కేడరా ॥ఎక్కడి॥

చింతలనే జునిఁగితి సిగ్గులనే మునిఁగితి
యింతలోనే పిలిచేవు యేమందురా
పంతానకే పొలైతిఁ బాయానకే వోలైతి
యెంత కెంత సారె నిన్ను నెచ్చరింతురా ॥ఎక్కడి॥

కాఁకలనే తనిసితి కాఁగిటనే నెనసితి
వాకున నన్నుఁ బొగడవలె నటరా
పైకొని శ్రీవేంకటేశ పలురతులఁ జొక్కితి
యేకచిత్త మాయ పను లియ్యకొంటిరా ॥ఎక్కడి॥ 272

అవతారాలు

గౌళ

ఇంతకోపఁ గలనా యిటు నీతోఁ బొందుసేసి
మంతనాలు చాలుఁ జాలు మాయలు నీ విద్య ॥పల్లవి॥

మూలఁ బుడిసెడునీట మునిఁగేది నీ విద్య
తాలిమి వీఁపు గానరా దాఁగేది నీ విద్య
జోలి దవ్వి యెడలేని సూకరాలు నీ విద్య
పాలసుఁడవై మానుపడేది నీవిద్య ॥ఇంత॥

కొంకక వేలు వెట్టిమ్ముగొనేది నీ విద్య
జంకెతో సారెకుఁ బగ చాటేది నీ విద్య
తెంకిబెండ్లు ముంచి గుండ్లు దేలించేది నీ విద్య
వంక లొత్తి యాఁటదాని వంచేదే నీ విద్య ॥ఇంత॥

బుద్దుల పరియాచకాల బూతు లల్లా నీ విద్య
బద్దుల బొత్తిగుత్తాలఁబరపేది నీ విద్య
అద్దివో శ్రీవేంకటేశ అన్నిటాను నన్నుఁ గూడి
ముద్దుల న న్నురమున మోఁచేది నీ విద్య ॥ఇంత॥ 273

సామంతం

నీవు నాకెఁ గూడితేనే యెఱుఁగము గాక
యేవల మావశముగా దింతట నీ చిత్తము ॥పల్లవి॥

మాటలాడి నీతో నే మౌనాన *వుండితే కాని
కోటికైనా చెలి మాతో గు ట్టియ్యదు
గాటపు నిన్నుఁ జూచుటే కన్నులు మూసుటే కాని
తేటల మ మ్మోమమక మరి దృష్టింపదు ॥నీవు॥

చింత నిన్నుఁ దలఁచుటే చెక్కునఁ జెయ్యే కాని
చెంత మా విన్నపములు చిత్తగించదు
కాంత నీ పానుపునిద్రఁ గలవరించుటే కాని
యెంత మేలుకొలిపినా నెఱుఁగదు ॥నీవు॥

చేరి నిన్నుఁ జెనకుట సిగ్గువడుటే కాని
కూరిమి మా బుద్దు లిఁకఁ గొలుపవు
యీరీతి శ్రీవేంకటేశ యింతిఁ గూడితివి నీవు
సారె మీలో బాస మాకు సమ్మతిఁ దెలియదు ॥నీవు॥ 274

శ్రీరాగం

చెప్పదు మనతో నించుక చెలి విరహపువెక్కిది యని
యెప్పటివలె నని చూడఁగ నింతే శాయ నయో ॥పల్లవి॥

శిరసునఁ బువ్వులు ముడిచినఁ జెమరించెను మే నెల్లా
తరుణికి మరుబాణము లని తలఁచమ్మైతి మవియు
విరు లటు దులుపుచు గందము వెలఁదికి మెత్తితి మెఱుఁగక
తరువుల ననలం బుండే తాపము రేఁచె నయో ॥చెప్పదు॥

కపురపువీడెం బిచ్చిన కాఁకలు రేఁగెను కుచముల
తపియించెడు శశి విష మని తలఁచమ్మైతి మయ్యో
నెపమునఁ బన్నీ రీకెకు నిండఁగఁ జల్లితి మెఱుఁగక
అపుడే నీళ్ళు చల్లన అద్రులు గరఁచు నయో ॥చెప్పదు॥

కలికికిఁ జిగురులు వరచినఁ గన్నులఁ గెంపులు గప్పెను
తలఁగక చిగురే చేగని తలఁచమ్మైతి మదియూ
యెలమిని శ్రీవేంకటపతి యింతటనే చెలిఁ గూడెను
చలమున నిద్దరివయసులు సఫలం బాయ నయో ॥చెప్పదు॥ 275

రే.పా. వుండుతే

సామంతం

రేపయ్యా మాపయ్యా రేసులు వోనివే
చేపట్టినదే చాలు సిగ్గులు వోనివే ॥పల్లవి॥

రమ్మని పిలిచే విప్పుడే రాజసములపతివద్దకు
చిమ్ముల నా మతి చింతల చీఁకటి వోనివో
నెమ్మదిఁ దనతో నవ్వక నే నే లూరకయుండే
సమ్మతి నా నిట్టూర్పుల సందడి వోనివే ॥రేపయ్యా॥

ఘనుఁ డదే చూచెను మొక్కుము కడ మెడఁ దని చూపెదు
చినికెడుచేతుల చెమటలచిత్తడి వోనివే
ననుపులఁ దను నే నంటక నా మన సెటువలె నిలిచీ
యెనయఁగఁ జెలఁ గిటు మాసిన యెంగిలి వోనివే ॥రేపయ్యా॥

శ్రీవేంకటపతి పానుపు చేరె ననుచుఁ దమకించెదు
భావములోపలిమరుఁ డొకపనికే పో నివే
కావిరిఁదా ననుఁ గూడెను కరఁచక నే నేలుండే
వావుల తన నా లోపలివాసులు వోనివే ॥రేపయ్యా॥ 276

ముఖారి

నేఁ గాఁగానే కాక నీకు వేరొక తైతే
పోఁగు వోఁగుఁ బొందకుండాఁ బొగడించదా ॥పల్లవి॥

నవ్వుతా నీ వన్నమాట నమ్మితిఁ గనక నేను
నెవ్వగ నీ విరహాన నీరుగా నయితి
అవ్వల వేరొక్క తైతే నాఁపలేక నీ యెదుట
జవ్వనపు గోలతో దోసము గట్టదా ॥నేఁగా॥

అప్పుడు నిక్కి చూచిన ఆస గలదు గనక
కప్పి మరుబాణముల గాలిఁ బోనైతి
నెప్పున వేరొక తైతే నీవు సేసే చేఁతలకు
చెప్ప నేల పేరుఁ గీర్తిఁ జేయ నోపదా ॥నేఁగా॥

చనవై నీ మోవితేనె చవి యిట్టే కొంటిఁ గాన
తనిసి తొల్లిటి వెల్లాఁ దల చ నైతి
వనిత వేరొక తైతే వాసికే శ్రీవేంకటేశ
తనువు నీపై వేసి తమకించదా ॥నేఁగా॥ 277

47వ రేకు ఆహిరి

వెనక ముం దెంచఁబోతే వేడుక నీ గుణములు
మనసంతే మంగళము మంతనాలు వలెనా ॥పల్లవి॥

చెప్పఁగానే తనిసితి చేసి చూపవలెనా
కప్పురపునోటఁ గులుకకురా మాట
కుప్పలాయఁ బులకలు గు ట్లింకా వలెనా
కొప్పున పువ్వులు రాలీఁ గొసరకురా మోహము ॥వెనక॥

చూచినట్టే తనిసితి సూడుఁబాడువలెనా
లాచినకన్నులనే చల్లకురా నవ్వు
వాచవు లాయ నొట్లు వాసు లింకా వలెనా
యేచి వాఁగేఁగంకణము లెంచ నింకా నెమ్మెలు ॥వెనక॥

కూడినట్టే తనిసితి గోరితాఁ కువలెనా
జాడతో మిక్కిలి పెంచకురా సిగ్గు
యీడనే శ్రీవేంకటేశ యింతలోనే కూడితివి
వేడుకెల్లాఁ జెల్లె నిదె వీడకురా కాఁగిలి ॥వెనక॥ 278

శ్రీరాగం

సుదతులాల చూడరమ్మ సోద్య మిదియే కాఁబోలు
అదరి బెదరి కరఁగె గోరు ఆయ మంటఁ బోలును ॥పల్లవి॥

పలికి పలికి వూరకుండె పడఁతి నీతోఁ గొంతతడవు
సొలసె మరునియమ్ము దాఁకి చొక్కు దాఁకఁ బోలును
కులికి కులికి నవ్వు నవ్వి కొంచి కడమవెట్టె నపుడే
నిలిచి పరవశముల మునిఁగి నిద్దిరించఁ బోలును ॥సుదతు॥

పదరి పదరి సన్నసేసి పైకొని నను విడనాడె
యెదుట జవ్వనంపుమదము యెఱుక మాన్పఁ బోలును
పెదవిగదల గొణఁగి గొణఁగి పెద్దగాఁగ వలపు చల్లె
మదనసర్పవిషము దించ మంతిరించఁ బోలును ॥సుదతు॥

తిరిగి తిరిగి కాఁగిలించి తెమలి తనువు చెమటఁ దోఁగె
అరిది సురతభావరసము లలుగువారఁ బోలును
మరిగి మరిగి కూడెఁ జెలియ మగుడ శ్రీవేంకటేశుఁ
డెరవు లేక యీకె సేయు యెమ్మెగాఁ బోలును ॥సుదతు॥ 279

సాళంగం

ఎంతటి వివేకులైనా యిమ్ము దెప్పరము లైతే
చెంత నీ చెలివలెనే చీకాకుపడుఁ బో ॥పల్లవి॥

కన్నుల చెంగావి గట్టెఁ గలికి
యిన్ని నోలసీ నోల్లమి కిట్లానె పో
వెన్నెల మోమునఁ బూనె వెలఁది
చిన్నివిరహాన మతి చిక్కవడుఁబో ॥ఎంతటి॥

చెక్కుల ముత్తేలు వెట్టెఁ జెలియా
యెక్కువఁ జవి దప్పితే నిట్లానే పో
ముక్కున సురటి వీచీ ముదిత
పక్కనఁ బతిఁ బాసితే భ్రమ యిట్టె పో ॥ఎంతటి॥

పెదవిఁ గారాలు నించె బెరసి యింతి
యిదె పతి నోరసితి నిట్లానే పో
నిదురై శ్రీవేంకటేశు నెలఁత గూడె
వదలని వలపయితే వడి నిట్టె పో ॥ఎంతటి॥ 280

నరాళి

ఇంతిదే పో దీమసము యెవ్వరు నేమి చెప్పేరు
యెంత సేసినా విరస మింతయుఁ గడచెను ॥పల్లవి॥

ఘనుఁడవు నీవు చంద్రగావి గట్టుకుండఁగాను
వనజాక్షి యయ్యు నిన్నే వడిఁ జూచెను
మునుసంపెంగవిరులు ముడుచుక నీవు రాఁగా
వనితలివేణియయ్యు వాడికె మాటాడెను ॥ ఇంత॥

సరసుఁడ నీవు సింహాసనముపై నుండఁగాను
కరిగమనయ్యు నీ దగ్గర వచ్చెను
సొరిది నీవు వజ్రపుసొమ్ములు నించుకుండఁగాను
గిరికుచయయ్యు నిన్ను గిలిగించ వచ్చెను ॥ఇంత॥

కామించి నీవు నెమలిగతి రతి నాటలాడ
పామువంటి యారుగలపడఁ తిగూడె
దోమటి శ్రీవేంకటేశ తొలుతటి మీలోని
బూమెలవైరాలు దీరఁ బొందొకటి సేసెను ॥ఇంత॥ 281

సామంతం

ఆపాటి చుట్టరికె మదే చాలు
కోప మేల కొంత మేల గుట్టున నుండెను ॥పల్లవి॥

జాగుల కోపుదునా సమ్మతించఁ గలఁ గాక
వేగఁ బొద్దు మాటలన్నీ విడు విడరే
బాగుగఁ దా నేడనైనా బతికితేఁ జాలుఁ గాక
చేగదేర దవ్వులఁ జూచెఁ దనమేలు ॥ఆపాటి॥

యెమ్మెల కోపుదునా యియ్యకొనఁ గలఁ గాక
నెమ్మి రాజసమే మీఁతె నేరు పేటికే
చిమ్ముల నే చేఁతలైనాఁ జేసితేఁ జాలుఁ గాక
తెమ్మగా వీనుల వినే తేజమే చాలునే ॥ఆపాటి॥

కాఁకల కోపుదునా కలయఁగఁ గలఁ గాక
వేఁకపు మరుఁడే సాక్షి వేసా లేటికే
యేఁకటి శ్రీవేంకటేశుఁ డింతలోనే నన్నుఁ గూడె
సోఁకుల నేనే మెచ్చె సొరిది లోలోనను ॥ఆపాటి॥ 282

శంకరాభరణం

ఏఁటిమాట లాడేవే యింతటిలోనే
యీాటుకే గోర గీరితే యేరయ్యాఁ బనులు

చివ్వన నలిగే వేళే చెలియా, నే
నెవ్వరితోడ నలిగే యేడ కేడయ్య
దవ్వుగా మాటలాడేవే తగునటవే జోలి
దవ్వుకు నూతిలోనే బేతాళాలు వుట్టీని ॥ఏఁటిమాట॥

కన్నీరు నించే వేళే కలికి, నా
కన్నీట నెవ్వరిమతి గరఁగీనయ్యా
వన్నెగా నీ బుద్ధి నీ కెవ్వరు చెప్పిరే, నేఁ
బిన్నదాన యీారు దియ్యం బేను వచ్చీఁ జాలును ॥ఏఁటిమాట॥

చెక్కుచేయి యింకా నేలే చెలియా
చెక్కులపై నీవు సేసే సేఁతల కయ్యా
గుక్కక శ్రీవేంకటాద్రిఁ గూడితిఁ గదే
మక్కువల మయిల దీర మణుఁగాయఁ జాలును ॥ఏఁటిమాట॥ 283

48వ రేకు పాడి

అమ్మె దొకటియును నసిమిలో దొకటియు
నమ్మిన నీ మోహ మింతా కానరాదా నాకును ॥పల్లవి॥

కొప్పు జారె నిఁక నేలే కోపము లంటేఁ
దప్పక చూచే వదేమే తగదా మాట
చెప్పక చెప్పీ నదే సిగ్గు నెగ్గును నీ
కప్పిన మోహ మిందే కానరాదా నాకును ॥ అమ్మె॥

చెమరించె నిఁక నేలే చిమ్ముఁ గాఁకలూ అంటే
తమకించి పలికేవు తగదా మాట
అమరీనమరదు నీ యావభావాలు
గమి నీ వలపు లిందే కానరాదా నాకును ॥అమ్మె॥

పులకించె నిఁక నేలే బులుపులు
తల వంచే వది యేమే తగదా మాట
యెలమి శ్రీవేంకటేశు నిటు గూడితి
కలికి నీ కూరి మిందే కానరాదా నాకును ॥అమ్మే॥ 284

గుండక్రియ

పంతపు గుట్టే చాలుఁ బతివద్దను
చెంత జలధివంటిది చెలి నీ లావణ్యము ॥పల్లవి॥

ముంచి ముంచి నవ్వకువే మోమెల్లాఁ దెల్లన యీ
వంచనల బంగారువంటిదీ మోము
వంచి వంచి పలుకకు వదనము రుత్తమియీ
నించిన తేనెలదీ నీ నినుపువదనము ॥పంతపు॥

చిమ్మి చిమ్మి చూడకువే చెక్కు లెల్లా నల్లన యీ
నెమ్మది నద్దాలవంటి నీ చెక్కులు
కమ్మి కమ్మి నడవకు కాఁక పుట్టీ మే నెల్లా
వమ్ములేని లేఁజిగురువంటిది నీ మేను ॥పంతపు॥

పొంది పొంది జంకించకు బొమ్మ లట్టె ముడివడీ
సందీఁ గస్తూరిరేఖలజాడబొమ్మలు
యిందులోనే శ్రీవేంకటేశునిఁ గూడితి విట్టె
వందు లేని మాణిక్యమువంటిది నీ గుణము ॥పంతపు॥ 285

రామక్రియ

నా రమణుఁడేలీఁ గాక నా వల పేటి కెంచీనే
తారుకొన నిద్దరిఁ దా దగ్గరించఁబొయ్యీనా ॥పల్లవి॥

కాంతుఁడు రాకుండితేఁ గన్నీ రేల వచ్చీనే
దొంతి నాతనిఁ దా నేమి తోడితెచ్చీనా
చింత నేకతనాన నుంటే చెక్కు లేల చెమరించీ
వంతున నాతఁ డీడకు వచ్చేటట్టుక్ సేసీనా ॥నారమణు॥

పతి యిందు రాకుండితే ప్రాణ మేల కల(గీనే
గతియై యాతని న న్నొక్కటి సేసీనా
చతురు(డు చూడకుంటే జాలిమా లేల పుట్టీనే
యితవై యాతనిని మా యింటికి( దెచ్చీనా ॥నారమణు॥

వీనుల నాయకుమాట వింటే మే నేల వొక్కీనే
తా నాతని నా కిట్టే దక్క(జేసీనా
పానుపుపై నాత( డుంటే పైకొనీ( దమక మేలే
పూని శ్రీవేంకటపతి( బోకుండా( జేసీనా ॥నారమణు॥ 286

లలిత

మాధవునకు మంగళము
సాధుప్రియునకు జయమంగళమూ ॥పల్లవి॥

మదనగురునకును మంగళమూ, మా
మదిలో హరికిని మంగళము
మద(?)రిపుహరునకు మంగళము
చదువులమూర్తికి జయమంగళమూ ॥మాధవు॥

మహిమాధికునకు మంగళమూ
మహామహునకు మంగళమూ
మహీధవునకు మంగళము
సహజతేజునకు జయమంగళమూ ॥మాధవు॥

మాయారహితునికి మంగళము
మా యింటిపతికిని మంగళము
యీయెడ శ్రీవేంకటేశ్వరు( డీతని
చాయ శ్రీసతికి జయమంగళమూ ॥మాధవు॥ 287

గుండక్రియ

వెలివక చెప్పవయ్యా వెనక వేసుకొనేను
పలుచు(జే(తల వో పండరంగివిట్టలా ॥పల్లవి॥

పిలిపొగవన్నెలవి ప్రేమపు నీ కామినుల
కాలిగోరిలత్తుకలు గమ్మినటువలె నుండె
మూలల నీ వేటికైనా మొక్కితివో వారిచూపు
కోలుముందై నీవు రాఁగా కోలలై తగిలెను ॥వెలవక॥

మెడని తులసిదండ* మెలఁతల కోరికలు
పొడమి చిగురులై పొందినటువలె నుండె
అడరి వారితనువు లచ్చుగా ధరించితివో
కడు నిన్నుఁ జెనకేటి కరపల్లవములో ॥వెలవక॥

కట్టిన పీతాంబరము కామినుల కుంకు మెల్లా
అట్టె అద్దినవన్నె లైనటువలె నుండె
నెట్టన శ్రీవేంకటేశ నీవు నన్నుఁ గూడితివి
అట్టె వారివలపో నా యనురాగమో ॥వెలవక॥ 288

లలిత

వేడుకకాఁడు గదమ్మ విట్ఠలుఁడు
ఆడా నీడా* నేగి వచ్చి నదె విట్ఠలుఁడు ॥పల్లవి॥

తుంగభద్రనీటిలోన తొయ్యలులుఁ దాను నీఁదీ
వెంగలిరతులఁ దోఁగీ విట్ఠలుఁడు
నింగి మోచినతోపులనీడల వినోదించి
నంగనలతో నవ్వుచు నదే విట్ఠలుఁడు ॥వేడుక॥

తేరువీది నల్ల వాఁడే దిమ్మరై సతులఁ బిల్చి
వే రమ్మనీ చీఁకటింట్లో విట్ఠలుఁడు
కూరిమి నిలుపలేక కొండలపడవలలో
నారగించీ నూరవిందు లదే విట్ఠలుఁడు ॥వేడుక॥

అదివో విజనగరమందు వాడల వాడల
వెదచల్లీ వరములు విట్ఠలుఁడు
ఉదుటు శ్రీవేంకటాద్రినుండి వచ్చి గుడిలోన
నదన రుక్మిణి దాను నదే విట్ఠలుఁడు ॥వేడుక॥ 289

*రే.పా. మెలుంతల నేంగి

49వ రేకు ముఖారి

ఎంత వేగిరకాఁడ వేమోయి
పంతగాఁడ వింతలోనే పదరకువోయీ ||పల్లవి||

చెక్కు నొక్కఁ బొద్దు లేదో చేఁత సేయఁ బొద్దు లేదో
అక్కర దీరఁగ మాటలాడవోయి
యిక్కు వంటఁ బొద్దు లేదో యేఁటికైనాఁ బొద్దు లేదో
యెక్కువ కప్పురవిడె మిందవోయి ||ఎంత||

చేయి చాఁచఁ బొద్దు లేదో సేస వెట్టఁ బొద్దు లేదో
సోయగపు నీ మోము చూపవోయి
మోయ నవ్వఁ బొద్దు లేదో మోవి యానఁ బొద్దు లేదో
నీ యలపు దీరఁ గొంత నెత్తమాడవోయి ||ఎంత||

పచ్చిసేయఁ బొద్దు లేదో పైకొనఁగఁ బొద్దు లేదో
యిచ్చగాఁగఁ గిన్నెర వాయించవోయి
కుచ్చి నన్నుఁ గౌఁగిటనుఁ గూడితి శ్రీవేంకటేశ
మచ్చికె యీ ప్రేమ మిట్టే మఱవకువోయి ||ఎంత|| 290

లలిత

చెల్లఁబో యింతేసి పని సేతురా నీవు
కల్ల లంటేఁ బో నిను* కమ్మరింతుఁ గాని ||పల్లవి||

కంటి నొక్క కల నేఁడు కాముఁడట నిన్ను నన్ను
వింటఁ బూఁచి విరులనే వేసునటా
గొంటరివై నీవు నన్ను గోర గీరితట మేన
గంటి లే దప్పటి నొవ్వి గనమాయఁ గాని ||చెల్లఁబో||

అందులోనే వేరొకటి ఆకసపుచందురుఁడు
చిందేటికళలు రేచి చిక్కించు నట
దిందుపడ మానముపై తిట్టుదువట సాకిరి
యెందును లేదు కోపమె యెక్కివచ్చీఁ గాని ||చెల్లఁబో||

---

రే.పా. కమ్మరించు

చాయల శ్రీవేంకటేశ చల్లగాలి మనలోన
నాయమున కుంటెనలు నడపు నట
ఆయెడఁ గాలు దొక్కితి వట కూడితి వట
మాయ లాయ నవి లే సీ మరి నిక్కలాయను ॥చెల్లఁబో॥ 291

వరాళి

ఇప్పు డేల తమకము యింటికి వత్తువు గాని
చిప్పిలె వలపు మీఁదఁ సెల విచ్చేఁ గాని ॥పల్లవి॥

సారె సారెఁ బొగడకు సందు లెల్లా నదరీని
కూరిమి నీలోన నిందు కొందువు గాని
పారి పారి మెచ్చకుమీ బారగించీ పులకలు
కోరికె లేమి గల్లాను గుక్కకొందు గాని ॥ఇప్పుడేల॥

నిక్కి చూడకుమీ నిలువెల్లాఁ జెమరించీ
యిక్కువకు మనసు మీఁదెత్తుదు గాని
నక్కవడ నవ్వకుమీ నడుమెల్ల బడగయ్యీని
వుక్కన రేపటి కించు కునుతువు గాని ॥ఇప్పుడేల॥

కన్నులనే మొక్కకుమీ కాలిగోరు వణఁకీని
అన్నువ పిడికిటిలో నణఁతువు గాని
యిన్నిటా శ్రీవేంకటేశ యింత సేసి కూడితివి
కన్నచోటఁ జెప్పకుమీ గారవింతు గాని ॥ఇప్పుడేల॥ 292

సాళంగం

మేలు మేలు జాణఁడవు మెచ్చితి నిన్ను
నాలిసేసినందులకు నవ్వు టెది తగదా ॥పల్లవి॥

ముంచి నీ తేనెమాటల మొగచా టాయ నాకు
పొంచి నిమ్మపంట వేయఁ బొసఁగు నీవు
అంచలఁ దాఁకిన నొప్పి యది వొక్కటైనాఁ గాని
యెంచఁ దీపువెగటుకు యీ పులుసు దగదా ॥మేలు॥

చల్లని నీ ప్రియముల చలిమిరించెను మేను
ఇల్లిదె కారవువీడె మియ్యఁ దగదా
మొల్లమి నా వేఁడికి మోవి పొక్కినాఁ బొక్కనీ
కల్ల గా దీ చలువకు కాఁక లిది దగదా ॥మేలు॥

మదము నీకూటమికి మఱపాయ మతి నాకు
వుదుటు గోరి యెఱుక వొనరె నేఁడు
అదన శ్రీవేంకటేశ అప్పుడే కూడితి నన్ను
యెదిటి పరాకులకు యెచ్చరికె దగదా ॥మేలు॥ 293

ఆహిరి

జరవులనే పొద్దు వోయ చాలదా యింక
సరుసఁ గడపరాయ చాలదా యింకా ॥పల్లవి॥

కేరి కేరి చెలి నీవు కిలకిల నవ్వించఁగ
సారెకుఁ జెమట జారె చాలదా యింక
గారవించి యాకెచేతఁ గతలు చెప్పించుకోఁగా
సారవు బెదవు లెండె చాలదా యింకా ॥జరవుల॥

సాజవుఁ బచ్చిమాటలు సతితోడ నాడఁగాను
జాజుకొనఁ బులకించె చాలదా యింకా
తేజమునఁ బానుపుపై తెగి సరసమాడఁగా
జాజుల కొప్పెల్లా వీడె చాలదా యింకా ॥జరవుల॥

నిరతిఁ జన్నులపై కిన్నెర వాయింపించఁగాను
సరి నిట్టూర్పులు రేఁగె చాలదా యింకా
పరవశమై కూడగాఁ భామను శ్రీవేంకటేశ
సరుగఁ బంతము చెల్లె చాలదా యింక ॥జరవుల॥ 294

మాళవిగౌళ

ఏరా యిప్పుడు నా యెదుటఁ గడపరాయ
నారీ నేను ని న్నెఱుఁగుదు నను నీ వెఱుఁగుదువు ॥పల్లవి॥

పలుకుల( బదరకురా కడు( బగటుచెలియ నేను
చెల(గి యేపనులు మనసున( గలిగిన( జేసి చూపుదువు గాని ॥ఏరా॥

తనిసితి నీకతలా మఱి తగవు చెప్ప నేలా
వెనకటివలెనే కద నీబాసలు వింటి( గంటి నలనాడే ॥ఏరా॥

నగవుల( బని లేదు యింక నాకు( నీకుబోదు
వెగటువాయ( నను గడపరాయ శ్రీవేంకటగిరిపై(గూడితివి॥ఏరా॥ 295

రామక్రియ

కాంతగలనాడు( యేకాంతములమాట, శ్రీ
కాంతు(డవు నీవు యిందుకొఱకు నా కా(క లేల కడపరాయ ॥పల్లవి॥

మానవతి నీవు చనుమానమన( బెంచితి నే(డు
పూని నే మెంత పిలిచిన రా వనుమాన మేల కడపరాయ ॥కాంత॥

మారు( డంతలోనే నీ కుమారు( డయ్యుండి
మారుకొనె జూడు సారె సారె నెడమాట లేల కడపరాయ ॥కాంత॥

ఆడ( జెలి( జూచి మారాడలేక నీవు
కూడితివి శ్రీవేంకటగిరిపై( గోరికమీఱ( గడపరాయ॥కాంత॥ 296

50వ రేకు శంకరాభరణం

గుట్టు గొంత రట్టు గొంత( గులికీ( గదే
చుట్టమువలెనే యీ చొక్కనాథు(డు ॥పల్లవి॥

జగడాలమాటలు చల్ల(జూపుతేటలూ
నగుతానే యీరెండు నడపె( గదే
మొగమోట సిగ్గులు ముచ్చటల యెగ్గులు
సొగటులు మాన( డిదె చొక్కనాథు(డు ॥గుట్టు॥

పనిలేని పంతము పైకొంటే సంతమూ
నినుపుల యివి రెండు నెరపె( గదే
తనివోని యాసలు తబ్బిబ్బుల బాసలు
చొనిపీ నూరకె నాతో చొక్కనాథు(డు ॥గుట్టు॥

పానుపుపై జోడులు పలురతివాదులు
నానాఁట యివి రెండు నడపీఁ గదే
పూనిన శ్రీవేంకటాద్రినుండి వచ్చి నను( గూడె
సూనాస్త్రగురుఁడైనచొక్కనాథుఁడు ॥గుట్టు॥ 297

పాడి

మానెఁ బోరా మాటల కిఁక నేలా, నీకు
దీన నెగ్గవుత తెలియుము గాకా ॥పల్లవి॥

సారె సారె సాదించ నేటికి రా, నీవు
గోర గీరినఁ గోపించఁ దగదా
నేర మేమైన నే నీకుఁ జేసితినా, నీవు
బీరమాడినఁ బెనఁగితిఁ గాకా ॥మానెఁ॥

చాలుఁ జాలు జంకించ నేఁటికిరా, నీవు
నాలినేసిన నవ్వఁగఁ దగదా
నీలవర్ణుఁడ నే నీకుఁ బగదాననా, నీ
పోలికెలు చూచి పొమ్మంటిఁ గాకా ॥మానెఁ॥

నీకు నీకే నిజబాస లేఁటికిరా, నీ
కాఁకమే నంటి కరుణించఁ దగదా
చేకొనరా రతి శ్రీవేంకటేశ్వరుఁడా, నీవు
జోక గూడఁగఁ జొక్కితిఁ గాకా ॥మానెఁ॥ 298

ముఖారి

చెప్పిన ట్టెల్లా వింటేఁ జేసుఁబో తాను
యిప్పటనుంటీ నేల యిఁకమీదఁ గాకా ॥పల్లవి॥

కానీ లేవే యందు కేమి కైతలకు వచ్చెనా, నే
నానుపుమాట లాడితే నవ్వఁబో, తాను
మాన నీవే యేరుపడ మానితే నేఁగా దనేనా
కోనలఁ గమ్మర వేఁడుకొనవద్దు గాకా ॥చెప్పిన॥

చాలు లేవే యింతలోనే సన్నలకు వచ్చెనా, నేఁ
బోలిక లెఱుఁగకున్న బొంకుఁబో, తాను
మేలులే తా నం దెవ్వరిమే నంటినాఁ గాఁదనేనా
వాలి యూ యెంగిలితో రావద్దనేఁ గాకా ॥చెప్పిన॥

ఆడనే వినయము లందులకు వచ్చెనా
మేడలో నేనొంటి నుంటే మీఁఱుఁ బో,తాను
వేడుకల యింతలో శ్రీవేంకటేశుఁ డిట్లు గూడె
పాడి పంతా లెంచ నేల బడినుండుఁ గాకా ॥చెప్పిన॥ 299

పాడి

మగువ నీ కెదు రేదీ మాటలాడఁబోతేను
పగటుచిలుకలకు పలుకులు దరిగే ॥పల్లవి॥

చక్కని వదన మది సారెకు నీ వెత్తఁగాను
చుక్కలరాయని సూటి దరిగె
యెక్కడో నీవు చూడఁగ ఇంచువిలుతునితూపు
*వుక్కుమీరి కొట్టఁ గొనను వాఁడి దరిగే ॥మగువ॥

పయ్యెదే బయలు చేసి పగటులు నెరపఁగా
కొయ్యజక్కవలలోనే గుట్టు దరిగే
వొయ్యనే నీ బొమ్మ లార్చి వొరపులు చూపఁగాను
తియ్యవిలుతునివింటితీపు దరిగే ॥మగువ॥

తళుకున నవ్వు నవ్వి తమ్ములము సేయుఁగాను
తెలుపువెన్నెలలోనితేట దరిగే
వొలిసి శ్రీవేంకటేశు వురముపై నెక్కఁ గాను
కలికి మెఱుఁగులు కళ లెల్లాఁ దరిగే ॥మగువ॥ 300

రామక్రియ

వద్దు వద్దు కొంత గుట్టు వలె నింకాను
పెద్దరికేలపతిని పేరణివెట్టకురే ॥పల్లవి॥

---

* ఈచరణమున యతి తప్పినది

తలఁపే కలిగితేను తా నిందు రాఁడా
అలరి చెలుల సారె నంప నేలా
నలుగడ నాటకము నడపీ నింతే కాక
తెలిసె తెలిసెఁ బని తెగ నాడించకురే ॥వద్దు॥

పలుకులే నిజమైతే పక్కన తా నాగడాల
చలివేఁడిచూపుఁ గన్నుసన్న లేలే
వలవనిజోలి దవ్వి వంతలఁబెట్టీఁ గాక
నిలు నిలు చాలుఁ జాలు నింద వేయించకురే ॥వద్దు॥

తారుకాణ లైతేను తగఁ గౌఁగిలించఁడా
నేరుపుల కొంతవడి నిలువ నేలా
యీ రీతి శ్రీవేంకటేశుఁ డింత సేసి నన్నుఁ గూడె
కూరిమితోఁ దక్కఁ గొంటి కొలఁది వెట్టకురే ॥వద్దు॥ 301

శంకరాభరణం

రంగ రంగ రంగపతి రంగనాథా, నీ
సింగారాలే తఱచాయ శ్రీరంగనాథా ॥పల్లవి॥

యేపొద్దుఁ బవ్వళించి యింతులబోగము నీకు
రాఁపు గొలు వెప్పు డోయి రంగనాథ
పాఁపసెజ్జమీఁదనుండి పచ్చివిరహము నీకు
పో పో వయ్యా! యెప్పుడో రంగనాథా ॥రంగ॥

తతి నేడుగోటలలో తగు సన్నలే నీకు
రతి జలకే లెప్పుడు రంగనాథ
కుతిలపు నగరిలో కుంటెనమాటలే నీకు
హితవై వీదివసంత మెన్నడో రంగనాథ ॥రంగ॥

కోనేటిరంగమున కాంతపై పాదాలు చాఁచి
రావు పో వెక్కడికిని రంగనాథ
శ్రీవేంకటాద్రిమీఁద చేకొని నిల్చితివి
యేవేళ చూచిన నీవే యిటు రంగనాథా ॥రంగ॥ 302

## 51 నుండి 60 వఱకు రేకులు లేవు

61వ రేకు మలహరి

ఆయ లేరే యేమి చెప్పే రాతనిసుద్దులు నాకు
తాయి మక్కళాలే కాక దయ గద్దా తనకు ॥పల్లవి॥

కన్నులఁజూడనే పట్టె కాఁకలు సేయనే పట్టె
యిన్నిటా తా నన్నుఁ గూడే దెప్పుడో కాని
సన్నలు సేయనే పట్టె చవులు చూపనే పట్టె
వెన్నెల బాయిటికి రా వేళ లేదు తనకు ॥ఆయ॥

నవ్వులు నవ్వనే పట్టె నారి సేయనే పట్టె
యివ్వల నన్నుఁ గూడేది యెన్నఁడే తాను
పువ్వుల వేయనే పట్టె బుజ్జగించనే పట్టె
పవ్వళంచఁ బొద్దు లేదు పను లే లే తనకు ॥ఆయ॥

మాటలాడనే పట్టె మనసు చూడనే పట్టె
యీాటునఁ గాలు దొక్కేది *యెన్నఁడే తాను
పాటించి శ్రీవేంకటాద్రిపతి నన్ను నురముపై
తేటలుగా నెక్కించుక దించ నెడ లేదు ॥ఆయ॥ 303

ముఖారి

పట్టరైరి గా మిమ్ము బడఁతులు వద్దనుండే
వొట్టి చేముట్టి సరసా లొద్దంటి ఁగా ॥పల్లవి॥

పువ్వులచెండున వేసి పుప్పొడివాయుల బడ
నొవ్వి బడే వేలే కన్నుల దిట్టుతా
అవ్వలివ్వలిమోములై యలిగితి రిద్దరు
నవ్వి నవ్వి జగడాలు నడుమనే వచ్చె గా ॥పట్ట॥

పక్కన నాతని నాడి పతి మాటాడించుకొని
చెక్కుచేతిచింత లేలే సిగ్గుపడుతా
మక్కళంపు మంకులతో మాటలాడ రిద్దరును
వొక్కటై యుండుండి మీాకు నొరటులు వచ్చె గా ॥పట్ట॥

---

*రే. పా. యన్నఁడే

కుచ్చి కొనగొంగు వట్టి కొప్పు జాఱ దియ్యంచుక
పచ్చిగా గోపించే వేళే పగ చాటుతా
యిచ్చకు డై శ్రీవేంకటేశు డిట్టె నిన్ను గూడె
మచ్చరము లిందా కా మానకుండె గా ॥పట్ట॥ 304

సుఖారి

చెలియ ప్రాణనాథ నాకుఁ జెప్ప నేమి మాపుదాఁక
తలఁపుఁ దలఁపు నేకమాయ తమక మింక నీదె పో ॥పల్లవి॥

ఆయ మెఱింగి మాటలాడి అతివమనము గరఁచె
కాయ మంటి కళలు రేఁచుకడమ నీదే పో
చాయ చూపి చనవు లిచ్చి సరవు లెల్ల నీకు నడపె
చేయి చాఁచి కౌగిలించుచేఁత యింక నీదె పో ॥చెలియ॥

వే ళెఱింగి నవ్వు నవ్వి వెలఁది నిన్ను మరుగఁ జేసె
తాలి మలరఁ జెక్కు నొక్కు తగవు నీదె పో
కేలు నేలఁ గీలుకొలిపి కెరలి యాకె ప్రియము చెప్పె
మేలు చూచి యా గుణములు మెచ్చవలయు నీవె పో ॥చెలియ॥

చవి యెఱింగి సరసమాడి సకియ నీదువిూ దఁనొరగె
యువల రతులఁ దనుపవలయునెలుక నీదె పో
జవళి శ్రీవేంకటేశ సరుగ నాసె నిన్నుఁ గూడె
తివిరి యాకెయలపు దీర్చుతెలివి యెల్ల నీదె పో ॥చెలియ॥ 305

దేసాళం

ధరలో నెఱుఁగ మమ్మ తగవు లిటువంటివి
తరుణికే తెలుసును తలపోతపనులు ॥పల్లవి॥

చెలివుది మదినుండి చెక్కు లేమిటికి గిల్లె
కెలసి యాతఁడు గోపగించుకొనఁగా
వొలిసి త న్ననరాదు వూరకున్నమగవాని
తలఁచి తడవ నేల తా నలుగ నేలా ॥ధరలో॥

అట్టె నవ్వి నవ్వి పతి నాన లేమిటికిఁ బెట్టె
దిట్టతనాన నాతఁడు దిట్టఁగాను
వొట్టి తన కింతైతే వొద్దనుండ పతితోఁ జేయి
ముట్టి సరసము లేల ముంగోప మేలా ॥ధరలో॥

కాఁగిట శ్రీవేంకటేశుఁ గళ లేల తాఁకించె
పేఁగుచు నాతఁడు వొట్టు వెట్టుకోఁగాను
రాఁగిన రతులలోన రాజువలె నున్నవాని
పేఁగి యెలయించ నేల వేఁడుకొన నేలా ॥ధరలో॥ 306

పాడి

ఎంత వేడుకో మోహ మెటువంటిదో
చెంతలను తనరాక చెప్పకు మనీని ॥పల్లవి॥

వెన్నెలబాయిటనుండి విభునిపైఁ బరవులు
సన్నపు టెలుఁగునను సతి వాడఁగా
కన్నులను నవ్వుకొంటాగక్కననాతఁడువచ్చి
సన్న సేసీనే చెలుల చాటున వింటాను ॥ఎంత॥

శింగారవనములోన చెలులతో రమణుఁడు
అంగవించిన ముచ్చట లాడుకోఁగాను
యింగితానఁ దానె వచ్చి యింకా నడుగుమంటా
అంగనల నెచ్చరించి ఆడనే దాఁగీని ॥ఎంత॥

తరుణి శ్రీవేంకటేశుఁ దలఁచి కప్పురవీడె
నురిది నుపార మిచ్చి యందుకోఁగాను
గరిమె నాతఁడే వచ్చి కని కాఁగిలించి కూడె
సొరి నాకెగుణములే పొగడుకొంటాను ॥ఎంత॥ 307

ధన్నాసి

చేరి తాఁ జెప్పినట్టెల్లా జేసేఁ గాని
పేరు కుచ్చి మా యింటికిఁ బిలువకే యాతని ॥పల్లవి॥

యెవ్వరింటఁ జూచినాను యేరూపై వున్నాఁడో
యివ్వలఁ గమలాసతియింట నున్నాఁడో
మవ్వపు పాలజలధిమాముయింట నున్నవాఁడో
రవ్వగా వెదకి తేరే రమ్మని మా యింటికి ॥చేరి॥

గక్కన ప్రహ్లాదుకుఁగా కంబములో నున్నవాఁడో
పుక్కట కావులఁ గావఁ బోయి వున్నాఁడో
చిక్కించుక గోపికలచీర లంటఁ బోయినాఁడో
దిక్కుల వెదకి తోడి తేరే మా యింటికి ॥చేరి॥

అల్లదే రేపల్లెలోన నాడఁబోయి వున్నాఁడో
యిల్లిదె సీతఁ బెండ్లాడ నేగినాఁడో
వొల్లనే శ్రీవేంకటాద్రినుండేటి దైవము నేఁడు
వుల్లసాన విచ్చేసెనే వున్నతి మా యింటికి ॥చేరి॥ 308

62వ రేకు పాడి

అడిగితే నేమనునో అడుగకున్నాఁ బోదు
వుడివోని తలఁపోఁత నున్న దేకారణమో ॥పల్లవి॥

బంగారుమేడకంబము కాఁగిలించి పట్టి
అంగన తా నిలుచున్న దప్పటనుండి
తొంగి చూచినమాతో మాటలాడ దిదే
అంగవించినట్టె పతా కది యెటువంటిదో ॥అడిగి॥

గోడలపై చిత్తరువు కోరి కోరి చూచుకొంటా
వాడుదేరి శిర సట్టే వంచి వంచి
పీడెము చేతి కిచ్చిన వెలఁది యందుకో దిదే
యేడ నున్నదో చిత్త మెన్నఁడు నెఱుఁగము ॥అడిగి॥

చేతిలోఁ దామెరపువ్వు చెలి గోర నొత్తుతాను
ఘాతఁ దన లోలోనే కరఁగఁగాను
యీతల శ్రీవేంకటేశుఁ డింతలో విచ్చేసి కూడె
చేతనె ఆతని మెచ్చీఁ జెలికే తెలుసును ॥అడిగి॥ 309

రామక్రియ

వద్దన్న మాన వైతి వాని నిట్టె చేనకితి
చద్ది జగడాలు నేఁడు సరివచ్చె గా ||పల్లవి||

అప్పుడే నే నంటిఁగా ఆతని మన మేమన్న
చెప్పినవారినే తిట్టి చెనకీ నని
తప్పు తనవొళ్ళఁ గల్లా తగ దన్నవారి నెల్లా
దెప్పరాన నాయాలకుఁ దీసీనని ||వద్దన్న||

తారుకాణ నద్దంటిఁగా తానే వాఁడు కల్లకైనా
కోరి నాపై నాన వెట్టుకొనీ నని
దారి దప్పక వుండినా తనమాటే గెల్పుదాఁకా
సారి సారి యాడనైనా బొంకీ నని ||వద్దన్న||

కోపగించకు మంటిఁగా గుఱియై నిలిచితేనే
చేపట్టి నాడుఁ బలిమి సేసీ నని
యేపున శ్రీవేంకటేశుఁడెందుబో నిక కూడె
యేపొద్దూఁ బాయ మింక నిద్దరము నొక్కటే ||వద్దన్న|| 310

ముఖారి

ఏమీ నెఱుఁగనివారి నెంత కెంత సేసేవు
నేమ మేమి దప్పినాను నీది గాదా దోసము ||పల్లవి||

చెలియ మాటున నుండి సిగ్గు వడియున్న యింతి
అలరి రమ్మని నీపై నానవెట్టేవు
మొలకవయసుతోడి ముద్దరాలే మెఱుఁగును
నెలకొని రా దిఁక నీది గాదా దోసము ||ఏమీ||

మగువతల వంచుక మంచముపై నుండఁగాను
దిగువ నిలుచుండి బోధించ వచ్చేవు
చిగురుఁగాకలతోడి చిన్నది యే మెఱుఁగును
నిగిడి యేమి సేసినా నీది గాదా దోసము ||ఏమీ||

మాటలాడఁ గొంకి సతి మౌనముతో నుండఁగాను
తేటల నాకె నీపయికిఁ దీసుకొంటివి
గాటపు శ్రీవేంకటేశ కాలు దాఁకుఁ జేయి దాఁకు
నీటునఁ గిందుపడితే నీది గాదా దోసము ॥ఏమి॥ 311

పాడి

ఇంత యెఱుఁగకవున్న నేఁటి పొందులు
చింతామణులు నుండీ చెలులకరుణలు ॥పల్లవి॥

యెడసినప్రియురాలు యింటికివచ్చుటే పో
తొడరి వలపునకుఁ దుదిపదము
కడఁగి యప్పటి నాకె కన్నులఁ జూచుటే పో
పడిఁ దనపాయము పన్నె కెక్కుటా ॥ఇంత॥

మచ్చికైన తనకాంత మాటలాడినదే పో
వచ్చిరతులసొబగు పంట పండుటా
గచ్చుల నాకె దగ్గరి కౌఁగిలించుటే పో
ముచ్చటల మొగజన్మమునకు శేఖరము ॥ఇంత॥

ముంచినట్టి తనసతి మోవితేపు లిచ్చుటే పో
నించినకోరికలకు నిచ్చవిరదులు
యెంచఁగ శ్రీవేంకటేశు నీపె యిట్టె కలసెను
మించినతమకముల మేలు మీఁది మేలులా ॥ఇంత॥ 312

సామంతం

ఇంతులము నేమా మి మ్మిద్దరి గూరుచఁ బూఁట
వంతుకెక్కినట్టి మీ మీ వయసులే పూఁట ॥పల్లవి॥

పాయరాని మోహముల బలువై నిలుపుటకు
సోయగపు మీలోని చూపులే పూఁట
కాయముఁ గాయము సోఁకి కరఁచేయుందుకు నెల్లా
ఆయములై లంకెలైన అధరములే పూఁట ॥ఇంతు॥

గచ్చులై యెదలోఁ దమకములు రేఁచుటకు
మచ్చికె విూలోని యెడమాటలే పూఁట
యెచ్చిన యెదిటి సిగ్గు యించుకంతాఁ బోవుటకు
ముచ్చటలాడేటి విూ ముదములే పూఁట ॥ఇంతు॥

ప్రియముతో రతి మిమ్ముఁ బెనఁగఁజేయుటకు
నయగారితనముల నవ్వులే పూఁట
నియతి శ్రీవేంకటేశ నెలఁత నీ కూటమికి
భయములేని సరసభావములే పూఁట ॥ఇంతు॥ 313

కేదారగౌళ

ఇద్దరిజాణతనము లేమి చెప్పఁద మమ్మ
గద్దరి యీ సేత లెందుఁ గన్నవి కావు ॥పల్లవి॥

చెలి దనపతిరూపు చిత్తరున వ్రాసి మోవి
బలుసోఁకు లటు వ్రాసి పకపక నవ్వఁగా
చెలువుఁ డంతటిలోన చేతి కడ్డి దీసుకొని
తలిరుఁబోఁడిరూపు తగులుగా వ్రాసె ॥ఇద్దరి॥

అంగన విభునిపేరి యాఁటదానిఁ జూచి చూచి
సంగతిగాని తుచ్చాలు నాకె నాడఁగా
ముంగిటరమణుఁ డా ముదిత చెలులవిూఁద
యెంగిలితమ్ములము వేయించెఁ గదరమ్మా ॥ఇద్దరి॥

పడఁతి శ్రీవేంకటేశుపావురముఁ బాదమునఁ
జిడిముడిఁ దాఁకించి చెనకఁగాను
కడఁగి యాకె నతఁడు కలసి యింతిచిలుక
బడిసివేసి తనపంతము చేకొనెను ॥ఇద్దరి॥ 314

63వ రేకు శుద్ధవసంతం

మేలు మేలు యిద్దరై మేకులకే సేవచేసి
గోలతనము మానితి గోవిందనాంచారి ॥పల్లవి॥

చప్పుడుగా దేవునికే సారెఁ బాదములొత్తఁగా
కొప్పు జారెఁ గదవమ్మ గోవిందనాంచారి
ముప్పిరి నాతఁడు నీమోము చూచి నవ్వితేను
కుప్పళించె పెంజెమట గోవిందనాంచారి ॥మేలు॥

సంగతి నాతనితోడ సరసము లాడఁగాను
కొంగు జాఱెఁ గదవమ్మ గోవిందనాంచారి
అంగవించి పాదముల నాతఁ డెంత యదిమినా
కుంగవుగా నీ చన్నులు గోవిందనాంచారి ॥మేలు॥

యెడయక పాఁపసెజ్జ నిద్దురనుఁ బెనఁగుచు
కొడుకుఁ గంటివిగా గోవిందనాంచారి
అడరి శ్రీవేంకటాద్రి నదె గోవిందరాజుతో
గొడుగులనీడ నేగె గోవిందనాంచారి ॥మేలు॥ 315

లలిత

అదె వంటశాలలోన అలమేలుమంగనాంచా
రెదుట శ్రీవేంకటేశు కితవైనయట్లు ॥పల్లవి॥

వెండిపైఁడిచట్లలో వేరె వేరె కూర లెల్ల
నండించి దొంతిపెట్టించి వద్దనుండి
కొండలపొడవుగాఁగ కోటిబోనా లపరంజి
కుండలఁ గుమ్మరింపించి కొలువై కూచుండీ ॥అదె॥

పానకాలు శిఖరులు పటికంపుఁ గొప్పెరల
పూని వాసనలుగాఁగ పువ్వు గట్టించి
వానినే నీలపుఁజట్టువములనే నించి నించి
ఆనించుకొని వడ్డించ నాయత్తపడీని ॥అదె॥

అందెలు గల్లు రనఁగా నడుగులు పెట్టిపెట్టి
యిందు లలమేలుమంగ వేళ వేళను
చెంది శ్రీవేంకటపతికి చేతులకుఁ గడిగడి
అందిచ్చి పొత్తునఁ దా నారగించీ నదివో ॥అదె॥ 316

లలిత

అప్పటి లేదని బొంకే వా సుద్ది నీవు
చెప్ప నేల నీకు నివి చెల్లుబడి గావా ॥పల్లవి॥

మక్కువతో నాపెతోడ మాటలాడవా యప్పుడే
చెక్కుచెమట నీ గోరఁ జిమ్ముతా నీవు
అక్కడ నేమో సుద్దు లడుగుతా నుండవా
తిక్కుముత్యాలచిక్కు దిద్దుకొంటా నీవు ॥అప్పటి॥

ఆదరించి యాకెమోము అప్పుడు చూచి నగవా
గాదిలి పయ్యదకొంగు గప్పుతా నీవు
సేదదేర బుజముపైఁ జేయి వేయవా నీవు
ఆదెసఁ బచ్చిమాట లాడుకొంటా నీవు ॥అప్పటి॥

నిలుచుండే కౌఁగిలించి నీవు మోవి యియ్యవా
పలుమారు నాకె చేయి పట్టుతా నీవు
యెలమి శ్రీవేంకటేశ యిట్టె నన్నుఁ గూడితివి
అలమేలుమంగ నని యంగవించి నీవూ ॥అప్పటి॥ 317

మంగళకౌశిక

ముంచిన సంతసమున మోహించు టెంతే కాక
యెంచి వీని గుణములు యేమని పొగడుదు ॥పల్లవి॥

యిట్టెనేఁ బొయ్యేనంటే నింటిదాఁకా నంప వచ్చె
యెట్టు మఱవవచ్చునే యీతని మేలు
పట్టి తానే నన్ను పల్లకి యెక్కించెఁ దాను
నెట్టనఁ దనబుణ మెన్నిటఁ బాయు నాకు ॥ముంచి॥

చేరి నేను మొక్కగాను చేతు లెత్తి కౌఁగిలించె
నూరకే వీనిఁ బాసి యెట్టుండుదు నేను
గారవాన నే రాఁగా కలపొమ్ము లెల్లా నిచ్చె
మేరతో వీని మన్నన మెచ్చుకెట్టుండుదునే ॥ముంచి॥

అంతలోనే సంపవచ్చే సంటే నా యింటనే వుండె
యింత వాని కుపచార మేమి సేసేనే
నంతనాన నలమేలుమంగను న న్నిదె కూడె
బంతి శ్రీవేంకటాద్రిపతి నెంత మెత్తునే. ॥మంచి॥ 318

ముఖారి

మామాట సరకు గాదు మగువ నీకు
కామించినాతఁడే నిన్నుఁ గరఁగించీ లేవే. ॥పల్లవి॥

పొత్తుకుఁ బిలిచీ వాఁడే పోవే పలవద్దికి
అత్తల నీవు రాక ఆరగించఁడు
వొత్తి బుద్ది చెప్పితేను వొద్దినారిఁ గోపించేవు
బత్తి గలాతఁడే వచ్చి పట్టి తీసీ లేవే ॥మామాట॥

తనమీఁద నానవెట్టి దగ్గరి మాటాడవే
నిను నూరడించుదాఁకా నిలుచున్నాఁడే
యెనయించి చెలులతో నెక్కుడు పంత మాడేవు
చనవు గలాతఁడే నీ చలివాపీ లేవే ॥మామాట॥

కొంగు వట్టి తీసీని కూచుండవే వొద్ద
చెంగట నీవు రాకున్న చిన్నఁ బోయీని
ముంగిట మా మోము చూచి ముసిముసి నవ్వు నవ్వె
నెంగిలిమోవి శ్రీవేంకటేశుఁ డిచ్చె లేవే ॥మామాట॥ 319

సాళంగ

ఇందాఁకా నెఱఁగమైతి మీ సుద్దులు
విందువలె నితనికి వేడుక లివి ॥పల్లవి॥

కప్పురకాపు చాతేరు కడఁగి యీ దేవునిపై
దెప్పర మీతనినేను తెల్ల బారదా
చెప్పఁగ నవ్వు నిత డు శ్వేతద్వీపాననుండే
యిప్పటి గురుతులకు నమరు నిది ॥ఇందాకా॥

యేలే తట్టుపుణుఁగు యీతనిపై నించేరు
వాలి మబ్బులు కవిసీ వన్నె మేనను
జాలే చీఁకటితప్పు అల్ల రేపల్లెవాడల
ఆలరై చేసేనాఁటి కమరు నిది ॥ఇందాకా॥

అలమేలుమంగఁ దెచ్చి అరతఁ గట్టె రితని
కెలమి మే నెల్ల సొమ్ము లిరవాయను
బలిమి శ్రీవేంకటాద్రిపతి యీతఁడు గనక
చెలఁగి సింగారములు చెల్లు నమ్మా యిప్పుడూ ॥ఇందాకా॥ 320

64వ రేకు భౌ॰

ఇంచుకంత పతిఁ బాసి యెంత సేసేవే
మంచముపై నుండఁగానే మంకుఁదనమునను ॥పల్లవి॥

యించువిలుతుబాణము లింతి నీ కన్నులలోన
నించుకొని సారె నేల నిటఁ దొక్కేవే
పంచనున్న జక్కవలు పయ్యదలో నుండఁగానే
కంచపుటూర్పుల నేలగాలిఁ బుచ్చేవే ॥ఇంచు॥

తోరపు నీ కొప్పులోని తుమ్మెదబలగముల
సారె జాఱఁదోసి యేల సడిఁబెట్టేవే
నారుకొన్న చింతతోడ నడపుల హంసలను
నేరుపునఁ గాళ్ళ నేల నేలఁ బామేవే ॥ఇంచు॥

గుత్తపుఁ దీగెవంటి కోమలపు నీ మేన
ముత్తెపుఁ బులక లేల మోపుగట్టేవే
హత్తిన శ్రీవేంకటేశుఁ డంతలోనే నిన్నుఁ గూడె
కుత్తికమాట కోవిలగుట్టేల సేసేవే ॥ఇంచు॥ 321

పాడి

ఎక్కడి మాయామృగ మేల తెమ్మంటి నేను
అక్కడ నా *వల్లనే యపరాధ మనుమీ ॥పల్లవి॥

---

* రే.పా. వాళ్లనే

రాముఁ డెన్నఁ డిందు వచ్చు రావణు నెన్నఁడు చంపు
నీమాట హనుమంత నిజమా యిది
యేమని నన్నుఁ దలఁచు యెట్ల నున్నాఁడు తాను
ఆమాటే యింకొక్కపరి అడిగేఁ జెప్పవమా ॥ఎక్కడి॥

యెటువలెఁ బొద్దు వేగు నినకులేశ్వరునకు
నీటున నన్నుఁ బాసిననాటనుండి
కటకట తన్నుఁ బాసి కంటి నే నిన్నియును
యిటువలె దైవ మాయ యింత నన్నుఁ జేసెఁగా ॥ఎక్కడి॥

వుంగరము పుత్తెంచెను వున్నదిగా కృప నాపై
కంగిన వగెల్లా నీఁగి కైకొనె నన్ను
కంగుగ శ్రీవేంకటాద్రి రఘుపతి నన్నుఁ గూడె
యింగితాన నయోధ్య యేలెఁగా యిప్పుడు ॥ఎక్కడి॥ 322

సాళంగం

పదుగురు నింటిలోన బలవంతులే
యెదురు మాటాడ రాదు యేమి సేయవచ్చును ॥పల్లవి॥

తప్పక చూచేటివారు తల దీసుకొనేవారు
యెప్పుడు నావొద్దివారు యింద రిందరే
తిప్పిటిమాతులవారు దేహము దాఁచేటివారు
చెప్పఁబోతే పస లేదు చెల్లఁబో సంసారమా ॥పదుగురు॥

చేతులు చాఁచేటివారు చెప్పితే నలిగేవారు
పోతరించి మావారు పోటుబంట్లే
జాతిరాజనాలవారు సతుల వెదకేవారు
జీతమింతా రొక్కమాయ సేయవో సంసారమా ॥పదుగురు॥

సిగ్గు విడిచినవారు చెంగి సకిలించేవారు
దగ్గరివారికి వారు తమంతవారే
అగ్గమై శ్రీవేంకటేశుఁ డంతా విచారించుకొని
తగ్గుమొగ్గు లెల్లాఁ బాపి తగునే సంసారమా ॥పదుగురు॥ 323

వరాళి

ఇంతిరో నీ వున్నభావ మెట్టు చూతునే
పంతపు నీ తప సింక పండు టెన్నఁడే ॥పల్లవి॥

చెలిమీఁద నొరగుండి చెక్కుమీఁదఁ జేయివెట్టి
వలపువేదన నేల వసివాడవే
యెలమిఁ జెఱకువిల్లు యెక్కువెట్టి యేయఁ జొచ్చె
వలరాచపగ యెటువలె నీఁగెనే ॥ఇంతిరో॥

తమ్మిమోము గడు వంచి తత్తరాలే పచరించి
వుమ్మచెమటల నేల వుస్సు రనేవే
దిమ్ముల యాసలు రేఁచి తేనెలు మోవి నూరించె
యెమ్మెల జవ్వనభార మెట్టు మోచేవే ॥ఇంతిరో॥

పొంది కళలు పోసి భోగించేపొనుపు చూచి
యిందరిలో నీకు నీకే యేల వుబ్బేనే
అంది యలమేలుమంగ శ్రీవేంకటేశుఁ గూడితి
విందు నీ కళలసొంపు లెందు దాఁచేవే ॥ఇంతిరో॥ 324

సామంతం

నిందలు వేసేవు గాక నిజమా యిది
అందుకేమి వోరి నీకు అయినపాటి చాలదా ॥పల్లవి॥

చలివలపులు నాపైఁ జల్లే వదేమే వోరి
వెలవెట్ట నీవలపు వేడుక గాదా
పలుమారు నామీఁద పయిఁ జేయి వేయకువే
పిలిచి బిడ్డ నిచ్చితే బిగుతురా వోరి ॥నిందలు॥

వావిరిఁ గొప్పు పూవులవాసన చూపే వదేమే
పూవక పూచినపూవు పొందులే కాదా
భావించి చన్నుల నిమ్మపండ్ల నొత్తకువే
కావక కాచేకాయల కా పండునా ॥నిందలు॥

లతమేనఁ గూడితి వీలాగు లవునే వోరి నీవు
వెతకఁబోయినతీగె వేవేలు గాదా
రతి శ్రీవేంకటేశుఁడ రచ్చ కెక్కించితి నన్ను
రతిరాజవిభవాలు రచ్చనే కాదా ॥నిందలు॥ 325

సాళంగం

నాకు నీకు నొక్కరీతే నటనలే వేరు గాని
మేకొన్న నా మన సంయితే మిక్కిలి మెత్తనరా ॥పల్లవి॥

అంగనల రతుల నీ యుసురుసురులు చూచి
వుంగిట నేనూ నసురుసు రైతిరా
చెంగటి నీ చెక్కుల చెమటలు నేఁ జూచి
అంగ మెల్లాఁ జెమరించి యందుకే కరఁగితి ॥నాకు॥

కందువచేఁతల నీ కన్నుల యెఱ్ఱన చూచి
యిందునే నా కన్నులును యెఱ్ఱ నాయరా
సందులేని నీమేని నసినాడు లటు చూచి
అందపు నా దేహము తా నప్పటిని వాడెరా ॥నాకు॥

పంతపు నీ యాగడపు పరవశములు చూచి
వంతుకు నేఁ గోపపరవశమైతి రా
యింతట శ్రీవేంకటేశ యిట్టె నన్నుఁ గూడఁగాను
సంతసాన నేనూఁ గూడిన సరికి సరి యైతిరా ॥నాకు॥ 326

65వ రేకు శంకరాభరణం

చెల్లఁబో ఆఁటదానికి చెల్లునా యింత
పల్లదమాడే వాతఁడు పంత మిచ్చినాను ॥పల్లవి॥

నగుతా నాడినమాట నలి నెగ్గు సేసుకొని
తెగనాడే విది యేమే తెల్లవారదు
వెగటుఁ గోపము నీకు వెన్నతోడఁ బెట్టి రదే
బిగిసే వాతఁడు నిన్నుఁ బిలిచినా రాకా ॥చెల్ల॥

పొలసి చేయి వేసితే చులుకనె నంటాను
అలిగి పొయ్యే విదేమే అట్టే లోనికి
చలమే దైవము నీకు సరి నాసల వ్రాసెనా
మూలిగే వాత(డు నీపై మోహము చల్లినను ॥చెల్ల॥

బిగ్గ( గౌ(గిలించుకొంటే పిసికివేసె నంటాను
వొగ్గి మొరవెట్టే వేమే వొద్దివారికి
నిగ్గుల శ్రీవేంకటాద్రినిలయు(డు నిన్ను( గూడె
సిగ్గువడే వా(తడు నీ చెఱ(గు వట్టినను ॥చెల్ల॥ 327

సాళంగం

పట్టి పెన(గకురమ్మా పతితోడ చెలు లెల
చుట్టపు సూడుబంటును సూటికి( దేరాదు ॥పల్లవి॥

చెలిమి సేయగ వచ్చు( జేకొని వలపుమంటా
బలిమి సేయ(గరాదు పైపై( బడి
వలపు మన(గవచ్చు వలెనన్నచోటికి
చలము సాదించేవాని( జాయకు( దేరాదు ॥పట్టి॥

మాటలాడ వచ్చు( గాని మన సెందు( బారకుండా
మూట గట్ట రా దతనిముందు ముందే
గాటపు మనసు మూట గట్టవచ్చు నందులోన
నాటుకొని ప్రియములు నారు వోయరాదు ॥పట్టి॥

చనవు నెఱప(గ వచ్చు సమ్మతించినచోటికే
మనవి చెప్ప(గ రాదు మాయవారితో
మనవి చెప్ప(గ వచ్చు మక్కువ శ్రీవేంకటేశు(
డెనసె నను నింక నే నెదురాడ రాదు ॥పట్టి॥ 328

ముఖారి

ఎగసక్కెలకే వచ్చి నెంత బలువు
తగనిచేత(లు చేసి తమకించే( దాను ॥పల్లవి॥

వేళగాని వేళ వచ్చి వేలఁ దలుపు మీటుచు
లే లెమ్మని పేరునఁ బిలిచీనే తాను
పొలువారి నిద్దురతో పవళించి నే నుండఁగా
వోలి సోరణగండ్ల నుంట వింట వేసీనే ॥ఎగ॥

వాడలు దిరిగి వచ్చి వాకిటఁ దాఁ గూచుండి
ఆడకు నన్ను రమ్మంటా నాసవెట్టీనే
వోడక నే నూరకుంటే వొద్దనున్న చెలులచే
పీడెము దెప్పించుక నే వేగ లోను చొచ్చేనే ॥ఎగ॥

వింతవాసనలతోడ విచ్చేసి నన్నుఁ గౌఁగిట
యెంత వొల్లా నన్ను మానఁ డెటు గూడెనే
పంతపు శ్రీవేంకటాద్రిపతి నన్ను భ్రమయించి
మంతనానఁ గోప మెల్ల మఱపించె నిదివో ॥ఎగ॥ 329

పాడి

సిగ్గువడ కేఁటి పని సేసే నేను
వెగ్గళంచఁ దగునా వెట్టి నింతే కాకా ॥పల్లవి॥

యేడకో నీ వేగఁగాను యింటికి రమ్మనుమను
కోడెకాఁడ యెఱుఁగక కొసరే నేను
గోడమీఁదిసున్నములగోరనొలువఁగాఁ బోతే
వీడేనకు నను వవునా వెఱ్ఱి నింతేకాకా ॥సిగ్గు॥

అదె నీ చక్కదనాన కాసపడి మోహించి
పదరుచు నీ కొంగుపట్టి నేను
కదిసి చెఱకు పోలికకు వెదురు దింటేను
వెదురు దీపౌనా వెఱ్ఱి నింతే కాకా ॥సిగ్గు॥

చిత్తము దెలియ లేక శ్రీవేంకటేశుఁడ నిన్ను
కొత్తరతు లెల్లా రేఁచి కూడితి నిన్ను
బత్తిగల నీయందు బలిమిసై నా వలపు
విత్తితేఁ బొల్లవొయ్యీనా వెఱ్ఱి నింతే కాకా ॥సిగ్గు॥ 330

ఆహిరి

పుక్కిటిపిడెము నదె చెక్కిటిచేయి నిదె
యెక్కువ తక్కువలు నీ కేల వచ్చె నమ్మా ॥పల్లవి॥

వాసనఁగుబ్బలమీఁద వంకలచంద్రులు పుట్టి
రాసెక్కె కొల దరిగె రమణి నీ వలపు
వోసరించి నీ విభుఁడు వొద్దనే వున్నాఁ డిదె
యీసుతోడ నలుక నీ కేల వచ్చెనమ్మా ॥పుక్కిటి॥

ముంచిన దేహలతపై ముత్తెపురాసులు పుట్టె
యెంచరాదు పంచరాదు యింతి నీ జవ్వనవు
మంచముపై దిగఁ డదే మలసీని రమణుఁడు
యించుకంతలోనే బిగు వేల వచ్చెనమ్మా ॥పుక్కిటి॥

కన్నులకొలకులనే కప్పురపుతేట పుట్టె
చిన్ననాడే చేవదేరె చెలిసింగారము
యిన్నిటా శ్రీవేంకటేశుఁ డింతలోనే నిన్నుఁ గూడె
యెన్నరాని నివ్వెఱగు లేల వచ్చెనమ్మా ॥పుక్కిటి॥ 331

సామంతం

నీకు నీకే చెప్పుకో రా నియ్యనా
నాకుఁ జూడ నిన్ను నెట్టు నమ్మ వచ్చు రా ॥పల్లవి॥

చిత్తరుపటాన వ్రాసి చిక్కించితి నీ రూపు
అత్తించి మనసులోన నచ్చొత్తితి
యిత్తల నెంతయినా మాన వెందు నైనాఁ దిరిగేవు
నిత్తెము నీ చేఁతలకు నిజ మేదిరా ॥నీకు॥

మాటలలో నీ పేరు మంత్రముగాఁ బట్టుకొని
కాటుకకన్నుల నీకుఁ గావ లిడితి
పాటించి నీవు మానవుపలుకంచలఁ బడక
కూటపు నీ రాకలకు గుఱు తేదిరా ॥నీకు॥

నించిన కాఁగిటిలో నిన్ను రతిఁ గూడుకొంటి
కంచపు మోవిపొత్తు గలసు కొంటి
యెంచఁగ శ్రీవేంకటేశ యేలి మై మఱచేవు
పొంచి వెంట వెంట రాక పో నట్టు వచ్చురా ॥నీకు॥ 332

66వ రేకు ఆహిరి

ఎంత లేదు తన సుద్దు లేమి చెప్పేది
చెంత నున్న చెలులకుఁ జేయి చాఁచకుందునా ॥పల్లవి॥

మగువ కెవ్వతెకో మాటిచ్చి వచ్చినవాఁడై
నగ నెఱచీఁ గాక నాతోఁ దాసు
వొగరు మాటల కెల్లా వోరిచేవాఁడా తొల్లి
నిగిడి సాదుఁదనాలు నెరపీ నేఁడిడనే ॥ఎంత॥

వనిత కెవ్వతెకో వలచి వచ్చినవాఁడై
మనసురాదు గాక మాటలాడను
చెనకిన యాఁటదాని చేకొన కుండఁగలఁడా
పనిమాలిన బిగువు పచరించీ నీడనే ॥ఎంత॥

పడఁతి యెవ్వతెతోనో పంత మాడినవాఁడై
తడవ వచ్చీఁ గాక తనంత నన్ను
అడరి శ్రీవేంకటేశుఁ డంగవించి నన్నుఁ గూడె
యెడసి నాతో నిన్నా శ్గటువలె నుండునా ॥ఎంత॥ 333

పాడి

ఇంతకంటె నే మయ్యా నింకా నాకు
వింతసతులపొందులు విడువవు పోరా ॥పల్లవి॥

మాటలే పో ట్లయితే మందులు చేటెఁడు గావా
యేటికి పగలు చాటే నేరా నీవు
చీటికి మాటికి నీవు సేసినట్లు సేతు గాని
వాటు లేక పందె మాడ వద్దు వద్దు పోరా ॥ఇంత॥

చీలకు చీల వెట్టితే చిక్కి యడవి చాలదు
యేలమాతోఁ బోరేవు యేరా నీవు
నాలిసేసి మమ్ము నిట్టె నవ్వితే నవ్వుదు గాని
జాలి లేక బొమ్మరము సారె వేయ నేలరా ॥ఇంత॥

కతకుఁ గాళ్ళు గలితే కలవు ముంతకుఁ జెవులు
వెతలఁ బెట్టక కొంగు వీడరా నీవు
యితవుగ శ్రీవేంకటేశ నన్నుఁ గూడితివి
బతిమి సుఖము దక్కెఁ బంత మిచ్చెఁ బోరా ॥ఇంత॥ 334

సామంతం

ఊరకున్నవారి కేల వుడుకులు గట్టేవు
సారె సారె నీతోడిజగడాలదాననా ॥పల్లవి॥

కోవిలకూఁతలకుఁగా గొణఁగుకొంటిఁ గాక
ఆనల నిన్నేడనైనా నాడుకొంటినా
వావాతఁ జిలుకలతో వాదు లడిచితి గాక
భావించి నిన్నొకటైనాఁ బలికితినా ॥ఊర॥

దవ్వుల నుండినలేటిఁ దప్పక చూచితిఁ గాక
రవ్వల నీ వంటఁగాఁ బరాకైతినా
పువ్వుటమ్ములు నాటఁ బోఁ దోసితిఁ గాక
కొవ్వి పలు నీ వియ్యఁగా కొంగువాఁచకుందునా ॥ఊర॥

పచ్చిగాలి వేఁడిఁ గాఁగ పానుపు చేరితిఁ గాక
యిచ్చట నీ వుండినది యెఱుఁగుదునా
గచ్చుల శ్రీవేంకటేశ కలసితి విటు నన్ను
మెచ్చి గోరూఁదితిఁ గాకఁ మేరలు మీఱితినా ॥ఊర॥ 335

కాంబోది

వద్దని మానుపరమ్మ వలదాక పాలము
సుద్దులూ నానలు వాఁడిచూపేటివేళను ॥పల్లవి॥

చింత లెక్కి చిగురులు చెలియ గోయఁ దొడఁగె
వింతగాఁ బతిఁ బాసినవిరహవేళ
మంతుకు వలపు వూసి మఱి నేరేడు లిమ్మని
సంతసపు టిసుకలో చద్దివేఁడిపండులు ॥వద్దని॥

రేఁగు లెక్కి వూఁప లెల్లా *రెమ్మ వాఁగవేయ జొచ్చె
పాఁగినతమకములు పట్టఁగ లేక
*తాఁగయ్యె చెలులఁ గొట్టె రావికాయ లేరఁ జొచ్చె
తోఁగిన చెల్లుబడి నీతోడివారిలోనను ॥వద్దని॥

కొమ్మ యశోకము లెక్కి గుత్తులు గోయఁ దొడఁగె
కమ్మర శ్రీవేంకటేశుఁ గలసేవేళ
నెమ్మది నోరూరఁగ నిమ్మలు ముంగిట వేసె
యెమ్మెలఁ గూడిన రతి యేకాంతవేళను ॥వద్దని॥ 336

వరాళి

కొండవంటిది వలపు కోరి యెందుకైనా వచ్చు
దండివయసున నీవు తల కేవు సుమ్మీ ॥పల్లవి॥

దగ్గరియున్న వలపు తరితీపులై యుండు
కగ్గి పాసినవలపు కారమై తోఁచు
వొగ్గిన పొత్తులవల పులివెచ్చలై వుండు
బగ్గన నిందుకు నీవు భ్రమసేవు సుమ్మీ ॥కొండ॥

మొల్లమిఁ గొత్తవలపు మునిముంగిటనే వుండు
తొల్లిటిపాఁతవలపు దొంతులై వుండు
పెల్లగు రాచవలపు పెదవులపై నుండు
వెల్లివిరు లిందు కెల్లా వేసరేవు సుమ్మీ ॥కొండ॥

తలకెక్కినవలపు దట్టపుఁజే కటై వుండు
మొలకవలపు వాఁడిముల్లయి వుండు
యెలమితో శ్రీవేంకటేశుడు గలసె నిన్ను
చలివాసె నిందుకుఁగా జడిసేవు సుమ్మీ ॥కొండ॥ 337

*రే.పా. రెంబి రాఁగ

ముఖారి

ఏమి చెప్పే దమ్మా యిద్దరు( గూడినరతి
దోమటిమరుబలము దొమ్మి సట్లున్నది ॥పల్లవి॥

కొమ్మకుచములవి( దిగొరికొనగుఱుతులు
చిమ్ముల నమరె నే(డు చెల్లుబడులై
కమ్ముకొని యింద్రుడు రెక్కలు గల కొండలపై
వుమ్మడి వజ్రాయుధ మూ(దిన ట్లున్నది ॥ఏమి॥

అందపు( జెలియతురు నుటు నిలువున వీడి
పొందువూలి వేరొక్క పోలి కాయను
ముందర( జంద్రుడు వచ్చి మోహరించితే( జీ(కటి
పందయై వెనక తీసి పారినయ ట్లున్నది ॥ఏమి॥

శ్రీవేంకటేశ్వరు(డు చెలి( గూడ(గా మేన
వావిరి( బులక లెల్ల వాము లాయను
సావిగాక చెమటలు జడివట్టి కురియ(గా
మోవరాని పయిరు లెల్ల మొలచిన ట్లుండెను ॥ఏమి॥ 338

67వ రేకు ముఖారి

ఎంత వేగిరకా(డవు యేరా నీవు
యింతులతోనే బలిమి యేలరా నీవు ॥పల్లవి॥

నొచ్చినోవని మాట నోరిలోనే వుండ(గాను
యెచ్చుకొందు లాడవచ్చే వేరా నీవు
మచ్చికతోడికోపము మనసులో నుండ(గాను
వచ్చేవు వాదులకు వద్దురా నీవు ॥ఎంత॥

చిఱుచే(దులయిన నవ్వు సెలవినే వుండ(గాను
యెఱి(గెఱి(గి తిట్టేవు యేరా నీవు
పొలలేని జంకెనలు బొమ్మలనే వుండ(గాను
అఱు కమ్మి పెన(గేవు అద్దిరా నీవూ ॥ఎంత॥

కాఁకలసొందుచూపు కన్నులనే వుండఁగాను
యేఁకటఁ దమకించేవు యేరా నీవు
వాఁకల శ్రీవేంకటేశ వద్ద నిన్నుఁ గూడఁగాను
పూకొని మై మఱచేవు వుండుండే నీవు ॥ఎంత॥ 339

సామంతం

కతకారి వయితివి కానీ లేవే నీ
గతులెల్లా రతులయ్యీఁ గానీ లేవే ॥పల్లవి॥

సన్నసేసి పిలిచితే సారె సారె నాడనుండే
కన్నుల నవ్వేవు అట్టే కానీ లేవే
యెన్ని పూవుల వేసినా నెఱుఁగనట్టే వుండేవు
కన్నెవుగా అందుకేమి కానీ లేవే ॥కత॥

జడిగొన మొక్కితేను చనుమొన లిటు చూపి
కడు బీరా లాడేవు కానీ లేవే
వడిఁ గొంగు వట్టితేను వట్టి యాసలే పెట్టి
కడపేవు కాలము కానీ లేవే ॥కత॥

చిప్పిలు వెఱ నడిగితే చెడ్డతిట్టు లెల్లాఁ దిట్టి
కప్పురవీడె మిచ్చేవు కానీ లేవే
యిప్పుడిట్టే శ్రీవేంకటేశుఁడ నిన్నుఁ గూడితి
కప్పేవు నీ మోహములు కానీ లేవే ॥కత॥ 340

సామంతం

ఎవ్వతెకు మోహించినా యిట్టివే నీ చేఁతలు
యివ్వల నింతేసి చన విచ్చితివా నీవు ॥పల్లవి॥

పట్టంచు దుప్పటము బాగుగాఁ గుచ్చెలవోసి
పెట్టెను వొడ్డాణము బిల్లలనూలు
మెట్టెన చమ్మాళిగెలమీఁదనుండే మాటలాడి
తెట్టఁదెరువున నిదె తేఁకువా నీకు ॥ఎవ్వతె॥

రంగుమాణికపుటుంగరములచేయి చెక్కు మోపి
అంగన కైదండతో నెయ్యన వోరగి
ముంగిట నీ మోము చూచి ముసిముసి నవ్వు నవ్వె
అంగడివలపు నీకు నంతప్రియమా ॥ఎవ్వతె॥

కమ్మ(బూవులకొప్పుతో కన్నులు వేలవేయుచు
దొమ్మిగా ని న్నంతలోనె తొడికి పట్టి
చెమ్మ(జెమట కుచాల( జిందరవందర సేసి
యెమ్మెల శ్రీవేంకటేశ యిందుకు వచ్చితివా ॥ఎవ్వతె॥ 341

సామంతం

తెగరానిచోటికి దీమసంబులే మేలు
మొగమొగము చూచితే ముందువెన కౌను ॥పల్లవి॥

తప్పక చూచుటకంటె తల వంచుకొంట మేలు
యిప్పటి యలుకలు మీ(ద నిట్లుండునా
ఉప్పటించి దూరుకంటె నూరకుండుట మేలు
నెప్పున( గలసినమీ(ద నేరంబు లౌను ॥తెగ॥

దగ్గరి గొణ(గుటకంటె( దల(గి పోవుట మేలు
కగ్గుదేరీ నప్పటికి కడమ లౌను
వెగ్గలించి తెగుకంటె నెడ(గు దైన్యమే మేలు
అగ్గపు( బంతపువేళ నటు బొంక బరవు ॥తెగ॥

సంకు(దనములకంటె సంచితనమే మేలు
వంక లొత్తేటివేళ వాండ్లౌను
అంకెలనే శ్రీవేంకటాద్రీశు( గూడితివి
పంకమగు చెలియ తలపో(త లపు డౌను ॥తెగ॥ 342

సామంతం

మనసు లేకములైన మనలోని వలపులకు
తనివి దీరుచుకొన(గ తరి నే(డు గదరా ॥పల్లవి॥

యేకతంబునఁ గూడి యుద్దరము నొకరొకరు
జోక నెమ్మోము లటు చూచి చూచి
వాకుచ్చి గుటుదాఁక వలపు పైఁ జల్లినను
కైకొనుచు లోలోనె కరఁగంగవలెరా ॥మనసు॥

బుజముపైఁ జేయి వేసి పొంచి మర్మము లంటి
గజరుఁగోరికలచేఁ గరఁగి కరఁగి
భజనఁ గొనగోరఁబై పైఁ గొప్పఁ గడు దువ్వి
గుజగుజలఁ దుదమాట గొణఁగంగవలెరా ॥మనసు॥

చెలఁగి విజనగరపు సింగారవనములో
వెలయుఁ గోనేటి శ్రీవేంకటేశ
కొలఁది మీరినవేడ్కఁ గూడితిమి యుద్దరము
యిల మీఁద మనభాగ్య మెంచంగవలెరా ॥మనసు॥ 343

సామంతం

ఆకెనేపో నే నడిగే నందరిలోన
యేకలాన నిన్ను భ్రమయించెఁగా విభుఁడా ॥పల్లవి॥

సారెఁ దురుమొకచేతఁ జక్కఁ బెట్టుకొంటానే
వోరగండ్లనే చూచె నొకలేమ
గీరుఁ దిరుమణి గోరఁ గెరలి దిద్దుకొంటానే
ఆరయ నీతో మాటలాడెఁగా విభుఁడా ॥ఆకెనే॥

చెచ్చెర నుద్దాలు మెట్టి చెలిపై నొరగుకొని
అచ్చనాడె నిమ్మపండ్లు ఆ యింతి
కుచ్చుముత్యాలపయ్యెదకొంగు నుంజేతఁ జుట్టుక
వెచ్చనూరుపుల నిన్ను విసరెఁగా విభుఁడా ॥ఆకెనే॥

అడపచెలు లిచ్చేటి ఆకు చేత నందుకొంటా
వెడవెడగా నవ్వె నెలఁది నీతో
నడుమ శ్రీవేంకటేశ ననుఁ గూడితివి యీడ
నెడిగించ నా పేరు మెచ్చెఁగా విభుఁడా ॥ఆకెనే॥ 344

68వ రేకు శంకరాభరణం

తెలిసితిమి నీసుద్ది దేవరవు గదరా
అలవాటు లేదు మాకు నంతటనే చాలును ॥పల్లవి॥

సైకొనేవు తమకించి బత్తి నాపై నెంత లేదు
యేకడకో పోఁ దలఁచి యింతే కాకా
కోక గప్పేవు నా మీదఁ గూరిమి గలట్లానే
చేకొని నన్ను నిద్రవుచ్చేకొరకే కాదా ॥తెలిసి॥

యిదె నీడె మిచ్చేవు యేమీ ననకుండా నన్ను
మదన మెత్తించేటి నుం దదిగాదా
యెదురుగా సొమ్ములు వెట్టే వీవిగలవానివలె
మొదల నాపైఁ బెద్ద మోపు గట్టఁ గాదా ॥తెలిసి॥

కాఁగిట బిగించేవు కద్దు తే నీ పగ నీఁగి
ఆగి వేరొకతెఁ బెండ్లియాడనే కాకా
వీఁగక శ్రీవేంకటేశ వేడుకఁ గూడితి నన్ను
రాగి నా కోపముడిపి రక్షించనే కాదా ॥తెలిసి॥ 345

సామంతం

నీ వెంత సేసినాను నే విడువలే గాక
పూవులోపలిపిందె పానఁగి పండవునా ॥పల్లవి॥

చిగురు చేగపుఁ గాక చేగేల చిగురవురా
నిగిడి నే వలతుఁగాక నీ వేల వలతువురా
సగము మించితనాన చవి చేసుకొందుఁ గాక
తగిలి నేయి దాగినను దప్పి దేరీనా ॥నీవెంత॥

నీరు కొలఁది తమ్మి గాక నీరు తామెరకొల దవునా
యేరా నీకుఁ జిక్కితిఁ గాక యిటు నాకుఁ జిక్కవురా
నీరువంకతుంగనై నీమనసు గయికొంటి
కూరవండి కస వేర కొలది నుండీనా ॥నీవెంత॥

నువ్వులలో నూనె గాక నూనెలో నువ్వు లేవి
రవ్వలనే నీవు గాక రతులు నీ కెంత లేదు
యివ్వల శ్రీవేంకటేశ యిచ్చట నన్నుఁ గూడితివి
నవ్విన మీఁదట నలుక నాటకము గాదా ॥నీవెంత॥ 346

శంకరాభరణం

దవ్వులనే వొకచింత దగ్గరితే నొకచింత
జవ్వనమే తరవులై సడిబెట్టీ నన్నును ॥పల్లవి॥

కందునో వొకవేళఁ గన్నుల నా రమణుని
విందునొకో వాని సుద్ది వీనుల నేను
అందునొకో వొకమాట అంత నేరుపరి వని
సందడించీ నావలపు జాలిఁబెట్టీ నన్నును ॥దవ్వుల॥

నగుదునొకో నేను నా సెలవిఁ బతితోను
జగడింతునొకో బొమ్మజంకెనలను
మొగిఁ జేయి వేతునొకో ముంచి వానికాఁగిటికి
చిగిరించీ వలపులు చిత్తములో నాకును ॥దవ్వుల॥

మోవితేనె చిందునొకో ముంచి నావదనమున
వోవల వాఁడిచన్నుల నొత్తుదునొకో
యీవల శ్రీవేంకటేశుఁ డింతలోనే నన్నుఁ గూడె
చేవదేరి నావలపు చిమ్మిరేఁచీ నిపుడు ॥దవ్వుల॥ 347

సామంతం

దయ నాపైఁ గొంతైనాఁ దలఁచితే నేమాయ
ప్రియురాలఁ గోప మింత పెడరేఁచ నేలరా ॥పల్లవి॥

వేఁకమైన విరహాన విసిగితి నిందాఁకా
కాఁకమేను నాపై వేసి కాఁక రేఁచ నేలరా
మాఁకువలె నున్నదాన మతి నివ్వెఱగులచే
ఊఁకొను మనుచు గోర నూఁదే వదేలరా ॥దయ॥

జవ్వనపు సడిచేత జడిసేటి నాతోను
రవ్వగా నవ్వులు నవ్వి రవ్వ సేయ నేలరా
పువ్వువలె వాడితి నేఁ బొద్దుగడపులచేత
నివ్వెలివోము గమ్మంటా నింతే శాన లేల రా ॥దయ॥

దగ్గరిన సంతసానఁ దల వంచుకున్న నన్ను
సిగ్గరి పెండ్లికొడుక సిగ్గు లందే వేలరా
నిగ్గుల శ్రీవేంకటేశ నీవు నన్నుఁ గూడితివి
వొగ్గి వీడె మిందమంటా నుప్పతించే వేలరా ॥దయ॥ 348

ఆహిరి

కాంతలాల కంటిరటే కతకుఁ గాళ్ళు మొలచె
యింతసేసేపతికంటే యిట్టె నేనే వెగటు ॥పల్లవి॥

విరహతాపానకంటే విసునే ఘన మాయె
గరిమెఁ బెరకెంపులకంటే పెద్దాయెఁ గన్నీరు
ధర నిట్టూర్పులకంటే తమకమే యెక్కుడాయె
నరుసవానకంటే వంగుడే ఘనము ॥కాంత॥

చిత్తములో చింతకంటె చెక్కుచేయే దిష్టము
మొత్తపువయసుకంటే మొనచన్నులే బరవు
జొత్తులమైకాఁకకంటే చూపులరేసులు మించె
కొత్తచేనివానికంటే కుప్పికాఁడే బలువు ॥కాంత॥

కాఁగిటిరతులకంటే కన్నుఁజెమటే బలిమి
మాఁగిన యీ మోవికంటె మంచిమాటలే తీపు
వీఁగుచు శ్రీవేంకటాద్రివిభుఁ డిట్టె ననుఁ గూడె
చేగకంటె కొనసున్న చిగురే పొడవు ॥కాంత॥ 349

ఆహిరి

ఇందు వేరైన దెల్లా నేఁటి మోహము
కందువతో మనలోనే కలిగెఁగా మోహము ॥పల్లవి॥

ఎనఁదగనిమాట వినుటెపో మోహము
పానిఁగి యుంపినాను పోలె నిది మోహము
ననుచ నీ వొట్లకు నచ్చినది మోహము
కనుమూసినంతలోనే కాఁగుటే మోహము ॥ఇందు॥

తగిలి మాటాడి యాడి తనియునిది మోహము
మగుడి యెగ్గును సిగ్గు మఱచుటే మోహము
జగడాలకును గుండెజల్లనుటే మోహము
తెగి వెఱపెఱుఁగనిదే మోహము ॥ఇందు॥

బయులు మెఱసి కడుఁ బచ్చి వొంచుట మోహము
నయమున మంతనాలు నాటుకొంటే మోహము
జయమై శ్రీవేంకటేశ సమరతి మతములే
క్రియలతో వోలలాడి కెరలుటే మోహము ॥ఇందు॥ 350

69వ రేకు సాళంగం

ఇది విచారించవద్దా యేల మానితివో కాక
పదరీవో రమణుఁడ పరాకైతి గాకా ॥పల్లవి॥

నీమేనిచెమటనీట నిండిన నావిరహాగ్ని
ఆముకొని యారవద్దా ఆరదు గాక
మోముచంద్రకళలకు ముంచీ నా మతి చీఁకటి
యేమైనాఁ బాయుఁ గద్దా యెక్కుడయ్యాఁ గాకా ॥ఇది॥

మోవిపై చుక్కలు చూచి ముంచీ కన్నుఁ గలువలు
వేవేగఁ విచ్చఁగవద్దా విచ్చవు గాక
తావినీవూర్పుగాలికిఁ దగునా కన్నీటినీరు
యీవేళ నింకవలదా యింకదాయఁ గాకా ॥ఇది॥

గందపు నీమేని మీఁద గస్మి నా బాహులతలు
అందిఁపై బారఁగవద్దా అందవు గాఁక
యిందులోనే శ్రీవేంకటేశ నన్ను గూడితివి
ముందు బాసగొనవద్దా మొకమోట గాకా ॥ఇది॥ 351

శంకరాభరణం

నేనే యిందుకు నోచితి తానే అందుకు నోచెను
ఆనలు సారెకు నేటికి అందే చనుమనవే ॥పల్లవి॥

చెక్కునఁబెట్టినచేయి నీ చెంపల జారినతురుమును
దక్కిన దిదివో నాకును తనతో కూటమిని
చుక్కలలెక్కలమోవియు సొలపులనిద్దురకన్నులు
చక్కగ నమరెను తనకది సంతోషంబునకే ॥నేనే॥

తనువునఁ బొడమేటికాఁకలు దప్పులుదేరేటిమోమును
పనివడి నా పాలాయెను పతితో సరసములా
మనసులసంతోషంబులు *మఱుఁగుల యేకాంతంబులు
తనకే అలవాటాయెను తప్పిఁక లే దనకే ॥నేనే॥

పరవశములలో నెలవులు బచ్చనకూటమి కలలును
పరగెను శ్రీవేంకటగిరిపతి నసుఁ గూడఁగను
సురతపువాసన పూర్పులు చొక్కేటి సమరతినేర్పులు
యిరవాయెను యిలఁ గొరతలు యిఁక మరి లే వనకే ॥నేనే॥ 352

రామక్రియ

కంటే సుంకము నీకు కానికుంటే బింకము
వొంటదు నాతోడిపొందు వొలిసీ నొల్లములు ॥పల్లవి॥

కదిసి నే నెదురైతే గక్కన వచ్చితి గాక
యిదే నీ వూరకవుంటే యెందువోదు
పదరి నేఁ బలుకఁగ పతిమాటాడితిఁ గాక
మదిలో గుట్టుననుండేమాట నీకు లాభము ॥కంటే॥

యిటు నే నెచ్చరించఁగా యిక్కడఁ జూచితిఁగాక
కటకటా లేకున్న యెక్కడ చూతువో
నటనకు నేఁ గాఁగా నవ్వితి వింతే కాక
యిటు గాకుండితే నవ్వు లివే నీకు లాభము ॥కంటే॥

---

రే.పా* మరఁగుల

ముంచి నేఁ గౌఁగిలించఁగ మోవి యిచ్చితివి గాక
వంచన నే రాకున్న నెవ్వతె కిత్తువో
చంచుల శ్రీవేంకటేశ సమరతి మన కందె
యెంచరానిపరవశా లివే నీకు లాభము ॥కంటే॥ 353

శంకరాభరణం

మొదలనే మాతోఁ జెప్పిన మొక్కే యిదె నీకు
మదనుని నిటు వాకట్టేమంత్రం బిఁక నేదో ॥పల్లవి॥

చెలియకు చిత్తరువ్రాఁతలు సిగ్గులలోపలి యీఁతలు
నిలువుకు నిలువే వెఱగులు నీకతమునఁ గలిగె
సెలవుల నవ్వులు యింతికి చిందగ మా మతివెఱవులు
తెలుపఁగ నేరిచి కాచిన దేవర యెవ్వరొకో ॥మొదల॥

కన్నులచేవలు దేరెను కాఁకలు చన్నుల మీఁటెను
సిన్నటనుండియు సతికిని నీకతమున నిదివో
అన్నువ ముచ్చటమాటలు ఆడఁగ బిలిచే నేమిఁక
మన్ననతో విని యడిగెను మందిక నెట్టిదొకో ॥మొదల॥

వలపులు శిరసుకు నెక్కెను వావులు పాదము దొక్కెను
నిలువున శ్రీవేంకటపతి నీ విటు గూడఁగను
కలసి మెలంగితి విటు మా కన్నులయెదుటనె యీసతి
చలములు సాదించిన యీ జాణవు నీవె యొకో ॥మొదల 354॥

ముఖారి

పట్టరా దీ వలపు పతులకును సతులకును
యెట్టు వలసినవచ్చు నేటికి చెలియా ॥పల్లవి॥

దోస మెఱుఁగదు వలపు దొరతనం బెడలించు
బాస దలఁచదు వలపు బతిమి చెఱుచు
తాసువంటిది వలపు తగిలితేఁ గుంగించు
యీసులకు మొదలు యిది యేటికే చెలియా ॥పట్ట॥

కన్నుల నుండు వలపు కప్పు కామాంధంబు
పన్ని పై కొను వలపు భయ మెఱుఁగదు
వెన్నవంటిది వలపు వెచ్చ నైతేఁ గరఁగు
యిన్ని విధముల నీకు నేటికే చెలియ ॥పట్టు॥

కలిమి చూడదు వలపు కడు నెమ్మలే రేఁచు
చలువమేడో వలపు సరసములను
యెలమి శ్రీవేంకటేశుఁ డింతలో నినుఁ గూడె
యిల నిట్లాఁ గాకున్న నేటికే చెలియా ॥పట్టు॥ 355

కాంబోది

ఆసగదా మోసపుచ్చె నయ్యో న న్నింతగాను
వాసులవలపులనేవలఁ జిక్కితిని ॥పల్లవి॥

యెనసి లోనికిఁ బోక యెప్పుడు వత్తువో యంటా
కనురెప్ప వెట్ట కట్టె కాచుకుండితి
నినుపుచంద్రోదయము నీ పంజువెలుఁగ గంటాఁ
గని యంతలోఁ దెలిసి కళవళించితిని ॥ఆస॥

చీమ చిటు కననీక చెలి పిలుతువో యంటా
ఆముకొని దిక్కులెల్లా నాలకించితి
ప్రేమపునెమలికూఁత పిలిచేవు నీ వంటా
దీమసాన నూఁకొని తెలిసి లోఁగితిని ॥ఆస॥

మనసు నీవద్ది కంపి మూఁకువలెఁ బానుపుపై
వెనకె శ్రీవేంకటేశ చెంది కూడితి
తనివోక నా నీడ తగు నీచెక్కునఁ జూచి
కొనగోర నూఁదిపట్టి గొబ్బునఁ దీసితిని ॥ఆస॥ 356

70వ రేకు శంకరాభరణం

మాతో దాఁచే వింకా మగువరో యిఁక నేలే
యీతలి ఆతలి ముచ్చట యిరవులు దెలిపెడిని ॥పల్లవి॥

చెక్కునఁ బెట్టినచేయుని చెలిపై నొరగిన మేనును
ముక్కునఁ బెట్టిన వేలును మోహము దెలిపెడిని
తొక్కెడిపాదపు వ్రాఁతల తొడిఁబడ జారినతురుమును
వెక్కసమగు నిట్టూర్పులు విరహము దెలిపెడిని ॥మాతో॥

రెప్పలు వేయనిచూపులు రేసుల వాడిన మోవియు
అప్పసమగు పెంజెమటలు ఆసలు దెలిపెడిని
యెప్పుడు నేకాంతంబులు యెక్కువలగు పరవశములు
తిప్పఁగరాని పరాకులు తెగువలు దెలిపెడిని ॥మాతో॥

మోమున నిండిన కళలును మోనపు సెలపుల నవ్వులు
కామించిన సంభోగపు కత లివె తెలిపెడిని
దోమటి దొడికెటిసిగ్గులు తోరపు సంతోషంబులు
కోమలి శ్రీవేంకటపతికూటమి దెలిపెడిని ॥మాతో॥ 357

## వరాళి

వద్దు వద్దు నీ కేల వట్టిభయము
యిద్దరము మనలోన నేక మౌత గాక ॥పల్లవి॥

యెడమాట లిఁక నేల యెదిరించిన వెనక
కడు రేఁగ నిఁక నేల కన్న వెనక
వెడమాయ లిఁక నేల వెల్లివిరైన వెనక
వొడలిలో నిముడుక వూరకుండుట గాక ॥వద్దు॥

తలపోఁత లిఁక నేల దగ్గరి వచ్చిన మీఁద
సొలపు లేల మోము చూచిన మీఁద
చలపట్టి నిఁక నేల చవిసేసికొన్నమీఁద
లఁక దేరుచుకొని కైకొనుట గాక ॥వద్దు॥

నివ్వెఱఁగు లిఁక నేల నీవే నేనైనమీఁద
నవ్వు లేల నీ వలపు నమ్మినమీఁద
యివ్వల శ్రీవేంకటేశ యిట్టే నన్నుఁ గూడితివి
పువ్వులపులకలతో పొద్దువోత గాకా ॥వద్దు॥ 358

శంకరాభరణం

పట్టినదే చలము యీపడఁతి యిదే నోఁచెనో
వొట్టిచెలుల మే మన్నా వూఁకొనదో రమణి ॥పల్లవి॥

చెక్కుచేయి యీ సతి చింతకే కాచుకుండెనో
తెక్కుల నెంత దీమన్నాఁ దియ్య దిది
చిక్కనిమోము నవ్వులు సిగ్గుకే కాచుకుండెనో
యెక్కువఁ దలెత్తుమంటె నెత్తదు యీ చెలియు ॥పట్టి॥

రమణివిరహము వెఱగుకే కాచుకుండెనో
తెమలి యెంత దెల్పినాఁ దెలియదు
చిముడువలపు లింతిచెమటకే కాచుకుండెనో
తమ నెంత విసరినా తనువున నింకవు ॥పట్టి॥

వెలఁదివూర్పులు రతివేళకే కాచుకుండెనో
వలదని మానిపినా వసముగాదు
యెలమి శ్రీవేంకటేశుఁ డింత సేసి కాంతఁ గూడె
తలఁపు లిద్దరికిని తమకించెనో ॥పట్టి॥ 359

భైరవి

గుట్టు మాతోఁ జేసేవుగా కొండలరాయా
వట్టిజోలి యిఁక నేల వద్దు కొండలరాయా ॥పల్లవి॥

కొమ్మదిక్కు చూడరాదా కొండలరాయా, నీపైఁ
గుమ్మరించీ వలపులు కొండలరాయా
కుమ్మెలాయె గోరితాఁకు కొండలరాయా
నమ్మిక లిచ్చితివిగా నా దే కొండలరాయా ॥గుట్టు॥

కుప్పెసవర మేడది కొండలరాయా, కడుఁ
గుప్పళించకు సిగ్గులు కొండలరాయా
కొప్పు వంచి ఇంతి మొక్కె కొండలరాయా
అప్పటి నూరకున్నాఁడవయ్యో కొండలరాయా ॥గుట్టు॥

గోడమీఁదిసున్న మైలి కొండలరాయా
కోడెవయసు పో నీకు కొండలరాయా
కూడితివి మా సతిని కొండలరాయా
మేడెపు శ్రీవేంకటేశ మేలు కొండలరాయా ॥గుట్టు॥ 360

తెలుఁగు కాంబోది

ఏమిటఁ దక్కున నాకు యెదలోనిభావరతి
కామించి మేను మేను గలయుదు గాని ॥పల్లవి॥

తలఁపు లోపల నుండు దగ్గరి నీ రూపము
పిలిచితేఁ బలుకని వెలితే కాని
కలసినట్ల నుండు కలలోన నీరతి
తెలిసినప్పుడు గుండె దిగులొందుఁ గాని ॥ఏమిట॥

మాటలాడిన ట్లుండు మరిగి నీపై తవి
గాటమై వినరాని దొక్కటే కాని
నాటినట్లనే వుండు నవ్వుల నీచూపు నాపై
నాటరి నీ కిదే చెప్పి చూపరాదు గాని ॥ఏమిట॥

నిద్దిరించిన ట్లుండు నీ కాఁగిటిలోనిసొంపు
పొద్దుగుంకుఁ బొడపులు పోదు గాని
వొద్దనే శ్రీవేంకటేశ వొక్కటైతి వింతలోనే
పెద్దరికమే నాకు పెనగొనీఁ గాని ॥ఏమిట॥ 361

ముఖారి

ఇంత కోపకే పో నే నిట్టులుంటిని
యెంత కెంత మనసు నీ కిచ్చినదే సుమ్మీ ॥పల్లవి॥

కోపగించ నేరిచితే కోరి నీకు మొక్కుదునా
చాపలపు బొమ్మల నే జంకింతుఁ గాకా
చూపుల నిన్ను సాధించ నోపితే నవ్వుదునా
చేపట్టి నా కొనగోరఁ జిమ్మిరేఁతుఁ గాకా ॥ఇంత॥

నిన్ను దూర నేరిచితే నెలఁతల నంపుదునా
తిన్ననిమాటల నేనే తిట్టుదుఁ గాకా
యెన్న నీతో నలిగేది యెఱఁగితేఁ బిలుతునా
యెన్నిక నన్ను నుట్టితే యాసడింతుఁ గాకా ॥ఇంత॥

యిట్టే నీకుఁ బగ యైతే యిచ్చకము లాడుదునా
వొట్టి మరుబాణముల కొప్పింతుఁ గాకా
నెట్టన శ్రీవేంకటేశ నీవు నన్నుఁ గూడితివి
గట్టిగా నీవొద్ద నింకఁ గాచుకుందుఁ గాకా ॥ఇంత॥ 362

## 71 నుండి 80 వఱకు రేకులు లేవు

81వ రేకు రామక్రియ

ఇన్నియు నొక్కటొక్కటే యేరరమ్మా
యెన్నికతోఁ గప్పముగా నిత్తము గాని ॥పల్లవి॥

తొయ్యలి రెప్పలతుద దోసెఁడేసి ముత్యాలు
పయ్యదపై రాలీని పట్టరమ్మా
యియ్యెడఁ జెలియఁ బాసి యింతఁగాఁ జేసినయా
నెయ్యపు విభునిమీఁద నింతము గాని ॥ఇన్ని॥

కలికి తురుమునను గంపెఁడేసి నీలాలు
నిలువునఁ జెదరీని నిలుపరమ్మా
తలపెల్ల దక్కఁగొని తరుణి నింత చేసిన
యెలయింపు బతికి మీఁదెత్తుదము గాని ॥ఇన్ని॥

ముదితపలుకులను మూటెఁడేసి వజ్రాలు
యెదురెదురనే చిందీ నెత్తరమ్మా
వెదచల్లఁ గూరిమి శ్రీవేంకటేశుఁ డింతిఁ గూడె
పొదిగి తలఁబాలుగఁ బోతము గాని ॥ఇన్ని॥ 363

రామక్రియ

ఏమరిపిటాయె నింక నేమి సేసేవే
అమని నీ కుచగిరు లడ్డ మయ్యీనా ॥పల్లవి॥

కొమ్మ నీవు జవ్వనివి కొంకక వొంటి నున్నదాన
విమ్ములనేఁ జెనకితే నేమి సేసేవే
చిమ్ముల మరునిచేఁతే చెల్లెఁ గాక యీవేళ
పమ్మిఁ జూపు నీపంతాలు పైవచ్చీనా ॥ఏమరి॥

దిట్టవై వనములోనఁ దిరిగే వేపొద్దైనా
యిట్టనేఁ జేయి వట్టితే నేమి సేసేవే
నెట్టనఁ గోరిక లెల్ల నెరవేరెఁ గాక నీ
దట్టపు బొమ్మల జంకె తప్ప గొనీనా ॥ఏమరి॥

యేకతాన శ్రీవేంకటేశుఁడ నేఁ బానుపుపై
యీకడ నిన్నుఁ గూడితే నేమి సేసేవే
దాకొని నీచిత్త మెల్ల దక్కఁగొంటే ఁగొంటిఁ గాక
లాకల నీ పెనపులు లగ్గపెట్టీనా ॥ఏమరి॥ 364

రామక్రియ

ఆడఁగల మాట లెల్లా నాడరాదా, నీ
కూడినవేడుకలకుఁ గొలఁదున్నదా ॥పల్లవి॥

ఆనతియ్యరాదా నన్నాడుమన్న మాట లెల్లా
మానినిరో విభుఁ జూచి మఱచితివా
మోనమున నుండ నేల మొక మిదె యర్ల మిదె
యీ నీ విభునిసంది నేరు వారీనా ॥ఆడ॥

మెచ్చరించరాదా నీ కిచ్చిన బాస లెల్లా
ముచ్చట నీ విభుఁ జూచి మొకమోటమా
యెచ్చిన మీమీలోని యింపులవే సొంపులవే
రచ్చల సముఖముల రాయబారాలా ॥ఆడ॥

జట్టి గొనరాదా సతమై నీవద్దనుండ
గట్టిగా శ్రీతిరువేంకట విభుని
నెట్టుకొన్న కౌఁగి లిదె నీకు నీకు మరుఁడు చే
ముట్టి మీ వదనములు ముద్దిరించెనా ॥ఆడ॥ 365

ఆహిరి

ఎఱుకమఱవు లేదా యెవ్వరికైనా
వొఱపున నెగ్గు లెంచకుండవలదా ॥పల్లవి॥

నెయ్యమున నిన్నుఁ బాసి నివ్వెఱఁగై వుంటిఁ గాక
అయ్యో నే నీతో మాటలాడ కుందునా
వొయ్యనే నీ వైనా నావొద్దనుండి యీవేళ
పయ్యదపైఁ జేయి వేసి పలికించవలదా ॥ఎఱుక॥

వుల్లము దెలియుదాఁకా నూరకే నే నుంటిఁ గాక
చెల్లఁబో నీకుఁ బ్రియము చెప్ప కుందునా
తెల్లమిగా నావెఱపు తెలిపి బుద్ధులు చెప్పి
కొల్లలుగా నీవు నన్నుఁ గూడవలదా ॥ఎఱుక॥

కూడినపరవశాన గోరికొన దాఁకెఁ గాక
వోడక నీమేన రేక లొనరింతునా
వేడుకతో నపుడే శ్రీవేంకటేశ మరురతి
మేడెములోఁ దప్పించుక మించవలదా ॥ఎఱుక॥ 366

ముఖారి

ఏల మమ్ము రట్టు సేసే వేఁటి కంటిని
ఆలరి వో రమణుఁడ అన్నియు నే నంటిని ॥పల్లవి॥

గెలు నీ చేఁతల నెల్లఁ బచ్చిసేయ లేకే కా
చలిమి దవ్వుల పొందే చాలు నంటిని
అలరి నీ మాటలకు నడ్డ మాడలేకే కా
వలవంతఁ బదివేలూ వచ్చె నంటిని ॥ఏల॥

నిన్నుఁ జూచి సిగుణాలు నేర మెంచలేకే కా
అన్నిటా జాణఁడవు నీ వౌదు వంటిని
మన్నన నీసతులతో మచ్చరించలేకే కా
వున్నతి నీ చెనకులు వొద్దంటిని ॥ఏల॥

నునుప పీ కూటముల మొకమోటములకే కా
యెనసి కన్నుల మొక్కు లియ్యకొంటిని
అనయము శ్రీవేంకటాధిప నీ మన్ననల
తనిసి యింతకు నీవే దైవమ వంటివి ॥ఏల॥ 367

పాడి

ఇందరుఁ దెలిసినవే యీ సుద్దులు, వోరి
యిందవు జాణతనా లవి యెట్టో కాని ॥పల్లవి॥

నేకతమాడఁ బిలిచే వెఱుఁగుదు నే నాసని
నీకు నీకే యాడుకోరా నే నేఁటికి
యేకత మంటే నొక్కరే యిద్దరుంటే రెండు గాదా
యీకడ విచారించవు యిది యేమో కాని ॥ఇందరు॥

నెత్తమాడ రమ్మనేవు నే నేమి యెఱుఁగుదు
బొత్తుల నా మారు నీవే వూఁబాడకా
నెత్తమంటేఁ బాటిమీఁదినేలపేరు నీ వేల
యెత్తిఁ గట్టుకొని యేం తిరిగేవో కాని ॥ఇందరు॥

మెచ్చితిఁబో బాపు బాపు మేలనుచు నీకౌఁగిటఁ
గుచ్చే లిదె సందుగాఁగఁ గొరికక నన్ను
మెచ్చుగాదా నా కూటమి మేకుల శ్రీవేంకటేశ
కచ్చుపెట్టి యిందు కెంత కాచితివో కాని ॥ఇందరు॥ 368

82వ రేకు ఆహిరి

ఔరా నీవలె నే నంత సేయ నేరఁగా
పోరాటముల మంచిపొందులు సేసేవు ॥పల్లవి॥

యెప్పటి కప్పటిమాట యెదలోనఁ బెట్టుకొని
కప్పురాలమీఁదఁ దెచ్చి కారాలు పూసేవు
కప్పి నీకు వలసితే గాజు మాణిక మనేవు
దెప్పర మెవ్వతెనైనా దేవులఁ జేసేవు ॥ఔరా॥

నవ్వు టెంత నే నెంత నాలిసేసి సాదించి
 పువ్వు లెల్లా వాండ్లంటాఁ బూఁచి వేసేవు
 రవ్వల నీకు వలస్తే రాత్రి పగలు సేతువు
 దవ్వుల నెవ్వతెకైనా దండము వెట్టుదువు ॥ఔరా॥

చల మేది పల మేది చనవులే మన నంటా
 చలి *గొనఁగాఁ గలువలు సారెఁ జల్లేవు
 అలమి శ్రీవేంకటేశ అట్టే నన్నుఁ గూడితివి
 నెలవై నీ కితవైతే నీవే నే నవుదువూ ॥ఔరా॥ 369

దేసాళం

నీ చేతిలో *వార మిదే నిలుపఁగ నిలిచితి మింతే
 చూచేటిచూపులవాండ్ల సో కించకు వయ్యా ॥పల్లవి॥

పిడికెఁడు నడుమున నడఁగుచు బెరసేటివారము నే మిదె
 కొడిదెఁడు గన్నులవారము కోపం బేడదయా
 బెడిదపు నీ సుద్దులకే పెంచితి మిదె మా వీనులు
 బడలిక దోఁచి మము నిఁక బడలించకు వయ్యా ॥నీచేతి॥

జాట్టెఁడు పాదంబులనే సొంపగు మా నడవ ల్లివె
 పట్టెఁడు గుచములవారము పంతం బేడదయా
 నెట్టన శిరసున బెంచితిని మోహము నా తురుమున
 నట్టనడుమ నూరక నను నవ్వించకు వయ్యా ॥నీచేతి॥

సందిటిలోపలనే నీ సరసపు కౌఁగిటివారము
 జందెపుఁ బయ్యెద దొలఁగెను చల మిఁక నేడదయా
 యిందునే శ్రీవేంకటేశ్వర యిటు ననుఁ గూడితి విదివో
 కెందమ్మిచేతుల సారెకు గిలిగించకు వయ్యా ॥నీచేతి॥ 370

సామంతం

తా నేడ నే నేడ తడవి నన్ను
 నానఁబెట్టి నట్టిమాట నయుగారి గదవే ॥పల్లవి॥

* రే.పా. గొంగా వారంబిదె

వచ్చి వచ్చి చూచేది వలపు మోచేది
బచ్చనల సటకాఁడు పాయఁడే నన్ను
కొచ్చి నడుము దూరేది గోరనే గీరేది
నిచ్చలు మానఁడు వీఁడు నేరుపరి గదవే ॥తానేడ॥

ఆసలనే పానిఁగేది ఆచ్చలాన మునిఁగే ది
వాసులకు వెంట వెంట వచ్చీనే తాను
బాస లెల్ల నెరపేది పను లెల్లా మరిపేది
కాసిఁ గూరిమియెండ కడు జాణ గదవే ॥తానేడ॥

కడు సిగ్గు విడిచేది కలికియై నడచేది
నడుమంత్రమున వీఁడు నవ్వీనే నన్ను
యెడలేక శ్రీవేంకటేశుఁ డిట్టె నన్నుఁ గూడె
అడియాలా లెల్ల నిచ్చె నందగాఁడు గదవే ॥తానేడ॥ 371

రామక్రియ

ఈ రీతి రాముఁడు కృష్ణుడు యశోద[*] యెదుట నుండి
కోరి ముద్దు గునియంగ కొమ్మలు నవ్వేరు ॥పల్లవి॥

పానిపట్టి వుమిసెనే పాలలోన గృష్ణుడు
నేనా రాము డుమిసెఁ దానే కాక
కానఁగానే యింత చేసి కల్లలాడేఁ జూడవే
ఆనవెట్టు మనవే లా నది నిజమనుచు ॥ఈరీతి॥

సారెఁ బిల్లఁదీపు లాడి జారిపడెఁ గృష్ణుడు
వూరకే గడించ నేల వో యమ్మ తాను
వూరివారి నడుగవే వుద్దాండాలు వీనివి
యీరీతి నాపై గడించి యిన్నియుఁ దాఁ జేసెను ॥ఈరీతి॥

వెంటనే విని సుద్దులు వెళ్లవేతు నటవే
వొంటి నన్ను వెఱపించె వుదుటై తాను
దంటనై శ్రీవేంకటాద్రి తాను నే నాడితి మమ్ము
నింటఁ బొత్తు గలపేవు యిద్దరము నొకటే ॥ఈరీతి॥ 372

---

[*] రే.పా. డెశోద

ఆహిరి

పోపో యిదేడేసుద్ది పొద్దు వోదో
చేపట్టి యిందుకుఁగా చిన్నఁబోకువయ్యా ॥పల్లవి॥

ఆకసాన నున్న చంద్రు నలుచేతఁ బట్టెఁ గాక
చేకొని చేతికి చెక్కుచేయా అది
మైకొని చిలుకలకు మాటలు నేరిపెఁ గాక
వాకు నిష్ఠూరాన నిన్ను వనిత దూరీనా ॥పోపో॥

జక్కవల సేద దీర చల్లఁగా విసరెఁ గాక
వుక్కఁదమకమున నిట్టూర్పులా అవి
నిక్కిన కలువలకు నిండ నీరు గట్టెఁ గాక
గక్కన సతికి నవి కన్నీటివరదలా ॥పోపో॥

వేడుకకు సెలవుల వెన్నెలలు గాసెఁ గాక
జాడల నీతోడి యెకసక్కెనా ఇది
యీడనే శ్రీవేంకటేశ యీకాంతఁ గూడితివి
తోడనే నిన్నాకె మెచ్చె దోసనా యిది ॥పోపో॥ 373

సాళంగం

తవ్వఁబోతే వట్టి జోలి తను లేఁటికే
వువ్విళ్లూర నేఁటికే వూరకున్న మేల ॥పల్లవి॥

సుక్కవలేనిచోటి మాట లేమిటికే
చొక్కుచు నిద్దిరించిన సుకము గాక
కక్కసించి పిలిచేటి కలయి కేమిటికే
ఫుక్కట నెత్తమాడిన పొద్దు వోవుఁ గాక ॥తవ్వ॥

తెచ్చుకోలుఁదన మున్న తెలిసి నవ్వు లేఁటికే
గచ్చుఁ జిత్తరువు చూచిన ఘనత గాకా
వచ్చీ రాని చవ్వనయిన వల పది యేఁటికే
చెచ్చెర యేకతముల చింత మేలు గాకా ॥తవ్వ॥

కడుఁ బరాకై వుండే కౌఁగిలది యేమిటికే
విడిచి వొంటి నుండినా వేవేలు గాకా
చిడిముడి నన్నుఁ గూడె శ్రీవేంకటేశుఁ డిట్టె
యెడయుఁగ నేమిటికే యియ్యకొంటి గాకా ॥తవ్వ॥ 374

83వ రేకు ఆహిరి

ఆడకే విచ్చేయు మనె అంగన నిన్ను
ఆడుకోలుమాటలే నీ కానవాలు ॥పల్లవి॥

పొలఁతి నిన్నంపుతానే పుక్కిటపిడెవుచద్ది
అలరి పెట్టిన దొక్క టానవాలు
చెలఁగి తాఁ గట్టినది చెంగావిదుప్పటము
నిలువు గాశవోయు టే నీ కానవాలు ॥ఆడకే॥

నిన్నుఁ బొమ్మన లేక నిలుచుండి కౌఁగిలించి
అన్నన మో విచ్చినది ఆనవాలు
కన్నులఁ దప్పక చూచి కంటమాల యెడఁ బెటి
పన్ని తల వంచుకొన్న భావ మానవాలు ॥ఆడకే॥

పొంచి తన చెవి లట్టుపుణుఁగు చెక్కులనే
అంచలఁ జమరీ నదే ఆనవాలు
కొంచక శ్రీవేంకటేశ కొమ్మఁ గూడితి విట్టె
మించి వేగమె రమ్మన్న మోహ మానవాలు ॥ఆడకే॥ 375

సామంతం

మళీ యేమనునే నన్ను మాటిమాటికి
మఱచె నంటా నుంటి మామీఁదివలపు ॥పల్లవి॥

యొనసి తానును నేను యెప్పుడైనా నాడుకొన్న
తనివోని మాట లెల్లాఁ దలఁచునా
మనసు ముట్టినయట్టి మర్మములు చెప్పరాక
ఘనుఁడు లోలోనే తాను కరఁగునా ॥మళీ॥

ఆరగించేటివేళల అద్దము చూచేటివేళ
తారుకాణగా నన్నుఁ దలఁచునా
సారెకు (గిన్నెర మీఁటి సంగడిచెలులతోడ
చేరి చేరి నాసుద్దులు చెప్పి మెచ్చునా ॥మఱి॥

యితనై తాఁ జెప్పినట్టు యిచ్చకములే చేసి
తతి నేఁ జేసినమేలు దలఁచునా
యితఁడే శ్రీవేంకటేశుఁ డేడనుండో వచ్చి నాకు
పతి దానై కూడి వాఁడే పవళించినాఁడు ॥మఱి॥ 376

సాళంగం

ఏకాంత మిటు దొరకె నిఁక నేలే వో వదినె
సోకు వేమరు నీ కెడ వొద్దాయ వదినే ॥పల్లవి॥

యిదె చూడు మాయిల్లు యీడనే వదినె
కుదిగొన్న యల పొర్చుకొనఁగదవె వదినే
యెదిరించె మన వావు లెఱుఁగవా వదినె
తుదవలపు దిగఁదోయ దోసమే వదినే ॥ఏకాంత॥

యిద్దరికి నొక్కవయ సీడవునె వదినే
పెద్దరికమా యింత పెనఁగకువే వదినే
కొద్ది నీ వుంగరము గుఱుతు నాకేదే వదినే
బద్దులమాటంకుఁ బనిలేదే వదినే ॥ఏకాంత॥

నీ మనసుకొల దింక నే నెఱుఁగనే వదినె
కై మీరి కాఁగిటికిఁ గలసితినె వదినే
యీమేర శ్రీవేంకటేశుఁ డనెవో వదినె
వేమరును నీవెంట విడువనే వదినే ॥ఏకాంత॥ 377

సామంతం

ఇంతటి నీ చక్క దన మీలాగు నేరుపులు
చెంతల నేమని యింకఁ జెప్పదుమే చెలియా ॥పల్లవి॥

ముత్తెపు(బలువరుస మొగి( దెల్ల(గా( దోమి
జొత్తుల పీడెలు సేసి సొమ్ములతోడ
హత్తి చిఱునవ్వు నవ్వి అప్పుడే విభునివేలి
కొత్తవుంగరము దీసుకొంటి వౌనె చెలియా ॥ఇంతట॥

తిద్దిన నొసలిగీరు(దిరుమణి గానరాగా
కొద్ది( జిగుళ్ళు వెళ్ళినకొప్పుతోడ
అద్దపునెమ్మోము చూపి అతనిమై గర(గించి
ముద్దుమోమిచ్చి మోహము ముంచితివె చెలియా ॥ఇంత॥

వలుదచన్నులమీ(దివలిపెను చెమటల(
*బలుచ(గా నంటెసిభాసముతోడ
చలివాయ( గౌ(గిలించి సమరతులనే నీవు
కులికి శ్రీవేంకటేశు( గూడితివె చెలియా ॥ఇంత॥ 378

సామంతం

వెడకూటములకంటె విరహమే మేలు
విడువక యాడ(బోతే వేసటౌరా మాటలు ॥పల్లవి॥

కోరి దవ్వులనుండ(గ( గొండలు నున్నన గాని
చేరితేను చెట్లును( జేను లింతేరా
వారక కొక్కకవేళ వచ్చి పోవుటే చవి
నారి నిన్ను( గొసరితే( జప్పనౌరా రతులు ॥వెడ॥

వొక్కటై పసపునీడ నుండ(గా( బచ్చన( గాని
పక్కన నెండ నుండితే( బస లేదురా
తక్కక యడమాటలే తరితీపై వుండు( గాని
మిక్కిలి దగ్గరుపొందుమీ(ద మొగచాటురా ॥వెడ॥

వొనరు( గోవిల కాకి మెక్కవన్నె వుండు( గాని
యెనసి వసంతవేళ నేరుపడురా
ఘను(డ శ్రీవేంకటేశ కలసితి విటు నన్ను
తనువులే వేరు గాని తల(పు లొక్కటేరా ॥వెడ॥ 379

*బలచంగా

పాడి

అంత చుట్టములా నీకు నవి యెల్లాను
సంతసమే కాక నీకు జాలిమాలి యేలే ॥పల్లవి॥

ఆకసపుచందురుఁడు అఱచేతిలోనఁ జిక్కె
చేకొని రమణి యింకాఁ జింత యేలే
దాకొన్న తుమ్మెదలును తన్నుఁ దానె నెడ జారె
నీ కేల చిన్నఁబోను నెలతరో నేఁడు ॥అంత॥

ముంచినట్టి చల్లగాలి ముక్కుసనే వెళ్లఁ జొచ్చె
వంచిన శిరసుతోడ నాఁడ నేటికి
పంచశరునియమ్ములు పక్కనఁ గన్నులు మలసె
యెంచరాని యలపులు యిపు డేలే నీకు ॥అంత॥

నిరతిఁ జిలుకపల్కు నీ మోనమునఁ జిక్కె
పరగ నివ్వెఱగులు పై నేలే
గరిమ శ్రీవేంకటేశుఁ గలసితి విదివో
అరిది యలమేల్మంగ వన్నియుఁ జేకూడెనే ॥అంత॥ 380

84వ రేకు వరాళి

కలకలనవ్వుతోడ కలికిచూపులతోడ
అలబలములు చేసీ నలమేలుమంగ ॥పల్లవి॥

బోన మింటిలోననుండి పొద్దు వొద్దు హరికిని
సేనగా వింతచవులు సేయించి
తానే వడ్డించేనంటా తగఁ గిలుగంటుతోడ
ఆనిపట్టి కాచుకున్న దలమేలుమంగ ॥కలకల॥

పెక్కు సొమ్ములు నించుక పెద్ద పైఁడిపీఁటమీఁద
చక్కఁగఁ గూర్చుండి పరిచారకులతో
ఉక్కుమీరఁ బనులెల్లా వూడిగేలవారిచేత
నక్కరతోఁ జేయించీ నలమేలుమంగ ॥కలకల॥

శ్రీవేంకటపతికి చేసురటి విసరుతా
వావిరిఁ దనచెలుల వడ్డించు మని
దేవుఁడు తన చేయి వట్టి తియ్యఁగాఁ బొత్తునసుండి
యావిదాన నారగించె నలమేలుమంగ ॥కలకల॥ 381

ఆహిరి

వినవే చెలియ నేఁడు విభుని నా చందములు
మునుప నేనే వాని మోవఁగా నాడితినే ॥పల్లవి॥

అలిగిపోయేటివాని నలమి పానుపుమీఁద
బలిమిఁ బడవేసి నేఁ బైకొంటినే
అలసి విడువు మంటా నానవెట్ట రాఁగాను
సులివేఁడి తమ్ములము నోరిలో నించితినే ॥వినవే॥

పులక శిరసు వంచుకుండఁగా నా వాఁడిగోర
గుఱిగా గడ్డము వట్టి కొసరితినే
మఱుక నే నని వాఁడు చూచి నన్నుఁ దిట్ట రాఁగా
మెఱుగి వాని కెమ్మోవి మోవిఁ జెనచితినే ॥వినవే॥

ఆకడిమోమె యుండఁగా నడ్డగించుకొని నేనే
జోకగాఁ గౌఁగిటిలోనఁ జొచ్చుకొంటినే
యీకడ శ్రీవేంకటేశుఁ డిందుకే మెచ్చి నాతోఁ
గెకొన్న అలుక దేరి గక్కనఁ గూడెనే ॥వినవే॥ 382

కాంబోది

అప్పటనుండి మనసు అన్నువట్టి తల కెక్కె
చెప్పినదాఁకా నీ చెఱఁగు విడువరా ॥పల్లవి॥

మోము చూచి నవ్వి నీవు మోవి గదలించితివి
ఆమనివెూహనమంత్ర మటురా వోరి
కామించి నా మర్మ మంటి కస్తూరి పూసితివి
యేమిరా వలపుమందు యిది కాఁబోలు రా ॥అప్పటి॥

మంచివానివలెఁ గంటమాల మెడఁ బెట్టితివి
పొంచి నన్ను మరగించే పూసలో వోరి
కొంచక నా కొప్పులోన *కురువేరు ముడిచితివి
నంచి నన్ను లోను సేసే వాకట్టు గాఁబోలు రా ॥అప్పటి॥

కొంకక న న్నిటు గూడి గోర నేమో గీరితివి
అంకె నన్నుఁ బాయని నీయంత్రమో వోరి
సొంకపు శ్రీవేంకటేశ పొదిగి కూడితి విటే
కింకలేని రతులలో క్రియలు గాఁబోలు రా ॥అప్పటి॥ 383

మంగళకౌశిక

కుచ్చితమే నీ వైతేఁ గూడపెట్టుకొందు గాని
యిచ్చకురాల నే నైతే నింత వని కోపరా ॥పల్లవి॥

చలమంతాఁ దీరీ నంటా సరసమాడవు గాని
మలసి నేఁ బైకొనక మానలేను రా
వెలిఁబడి నవ్వంటా వెసన నోఁతువు గాని
వొలసి నే నైతే నవ్వ కుండలేను రా ॥కుచ్చిత॥

మాట గోరువోయీ నంటా మౌనాన నుందువు గాని
నీటున ముచ్చటాడక నే మానరా
సూటి వెచ్చ మయ్యీ నంటాఁ జూడను లోఁగేవు గాని
గాటమున నిన్నుఁ జూచి కన్ను మూయఁ జాల రా ॥కుచ్చిత॥

రాయ మరగీ నంటాఁ గౌఁగిలించ కుందు గాని
ఆయ మంటి కౌఁగిలించ కాఁపలేను రా
చేయార శ్రీవేంకటేశ సిగ్గునఁ గూడితి గాని
వేయైనా నీ వురాన వెల్లివిరి యైతిరా ॥కుచ్చిత॥ 384

ముఖారి

ఇందు రమ్మంటేఁ జాలు నింటిలోనికే వత్తువు
సందడిఁ గాలు దొక్క జాణవు గానీవు ॥పల్లవి॥

---

రే.పా. కురివేలు

కానీరా నిన్నవ్వతె దగ్గరి వాను వేగిరమే
మేసబావ వవుదువు మేలుగా నీవు
మోానమున నూరకైనా మోము చూచితేఁ జాలు
మేనిపైఁ జేయి వేసేవు మేలుగా నీవు ॥ఇందు॥

మొక్కలాన నెవ్వతైనా మొకమోడితేఁ జాలు
మిక్కిలి నవ్వ వత్తువు మేలుగా నీవు
గుక్కక నిన్నేపొట్టైనాఁ గూచుండు నుంటేఁ జాలు
మిక్కుటమై తొడెక్కుదు మేలుగా నీవు ॥ఇందు॥

చాటువ నిన్ను మెచ్చితేఁ జాలు నదే సందుగాఁగ
మీాటుగాఁ గౌఁగిలింతువు మేలుగా నీవు
నీటున శ్రీవేంకటేశ నే నలమేల్మంగను
మేటివై కలసితివి మేలుగా నీవు ॥ఇందు॥ 385

రామక్రియ

ఏమి నీకింత జలువు యెవ్వ రిచ్చిరి
మామీాఁదిచలములు మాను మన్నా మానవు ॥పల్లవి॥

వాడుమోము వంచి నీతో వలపు చెప్పితినో
కూడు మని బత్తి నీకు గొట్టానఁ బెట్టితినో
యేడనుండో వచ్చి నీవు యిచ్చకము లెల్ల నాడి
వోడక నేఁడుకొనేవు వోపనన్నా మానవు ॥ఏమి॥

వట్టి చనవు సేసుక వద్దికి వచ్చితినో
రట్టుతోడ రమ్మని యాఱడిఁ బెట్టేనో
గుట్టుతో నుండక నన్ను కొంగువట్టి తీసినీవే
తట్టుపడఁ బెనఁగేవు తగ దన్నా మానవు ॥ఏమి॥

కన్ను లార్చి నీమీాఁద కాఁకలు చల్లితినో
తిన్ననిమాటల తరితీపులు సేసితినో
కన్నచో శ్రీవేంకటాద్రికడపరాయఁడవై
నన్నలఁ గూడితి వింకాఁ జాలు నన్నా మానవు ॥ఏమి॥ 386

85వ రేకు రామక్రియ

నీ వేళ దాచేవు నాకు నే నెఱఁగనా
ఆవేళనే వేగువెట్టు కండనే*ఉన్నదానను ॥పల్లవి॥

వేగి లేచి నిన్నుఁ జూచి పేడెము చేతి కిచ్చి
చేగలై రాత్రి రతి చెప్పి చెప్పి నవ్వి
సొగకన్నుల నిద్దుర చోఁపె నిను నా పై లేపి
ఆగడాలు సేసే యుప్పు డండనే ఉన్నదానను ॥నీవేళ॥

చేతఁ దట్టి నిన్ను లేపి చెమట లెల్లాఁ దుడిచి
ఘాతల నీ మర్మములు కడుఁ దడవి
కాతరాన నిన్ను నాపె కౌఁగిలించుకొన్నపుడు
ఆతలి కంబమే నాటు అండనే వున్నదానను ॥నీవేళ॥

దండె మీఁటె పాట వాడి తరుణి నిన్ను లేపి
నిండుఁగూరిముల నాపె నిన్నుఁ గూడెను
అండనే శ్రీవేంకటేశ అట్టె నన్నుఁ గూడితివి
ఉండుకొని యిప్పు డూని యండనే వున్నదానను ॥నీవేళ॥ 387

శంకరాభరణం

నీకుఁ బోదు నాకుఁ బోదు నీ వెట్టు సేసినా జేయి
సాకిరివంటిది నా జవ్వన మిందుకును ॥పల్లవి॥

చిగురువంటిది నా చిత్త మిదె నీమీఁదఁ
దగిలి విడువదు నీ తగురూపు
పొగరువంటిది నా తమకము మీఁద మీఁద
అగడుసేయుచు నీ యాయాలు దాకీని ॥నీకు॥

పచ్చనవంటిది నా పలుకు నీ యెడకును
అచ్చమై చూడఁ జూడఁగ నందమై యుండు
పిచ్చెనల వంటివి నా నిండుఁగోరికలు నీకు
హెచ్చినవలపు తల కెక్కఁ జేసె యిందుకు ॥నీకు॥

*రే.ప. ఉండాసను

గాలమువంటిది నా కౌఁగిటికూటమి నీకు
తూలి మఱి యెందుకును తొలఁగ రాదు
తాలమువంటిది నా తగులమి నీమీఁద
మేలిమి శ్రీవేంకటేశ మీఁదఁ గిందఁ బాయదు ॥నీకు॥ 388

సాళంగం

అందుకే పో నిన్నుఁ జూచి అలసేము నే నైతే
విందుల నీ మతిలోని వేడు కెట్టిదో కాని ॥పల్లవి॥

తనువు నిండినసిరి తరుణి నీ కుచములు
మొనసి నీకు పెద్ద మోపాయెఁ గాని
ఘనమైన నీ తురుము కప్పు నీలముల కుప్ప
వెనక దిక్కునకే వేఁగాయెఁ గాని ॥అందుకే॥

పాయము పండినపంట పడఁతి నీ తేనెమోవి
ఆయము చిలుక వోట్లు ఆయెఁ గాని
సోయగపు నీ నడుము చుక్కలు మోచిన మిన్ను
బాయటఁ జూచిన పట్టుఁ బస లేదు గాని ॥అందుకే॥

కాముని యమ్ములు నీ కనుసోగ లివి రెండు
కామించి మదరాగము కక్కెఁ గాని
యీమేర శ్రీవేంకటేశుఁడ నన్నుఁ గూడితి
ఆమనిరతుల నీ యాస వోదు గాని ॥అందుకే॥ 389

శంకరాభరణం

చెప్పఁగ రాదీ వలపులు చెలివల నెవ్వరిఁ గానము
ముప్పిరిజవ్వనభారపు ముంభారము గాఁబోలు ॥పల్లవి॥

కన్నుల నిద్దుర దొట్టి కాయము విరివిరిఁ బోయీ
పన్నినపతిరతి రాతిరి బడలికె గాఁబోలు
కిన్నెర మీటిన నులికి కిమ్ముల నూరకె పలికి
వన్నెల నాతనితో కళవళ మిది గాఁబోలు ॥చెప్పఁగ॥

చెక్కులఁ జెమటలు గారి చింతలు మనసునఁ బేరి
గక్కన మర్మము లంటిన కరఁగులు గాఁబోలు
తక్కక నివ్వెఱఁగంది తలఁచుక తలఁచుక నవ్వి
పక్కన నాతనిఁ బొందిన భ్రమ యిది గాఁబోలు ॥చెప్పఁగ॥

దావతి నూర్పులు నించి తలగడ గౌఁగిటఁ జేర్చి
భావజుగరిడిని సాముల భ్రమ యిది గాఁబోలు
రేవగ లిది యని యెఱుఁగదిరెట్టించెను కళ లిన్నిటా
శ్రీవేంకటేశుఁడు గూడిన చెలువము గాఁబోలు ॥చెప్పఁగ॥ 390

సామంతం

ఏమి సేతు నమ్మలాల యెఱుఁగక నేరిచితి
కామించీ నిది సంగతి గాదన్నా మానఁడు ॥పల్లవి॥

పండఁ బడి పానుపుపై పాడుమంటా నాచేతికి
దండె ఇచ్చీఁ జూడరే తన కెంతో
అండనే నే నోప నంటే ఆనవెట్టి తనమీఁద
దుండగపు నవ్వులతో దోస మన్నా మానఁడు ॥ఏమి॥

నెత్తమాడఁదనకు నే నేరుపు మంటా సారెలు
యెత్తి నాచేతికి నిచ్చీ నిదేమే తాను
కొత్తగాఁగా సిగ్గువడి కొంకితేఁ జేతులు వట్టి
మొత్తాన మారుకు మారు మొక్కే నన్నా మానఁడు ॥ఏమి॥

పట్టెమంచ మెక్కించుక పసలుగా గుద్దు మంటా
తొట్టి పాదాలు చాఁచీనే తొడలమీఁద
అట్టె శ్రీవేంకటేశుఁ డాసపడి నన్నుఁ గూడె
జట్టిగాఁ బ్రియము చెప్పి చాలు నన్నా మానఁడు ॥ఏమి॥ 391

ముఖారి

పూవుల వేసినవారిఁ బూఁచి రాత వేతురటే
కావలసిన ట్లుయ్యా గర్వ మేలే నీకు ॥పల్లవి॥

మంచిమాటల నాతఁడుమచ్చిక చల్లఁగానే
వంచుకొనేవు శిరసు వద్దే యింత
మంచముపైఁ జేతి కాకు మడి చియ్యఁగానే
తుంచి తుంచి వేసేవు తుచ్చ మేలే నీకు ॥పూవుల॥

నమ్మిక లిచ్చి యాతఁడు నవ్వు నవ్వఁగానే
బొమ్మల జంకించేవు పొసఁగునటే
కమ్మర నట్టే నీపైఁ గప్పురము చల్లరాగా
యిమ్ముల న్సానలు వెట్టే వెమ్మె లేలే నీకు ॥పూవుల॥

యిక్కువ లంటి శ్రీవేంకటేశుఁ డిట్టె కూడఁగానే
పిక్కటిల్లఁ బెనఁగేవు బీర మింతేలే
కక్కసించి యాతఁడే నీ కొఁగిట బలిమిఁ గూడె
వొక్కటై పంత మాడేవు వోర టేలే నీకు ॥పూవుల॥ 392

86వ రేకు ముఖారి

ఒకటి కొక టెక్కుడు వొరసిన
మొకమోట లేల తుద మొద లెల్ల చెప్పరే ॥పల్లవి॥

విరులు కొప్పున రాల వేగి లేచి నిలుచుండి
తరుణి విభుని మోము తప్పక చూచె
సరుస నాతని కింతి చవి చూపెఁ దమ్ములము
యిరవైన మోహము లిందెవ్వరివి చెప్పరే ॥ఒకటి॥

నీరెండలు గాయుచును నేరుపున చిక్కు దీసి
సారెకు నాతనికిని జలజాక్షి
కోరి కోరి యాతఁడును కుచముల వీఁపు మోపి
మేర మీఱ వలపులు మించిన దిం దేదే ॥ఒకటి॥

పలచఁగా నవ్వు నవ్వి పయ్యద జారఁగాను
కలికి శ్రీవేంకటేశుఁ గౌఁగిలించెను
అల యంచు పచ్చడము ఆతఁ డట్టె పయిఁ గప్పె
తలకొన్నకూరిముల తగ వింకఁ జెప్పరే ॥ఒకటి॥ 393

గుండక్రియ

వలపు గోరబు సేయు వద్దే యింత
యెలమిఁ జలపోరేవు యేమే నీవు ॥పల్లవి॥

సంకె లేక యాతఁడు సారెఁ జేసేచేఁతలకు
వంకలొత్త వచ్చేవు వద్దే యింత
వుంకువ నాపెనే వెంట నూడిగానకుఁ దిప్పఁగా
యింకా న న్నదివేవు యేమే నీవు ॥ వలపు॥

కాదని యాతనిఁ దారుకాణకు నేఁ బిలిచితే
వాదులాటకు వచ్చేవు వద్దే యింత
గోదిలి నావద్దఁ బేరుకొని యాపెఁ బిలువఁగ
యీాదెస విను మనేవు యేమే నీవు ॥వలపు॥

శ్రీవేంకటేశ్వరుతోడఁ జేయి వట్టి పెనఁగఁగ
వావి దెలుప వచ్చేవు వద్దే యింత
కావించి యాతఁడూ నేనుఁ గలసితే నాపెచేత
నీవేళ మొక్కించ వచ్చే వేమే నీవు ॥వలపు॥ 394

శంకరాభరణం

ఓపము నీతోఁ బెనఁగ వోబశేశుఁడ
ఆవనినేనెటుఁగనా అయ్యో వోబుశేశుఁడా ॥పల్లవి॥

చేయి నీవు ముట్టఁగాను సెలవినవ్వులు ముంచె
వోయయ్య తలవయ్యా వోబుశేశుఁడా
నీ యిచ్చలోన మెలఁగ నే వంత నేరుతువూ
ఆయము లంట వచ్చేవు అట్టె వోబుశేశుఁడా ॥ఓపము॥

కోరి పువ్వుల వేయఁగ కొప్పు కడు వెడ జారె
వూరకుండు చాలు నోయి వోబుశేశు డా
సారె నిన్ను మచ్చరాన జరయఁగఁ జాలము
వోరచూపులఁ జూడకు వోబుశేశుఁడా ॥ఓపము॥

గద్దించి నీవు కూడఁగ కాయ మెల్లాఁ బులకించె
వొద్దఁ బాయకుండవయ్య వోబుళేశుఁడా
అద్దో శ్రీవేంకటాద్రి నహోబలమునందు
తిద్దితివి నన్ననే రతికి వోబుళేశుఁడా ॥ఓపము॥ 395

రామక్రియ

ఒయ్యన చేరి పాదా లొత్తవమ్మ
తియ్యని నోరనే మాట తియ్యవమ్మా ॥పల్లవి॥

పదియారువన్నెబొమ్మ పట్టపు* వొలుకేమమ్మ
యెదురుగొండ లెక్కితి వేమమ్మ
పెదవిపై వాదులనే బేఁట్లు రాలి తమ్మ
యిదివో నీపతితోడ నింత వద్దా అమ్మా ॥ఒయ్యన॥

అతనుసిఁ గన్నకొమ్మ హరియుఱచేతి నిమ్మ
యితని యలుక దేర్ప వేమమ్మ
మతకాలే నెరపేవు మదము చెక్కులఁ గమ్మ
యితవరిపతితోడ నింత గద్దా అమ్మ ॥ఒయ్యన॥

యీవిఁ గల్పకపు రెమ్మ యింటిలో దాఁచిన సొమ్మ
యీవిభుఁ దప్పక చూచే వేమమ్మ
శ్రీవేంకటేశుఁడైన శ్రీనరసింహునితోడ
యీవేళనే యెక్కుకొంటి వింత గద్దా అమ్మా ॥ఒయ్యన॥ 396

సాళంగం

ఇంతసేయించేవాఁడ వెల్లా నీవే కాక
సంతత మేడ గొడవ సవతులచేతను ॥పల్లవి॥

మచ్చిక నాతో నీవు మాటలాడితి వంటాను
అచ్చలానఁ గోపగించి నాకె నామీఁద
యిచ్చగించి నీవు నాయింటికి వచ్చితి వంటా
కొచ్చి కొచ్చి నన్ననే గొరబు సేసేని ॥ఇంత॥

---

*రే.ప్రా. వొలకే (బలుకు—కులుకు)

మొదల పీడెము నాకు మోహానఁ బెట్టితి వంటా
అదిగో న న్నాడుకొనీ నందరితోడ
*యెదుగా సొమ్ములు నీ విప్పుడే యిచ్చితి వంటా
కొదలుఁ దిట్లు లోలో గొణఁగీఁ బెదవులా ॥ఇంత॥

యిద్దరముఁ బానుపుపై యేకత మున్నార మంటా
గుద్దిరాన వాకిటనే కూచున్నది
తిద్దితివి జగడము తేరిచి శ్రీవేంకటేశ
అద్దొ మొదల మమ్ము నార డింత సేతురా ॥ఇంత॥ 397

సామంతం

ఆతనిపై పరాకే అతివకు ఘన మాయె
చేతుల నాకెకు సన్న సేయరే చెలులూ ॥పల్లవి॥

తూఁగుమంచముపై నుండి తొయ్యలి పతిరాకకు
కాఁగిన తమకముతో గక్కన లేచె
వేఁగగుఁ దురుము జారి విరు లొక్కొక్కటే రాలి
మూఁగీఁ దుమ్మిదలు చక్క ముడువరే చెలులు ॥ఆత॥

అంగన ఉయ్యాలమీదఁ నంతలో నాతనిఁ బెట్టి
బంగారుచేరులు చేతఁ బట్టి వూఁచీని
జంగాళమై చేలదూఁగి జడిగొనీఁ జెమటలు
చెంగట నెచ్చరికగాఁ జెప్పరే చెలులు ॥ఆత॥

శ్రీవేంకటేశ్వరుఁడే చేయి వట్టి తీసుకోఁగా
కైవసమై యాతనిసంగడిఁ గూచుండె
భావము లొక్కటే యాయెఁ బతికిని సతికిని
యీవేళ వాకిట నుంద మిటు రారే చెలులు ॥ఆత॥ 398

87. వ రేకు భైరవి

ఆతనిమాటకు మీరు నందాలు చెప్పేరు గాక
దాతుమా తెలిఁగి యింకా తగ వేఁటి తగవే ॥ పల్లవి॥

---

ఎదుగుగా అని యుండవలెను.

కూరిమే కలిగితేను కొసరి తిట్టిన తిట్టు
కోరినట్టే యిద్దరికిఁ గోటి సేసును
యీరసమైనవేళ యెంత చేయెత్తి మొక్కినా
తారముఁ జేయదు దీని తగ వేఁటి తగవే ॥అతని॥

చనవే కలిగితేను చవిదప్పిన పనైన
పనికివచ్చి యప్పుడే ఫలియించును
ననుపు చాలనిచోట నగఁ బోయినా నది
తనవి చాలదు దీని తగ వేఁటి తగవే ॥అతని॥

కలసినప్పటికిని కడమ దొడమ లేక
తలపోఁత వలపులు తల కెక్కును
యెలమి శ్రీవేంకటేశుఁ డింతలోనన్నుఁ గలసె
తలిరుఁబోండ్లు మీ తగ వేటిఁ తగవే ॥అతని 399॥

దేసాళం

సారె వేసరించ నేల చప్పని వలపు లేల
మేరతో నీవు సేసినమేలు నాకు జాలదా ॥పల్లవి॥

దిక్కు లెల్లాఁ దిరిగాడి దీనింటికి రానని
అక్కరతో వత్తువుగా అదె చాలును
గక్కన నన్ను మఱచి కన్నపుడే నా యెడకు
యిక్కడ మొకమోడుదు విది చాలదా ॥సారె॥

యిందరికి సొమ్ము లెల్లా నిచ్చి నన్నుఁ దలఁచుక
అంది నన్ను వెద కిత్తు వది చాలును
ముందువారితోడ నవ్వి ముంచి నాతో నవ్వ నని
యిందు నన్ను దయఁ జూతు విది చాలదా ॥సారె॥

కాంతల నందరిఁ గూడి కడు మానాపతి నని
అంతలో నన్నుఁ గూడితి వది చాలును
యింతటి శ్రీవేంకటేశ యిప్పుడు నేనే నీవై
యెంత కెంత బుజ్జగించే విది చాలదా ॥సారె॥ 400

పాడి

ఎగసక్కెములు గావు యేల నవ్వే విందుకుఁ గా
మగువ యింతకలోన మంచ మెక్కి కుండును ॥పల్ల వి॥

చెలి యొక్కమాట నీతోఁ జెప్ప మఱచితి ననె
అలరి యింటిదాఁకా రమ్మను మనె
తలఁచి తా వచ్చె నంటా తలనాకిటికి వచ్చె
చెలువుఁడ మాతో నది చెప్పరాని దనెను ॥ఎగ॥

ప్రేమ నీమై నెట్టొ సొమ్ము వెట్ట మఱచితి ననె
దీమసాన నీకె అది తెలుసు ననె
మేముఁ గాక పావురముమెడఁ జీటి గట్టి యంపె
ఆమేఁ లు నీకుఁ దానే అందించె ననెను ॥ఎగ॥

ఆడ నుంటేఁదనమీఁది ఆన నీకుఁ బెట్టు మనె
యీడనే నీకన్ను దని యించె ననె
కూడితి వింతలో నాపెఁ గోరి శ్రీవేంకటేశుఁడ
జోడై నీవునుఁ దానే చొక్కినార మనెను ॥ఎగ॥ 401

సామంతం

మంచిదాయె దాని కేరా మాను మన్నదానఁ గాను
కొంచకు నీ సొజపుగుణము చెప్పితిని ॥పల్లవి॥

ననుపై నీమాటలు నాకుఁ బ్రియములు గాని
అనువై నీకుఁ బ్రియము ఆకెమాటలు
నిను నేఁ దలఁతు నాకు నీవు దేవరవు గాని
అనిశము నీపాలిటి కాపెపో దేవర ॥మంచి॥

నిండార నామొక్కులకు నీవు గుఱి యింతే కాని
అండ నీమొక్కుల కైతే నాపె గుఱి
పండినవలపు లెల్ల పదివేలు నీకు నత్తు
కొండవంటి వలపులు కోటి యాపె కత్తువు ॥మంచి॥

మించి నాకన్నులు నీమీఁదనే వుండుఁ గాని
అంచు మోచి నీకన్నులు ఆపెమీఁదినే
కొంచక శ్రీవేంకటేశ కూడితి నే నిన్ను నీవు
యెంచి యాపెఁ గూడితివి యిద్దరు మావారే ॥మంచి॥ 402

దేసాళం

ఎంతకు వచ్చెఁ బనులు యిదేమయ్యా
వంతువాసి సవతులవారము గామా ॥పల్లవి॥

చలి దీర నాపె నీవు సరసము లాడఁగాను
నిలిచి కొలువు సేయ నేమా నీకు
అలిగి యెదురు మంచాలందు మీ రెక్కు కుండఁగా
నెలవై సంది మాటాడ నేమా నీకు ॥ఎంతకు॥

పువ్వులచెండున మీరు వూఁచి వేట్లాడఁ గాను
నివ్వటిల్ల నందియ్య నేమా నీకు
రవ్వగా జూదము లాడి రతిఁ దిట్లాడఁ గాను
నెవ్వగ దీర మానుప నేమా నీకు ॥ఎంతకు॥

యెమ్మెల పంతములు మీ రిద్దరును నాడుకోఁగా
నెమ్మది సాకిరి విన నేమా నీకు
కొమ్మను శ్రీవేంకటేశ కూడినవెనకఁ గూడి
నిమ్మపం డ్లిచ్చి మొక్క నేమా నీకు ॥ఎంతకు॥ 403

సామంతం

వేరి జోకొట్టుచు మాతోఁ బెనఁగే వప్పటి నీవు
నేరిచినంతా మాతో నేరుపుదువు గాక ॥పల్లవి॥

అట్టె నీ వేమి సేసినా నడ్డమాడేనా నీకు
వట్టి యానలు వెట్టుకో వద్దంటిఁ గాక
మట్టు మీరిన దొరవు మాకేల యింత వెఱవ
పట్టిన చలముతోనే బతుకుదువు గాకా ॥వేరి॥

తెలిపి నీగుణములు తిద్ద వచ్చేమా నేము
వలపు మాతోఁ జెప్ప వద్దంటిఁ గాక
పెలుచు మగవాఁడవు పిలువ మమ్మిఁక నేల
తిలకించి నీ యుచ్చఁదిరుగుదువు గాకా ॥బేరి॥

కొంకక నాతో నవ్వఁగాఁ గోపగించితినా నేను
వంక లొత్తి మాటలాడ వద్దంటిఁ గాక
అంకెల శ్రీవేంకటేశ అట్టె నను గూడితివి
వంకు దీరె నిట్లానే మన్నింతువు గాకా ॥బేరి॥ 404

88వ రేకు దేసాళం

తీరె నీయలుక లెల్లా తిరుమాళారు
తీరని మోహముతోడి తిరుమాళారు ॥పల్లవి॥

వీనుల పండువగా వేఁడుకొనీ నీవిభుఁడు
తేనెమోవి మాటాడవో తిరుమాళారు
పూనిపట్టి యప్పటిని పొద్దు గడపఁగ నేల
దీన నేమి వచ్చె నీకు తిరుమాళారు ॥తీరె॥

చక్కని నీచన్నులపైఁ జాఁచీ నాతఁడు చేయి
తక్కని నగవు లేలో తిరుమాళారు
మొక్కేవానివలెనే ముందర నిలుచున్నాఁడు, ఆ
దిక్కు చూడఁగదవమ్మ తిరుమాళారు ॥తీరె॥

కులికి శ్రీవేంకటాద్రి గోవిందరాజు నేఁ పొద్దు
తిలకించి కూడె నట్టె తిరుమాళారు
పలుకుఁ బంతము చెల్లెఁ బైపై మీ కిద్దరికి
తెలిసితిమి మీగుట్టు తిరుమాళారు ॥తీరె॥ 405

శంకరాభరణం

కటకటా యెటువంటి కట్టిడి చిత్తమో కాక
యెటువలెఁ గరఁగదు యెంత రాయో కాక ॥పల్లవి॥

మన సిచ్చి మాతోడ మాటలాడ వద్దు గాక
నవిచి సెలవినైనా నవ్వరాదా
వనితరో నీవు నేను వాదు లడిచి నప్పడే
పానిగి యింతేసి సేయ బోయ పగా మనకు ॥కట॥

సమ్మతించి నామోము చక్కఁ జూడ వద్దు గాక
వుమ్మడి నాకతలకు వూఁకొన వద్దా
పమ్మి మన మిద్దరము పంతము లాడుకొంటేనే
కమ్మర నింత చలను కట్టు గుత్తా మనకు ॥కట॥

పెట్టిన దండ దియ్యక పేరుకొనవద్దు గాక
గుట్టునఁ గౌఁగిట నించి కూడవద్దా
అట్టె శ్రీవేంకటేశ అలమేలుమంగ నేను
జట్టిగాఁ గలసితిమి సట లేల మనకు ॥కట॥ 406

శంకరాభరణం

వెలఁదిరచనలకు విసుగకుమీ
చెలువుఁడ చింతలే సిగ్గులు నాయె ॥పల్లవి॥

నలుగడఁ జెలి నిను నవ్విన నవ్వులు
దలఁచినఁ జంద్రోదయ మాయె
సొలసేటి కోపపుఁ జూపుల నంతలో
తళుకున సూర్యోదయ మాయె ॥వెలఁది॥

పడఁతి నీయెదుటఁ బలికినపలుకులు
కడఁగి వసంతాగమ మాయె
పొడవగు నీపై బొమ్మజంకెనల
జడివాన కింద్రచాపము లాయె ॥వెలఁది॥

కాంత నిన్ను రతిఁ గలసినకౌఁగిలి
కంతుని సాముల గరి డాయె
యింతట శ్రీవేంకటేశ మీకరుణ
బంతి మీకు సరిపంతము లాయె ॥వెలఁది॥407

శ్రీరాగం

ఇన్ని సగినములు యింతికి మేలు
విన్న కన్న చెలు లెల్లా వెఱవకు రమ్మా "పల్లవి"

విరహతాపముచేత విసిగిన చెలియకు
వెరవునఁ జల్లగాలి వీపు గాపు
సరుస నిండుమనసు చంచల మైనందుకు
యురవైన కోవిలల*యెలుపే నిలుపు "ఇన్ని"

వలపుల చింతచేత నడి బడ్డఁ మగువకు
చెలఁగి వెన్నెలతేని చిచ్చేసిరి
నిలిచి విభునివద్ద నెయ్యము చల్లేవేళ
తెలిఁజన్నుజక్కవల తీరే మిక్కిలి "ఇన్ని"

గక్కనఁగూడిన శ్రీవేంకటపతి రతివేళ
గుక్కని చిలుకపలుకులే దిక్కు
పక్కన నితనివిూఁది పాటలు వాడుటకు
వొక్కటఁ దుమ్మెదమోఁత వుపశ్రుతులు "ఇన్ని" 408

శ్రీరాగం

సిగ్గులు వడుదువు నే మివి చెప్పిన ని న్నాళ్లట్టే
అగ్గలమై కలిగెఁగా అన్నియు నీయంతనే "పల్లవి"

తురుమునరాలెడి పువ్వుల తొరిగేటి సెలవుల నవ్వుల
అరవిరియై వచ్చే విదె అతనికడనుండి
గరిమల నీయందే యివి కంటిమిగా నేఁడైనా
సురతాంతపుసింగారము చూపేవా మాకు "సిగ్గు"

చెక్కులచెమటలజారుల చింద్రికమోవుల తీరుల
అక్కరదేరుచు వచ్చే వాతనికడనుండి
చక్కని నీయంద మరఁగ సంతస మైతిమిగా యిటు
మిక్కిలి మరు సామ్రాజ్యము మెఱసేవా యిపుడు "సిగ్గు"

*ఎలుపు—ఎలుగు యనుశబ్దము

రతులనే చొక్కిన మరపుల రచనల సరసపు టొరపుల
అతివేడుకతో వచ్చే వాతని కడనుండి
అతఁడదే శ్రీవేంకటేశుఁడు అటు నినుఁ గూడిటు వచ్చెను
గతులను మాపీఁదట పీకరుణాలు చల్లేరా ॥సిగ్గు॥ 409

సామంతం

అంతట నాజన్మఫల మబ్బుట గాదా
చెంతల నిన్నియు నీకే సెలవుగాదా ॥పల్లవి॥

మఱి పొరుగున నున్నతఱి నొక్క మాటైనా
నెఱవుగా నీవు నన్ను నిక్కి చూడవా
గుఱిగా దినమూ నీకొలువుకు రాఁగాను
మఱచి తప్పియైనాను మాటాడవా ॥అంతట॥

చెలితో నావిరహము చెప్పి చెప్పి పుత్తేఁగా
అలరి యేపాటైనా నాలకించవా
నెలకొని యిందరితో నీవార మను కోఁగా
తలఁచి నీవే నన్ను దయ జూడవా ॥అంతట॥

చెక్కుచేయి దీసి నీకు సిగ్గువాసి మొక్కగాను
గక్కన నట్టే నీవు కౌఁగిలించవా
యిక్కువ వంటి శ్రీవేంకటేశ యిట్టె కూడితివి
మిక్కిలి యింతట నన్ను మెఱయించవా ॥అంతట॥ 410

89.వ రేకు శ్రీరాగం

పంతము చెల్లెను బదఁగదరా
యింతలోనఁ దప్పు లెంచక పదరా ॥పల్లవి॥

రాని కోపమున రవ్వ సేసితి నింతే
పానుపుమీఁదికిఁ బదఁ గదరా
సోనలచెమటల సొలసితి నింతే
తేనెమోవి దప్పి దేర్చేఁ బదరా ॥పంతము॥

అనుమానానికు నలిగితి నింతే
పని గల దిక నటు పదఁ గదరా
నను నిటు చూడఁగ నవ్వితి నింతే
తనిపే నీమతి తావుకుఁ బదరా ॥పంతము॥

పాసిన కాఁకల బలికితి నింతే
బాసలు నమ్మితిఁ బద గదరా
ఆసల శ్రీవేంకటాధిప కూడితి
వేసారపురతి వెనకకుఁ బదరా ॥పంతము॥ 411

ముఖారి

ఏల మానుఁ దొల్లి చెలి యేమేమి సేసిన దెల్ల
కాలముతో రమణుఁడు కనిపించుఁ గాకా ॥పల్లవి॥

దొంతరపువ్వుల మరుఁ దొల్లి పూజించఁగఁ బోలు
కాంత చెక్కుచేత నేఁడు గదియించెను
పొంతనే కమ్మర పైఁడిపువ్వులఁ బూజించఁ బోలు
కాంతలతో విరహాగ్నిఁ గరఁగీ లోలోనే ॥ఏల॥

మొదల మాణిక్యముల ముగ్గులు వెట్టఁగఁ బోల
వెదచల్లి నేరు లెల్ల వీఁపుపై నేఁడు
కదిసి వ్రాఁత చీరలు గట్టఁ బోలు మేలు కట్లు
వదలి నేలల వ్రాఁత వ్రాసీఁ బాదానను ॥ఏల॥

తగఁబన్నీరుచెంబులు దానము లియ్యఁగఁ బోలు
మగువపై చెమట లుమ్మగిలీ నేఁడు
పగటు శ్రీవేంకటాద్రిపతి యిట్టే విచ్చేసి
అగడుగా నిటు గూడె నటు నోముఁ బోలునే ॥ఏల॥ 412

సామంతం

ఎదురు గొసరితేను యేది వలపు
యెదలోఁ గపట ముంటే నిఁక నేది వలపు ॥పల్లవి॥

కాంత నీతో నలిగితేఁ గడు ప్రియము చెప్పక
యింతలో మా రలిగితే నేది వలపు
పంతానకుఁ జెలి నీతోఁ బలుకక వుండితే
వంతుకు నీ వూరకున్న వడి నేది వలపు ॥ఎదురు॥

వొంటి మనసు చూడ నువిద రాకుండితేను
యింటికి నీ వేఁగకున్న నేది వలపు
అంటకు మంటాఁ జెలి యదలించుకొంటాఁ బోతే
వెంటనే నీ వేఁగకున్న వెస నేది వలపు ॥ఎదురు॥

సటలకు నిన్నుఁ జూచి జలజాక్షి దిద్దితేన
యిటు వడి మొక్కకున్న నేది వలపు
ఘటన శ్రీవేంకటేశ కౌఁగిట గూడితి వాకెఁ
దటుకున మీదే కాక ధర నేది వలపు ॥ఎదురు॥ 413

ముఖారి

కంటిఁబో మీచేఁత లెల్లాఁ గన్నులారను
అంటకు నీ వింక మమ్ము నది వింత గాదా ॥పల్లవి॥

వుంగరాలవేళ్లఁ దలు పూఁది యొక్కచెలి నీతో
తొంగి చూచి మాటలాడె తొలుతే కాదా
ముంగిట నిన్ను నలమి మూఁపుపై గడ్డము మోపి
అంగవించి కనుచొక్కె నప్పుడే కాదా ॥కంటి॥

ముంచిన నీ కొనగొంగు ముంజేతఁ జుట్టి పట్టి
అంచెల ని న్నానవెట్టె నాకె కాదా
కంచపు మోవి నీ కిచ్చి గంటి సేసే నీ మోవి
యించుక నవ్వించె నిన్ను నిది వింతగాదా ॥కంటి॥

కొప్పు వీడఁ బెనఁగుచు కొమ్మ నిన్నుఁ బిలువఁగ
అప్పుడే లోనికిఁ బోతి వందుకే కాదా
యిప్పుడు శ్రీవేంకటేశ యిదే నన్నుఁ గూడితివి
చెప్పఁ బోతే నీకు నవి సిగ్గువాటు గాదా ॥కంటి॥ 414

శంకరాభరణం

చెల్లఁబో యి దేఁటివని సేసితివయ్యా, నీ
చిల్లర సుద్దులు విని సిగ్గయ్యీ నాకు ॥పల్లవి॥

నవ్వుచుఁ జాళికుఁడు తనాచారి(?) ముడిచి
పువ్వు లెట్టు ముడిచితి పొందిం దొరవు
యివ్వల నీసతులెల్లా నెంతకుఁ జొచ్చె ననుచు
చివ్వన నాడఁగ విని సిగ్గయ్యీ నాకు ॥చెల్ల॥

నలువంక నాకెమేన నలఁచిన పసుపు, నీ
వెలమి నలఁదుకొంటి వింతవాఁడవు
నలుపు నీ మేని కేలే నగుఁబాటు పస పని
చెలు లాడఁగా విని సిగ్గయ్యీ నాకు ॥చెల్ల॥

మట్టు లేని యలమేలుమంగ నేను నీ వాకె
గట్టిన చీరె నాకుఁ గప్పె విదివో
యిట్టె శ్రీవేంకటేశ యిద్దరి వ మ్మొక్కవూకె
చెట్టు వట్టి కూడఁగాను సిగ్గయ్యీ నాకు ॥చెల్ల॥ 415

ఆహిరి

జాతెఁ గొప్ప యింకా నేల జంపుమాటలు, నే
నాఅడైతి నీకుఁగానే ఆరేఁ దేరేఁ బడరోరి ॥పల్లవి॥

ఆడరాదు దొరవని ఆడకున్నఁ బోదు నిన్ను
చూడఁ జూడ నీ మో వేల చుక్క లాయెరా
తోడనే గోరితి వెంట తొడుకు లైనట్లా యని
జాడలెల్లఁ గంటి వింటిఁ జాలుఁ జాలుఁ బదరోరి ॥జాతె॥

మొదల నే నెఱుఁగక మోసపోతి గాక నేఁ
గదిసి యేపొద్దు వద్దఁ గాచుకుండనా
యిదె మింగినకడికి నిఁకఁ జవు లెంచ నేల
చెదరని పంతమెల్లాఁ జెల్లెఁ జెల్లెఁ బదరోరి ॥జాతె॥

సిగ్గు లెల్లాఁ దీరె దీరె శ్రీవేంకటేశుఁడ నేను
వెగ్గళమై నీ నా సంది వింత లేలరా
దగ్గరి కూడిన మీఁద తలపోఁత లిఁక నేల
యగ్గలమై నీనా కోప మారెఁ దీరెఁ బదరో రి ॥జాజె॥ 416

90వ రేకు భౌళి

ఇదివో మననేరుపులు యే మున్నవి
నిదుల మమ్ము నిలుప నీచేతిదే కాదా ॥పల్లవి॥

చెనకి నీవే నన్ను సిగ్గు దేరుచఁగ బట్టె
ననుపుచేసుక నీతో నవ్వితిఁ గాకాఁ
కొనదాఁకా నీవు నాతో గుట్టుచేసుక వుండితే
చనవున వేగుదాఁకా జాగరాలే కాదా ॥ఇదివో॥

కొండవలెఁ జేయి వట్టి కొంకుఁ దీరుచఁగఁ బట్టె
అండనుండి నీతో మాటలాడితిఁ గాక
నిండుకొన్న రాజసాన నీ వెంత దడవున్నఁ
జండిపట్టి జవ్వనము సరి యాఁక గాదా ॥ఇదివో॥

రమ్మని ఇట్టె నన్ను రతులఁ గూడఁగఁ బట్టె
*బిమ్మటిగా నిన్ను నే మెప్పించితిఁ గాక
వుమ్మడి శ్రీవేంకటేశ వూరకే నీ వుండితేను
వుమ్మగిలు నాసల నోరూటలే కాదా ॥ఇదివో॥ 417

సామంతం

ఇంతలో నీ రమణుఁడు యీడకే విచ్చేసెను
వింత లాయెఁ బనులెల్లా వెఱ పేలే యిఁకను ॥పల్లవి॥

మరుని యమ్ములకును మరుని బలఁగమైన
గరిమలఁ దుమ్మెదమూఁకలేపగ
తరుణిరో యిందులోనే తమలో విఱివోటాయె
విరహిజనులకెల్ల వెఱపేలే యిఁకను ॥ఇంతలో॥

---

*రే. పా. బిమ్మటి

కాముని కైదువలకు కామునిపంపులైన
ఆమని కోవెలలెల్ల నవియేపగ
కామినిరో తమలోనే కలఁక లెప్పుడుఁ బోవు
వేమరు నిందుకుఁగాను వెఱపేలే యి కను ॥ఇంతలో॥

మదను జక్కవలకు మదనుని చుట్టమైన
తుదమీరి పున్నమ చందురుఁడే పగ
యెదుట శ్రీవేంకటేశుఁ డిదె నిన్ను నిట్టె కూడె
వెదకి తెలుసుకొంటె వెఱపేలే యిఁకను ॥ఇంతలో॥ 418

శంకరాభరణం

నెలఁత భాగ్యము గాక నీకే మయ్యా
నెలకొక్క వరుసయిన నీకే మయ్యా ॥పల్లవి॥

చెలియఁ గాఁకల ముంచి చిఱునవ్వు నవ్వేవు
నెలకొన్న విటుఁడవు నీకేమయ్యా
చలివి దూతికలతో జాణతనా లాడేవు
నిలువుఁ గప్పు దొరవు నీకేమయ్యా ॥నెలఁత॥

ప్రేమము చెలియకిచ్చి పిలిచినఁ బలుకవు
నేమే కూళల వింతే నీకేమయ్యా
బూమెల మాటల నిట్టె పొద్దు గడపేవు, నీ
నేమపుఁ బంతము చెల్లె నీకేమయ్యా ॥నెలఁత॥

మచ్చికమా యలమేలుమంగఁ గాఁగిలించేవు
నిచ్చలు శ్రీవేంకటేశ నీకే మయ్యా
అచ్చలపుఁ దత్తరాన నలసిపొలసి నిన్ను
నెచ్చెలుల మేమనా నీకేమయ్యా ॥నెలఁత॥ 419

శంకరాభరణం

అప్పుడు నే నెంత గబ్బి ననవద్దు
తప్పదు లగ్గము నీపైఁ దగిలింతుఁ జామ్మీ ॥పల్లవి॥

తారవు నాకుచములు పట్టరాని వేఁ గంటా
  వూరకైనా సారె సారె వుప్పటించేవు
వోరి నీ *సాపెన దాఁకి వొగిఁ బిక్కటిల్లఁ జేసు
  చేరి చేరి నీవిూఁది చేయి దియ్యఁ జామ్మీ ॥అప్పుడు॥

యెలమి నాతురు మిది యెంత ఘన మాయె నంటా
  పలుమారుఁ జూచి చూచి పచ్చారేవు
వెలయు నీ *దృష్టి దాఁకె వీడుఁ జేసు నీ వెంత
  పొలసి దాఁగిన నిన్నుఁ బోనియ్య జామ్మీ ॥అప్పుడు॥

యిప్పు డిట్టె శ్రీవేంకటేశుఁడ నన్నుఁ గూడి
  పిప్పిగా నామోవి గడు బిందువుచ్చేవు
చిప్పిలు నీ పలు సోఁకి చిల్లివోవుఁ జేసు నేఁ
  జెప్పితి నీ చేఁతలకు చేఁత సేతుఁ జామ్మీ ॥అప్పుడు॥ 420

రామక్రియ

ఏమనఁగ నే మవునో యెన్నిక లెట్టో
  నా మనసులోననే నవ్వితిఁ బో నేను ॥పల్లవి॥

ఆకెకుఁగా నొత్తి మాటలాడితే నీ చిత్త మెటో
  కాక యేమీ ననకున్నఁ గాంత యెట్టో
యీకడ నాకడ నే నిద్దరి నే మన లేక
  నాకు నాకే వెఱగై నవ్వితి బో నేను ॥ఏమన॥

నెమ్మది మీ యిద్దరిలో నిజ మాడఁగా నెటో
  పుమ్మడి నూరక నే నుండితే నెట్టో
చిమ్ముల మీ యలుకలు చిమ్మరేఁగిన వొట్లు
  నమ్మ లేక నాలోనే నవ్వితిఁ బో నేను ॥ఏమన॥

తలపోసి మీలోని తమకము లవి యెట్టో
  కొలఁది మీాలీన యింతికోరిక లెట్టో
చెలిఁ గూడితివి నేఁడు శ్రీవేంకటేశ్వర
  నిలువున మిమ్ముఁ జూచి నవ్వితిఁ బో నేను ॥ఏమన॥ 421

---

* రే. పా. శాపము అని అర్థము, దిష్టి

శంకరాభరణం

తనిసితి నిఁకఁ దలఁగరే
కనుఁగొనచూపు కానరాదా ॥పల్లవి॥

చాలుఁజాలు మాటలు చాలించరే
యేలే వొడఁబా ట్లింకానా
నాలుక తుదలే నయములు తన
యాలకూర కుప్పు లింతే లే ॥తనిసి॥

అయె నాయెఁ బను లల్ల నాఁడేనే
రాయుడిఁ దనకే రవ్వయితిని
పోయినదే పొల్లు పోని రేవడ
మాయల నొప్పికి మందే లేదు ॥తనిసి॥

చెల్లెఁ జెల్లెఁ దనసేఁత లెల్లానేఁ
డిల్లిటే శ్రీవేంకటేశ్వరుఁడు
బల్లిదుఁడై కూడెఁబంతమునా తన
చల్లవలపులే చవులు గావా ॥తనిసి॥ 422

సామంతం

ఎఱుఁగక నిను సొలసితిఁ గాక
నెఱవు గాజు మాణిక మయ్యీనా ॥పల్లవి॥

మడిదొసకుల నీమాటలనే పో
పడిపడి నడుమిది బడగాయె
విడువిడు నా తోవ సా లేఁటికి
జడిగొను చిలుకలు జక్కవ లౌనా ॥ఎఱుఁగక॥

చెనకుల నీ యిటు చేఁతలనే పో
కని కని కన్నులు గనమాయె
చనవులు మనవులుఁచాలు జాలు నిఁక
యిను మినుమే పసిఁడిఁక నయ్యీనా ॥ఎఱుఁగక॥

గుటుకల నీరతి కూటమినే పో
కటకట నామై గరుపారె
యిటువలె శ్రీవేంకటేశ కూడితివి
నటనల పులకలు నన లయ్యీనా ॥ఎటు(గక॥ 423

91వ రేకు సామంతం

ఎటుకో మఱపో యెట్టి కళవళమో
నెఱ జెమటలు చూచి నిజమంటా జొక్కెను ॥పల్లవి॥

కలలోన దనమోవి గంటి చేసె నని చెలి
తల(కక పతి దిట్టి తడవి చూచె
నిలువున రమణుడు( నీవి వదలించె నని
చిలుకు కుచ్చెలమీ(ద చేయి చా చె నపుడు ॥ఎటుకో॥

ననుపున గలలోన నాయకు(డు సేసవెట్టె
నని తెలిసి తురుము లంటి చూచెను
కొనబు చన్నులమీ ద కుంకుమ పూసె నంటా
తనపయ్యెద దెరచి తలపోసి చూచెను ॥ఎటుకో॥

రమణు(డు కలలోన రతి సేసె నని కని
అమర( గౌ గిటిలోన నలమి చూచె
తమి శ్రీవేంకటపతి తా నింతలో విచ్చేసి
కమలాక్షి గూడగా(ను కన్నులు దెఱచెను ॥ఎటుకో॥ 424

సామంతం

నిన్ననే పతి నిను గూడెను నీ కదే చాలదటే
అన్నిట నింకా విడువని యాసోదం బేలే ॥పల్లవి॥

చక్కని చన్నుల మీ దట చంద్రోదయమై వుండ గ
చిక్కని నీమతి చింతలచీ(కటి యి(క నేలే
దిక్కుల నీపతి మాటల తేనెలు చెలిచే నంపెను
తక్కక యెండినపెదవుల దప్పులు యి(క నేలే ॥విన్ననే॥

జల్లన జెమటల వానల జడిగొని కురియుచు నుండ గ
వెల్లా యపు విరహంబుల వేసవి యిఁక నేలే
గల్లన నీపతిచూపులకలువలు నీ కందియ్యఁగ
మల్లడి మరుశరములకును మారుకొన వదేలే ॥నిన్న నే॥

కందువఁ దలపోసినపతి కౌఁగిటిలోపల నుండఁగ
యిందును నందును నడుముల యెడమాట లవేలే
అందపు శ్రీవేంకటపతి యాతఁడే నిను మన్నించఁగ
గొందుల సందుల కూరిమి కొసరులు నీ కేలే ॥నిన్న నే॥ 425

పాడి

నగనివాఁడవా నీవు నంటునను వద్దనుండి
మొగినే గిలిగించనిమోస మింతే కాక ॥పల్లవి॥

తలఁచని వాఁడవా నీ తలఁపులో నడ్డమై
నిలుచుండ నిది నా నేరమే కాక
పలుకనివాఁడవా నీ పలికెడివేళ నేను
కొలువునఁ గాచుక వూఁకొన నైతిఁ గాకా ॥నగని॥

చూచిచూడనివాఁడవా సారిది నీ వెందైనా
కాచి నే నాడ నుండనికల్లే కాక
రాచతనాన నింటికి రానివాఁడవా నీవు
ఆచాయ మాయిల్లు గట్ట నైతి నింతె కాకా ॥నగని॥

కౌఁగిలించనివాఁడవా కడు నీ చేతుల సంది
కాఁగిన నా మేను లోనుగాదాయెఁ గాక
ఆఁగి శ్రీవేంకటేశుడ అంతలో నన్నుఁ గూడితి
రాఁగి యుండాఁకా నింత నెఱఁగనైతిఁ గాకా ॥నగని॥ 426

శ్రీరాగం

విరహిణి మొదలనే వీరి వొట్లేఁక నేల
తరుణికి శృంగారాలు తగినవే సేయరే ॥పల్లవి॥

అలినీలవేణికి నది యేలే సంపెంగలు
అలరుదామెరవిరు లగుఁ గాక
పొలపి పికవాణికి పుయ్యకురే జవ్వాది
చిలుకు చిగురు బంతి చేతి కియ్యరే ॥విరహి॥

దంతియానకు సింహాలఁ దగ వ్రాసిన చీరేలే
చెంతలనే లతల మంజిష్టి గాక
దంతుఁ గలువకంటికి దవిపదక మిదేలే
పంతముతోడ చంద్రాభరణము లిడరే ॥విరహి॥

వడి నీపె గిరికుచవజ్రాల సేస లేలే
అడరుఁ బూవులసేసే అమరుఁ గాక
బడి శ్రీవేంకటేశుఁడు పడఁతినిఁ గూడె వింక
కడుఁ గుంకుమపూతేలే గందవొడి చల్లరే ॥విరహి॥ 427

కాంబోది

తానే యింత జాణ గాని తలఁప నే మెడ్డలమా
అనుకయూరకుండితే అరసత్తి దాననా ॥పల్లవి॥

పగ్గువడి యుండఁగానే చీర యేల పట్టీనే
వెగ్గళించ కుండితే నేవెట్టివారమా
కగ్గి మాయింటికిఁ బోఁగా గంద మేల పూసీనే
యెగ్గులఁ దిట్టకుండితే యియ్యకొన్నదాననా ॥తానే॥

మాటలాడఁకుండ గానే మమ్ము నేల తడవీనే
పీట మావారు లేకున్న వెలయాలనా
నీటున నే నుండఁగానే నిరి చేల నవ్వీనే
గీటి గోరఁ జించకున్న కిందుపడ్డదాననా ॥తానే॥

కన్నులు మూసుకుండఁగ కౌఁగిట నేల నించీనే
పిన్నతవాన వే మంటే పెట్టుఁ జెట్టవా
వున్నతి శ్రీవేంకటేశుఁ డొక్కటై యేల మెచ్చీనే
సన్నలు సేయకుండితే చలపట్టెదాననా ॥తానే॥ 428

ఆహిరి

తనవార లెంతైనా తనకుఁ బగటురే
మనసులోని మరుఁడు మగువకే తోడు ॥పల్లవి॥

కలువల చెలికాని కాంతలు దూరకురే
కలువల చెలికాఁడే కాంతకు మోవు
చలిగాలి నూరకైనా సారె జరయకురే
చలిగాలి యీ యింతి చల్లని నిటూర్పు ॥తన॥

తెగి తుమ్మెదల నేల తిట్టకురే సతులు
పగటుఁ దుమ్మెద లింతిపాపటికొప్పు
మిగులఁ జిలుకలను మెఱసి కోపించకురే
పగవు చిలుకకూఁతే పడఁతి పలుకులు ॥తన॥

వెన్నెలలపై నంత వేసరకురే మీరు
వెన్నెలలు యిన్నియును వెలఁదినవ్వు
యిన్నిటాను శ్రీవేంకటేశుఁడు యీ కాంతఁ గూడె
పన్ని యీతఁడే యింతి ప్రాణబంధుగుఁడు ॥తన॥ 429

92వ రేకు సామంతం

అన్ని పింగారాలు నీకు నమరివున్నవి నేఁడు
సన్నల మేరకు మేర సరసమే చాలు ॥పల్లవి॥

మాటలాడకువయ్య మదనముద్రలు రాగీ
చాటువగా నాకు నీ చేనవ్వులే చాలు
గాటపు మై యంటకు గందపు బేఁటులు రాలీ
జూటరిపనేమి గల్లచూపులనే మెలఁగ ॥అన్ని॥

లాగుల మొక్కకువయ్య లత్తుక నుదుట మాసీ
ఆగతిఁ జెలియ నయనములే చాలు
వాగమై బెట్టు నగకు వాడుఁబువ్వు లవే రాలీ
మూగిన మూఁకలలోన మోనమే చాలు ॥అన్ని॥

మేను మేను సోఁకకు మించుఁ జెమటలు దేరీ
వూని సంగడి గూచున్న పొందులే చాలు
మానక యెంత చెప్పినా మచ్చిక నన్నుఁ గూడితి
వానుక శ్రీవేంకటేశ అందుకదేచాలు ॥అన్ని॥ 430

భైరవి

ఇన్నియు మండఁగ దమ కేమి గడమ
వున్నవాఁడు సిరి పురుషోత్తమరాజు ॥పల్లవి॥

వీలుచు నీ రావటించీ వేదమరాజు
కూలికి గుండ్లు మోచీఁ గూర్మరాజు
పోలిమి నేలలు దవ్వీఁ బొలమురాజు
నాలి బడుచాట లాడీ నరసింగరాజు ॥ఇన్నియు॥

చేకొని చేతులు చాఁచీఁ జిక్కురాజు
రాకపోక దపసాయె రామరాజు
రాకట్నములే కట్టీ రాఘవరాజు
రేకలఁ బసులఁ గాచీ కృష్ణరాజు ॥ఇన్నియు॥

మగువల కిచ్చలాడీ మాకరాజు
జగమెల్లాఁ దిరిగిని జక్కురాజు
నగుఁబాటుదీర శ్రీవేంకటనగముపయి
వెగటై లోకము లేలే వెంగళరాజు ॥ఇన్నియు॥ 431

రామక్రియ

బాపు బాపు మెచ్చితిమి బాలసిద్ధుఁడా
రాపుల సింగారపు రససిద్ధుఁడా ॥పల్లవి॥

నీరధిలో విహరించు నిజసిద్ధుఁడా
తారి తారి మెలఁగే పాతాళసిద్ధుఁడా
భారపు భూమి మోచేటి బలుసిద్ధుఁడా
తోరపు కంబము మీఁది దొడ్డసిద్ధుఁడా ॥బాపు॥

మింటిపొడవైనట్టి మేటి సిద్ధుఁడా
గెంటివతల్లి బదికించు సిద్ధుఁడా
పెంటిరాకాసిఁ జంపిన పెనుసిద్ధుఁడా
దంటభూతమునెత్తురు దాగితి సిద్ధుఁడా ॥బాపు॥

మచ్చి వూళ్ళు చెరిచిన మాయసిద్ధుఁడా
రచ్చలోని కొతిగుఱ్ఱపు సిద్ధుఁడా
కొచ్చన శ్రీవేంకటాద్రిగుహ సిద్ధుఁడా
అచ్చపు లోకము లేలే ఆది సిద్ధుఁడా ॥బాపు॥ 432

కాంబోది

చెప్పరాదు చూపరాదు చేరి యీవలపు నేఁడు
కప్పరగంధిమీఁది కరుణ నీ కెట్టిదో ॥పల్లవి॥

చెలియ నీ వదనము చిత్తరుపటాన వ్రాసి
తెలిగన్ను లేడవంటా తెగి వెంగేలాడును
నెలవై చేతప్పి రేక నీ బుజానఁ బారితేను
తల వూఁచి మెచ్చి మెచ్చితనలోనే నవ్వును ॥చెప్ప॥

అంది నీ కంఠమునఁ జంద్రాభరణము వ్రాసి
సందేహించి చూడఁ జాలక పొగులును
పొందుగా నీ వురమునఁ బూఁచి తనరూపు వ్రాసి
నిందల వేరొకతెని నివ్వెఱఁగుఁ బొందును ॥చెప్ప॥

శ్రీవేంకటేశ నీ చెలువుఁ దొడలు వ్రాపి
భావపు సిగ్గున దనపయ్యద పైఁ గప్పను
సావధానమున నీ సర్వాంగములు వ్రాసి
యీవల నిన్నిటు గూడి యిందు సరి చూచెను ॥చెప్ప॥ 433

దేశాక్షి

నే నంటే నేమాయె నేఁడు తన కెగ్గా
దాని కేమే నాటివాఁడు తాఁ దానే కాఁడా ॥పల్లవి॥

తిట్టితే నేమాయెనే తెగి శిశుపాలుచేత
తిట్టులి బడినయట్టి దేవరేకాఁడా
ముట్టితే నేమాయెఁ దనముంగురులు రోలితోడ
ముట్టి కట్టు వడ్డపోల ముద్దులాఁడుగాఁడా ॥నేసం॥

కాలు దాఁకితే నేమాయె కమ్మర భృగువుచేత
కాలఁ దన్నించుకొవిన ఘనుఁడే కాఁడా
పేలవానఁ బొత్తుకు నేఁ బిలిచితే నేమాయె
కోలల గొల్లల పొత్తు కుడవఁడా తాను ॥నేసం॥

మొన నా చనుఁగొండలు మోపితే నేమాయె
ననిచి వేలఁ గొండ నాఁడు మోవఁడా
యెనసి శ్రీవేంకటేశుఁ డింతలోనే నన్నుఁ గూడె
వెనకకుఁ గూడిన నా విభుఁడే కాఁడా ॥నేసం॥ 434

వరాళి

ఆయె నాయెఁ జాలుఁ జాలు నట్టే కాదా
ఆయెడ నీ మాట గన మట్టే కాదా ॥పల్లవి॥

కందువనేఁ జూడఁగాను కాంతమోము చూచి నవ్వి
అందాలు చెప్పఁగ వచ్చే వట్టే కాదా
ముందు వెనకై యాకె మోవినే యా కందుకొని
అందుకు నానలు వెట్టే వట్టే కాదా ॥ఆయె॥

యింతవడి దాఁకా నీ వేడ నుంటివని యంటే
నంతలోనే వుమ్మ రనేవు అట్టే కాదా
వంతువాసులకు తోడివనితనేఁ దిట్టితేను
అంతకుఁ బూనుక వచ్చేవు అట్టే కాదా ॥ఆయె॥

తప్పులు నీయందు మోపి తారుకాణించిన నన్ను
నప్పుడే కౌఁగిట నించే వట్టే కాదా
వొప్పుగు శ్రీవేంకటేశ వుదుటు నీ మోహ మెల్లా
నప్పగించితివి నాకు నట్టే కాదా ॥ఆయె॥ 435

93 వ. రేకు. లలిత

ఉంగరము సీతవొద్ది కొగి నంపినవానికి
వుంగరాలు వేళ్లనిండా వొనరించరే ॥పల్లవి॥

మద్దులు విఱిచిన మనపిన్నక్రిష్ణునికి
మద్దికాయ లమరు నెమ్మదిఁ బెట్టరే
గద్దించి రావిమానై కాంతలఁ బొందేవానికి
ముద్దుగారే రావిరేక ముంగురులఁ గట్టరే ॥ఉంగర॥

ఘంటాకర్ణునిభక్తి గైకొనేటివానికి
ఘంటలు మొలనూళ్లఁ గట్టరమ్మా
గెంటక గోరనే* దైత్యుగిరి చంపినవానికి
జంట పులిగోరు మెడఁజక్క గట్టరే ॥ఉంగర॥

పాదముననే బండి పడఁ దన్నినవానికి
పాదపుగజ్జలందెలు వాని యిడరే
గోదిలి గోవర్ధనపుఁగొండ యెత్తినవానికి
యీదెస శ్రీవేంకటాద్రి యెక్కి యాడఁదగునే ॥ఉంగర॥ 436

నాదరామక్రియ

ముట్టితినో ముట్టనో ముక్కుననే కోపగించి
చిట్టకాల కేమైనాఁ జేయు మనరాదా ॥పల్లవి॥

ఆయము లంటకు మని అంటినో అననో
దాయవలె నను( జూచి తప్పక వోము
వోయమ్మ తా నిదేమే వూరకే సాదించవచ్చి
సేయవలసినవెల్లాఁ జేయు మనరాదా ॥ముట్టితి॥

బింకమాడకుండ నానవెట్టితినో వెట్టనో
అంకగానివలె నన్ను నట్టిదివాని
యింకా మానడోఁ యమ్మ యేడనైనా దమకించి
అంకె వచ్చినట్టు నన్ను నను మనరాదా ॥ముట్టితి॥

*రే.పా దైత్యు

నాటుకొన్నరతివేళ నవ్వితినో నవ్వనో
పోటుబంటువలె గోర బు(?)జ వేసీని
యేటి కింక నోయమ్మ యిదె శ్రీవేంకటపతి
చాటువగ నను( గూడె( జాలు ననరాదా ॥ముట్టి॥ 437

సామంతం

మద్దకాసిన్నెకా మనకు నేమి బాఁతి యింక
తిద్దుతీరు లేని మంచి దేవరటవే వీ(డు ॥పల్లవి॥

గొల్లనందగోపు(గారికొడుకు నే(డు మనము చూడ
బొల్లిమోరగద్ద నెక్కి పోవువా( డదే
గుల్లసేత( బట్టి సుట్టికుదురువంటికత్తి వట్టి
తెల్లనల్లసూపువా(డు దేవరటవే వీ(డు ॥మద్ద॥

పచ్చ(బూస అరత( గట్టి పసపువన్నె చీర గట్టి
పచ్చనలము నెత్తి( బెట్టి వచ్చువా( డదే
పచ్చిపాలు దాగ మరిగి పసుల గాసె నిన్నాళ్ళు
దిచ్చరీ(డు వీడు మంచి దేవరటవే వీ(డూ ॥మద్ద॥

బిరుదు లెక్కి లక్కిమమ్మ( బెండ్లియాడి యేకతాన
*వొరివ శ్రీవేంకటాద్రి నుండువాడ(దే
వరము లెల్ల సారె( గన్నవారి కెల్ల నిచ్చి యిచ్చి
తిరముకొనెను బలిమితోడ దేవరటవె వీ(డు ॥మద్ద॥ 438

కాంబోది

మానినిజోలి మాని నే(డు వాని
బూని నీ విట్టే భోగించుమీ ॥పల్లవి॥

వెన్నెలా చూపు వేమారు( జల్లుచు
కన్నులా నిన్ను గమ్మర నవ్వీని
సన్నలా( దిట్ట సారెకు మొలక
చన్నులా మెత్తి జంకించుమీా ॥మానిని॥

---

వొరివ అనియుండనోపు, వొనర అని యున్నది. ప్రాసభంగము.

నిండినా ప్రేమ నీమీఁద నెట్టిదో
అండనే కాని యవ్వలఁ బాయఁడు
పండిన పంట పాయపువిభుని
మెండునాఁ గూడి మెప్పించుమీ ॥మానిని॥

చిన్నెకా యిట్టె శ్రీవేంకటేశ్వరుఁ
డున్నకాంతల నొల్లఁడు వీఁడివో
నిన్నె కౌఁగిట నించెను నీలి
వన్నెకానిని వదలకుమీ ॥మానిని॥ 439

ముఖారి

వెలిగినట్టిబండివారు వెట్టివారు గాక నీ
వెలిఁగి సతము చేసుకొంటి వేమి సేతువే ॥పల్లవి॥

పొలఁతి నీవు అతనిఁ బిలువఁబోయినట్టిపొద్దు లేడ
నిలువుఁ జెమటతోడి యలపు నీ కిదేడదే
వెలుఁగుచేను మేసినట్టివిధము దోఁచె నీయందు
అలసి సొలసి నిన్ను నింక నాడ నేఁటికే ॥వెలిగి॥

యింతి నేను విరహమునను యెదురుచూచు టేడ నీవు
వింతపులకగముల విఱ్ఱవీఁగు టేఁటిదే
కంతుసంచకారులోనఁ గల్లఁ దోఁచెనీయందు
మంతనమున నీతోడిమాట లేఁటికే ॥వెలిగి॥

వనిత శ్రీవేంకటేశ్వరుఁడు దానె నన్నుఁ గూడె
చనవి మనవి నతనిని నన్న లేఁటికే
తనరి వీఁపు గానరాఁగాఁదా గినట్టి చందమాయ
వెనక నాకుఁ బ్రియము చెప్పి వేఁడ నేటికే ॥వెలిగి॥ 440

సామంతం

నేటనే తెలుసునో నీచందము మాకు
నాటివారు గాన రైరి నవ్వుల నీచందము ॥పల్లవి॥

సరుగ నావులఁ గాచేచంద మేఁటిచందము నీవు
తిరిగి గోవర్ధన మెత్తిన దేఁటిచందము
సరి రోలఁ గట్టువడ్డచంద మేఁటిచందము అట్టె
తొరలి మద్దులు గూలదొబ్బిన దేచందము ॥నేటనే॥

జాతిగొల్లవాఁడవైనచంద మేఁటిచందము ని
న్నీతల బ్రహ్మ నుతియించిన దే టిచందము
జాతకపు పసిబాలచంద మేఁటిచందము అట్టె
బూతకిఁ జంపిన నీపొందు లే టిచందము ॥నేటనే॥

తచ్చన గోపికలన్న తగులు నీ చందము
మెచ్చుల శ్రీవేంకటేశ మెఱసె నీ చందము
రచ్చల ద్వారకలోన రాజవైనచందమూ నేఁడు
యిచ్చల దేవుఁడవయిన యెక్కుడు నీ చందమూ ॥నేటనే॥ 441

94వ. రేకు దేసాళం

పోయినాఁ బోనీడమ్మాఁ పోయినా బోనీ డమ్మా
పాయక కొంగువట్టీ వీఁడు ॥పల్లవి॥

యెదురైతే మొక్కేఁనెవ్వాఁడమ్మా
అదనెఱుఁగఁడు అవునే వీఁడు ॥పోయినా॥

మగనాలి నన్నా మావా డమ్మా
నగీ నేడనైన నాతో వీఁడు ॥పోయినా॥

యింతలో శ్రీవేంకటేశుఁడమ్మా
యెంత సేసి కూడె నేమే వీఁడు ॥పోయినా॥ 442

ఆహిరి

ధారుణీపతికినిఁ దలఁబాలో, బహు
[1]దారారతునకుఁ దలఁబాలో ॥పల్లవి॥

హేమవర్ణునకు నిందిరాపతికి
దామోదరునకుఁ దలఁబాలో
సామజభయరక్షకునకు దులసీ
ధామునకు హరికిఁ దలఁబాలో ॥ధారుణీ॥

రే.పా. 1 ధారారతునకు

కలికిరుకిమిణికిఁ గడుఁ దమకించి
తలదైవమునకుఁ దలఁబాలో
మలసి సత్యభామకుఁ బతిపంకజ
దళనేత్రునకునుఁ దలఁబాలో ॥ధారుణి॥

తిరువేంకటమున దినపెండ్లిగల
తరుణులపతికిని దలఁబాలో
యురవుగ బాయక యిందిర నురమున
ధరియించుహరికిఁ దలఁబాలో ॥ధారుణి॥ 443

పాడి

కొమ్మల జవ్వనములు కోరువట్టేవా
కమ్మర మా కోరికెలు గాదె బోసేవా ॥పల్లవి॥

నామనసు అడుగ నేల నమ్మించ నీ కేల
కోమలపు మాగుణాలు కొలవట్టేవా
యేమీ మాకుచగిరు లెంత లెంత లాయ నేమి
లేమల చక్కఁదనాలు లెక్క వ్రాసేవా ॥కొమ్మల॥

యెక్కువ మా కనుఁగవ లెంత ఘన మాయ నేమి
కక్కసించి యిందులో సుంకము గొనేవా
చక్కని మాగోళ్ళివి సరి గానీ బేసి గానీ
పక్కన వినియు నాతో పందె మాడేవా ॥కొమ్మల॥

మంతనాలు నెరపేవు మరురాజ్యపదవికి
యింతటికీ నన్నుఁ బట్ట మేలించేవా
చెంతలఁ గూడితి విదె శ్రీవేంకటేశ నీవు
సంతనాన గోరి లచ్చన వెట్టేవా ॥కొమ్మల॥ 444

దేసాళం

దేవుఁడట యీతఁడు దేవులట మహాలక్ష్మి
దేవుని దేవిని నగి తెగడరో హరిని ॥పల్లవి॥

రోలఁ గట్టువడె నని రో కలి చేఁ బట్టె నని
రోలా రోఁకటఁ బాడరోఁ హరిని
కాల బండి దన్నె నని కైకొనె మానము లని
కాలనే మానమున కాడఁ గదరో హరికి ॥దేవు॥

సుద్దులే దొంగరికాలు ముద్దులు విఱచినాఁడు
సుద్దులు ముద్దులుఁ జెప్పి చూపరో హరిని
చద్దులు చిక్కానఁ గట్టె చాలఁ జిచ్చువేఁడి మింగె
చద్దికి వేఁడికి మీరు సతులెల్ల నగరో ॥దేవు॥

చేతనే చీరలు దీసె వాతఁ బిల్లఁగోలు వూదె
చేత వాతఁ బ్రియములు చెప్పరో హరికి
యేతుల శ్రీవేంకటాద్రికృష్ణుఁడు మనలఁ గూడె
యీతల నాతలఁ బంత మియ్యరో హరికి ॥దేవు॥ 445

ముఖారి

ఎంత వొద్దు లేదు నీకు నేమి సేయరాదు నన్ను
మంతనమైనదాఁకా మన్నించరాదా ॥పల్లవి॥

నగి నగి యలపయ్యా నవ్వుల నీ మాటలకు
మగటిమిఁ గొంతవడి మానరా యింక
చిగురించఁ జెనకఁగ సిగ్గయ్యాఁ గడుంగడు
వెగటు మానినదాఁకా విడువరాదా ॥ఎంత॥

చూచి చూచి సొడగిలి సొంపుల నీ చేఁతలెల్ల
తాచి తెరమాఁటుకైనా దలఁగరాదా
వావిమాటలాడఁగ వాడె నిదె నా మోవి
చేచేత దగ్గరుదాఁకా సెలవియ్యరాదా ॥ఎంత॥

కూడి కూడి నిద్ర వచ్చీఁ గూరిమి నీ రతులను
వూడనికౌఁగిట గొంత వుండఁగరాదా
జాడతో శ్రీవేంకటేశ సరుసఁ బెండ్లాడితివి
యీడుజోడాడినదా కా నియ్యకొనరాదా ॥ఎంత॥ 446

---

గమనిక: 214 వ పుటలో '71 నుండి 80 వఱకు రేకులు లేవు' అనునది పొరబాటున అచ్చుయినది రేకుల సంఖ్య 81 నుండి 94 వఱకు వరుస క్రమముగ 71 నుండి 84 వఱకు సరిదిద్దుకోవలెను.

రామక్రియ

ఏల మాను నిద్దరికి నిటువంటి పొందులు
వేళాయఁ జెలికడకు విచ్చేయువయ్యా ॥పల్లవి॥

చెలికన్నుల నంటెను సింగారపు నీరూపు
నిలిచెఁ బాదములందు నీపై తమి
వలపు శిరసు కెక్కె వనితకు నీకుఁగానే
కలిగె నెన్నడుమను కందువ నీగుణము ॥ఏల॥

యింతిమదిలోఁ బెరిగీ నిదె నీపై కోరికెలు
పంతము చన్నుఁగొండలపై నాటెను
వంతుకు నీవుంగరము వనితవేల నున్నది
వింతాయ నీ విలువిద్య వెలఁదిబొమ్మలను ॥ఏల॥

మగువ నీబుద్ధు లెల్లా మనసాయ రతివేళ
తగె నీప్రేమ కలికితనమునను
నగుతా శ్రీవేంకటేశ నాతి గలసితి విట్టె
పగటు లిద్దరికిని పాయమున నిలిచె ॥ఏల॥ 447

సామంతం

వావి లేనిదాననా వాసిదాన నింతే కాక
నీవు నేను నెఱిఁగిన నిజ మింతే కాకా ॥పల్లవి॥

మాటిమాటికి నవ్వేవు మఱఁదలనా నేను
వాటపుఁ జుట్టరికపు వనిత నింతే
నాటించేవు కనుచూపు నాలితోడిదాననా
యీటు నీపొరుగువార మింతే కాకా ॥వావి॥

సారె సారెఁ బిలిచేవు సరి నీమేనదానవా
పోరకె ముంగిట నుండే వువిదఁగాక
గోరికొన దాఁకించేవు కోరి నీ యాఁకదానవా
గారవానఁ బేరటపుకాంత నింతే కాకా ॥వావి॥

పచ్చిగాఁ గౌఁగిలించేవు పట్టపుదేవులనా
తచ్చనకు మెలఁగేటితరుణిఁ గాక
యిచ్చకుఁడ శ్రీవేంకటేశ నన్ను నేలితివి
రచ్చకెక్కేదాననా నీ రతిదానఁ గాకా ॥వావి॥ 448

85వ రేకు రామక్రియ

పతిని సొలయ నోప బడల నోప
కతకుఁ గాఁపెడఁ జెప్పి కలుచపెట్టకురే ॥పల్లవి॥

చెలువుఁడు దా నాడఁ జేసినచేఁతకు దోడు
పలుకనేఁ గమ్మరానుఁ బయికొనరా
కొలచీ నంటే కొలవఁ గొనకెక్క లెక్క లెల్లా
వలపు నాపాలఁ బడె వాటము సేయకురే ॥పతిని॥

నన్నుఁ జూచి రమణుఁడు నవ్వీ నంతే చాలు
మన్నించి నేనూ నవ్వ మారుకు మారా
వెన్న నున్నఁగా నూరఁగ వెట్టి దెలిసె నింతట
వెన్నెల గాదెఁబోసెనా నేసట సేయకురే ॥పతిని॥

శ్రీవేంకటేశ్వరుఁడు చేరి కూడె నదె నేఁడు
వేవేలు నంటి నేను వింతదాననా
పూవఁ బూవఁ గోరికలు పూఁప లాయఁ బిందె లాయ
వావిదేర మందు గద్దా నాకున నాడకురే ॥పతిని॥ 449

పాడి

కానీలేవే అందుకేమి కనుకొనే నన్నియును
సానఁబట్టేచూపు లేలే సలిపీ నిద్దరికి ॥పల్లవి॥

ఆడినవి గొన్నియు నాడనివి గొన్నియు
కూడనిచోటికి నన్నీఁ గొరకొరలే
యీాడుగాని జగడాన కింత యేమి అంత యేమి
తోడ నాకు నీకు గుఱి దొరయ్యెనవిభుఁడే ॥కానీ॥

చేసినది గొంత చేయనిది గొంతచేఁత
  యీసుగలచోటికి నింతా యెరవెరవే
  వాసిగల వనితకు వద్దనున్న లేకున్న
  ఆస వొక్కటే గుఱి యంకెల నిద్దరికి ॥కానీ॥

కాఁగిటికరఁగులును కందువచెరఁగులును
  మాఁగ వలచినవారిమచ్చిక లవి
  దాఁగక యిద్దరిఁ గూడె తగు శ్రీవేంకటపతి
  చేగదేరె పంతము చెంగట నిద్దరికి ॥కానీ॥ 450

నాదరామక్రియ

ఏల నన్ను వేఁడుకొనే వేమందు నే నిందుకు
  గాలినిట్టూర్పుల మోత కానరాదా నీకు ॥పల్లవి॥

మనసు దిప్పక నీతో మాటలాడేఁ గాని నా
  తనువుపై కాఁకలైతే తలఁచరాదు
  చనవు సేసుక నీతో సరసమాడేఁ గాని
  కనుఁగొన లోనికెంపు కానరాదా నీకు ॥ఏల॥

నటన సేసుక నీతో నవ్వు నవ్వేఁగాని నేను
  సటల నీ మాటలివి చవిగావు
  తటుకునఁ బిలువఁగ దగ్గరి వచ్చితిఁ గాని
  కటకటా నాగుణము గానరాదా నీకు ॥ఏల॥

కడు బలిమిసేయఁగాఁ గాఁగిలించేఁ గాని నిన్ను
  వడిసేచెమటలు వశము గావు
  యెడలేక శ్రీవేంకటేశ నన్నుఁ గూడితివి
  కడలేని నా రతులు గానరాదా నీకు ॥ఏల॥ 451

పాడి

తొయ్యలిఁ జూచినంతనే దోసము గాదు
  వొయ్యన యిన్నియుఁ దన్ను వొప్పనఁ గొను మనవే ॥పల్లవి॥

చెలియ చిత్తములోన జింతాలతలు వెంచె
కలువలు కన్నీళ్ళఁ గడుఁ బెంచెను
వెలలేని కాఁకలను వేఁగి నూఁకులు వేంచె
చల మేల పతి నింతి జక్క జూడుమనవే ॥తొయ్యలి॥

కందువ చెక్కిటిచేత కడు దామెరలు వెంచె
గందపుమాకులు నూర్పుగాలిచేఁ బెంచె
చిందేటిసిగ్గుల మంచి సేమంతిపొదలు వెంచె
విందువలెఁ బతి నిందు విచ్చేయు మనవే ॥తొయ్యలి॥

అంగన తన్నుఁ బాడి అశోకవనము వెంచె
ముంగిటిముద్దుల మంచి మోపులు వెంచె
యింగితాన శ్రీవేంకటేశుఁ డిటు విచ్చేసి
అంగనఁ గూడెను యిదె అలవాటు సేయరే ॥తొయ్యలి॥ 452

శంకరాభరణం

ఇందుకే వెరగయ్యీ నిట్టే నీమాయలు చూచి
విందుల నీ సుద్దులెల్లా వేడుకాయను ॥పల్లవి॥

కన్నుల నిన్నుఁ జూడక కా కరేగినట్టమేను
సన్న నీవు సేసితేనే చల్లనాయరా
వెన్నెలవేఁడికి గాక విసిగేటినామనసు
చిన్నినవ్వుల కట్టే చెలరేఁగెరా ॥ఇందుకే॥

ఊరకేచల్లగాలికి ఉస్సురనే నిట్టూర్పు
ఆరసి నీతావిచే పయ్యరవారెను
జోరున మేఘము చూచి జొబ్బిలేటిచెమటలు
తారి నీకరుణ నిట దప్పిదేరెను ॥ఇందుకే॥

గుట్టున కోవెలకూఁతకును జల్లురనే గుండె
ముట్టి నిన్నుఁ గాఁగిలించి మోహించేరా
యిట్టె శ్రీవేంకటేశ యింత సేసి కూడితివి
అట్టు పడ్డ నావయసు సాలుడి కెక్కెను ॥ఇందుకే॥ 453

నాదరామ(క్రియ

ఆపాటి కాపాటి అంతేపో విభుఁడ
చేపట్టి కొసరఁగఁ జెల్లునా మాకు ॥పల్లవి॥

వలచినకాలఁ దింతే వనితలచనవు
చలము సాదించఁబోతే చవిపుట్టీనా
పిలిచినకాలఁదీనే బెరసి నేఁ బలికితి
చెలఁగి యింత కెక్కుడు చెల్లునా మాకు ॥ఆపాటి॥

నవిచినకాలఁ దింతే నగవూఁ దగవూ
పెనఁగి పైపడఁబోతే (బియ మయ్యీనా
మనసిచ్చినకాలఁదే మాటలు నే నాడితి
చెనకఁగ దొరతోడఁ జెల్లునా మాకు ॥ఆపాటి॥

దగ్గరి కూడినయంతే తమకపుకాఁగిలి
వెగ్గళము సేయఁబోతే వేసట గాదా
నిగ్గుల (శీవేంకటేశ నీవే నన్నుఁ గూడఁగాను
సిగ్గుదీరెఁ గాక యింత చెల్లునా మాకు ॥ఆపాటి॥ 454

86. వరేకు శంకరాభరణం

ఏలకో తలఁ పెక్కడ నుందో
నాలినే పోయ నడుమ మాటా యేలకో ॥పల్లవి॥

మొక్కులే మొక్కి మొన్నటనుంటి
యిక్కడికి రాఁడు యిది యేమే తాను యాలకో
యెక్కె నా చల మిందయినఁ గొంత
పక్కన నే నవ్వఁ బాడిగాదూ యాలకో ॥ఏలకో॥

చెప్పరే మాట చెలులు మీరు
చిప్పిలిఁ దమ్మిచిత్తములోనా యాలకో
తప్పినో నాతోఁ దా నన్న బాసా
తిప్పరాదు కడుఁదీపాయ వలపూ ॥ఏలకో॥

దగ్గరి వచ్చెఁ దా నింతలోనా
సిగ్గులు వీడె సెలవినవ్వి యాలకో
వెగ్గళించి శ్రీవేంకటవిభుఁడు
నిగ్గుదేరఁ గూడ నిట్టూర్పు నించీ యాలకో ॥ఏలకో॥ 455

వరాళి

నిన్నుఁ బాసియు నీపతి నీవొద్ద నున్నాఁడ నంటా
పన్ని నీరూపు దలఁచి భావరతి సేయును ॥పల్లవి॥

పట్టెమంచముకోటెగుబ్బలు చన్నులంటా
పట్టి పట్టి చూచి మోమువ్వళించుకొను
అట్టె చిన్నిమలగు అదియే నీ మేనంటా
బెట్టి కాఁగిలించుకొని బిగియించు సారెకు ॥నిన్ను॥

మడిచి యిచ్చినయాకు మగువ నీమోవి యంటా
పడఁతిచే నందుక చప్పరించును
ముడిచినమేలుకట్టుమొల్లలదండలు నీ
కడకంటిచూపులంటా ఘాతంబై పైఁజూచును ॥నిన్ను॥

కప్పినదుప్పటికొంగు కాంత నీ పయ్యెద యంటా
తప్పి తారి బలిమిని తన్నుఁ దానే తీసును
చెప్పరానిమోహముతో శ్రీవేంకటేశుఁడు గూడె
యిప్పు డిట్టె నీవు రాగా యిదె నిజమాయను ॥నిన్ను॥ 456

ఆహిరి

తగులువిరి మోహాలదాయగాఁడా
చిగురుఁజెక్కుటిమీఁది చే యాల నీకును ॥పల్లవి॥

చూచితినో చూడనో సొలసి ని న్నొకమాటు
యేచి నన్నుఁ గొంగువట్టే విదేరా నీవు
ఆచాయ నీపేరిటి దంటినో అననో
వాచవిమాటలకే వలచేవు నాకును ॥తగులు॥

సెలవివెన్నెలనవ్వు చిందితినో చిందనో
పలుమారు సరసాలే పచరించేవు
నిలిచితినో నిలువనో నీయెదుట నిటువచ్చి
కలవి లేనివి గొన్ని కాఁకలు చల్లేవు ॥తగులు॥

మూవంకల దొరవంటా మొక్కితినో మొక్కనో నీ
దేవులవు గమ్మంటా దీవించేవు
ఆనేళ శ్రీవేంకటేశ అలమేలుమంగ నంటే
వావిగూడె నని నన్ను వన్నెగాఁ గూడితివి ॥తగులు॥ 457

పాడి

సేసిరా నేను నీవు చెప్పిన ట్టెల్లా
ఆసల నా విరహాగ్ని ఆరనీరా యించుకా ॥పల్లవి॥

యిట్టే నీమాటలకు యెదురాడేదానా
పట్టి నన్ను దియ్యకురా బలిమిఁ నీవు
గుట్టున నే వచ్చినది కూడేకొరకే కాదా
తెట్టెవై కలఁగె మతి తేరనీరా యించుకా ॥సేసిరా॥

కాదురా నీ వంటఁగానేఁ గాదనేటిదానా
సోదించకు నా పయ్యద జాటరి నీవు
ఆదిగొని నే వలచు టందుకొరకే కాదా
పాదుకొన్న నా కోపము పాయనీరా యించుకా ॥సేసిరా॥

వొక్కటై నన్నుఁ గూడఁగ నెల్ల సనేదానా
కిక్కిరిసె గుబ్బలు బిగించకు నీవు
గక్కున శ్రీవేంకటేశ కౌఁగిటఁ గలసితివి
అక్కున నా చెమటలు ఆరనీరా యించుకా ॥సేసిరా॥ 458

భైరవి

చాలుఁ జాలు నున్నదెల్లాఁ జాలదా యిది
జాలెల్లా నిందునే పాసెఁ జాలదా యిది ॥పల్లవి॥

పరగ నే నవ్వితేఁ గోపగించుకొనకా యిట్టె
సరిగా నీవు నవ్విలి చాలదా యిది
ధరనేఁ గొంగువట్టితేఁ దప్పించుకొనకా
సరవి నూరకుండితి చాలదా యిది ॥చాలు॥

కన్నులనేఁ బిలిచితే కమ్మర జంకించకా
సన్నలకే వచ్చితివి చాలదా యిది
నిన్నుఁ దప్పక చూచితే నిలిచి వాదుకు రాక
జన్నెవలపు చల్లితి చాలదా యిది ॥చాలు॥

తమితో నిన్నుఁ గూడఁగ దప్పలఁ బొరలకా
సమరతిఁ జొక్కితివి చాలదా యిది
అమరె శ్రీవేంకటేశ యనుమాన మెంచకా
జమళిఁ గూచుంటి విట్టె చాలదా యిది ॥చాలు॥ 459

శ్రీరాగం

కానరాదా నీకు నాకుఁ గలమోహము
దాని కేమి నాతోనే దాఁచకురా మోహము ॥పల్లవి॥

చూచినచూపు మగుడఁ జూచినదే మోహము
యేచి వచ్చినందువచ్చు టిది మోహమూ
లాచి లాచి ముంగిట మెలఁగినదే మోహమూ
కాచుకుండి వేళవేళఁ గదియుటే మోహము ॥కాన॥

పలికి కమ్మర నట్టె పలుకుటే మోహము
తలఁచి మదియు నదే తలఁపవుట మోహము
పలుమారు పెలవురఁ బారనవ్వుటే మోహము
నిలువునఁ బులకించి నీలుగుటే మోహము ॥కాన॥

నిట్టూర్పుతో వెరగు నిండుకొంట మోహము
తెట్టలైన సిగ్గులెల్లాఁ దీరుటే మోహము
యిట్టె శ్రీవేంకటేశ యిద్దరముఁ గూడితిమి
మట్టులేక చూపఁ జెప్ప మనదేపో మోహము ॥కాన॥ 460

87వ. రేకు  వరాళి

ఎక్కడ నున్నదో యెప్పుడు వచ్చినో చెలి
దక్కి నాలోఁ జేరి తలపోఁ తాయా ॥పల్లవి॥

పడఁతి విలిచె నని పలుకఁబోతే నవి
గొడవల కోవిలకూఁతాయా
నడపులు సతివని నంటునఁ గదిసిన
నిడివిని యది యొకనెమలాయ ॥ఎక్కడ॥

తరుణిచూపు లని తప్పక చూచిన
నిరతపు మెఱుఁగులనిధి యాయ
సరిఁ జెలిమేనను సరసిలోఁ దొడిరిన
పొరి నది తామెరపువ్వాయా ॥ఎక్కడ॥

కలఁగి వెరగుతో కాఁకలఁ బొందిన
అలమేల్మంగే అరత నిదే
యెలమిని శ్రీవేంకటేశుఁడ నే నిదె
వొలసి కూడితి నిదెవో దరిలోనా ॥ఎక్కడ॥ 461

ముఖారి

సగము గర్వము నీకు సగము ప్రియము నాకు
యెగసక్కెములు సేసే వేలే యిది ॥పల్లవి॥

చెక్కునఁబెట్టినచేయి చేచేత నుండఁగాను
వొక్కచేతనే మొక్కేవు వొద్దే యిది
ముక్కునమోపినవేలు ముందరనే వుండఁగాను
గక్కున నవ్వు నవ్వేవు కాదే యిది ॥సగము॥

కన్నులఁ దొట్టిననిద్ర కన్నులనే వుండఁగాను
సన్నసేసి పిలిచేవు చాలునే యిది
చన్నులజారుఁబయ్యద జారినట్టే వుండఁగాను
చిన్ని తిట్లు దిట్టేవు చెల్లునే యిది ॥సగము॥

పానుపుమీఁదటిమేను పానుపుపై నుండఁగాను
అని నన్నుఁ గౌఁగిలించే వౌనే యిది
పైనే శ్రీవేంకటాద్రిపతినేఁ గూడితి నిన్ను
కాని కాని మనసుకంటెనే యిది ॥పగము॥ 462

ముఖారి

తనియ దెంతైనానుఁ దమకమే పెంచును
వనితకు నేయువంటివలపో యితనిపై ॥పల్లవి॥

కౌఁగిలించువిభునికిఁగప్పురవిడెమిచ్చు
మూఁగినమోవియానుమాటలాడును
*కాఁగి రేఁగి గోర నూఁదు రతికిఁ బిలుచు విట్టి
వీఁగుచుఁ బైనొరగు వెలఁది యాతనిపై ॥తనియ॥

కన్నులఁ దప్పక చూచుఁ గందువ తిట్లు దిట్టు
కిన్నెరగుబ్బల నూఁదు గిలిగించును
చిన్నిచేయి మీఁద వేసు చెక్కు గదియించు
పన్ని నిమ్మపంట వేసుఁ బకపక నగును ॥తనియ॥

కదియుచు కొప్పు దువ్వు కమ్మటి సరసమాడు
తుదచేఁ తడుగు నదే దొమ్మిసేసును
యెదుట *శ్రీవేంకటేశు నిటువలెఁ గూడె నింతి
మదిలో కోరికె యెంతో మగువే యెఱుఁగును ॥తనియ॥ 463

ముఖారి

రంటికి నొక్కటి యాయ రాఁపుల యీభావాలు
పెంటలై యిదె నన్ను పెర రేఁచీ నేలే ॥పల్లవి॥

అతనికౌఁగిటిలోన నందేటి పెంజెమటలు
పతిఁబాసివుండఁగాను పైకొనీ నేలే
రతివేళ నలయించి రాఁగేటి నిట్టూర్పులు
అతివిరహపువేళ నవి నిండీ నేలే ॥రంటికి॥

---

రే.పా *రాఁగి

జంటయై విభునిఁ బొంది జారేటి నా తురు మిది
 వొంటినే చెదరె నెరు లూరకే యేలే
 అంటి ముట్టి పరవశమందేటి నివ్వెఱగులు
 యింటిలోఁ జింతించే నన్ను నింత ముంచ నేలే ॥రంటికి॥

నగుతా సరసవేళ నవ్వేటి మోవినవ్వుల
 తగఁ జింతించేవేళ తా రా నేలే
 అగపడి శ్రీవేంకటాధిపుఁ డప్పుడే కూడె
 చిగురు దేనెమోవికి చేఁగదేర నేలే ॥రంటికి॥ 464

ఆహిరి

అక్కడివారినే నీవు అటు చెండుకోరాదా
 మక్కువతో నీ వేల మాకు మొక్కేవయ్యా ॥పల్లవి॥

రానిచేఁత లివి చూచి కన్నులెఱ్ఱఁ గారాదా
 తేనెమోవి యెంగిలయితేఁ దిట్టుకోరాదా
 ఆనిన మచ్చా లుండఁగ నటుమోము గారాదా
 మానవుగా నీ వేల మాకు మొక్కేవయ్యా ॥అక్కడి॥

మొగి వింతవాసనకు ముక్కు మూసుకోరాదా
 వొగరుమాటలు వింటె నొడ్డుకో రాదా
 అగడయి బాస దప్పితే నటు లేచి పోరాదా
 మగిడి మగిడి యేల మారు మొక్కేవయ్యా ॥అక్కడి॥

తారుకాణ లయితేను తల వంచుకోరాదా
 మేర దప్పినపనికి మెచ్చరాదా
 యేరా శ్రీవేంకటేశ యిట్టె నన్నుఁ గూడితివి
 నారుకొని యిఁక నేల నాకు మొక్కేవయ్యా ॥అక్కడి॥ 465

కాంబోది

ఏమన్నా వాదుకు వచ్చే వెంత గర్వము
 ఆముకొని మలసేవు అది యేరా నీవు ॥పల్లవి॥

పొరచి నీవెందుకైనాఁ బోతేఁ బోదువు గాక
యేరా కాలు దొక్కేవు యెంత గర్వము
పేరుకొని తిట్టితే నాపెదవులు గదలితే
అరసి తప్పక చూచే వది యేరా నీవు ॥ఏమన్నా॥

చిట్టకపుచేఁత లెల్లాఁ జేసితేఁ జేతువు గాక
యుట్టే నాపై విరిగేవు యెంత గర్వము
పట్టి నిన్నుఁ దోసితి నాపైఁ బడఁగఁ జే యెత్తితి
అట్టే వొత్తుక వచ్చే వది యేరా నీవూ ॥ఏమన్నా॥

బలిమిఁ గౌఁగిట నన్నుఁ బట్టితేఁ బట్టుదువుగాక
యెలమి సెలవి నవ్వేఁ వెంత గర్వము
నిలిచి శ్రీవేంకటేశ నిన్ను నిటు గూడితి నేను
ఆలిసితేఁ బంతమాడే వది యేరా నీవూ ॥ఏమన్నా॥ 466

88 వ రేకు. భైరవి

ఇంత చాలదా నీకు యిసుకమీఁదు లేలరా
చింతతోడ నుండఁగాను చిముడఁజేయ నేలరా ॥పల్లవి॥

కొసరి కొసరి నిన్నుఁ జూచి కోపగించఁ జాలకా
విసువుతోడ గొణఁగి పెదవి విఱుచుకొనఁగఁ జాలదా
పసలురేఁచి నీదుమేను పచ్చిసేయఁ జాలకా
ముసుగు వెట్టుకున్నదాన ముందు వెనక రాకురా ॥ఇంత॥

నాలిసేసి గేలిసేసి నవ్వ నిన్నుఁ జాలకా
వేళ వేళ నిన్నుఁ గినిసి వేసరించఁ జాలకా
నేల వ్రాత వ్రాసి నిన్ను నిందలాడఁ జాలకా
మూల నుండఁగాను నన్ను ముంగిట వేయ నేలరా ॥ఇంత॥

కదిసి మొక్కి నీదు మోవి గంటిసేయఁ జాలకా
వెదకి నిన్నుఁ జెలులయెదుట వెంగెమాడఁ జాలకా
అదన శ్రీవేంకటేశ ఆయ మంటి నిన్నుఁ గూడి
యెదుట నున్నదాన నన్ను యెమ్మె చూప నేలరా ॥ఇంత॥ 467

సాళంగం

చెప్పనీవే తనసుద్ది చెలులతో నెల్లాను
  చప్పనౌతాఁ దియ్యనౌతా చవిగొనే నిదివో ॥పల్లవి॥

రానీవే అందుకేమి రమణుఁ డిందాఁకా
  నేనేకా దీకొని నిలిచేదానా
  కానీవే పువ్వువలెఁ గప్పురము నుండదా
  తేనెవుతా నూనెవుతాఁ దేటపడీ నపుడే ॥చెప్ప॥

నవ్వ నీవే తా నన్ను నయమైనరీతి నెల్లా
  అవ్వల నేనేకా గుఱియయ్యేదానా
  తవ్వనీవే యంతైనా తగ నిసుకపాఁతర
  పువ్వులయి పిందెలయ్యీ పొద్దుగూఁకేకొందికి ॥చెప్ప॥

చల్లనీవే కూరిములు సారె సారె నామీఁద
  మొల్లమి నేనేకా మోహపుదానా
  కొల్ల శ్రీవేంకటపతి కూడె నాకౌఁగిటిలోన
  అల్లనవుతా బెల్లమవుతా అడిగేఁబో యిఁకనూ ॥చెప్ప॥ 468

బౌళి

ఎంచి చూడవైతిగాక యింతి నీ కిన్నియుఁ గాదా
  మంచిదాయ యిఁకనైనా మఱవకువయ్యా ॥పల్లవి॥

పొంగేటి జలధి దచ్చి పుట్టించితి వమృతము
  అంగనమోవినే కాదా అమృతము
  చెంగి పోయి వైకుంఠాన శేషునిపైఁ బండితివి
  చెంగఁట నీచెలి* యూరు శేషుఁడే కాఁడా ॥ఎంచి॥

ఆకాసాన నొకడుగు అడిగితివి బలిని
  ఆకసము చెలినడుమందునే కాదా
  మేకొని వేదాలకుఁగా మీనవై పొడమితివి
  కైకొని సతికన్నులే గండుమీలు గావా ॥ఎంచి॥

* ఆరు—రోమరాజి—నూ'గారు

కోరి శ్రీవేంకటమనేకొండ యెక్కితివి నీవు
కూరిమి చెలికుచాలు కొండలే కావా
చేరి సర్వజీవులచిత్తములో నిలిచితి
తేరి యాకె నీ వురానఁ దిరవాయఁ గాదా ॥ఎంచి॥ 469

సాళంగనాట

మాయామానుషమహిమ యిది
యేయెడ నీతఁడె యీశ్వరుఁడు ॥పల్లవి॥

మొదల యశోదకు ముద్దులబాలుఁడు
అదె మునులకుఁ బరమాత్ముఁడు
మది గోపికలకు మన్మథమన్మథుఁ
డెదుటనె తిరిగీ నీశ్వరుఁడు ॥మాయా॥

గోపబాలులకు గొల్లఁడు నాఁడే
చేపట్టెను లక్ష్మికి మగఁడు
కోపపుటసురలకు మృత్యు వీతఁడు
యేపున మెఱసీ నీశ్వరు డు ॥మాయా॥

పాండవులకుఁ దా బావయు మఱఁదియు
వొండొకవసుదేవునికొడుకు
అండనె శ్రీవేంకటాద్రికిఁ గృష్ణుఁడు
రుండుల ముంగిళ్ళ నీశ్వరుఁడు ॥మాయా॥ 470

దేసాళం

మంచివానివలెనే మాటలాడీనే
యించుకంతా నెఱుఁగడు యేడవాఁడే తాను ॥పల్లవి॥

తీపులచెదవి వంచి తిట్టినా మానఁ డే నేఁ
గోపగించుకొనఁగానే కొల్సున నవ్వీనే
రాపుగా నానలువెట్టి రాకుమన్నా మానఁడే
వోపనని రాఁగా నావొద్దికి వచ్చీనే ॥మంచి॥

గొణఁగి గొణఁగి లోలో గుంపించినా మానఁడే
అణఁగి నిద్దిరించఁగా నాయ మంటీనే
*వొణకెవేసుక నే నూరకున్నా మానఁడే
సణఁగులాడఁగ వేరే సాకిరివెట్టీనే ॥మంచి॥

వెలుతు మనుచు మొక్కి వేసరినా మానఁడే
కలుకులాడేవేళ కాఁగిలించీనే
పులక శ్రీవేంకటాద్రినుండి వచ్చి నన్నుఁ గూడె
మొలఁగి వావిలిపాటి ముద్దురామచంద్రుఁడే ॥మంచి॥ 471

శంకరాభరణం

నీవు చల్లఁగా బదుకు నీ కేల యీా గొడవ
నీవలపులకు నెల్లా నేనే గురి ॥పల్లవి॥

చెక్కు నొక్కకురా నా చెమట నీచేత నంటె
గక్కన నీకుఁగానైన కరఁగు లివి
యెక్కువ నాతాపము నీవేల కట్టుకొనేవు నే
బుక్కట నాలో నెట్టయినాఁ బొరలేఁ గానీ ॥నీవు॥

కాఁగిలించకురా నాకాఁకల నీమేను వాఁడీ
తీఁగెల నీవల్లనైన తేజము లివి
నీఁగని నా మరు లిదె నీవు చుట్టుకొన నేల
ఆఁగి నేనే పొట్టువారు లయ్యేఁ గాని ॥నీవు॥

నామోవి యడుగకురా నానలేదు కడు నెండే
వేమరు నీవల్లనైన వెట్టలవి
ఆముకొని శ్రీవేంకటాధిప కూడితి వింక
సోమరినై నాలోనే చొక్కేఁ గాని ॥నీవు॥ 472

89వ రేకు ముఖారి

ఎంత తమకపడేవు యింతలో నేవిూ
వింతచవి పుట్టించితే వెలుపా యేవిూ ॥పల్లవి॥

---

* ఓణి శబ్దమునకు సంబంధించిన పదమై యుండును

కాఁగిలించి రతి నిన్నుఁగరఁగించి నీమోము
తోఁగి చూచి నవ్వేవు దోసమా యేమి
మాఁగిన నీమోవి యిచ్చి మాటలు ని న్నాడించితే
కాఁగి బూతులఁ దిట్టేవు కాదా యేమీ ॥ఎంత॥

మదనయుద్ధపువేళ మనసు చూడవలసి
కదిలితే జంకించేవు కడమా యేమి
అదన నీ బుసకొట్టు ఆలకించి విన బోతే
యిదివో పరాకయ్యేవు యెఱుఁగవా యేమి ॥ఎంత॥

వుండుండి శ్రీవేంకటేశ వుపరిసురతవేళ
నండనే కన్నులు మూసినందుకా యేమి
నిండుదేహపురసాలు నీమీఁదఁ జిందితేను
దండిగా సిగ్గువడేవు నగవా యేమి ॥ఎంత॥ 473

రామక్రియ

ఎందు కెందు బోలిచే విది యేటిదే
కందు వొక్క మేతకేరా కడివెఁడుగూటికి ॥పల్లవి॥

యేకిటి నే నవ్వినను యేల నవ్వేవే అల్ల
నాటి హిరణ్యాక్షుతో నవ్వరా పోయి
మాటాడిననాతోడ మాటాడ నేమే నీ
మాటల సురతులు మరిగిరి చాలదా ॥ఎందు॥

యేపున నేఁ జూచినా నీ నేల చూడవే కొలనిలో
చూపట్టు గొల్లెతలనే చూడరా పోయి
తేపల నే మొక్కినా దీవించ వేమే వారినీ
తీపు శిశుపాలు తిట్లే దీవెనలు గావా ॥ఎందు॥

అలమేల్మంగవు నీ వేడుగదే వోరి నీవు
బలిమి శ్రీవేంకటపతివి గావా
కొలఁది మిగుల నన్నుఁ గూడితిగదే నాపై
కులుకుమన్నన లిట్టే కూటములు గావా ॥ఎందు॥ 474

ఆహిరి

ఇంకా నెందాఁకా మాట లిటువంటివే కాదా
తెంకి నీగుణాలు నేఁడు తేటతెల్లనాయరా ||పల్లవి||

కొప్పున సంపెంగలు కోరి నీకు ముడిచితి
యిప్పుడే సేవంతు లున్నవి వేడవిరా
నెప్పున విత్తులలోన నిండెమల్లె లన్నట్లా
చెప్పఁ గొత్తలాయ దానిచేఁతలు నా కిదివో ||ఇంకా||

నిరతిలో పదకము నీ మెడఁ బెట్టితి నింతే
అరిదిఁ గంటమాలున్న దదేడదిరా
ధర విత్తొకటి వెట్టఁ దా జెట్టొక టైనట్టు
యిరవైన నీచేఁత లిందే కంటిమిరా ||ఇంకా||

చెలరేఁగి కస్తూరి చెక్కుటఁ బూసితి నింతే
యెలమిఁ దట్టుపుణుఁగు యేల వచ్చెరా
కలసి కల్ల నిజము గాడిఁగట్టినట్లాయ
నెలవై శ్రీవేంకటేశ నిను నేఁ గూడితిరా ||ఇంకా|| 475

వరాళి

ఎక్కడ నెఱుఁగమమ్మ యిటువంటి మోహము
అక్కరతో దూతి కేల నాదరించీ నిపుడు ||పల్లవి||

సురటి విసరుకొంటా జొబ్బిలుఁ జెమటతోడ
అరుదుగ పతిసుద్దు లడిగీఁ జెలి
తరమిడి మాటలు తనలోఁ దలఁచుకొంటా
వొరసి తానే సారెకు నూఁకొనీ నదివో ||ఎక్కడ||

కప్పురము వేసుకొంటా కాఁకలతో నడదేరి
అప్పటి విభునిరాక లడిగి
తప్పక చూచుకొంటా తలవాకిటిదిక్కు
చెప్పి పంపీ నాతనికి చెప్పరానిమాటలు ||ఎక్కడ||

కొంచ కట్టె నిమ్మపండు గోరికొన నూఁదుకొంటా
అంచెలఁ దా వత్తునంటా నడిగీని
యెంచఁగ శ్రీవేంకటేశుఁ డింతలో విచ్చేసి కూడె
మంచము దిగనియ్యక మరిగించే నితని ॥ఎక్కడ॥ 476

శంకరాభరణం

నెఱజాణతనమైతే నీవలె నుండవలదా
అటిమురీ గొప్ప దువ్వే వట్టుండవలదా ॥పల్లవి॥

సిగ్గువడియున్నచెలిఁ జేయివట్టి తీసుకొని
వొగ్గి తొడపై నిడుక వొడఁబరచి
నిగ్గుల చెలియమోము నీ విట్టే తప్పక చూచి
అగ్గలమై బుజ్జగించే వట్టుండవలదా ॥నెఱ॥

తలవంచుక మాటాడేతరుణినదన మెత్తి
చలివాపి వీడె మిచ్చి సరసనాడీ
మొలకనవ్వులు నవ్వి మోవి యిచ్చి గుబ్బలపై
అలరు సరులు దిద్దే నట్టుండవలదా ॥నెఱ॥

పాదానఁ దలుపు మీఁటి భావించుకొనె చెలి
పాదుకొనఁ గౌఁగిలించి పచ్చిసేసి
*సేదదేర మన్నించి శ్రీవేంకటేశ కూడి
ఆదరించి చెక్కు నొక్కే నట్టుండవలదా ॥నెఱ॥ 477

సుఖారి

ఏమని చెప్పఁదమే యిద్దరిభావములును
ప్రేమము లీరూపములై పెనఁగఁజొచ్చినవి ॥పల్లవి॥

కోపగించుకొని రాఁగా కొంగువట్టె రమణుఁడు
వోప నంటే పెనఁగీనే వొయ్యనే చెలి
పైపైఁ గౌఁగిటఁ బెట్టి బలిమిసేయఁగఁ బోఁగా
తీపులపెదవి వంచి తిట్టీ నతనిని ॥ఏమని॥

---

రే.పా. * చేపదేర

పెదవి గొణఁగుకోంగా ప్రియుఁ డాకెఁ జెక్కు నొక్కి
చెదర నాడుక లోనై చిక్కెఁ జెలి
మొదలఁ గోలుముందుగ మోవి గంటి సేసే నాతఁ
డదివో చురుకుఁ జూపు లాకె చల్లీ మీఁదను ॥ఏమని॥

పక్కన నానవెట్టఁగ పానుపుపైఁ బడవేసి
చొక్కుచుఁ గరఁగుతానే సొలసీఁ జెలి
యుక్కువైన శ్రీవేంకటేశుఁడు గూడె నిట్టె
ముక్కుమీఁదివేలితోన మోనమున నున్నది ॥ఏమని॥ 478

90వ రేకు శంకరాభరణం

ఎవ్వరికి వలతువే చెలియా
యువ్వలఁ బిలిచిన నెలుఁగవే చెలియా ॥పల్లవి॥

చక్కఁగఁ బయ్యద జారిన దెలుఁగవు
యెక్కడ చూచేవే యిటు చెలియా
చెక్కులవెంటాఁ జెమటలు వడియఁగ
ముక్కున నూర్పులు ముంచేవే చెలియా ॥ఎవ్వరి॥

తోరంబగు నీతురుమును ముడువవు
యీరీతి పరాకు లివె చెలియా
నేరుపుమాటలు నీ విపు డాడవు
తీరక లో వెలిఁ దిరిగేవే చెలియా ॥ఎవ్వరి॥

వెలయు పాదములు వెనకకు వేసితి
తలఁ పెందున్నదె తగఁ జెలియ
కలసెను శ్రీవేంకటపతి నిను నిటు
కులికి యతనిఁ బేర్కొనవే చెలియా ॥ఎవ్వరి॥ 479

సామంతం

అందే తెలియరాదా అంగన నేరుపు లెల్లా
కందువ తారుకాణలు గలిగె నీ కిపుడు ॥పల్లవి॥

నిద్దపు నొసలిమీఁద నిలువుఁగస్తురిబొట్టు
అద్దము చూచి గోర నటు దిద్దఁగా
వొద్దిక వెనకవంకనుండి నీ నీడగని
ముద్దుచూపి. సన్నసేసే మొరఁగు లేలయ్యా ॥అందే॥

గుబ్బలపై మాణికాలఁ గుచ్చిన హారములు
అబ్బురానఁ దలవంచి యమరించఁగా
నిబ్బరాన నీ వెదుట నిలిచితే నీ నీడ
గబ్బితనమునఁ గని కాఁగిలించె నదివో ॥అందే॥

మించుబంగారు వావాలు మెట్టఁగా శ్రీవేంకటేశ
చంచుల నీవునుఁ దన సరి నుండఁగా
నించి గోరిమెఱుఁగులో నీరూపు వొడగని
అంచల నిన్నుఁ గలసె నదే మెచ్చరాదా ॥అందే॥ 480

గౌళ

ఈవనితవాఁడవో నీ వావనితవాఁడవో
చేవదేర నొకమాట చెప్పరాదా మాకు ॥పల్లవి॥

చెక్కు వట్టి కదలించి చిఱునవ్వు నవ్వుతాను
మక్కువ నొక్కతెతోడ మాటలాడఁగా
అక్కడ విభుని నిన్ను నది చూచి వేరొకతె
పక్కనఁ గళలు దాఁకీ భావరతి గరఁగే ॥ఈవనిత॥

తేలగిలఁ జూచి చొక్కుఁడే నెల్లా కెమ్మోవి నిచ్చి
కాలిమీఁదఁ గాలు వేసి కరఁగించఁగా
ఆలకించి వేరొకతె అద్దరిపాటునవచ్చి
మేలుగల మిమ్ముఁ జూచి మేను పులకించెను ॥ఈవనిత॥

చెవిలో నేకాంతమాడి సిగ్గుదేరఁ గాఁగిలించి
పవళిం చొక్కతెతోఁ దెప్పలఁదేలఁగా
యివల శ్రీవేంకటేశ యిద్దరికి నూడిగము
తవిలి సేసి యొకతె తమకించి కూడెను ॥ఈవనిత॥ 481

రామక్రియ

ఇంతటి హరికిఁ గాకఁ యేల నీవు పంపుసేతు
వెంత కెంత నీకు నాకె కిద్దరికే తగురా ॥పల్లవి॥

కొమ్మ నిలువుఁదురుముకురులు వేళ్ళ ముడిచి
సొమ్ములలో నిలుచుండి సొలసి నిన్ను
కమ్మ నిడుదమాటల కడకంటిచూపులతో
పమ్మి సణఁగులు చల్లి పచ్చిసేసీ నౌరా ॥ఇంతటి॥

యింతి నిమ్మపండ్లు చేత నెగరవేసుకొంటా
దొంతరమాటల నేమో దూరీ నిన్ను
రంతుగా నవ్వులు నవ్వి రాజసాన వీఁగుకొంటా
మంతనాన గొణఁగుతా మచ్చుచల్లీ నవురా ॥ఇంతటి॥

పొలఁతి కళలు దేరి పుక్కిటివీడెముతోడ
చెలిచే నా కందుకొంటా చెనకీ నిన్ను
నిలువుఁగస్తురిబొట్టు నిండుచెమటఁ గరఁగ
కులికి శ్రీవేంకటేశ కూడె నిదె యవురా ॥ఇంతటి॥ 482

శంకరాభరణం

పలుమాట లిఁక నేల బతుకనీవే
బలిమికాఁ డాయఁ దాను బతుకనీవే ॥పల్లవి॥

వొట్టువెట్టుకుండ నన్ను వుద్దండము సేసి కూడె
పట్టినపంతముఁ దాను బతుకనీవే
తిట్టితేను తనుఁ జూచి దీవించ నోపను
పట్టపుచెలులుఁ దాను బతుకనీవే ॥పలు॥

కోపము దీరకతొల్లె కుసిగుంపుసేసి కూడె
పాపపుణ్యాము తనది బతుకనీవే
పోపొ మ్మనఁగాలేను వూఁచి నే రమ్మనలేను
పై వూఁతవలపుతో బతుకనీవే ॥పలు॥

వొల్ల వొల్ల ననఁగానే వొడివట్టి తీసి కూడె
పల్లదముతోఁ దానే బతుక నీవే
యెల్లగా శ్రీవేంకటేశు నిఁక నేమీ ననలేను
పల్లవించఁ జేసి నన్ను బతుకనీవే ॥పలు॥ 483

ఆహిరి

ఎందుకైనా నిచ్చగించీ నిదె విభుఁడు
అంది ప్రియములు చెప్పినట్టిరావలపా ॥పల్లవి॥

తీపులమాటలఁ దిట్టితెలవఁ దప్పక చూచి
*ఆపలేక మోవి యానీ నదే విభు డు
యీపొద్దుదాఁకా రావంటా నింతి గోపగించుకొంటే
పైపైనే కాఁగిలించెను బాపురే వలపా ॥ఎందు॥

కలికిగద్దెపై నుండి కడు సుద్దు లడుగఁగ
నిలుచుండే నవ్వు నవ్వీ నేఁడుఁవిభుఁడు
అలుకలే పచరించి యానలు వెట్టుకోఁబోఁగా
మెలుపున నోరు మూసి మేలు మేలు వలపా ॥ఎందు॥

అప్పుడే దయదలఁచి అంగన దగ్గరి రాఁగా
కప్పెఁ బచ్చడము శ్రీవేంకటవిభుఁడు
చెప్పరాని రతిఁ గూడి చెమరించేసతి కీత
డప్పటి విసరఁ జొచ్చె నయ్యో వలపా ॥ఎందు॥ 484

91వ రేకు శ్రీరాగం

ఒకపరి కొకపరి కొయ్యారమై
మొకమునఁ గళలెల్లా మొలచిన ట్లుండె ॥పల్లవి॥

జగదేకపతిమేనఁ జల్లిన కర్పూరధూళి
జిగిగొని నలువంకఁ జిందఁగాను
మొగిఁ జంద్రముఖి నురమున నిలిపెఁ గనక
పొగరువెన్నెల దీగఁబోసిన ట్లుండె ॥ఒక॥

*రే.పా. అంపలేక

పోరి మెఱుఁగుఁజెక్కులఁ బూసిన తట్టుపుణుఁగు
కరఁగి యురుదెసలఁ గారఁగాను
కరిగమనవిభుఁడు గనక మోహమదము
తొరిగి సామజసిరి దొలఁకిన ట్లుండె ॥ఒక॥

మెఱయ శ్రీవేంకటేశుమేన సింగారముగాను
తఱచయిన సొమ్ములు ధరియించఁగా
మెఱుఁగుఁబోణి యలమేలుమంగయుఁ దాను
మెఱుపుమేఘము గూడి మెఱసిన ట్లుండె ॥ఒక॥ 485

## సామంతం

ఎట్టు వలసినా వచ్చు నింతులమాట
నెట్టుకొన్నవారివారినేరుపులింతే ॥పల్లవి॥

కప్పురపుధూళి మేనఁగలయ నలఁదినప్పు
డప్పుడే పో బలభద్రుఁ డని యందురు
కుప్పలైన తట్టుపుణుఁగునఁ దొప్పఁదోఁగీ నంటా
తప్పటి చెలులే క్రిష్ణుఁ డని యందురు ॥ఎట్టు॥

నీలవర్ణుఁ డీతఁడు పన్నీరు జలకమాడె
యాలో సాలగ్రామరూప మని యందురు
తాలిమి నిర్వాణాన తడిసూళ్లొత్తువేళ
పోలిచి నీ సతులెల్లా బుద్ధుఁ డందురు ॥ఎట్టు॥

మించిన సొమ్ములతోన మిన్నుముట్టినవేళ
లంచలఁ ద్రివిక్రముఁ డని యుందురు
కొంచక యలమేలుమంగ కోరి మెడఁ గట్టుకొంటే
యెంచి శ్రీవేంకటపతి యితఁ డందురు ॥ఎట్టు॥ 486

## శంకరాభరణం

ఇవి గొన్ని నగుఁబా ట్లిఁక వలెనా
కవగూడి నీవు నీవే కావా యెపుడు ॥పల్లవి॥

నించినతట్టుపుణుఁగు నీ వెంత పూసినాను
ముంచినరేపల్లెగొల్లముంజు వొయ్యీనా
పొంచి నీవు మేనఁ గప్పుర మెంత చల్లుకొన్నా
అంచల వెన్నలజిడ్డవి విడిచీనా ॥ఇవి॥

కులికి కులికి యెంత కుంకుమ నీ వలఁదిన
యెలమి నలుపే కాక యెఱ్ఱన య్యీనా
చలువఁ బన్నీట నీవు జలక మెంతాడినాను
సొలపుల నీమనసు సుద్దమయ్యీనా ॥ఇవి॥

చొక్కపు శ్రీవేంకటేశ సొమ్ములెన్ని నించుకొన్నా
అక్కున నలమేల్మంగ నవి మించీనా
నిక్కపు నీ వేచేఁత నీలోనే చేసినాను
దిక్కులందు గఁత లయి తిరుగకుండీనా ॥ఇవి॥ 487

సాళంగనాట

ఏమని పొగడవచ్చు నిటువంటి చెలువము
కామితార్థముల నిచ్చే కల్ప*వృక్ష మితఁడు ॥పల్లవి॥

పలువేదఘోషములతో బంగారుబిందెల నించి
జలకమార్చే రదె శౌరికి
మెలుపు వనము మీఁద మేఘము లురుములతో
జలజల వరుషించేచంద మాయ నిదివో ॥ఏమని॥

పటికపుగిన్నెలను పచ్చకప్పురము దెచ్చి
ఘటనఁ జాఁతేరు శ్రీకాంతునికి
తటుకనఁ దనభావఁ దగఁ బెక్కుచంద్రులెల్లా
నటన నమృతకిరణాలు నలి నించినట్లు ॥ఏమని॥

అందుపైఁ దట్టుపుణుఁ గలఁది యలమేల్మంగ
నిందరు శ్రీవేంకటేశు యెదఁ గట్టిరి
చందమై బ్రహ్మాండము సర్వసంపదలతోడ
కందువ మెరసినట్లు కానిపించె నిదివో ॥ఏమని॥ 488

రే.పా. * వృక్ష

సాళంగం

ఏమని కొనాడవచ్చు నితనిచక్కఁదనము
మోము చూచినంతలోనే మోహింపించీ నితఁడు ॥పల్లవి॥

మదనజనకుఁ డిట్టే మజ్జనమాడేటివేళ
కదిసి హస్తాలుఁ దానుఁ గారుకమ్ముచు
చదలఁ గడళ్ళతోడిసముద్రమె రూపై
యెదుట నిలుచున్నట్టు యిదె వున్నాఁ డీతఁడు ॥ఏమని॥

హరి కప్పురపుధూళి యలఁదుకొనినవేళ
సిరులు మించఁగను చూచినవారికి
అరిది శరత్కాలమందలితెల్లనిమేఘ
మిరవై రూపై వున్న ట్టిన్నికాయ నీతఁడు ॥ఏమని॥

కావింపఁ బుళుగు పూసి కడునల్లనై సొమ్ముల
యీవల నలమేల్మంగ నెదఁ గట్టుక
కావిరి నింద్రనీలపుగనిరూపై వుండినట్టు
శ్రీవేంకటేశ్వరుఁడు చెలువొందె నీతఁడు ॥ఏమని॥ 489

ముఖారి

అన్నిసింగారాలకుఁ దా నమరినాఁడు
వన్నెలఁ బొ ద్దొకచాయవాఁ డాయ నితఁడూ ॥పల్లవి॥

జలజాక్షుఁ డటుగాన జలకమాడేటివేళ
జలజాకరమువలె సరి నున్నాఁడు
చలివాసి సిగ్గులతో జవ్వనులు గొలువఁగ
నిలుచున్నాఁ డదివో నిచ్చలాన నీతఁడు ॥అన్ని॥

ఘనశంఖపాణి గాన కప్పురకాపువేళ
తనమేను నిధానమై తగి యున్నాఁడు
మనసిజగరిడిలో మళ్ళీ సాము సేసి వచ్చి
అనుఁగుఁ బుప్పొడిఁ దోఁగి యట్టే వున్నా డీతఁడూ ॥అన్ని॥

నీలవర్ణు డటు గాన నించినపుళుగువేళ
 తాలిచేందుకు భరణి తానై వున్నాఁడు
 ఆలరి శ్రీవేంకటేశుఁ డలమేలుమంగమెడ
 తాళిగాఁ గట్టుక లోలో దక్కియున్నాఁ డీతఁడూ ॥అన్ని॥ 490

92వ రేకు సామంతం

నిన్నుఁ జూచి వెంగేలు నే నాడఁజుమ్మీ
 విన్న కన్న మాటలకే వేరొకతె యాడేను ॥పల్లవి॥

పన్నీట మజ్జనమాడి పైపై తడిసూ కొప్పౌత్తి
 వున్నతి నీవు నిలుచుండఁగాఁ జూచి
 మున్నే నీ వెవ్వతెనో ముట్టుదానిఁ బొందివచ్చి
 విన్నాణాలు చూపేవంటా వేరొకతె నవ్వేను ॥నిన్ను॥

కప్పురధూళిమేన కడు నిండా మెత్తుకొని
 చిప్పిలఁ దెల్లనిరూపై చెలువొందఁగా
 చొప్పున వెన్నముచ్చిమి సోకె నిట్టె మచ్చెమంటా
 విప్పచు నీ కొంగు వట్టి వేరొకతె దీసెను ॥నిన్ను॥

వొట్టుక పుళుగు పూసి వురాన నలమేల్మంగ
 గట్టుక శ్రీవేంకటేశ కడు మించఁగా
 యిట్టె చీ కటితప్ప సే సిటు నల్లవైతి వంటా
 వెట్టికి నీ నా పొందులు వేరొకతె మెచ్చెను ॥నిన్ను॥ 491

ముఖారి

పొద్దొకచాయలవాఁడు పురుషోత్తముఁ డితఁడు
 కొద్దిలేని మెఱుఁగులే కుప్పయ్యెన ట్టాయనూ ॥పల్లవి॥

చక్కని దేవుఁ డదే జలకములాడఁగాను
 వెక్కసపు తిరుమేన వెల్లలాయను
 చొక్కపు గోపికలెల్లాఁ జూచినతేటలమాపు
 తక్కక యీతనిమేన దైవారిన ట్టాయ ॥పొద్దొక॥

కప్పురకాపుమేనఁ గడు నిండా మెత్తుకోఁగా
నెప్పున వెన్నెలవన్నె నిండుకొనెను
అప్పటిఁ బదారువేలు అందరును నవ్వఁగాను
ముప్పిరి నీతనిమేన ముంచినయ ట్టాయను ॥పాద్దా క॥

చెలఁగి పుళుగుకాపు శ్రీవేంకటేశుఁడు పూసి
పలురత్నాలసొమ్ములఁ బరగీని
అలమేలుమంగకొప్పునందలినీల*వర్ణము
యెలమిఁ దిరుమేనను యిరవైన ట్టాయ ॥పాద్దా క॥ 492

దేసాళం

ఏమని తలఁతమమ్మ నింకా నీదేవుని
ఆముకొన్న పరబ్రహ్మమై వున్నవాఁడు ॥పల్లవి॥

నెప్పున నీళ్ళతోడి నీలమేఘమై వున్నాఁడు
చప్పుడుగాక పన్నీట జలకమాడి
కప్పురపుమాఁకువలె కడు మించివున్నవాఁడు
ముప్పిరిఁ బచ్చకర్పూరమునఁ దొప్పఁదోఁగీ ॥ఏమని॥

తట్టుపుణుఁగుభరణె తానైన ట్టున్నవాఁడు
గట్టిగాఁ బుణుఁగు మేనఁ గడు నించుకా
పెట్టినసొమ్ములతోడి పెట్టెవలె నున్నవాఁడు
వొట్టుకొన్న భూషణాలు వొడలెల్లా నిండఁగా ॥ఏమని॥

కళలతో లక్ష్మీకాంతుఁడై వున్నవాఁడు
అలమేలుమంగ వురమందు నుండఁగా
యెలమి శ్రీవేంకటేశుఁ డేలికై తా నున్నవాఁడు
నలువంక సర్వలోకనాయకుఁడు గనక ॥ఏమని॥ 493

పాడి

కోటిమన్మథాకార గోవింద కృష్ణ
పాటించి నీమహిమలే పరబ్రహ్మ మాయ ॥పల్లవి॥

---

రే.పా. * వన్నెణము

ఆకాశమువంటిమేన నమరేమూర్తివి గాన
ఆకాశనదియె నీకు నభిషేకము
మేకొని నీవే నిండుమేఘవర్ణుఁడవు గాన
నీకు మేఘపుష్పాలే పన్నీరుకాపు ॥కోటి॥

చంద్రుఁడు నీమనసులో జనియించె నటుగాన
చంద్రికలు కప్రకాపై సరి నిండెను
ఇంద్రనీలపుగనులు ఇలధరుఁడవు గాన
తంద్ర లేక యీపెచూపే తట్టుపుణుఁగాయను ॥కోటి॥

లక్ష్మీపతివి గాన లాగుల నీ వురముపై
లక్ష్మి యలమేలుమంగే లలి నీలాళి
సూక్ష్మమై శ్రీవేంకటేశ చుక్కలపొడవు గాఁగ
పక్ష్మనక్షత్రములే యాభరణహారములు ॥కోటి॥ 494

ఆహిరి

కోనే ఉద్దండను నీకు కోరికె లెల్లాఁ జెల్లె
పూని సర్వసంపదల పురుషోత్తమా ॥పల్లవి॥

అదనఁ గప్పురకాపు అవధరించేవేళ
అదివో నారాయణత్వ మనురె నీకు
నిదుల నేకోదకము నీరూపమే కనక
పొదలుచు నిదివల్లఁ బుట్టె నీజగము ॥కోనే॥

ఆరీతిఁ గప్పురకాపు అవధరించేవేళ
క్షీరాబ్ధిశాయి వనుటఁ జెల్లెను నీకు
తేరిపాలఁ బుట్టెను నీదేవులమహిమ గన
ఆరయఁ బాలే జీవుల కాధార మాయను ॥కోనే॥

నీతట్టుపుణుఁగువేళ నీలవర్ణనామ మబ్బె
ఘాత నల్లనిరాత్రిఁ బగలునీమేను
ఆతుమ శ్రీవేంకటేశ అలమేలుమంగ నీకు
నీతి నుర మెక్కిఁ గన నిండె సొమ్ము లెల్లను ॥కోనే॥ 495

మలహరి

కన్నులపండుగలుగా కని మొక్కుదురు నీకు
యిన్నిటా మరునితండ్రి యీతఁడేపో యనుచు ॥పల్లవి॥

చాలఁ బన్నీట మజ్జనమాడేటివేళ నిన్ను
పోలించి పొగడుదురు బుధులెల్లాను
నీలవర్ణమే వచ్చి నిలిచి పురుషాకార
మీలీలఁ దాలిచె నేఁడు యిదివో యనుచు ॥కన్నుల॥

నిగిడి కప్పురధూళి నిండా నీమేన నించఁగాఁ
దగ నానందింతురు నీదాసు లెల్లాను
వొగిఁ బాలజలధికి వొడ్డినసప్తాంగాలు
జిగి మొలిచె నిదివో చెలువుగా ననుచు ॥కన్నుల॥

అంచఁ దట్టుపుణుఁగు పూఁసెలమేలుమంగ నెద
నుంచుకొంటేనే మెత్తురు యోగీంద్రు లెల్లా
కాంచనపుగనులతోఁ గలయ శేషాచలము
ముంచి శ్రీవేంకటేశ్వరమూర్తి యాయ ననుచు ॥కన్నుల॥ 496

93వ రేకు శ్రీరాగం

మున్నే వేదాలు భూమి మోచుక వున్నాఁడవు
మొన్న నిన్నటి మాటలు మోవఁగలవా ॥పల్లవి॥

పన్నీరే చల్లుకొనేవు పదనెక్కి వలపులు
పిన్నపిన్న ససులొత్తి పెరిగీఁ జుమ్మీ
కన్నెలు పదారువేలు గలవాఁడవు మొదల
చన్నులపంటరాసులు సరి మోవఁగలవా ॥మున్నే॥

పూసేవు కప్పురధూళి పొది యెక్కీఁ గోరికలు
ఆసలఁ దీగెలువారి యలమీఁ జుమ్మీ
బేసబెల్లి గొల్లెతలు పెక్కులు గలవాఁడవు
సేసపంట పిడికెళ్లు చేరి మోవఁగలవా ॥మున్నే॥

తట్టుపుణుఁ గలఁదుక తాళిగా నలమేల్మంగఁ
గట్టుకొంటి బంతిరతే కంకేయుఁ జుమ్మీ
యిట్టె శ్రీవేంకటేశ యెనమంద్రమగఁడవు
చెట్టడువఁ జేటఁడేసి సిగ్గు వోవఁగలవా ॥మున్నే॥ 497

బౌళి

చూడరమ్మ యిదె నేఁడు *సుక్కురారము
వేడుక చక్క దనాలు వేవేలైనాఁడు ॥పల్లవి॥

చప్పడుతోఁ బన్నీటిమజ్జనముతో నున్నవాఁడు
అప్పుడే ఆదినారాయణునివలె
కప్పురకా పామీఁదఁ గడుఁ బూసుకొన్నవాఁడు
ముప్పిరిఁ బులుకడిగేముత్యమువలె ॥చూడ॥

పాసఁగ నప్పటిఁ దట్టుపుణుఁ గలఁదుకొన్నాఁడు
కసుగందని కాలమేఘమువలెను
సుసరాన మేనునిండా సొమ్ముమెట్టుకొన్నవాఁడు
పసలఁ బదారువన్నె బంగారువలెను ॥చూడ॥

అలమేలుమంగ నురమందు నిడుకొన్నవాఁడు
యెలమి సంపదలకు నిల్లువలెను
అలరుచు శ్రీవేంకటాద్రిమీఁద నున్నవాఁడు
తలపోసి చూడఁగ దొంతరకొండవలెను ॥చూడ॥ 498

రామక్రియ

ఏమైనాఁగా నేరుచు నీ దేవుఁడు
కామించిన వారి నారి కల్పవృక్షము ॥పల్లవి॥

చప్పడుగాఁ బన్నీటను జలకములాడేవేళ
గొప్పనవరసముల గుళిగైనాఁడు
దెప్పరమై కప్రకాపు దేహానఁ బూసినవేళ
తప్పకుండ ఘనసారతరు వైనాఁడు ॥ఏమై॥

---

*రే. పా. శుక్రవారమునకు గ్రామ్యపదము

అంచలఁ దట్టుపుణుఁగు అలఁదుకొనినవేళ
మించినట్టి చమరీమృగ మైనాఁడు
కాంచనపు సొమ్ములు అంగముల ధరియించువేళ
కొంచని సంపంగిపువ్వుగుత్తి యైనాఁడు ॥ఏమై॥

మిక్కిలి యలమేల్మంగ మెడఁగట్టుకొన్నవేళ
దక్కినట్టి ముంగిటనిధాన మైనాఁడు
యెక్కువై శ్రీవేంకటేశుఁ డిట్టే కొలువున్నవేళ
పక్కన నన్నిటాఁ బరబ్రహ్మమైనా డు ॥ఏమై॥ 499

లలిత

ఎన్నిరూపులైనాఁ జూప నితడేఁ నేర్చు
మున్నే యనంతావతారములవాఁడు గనక ॥పల్లవి॥

పన్నీటిమజ్జనవేళ భావించి చూచితేను
మిన్నక నాభికిఁ గిందు మీనుసోగయై
మిన్నేరుపైఁ దొరుగఁగా మించి యెదురెక్కి నిలు
చున్నమచ్చావతారమై వున్నాఁడు దేవుఁడు ॥ఎన్ని॥

మిక్కిలి కప్రకా పామీఁద నిండాఁ జాఁతఁగాను
చక్క నాల్గు చేతులతో సర్వేశ్వరుఁడు
తక్కక శుక్లాంబరధరుఁడైన విష్ణుఁడే
పక్కనఁ దా నని చెప్పి ప్రత్యక్షమై వుండెను ॥ఎన్ని॥

సొసగఁగఁ బుళుకాపున నల్లనగుమేన
పసిఁడి యలమేల్మంగపైఁ గటుక
అసమున రుక్మిణిఁ బెండ్లాడే గోవిందునివలె
వెస శ్రీవేంకటేశుఁడు వెలయించె నిపుడు ॥ఎన్ని॥ 500

రామక్రియ

ఈదేవదేవునికి నిందిరారమణునికి
పాడించినటువలె సర్వమూ నమరే ॥పల్లవి॥

అడరి రామునికిఁ బట్టాభిషేకమైనట్టు
కడలేని పన్నీటికా పమరెను
పొడవై యందె సురలు పుష్పవృష్టి నించినట్టు
కడుఁ గడుఁ గర్పూరకా పమరెను ॥ఈదే॥

పాలజలధిపై నీలివట్టు నిండాఁ గప్పినట్టు
కాళిమతోడ పులుగుకా పమరెను
కేలినందు పసిఁడితీఁగెలు నిండఁ బాఁకినట్టు
సోలిఁ బెట్టినటువంటి సొమ్ములు నమరెను ॥ఈదే॥

చంచుల శ్రీవేంకటేశు జంట పెనఁ బెట్టినట్టు
యెంచ నలమేలుమంగ యెద నమరె
అంచెల జవ్వనవనా లట్టే వికసించినటు
పొంచి ఇద్దరిమేనుల పువ్వుదండ లమరెను ॥ఈదే॥ 501

పాడి

ఊడిగపు చెలులార వొద్దనుండి సేవించరో
వేడుక లన్నియు నేఁడు వెల్లివిరులాయ ॥పల్లవి॥

గోవర్ధనగిరెత్తిన గోవిందుని మీఁదటను
వావిరిఁ గురిసే జడివానలవలే
ఆవేళఁ బన్నీట నభిషేకము సేయుఁగ
వేవేలు దెరఁగుల విభవము లమరె ॥ఊడిగ॥

క్షీరాబ్ధిలోపలి శ్రీవల్లభునిమీఁదట
చేరి సేసే అమృతాభిషేకమువలె
గారవానఁ జేసేటి కప్పురకాపమరెను
నేరుపులు హరికిని నిబిడము లమరె ॥ఊడిగ॥

చీఁకటి దెగ మింగిన శ్రీకృష్ణుని మీఁదటను
ఆఁకలఁ దట్టుపుణుఁగమరె నిదే
కాఁకల శ్రీవేంకటేశు కౌఁగిట నలమేల్మంగ
యేఁకటతో గూఁడ గాను యిరవాయ సిరులు ॥ఊడిగ॥ 502

94వ రేకు ధన్నాసి

నానారూపధరుఁడు నారాయణుఁడు వీఁడె
పూనినవుపమలెల్లాఁ బొసఁగె నితనికి ॥పల్లవి॥

గరిమ నేరులు వానకాలమునఁ బెనగొని
సొరిది సముద్రము చొచ్చినయట్లు
పురుషసూక్తమున విప్రులు సేసే మజ్జనము
అరుదుగఁ బన్నీరెల్లా నమరే నీహరికి ॥నానా॥

అట్టె వెల్లమొయిళ్లు ఆకసాన నిండినట్టు
గట్టిగా మేన నిండెను కప్పురకాపు.
వొట్టి తన విష్ణుమాయ వొడలిపై వాలినట్టు
తట్టుపుణుఁ గమరెను దైవాలరాయనికి ॥నానా॥

నిలువున సంపదలు నిలిచి రూపైనట్టు
తెలివి సొమ్ములపెట్టె దెరచినట్టు
అలమేలుమంగ పురమున నెలకొనె నిదే
చెలరేఁగి శృంగారాల శ్రీవేంకటేశునకు ॥నానా॥ 503

శుద్ధవసంతం

పొద్దొకవన్నెలవలెఁ బొదలీని చూడఁగానే
వద్దనుండీఁ దలపోయవచ్చునా యీదేవుని ॥పల్లవి॥

అల్ల వాఁడే జలకము లాడీని దేవుఁడు
చల్లని పన్నీటివాసన మించఁగా
తొల్లిటి జడివానలతోడి యశోకమువలె
వెల్లివిరై వున్నవాఁడు వింత వింతరీతుల ॥పొద్దొ॥

తొప్పఁదోఁగి తిరుమేనుతో మించుకొనీ నితఁడు
కప్పురపు బిండిచేతఁ గాఁక దీరఁగా
పుప్పొడిఁ దోఁగిన కల్పభూజము కొలువువలె
ముప్పిరి నిలుచున్నాఁడు మోహనాకారము ॥పొద్దొ॥

తట్టుపుణుఁ గలఁదీని తగు శ్రీవేంకటేశుఁడు
వొట్టిన యలమేల్మంగ వుర మెక్కఁగా
తొట్టిన బంగారుయేరుతోడి సముద్రునివలె
గట్టియై సంపదలను గంభీరమునను ॥పద్మా॥ 504

దేసాళం

మదనగురుని మంచి మజ్జనవేళ
పొదిగొన్న సింగారాల పొగాయ నితఁడు ॥పల్లవి॥

తేరకొన బంగారుబిందెల నించి పన్నీట
శ్రీరమణునకు నభిషేకము సేయగా
తోరమైన పూదేనెలతోడి యంజనాచలము
కారుకమ్మినటువలెఁ గనుపట్టె నిపుడు ॥మదన॥

కప్పురకాపుమేనఁ గలయఁగ మెత్తి మెత్తి
అప్పని కేకాంతాన నంగముల నించఁగాను
ముప్పిరి నేనుగకును ముత్యాలజల్లులసే
గుప్పె సింగారించినట్టు గుఱుతాయ నిపుడు ॥మదన॥

శ్రీవేంకటేశునకు చేరి యలమేల్మంగకు
ఆవటించి తట్టుపుణుఁ గన్నిటా నలఁదఁగాను
భావించఁ గల్పవృక్షముపై నీలమేఘములు
వేవేలుగా నిండినట్టి విధమాయ నిపుడు ॥మదన॥ 505

శ్రీరాగం

పులుకడిగినయట్టి పురుషోత్తముఁడు వాఁడె
యెలమి నారతులు విూ రెత్తరే దేవునికి ॥పల్లవి॥

గొప్పయింద్రనీలాల కొండ మంచు గప్పినట్టు
నెప్పు మింట పాలవెల్లి నెరసినట్టు
విప్పు నీలమేఘముపై వెన్నెల గాసినయట్టు
కప్పురధూళిమేనఁ గప్పిరి దేవునికి ॥పులు॥

నిండు నైరావతముపై నీలిజగ గప్పినట్టు
వెండిమేడపైఁ జీఁకటి విడిసినట్టు
పుండరీకపుఁగొలను పారిఁ దేం ట్లాగినట్టు
మెండగు తట్టుపుణుఁగు మెత్తిరి దేవునికి ॥పులు॥

అదె నల్లఁగలువలన కరువు లుండినట్టు
మెదిగి కస్తూరిభూమి మేరు వున్నట్టు
యెదుట శ్రీవేంకటేశుయెద నలమేల్మంగను
గుదిగుచ్చి సొమ్ములెల్లా గుప్పిరి దేవునికి ॥పులు॥ 506

శుద్దవసంతం

ఎన్ని మహిమలవాఁడే యీ దేవుడుఁ
కన్నులపండువ లెల్లాఁ గదిసిన ట్లుండెను ॥పల్లవి॥

పోలింప కప్పురకాపు పురుషోత్తమునికి
యేలీల నుండునని యెంచి చూచితే
పాలజలనిధిలోనఁ బవ్వళింపఁగా మేన
మేలిమి వీా గడంటినమెలుపుతో నుండెను ॥ఎన్ని॥

తట్టుపుణుఁగుకాపు దైవశిఖామణికి
యెట్టుండెనని మఱి యెంచి చూచితే
చిట్టకాన రేపల్లెలోఁ జేసినరాసక్రీడల
నట్టే రాత్రులు మేన నంటినఁట్టుండెను ॥ఎన్ని॥

అలమేల్మంగతోడ నట్టె సొమ్ముధరించఁగా
యెలమి శ్రీవేంకటేశు నెంచి చూచితే
కలిమిగల యీ కాంత కౌఁగిటఁ బెనఁగఁగాను
నిలువెల్లా సిరులయి నిండినయ ట్లుండెనూ ॥ఎన్ని॥ 507

శంకరాభరణం

ఏమని చెప్పదమమ్మ యీాతని సౌభాగ్యము
కోమలపు జవ్వనము గుఱుతైన ట్టుండే ॥పల్లవి॥

వొట్టుచుఁ గప్పురకాపు వొడిగవుఁవారెల్లా
అట్టే దేవునికి నలఁదఁగాను
దట్టముగ మంచి తెల్లఁదామెరపువ్వునకు
ముట్టి అవయవములు మొలచిన ట్టుండే ॥ఏమని॥

తనివొంద గిన్నెలతోఁ దట్టుపుణుఁగులు దెచ్చి
*పానుపొందఁ దిరుమేనఁ బుయ్యఁగాను
పనివడి గొప్ప నిడుపాటి నేరేడుఁబండు
కనుపట్ట పురుషాకారమైన ట్టుండే ॥ఏమని॥

అలమేలుమంగ నురమందుఁ బెట్టి సొమ్ము లెల్లా
పలువిధముల నించి భావించఁగాను
అలర శ్రీవేంకటేశుఁడనెడి పువ్వాడి రాసి
వెలయు మరుఁడు ముద్ర వేసిన ట్లుండే ॥ఏమని॥ 508

95 వ రేకు భౌళి

విన్నదాఁకా వేగిర మిదె నాకుఁ
గన్నదాఁకాఁ గారింపులు ॥పల్లవి॥

కాయో పండో కలికి నీ వందుఁ
బోయివచ్చినట్టి పొరుగుపని
రేయిఁ బగలు నన్ను రేసుల నేఁచిన
పాయపువిభునికిఁ బరిణామా ॥విన్న॥

మేడో మాడుగో *మెలఁత నీ తోడ
నీడుగఁ జెప్పిన యుక్కువలు
వీడని విభుఁడు విన్నప మాలించి
వేడుక నిందాఁకా విచ్చేసెనా ॥విన్న॥

చేవో చిగురో చెందిన కాఁగిట
శ్రీవేంకటేశ్వరు చేఁతలివి
యీవేళ నారతి నెనసి నట్లానె
తావుల నాపొందు దలఁచునా ॥విన్న॥ 509

---

రేపా. *పాలుపొంద. మెలుఁత*

బౌళి

ఆదిమలక్ష్మి యతనికిఁ గలుగఁగ
యీదెస సంపద లిఁక నేమి చెప్పేదమ్మా ॥పల్లవి॥

నెలఁత నీ తురు మిది నిండు నీలపుగని
పలచని నీ మేను పసిఁడిగని
మొలక నీ కనుచూపు ముత్యపురాసులగని
యెలమి నీ పతి కింక నేమి గడనమ్మా ॥ఆది॥

వనిత నీ దంతములు వజ్రాలపుట్టుగని
నినుపు నీ గోళ్ళు మాణికపుగని
పెనపు నీ కుచములు పెన్నిధానములగని
యెనయు నీ పతి కింక నేమి భాగ్యమమ్మా ॥ఆది॥

అతివ నీ కెమ్మోవి అదె పగడాలగని
రతి నీ కాఁగిలి పెద్ద రసముగని
యితవైన శ్రీవేంకటేశుఁడు నిన్నుఁ గలసె
అతనిరాజస మెల్లా నమరెఁ గదమ్మా ॥ఆది॥ 510

శంకరాభరణం

తలఁపులో విరహమో తరుణిపై మోహమో
చెలియసింగారమో చెప్పరమ్మ చెలులూ ॥పల్లవి॥

చిత్తరుపటముమీఁద జెలియనెమ్మోము వ్రాసి
గుత్తపుఁ జందురుఁ డని గుండె వగిలె
కొత్తగాఁ గ్రమ్మర నాకె కుచమండలము వ్రాసె
బిత్తరి జక్కవ లని ప్రియు డట్టే భ్రమసే ॥తలఁపు॥

ప్రేమపురమణిమేఁటి పిఱుఁదు దానే వ్రాసి
కామునితే రనుచుఁ గలఁగ బారే
కాముకుఁడై పతి యింతికరపద్మములు వ్రాసి
ఆమనిజలజబాణా లని చూచి వెఱచె ॥తలఁపు॥

అనుఁగుఁ దురుము వ్రాసి అలులంటా వెలఁ గందే
ఘనుఁడయిన శ్రీవేంకటవిభుఁడు
వనిత నింతా వ్రాసి వనితకౌఁగిటిలోన
తనరూపు వ్రాసుకొని తాపమెల్లా నడఁచే ॥తలఁపు॥ 511

హిందోళము

కాంత నీ కతముననే ఘనుఁ డాతఁడు
యింతవడి బ్రహ్మమై యెఱుకపడఁ డతఁడు ॥పల్లవి॥

లలన నీ కొనగోరి లక్షణంబులఁ గదా
తొలుత నీ పతి యచ్యుతుఁ డైనది
జలజాక్షి నీ కటాక్షపుఁ గరుణనే కదా
అలరి పీతాంబరుఁడై వెలసె నతఁడు ॥కాంత॥

వువిద నీ జనియించు వుదయఫలమునఁ గదా
జవళి నసురల గెలిచి శౌరి యాయ
భువి నీవు దేవివై పొలువు మిగులఁగఁ గదా
అవల బ్రహ్మకుఁ దండ్రియై వెలసె నతఁడు ॥కాంత॥

ముదిత నీ వెపుడు నురమున నుండఁగా గదా
ఎదనఁ గౌస్తుభవక్షుఁ డాయ నతఁడు
కదిసి యలమేలుమంగ నీ వగుటకుఁ గదా
చదల శ్రీవేంకటేశ్వరుఁ డాయ నతఁడు ॥కాంత॥ 512

ఆహిరి

ఈరీతి వలపు లోక టెనుమడాయ విభుఁడ
కోరికలు గోటానఁగోటి సతి కాయ ॥పల్లవి॥

సుదతి నీ రాక కెదురుచూచేటి యాసలను
కదిసి నగుమో మెల్లఁ గన్ను లాయ
యిదె నీ కడకు నాకె యేతెంచు తమకమున
అదనము నీ ముంగి లెల్లా నడుగులే యాయ ॥ఈరీతి॥

వెలఁది నీ సుద్దు లెల్ల వినియెడి వేడుకల
వెలలేనిపులకలే వీను లాయు
పలుమారు నీతోడి పలికేటి కాంక్షలను
నిలువెల్ల నంగనకు నివ్వెఱఁగు లాయ ॥ఈరీతి॥

కమలముఖి నిను రతులఁ గలయు నిబ్బరమునను
కొమరైన చన్నుఁగవ కొండ లాయ
చెమటచే నిద్దరికి శ్రీవేంకటేశ్వరుఁడ
తమకములు తనువులును తడఁబా ట్లాయ ॥ఈరీతి॥ 513

బౌళి

మగువలు చూడరమ్మా మరుఁడు సేసినమాయ
యుగిరించెఁ జక్కఁదన మేమి చెప్పేదే ॥పల్లవి॥

కందులేని చందురులోఁ గలువరేకులు వుట్టె
అందులోనే మల్లెదండ లవి మించెను
కందువఁ గమ్మర నవే కాయజునియమ్ము లాయ
యిందుముఖిచెలు వింక నేమి చెప్పేదే ॥మగువ॥

ఆకసముమీఁదఁ గొండ లాదరువు లేక వుట్టె
ఆకడ నాపొంతఁ దీగె లవి మించెను
కైకొని యా తుదలనే కమలము లుదయించే
యీకాంత భావ మిది యేమి చెప్పేదే ॥మగువ॥

పాయపుమెఱుఁగు దీగెఁ బగడపు బండు వండె
చాయ శ్రీవేంకటపతి చవిగొనెను
మోయుచు నిద్దరిలోన ముత్యాలవాన వుట్టె
యీయలివసాబ గింక నేమి చెప్పేదే ॥మగువ॥ 514

96వ రేకు మాళవిగౌళ

ఎవ్వరిసాకిరి నేమిటికి యిటు
నవ్వక చూచిన నమ్ముదుఁబో ॥పల్లవి॥

పయ్యదలోనివే భారపుగుబ్బలు
తియ్యవిలుతు దళ దిబ్బెములు
నెయ్యమిఁ దొడికినని కల్ల నిజము
లియ్యెడ నిన్నియు నేర్పడుఁబో ॥ఎవ్వరి॥

అట్టడి విపు డాఱడి నా యారిది
పట్టరాని బలుపామిదివో
యిట్టే యితరము లెఱుఁగ ననుచు వా
కట్టక ముట్టినఁ గందమువో ॥ఎవ్వరి॥

శ్రీవేంకటపతి సిరుల నీవిముడి
చేవలనే వేసిన ముడి యా
యీవలఁ గూడుచు నెత్తితి వీఁక నా
భావములో నిజపట్టితిఁబో ॥ఎవ్వరి॥ 515

ఆహిరి

సారెకు మగనాలి సంగాత మిది అట్టు చందమామా, నీవు
చేరి దగ్గరితే చీఁకటితప్పవును చందమామా ॥పల్లవి॥

సందెకాడ నీ చాయలు చూపేవు చందమామా, బూమి
నిందలు గట్టేరు నిన్నుఁ జూచితేను చందమామా
విందుల నీ రాక వెల్లివిరాయను చందమామా, నీవు
ముందు నానాటికి మోసపోకువయ్య చందమామా ॥సారెకు॥

సరి నేల నీ మేను చంద్రవంక లాయ చందమామా, నీ
తిరిగే తిమ్మట లెల్లా దిక్కుల కెక్కెను చందమామా
వెరవున నీ వాకె వేగుఁజుక్క లైరి చందమామా, నీ
యిరవు కొండమీఁది యిక్కువ నుండ వో చందమామా ॥సారెకు॥

కళలైన నీ మోము కందువాడ నేల చందమామా, మా వా
రలిగి ని న్నొకటి పదారుగఁ జెప్పేరు చందమామా
పొలుపు నీ భావము పులు గరయుఁగఁ జిక్కె చందమామా, నిన్ను
నిలువునఁ బట్టిచ్చే నీటిలోపలిచొప్పు చందమామా ॥సారెకు॥

కాఁగిట శ్రీవేంకటపతివైనట్టి చందమామా, నన్నుఁ
గాఁగి కూడితివి కదలనీకవో చందమామా
పాఁగిన చెమటల పాలజలనిధి చందమామా, యింక
దాఁగ నేల నీవు దక్కితి విదె నాకు చందమామా ॥సారెకు॥ 516

శంకరాభరణం

కాంతలకుఁ బురుషులకుఁ గలదెల్ల నిందాఁక
నింత మీ యీపుడేల వేసటందాఁకా ॥పల్లవి॥

తాలిములు మేలిములు దగ్గరిన యందాఁక
చాలైన కుంటెనలు సతమైనదాఁకా
వాలుఁజూపుల సొలపువలలఁ జిక్కినదాఁక
జోలిమాటలు తమకు సొలసినందాఁకా ॥కాంత॥

అడఁకువలు మోనములు అలుక దీరినదాఁక
వడిగొన్న కోరికెలు వలసినందాఁకా
కడలేని జంకెనలు కైవసం బౌదాఁక
నుడివోని పంతములు నోపినందాఁకా ॥కాంత॥

రతివేళ మోహములు రాకొట్టి నందాఁక
అతనుభోగములు మే నలసి నందాఁకా
యితవైన శ్రీవేంకటేశ నీకును సతికి
తతి నిట్లఁ గూడ సంతము లయినదాఁకా ॥కాంత॥ 517

శ్రీరాగం

అలవి మీయీనజాణ లతివ లెల్లా
మెలఁతభావము లివి మెచ్చవలెఁ గాక ॥పల్లవి॥

యెదుటఁ గన్నులు సేసె నింతే కాక చూపులలో
కదలు గడించెనా కమలజుఁడు
పొదిగి యాతని నేమి పొగడే రందరూఁ గూడ
సుదతినేరుపులకే చొక్కవలెఁ గాకా ॥అలవి॥

నివ్వటిల్లు మెఱుఁగుల నెమ్మోము సేసేఁ గాక
నవ్వులు గడించెనా నలినజుఁడు
యివ్వల నిదేమి చూచే రిది యంతటాఁ గలదే
జవ్వనివిలాసము లెంచఁగవలెఁ గాకా ॥అలవి॥

రంగగుఁ జక్కఁదనము రాసి సేసేఁ గాక యీకె
సింగారము నించెనా చేరి యజుఁడు
ముంగిట శ్రీవేంకటేశు మోహించఁ జేసినట్టి
అంగన నింకా *గొనియాడవలెఁ గాకా ॥అలవి॥ 518

ముఖారి

నవ్వవద్దా వాకు నాకే నాయకుఁడ నిన్నుఁ జూచి
నవ్వులే కేరడములై నాఁటుకొనీఁ గాకా ॥పల్లవి॥

మెచ్చవద్దా నీ మేని మించుఁ జెమటలు చూచి
మెచ్చఁబోతే వెంగెములై మెఱసీఁ గాకా
కుచ్చవద్దా కాఁగిట నీ కుంకుమ చెక్కులు చూచి
కుచ్చిన నీ కిది నీకుఁ గోపమయ్యీ గాకా ॥నవ్వ॥

తిద్దవద్దా నీ కురులు దిమ్ముఁజెదరులు చూచి
తిద్దఁబోతే మోము సిగ్గుదేరీఁ గాకా
వొద్దనఁగా వలదా వుస్సురసురులు చూచి
వొద్దంటే నీకు నది వొచ్చమయ్యీఁ గాకా ॥నవ్వ॥

మొక్కవద్దా నీవు సేసేమొరఁగు రతుల కెల్లా
మొక్కితేనే మర్మములు ముట్టీఁ గాకా
చెక్కు నొక్క వలదా శ్రీవేంకటేశ నా
చెక్కు ముట్టితే మఱపు చిమ్మిరేఁగీఁ గాకా ॥నవ్వ॥ 519

సామంతం

సారె నాచే వెళ్ళనాడించఁగ నేల
మేరతో నిలుపవయ్య మేటి నీ గుణములు ॥పల్లవి॥

రే.పా. *గొన్నియాడ

కన్నవారిమానములు గనుగొన్న చూపులనే
పన్ని నన్నుఁ జూడకురా పచ్చిరోఁతలు
యిన్నిటా నీ కితవైతే నివి యింకఁ గొలనిలో
కన్నెలకు నీకుఁ దగుఁగాకరి యీ పనులు ॥సారె॥

సంగతి నెంగిలివోవి చవిగొన్న నీ నోట
అంగవించి మాతో మాటలాడకువయ్య
వెంగలి యీపను లెల్ల వేడుకైతే నల్లనాటి
అంగడి కుబ్జకు నీకు నమరు నీచేఁతలు ॥సారె॥

అందరివలెనే గోర నంటకుర నీవు నన్ను
విందవై కూడితివి శ్రీవేంకటేశుఁడ
కెందమ్మిరేకులలోనిగోరలు రుకుమిణిచే
నందుకొన్న యీ నీకు నాకెకునే తగునా ॥సారె॥ 520

97 వ రేకు సామంతం

ఏమి సేతు నెంత సేసే నిదేమే వీఁడు
నామోము వంచుకొని నవ్వుతా నుందాననే ॥పల్లవి॥

జవ్వనముమీఁదుకట్టి జాజఅనే నోముఁగాను
యెవ్వఁడే వీఁడు నామోవి యెంగిలి సేసేని
యివ్వల నా మొకమోట మేమీ ననఁజాల కిట్టే
నివ్వెఱఁగుపడి యీడ నిలుచున్నదాననే ॥ఏమి॥

నిక్కుఁగుచగిరులను నిండు బోనాలు వోయఁగ
యిక్కువ లంటుకొనీ నేఁడెవ్వఁడే వీఁడు
యెక్కువ కళలు సోఁకి యిచ్చకము మానలేక
చెక్కిటిచేతితోడ సిగ్గున నుందాననే ॥ఏమి॥

సింగారము మేనఁ బూని చేరి తపము సేయఁగ
నంగవించి చెట్టవట్టీ నదేమే వీఁడు
యింగితపు శ్రీవేంకటేశుఁడే వీఁ డనఁగాను
చెంగటనే సంతసించి చెలువై యున్నదానను ॥ఏమి॥ 521

ముఖారి

ఇంతేపో కలిగినది యే కాలము
కంతుఁడు సేసినమాయ కలకాలము ॥పల్లవి॥

కాటుక నీ కన్నుచూపు కలికిపైఁ జల్లితేనే
గాటము విభునికి జీఁకటికాలము
పాటపాట నవ్వు మోవిఁ బాడ నటు నవ్వితేను
నీటున నీపతికి వెన్నెలకాలము ॥ఇంతే॥

కాంత పొలయలుకఁ గాఁక లటు చిమ్మితేను
సంతమైన ప్రియునికి వేసవికాలము
అంతలో రమణుని నీ వాదరించి దగ్గరిన
పంతల నీ చెమటల వానకాలమూ ॥ఇంతే॥

రతుల శ్రీవేంకటేశు రమణి నీ వుండితే
మితిలేని జవ్వనపు మేలుగాలము
సతి నీ మోవితేనె చవి చూపితేనే స
మ్మతుల నాతనికి నామనికాలమూ ॥ఇంతే॥ 522

**సామంతం**

ఎవ్వ రెవ్వ రేమనినా నేమాయనే
పువ్వు బువ్వే కాయ గాయే *పూప దప్పీనా ॥పల్లవి॥

కొండలకు మారుకొన్న కుచములు పైఁడి
కుండలంటే కడుంగడు కొంచము గాదా
అండ నుండే చెలు లెల్లా నంతర మెఱుఁగకున్న
నుండరమ్మా వాని కేమి వొచ్చ మయ్యీనా ॥ఎవ్వ॥

వొద్దికఁ జందురుకంటే నుదుటైన నెమ్మోము
అద్దమంటా నాడుకొంటే నందము తానా
పొద్దువోక చెలు లెందుఁ బోలిచిన తమలోని
సుద్దు లింతే కాక వానిసొంపు దప్పీనా ॥ఎవ్వ॥

---

రే.పా. *పూఁప

పుత్తడిబొమ్మవంటి పొలఁతి నిందరు జూ
చిత్తరువు పతిమంటే జిగి దప్పీనా
చిత్తగించి చెలిఁ గూడే శ్రీవేంకటపతి
సుత్తపుసింగారాలు కొత్త లయ్యీనా ॥ఎవ్వ॥ 523

ఆహిరి

కలలోన నీ రూపే కాయములో నీరూపే
వెలి నిన్నుఁ బాసి నను వేగించు టెట్టురా ॥పల్లవి॥

ముంచి నీ మొగమునఁ గట్టిన ట్టయ్యీ
మించు నాలుగుచేతుల మెఱుఁగులు దలఁ పయ్యీ
మంచి నీ పాదము లివె మతిలోనఁ బాయ విపే
యుంచుకంతా మఱవలె నెట్టు ధరియించేరా ॥కలలో॥

కట్టిన చంద్రగావి కఠారిమొలకట్టు
పెట్టిన వొడ్డాణము ప్రేమములు రేఁచీని
మట్టు నీ చక్కదనాలు మర్మములు గలఁచీని
నెట్టన నే నిన్నుఁ బాసి నిలుచుట యెట్టురా ॥కలలో॥

వుదరబంధము నాభి వొప్పనున్నఁ దిరుమేను
తుద నలమేలుమంగతోడివురము
యిదే శ్రీవేంకటేశ ని న్నెగపోసి దిగపోసి
పొదిగి యిట్టే కూడకపోవ నెట్టువచ్చురా ॥కలలో॥ 524

ముఖారి

అంగన విభుఁగూడే దది యేకాలమొ కాక
అంగజుని కిది గాల మాయనో కాక ॥పల్లవి॥

చెలియచెంపలనుండి సేవంతిరేకులే రాలె
అలరువసంతకాల మాయనో కాక
కలికికన్నులనుండి కన్నీటిబొట్లు రాలె
యెలమి వానకాల మిదియో కాక ॥అంగన॥

కాంతవిరహపుమేనఁ గాఁకలయెండలు గాసె
యింతలో వేసవికాల మిదియో కాక
పింతపులకమొగము వెన్నెలతేటలు గాసె
యింతట శరత్కాల మిదియో కాక ॥అంగన॥

శ్రీవేంకటేశుఁ జూచి సిగ్గు లీ కామిని చిందె
యీవేళ హిమంతకాల మిదియో కాక
భావించి యీతనిఁ గూడ పయ్యద మేనఁ గప్పె
ఆవటించు చలికాల మదియో కాకా ॥అంగన॥ 525

శంకరాభరణం

చూడ (జూడ నింతలోనే సుక్కురారమునాఁడు
ఆడ నీడ విభవాలే అమరె దేవునికి ॥పల్లవి॥

మేటిపాలజలధిలో మీఁగడ లంటెనో కాని
పీటనే దొంగిలినట్టి వెన్న లంటెనో
నాటుక యాకాశగంగమరు గంటెనో యనఁగ
ఆటలఁ గర్పూరకాపు అమరె దేవునికి ॥చూడ॥

శిసువులఁ దెచ్చునాఁడు చీఁకటి యంటెనో కాని
ముసలక కరిఁ గాచేమద మంటెనో
సుసరాన నీలి*కాసెసాగ టంటెనో యనఁగ
అసుదై పుణుఁగుకాపు అమరె దేవునికి ॥చూడ॥

పరమతేజంబైన ప్రభలు చల్లెనో కాని
వురము శ్రీసతియున్న వొరపు లివి
అరిది శ్రీవేంకటేశు కలమెలుమంగతోడ
అరలేక సొమ్ము లెల్ల నమరె దేవునికి ॥చూడ॥ 526

98 వ రేకు సామంతం

ఇన్నిటికి మూలము యీతనిరూపు
యెన్నఁగనుపమలకు నిరవైన ట్లుండె ॥పల్లవి॥

---

*రే పా. కాశ

కమలనాభునికి కప్పురకాపు మేన
  సముచితముగఁ బైపై చాఁతినపుడు
  అమృతము దచ్చేవేళ నట్టే మేనఁ దుంపుర్లు
  తమితోడ నిండుకొని దట్టమైన ట్లుండె ॥ఇన్ని॥

దైవశిఖామణికి తట్టుపునుఁగు మేనను
  చేవమీఱ నించి సేవ సేసేయప్పుడు
  వేవేలుగా యమునలో వేమారు నీఁదులాడఁగా
  కావిరి కాళిమ నిండాఁ గప్పినయ ట్లుండె ॥ఇన్ని॥

అలమేలుమంగతోడ నట్టే శ్రీవేంకటపతి
  కెలమితో సొమ్ము వెట్టి యెంచినపుడు
  కులికి గొల్లెతలను కూడఁగా గుబ్బలమీఁదఁ
  గల పసపెల్లా వచ్చి కమ్ముకొన్న ట్లుండె ॥ఇన్ని॥ 527

దేసాళం

ఇందుకే కాఁబోలు నీవు యిట్టే యవధరించేవు
  కందువ లన్నియు నీమై గనియైన ట్లుండె ॥పల్లవి॥

హరి నీవు కప్పురకా పవధరించేవేళ
  విరివిగా నిందరు భావించి చూచితే
  తరుణుల నవ్వు లెల్లా దట్టమై నీ మేనిమీఁద
  పెరిగి పెరిగి యిట్టే పేరినయ ట్లుండె ॥ఇందు॥

భువనేశ నీవు తట్టుపునుఁగు చాఁతుకొనఁగ
  యివల నాదాను లెల్లా నెంచి చూచితే
  కవగూడె నీ సతుల కనుచూపు లెల్లాను
  తివిరి నీ మేనిమీఁద తిరమైన ట్లుండె ॥ఇందు॥

శ్రీవేంకటేశ నీచెలి యలమేల్మంగతో
  తావున మెఱసేది నేఁ దలఁచితేను
  కోవరపు గొల్లెతల గుబ్బలకుంకుమనిగ్గు
  వేవేలయి నీయం దచ్చువేసినయ ట్లుండె ॥ఇందు॥ 528

శంకరాభరణం

చేతు లెత్తి మొక్కరమ్మ చేరి యార తెత్తరమ్మ
యేతులే బూమెల్లా నిండె నీ దేవదేవునికి ॥పల్లవి॥

తతిగొని పన్నీటిధారలు పై నించి నించి
సతముగాఁ బెద్దలు మజ్జన మార్చఁగా
అతివలచనుఁగొండ లంగము లొత్తినందుకు
యితవులై తోఁచె నేఁడు యిందిరాపతికి ॥చేతు॥

కప్పురపుధూళి మేనఁ గలయఁగ గంపెఁడేసి
నెప్పున సందుసందుల నిగిడించఁగా
చొప్పులెత్తి గొల్లెతల చూపులు దాఁకినీ కుమ్మె
లప్పు డన్నియును గప్పినందువల్ల హరికి ॥చేతు॥

తట్టుపుణుఁ గలఁది యందపు టలమేలుమంగ
నట్టె వురముమీఁద నమరించఁగా
నెట్టనఁ బచ్చిసేసిననెలఁతల చేఁతలలో
చిట్టకము లెల్లాఁగప్పె శ్రీవేంకటపతికి ॥చేతు॥ 529

బౌళి

ముగురువేలుపులకు మూల పితఁడు
జిగిమీఱి నెదుటను సేవించరే ॥పల్లవి॥

అంచలఁ బన్నీటిబిందె లందుకొని యిందరును
నించి మజ్జనము దేవునికిఁ జేయఁగా
వంచి సముద్రముమీఁద వానలు గురిసినట్టు
పొంచి యన్నిటాను ఉప్పొంగుచు నున్నాఁడు ॥ముగురు॥

పచ్చకప్పురము మేనఁ బలుమారు మెత్తఁగాను
తచ్చి పున్నమచంద్రుఁడే తానై వున్నాఁడు
అచ్చపుఁ దట్టుపుణుఁగు ఆమీఁదఁ బుయ్యఁగాను
నిచ్చఁ గల్పకతరువునీడయై వున్నాఁడు ॥ముగురు॥

అలమేలుమంగతోడ నన్ని సొమ్ములు నించఁగా
పలు పంచవన్నెల సంపద యైనాఁడు
యెలమి శ్రీవేంకటేశుఁ డిన్నిటాఁ బ్రతాపించి
కులికి పుణ్యాల కెల్లా గురియైనాఁడు ॥ముగురు॥ 530

లలిత

మహి మెల్లాఁ దొప్పఁ దోఁగె మజ్జనవేళ
సహజ శృంగారాలు జడిసె శ్రీపతికి ॥పల్లవి॥

ముత్తేలవాన లెల్ల ముంచి కురిసినయట్టు
హత్తి పన్నీట జలకమాయ హరికి
తత్తరానఁ దెల్లమొయిలు తనుఁ బొదిగినయటు
కొత్తగాఁ గప్పురకాపు గుప్పిరి దేవునికి ॥మహి॥

నీలపుఁబేరు లెల్లా నిండాఁ గట్టినయట్టు
తేలఁ దట్టుపుణుఁగు మెత్తిరి పతికి
ఆలరి మెఱుఁగుఁ దీగె లలముకొనినయట్టు
కోలుముందై సొమ్ములెల్లా గుప్పిరి విష్ణునికి ॥మహి॥

పెక్కు నవరత్నములు పెద్దరాసి వోసినట్టు
యెక్కువ దండలు గట్టిరి మురారితికి
వొక్కట నలమేలుమంగ నురమునఁ గట్టి రిదె
చిక్కని నవ్వులు మించె శ్రీవేంకటేశునకు ॥మహి॥ 531

మలహరి

ఏకతాన వున్నవాఁడు యిదివో వీఁడె
చేకొని మొక్కరో మీరు చేతులెత్తి యిపుడు ॥పల్లవి॥

మంచి మంచి పన్నీట మజ్జన మవధరించి
పంచమహావాద్యాలతో పరమాత్ముఁడు
అంచలఁ గప్పురకాపు అంగముల మెత్తుకొని
కొంచక నిలుచున్నాఁడు గోణాముతోడను ॥ఏక॥

తట్టుపుణుఁ గామీఁద దట్టముగ నించుకొని
  తెట్టలై వేదనాదాల దేవదేవుఁడు
  గుట్టుతోడ సొమ్ములెల్లా గుచ్చి కుచ్చి కట్టుకొని
  వెట్టదీర సురట్ల విసరించుకొంటాను ॥ఏక॥

తనిసి యలమేల్మంగఁ దాళిగాఁ గట్టుకొనె
  వెనుకొని యిదెవో శ్రీవేంకటేశుఁడు
  మునుకొని యారగించి మూఁడులోకములు మెచ్చ
  చనవరిసతులతో సరసమాడుతాను ॥ఏక॥ 532

99 వ రేకు దేసాళం

చిక్కని సింగారరాయ శ్రీవేంకటేశ నీకు
  అక్కన నున్న తరుణి యన్నియునుఁ గాదా ॥పల్లవి॥

యింతిచూపువెన్నెలలు యిటు నీపైఁ బోసితేనే
  కాంతి నీ కదే కప్పురకాపు గాదా
  సంతాన గిన్నెలతోడి పచ్చకప్పురపుధూళి
  యింతయు నీమై నలఁదే విది గొంతవలెనా ॥చిక్కని॥

చెలిబొమ్మజంకెనల చీఁకటిపైఁ బోసితేనే
  కలిమి నదే పుణుఁగుకాపు గాదా
  పలు భరణులతోడిపచ్చితట్టుపుణుఁ గెల్లా
  నిలువున నలఁదేవు నీకు నిది వలెనా ॥చిక్కని॥

వనిత మేనికాంతులు వడి నీపైఁ జిమ్మితేనే
  ననిసి నీ కవే పెక్కుసొమ్ములు గావా
  అనుగు శ్రీవేంకటేశ అలమేలుమంగఁ గూడి
  తనియ సొమ్ము వెట్టితి తగు నిది నీక ॥చిక్కని॥ 533

రామక్రియ

ఏమి సేతు నామనసు యెందుకు నోడఁబడదు
  కామునికంటికి నింత ఘనమైతిఁ గా ॥పల్లవి॥

అడుగఁబో వెంగెము లాతని మొగము చూచి
 ఆడలేఁ బో వానిచిత్త మది నొచ్చుఁగా
 కూడుదునో పానుపుపై కొంగువట్టి తీసతని
 కూడితే నామతిలోనిగుట్టు గనుఁగా ॥ఏమి॥

అలుగుదునో నేను అతఁడు పైకొని రాఁగా
 అలుగఁబో వానిఆయము సోఁకుఁగా
 పిలుతునో ఆతని పేరుకొని నే నిట్టె
 పిలిచితే నాలోని బీరమెల్లాఁ బోవుఁగా ॥ఏమి॥

చిమ్ముదునో కొనగోర శ్రీవేంకటేశ్వరుని
 చిమ్మలేఁబో ఆతనిమై చిల్లులౌఁగా
 వుమ్మడి నూరకుందునో వుడివోని రతులలో
 ఉమ్మగిలి యట్లయితే వోటమి పైఁ బడుఁగా ॥ఏమి॥ 534

రామక్రియ

అంపఁగల వెల్లా నంపె నతనిరాకకుఁ జెలి
 చెంపజాఱుఁదురుముల చిఱునవ్వు లంపె ॥పల్లవి॥

కాంత దనరమణునికడకుఁ జెలియ నంపె
 వింతకనుచూపులు వెంటనే యంపె
 మంతనాన నెదురుగా మనోరథము లంపె
 పంతపుఁ గన్నీట యర్ఘ్యపాద్యము లంపె ॥అంప॥

పిలిచి తెమ్మని పతిపేరిట లేఖ లంపె
 వెలిఁ దనయడుగులు వెంటనే యంపె
 నెలవయి వేగిరాన నిట్టూర్పుగాలి నంపె
 అలర నాందోళపు టందలము లంపె ॥అంప॥

కాఁగిటికిఁ గరములఁ గైకోలు వీడె మంపె
 వీఁగిన గోరిచంద్రుల వెంటనే యంపె
 రాఁగి శ్రీవేంకటపతి రతిఁ గూడి యీ చెలి
 లోఁగిన సిగ్గుల నెల్లా లోలోనే యంపె ॥అంప॥ 535

రామక్రియ

ఇంతి నీపై మోహ మెటువంటిదో కాని
కాంతుఁడవు నీ మనసు గరఁగించె నిపుడు ॥పల్లవి॥

మదతి వి న్నల్లార్చి చూచె నొకచూపు
అదనఁ దేలించి చూచె నది యొకచూపు
పుదుటు నాటఁగఁ జూచె నొరసి నొకచూపు
వెదచల్లి చూచె నొకతి వేగిరపుచూపు ॥ఇంతి॥

సొగసి నిను జంకించి చూచె నొకచూపు
అగలించి చూచె నొక అందపుఁజూపు
తగిలి వెంటనే గోర్పి(?)తగఁ జూచె నొక చూపు
జిగిదీర సొలసి చూచెను నొక్కచూపు ॥ఇంతి॥

సొరిదిఁ దోరణముగాఁ జూచె నొకచూపు
అరమోడ్చి చూచెనొక అనువగుఁజూపు
సొరిది నూరక కులికి చూచె నొకచూపు
సిరులపైఁ బార నటు చిమ్మె నొకచూపు ॥ఇంతి॥

చొనిపి నినుఁ జట్టుగాఁ జూచె నొక చూపు
చెనకి మగిడించి చూచె నొకచూపు
జానిగి పిగ్గున వంచి చూచె నొకచూపు
పెనఁగుచునే మిగుల జళిపించె నొకచూపు ॥ఇంతి॥

చొక్కముగ మగిడించి చూచె నొకచూపు
లెక్కించి మై నివాళించె నొకచూపు
ఇక్కువల శ్రీవేంకటేశుకౌఁగిటఁ గూడి
కక్కసపుఁ దమకములఁ గదిసె నొకచూపు ॥ఇంతి॥ 536

శ్రీరాగం

నేఁడే పెండ్లివేళ నేఁడే నాగవల్లి
ఆడుచు సోబానఁ బాడు మనరే చెలులాా ॥పల్లవి॥

కనకాంబరుఁ డతఁడు కనకకుచగిరి యీకె
కొనబుగల యిద్దరికిఁ గూడెఁ బొంతనము
వనజనాభుఁ డతఁడు వనజలోచన యీకె
ఘనమైన కంకణము గట్టరే చెలులు ॥నేఁడే॥

నీలవరుఁ డతఁడు నీలకుంతలి యీకె
చాలుకొని యిద్దరికి జంట దగును
ఆలరైన శంఖధరుఁ డతఁ డీకె కంబుకంఠి
యీ లీల నారతులు యెత్తరే చెలులు ॥నేఁడే॥

జలధిశాయిని యతఁడు జలధికన్నెక యీకె
కలిగె నిద్దరికి నొక్క కైవాడము
అలరు శ్రీవేంకటేశుఁ డతఁ డీకె మహాలక్ష్మి
వెలయుఁగల సిరి దీవించరే చెలులు ॥నేఁడే॥ 537

రామక్రియ

ఎగ్గు లేల తప్పు లేల యిందులోనే రమణుఁడ
నిగ్గుల మెఱుఁగులలోన*నెర సున్నదా ॥పల్లవి॥

చిగురుమోవి గనక జిగి నల్లాడెనో కాక
మగువ నిను గొణఁగి మాటాడెనా
వొగిఁ గన్నుఁగలువలు మొగి విరియవో కాక
సొగసి నీతో నలిగి చూడ దాయనా ॥ఎగ్గు॥

తతిగాక ముఖచంద్రోదయము గాదో గాక
అతివ నీ కవ్వలిమోమై యుండెనా
సతి నవ్వువెన్నెలలు చకోరాలంటెనో కాక
వతి నీవు నవ్వఁగాను నవ్వకుండెనా ॥ఎగ్గు॥

బాహులత లటుగాన పైఁ బారెనో కాక
సాహసించి నీరతిని జవ మీరేనా
యీహల శ్రీవేంకటేశ యిటు నీవు గూడఁగాను
మోహపుగో రంటెను మొన చూపెనా ॥ఎగ్గు॥ 538

---

రే పా *నెరుసు

100వ రేకు హిజ్జిజి

వెగటాయనో కాక విరసమో తమలోన
చిగురుఁ గైదువవాఁడు చేసినట్టి మాయలో ॥పల్లవి॥

వెన్నెలలు గోలుఁ గాక వేడుకఁ జకోరాలు
వెన్నెల లుమియఁజొచ్చే విధ మేఁటిదే
సన్నపుఁదుమ్మెద లెల్లా జలజమే చేరుఁ గాక
సన్నల నొకటొకటి జారిన దేఁటిదే ॥వెగటా॥

జలమును లత లెల్లా సరి దాఁ జేకొనుఁ గాక
జలము తాఁ గుమ్మరించే జాడలేఁటికే
మెలుపుసంపెంగ వుమీఁదగాలి మించుఁ గాక
పొలసి సంపెంగలోనఁబొడమునాగాలి ॥వెగటా॥

జక్కవలుజంటగూడిసమ్మతించుఁగాక నేఁడు
జక్కవ లొండొకటితో జరసీ నేమే
యెక్కువ శ్రీవేంకటేశుఁ డింతితోఁ గూడఁగ నేఁడు
వక్కణించుఁ దొల్లింటివలె నాయఁ గాలమూ ॥వెగటా॥ 539

రామక్రియ

నీకు నిచ్చకమాడనేర్తుఁగాక యిట్లయినఁ
గాక నీ కెదురాడఁగలనా నేను ॥పల్లవి॥

చలివిడిచి నాయకుని సాదించుఁ గడు నొకతె
అలరి తను నెడసితే నలుగు నొకతె
వొలసి నొల్లమియ్యైన వొగిఁ గోపగించు నొకతె
నిలిచి యింతటిపనికి నేర్తునా నేను ॥నీకు॥

సరవి దప్పిన విభుని జంకించుఁ గడు నొకతె
సరసంబు లాడితే జరయు నొకతె
వరుస వం తెడలినను వాదించు మఱి యొకతె
పరగ నింతేసి కొడఁబడుదునా నేను ॥నీకు॥

అంకంపు రతులలో నలయించుఁ బతి నొకతె
మంకుమర్మపుఁ గళల మఱచు నొకతె
యింకేల శ్రీవేంకటేశ కూడితివి నను
వుంకువల వెనకఁ దడవుదునా నేను ॥నీకు॥ 540

నాదరామక్రియ

వలసి నొల్లమి గాదు వనిత మోహం బిదియే
అలుక గాదొ విభుఁడ అతివఁ జేకొనువిూ ॥పల్లవి॥

కప్పురము నీ వంపఁగాఁ జూచి మా రమణి
దప్పితో గాలిమంటపము దూరె
అప్పటి దవ్వులనే అద్దంబు గని మోము
దిప్పి ముత్యాలపందిరి కేఁగెను ॥వలసి॥

చలివేఁడి తేనియలు సతికి నీ వంపఁగా
నెలమితోఁ బువ్వుఁబొదరింటి కేఁగె
ములువాఁడి ననవిరుల మొగి మఱియు నంప్పఁగా
దెలిసి నీలపుదోమతెర మాటు కేఁగె ॥వలసి॥

యింతలో శ్రీవేంకటేశ చిగురుఁ గిల్లాకు
కాంత కియ్యఁగా మదనుగరిడి చేరి
దొంతి తామెరలు తోడుతనే చూపఁగా
సంతసంబున చంద్రశాలలో నిలిచె ॥వలసి॥ 541

వరాళి

దినదినము నిట్ల నెడతెగకుండ సన్న సేసే
ఘనయు నాయకు నింక నెట్టు దెలిసేదే ॥పల్లవి॥

కనుఁగొనల నొకదినము కాంత యిక్కువ చెప్పె
దిన మొకటి మోమునను తిరుగఁ జెప్పె
వొనర నధరమున వేరొకదినము గుఱి చెప్పె
పొనిగి రమణునిఁ జెలియు పొద్దులే కడపె ॥దిన॥

నడుమ నొకదినము చిన్నాణమునఁ బొందు చెప్పె
దిడువుఁగుచముల నొక్కదినము చెప్పె
తొడరి కొనగోరికాంతుల నొకదినము చెప్పెఁ
గడుఁజెలియు పతి కిట్లఁ గాలమే జరపె ॥దిన॥

గమనముల నొకదినము కలయుపా ద్దికగించె
అమర నిదే శ్రీవేంకటాధిపునకు
సమరతుల సరసముల సకలరతిబంధముల
కమలముఖి యాతనికిఁ గందువలే తెలిపె ॥దిన॥ 542

## ఆహిరి

సేసే దే మిక మన మిటు చెలియకు నుపచారంబులు
సేసల రమణునిచిత్తమే *శేఖర మిఁక నేమే ॥పల్లవి॥

కప్పుర మిచ్చిన నంటదు కామిని దన మదనాగ్నుల
నిప్పులమీఁదటఁ గప్పిన నిగురదే యంటాను
పుప్పొడిచల్లిన నులికి పువ్విలుతుని వెడదాడికి
వుప్పర మెగసి దుమ్మనీ నో చెలి యిది యేమే ॥సేసే॥

కాంతకు కస్తురి యిచ్చిన కలఁగి తనమది ముంచిన
చింతల చీఁకటి లోపలి సిలు గిది యంటాను
వింతగు వెలివము గప్పిన వేసవివెన్నెలనురుగులు
పొంతట పైఁ గప్పె ననచు పొగిలీ నిది యేమే ॥సేసే॥

చందన మిచ్చిన నొల్లదు సతి యిటు వలపుల నూఁదిన
మందులు ముద్దగఁ జేసిన మాయ లి వంటాను
యిందునే శ్రీవేంకటపతి యీసతి నింతటఁ గూడఁగ
ముందును వెనకయుఁ దెలిసెను మోహం బిది యేమే ॥సేసే॥543

రే. పా. *శేకర

ముఖారి

ఇల నట్లనే కదా యెక్కువలుఁ దక్కువలు
కలవెల్ల భువి నిందు ఘనతలే కలిగే ॥పల్లవి॥

నడుము సన్నంబైన నలిఁ బిఱుఁదు ఘన మాయ
జడిసి కలిమికి లేమి సరికి సరియే
అడుగులే చిగురు గోళ్లందునే చేఁ గాయ
పడఁ తి చలిమికి బలిమి పైపైనే కలిగే ॥ఇల॥

కొనచూపుదెలుపైన కొప్పు గడు నలుపాయ
నినుపుఁజీఁకటికి వెన్నెలకు సరియే
వనితమోవియే చిగురు వ్రజాలే పలువరుస
ననిచి మృదువుకు వాఁడి నవ్వుచునే కలిగే ॥ఇల॥

చెలియ మతిమఱపైన చేఁత లధికం బాయ
కలయికలు వెలయికలు గడఁగి సరియే
వలచి శ్రీవేంకటేశ్వరుఁ డింతిఁ గూడఁగా
తలఁపునకుఁ దలఁపునకు తగులంబుగలిగే ॥ఇల॥ 544

# సూచిక ౧

## సంకీర్తన రాగముల అకారాది సూచిక

| రాగము | | సంకీర్తనల సంఖ్యలు |
|---|---|---|
| ఆహిరి | — | 16, 17, 22, 34, 62, 76, 90, 96, 98, 105, 108, 119, 121, 165, 180, 194, 208, 212, 238, 240, 242, 250, 260, 264, 278, 294, 331, 333, 349, 350, 366, 369, 373, 375, 382, 416, 429, 443, 457, 465, 475, 484, 495,513, 516, 524, 543. |
| కన్నడగౌళ | | 150, 188, 218. |
| కన్నడబంగాళం | — | 124. |
| కాంబోది | | 55, 74, 99, 142, 145, 147, 158, 179, 214, 241 244, 259, 336, 356, 367, 383, 428, 433, 439, 466. |
| కేదారగౌళ | | 10, 60, 91, 170, 190, 314. |
| కొండమలహరి | | 43, 45, 66. |
| గుండక్రియ | | 285, 288, 394. |
| గౌళ | — | 134, 176, 225, 227, 481. |
| తెలుగుకాంబోది | — | 361. |
| దేశాక్షి | — | 232, 434, |
| దేసాళం | — | 13, 14, 44, 131, 139, 153, 256 306, 370, 400, 403, 405, 442, 445, 471, 493, 505, 528, 533. |
| ధన్నాసి | — | 233, 308, 503. |

వాదరామక్రియ — 7, 28, 35, 50, 57, 97, 168, 209, 213, 224, 236, 262, 271, 437, 451, 454, 541,

నారాయణి — 154.

పాడి — 11, 21, 31, 32, 38, 49, 52, 58, 84, 117, 123, 136, 137, 141, 146, 148, 149, 164, 195, 196, 201, 249, 253, 284, 298, 300, 307, 309, 312, 322, 330, 334, 365, 368, 380, 401, 426, 444, 450, 452, 458, 494, 502,

భౌళి — 19, 26, 87, 88, 101, 198, 203, 230, 265, 273, 321, 417, 469, 498, 509, 510, 514, 530.

భైరవి — 9, 71, 79, 109, 126. 133, 157, 159, 202, 220, 222, 237, 239, 243, 360, 399, 431, 459, 467.

మంగళకౌశిక — 27, 64, 152, 173, 318, 384.

మధ్యమావతి — 172, 235.

మలహరి — 234, 303, 496, 532.

మాళవశ్రీ — 266.

మాళవిగౌళ — 78, 104, 295, 515.

ముఖారి — 8, 24, 30, 51, 61, 65, 113, 116, 125, 132, 156, 162, 184, 193, 205, 217, 267, 272, 277, 290, 299, 304, 305, 311, 319, 329, 338, 339, 355, 362, 367, 385, 392, 393, 412, 414, 440,

446, 462, 463, 464, 473, 478, 490, 492, 519, 522, 525, 544.

మేచభౌళి — 160, 187.

రామక్రియ — 33, 67, 70, 94, 112, 114, 129, 143, 166, 169, 183, 199, 206, 211, 248, 268, 286, 296, 301, 310, 354, 363, 364, 365, 372, 386, 387, 396, 421, 432, 447, 449, 474, 482, 499, 501, 534, 535, 536, 538, 540.

రాయగౌళ — 111.

రీతిగౌళ — 40.

లలిత — 127, 223, 287, 289, 291, 316, 317, 436, 500, 531.

వరాళి — 15 20 39 53, 75, 89, 151 174, 189 197 219 246, 251, 281, 292, 324, 337, 358, 381, 435, 456, 461, 476, 542.

శంకరాభరణం — 2,4,6, 18, 23, 59, 63, 69, 100, 102, 140, 161, 167, 178, 191, 215, 245, 257, 258, 263, 270, 283, 297, 302, 327, 345, 347, 352, 353, 357, 359, 388, 390, 395, 406, 407, 415, 419, 4,20 422, 453, 455, 472, 477, 479 483, 487, 508: 511, 517, 526, 529,

శుద్ధవసంతం — 80, 95, 315, 504, 507.

శ్రీరాగం — 37, 42, 48, 81, 83, 85, 86, 92, 103,

107, 118, 122, 163, 185, 186, 200, 207, 252, 275, 279, 366, 408, 409, 411, 427, 460, 485, 497, 506, 518, 537.

సామంతం — 3, 12, 25, 29, 41, 47, 68, 72, 77, 82, 93, 106, 115, 120, 128, 130, 138, 192, 204, 210, 216, 221, 226, 228, 229, 254, 255, 269, 274, 276, 282, 313, 325, 332, 335, 340, 341, 342, 343, 344, 346, 348, 371, 376, 378 379, 391, 398, 402, 404, 410, 413, 418, 423, 424, 425, 430, 438, 441, 448, 480, 486, 491, 520, 521, 523, 527.

సాళంగం — 54, 280, 293, 320, 323, 326, 328, 351, 374, 377, 389, 397, 468, 489.

సాళంగనాట — 1, 56, 135, 144, 231, 470, 488.

సౌరాష్ట్రం — 73, 171, 175, 181, 182.

హిందోళం — 512.

హిందోళవసంతం — 177, 261.

హిజ్జిజి — 5, 36, 46, 110, 155, 247, 539

—✱✱—

## సంకీర్తనల అకారాది సూచిక


| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| అంగడి వేతురా వలపందరు | కన్నడగౌళ | 188 |
| అంగన నీపతి రపమాయ | ముఖారి | 116 |
| అంగన విభుఁగూడేదది | ముఖారి | 525 |
| అంటు ముట్టుకు నేనోప | శంకరాభరణం | 23 |
| అంటె తాననే గాక | హిజ్జిజి | 46 |
| అంటే నీవేమైనా | ఆహిరి | 17 |
| అంతచుట్టములానీకు | పాడి | 380 |
| అంతటి నాజన్మఫల | సామంతం | 410 |
| అంతటిది గాకుండితే | శ్రీరాగం | 83 |
| అంతనీకు వేడుకైతే | శంకరాభరణం | 178 |
| అంతర మెఱుఁగవు | కాంబోది | 214 |
| అంతవెల్లివిరిగా | భైరవి | 157 |
| అంతేపో మంచివాఁడ | ఆహిరి | 16 |
| అందరుఁ జూడఁగ | శ్రీరాగం | 86 |
| అందుకేపో నిన్నుఁ | సాళంగం | 389 |
| అందుకేమి దోసము | సాళంగనాట | 135 |
| అందుకే లోఁగేఁగాక | ఆహిరి | 121 |
| అందే తెలియరాదా | సామంతం | 480 |
| అంపఁగల వెల్లానంపె | రామక్రియ | 535 |
| అక్కడివారినే నీవు | ఆహిరి | 465 |
| అటుగానవుత్తము | సామంతం | 255 |
| అటువంటికాంత యీ | పాడి | 249 |
| అడిగితే నేమనునో | పాడి | 309 |
| అదెవంటశాలలోన | లలిత | 316 |
| అనరే యిట్టే యెనసి | కేదారగౌళ | 91 |
| అన్నియు మఱచితిఁబో | శంకరాభరణం | 69 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| అన్నిసింగారాలకు దా | ముఖారి | 490 |
| అన్ని సింగారాలు నీకు | సామంతం | 363 |
| అప్పటి నాకు మోహించే | హిజ్జిజి | 110 |
| అప్పటినుండి మనసు | కాంబోది | 383 |
| అప్పటి లేదని బొంకే | లలిత | 317 |
| అప్పటి సరసాలాడే | శంకరాభరణం | 63 |
| అప్పుడు నేనెంత గబ్బి | శంకరాభరణం | 420 |
| అప్పుడేమీ ననకుమీ | భైరవి | 202 |
| అమ్మేదొకటియును | పాడి | 284 |
| అయినప్పుడయ్యీఁగాని | శంకరాభరణం | 18 |
| అయ్యోమంచి తగవరు | ఆహిరి | 22 |
| అయ్యో యింకానేలే | నాదరామక్రియ | 28 |
| అలవిమీఱినజాణ | శ్రీరాగం | 518 |
| అవతారమందె నిదె | సాళంగనాట | 144 |
| ఆకె నే పోనే నడిగే | సామంతం | 344 |
| ఆఁటదాని బదుకింత | వరాళి | 89 |
| ఆఁటదాని యాసోదాన | హిందోళవసంతం | 177 |
| ఆడకే విచ్చేయు మనె | ఆహిరి | 375 |
| ఆడఁగలమాట లెల్లా | రామక్రియ | 365 |
| ఆడనుండేమి తగవు | కాంబోది | 158 |
| ఆడువారు కడుఁగోపు | పాడి | 31 |
| ఆతఁడంపిననే గాక | కొండమలహరి | 43 |
| ఆతనిచిత్తమెఱఁగీ | వరాళి | 246 |
| ఆతని నన్ను నన్నట్టే | ముఖారి | 24 |
| ఆతనిపై పరాకే | సామంతం | 398 |
| ఆతని మాటకు మీరు | భైరవి | 399 |
| ఆదిమ లక్ష్మి యతనికి | గౌళ | 510 |
| ఆన లేల పెట్టు కొనే | సామంతం | 82 |
| ఆపాటి కాపాటి అంతే | నాదరామక్రియ | 454 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| ఆపాటి చుట్టరికె మదే | సామంతం | 282 |
| ఆపెపై బత్తి గలుగుత | భైరవి | 222 |
| ఆపె సేసే మేలుకు | ముఖారి | 217 |
| ఆయడ నేమరితినే | శంకరాభరణం | 258 |
| ఆయనాయ నీడసరి | ముఖారి | 8 |
| ఆయలేరా యిప్పుడన్నీ | సామంతం | 228 |
| ఆయలేరే యేమి చెప్పే | మలహరి | 303 |
| ఆయెనాయెఁ జాలుఁజాలు | వరాళి | 435 |
| ఆసగదా మోసపుచ్చె | కాంబోది | 356 |
| ఆసోదకాఁడవు నీవన్ని | ముఖారి | 132 |
| ఇంకానా నాతో నిను | భౌళి | 265 |
| ఇంకాఁనెందా కా మాట | ఆహిరి | 475 |
| ఇంకా నేఁటికి జోలి | ఆహిరి | 98 |
| ఇంచుకంత పతిఁబాసి | భౌళి | 321 |
| ఇంటిదాననేఁదనకు | శ్రీరాగం | 163 |
| ఇంతకంటెనేమయ్యా | పాడి | 334 |
| ఇంతకంటె నేమిసేతు | ముఖారి | 113 |
| ఇంత కోపకేఁపోనే | ముఖారి | 362 |
| ఇంత కోపఁగలనా | భౌళి | 273 |
| ఇంత చాలదా నీకు | భైరవి | 467 |
| ఇంతటఁగాని గురుతు | పాడి | 149 |
| ఇంతటి నీ చక్కఁదన | సామంతం | 378 |
| ఇంతటి హరికిఁగాక | రామక్రియ | 482 |
| ఇంతనేర కుండిన | శ్రీరాగం | 42 |
| ఇంతయెఱుఁగకవున్న | పాడి | 312 |
| ఇంతలో నన్నుఁజూచి | సామంతం | 216 |
| ఇంతలో నిట్ల నైతే | ఆహిరి | 108 |
| ఇంతలో నీ రమణుఁడు | సామంతం | 418 |
| ఇంతలోనే వేగిరమా | గౌళ | 134 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| ఇంతవా డవు గాకుండి | ముఖారి | 184 |
| ఇంతసేయించేవాఁడ | సాళంగ | 397 |
| ఇంతసేసెనని యాపె | సామంతం | 3 |
| ఇంతిదేపో దివసము | వరాళి | 281 |
| ఇంతినీపై మోహమెటు | రామక్రియ | 536 |
| ఇంతినేలు కొంటి వింక | శంకరాభరణం | 167 |
| ఇంతియయిన ఫలము | ముఖారి | 65 |
| ఇంతిరో నీకేల చింత | నాదరామక్రియ | 50 |
| ఇంతిరో నీవున్న భావ | వరాళి | 324 |
| ఇంతులము నేమా మిమ్మి | సామంతం | 313 |
| ఇంతేపో కలిగినది | ముఖారి | 522 |
| ఇంతేసి కాకుసేసీ | మంగళకౌశిక | 173 |
| ఇందర మున్నారము | శ్రీరాగం | 122 |
| ఇందరికి నీవే గుటి | కాంబోది | 142 |
| ఇందరిచే నారడిపో | కాంబోది | 55 |
| ఇందరి మెచ్చించరాదా | సామంతం | 68 |
| ఇందరుఁదెలసినవే | పాడి | 368 |
| ఇందరును ఁజూడఁగా | సామంతం | 120 |
| ఇందాఁకా నెఱుఁగమైతి | సాళంగం | 320 |
| ఇందాఁకా నేడ నుంటి | కాంబోది | 74 |
| ఇందాఁకా విరహమున | పాడి | 146 |
| ఇందాకా తొల్లి మాటల | భైరవి | 71 |
| ఇందుకుఁగా గోపించ | వరాళి | 75 |
| ఇందుకు నీవాపెను | గౌళ | 225 |
| ఇందుకే కాఁబోలు నీవు | దేసాళం | 528 |
| ఇందుకే వెరగయ్యీ | శంకరాభరణం | 453 |
| ఇందు రమ్మంటేఁ జాలు | ముఖారి | 385 |
| ఇఇందు వేరైన దెల్లా | ఆహిరి | 350 |
| టుగాని వొడఁబాటు | గౌళ | 227 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| ఇటువంటి యాగడీని | ముఖారి | 193 |
| ఇట్టి గుణవంతురాలు | శంకరాభరణం | 257 |
| ఇట్టివే తనగుణాలు | రామక్రియ | 183 |
| ఇట్టే పొద్దు గడపీ | ఆహిరి | 90 |
| ఇతవు సేసినవారి | రామక్రియ | 33 |
| ఇది యొగ్గని చూడకు | నాదరామక్రియ | 271 |
| ఇది యేమి నీభావము | శ్రీరాగం | 207 |
| ఇదివిచారించవద్దా | సాళంగం | 351 |
| ఇదివో నీవొళ్ళమేలు | రామక్రియ | 166 |
| ఇదివో మన నేరుపులు | భౌళి | 417 |
| ఇద్దర మాడువారమె | సౌరాష్ట్రం | 73 |
| ఇద్దరము నిద్దరమే | పాడి | 164 |
| ఇద్దరి చుట్టరికేలు | ఆహిరి | 240 |
| ఇద్దరి జాణతనము | కేదారగౌళ | 314 |
| ఇద్దరి మీజగడాలు | కొండమలహరి | 66 |
| ఇన్నిటా దొరవు నీవు | రామక్రియ | 67 |
| ఇన్నిటా నాకుఁజుట్టా | రామక్రియ | 129 |
| ఇన్నిటా నేరుపరివి | నాదరామక్రియ | 7 |
| ఇన్నిటికి మూలము | సామంతం | 527 |
| ఇన్నియు నుండఁగ | భైరవి | 431 |
| ఇన్నియును నాయెఁ | కేదారగౌళ | 10 |
| ఇన్నియు నొక్కటొక్కటే | రామక్రియ | 363 |
| ఇన్నిసగినములు | శ్రీరాగం | 408 |
| ఇప్పటికాలమువారు | రామక్రియ | 70 |
| ఇప్పుడే యేలపెనఁగే | రామక్రియ | 199 |
| ఇప్పుడేల తమకము | వరాళి | 292 |
| ఇప్పుడేల పండఁబడే | శంకరాభరణం | 100 |
| ఇరవుగ నెఱుఁగుదు | శ్రీరాగం | 185 |
| ఇల నట్లనేకదా | ముఖారి | 544 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| ఇల్లాలిఁగనక నీ | లలిత | 223 |
| ఇవిగొన్ని నగుఁబాట్లే | శంకరాభరణం | 487 |
| ఈకె నేలపొమ్మనేవు | వరాళి | 219 |
| ఈ చనవు లీ వలపు | పాడి | 58 |
| ఈ దేవదేవుని | రామక్రియ | 501 |
| ఈ పాటికి పాటియెంత | శంకరాభరణం | 2 |
| ఈపె తోడి సాటికి | పాడి | 21 |
| ఈ రీతిఁదతి గొనెను | కేదారగౌళ | 190 |
| ఈ రీతి రాముఁడు | రామక్రియ | 372 |
| ఈ రీతి వలపులొక | ఆహిరి | 513 |
| ఈ వనితవాఁడవో నీ | గౌళ | 481 |
| ఉంగరము సీతవొద్ది | లలిత | 436 |
| ఊడిగపు చెలులార | పాడి | 502 |
| ఊరకున్న వారికేల | సామంతం | 335 |
| ఎంచిచూడవైతిగాక | బౌళి | 469 |
| ఎంతకు వచ్చెఁబనులు | దేసాళం | 403 |
| ఎంత గట్టువాయవే | పాడి | 148 |
| ఎంత చనవరియైన | ఆహిరి | 260 |
| ఎంత చనవరో కాని | సామంతం | 72 |
| ఎంతటి వివేకులైనా | సాళంగం | 280 |
| ఎంత తమకపడేవు | ముఖారి | 473 |
| ఎంత తమకమో | సౌరాష్ట్రం | 181 |
| ఎంత నేరుపరి యీపె | బౌళి | 198 |
| ఎంతలేదు తనసుద్దు | ఆహిరి | 333 |
| ఎంతలేదు తలపోఁత | కేదారగౌళ | 60 |
| ఎంతవేగిరకాఁడవు యేరా | ముఖారి | 339 |
| ఎంతవేగిరకా డవేమోయి | ముఖారి | 290 |
| ఎంతవేడుకో మోహ | పాడి | 307 |
| ఎంత వేసాలు సేసేవు | రామక్రియ | 268 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| ఎంతవొద్దు లేదు నీకు | ముఖారి | 446 |
| ఎంతవోరిచిన నెఱుఁగ | బౌళి | 87 |
| ఎందుకెందుఁ బోలిచే | రామక్రియ | 474 |
| ఎందుకైనా నిచ్చగించీ | ఆహిరి | 484 |
| ఎక్కడ నున్నదో యెప్పుడు | వరాళి | 461 |
| ఎక్కడ నెఱుఁగ మమ్మ | వరాళి | 476 |
| ఎక్కడి కెక్కడి సుద్దులే | ముఖారి | 272 |
| ఎక్కడి మాయామృగమేల | పాడి | 322 |
| ఎగసక్కెములుగావు యేల | పాడి | 401 |
| ఎగసక్కెలకే వచ్చినెంత | ముఖారి | 329 |
| ఎగ్గులేల తప్పులేల | రామక్రియ | 538 |
| ఎటువంటి మచ్చికలో | మధ్యమావతి | 172 |
| ఎటువంటి మోహమో యింతి | భైరవి | 239 |
| ఎటువంటి మోహమో యింతి | సాళంగనాట | 1 |
| ఎట్టు గెలువఁగఁగల | సౌరాష్ట్రం | 171 |
| ఎట్టువలసినా వచ్చు | సామంతం | 486 |
| ఎదురు గొసరితేనుయేది | సామంతం | 413 |
| ఎదురు గొసరితే యేది | శంకరాభరణం | 102 |
| ఎదురు రానైతినంటా | నాదరామక్రియ | 57 |
| ఎదురైన మాత్రమున | సామంతం | 41 |
| ఎన్నటి కెన్నటి పొందు | రామక్రియ | 114 |
| ఎన్నినేరుచు కొంటివి | హిందోళవసంతం | 261 |
| ఎన్నిమహిమల వాఁడే యీ | శుద్ధవసంతం | 507 |
| ఎన్నిరూపులైనాఁజూప | లలిత | 500 |
| ఎప్పుడు నీవోజ లిఁక | దేసాళం | 14 |
| ఎమ్మెకాఁడవై తిరుగ | శుద్ధవసంతం | 80 |
| ఎరపరికము లింక | శ్రీరాగం | 103 |
| ఎఱుకమఱపు లేదా | ఆహిరి | 366 |
| ఎఱుకో మఱపో యెట్టి | సామంతం | 424 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| ఎఱుఁగక నిను సోల | సామంతం | 423 |
| ఎఱుఁగఁడనవచ్చునా | దేసాళం | 153 |
| ఎఱుఁగమైతి మయ్య | వరాళి | 151 |
| ఎవ్వతెకు మోహించినా | సామంతం | 341 |
| ఎవ్వరికి వలతువే | శంకరాభరణం | 479 |
| ఎవ్వరిసాకిరినేమి | మాళవిగౌళ | 515 |
| ఎవ్వరెవ్వరేమనినా | సామంతం | 523 |
| ఏకతాన వున్నవాఁడు | మలహరి | 532 |
| ఏకాంతమిటు దొరకె | సాళంగం | 377 |
| ఏఁటికి నిన్నుఁగొసరే | దేసాళం | 13 |
| ఏఁటికి నీ మనికితనా | ఆహిరి | 105 |
| ఏఁటికిఁ బంతాలు చూపే | నాదరామక్రియ | 209 |
| ఏఁటిమాటలాడేవే | శంకరాభరణం | 283 |
| ఏమనఁగ నేమవునో | రామక్రియ | 421 |
| ఏమని కొనాడవచ్చు | సాళంగం | 489 |
| ఏమని చెప్పదమమ్మ | శంకరాభరణం | 508 |
| ఏమని చెప్పదమే | ముఖారి | 478 |
| ఏమని తలఁత మమ్మ | దేసాళం | 493 |
| ఏమని చెప్పదుఁ జెలియా | మాళవశ్రీ | 266 |
| ఏమని చెప్పదునే యిటు | ఆహిరి | 242 |
| ఏమని పొగడవచ్చు | సాళంగనాట | 488 |
| ఏమనీనే రమణుఁడు | సామంతం | 210 |
| ఏమన్నా వాదుకు వచ్చే | కాంబోది | 466 |
| ఏమయా రావయా యెదురు | ముఖారి | 267 |
| ఏమయ్యా నాసేవ లెస్స | నాదరామక్రియ | 262 |
| ఏమరిపాటాయె నింక | రామక్రియ | 364 |
| ఏమిచెప్పేమమ్మా మన | శంకరాభరణం | 270 |
| ఏమి చెప్పేరమ్మా యిద్దరు | ముఖారి | 338 |
| ఏమిటఁ దక్కువ నాకు | తెలుఁగుకాంబోది | 361 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| ఏమిటికి నింతేసి | రామక్రియ | 112 |
| ఏమిటికేమి సేసితి | సాళంగనాట | 56 |
| ఏమి నీకింత బలువు | రామక్రియ | 386 |
| ఏమిరా నన్ను నేలనేవు | పాడి | 123 |
| ఏమిసేతు నమ్మలాల | సామంతం | 391 |
| ఏమిసేతు నాతనికే | సామంతం | 25 |
| ఏమిసేతు నా భాగ్యము | శంకరాభరణం | 245 |
| ఏమిసేతు నామనసు | రామక్రియ | 534 |
| ఏమిసేతు నెంతసేసే | సామంతం | 521 |
| ఏమిసేతు మయ్యనీవు | రామక్రియ | 248 |
| ఏమిసేతు రమణుఁడ | ఆహిరి | 62 |
| ఏమిసేయు వచ్చునే | సామంతం | 226 |
| ఏమిసేసితివో యయ్య | పాడి | 136 |
| ఏమీనెఱుఁగని నన్ను | వరాళి | 39 |
| ఏమీనెఱుఁగని వారి | ముఖారి | 311 |
| ఏమైనాఁగా నేరుచు నీ | రామక్రియ | 499 |
| ఏమైనాఁ జేతువుగాక | భైరవి | 9 |
| ఏరా యిప్పుడు నా | మాళవిగౌళ | 295 |
| ఏలకో తలఁపెక్కుడ | శంకరాభరణం | 455 |
| ఏలనన్ను వేడుకొనే | నాదరామక్రియ | 451 |
| ఏలనీకు జాణతనా | రాయగౌళ | 111 |
| ఏలబుద్ది చెప్పేరే యెన్ని | ముఖారి | 205 |
| ఏలమమ్ము రట్టు సేసే | ముఖారి | 367 |
| ఏలమానుఁదొల్లి చెలి | ముఖారి | 412 |
| ఏలమాను నిద్దరికి | రామక్రియ | 447 |
| ఏలసత్యములు సేసే | వరాళి | 189 |
| ఏలే తనకు నాకు | దేసాళం | 44 |
| ఏవలపు దానవే | భైరవి | 109 |
| ఏసతిఁబొందవలసో | శంకరాభరణం | 140 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| ఒకటి కొకటెక్కుడు | ముఖారి | 393 |
| ఒకపరి కొకపరి | శ్రీరాగం | 485 |
| ఒక్కరీతి వుండినట్టె | ఆహిరి | 96 |
| ఒగ్గి నామాట వినవే | భౌళి | 203 |
| ఒవట్టివేమోయి | సాళంవాట | 231 |
| ఒడిద్దివారెల్లాసాక్షి | దేసాక్షి | 232 |
| ఒయ్యానచేరి పాదా | రామక్రియ | 396 |
| ఓపము నీతోఁ బెనఁగ | శంపరాభరణం | 395 |
| ఔనయ్యా మరియడుగ | సామంతం | 106 |
| ఔనే యిది జాణతన | సామంతం | 204 |
| ఔరా నీవలెనే నంత | ఆహిరి | 369 |
| కంటిఁబోఁవిూ చేఁత లెల్లా | ముఖారి | 414 |
| కంటిమి నీ గుణమెల్లా | కొండమలహరి | 45 |
| కంటే సుంకము నీకు | శంకరాభరణం | 353 |
| కటకటా యెటువంటి | శంకరాభరణం | 406 |
| కతకారి వయితివి | సామంతం | 340 |
| కన్నుల పండుగలు | మలహరి | 496 |
| కలకల నవ్వుతోడ | వరాళి | 381 |
| కలగంప వలపాయ | సామంతం | 130 |
| కలలోన నీరూపే | ఆహిరి | 524 |
| కలికి అదివోకన్ను | భైరవి | 159 |
| కాంతగలవాఁడు | రామక్రియ | 296 |
| కాంత నీ కతముననే | హిందోళం | 512 |
| కాంతలకుఁ బురుషుల | శంకరాభరణం | 517 |
| కాంతలాల కంటిరటే | ఆహిరి | 349 |
| కాంతునిఁ దప్పకచూచి | ముఖారి | 30 |
| కాతరపు వాఁడవు గజరు | సామంతం | 138 |
| కానరాదా నీకు నాకు | శ్రీరాగం | 460 |
| కానీలేవే అందుకేమి | పాడి | 450 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| కానీవయ్యా దానికేమి | పాడి | 141 |
| కుచ్చితమే నీవై తేఁ గూ | మంగళకౌశిక | 384 |
| కుచ్చితాలే నీవై తే | మాళవిగౌళ | 78 |
| కేరక మా చీరలీవోయి | మలహరి | 234 |
| కొండవంటిది వలపు | వరాళి | 337 |
| కొత్తలు గదే వీని | శుద్ధవసంతం | 95 |
| కొమ్మల జవ్వనములు | పాడి | 444 |
| కోటిమన్మథాకార | పాడి | 494 |
| కోనే ఉద్దండను నీకు | ఆహిరి | 495 |
| గబ్బి గొల్లెతల ముద్దు | రామక్రియ | 94 |
| గుట్టుగొంత రట్టు గొంత | శంకరాభరణం | 297 |
| గుట్టుమాతోఁ జేసేవుగా | భైరవి | 360 |
| గోవిందనంద నందన | ధన్నాసి | 233 |
| చవిగాని పనులకు | పాడి | 38 |
| చాలుఁజాలు నున్నదెల్లా | భైరవి | 459 |
| చాలురా నీ పొందులు | వరాళి | 15 |
| చిక్కని సింగారరాయ | దేసాళం | 533 |
| చిత్తములో రమణుడుఁ | నాథరామక్రియ | 236 |
| చూడఁగొత్తలై వున్నది | ఆహిరి | 180 |
| చూడఁజాడ నింతలోనే | శంకరాభరణం | 526 |
| చూడనిచ్చినంతలోనే | నాదరామక్రియ | 97 |
| చూడరమ్మ యిదెనేడు | భౌళి | 498 |
| చూతము నీ నిజమెల్లా | పాడి | 201 |
| చెప్పఁగ రాదీ వలపులు | శంకరాభరణం | 390 |
| చెప్పదుమనతో | శ్రీరాగం | 275 |
| చెప్పనీవే తనసుద్ది | సాళంగం | 468 |
| చెప్పరాదు చూపరాదు | కాంబోది | 433 |
| చెప్పరాదు నీ సిగ్గరి | మంగళకౌశిక | 152 |
| చెప్పితిఁ జెప్పితిని | భౌళి | 88 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| చెప్పినట్టెల్లా వింటే | ముఖారి | 299 |
| చెలియ చిత్తమెఱిఁగి | కాంబోది | 259 |
| చెలియ ప్రాణనాథ నాకు | ముఖారి | 305 |
| చెలులాల మీరేల | నాదరామక్రియ | 213 |
| చెలులాల విభునికి | ఆహిరి | 212 |
| చెలువుఁడ వింకనీ | శ్రీరాగం | 85 |
| చెలఁబో ఆఁటదానికి | శంకరాభరణం | 327 |
| చెల్లఁబో నీగుండె రాతఁ | పాడి | 11 |
| చెల్లఁబో యింతేసి పని | లలిత | 291 |
| చెల్లఁబో యిదేఁటిపని | శంకరాభరణం | 415 |
| చెల్లా నీకే యిటువంటి | నాదరామక్రియ | 168 |
| చెవులారా వినేఁగాని | నారాయణి | 154 |
| చేఁతలొకటి యుండఁగ | సామంతం | 269 |
| చేతులెత్తి మొక్కరమ్మ | శంకరాభరణం | 529 |
| చేరి తాఁజెప్పినట్టెల్లా | ధన్నాసి | 308 |
| జరపులనే పొద్దు వోయ | ఆహిరి | 294 |
| జాణె గొప్పయింకానేల | ఆహిరి | 416 |
| తగులు విరిమోహాల | ఆహిరి | 457 |
| తనకే తెలుసుఁగాక | మేఁచభౌళి | 187 |
| తనకౌనునాకౌను | శ్రీరాగం | 37 |
| తనవార లెంతైనా | ఆహిరి | 429 |
| తనియదెంతైనాను | ముఖారి | 463 |
| తనిసితి నిఁకఁ దలఁగ | శంకరాభరణం | 422 |
| తప్పక చెప్పరా వోరి | శంకరాభరణం | 6 |
| తమకపు తడఁబాటిం | పాడి | 195 |
| తమకమేలే యింకను | భైరవి | 126 |
| తఱవాతి మాటలెల్లా | కాంబోది | 99 |
| తలఁపులో విరహమో | శంకరాభరణం | 511 |
| తవ్వఁబోతే వట్టిజోలి | సాళంగం | 374 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| తానేడ నేనేడ తడవి | సామంతం | 371 |
| తానేమి సేసునే తన | సామంతం | 254 |
| తానే యింత జాణగాని | కాంబోది | 428 |
| తానే యెఱుఁగును | రీతిగౌళ | 40 |
| తీరె నీయలుకలెల్లా | దేసాళం | 405 |
| తెగరాని చోటికి | సామంతం | 342 |
| తెలిసితి మింక నెంత | శంకరాభరణం | 191 |
| తెలిసితిమి నీ సుద్ది | శంకరాభరణం | 345 |
| తెలుసునో తెలియవో | వరాళి | 197 |
| తొయ్యలికిఁ బతికిని | కాంబోది | 244 |
| తొయ్యలిఁ జూచినంతనే | పాడి | 452 |
| దయనాపైఁ గొంతైనాఁ | సామంతం | 348 |
| దవ్వులనే వొకచింత | శంకరాభరణం | 347 |
| దినదినము నిట్లనెడ | వరాళి | 542 |
| దివ్వె యెత్తిన ఫలము | ఆహిరి | 250 |
| దేవుఁడట యీతఁడు | దేసాళం | 445 |
| దొమ్మి సరసాలాడితే | సామంతం | 128 |
| దోసము లేదను తొయ్యలి | మంగళకౌశిక | 64 |
| దోసములే దిందుకేమి | ఆహిరి | 208 |
| ధరలో నెఱుఁగ మమ్మ | దేసాళం | 306 |
| ధారుణీపతికినిఁ దలఁ | ఆహిరి | 443 |
| నగనివాఁడవా నీవు | పాడి | 426 |
| నన్ను వాఁడెఱుఁగు | సామంతం | 93 |
| నవ్వవద్దా నాకునాకే | ముఖారి | 519 |
| నాకు నీకు నొక్కరితే | సాళంగం | 326 |
| నాకేల నేరుపవచ్చి | భైరవి | 243 |
| నాటకపు నిన్నుఁ జూచి | దేసాళం | 139 |
| నానారూపధరుఁడు | ధన్నాసి | 503 |
| నారమణుఁడేలీఁగాక | రామక్రియ | 286 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| నిందలు వేసేవుగాక | సామంతం | 325 |
| నిక్కముగల్ల తోడ | భౌళి | 26 |
| నిక్కముగా నవ్వువచ్చీ | రామక్రియ | 169 |
| నిన్ననే పతి నినుఁగూడె | సామంతం | 425 |
| నిన్నుఁ జూచి వెంగేలు | సామంతం | 491 |
| నిన్ను నిందుకుఁగా వట్టి | సామంతం | 229 |
| నిన్నుఁబాసియు నీపతి | వరాళి | 456 |
| నిప్పుల మీఁదటఁ దెచ్చి | శంకరాభరణం | 4 |
| నీకాపె గావలె నొండె | సామంతం | 221 |
| నీకు నిచ్చకమాడ నేర్తు | రామక్రియ | 540 |
| నీకు నీకే చెప్పకోరా | సామంతం • | 332 |
| నీకుఁబోదు నాకుఁబోదు | శంకరాభరణం | 388 |
| నీచేతిలో వారమిదే | దేసాళం | 370 |
| నీరమణుఁడిదె వచ్చీ | శ్రీరాగం | 252 |
| • నీవల్లనే వచ్చెనివి | రామక్రియ | 143 |
| నీవుచల్లగాఁబతుకు | శంకరాభరణం | 472 |
| నీవు నాకెఁ గూడితేనే | సామంతం | 274 |
| నీవు సేసిన పనులే | సౌరాష్ట్రం | 182 |
| నీవెంత సేసినాను | సామంతం | 346 |
| నీవెఱుఁగవా వోయి | శంకరాభరణం | 125 |
| నీవేమి సేతువే నిన్నింత | నాదరామక్రియ | 35 |
| నీవే యెఱుఁగుదువయ్యా | ఆహిరి | 119 |
| నీవేల దాఁచేవు నాకు | రామక్రియ | 387 |
| నెట్టన యీ మాటలకు | పాడి | 117 |
| నెఱజాణఁడవు నీవు | కాంబోది | 179 |
| నెఱజాణతనమైతే | శంకరాభరణం | 477 |
| నెలఁతఁ బాసి వుండలేను | వరాళి | 20 |
| నెలఁత భాగ్యము గాక | శంకరాభరణం | 419 |
| నేగడించినవిగావు నీ | మేఁచభౌళి | 160 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| నేఁగాఁగానేకాక నీకు | ముఖారి | 277 |
| నేటనే తెలుసునా నీ | సామంతం | 441 |
| నేఁడింత రాఁగతనము | శ్రీరాగం | 186 |
| నేఁడుగా నానుడి మాట | భైరవి | 79 |
| నేఁడే పెండ్లివేళ నేఁడే | శ్రీరాగం | 537 |
| నేనంటే నేమాయె నేఁడు | దేశాక్షి | 434 |
| నేనెఱుఁగనా విభుఁడ | సౌరాష్ట్రం | 175 |
| నేనే యిందుకు నోచితి | శంకరాభరణం | 352 |
| నేనొకతె నంటా నుంటి | శంకరాభరణం | 59 |
| నేరము లెంచక రావే | ముఖారి | 156 |
| పంతపుగుట్టు చాలుఁ | గుండక్రియ | 285 |
| పంతము చెల్లెను బదఁ | శ్రీరాగం | 411 |
| పట్టరాదీ వలపు | ముఖారి | 355 |
| పట్టరైరిగా మిమ్ముఁ | ముఖారి | 304 |
| పట్టినదే చలము యీహా | శంకరాభరణం | 359 |
| పట్టి పెనఁగకురమ్మ | సాళంగం | 328 |
| పతిని పోలయునోప | రామక్రియ | 449 |
| పతిఁబాసి విరహోన | కాంబోది | 147 |
| పతిమీఁదటి మోహము | భైరవి | 220 |
| పతియేదైవము తన | కాంబోది | 241 |
| పదుగురు నింటిలోన | సాళంగం | 323 |
| పలుమాటలిఁకనేల | శంకరాభరణం | 483 |
| పాయపు వనిత నింత | గౌళ | 176 |
| పుక్కిటి పీడెము నదె | ఆహిరి | 331 |
| పులుకడిగిన యట్టి | శ్రీరాగం | 506 |
| పూవుల వేసినవారి | ముఖారి | 392 |
| పొట్టినవి నీ సొమ్ములు | దేసాళం | 131 |
| పెనఁగకురే మీరింత | సామంతం | 29 |
| పెద్దాక చాయలవాఁడు | ముఖారి | 492 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| పొద్దొక వన్నెల వలెఁ | శుద్ధవసంతం | 504 |
| పోపో యిదేడ సుద్ది | ఆహిరి | 373 |
| పోయినాఁ బోనీఁడమ్మా | దేసాళం | 442 |
| బాపు బాపు నీవింత | ముఖారి | 125 |
| బాపుబాపు మెచ్చితిమి | రామక్రియ | 432 |
| బాపురే యెంతటి జాణ | రామక్రియ | 206 |
| బేరి జోకొట్టుచుమాతో | సామంతం | 404 |
| బోన మెల్లా చల్లనారి | శ్రీరాగం | 107 |
| మంచమదె యిల్లదె | శ్రీరాగం | 81 |
| మంచిదాయె దానికేరా | సామంతం | 402 |
| మంచివానివలెనే | దేసాళం | 471 |
| మగరూపు గైకొన్న | పాడి | 137 |
| మగవాఁడు ధీరుఁడు | శ్రీరాగం | 118 |
| మగవాఁడు భ్రమసిన | వరాళి | 251 |
| మగువ నీ కెదురేదీ | పాడి | 300 |
| మగువ లాలా సంది | పాడి | 32 |
| మగువలు చూడరమ్మా | బౌళి | 514 |
| మచ్చికెలుఁగుదుఁగాని | సాళంగం | 54 |
| మదనగురుని మంచి | దేసాళం | 505 |
| మద్దకా సిన్నెకా మనకు | సామంతం | 438 |
| మనసులేకము లైన | సామంతం | 343 |
| మమ్మునేల చెనకేవు | పాడి | 84 |
| మఱి యేమనునే నన్ను | సామంతం | 376 |
| మహిమెల్లాఁ దొప్పఁదోఁగె | లలిత | 531 |
| మాకేమి మీకెట్టున్నా | పాడి | 196 |
| మాకేల వెలుపు మగఁడవు | కన్నడగౌళ | 150 |
| మాతోఁదా చేవింకా | శంకరాభరణం | 357 |
| మాతోనేల పంతపు | నాదరామక్రియ | 224 |
| మాధవునకు మంగళము | లలిత | 287 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| మానరాని మాయలు | హిజ్జిజి | 5 |
| మానిని జోలి మాని | కాంబోది | 439 |
| మాపైనింత కరుణైతే | మాళవిగౌళ | 104 |
| మామాట సరకుగాదు | ముఖారి | 319 |
| మాయా మానుష మహిమ | సాళంగనాట | 470 |
| మాసె బోరా మాటల | పాడి | 298 |
| ముంచిన సంతసమున | మంగళకౌశిక | 318 |
| ముగురు వేలుపులకు | భౌళి | 530 |
| ముట్టితినో ముట్టనో | నాదరామక్రియ | 437 |
| మున్నేవేదాలు భూమి | శ్రీరాగం | 497 |
| ముయికి ముయాయి | శంకరాభరణం | 263 |
| మెరసి చెప్పఁగఁబోతే | పాడి | 253 |
| మేలుగాని మేకులునీ | బౌళి | 19 |
| మేలుమేలు జాణఁడవు | సాళంగం | 293 |
| మేలుమేలు యిద్దరై | శుద్ధవసంతం | 315 |
| మేలే యిన్నియును | భైరవి | 133 |
| మొక్కేలేవయ్యా నీ | మంగళకౌశిక | 27 |
| మొదలనే మాతోఁ | రామక్రియ | 354 |
| రంగరంగ రంగపతి | భౌళి | 101 |
| రంగరంగ రంగపతి | శంకరాభరణం | 302 |
| రంటికి నొక్కటాయ | ముఖారి | 464 |
| రాముఁగనుఁగొంటే | హిజ్జిజి | 247 |
| రారాదా యింకనైనా | వరాళి | 53 |
| రేపయ్యా మాపయ్యా | సామంతం | 276 |
| లకిమి నాయకురాలి | బౌళి | 230 |
| లక్ష్మి కల్యాణము లీల | ఆహిరి | 165 |
| లేవే యెంతలేదు యీలేఁత | హిజ్జిజి | 36 |
| లోకపు నీ చేఁతలకు | కన్నడగౌళ | 218 |
| లోకులు మెచ్చవలసి | పాడి | 49 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| వచ్చునట పోవునట | ఆహిరి | 264 |
| వచ్చేనని రాకుందురా | శ్రీరాగం | 48 |
| వట్టియాఱడిఁబడేవు | హిజ్జిజి | 155 |
| వద్దని మానుపరమ్మ | కాంబోది | 336 |
| వద్దన్న మానవైతి | రామక్రియ | 310 |
| వద్దికి నేనిట్టే | ఆహిరి | 34 |
| వద్దువద్దు కొంతగుట్టు | రామక్రియ | 301 |
| వద్దువద్దు నీకేల | వరాళి | 358 |
| వద్దువద్దు మాతోను | రామక్రియ | 211 |
| వరుస నెఱఁగ నట్లా | ముఖారి | 162 |
| వలపు గొరబు సేయు | గుండక్రియ | 394 |
| వలవనేరుతుఁగాని | ముఖారీ | 61 |
| వలసి నొల్లమిగాదు | నాదరామక్రియ | 541 |
| వలెఁగా యివి గొన్ని | శంకరాభరణం | 161 |
| వాకిటి రమణుఁడే | ముఖారి | 51 |
| వాడవారి మెప్పించవలె | శ్రీరాగం | 200 |
| వాఁడే నీపతి వాఁడే | కన్నడబంగాళం | 124 |
| వావిలేని దానవా | సామంతం | 448 |
| వింతవింత మాటలివి | వరాళి | 174 |
| వినవే చెలియ నేఁడు | ఆహిరి | 382 |
| విన్నదాఁకా వేగిర | బౌళి | 509 |
| విన్నపమేమీఁ జేయకు | భైరవి | 237 |
| విన్నవించే మిద్దరికి | ఆహిరి | 238 |
| **విరహిణిమొదలనే** | శ్రీరాగం | 427 |
| విఱిగినట్టి బండి | ముఖారి | 440 |
| వెగటాయనో కాక | హిజ్జిజి | 539 |
| వెడకూటముల కంటె | సామంతం | 379 |
| వెడ్డువెట్టకంత నీవు | పాడి | 52 |
| వెనక ముందెంచఁబోతే | ఆహిరి | 278 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| వెరగుపడి చూచీ | కాంబోది | 145 |
| వెఱవక చెప్పవయ్యా | గుండక్రియ | 288 |
| వెలఁది రచనలకు | శంకరాభరణం | 407 |
| వెల్లివిరులాయనోయి | ఆహిరి | 194 |
| వేడుకకాఁడు గదమ్మ | లలిత | 289 |
| వేళగాదు పోకురే | శ్రీరాగం | 92 |
| ఒద్దివారెల్లా సాక్షి | దేసాక్షి | 232 |
| ఒడివట్టేవేమోయి | సాళంగనాట | 231 |
| సగము గర్వము నీకు | ముఖారి | 462 |
| సరుస దిష్టములకు | సామంతం | 77 |
| సాగిన సబలలోన | ఆహిరి | 76 |
| సాదించితివి విద్యలు | మధ్యమావతి | 235 |
| సారెకు మగనాలి | ఆహిరి | 516 |
| సారె నాచే వెళ్ళు | సామంతం | 520 |
| సారె వేసరించనేల | దేసాళం | 400 |
| సాలుసాలు మాటలు | లలిత | 127 |
| సిగ్గరికాంతల నింత | కేదారగౌళ | 170 |
| సిగ్గుగల యాఁటదైతే | సామంతం | 12 |
| సిగ్గుతో నున్నదాన | దేసాళం | 256 |
| సిగ్గులు వడుదువు | శ్రీరాగం | 409 |
| సిగ్గువడ కేఁటిపని | పాడి | 330 |
| సుదతికి రాజసము | సామంతం | 192 |


— ✱✱ —

# అనుబంధము ౧

## తాళ్ళపాకవారి శృంగార రసపోషణము

ఈ సంపుటమున శ్రీతాళ్ళపాక అన్నమాచార్యుల కుమారుడైన శ్రీ పెద్ద తిరుమలాచార్యులు రచించిన శృంగార కీర్తనలు 344న్నూ ప్రకటింపబడినవి. శ్రీ అన్నమాచార్యుల మనుమడైన శ్రీ చిన్నతిరుమలాచార్యులు రచించిన 120 శృంగార కీర్తనలున్నూ 1962 సంవత్సరం వెలువడిన 16వ సంపుటమందు అచ్చుకాబడినవి. శ్రీ అన్నమాచార్యుల శృంగారకీర్తనలు 4000కు పైగా ఇంతవరకు ముద్రితములైనది. ఇక మిగిలినవి ఆయనవే కాని ఇతరులవి లేవు. కీర్తనా బాహుళ్యము వలన వచ్చిన భావమే మరల వచ్చుట తటస్థించును. కాని పునరుక్తి దోషము లేనట్లుగా ఉక్తివైచిత్ర్యమువలన శృంగారరసమును శ్రీ అన్నమాచార్యులు పోషించిరి. భోజరాజు మొదలగు కొందరు శృంగార మొకటియే పరాహ్లాదకరమగుటచే రసమనిపించుకొనును గాని తక్కినవి రసములే కావనుచున్నారు. శృంగార రసమునకు రతి స్థాయిభావము. విష్ణువు దైవతము. సాత్వికాభినయము విష్ణు పరముగా భక్తితోకూడుకొని శృంగారరసమున నుండును. శ్రీ అన్నమాచార్యులు, రాధామాధవ రతిచరితమితి, బోధావహం శ్రుతిభూషణం'' అను పల్లవిని (12.165) నుడివిరి. కాబట్టి వీరి శృంగారరసము భక్తితో కూడుకున్నదగు చున్నది. శృంగారరసభూయిష్ట కావ్యములను పరుషములు సంయుక్తములు కాని, లలితములు, సరళములునైన యక్షరాధిక్యముతో, వినుటకు ఇంపుగాను, స్త్రీజన ప్రియముగాను, మధురముగాను, శృంగారరసరంజితముగాను రచింపవలెనని పార్శ్వ దేవుడు వచించెను. శ్రీ అన్నమాచార్యులున్నూ, ఆయన సంతతివారున్నూ వాగ్గే యాది కీర్తనారూపక వాగభినయముచేతను, సాత్వికాభినయముచేతను స్థాయి భావమును ప్రదర్శించిరి. క్షేత్రయ్యపై వానితో వస్త్రభూషణాద్యలంకార ఆహార్య అభినయముచేతను, కరచరణాద్యవయవాంగిక అభినయముచేతను చక్కగా ప్రద ర్శించి శృంగారరసమును లెస్సగా పోషించెను. ఉత్తర హిందూస్థానమున శ్రీ చైతన్య స్వామి, శ్రీ రూపగోస్వామిగౌడీయుడు, ఓఢ్రదేశమున జయదేవుడు తన గీతగోవింద మున గోపికా భక్తిని ప్రచారము చేసిరి. ఈ విధమైన గోపికాభక్తిని దక్షిణాపథమున ఆంధ్రదేశమందు గ్రంథరూపమున గేయరచనలతో ప్రచారము చేసినవారియందు శ్రీ అన్నమాచార్యులు ప్రప్రథములేగాక అగ్రగణ్యులునైరి. శ్రీకృష్ణునియందు రాధయును, గోపికలును భక్తిసల్పినరీతిగా, శ్రీవేంకటేశునియందు అలమేలుమంగయును తన

సఖులును భక్తి సల్పినట్లు శ్రీ అన్నమాచార్యులు శృంగారరసభరితముగా భక్తితో వర్ణించిరి. అటుపిమ్మట ఇంచుమించు 4 లేక 5 శతాబ్దములకు క్షేత్రయ్య శృంగారవాగ్గేయకారుడుగా వెలసెను.

## అన్నమయ్య – క్షేత్రయ్య

అన్నమాచార్యులును, క్షేత్రయ్యయును తమ రచనలందు కామశాస్త్ర సూత్రముల నన్వయపరచిరి. అన్నమయ్యకాలమున వాత్స్యాయన కామశాస్త్రము ప్రచారమున నుండినది. క్షేత్రయ్యకాలమున ఎల్లనకవి వ్రాసిన తెలుగు కొక్కోకశాస్త్రము ప్రచారమున నుండినది. ఎల్లనకవి క్రీ. శ. 16వ శతాబ్దము నాటివాడు.

" కులుకుచు నిద్దరును కొక్కోకము చూచుకోగా ,, (*పర 34) అని క్షేత్రయ్య కొక్కోకమును పేర్కొనెను. స్త్రీపురుష జాతులను కామశాస్త్రము తెలుపును. క్షేత్రయ్య ఆజాతి భేదములను

" విభుడు పాంచాలదేశాధిపతి
వెలది పద్మిని వంశజాతి "
"నాలుగు జాతుల వేళలు తెలిసి
నాతి విభుడు కలసి మెలసి " (*సా.17)

అని ఆజాతి భేదములను ఒకే కీర్తనయందు ఉదహరించెను. అన్నమాచార్యులు మఱీ కొంతవివరముగా నాలుగుజాతుల స్త్రీలను వర్ణించెను.

" కుందణంపుమై గొల్లెత తా
నెందును బుట్టని యేతీరి జాతి ॥పల్లవి॥
కప్పులు దేరేటి కస్తురి చంకల
కొప్పెల గుబ్బల గొల్లెత
చప్పుడు మెట్టెల చల్లలమ్మేడి
అప్పనిముందట హస్తిణిజాతి ॥కుంద॥
దుంప వెంట్రుకల దొడ్డతురుముగల
గుంపెన నడపుల గొల్లెత
జంపులనటన చల్లలమ్మేడిని
చెంపలచెమటల చిత్తిణిజాతి ॥కుంద॥

---

* డాక్టరు గిడుగు వెంకట సీతాపతిగారి సంపాదకత్వమున వెలువడిన క్షేత్రయ పదములు అను గ్రంథమునందుగల క్రమప్రకారము సంకేతము లివ్వబడినవి.

వీపున నఖములు వెడవెడనాటిన
కోపపు జూపుల గొల్లెత
చాపున జట్టిగ చల్లలమ్మెడిని
చాపేటి యెలుగున శంకిణిజాతి "కుంద"
గారవమున వేంకటపతి కౌగిట
కూరిమిబాయని గొల్లెత
సారెకు నతనితో చల్లలమ్మెడిని
భారపుటలపుల పద్మినిజాతి "కుంద"

సం 12. కీ॥ 92

ఇదే పంౘ్రెండవ సంపుటమున 123వ కీర్తనయందును శంఖిణి, చిత్తిణి, హస్తిణి, పద్మిణి అను నాలుగు స్త్రీజాతులను ప్రత్యేకముగా అన్నమాచార్యులు వర్ణించిరి. వీరిరువురును రతిభేదములనుకూడ వర్ణించిరి.

" కరుణించి సమరతిని గలియునంతలో (స్వీ.2) " కరమెంచియుపరతి గలియ నైతినో ,, (స్వీ.35) ,, సందేహమేల యిక శయనించి సమరతుల చెందినను ఉపరతులు సేయుమనక ,, (స్వీ.29) అని క్షేత్రయ్య పేర్కొనెను.,, చన్ను గుబ్బల మదము సమరతినైతే గాక కన్నుల జూచినంతనే కాంక్షదీరునా ,, 13.179 ,, ఓమక యాతనితోడి ఉపరి సురతానకు యేమని నేడుకొనిన యేల లోగేవే ,, (12.263) అని అన్నమాచార్యులు వర్ణించిరి. ,, కరుణించి చౌశీతి రతుల నన్నేలిన ,, (పర.69) ,, కలిసి నిన్ను చౌశీతిగతుల దేలించినను ,, (పర.90) అని క్షేత్రయ్య కొక్కోకమందు వర్ణింపబడిన ఎనుబదినాలుగు సంఖ్యగల రతిబంధములను గుర్తించెను. ఇంతవరకు ప్రకటింపబడిన శృంగారకీర్తనలలో రతిబంధములను అన్నమాచార్యులు గుర్తించలేదు. నఖక్షతములను చందమామకూనలని యును, నెలవంకలనియును క్షేత్రయ్య సా. 45, 75 కీర్తనలందు వర్ణించెను. అధరామృతపానమును చందమామ గుటుకలని అన్నమాచార్యులు 14.148 కీర్తనలో పేర్కొనిరి.

## నాయికా వర్ణనము

శృంగార రసకావ్యములందు నాయికా వర్ణనము ప్రధానాంశము. అన్నమయ్య క్షేత్రయ్య యీవిధముగా వివిధ నాయికలను వర్ణించిరి.

## అజ్ఞాతయౌవన

తనకు అంకురించిన యౌవనమును తెలియని ముగ్ధకుపేరు.

" నీ చిత్తమెట్లున్నదో నేమేమీ నెఱుగము
చూచి మామనసులైతే చొక్కికరగీని ॥పల్లవి॥

సిగ్గరి తనాన నిట్టే చెలి తలవంచీగాని
అగ్గమై నీ మోముచూచే ఆసగనము
యెగ్గుపట్టుదువో యంటా నీతల నున్నది గావి
దగ్గరి కౌగిలించే తమకమే గనము ॥నీచిత్త॥

గోలతనమున నీకె గుట్టుననున్నది గాని
తాలిమి నీతో మాటాడే తమిగనము
గేలిసేతువో యంటా కేలుచాఁచదు గాని
చాలాగుబ్బల నిన్నొత్తే చలములేగనము ॥నీచిత్త॥

చిన్నతనమునఁజేఁతసేయకలొంగీఁగాని
వున్నతిని రతిరేఁచేవుబ్బు గనము
యిన్నిటా శ్రీవేంకటేశ యిట్టే యింతిఁగూడితివి
నిన్ను మెప్పించే ననే నేర్పు లింకాగనము ॥నీచిత్త॥

అన్నమయ్య 18 సం 350 కీ.

అజ్ఞాత యౌవనకు శృంగార చేష్టలు తెలియవు. గనుక రసలోపమగునని భావించి క్షేత్రయ్య అజ్ఞాతయౌవనను వర్ణించలేదు.

## 2. జ్ఞాతయౌవన

తనకు అంకురించిన యౌవనము తెలిసికొనిన ముగ్ధ జ్ఞాతయౌవన అనబడును.

బతుకు మనవే యింకాఁబైపైఁదాను
రతికేల పిలిచేవే రానీవే తాను ॥పల్లవి॥

ముచ్చటలే యాడియాడి మొదల నను భ్రమించి
చెచ్చెరఁ బంతానకింత సేసేఁగా తానూ
వచ్చివచ్చి చేయివేసివాఁడు మోముకళరేఁచి
పెచ్చురేఁగి యింత అట్టు పెట్టెఁగాఁతానూ ॥బతుకు॥

నంటుసేసి నవ్వినవ్వినా(టకాలే పచరించి
యింటనే జాగరము సేయించె(గాతాను
వెంటవెంట( దిరిగాడి వేమారు( గర(గించి
దంటతనమున నాకుదక్కె(గా తానూ "బతుకు"

సొలపుల(జూచి చూచి సొమ్ములెల్లా నాకునిచ్చి
కొల(దిమీర(గ నన్ను(గూడె(గాతాను
యెలమి శ్రీవేంకటేశు( డింత నన్ను మన్నించి
బలిమి నురమెక్కించి పైకొనె(గా తానూ

అన్నమయ్య 18 సం 24 కీ.

గిలిగింతలయ్యేరనాసామి! చ
క్కిలిగింతలయ్యేర! "పల్లవి"

గిలిగింతలయ్యేర! కలికి విజయరాఘవ!
మొలక చన్ను నీవంటి మొనను నొక్కకుమల్లె "అ.ప"

కురులుకూడని చిరుతపరువాన నమ్మ! నీ
వరులుమరులు చేసి నన్నలయించుచు
విరజాజి శయ్యపై మరుని మంత్రములచే
పరిపరివగ వింతపలుకు నాచెవిసోకే "గిలి"

పలుక నేరని లేతవయసున నన్ను నీ
పలుకులనే సొక్క జల్లి కళరేచుచు
మొలనూలు దూసిపోక ముడిలోపల చేయివేసి
చెలగి గిలిగింతసేయ కయ్యలు! మ్రొక్కెను "గిలి"

అక్కర తెలియని యరవిరి ప్రాయాన
దక్కిన దయవానివలె తప్ప మ్రొక్కులు మ్రొక్కుచు
పక్కలోనే పవళించి బాసలెన్నైన చేసి
అక్కున జెర్చి యొడి యందు నొక్కేవు "గిలి"

క్షేత్రయ్య స్వీయ. 172

## 3. నవోఢ

పెండ్లి యయిన క్రొత్తలో సిగ్గుచేత పతిని తప్పించుకొని పారిపోవునది నవోఢ

" యింకా(జిన్నకూ(తురా యింతేలమ్మా
పొంకపుజవ్వనికట్టేబుద్ధి చెప్పరమ్మా " ॥పల్లవి॥

సెలవి నవ్వులుదేరి సిగ్గులు మోమునగారీ
అలివేణి నిదేలని యడుగరమ్మా
బలిమిసేసి యత(డు పైజేయి వేయ(గాను
వులికి గోళ్ళ జిమ్మి నొద్దనరమ్మా ॥యింకా॥

కన్నులకు( గెంపులెక్కె కాయము లోలో(జొక్కె
యిన్నేసి హద్దులు దనకెక్కడివమ్మా
సన్నలు సేసి విభు(డు చనవు మెరయ( గాను
నిన్నటనుండి యలిగీ నే(డు మొక్కరమ్మా ॥యింకా॥

తమకము మతినిండె( దపములన్నియు(బండె
సముకాన మోనములు చవిగావమ్మా
అమర శ్రీ వేంకటేశు( డాదరించి కూడ(గాను
జమలివంతము లిట్టేసరి( దూగేనమ్మా ॥యింకా॥

అన్నమయ్య. 18 సం. 53 కీ.

,, నన్నేటికి బొమ్మనేరే? వానివద్దికి ॥పల్లవి॥
మిన్నక వానివద్దికి మీరే పోరే చెలులారా ॥అ.ప.॥

పడతీ! నేనందుపోను పలుమారు తననోటి
మడుపందు నయముచేసి చేపట్టి నన్ను
పడకింటికి రమ్మనీనే! నేరానంటే
కడువెరపించి హుమ్మనీనె! అమ్మ! నేవెరతు ॥నన్నే॥

మచ్చకంటి! యిపుడిపుడు వచ్చిన లేత చన్నులను
నొచ్చెననగా బట్టీనే! వద్దంటే వినక
పచ్చురానగోరుబెట్టీనే! వచ్చెదనంటే
ముచ్చువగల దోవగట్టీనె! అమ్మ! నే వెరతు ॥నన్నే॥

నెలత! నమ్మికలిచ్చియులమువ్వగోపాలుడు
చెలిమితో నను దీసెనే! కుయ్యకుమని
బలిమినోరుమూసీనే! పరవశమై
తెలియనైతి నేమేమో జేసీనే! అమ్మనే వెరతు ॥నన్నే॥

క్షేత్రయ్య. స్వీయ.120

## 4. విస్రబ్ధనవోఢ

కొంత బెదురు తీరిన నవోఢవిస్రబ్ధనవోఢ.

" మూసిన ముత్యమువలె ముంగిట నున్నదాన నేను
 యేసుద్దు లెఱఁగ దైవమెరిఁగితేఁ జాలును ॥పల్లవి॥

బెట్టి మాటలాఁడగాను ప్రియమౌనోకాదో యంటా
 గుట్టున నూరకున్నదాన గోపమా ఇది
 అట్టె నావలపు నీతో నాడుకొందునా నేనే
 ఇట్టె పనులెల్ల దైవమెరిఁగితేఁ జాలును ॥మూసి॥

పీడెము నీచేతికియ్య వేళవునో కాదో యంటా
 గోడమాటున నున్నదానఁగోపమా ఇది
 యేడనైనా నిల్లాండ్లు యెదురుకట్ల నుందురా
 యేడకేడయిది దైవమెరిగితేఁ జాలును ॥మూసి॥

యేచి నిన్నుఁ గూడి ఇంకా నెంతగర్వమందువంటాఁ
 గూచుంటేఁ బాదాలవద్దఁ గోపమా ఇది
 కాచి యలమేల్మంగను కైకొంటె శ్రీవేంకటేశ
 యీచాయ నీవే దైవమ దెరిఁగితేఁ జాలును ॥మూసి॥

అన్నమయ్య. 18 సం. 9 కీ.

" చిన్నదాన నేనే మెఱుగ సిగ్గయ్యీనమ్మా ॥పల్లవి॥
 కన్నెలెల్ల కంచి వరదుని కౌగిటనుండు మనేరు అ.ప.

వద్దికి బొమ్మని చాలముద్దులు చెప్పేరు
 ముద్దుపెట్ట బొమ్మనేరు ముదముతో లాలించుమనేరు
 మదనశాస్త్రము నేను చదివినదానగాను
 సదయుడని వానితోను సరసములాడు మనేరు

మల్లెపూలపాన్పుపైని మనసు నెమ్మదితోను
 ఉల్లము రంజిల్లజేసి ఒమ్మికతో నన్నుండమనేరు
 పల్లవాధరి ! వినవేపడతులందరు నన్ను
 వల్లభుడా మువ్వగోపాలునితో గూడుమనేరు,,

క్షేత్రయ్య. స్వీయ. 106

## 5. ప్రగల్భ - ప్రౌఢ

సిగ్గును వదలి కామేచ్ఛ నెక్కుడుగా గలది. కామశాస్త్ర విశారదయగు నది ప్రగల్భప్రౌఢ

అయ్యో వీఁడు నన్నణఁకించేనే వీని
 కొయ్యతనా లణఁచక కోపమేల తీరునే ॥పల్లవి॥

గుట్టున వాఁడిందురాఁగ గొబ్బుననే ముంగురులు
 పట్టుకొని పరపుపైఁ బడఁదీసి
 గట్టిగ గుబ్బలమీఁది కస్తూరి చెమటలనే
 అట్టు నిట్టు సేయక నాయలపేల తీరునే ॥అయ్యో॥

గక్కునవాఁడిందురాఁగా గడెపెట్టి తమకాన
 చెక్కుదోయి నా కొనచేతనే నొక్కి
 పుక్కిట తమ్ములమిడిపొదిగొన్న కౌఁగిటిలో
 నొక్కినఁగాని నానొగులేల తీరునే ॥అయ్యో॥

కూరిమి వాఁడిందురాగా కొంకక నావాఁడిగోళ్ళ
 జీరలుగా నొడలెల్లఁ జిమ్ముచుఁదీసి
 ధీరతవేంకటగిరి దేవుఁడైన వానికినా
 నేరుపెల్లఁ జూపక నానెగులేల తీరునే ॥అయ్యో॥

అన్నమయ్య. 12 సం. 147 కీ.

“ ఎవతె కూడిననేమి చాలు నిదినాతోనకురే ॥పల్లవి॥
 కువలయాక్షిరో ! ఎప్పటిమాముద్దు
 గోపాలరాయుడు వీడెకదా ॥అ.ప॥

మంచితనమైననాడె మక్కువతోనే చెక్కునొక్కి
 కొంచక మోహావేశముననను గోరనే జీరి
 అంచులచేత నప్పళించి యానియానితనివితీత
 చంచలాక్షిరో ! నే చాలచప్పరించినవాని మోవెకదా ॥ఎవ॥

ప్రేమతో తనరెండుచేతుల బిగియించి తమికొద్ది
 వేమరు గబ్బిగుబ్బలగుమ్మి వేడుకమీర
 మోమువాని చక్కని మోమున చేర్చిచేర్చి
 లేమరో ! నే కౌగిలించినవాని రొమ్మెకదా ॥ఎవ॥

హితవై యున్న మువ్వగోపాలుడిందు వచ్చేదినములెల్ల
సతమని నే నుపరతుల సమరతుల
సతని నలయించి తా వలసి మరియు వింతవింత
వితములనే ననుభవించిన మేనేకదా ॥ఎవ॥

—క్షేత్రయ్య స్వీయ. 79

## 6 ప్రగల్భ - ధీర

అన్య స్త్రీ సంభోగముగల పతియెడల రత్యుదాసీన భావముగలది. ప్రగల్భ—ధీర.

" మచ్చికల మొగసిరి మందులాఁడ నీ
కిచ్చిన దేహమది యెట్టయినఁ జేయరా ॥పల్లవి॥

ఓడక యెక్కడనైననుండి నీవు
వేడుకతో మాయింటికి విచ్చేయఁగాను
వాడు మోముఁజూచి నవ్వువచ్చుగాని కోప
మేడఁదెచ్చుకొన్నరాదు యెట్టైనాఁ జేయరా ॥మ॥

ఎంతవొద్దువోయియైనా యిటు నీవు
వింతలేక మాయింటికి విచ్చేయఁగాను
చింతతో నీకెదురు చూచెదఁగాని
యెంతైనాఁ బాయలేను యెట్టయినాఁ జేయరా ॥మ॥

కుంకుమచెక్కుల మెఱుఁగులతోడ తిరు
వేంకటేశ మాయింటికి విచ్చేయఁగాను
వంకలాడి నినుఁగూడవలెఁగాని
యింక నిన్నుఁ బాయలేను యెట్టయినాఁ జేయరా ॥మ॥

అన్నమయ్య. 12 సం. 76 కీ.

చక్కనయ్య ! ఏమి యుపచారములే జేయింతును ॥పల్లవి॥
నిక్కముగ శ్రీకర ! దోషహరతుల నిప్పింతునో ॥అ.ప॥
మల్లెపూలపాన్పుపైని చల్లని మొల్లలే పరుతునో
చల్లనివాసనగాలికి చామరాలే వేయింతునో ॥చక్క॥

మంచిగంధంబలదినే యాకుమడుపు లందిత్తునో
అంచితమైన మోవినొక్కిలేనందుకే రవలు చెక్కింతునో
చక్కని మాయినపురసామి ! మువ్వగోపాల ! యిం
కొక్కసారి నేనే యోలలాడింతునో ॥చక్క॥
—క్షేత్రయ్య. స్వీయ. 102

## 7. స్వాధీనపతిక

(తనకు స్వాధీనుడైన మగని గలది స్వాధీనపతిక)

" చెలులాల యిదెవో నేఁ జేసినది భాగ్యము
కలిగెఁ దనకరుణకడమ లింకేఁటికే ! ॥పల్లవి॥

మన్నించి తానే నాపై మచ్చిక గలిగుండఁగా
విన్నపమేమి సేసే నీవేగినంతాను
కన్నులెదుటను తాను కైవసమై మెలఁగీని
సన్నలిక నేఁటికి సారెసారెకు ॥చెలు॥

కోరినట్లల్లా దానేకొమ్మని యొసగఁగాను
చేరివేడుకొనేదేమే చేతులుచాఁచి
యీరీతిగా వాఁడై తానాయింట నిట్టేవుండఁగాను
కూరిమి గొసరేదేమే కొచ్చికొచ్చి యిపుడూ ॥చెలు॥

కందువలంటి తానే కౌఁగిలించికూడఁగాను
అంది యాసపడేదేమే అప్పటినేను
యిందునే శ్రీవేంకటేశుఁడే నలమేలుమంగను
మందలించి మెచ్చేదేమే మాటిమాటికి ॥చెలు॥
—అన్నమయ్య. 18 సం. 111 కీ.

(18 సం. 123 కీర్తనయు నిదే భావము కల్గినది.)

" అనుకూలుడైనట్టి మగవాడు కలిగితే
అంతకన్నను సంభ్రమ మున్నదా ॥పల్లవి॥
వినవమ్మ ! అలిగియుండినను కూటమిసేయు—
వేడ్కలకు వెలయుచున్నదా ఓ చెలియ ॥అ.ప॥

పడతినేటికి తప్పగావుమని ననుగదియ
నడుగుకొని కౌగిటజేరుచు పట్టి
తొడలపై చెక్కిలినిడి చెలిమినులివి—
పెడమరల బొరలించి తనదువలకేలను
సడలియున్న ముంగురులు—
కడకొత్త నెమ్మోమున నెడసి పాదలినవగల
తొడిబడి యిట్లట్ల సంభ్రమము—
తోనను గనుక మురియగవచ్చు

—క్షేత్రయ్య. స్వీయ. 34

## 8. పరకీయ

పరపురుషుని యందనురాగము గలిగి రహస్యముగా నతనితో సంభోగించునది పరకీయ యనబడును.

" దంటమాటలనె నన్నుఁదాఁక నాడేవు వోరి
జంటితేనె తీపులెల్ల జారలాడేవా ॥పల్లవి॥

అత్తయింటికోడల నన్నమ్మ మీఁదనే రానీ
తొత్తుఁ దిట్టినట్టె తిట్ట దొరకొంటివి
మెత్తనైతే దిగఁబడి మేర మీరి యింతలోనే
ఒత్తుకవచ్చేవు చక్కనుండ నేరవా ॥దంట॥

పంతపు మగఁడుగల పడఁతి నన్నునేరా నీవు
కొంతైనా వెఱపులేక గోరనంటేవు
ఇంతలోనే వేలువెట్టి యిమ్ముగైకొని వలపు
దొంతులు పేరిచేవు బతుకనియ్యవా ॥దంట॥

ఊరివారి యింతి నన్ను వుద్దండపుఁదుటారాలఁ
బేరుకుచ్చి సొలయుచుఁబిసాళించేవు
గారవించి తిరువేంకటరాయ నీవునన్ను
యేరా నాగుట్టంతయు బాయిటవేసేవా ॥దంట॥

అన్నమయ్య. 12 సం. 3 కీ.

(ఇట్టి యర్థముననే 12 సం. 52వ కీర్తనయు గలదు.)

" అత్తవారూరికి అంపేరు మావారు
అయ్యయ్యో! ఇకనేమి సేయుదునే? ॥పల్లవి॥
కత్తి కోతగాడు మగడేమి జేసునో
వొత్తుమరువక యుండు పోయివచ్చెదసామి ॥అ.ప॥
ఊరికి నే బోయి ఉన్నా యెప్పటికైన
తీరినట్టు గుట్టుతెలుపకు నాసామి
సారెకు మాబావ సవతియత్తతోడ
పోరాడి యెటులైన బొంకివచ్చెద సామి ॥అత్త॥
తిరిగిరాన నెంచకు తిరిగివచ్చెద సామి
విరజిమ్మి నాయాస విడిపింతువేమొ
గురిలేక మాముప్వగోపాలసామిగ
మరుకేళిగూడుట మరచిపోయెదవేమొ ॥అత్త॥

—క్షేత్రయ్య. స్వీయ. (పూ) 13

(పరపురుషునివలన గర్భవతియైన పరకీయ)

" తుదను దాఁచగరాదు తోడ దిష్టమై వుండఁగ
మదిమది యున్లైతి మగ డూరలేఁడూ ॥పల్లవి॥
యిందరితో నీమాటయేమని చెప్పదునమ్మ
చెందియాక్రిష్ణు డు చీరచిక్కించెను
అందముసేసుక నేను అణఁచుకవుండేనంటే
మందనున్నాఁడదె నామగఁడూరలేఁడూ ॥తుద॥
ముంచిన మాయింటివారి మొగమెట్టుచూతునమ్మ
పెంచిన క్రిష్ణునికిఁగా బిడ్డ గంటిని
పొంచిలోనఁబెట్టుకొంటే సారుగిరుగులనింద
నుంచిదాయె బొంకేనంటే మగఁడూరలేఁడూ ॥తుద॥
వెనక చుట్టాల తోడ వియ్య మెట్టందుదునమ్మ
యెనసి శ్రీవేంకటేశుఁడింటనున్నాఁడు
పనివడి నేఁడునచ్చి భ్రమసి చూచీనదె
మనికై యున్నాళ్ళదాఁకమగఁడూరలేఁడూ ॥తుద॥

—అన్నమయ్య 17 సం. 258 కీ.

" వెతకి తేరాపోయి వేరువెల్లంకి ॥పల్లవి॥
హితవైన చెలులిక నెవరు వద్దనులేరు
ఒట్టుపెట్టినగాని యోరి! వినవైతివి
తిట్టిన తిట్లెల్ల దీవెనలంటివి
పట్టుకొంటివిరా నన్ను బలిమి గూడితివి
ముట్టు నెలదప్పెను మొగవాడూరనులేడు ॥వెతకి॥
నిందకొడిగట్టితివి నిన్ననబనిలేదు
ఇంద నీయదు కూడిక నేమిసేతు?
మందుమాకు లడిగిరారా! మంత్రసానులవద్ద
కుందరదనలు కూడి గుసగుసలాడక మునుపే ॥వెతకి॥
ఊరికిపోయిన మగడు ఉట్టిపడ్డట్టువచ్చి
ఈరేయి ననుగూడె నిక దూరుపాసె
కోరిన కోరికలెల్ల కొనసాగె మువ్వగోపాల!
నీరూపమున నేను నీకేకందు మగవాని ॥వెతకి॥

—క్షేత్రయ్య. పరకీయ. 85

## 9. వాసకసజ్జిక

ప్రియుడువచ్చు సమయమునకు కేళికా గృహము సజ్జుచేసి, తానలంకరించుకొని నిరీక్షించునది.

" ప్రియము తోడుతనిన్ను' బిలువనంపెను మమ్ము
రయమున నికనైనా రావయ్య మావెంటను ॥పల్లవి॥
మచ్చిక నీవాడినమాటలు దలఁచుకొని
ఇచ్చల నెదురుచూచు నింతి నీకును
పచ్చదోరణాలు గట్టి పండుగనాటివలెనే
విచ్చేతువంటూ నీకు విందాయిత్త పెట్టెను ॥ప్రియ॥
తెఱవ తన వరుసదినము దలఁచుకొని
గుఱిఁగా బాన్పువఱచుకొని వున్నది
మెఱసి పెండ్లికివలె మేలుకట్లు గట్టించి
పిఱిగొన ముత్యాలపేఁట పట్టు పెట్టెను ॥ప్రియ॥

కోరి నీవుగూడేటి కూటమి దలచుకొని
గారవపు సింగారానఁగై సేసెను
యీరీతి శ్రీవేంకటేశ యెనసితి వీకెనిట్టె
మేరతో నలమేల్మంగ మెడయెక్కెనిపుడూ ॥ప్రియ॥

—అన్నమయ్య. 28 సం. 406 కీ.

" రార! మాయింటికి–రాతిరి నిన్నుమా
రాము రమ్మన్నదిరా! ॥పల్లవి॥

రారా! మారమణి నీకు–రాయబారమంపినది
జేరనినుగోరిమరు-లూరి యున్నదిరా ॥అ.ప॥

బాలపాన్పున విరులుపరచి యున్నదిరా!
శ్రీ లోలా! నీకేపూలమాల గొన్నదిరా!
వాలుగంటితో చలమేలరా! మువ్వగోపాల!
ఏలరా! తడవేల చేసెదవురా!,,

—క్షేత్రయ్య. పరకీయ. 79

## 10. విరహోత్కంఠిత

(పతిరానందున విరహవేదనపొంది పొక్కునది.)

" యింతకంటే సుద్దులు నేమెఱఁగను
వింతలెల్లా నీకు విన్నవించఁగ వచ్చితిమీ ॥పల్లవి॥

మనసెల్లా నీమీద మంతనాలు చెలులతో
తనువు పానుపుమీఁదఁ దరుణికిని
కనుఁగొంటే దయపుట్టు కడనున్న వారికైనా
వినవయ్యా నీకు విన్నవించఁగ వచ్చితిమి ॥యింత॥

గుఱిగాఁ జేయి చెక్కుపై కొనచూపు నీరాకపై
జఱయు నిట్టూర్పులు చన్నులమీఁద
కఱకురాయైనాను కరఁగు బోనీకువలె
వెఱగంది యిదే విన్నవించఁగ వచ్చితిమి ॥యింత॥

అలయిక తనలోన ఆసలు నీకౌఁగిటిపై
సెలవుల లేనగవు శ్రీవేంకటేశ
కలిసితివింక మేడకంబమ్మైనా నిగిరించు
వెలసేవేడుక విన్నవించఁగ విచ్చితిమి ॥యింత॥

—అన్నమయ్య. 18 సం. 188 కీ.

" వదరక పోపోవే—వాడేలవచ్చీని—
వద్దురావద్దనవే ॥పల్లవి॥

అదియొక యుగ్గము వేరే జన్మమిపుడు—
అతడెవరో నేనెవరో ఓచెలియరో! ॥అ.ప॥

నిచ్చనిచ్చలు—నేడెవచ్చెని రేపైన—వచ్చేననుచుమదిలో
నిచ్చగాబలువేడి—నిట్టూర్పులచేత—నింతిరో పెదవులెండి
హెచ్చైన వెన్నెల—చిచ్చులరాత్రులు—యెన్నెన్నో గడపితినిక నేటి
మాటలే ॥వద॥

వలపుకాడిదెకాదా—వచ్చుననుచుదెరు—వులు జూచి వేసారితి
నెలలెంచి యలసితి—నిలుపరానిప్రేమ నెమ్మది నడచుకొంటి
కలకంఠపికనాద—ములుమంచుమధుమాస—ములు గడిపితివట్టి
ముచ్చటలిక నేలే ॥వద॥

భామరో! శకునము లడిగితి మువ్వగోపాలుడు వచ్చుననుచు
కామించి నాథులగలయు చెలులజూచి—కరగి చింతనొందితి
రామరామ! ఈ మేనితోనిక వాని మోముజూడవలెనా మొదటిపొందే
జాలు ॥వద॥

—క్షేత్రయ్య. స్వీయ. 7

## 11. ఖండిత

అన్య స్త్రీని కూడినగురుతులతో వచ్చిన తనమగనిచూచి కోపించి చింతించునది ఖండిత.

చెల్లనంటా వచ్చివచ్చి చెట్టవట్టేవు
తొల్లియు నెందరి నిట్టే దొమ్ముల బెట్టితివో ॥పల్లవి॥

ఆఁపరాని తమకాన నానచేసెఁగాక యింత
మాఁపుదాఁకా నీతోడి మాటలేలరా?
దాఁపరాని మదనముద్రలు మేననవె నీకు
నేఁపుచు భ్రమలఁబెట్టి యెవ్వతె సేసినవో ॥చెల్ల॥

ఉండలేక నీవద్దనే వుసురంటిగాక యింత
బందుబందు సేసిన యీప్రాణమేలరా?
పుండుగాఁగఁ జిత్తమెల్లాఁ జొక్కఁ జేసిలివినా
యుండనుండే యెవ్వతెకు నమ్మేడు వోయితివో ॥చెల్ల॥

తనివోక నిన్నింత దగ్గర నిచ్చితిఁగాక
చనవున నిన్నుఁ జేయిచాఁచనిత్తునా
ఘనుఁడ వేంకటరాయ కమ్మని యీవిరులు
మునుప నెవ్వతో నీపై ముడిచి వేసినవో ॥చెల్ల॥

—అన్నమయ్య. 12 సం. 29 కీ.

“ చల్లనాయెనా మనసు చల్లనాయెనా ॥పల్లవి॥
చల్లనాయె ప్రాణేశ! స్వామి మువ్వగోపాలా ॥అ.ప.॥

వద్దికి రావేమోయి వాడిన ముఖమేదదోయి
నిద్దుర కనురెప్పలపై నిండియున్నదేమోయి
అద్దపు చెక్కిలినొక్కి ముద్దిడుకొన్నదెవతోయి
దిద్దిన కస్తూరిబొట్టు చెదరెనేమో తెలుపవోయి ॥చల్ల॥

విరులు జుట్టినసిగను వెగటువాసనేదదోయి
గరితెవతో నీదుమోవి గంటుజేసెనేమోయి
ఉరమున గుబ్బలపోటులున్న ముద్రలేదవోయి
మరుగేల చేసేవు మగువపేరు దెలుపవోయి ॥చల్ల॥

వలుచని గంధము మేనపడతెవతో అలదెనోయి
వలువ పన్నీటివాసన లేదవోయి
వలచియున్నదానివలెను కలసియున్న దెవతోయి
పలువారు మువ్వగోపాల! నీవగ దెలిసెనోయి” ॥చల్ల॥

—క్షేత్రయ్య. స్వీయ. 3.

## 12. కలహాంతరిత

పతి నవమానించి, అతడు వెడలిపోయిన తరువాత పశ్చాత్తాపముతో విచారించునది.

పదివేలమొక్కులు నీపాదాలకు మొక్కేనిదే
యిదె నిన్ను వేడుకొనే నింటికిరావయ్యా ॥పల్లవి॥

పొత్తులమాటలు నిన్నుఁ బొదిగి యేమాడితినో
చిత్తగించి నాపై దయసేయవయ్యా
కొత్తలుగా నేనెంతగునిసి జంకించితినో
ఇత్తల నోరుచుకొని యింటికి రావయ్యా ॥పది॥

చెనకి నిన్నేమేమిసేఁతలు సేసితినో
మనవిచేకొని నన్ను మన్నించవయ్యా
తనివిదీరఁగ నిన్ను తప్పులెట్టు వట్టితినో
యెనసి నవ్వుసేసుక ఇంటికి రావయ్యా ॥పది॥

కడుఁ దమకించి చనుఁగవనిన్నెట్టొత్తితినో
చిడిముడితో నన్ను రక్షించుకోవయ్యా
అడరి శ్రీవేంకటేశ అలమేల్మంగను నేను
యెడయు కేలితివిట్టె యింటికిరావయ్యా ॥పది॥

—అన్నమయ్య 18 సం. 74 కీ.

" అనుకోపనేమున్నది అక్కరలేనందుకు ॥పల్లవి॥
ఎనసి కూడిన నన్నెడబాసినందుకు ॥అ.ప॥

మోము మోమున జేర్చి మోవీయనైతినో
అముకొని ముచ్చటలాడనైతినో
నోముఫలమింతేనో మోహనాంగిరో
పామాడిజోగివలె పోయె నా బ్రతుకు ॥అను॥

"అలమి కౌగిటజేర్చి యందుకోనైతినో
కులుకు గుబ్బలరొమ్ము గుమ్మనైతినో
తలిరుబోణిరో! వినవె తనకుగాని భూమి
ఫలమ్మై యేమి? యెవరిపాలైతేనేమి? ॥అను॥

మరుకేళి నెనసి నామనసీయనైతినో
కరమెంచి యుపరతి గలియనైతినో
తరుణి! మువ్వపురిధాముడు ననుగూడి
అరటాకు ముల్లు సామ్యమైనందుకిప్పుడు" ॥అను॥
—క్షేత్రయ్య. స్వీయ. 35

## 13. ప్రోషిత పతిక

పతి ఊరు వెడలిపోవునపుడును, పోయిన పిమ్మటను విరహముచే కష్టపడునది.

" ఏమో తెలియ నెటువలెనున్నాడో? ఏమని తెలుపుదునే ॥పల్లవి॥
భామరో! నాపైని నెనరుననచ్చటి
సేమము తెలిసివచ్చే వారెవరున్నారు ॥అ.ప॥

పొలతి! —యూరిదాక పోయి వచ్చెదనని
పలికిన్నంతలోపల కన్నీరునించి
కిలకిలమని నవ్వి తలయూచియేమేమో
తలచి తప్పకచూచి దయయుంచుమననింక ॥ఏమో॥

చురచురమన వేడిచూపులెగయు చం
దురుకాకమేనెంతో నొగిలెను గదవే
మరునిరాయిడి వెంబడిని చల్లనిగాలి
దరియింప భరియింపదరమా యెవరికైన ॥ఏమో॥

కవగూడి యెదపైనిగాని శయ్యపైని
పవళింప నేర్చునా? పడతి! మువ్వగోపాలు
నెవతె యాదరించెనో? యెట్లని యెంచెనో?
యువిదరో! యూరేయి నొంటినుండవాయె" ॥ఏమో॥
—క్షేత్రయ్య. స్వీయ. 88

శ్రీవేంకటేశ్వరుడు తన స్థావరమును వదలి మఱి యెచటికిని పోడు కావున పతియొక్క విదేశగమనమున కలుగు విరహముగల ప్రోషితపతికను అన్నమయ్య వర్ణించలేదు.

## 14. ఉత్తమ

మంచి నడవడికగలిగి తనప్రియునియందు భక్తితో మేలుచేయునది ఉత్తమనాయిక.

"నన్ను మన్నించె నాతఁడు నమ్మితినేను
యెన్నికగానిఁకఁ జెలులేమి జెప్పకురమ్మా ॥పల్లవి॥
అంకించి నేనాతని నట్టేవేఁడుకొనేఁగాని
జంకించనోపనమ్మా! సారెసారెకు
మంకుదాన నౌఁదుగాని మనసువొకదాకిరి
కొంకక యేమిసేసినాఁగోపగించనమ్మా ॥నన్ను॥
పొలసి విభునితోడఁబొందుసేయఁగలఁగాని
అలుగనేరనమ్మా! యెంతైనానేను
చలమరినౌదుఁగాని సాదించితి వినయము
వెలినెందుండి వచ్చినా వెంగెమాడనమ్మా ॥నన్ను॥
శ్రీవేంకటేశుఁడిగూడి సేవసేయఁగలఁగాని
కావరించ నొల్లనమ్మా! కాంతాళానను
లావరినౌఁ దుగా లలిసిగ్గు నాసొమ్ము
యీవలనన్నేలినాఁడు యెదిరించనమ్మా" ॥నన్ను॥

—అన్నమయ్య. 18 సం. 312 కీ.

భక్తితో నాత్మార్పణము చేసికొనిన ఉత్తమనాయికను క్షేత్రయ్య వర్ణించలేదు.

క్షేత్రయ్య ప్రాసయతిని సారస్యముతో ముక్కాలుంపున ప్రయోగించెను.

"రమ్మని నామనవి—కొమ్మని నేనీదు
సొమ్మమచువచ్చి—క్రొమ్ముడిలో మంచి
కమ్మనివాసన—గ్రమ్మ విరులుదురిమి
నెమ్మితోడుతముద్దు—లిమ్మని పిలిచెనే" పద. 65

"మించి, పయ్యెద—నుంచి, చాలలా—
లించి, వేరని—యెంచక
మంచివానిర—మించగలుగుట—
చంచలాక్షిరో!—కొంచెమా" పద. 3

అనుప్రాసములవలన కీర్తనలకొక శోభ కలుగుచున్నది. జయదేవుడు ప్రతిపాదముననను అనుప్రాసమునుంచెను. అన్నమాచార్యుల కంటె క్షేత్రయ్య యనుప్రాసముల నెక్కుడుగా ప్రయోగించెను.

## అన్నమాచార్యుల అనుప్రాసములు

"ఎవ్వరె నీకు సరియింతులు
చివ్వన నలమేల్మంగ చెల్లునే నీరంతులు ॥ప॥

తరుణి నీకన్నుల బిత్తరిచూపులా
మరునికి నవియే కమ్మని తూపులా
బిరుదుల నీపతికే పెరరేఁపులా
వరుసఁజల్లితి వౌనే వలపులరాఁపులా ॥ఎవ్వ॥

పగటున నీరతిపలుకులా
జిగిమతి గలిగిన చిలుకులా
తగిన నవ్వుదంతపు తళుకులా
మొగిమర్మములురేఁచే ములుకులా ॥ఎవ్వ॥

పొసఁగే నీకౌఁగిటి పొందులా
సుసరానమోవితేనెజంటి విందులా
కసిదీరని తనుకవు మందులా
కొసరి శ్రీవేంకటేశుఁ గూడుటకే సందులా" ॥ఎవ్వ॥ 18.142

"సెలవి నవ్వినవ్వు—సిగ్గుల వెన్నెలపువ్వు—
పలుకుఁదేనెలసోన బంగారువాన—,,

"తొంగిచూపుల మొక్కులు—తుమ్మిదపిండు రెక్కలు
పొంగెడి చను గొనలు—పూఁపమొనలు"— 18—266

ఇటువంటి అనుప్రాసములే 13వ సంపుటమున 242, 355, 389, 390 కీర్తనలందుగలవు.

## క్షేత్రయ్య అనుప్రాసములు

క్షేత్రయ్య అనుప్రాసములు:—

"మేరగాదురా! నీవిడిదికి—పోర! ప్రొక్కేరా!" ॥వల్లవి॥

మంటవారి మామకునే—నంటే మిగులరోసము
ఒంటివెడలనీడు బావ—వింటే చాల మోసము
వెంటవెంటతిరిగేవు—విభుడింటనెవాసము
కంటకుడు నామరది—కంటే ప్రయాసము ॥మేర॥

సుదతియైన మాయత్తయా—సుద్దినాడే విన్నది
వదినమ్మజాలదు తల—వాకిటనే యున్నది.
పదరవలదీ ప్రొద్దు నీ—పద్దు చెల్లుచున్నది
అదిగో యావీధికొనను—ఆరుదూరౌచున్నది ॥మేర॥

పల్లకి వారలైతే నా—పైటలో చేయివేతురా
ఇల్లాలనక కలసిమెలసి—ఇంతగాసి సేతురా
ఇల్లువెళ్ళనీదు సవతి—ఇంతరట్టు సేతురా
తెల్లవారెను విజయరాఘవ—ధీర! ఏమిసేతురా ॥మేర॥ ॥పర.॥ 94

సా.64, 60 కీర్తనలందిట్టి యనుప్రాసమే కలదు.

“ ప్రేమకేశవరాయ!—బెదరింపులకేమాయె?,, ॥ప॥
ఆమెపొందే సతమాయె—అవురా! జాణరాయ! ॥అ.ప॥

నిదురకన్నులమంపు—పెదవుల కాటుకనింపు
పదముల కుంకుమకెంపు—ఫాలమున లత్తుక సొంపు.
మంచిదియందులకేమాయె—మగవారి మాటలేమాయె
పంచివేసినది లెస్సాయె—బొంకులేలరా విటరాయ.
పైలతో నన్నంటరాకు—మారునితురాయి నీకు
మారిమిసేయరాబోకు—మాకునైచదీ దిమాకు.
మారిమి శ్రీనాగశైల—మల్లికార్జున! మువ్వగోపాల!
ఏలితివి నన్నీవేళ—మోదమలర శ్రీలోల!.

ఇటువంటి అనుప్రాసములు పర.44న గలవు. స్వీ. 94, 97, 143, 162, పర. 62, సా. 10. 24, 53 లందును అనుప్రాసము లున్నవి.

అనుప్రాసములతో కూడిన యమకము కీర్తనలకు తలమానికము వంటిది. అన్నమాచార్యుల కీర్తనలందు ఇంతవరకు నట్టి యమకము కనుపించలేదు. క్షేత్రయ్య రచనలందు యమకము నీక్రింది కీర్తనయందు చూడుడు.

" మేలుమేలురా ! నిన్ను—మెచ్చవచ్చురా ! ॥ప॥

చాలుచాలునీతోపొందు—సామి ! మువ్వగోపాలా ॥అ.ప॥

ముదితకై తే—ముత్యాలసరమా ? య—
ల్లది నాకన్న మీా సరమా ? నీవు
పదరిదానికియ్యతరమా ?—
భళిభళిరా ! మేలుకామితరమా ! ॥మే॥

అలదానికి జీనాసరిపెనలా ?—
ఔరా ! పాలతితోనెసరిపనులా !—
వెలదికి పారిజాతమువనలా ?—
లేమారెవ్వరికిలేని మన్ననలా ? ॥మే॥

అతివకు వేయువరాలా ?—
అల్లదియేమోహపు జవరాలా ? దాని
రతులచే రమియించ చెయిసరాలా ?— ॥మే॥
రమణికి బిరుదు నాగసరాలా ?" స్వీయ. 139

శ్రీ అన్నమాచార్యులవారు ఆంధ్ర గీర్వాణ సాహిత్య సంపదకలవారు. ఆనాటి అనగా క్రీ.శ.15వ శతాబ్దమునాటి వ్యావహారికభాషకు ఒక రూపమును కల్పించి అపూర్వపదప్రయోగములతో, జాతీయములతో, వ్యావహారిక పదములతో వాడుకలను రూపొందించిరి. భక్తితో కూడిన శృంగారరసమును పోషించిరి. క్షేత్రయ్య నాట్యోపయుక్తమైన రాగతాళ సంగీతసంపత్తి కలవాడు. ఆడవారిచే ఆడింపించి, పాడించి శృంగారరసమును మనోరంజకముగా ప్రదర్శించెను. పిమ్మట కాలాన మువ్వగోపాలుని వదలి తంజావూరు చేరి రాజాశ్రయము పొంది ధనవార్జించెను.

శ్రీ అన్నమాచార్యులును, వారి కుమారుడు పెద్ద తిరుమలాచార్యులును దోహదక్రియలను శృంగారరసమున చేర్చి యీ క్రింది విధముగా వర్ణించిరి.

" ఇందరి భావము నీవే యెరుఁగుదాకె యెరుఁగు
యిందుకుఁగా నింతసేయనేమిటికయ్యా ॥పల్లవి॥

సుదతి నిన్నుఁ గోపానఁ జూడ నొక్క మాను చూచె
అదె యొక్కమానితో మాటాడె సొలసి
పదరి పరవశానఁబట్టె నొక్క మాని కొమ్మ
వొదిగి యొకమానిపై నుస్సురనెను ॥ఇందరి॥

మానిని యొకమానిపై మదనరాగము చిమ్మె
ఆనిన పూఁదేనె యొక్కమానఁ జిలికె
మానిన నీ బాసలకు నొకమానిపై నవ్వె
తానుడుకుపేర నొకమాని పొంతఁబాడెను ॥ఇందరి॥

అంత నీవు దగ్గరితే అందు మానుచేత నంటె
కాంత నీ మారొకమాను కాలఁదన్నెను
ఇంతలో శ్రీవేంకటేశ యింతి నీవుగూడఁను
వింతగా నీతరువుల విరులు నీకిచ్చెను” ॥ఇందరి॥

—అన్నమయ్య 13—320

తరు గుల్మ లతాదులు అకాలమునందు పుష్పించి ఫలించుటకు స్త్రీల పాదతాడనాది క్రియలను దోహదక్రియలందురు. వానిని శ్రీ అన్నమాచార్యులు ఈ కీర్తనయందు వివరించి యున్నారు. కీర్తనయందలి క్రమప్రకారము (1) చూచుటవలన వీక్షణము బొట్టుగు లేక తిలకవృక్షమును: (2) మాటాడుట వలన (పల్లాపము) కొండ గోఁగును: (3) పట్టుట వలన (ఆలింగనము) గోరంటయును: (4) ఉస్సురనుట వలన (ఊర్పు) వావిలియును: (5) మదనరాగమువలన (ముఖరాగము) సంపెంగయు: (6) ఆనిన పూఁదేనె చిలుకుటవలన (ముఖసీధువు) పొగడయును: (7) నవ్వుటవలన (హాసము) సురపొన్నయును: (8) పాడుటవలన (పాట) మోరట. లేక ప్రియాళువును: (9) చేతనంటుట వలన (కరస్పర్శము) మావిడియును: (10) కాలఁదన్నుట వలన (పాద తాడనము) అశోకమును అకాలమందైనను పుష్పించి ఫలించును. ఆ పుష్పములను నాయిక నాయకున కొసగెను.

శ్రీ అన్నమాచార్యులు దోహదక్రియలను తమ శృంగారమంజరిలోనిటు వర్ణించిరి.

“ లేమా! విలాసంబు లేమావిమించి
లేమావిఁజే నాఁపలేమా యటంచుఁ

---

“ అశోకశ్చరణాహత్యా వకులో ముఖసీధునా
ఆలింగనాత్కురవక స్తిలకో వీక్షణేనచ
కరస్పర్శేన మాకందో ముఖరాగేణచంపకః
సల్లాపతః కర్ణికార స్సింధువారో ముఖానిలాత్
గీత్యాప్రియాళుర్నితరాం నమేరుర్హాసితేన చ”

తిలకంబు దీర్పక తిలకించి చూడు
తిలకంబు[3] మూనినీ తిలకంబ యనుచు
నడుగుకందున,[4] గోరి యడుగు నశోక
మడిగెడు బోఁటి నీ యడుగులాననుచు[5]
గర్ణికారంబు[6] లాకర్ణింపఁ బలుకు
గర్ణికా[7]రము ఁజేయు కాంతిగా ననుచు[8]
గురవకా[9]వళికిఁ జేకుల వకా! విరులు
కొమ్మ కౌఁగిటఁ జేర్చుకొమ్మికా యనుచుఁ
గేసరంబుల[10] బోఁటి కేసరంబులుగ
వారుణిఁ దోఁచు దైవాఱగా ననుచుఁ
చతురభావంబుల సరసభాషణము
లాడుచు విహరించు నంతలోపలను."

1 లేమా=ఓ తన్వీ: 2 లేమావి=లేఁత మామిడి చెట్టున: 3 తిలకంబు=బొట్టుగు: 4 అడుగు కందువ=పాదముల జాడ: 5 నీ యడుగులాన=నీ పాదములపైన ఒట్టు: 6 కర్ణికారంబు=కొండగోగు: 7 కర్ణిక=చెవికమ్మ: 8 ననుచు=పుష్పించు: 9 గురవకము=ఎఱ్ఱగోరంట: 10 కేసరము=పొగడచెట్టు (రూ. కేశరము) 11 వారుణి=మద్యము.

శ్రీ అన్నమాచార్యుల కుమారుడు పెద్దతిరుమలాచార్యులు తమ చక్రవాళ మంజరిలో దోహదక్రియల నిట్లు వర్ణించిరి.

"రసికతతో నొక్క రమణి గోరంట
గోరంటఁ గౌఁగిటఁ గూరిచెఁ: బొగడఁ
బొగడపై నుమిసెను బుక్కిటి మదిర
మదిరాక్షి: యొక్క రామాతిలకంబు
తిలకంబుఁ జూచెఁ: నొద్దిక నొక కాంత
కాంతాళమున నశోకముఁ దన్నెఁ: నొకతె
యొకతెలంగునఁ గరం బొనర రసాల
సాలంబుపైఁ జాఁచెఁ: సకియ లీరీతి
రీతిదప్పకసంచరించి వసంత
సతతోత్సాహంబు సలుపంగఁ బూని"

# అనుబంధము ౨

## ఛందస్సు — వ్యాకరణము

1. ఛందస్సు—యతిప్రాసలు:—

నిబంధపదరచనా నియమముల ననుసరించి అన్నమాచార్యులును తేత్రయ్యయును యతిప్రాసలను సలక్షణముగా పాటించిరి. కొన్ని సందర్భములందు పొరబాట్లు కానవచ్చుచున్నది

### అన్నమాచార్యుల కీర్తనలందు

1. "ఎవ్వరిఁగాదన్ననది నిన్నుఁగాదంట
యెవ్వరిఁ గొలిచిననది నీ కొలువు" — సం. 5 కీ. 9

2. "వాదిజితప్రియునిర్మలతత్త్వ" — 5—44

3. "లేదు బ్రహ్మవిద్యా మహాసుఖము తవ" — 5—157
పై మూడింట యతులు తప్పినవి.

4. "చైతన్యమందులో శ్రీపతివి నీవు" — 9—141
చైతన్య అను పదము చేతన్యగా మార్చిన యతి సరిపోవును. ఇటువంటి ప్రయోగమున్నది.

"చేతన్య మీతనిది సృష్టి యీతని ఘటన" — 8—264

5. "వొలసి నన్నేలే దేవుఁడవు నీవెయెందు" — 11 3 —42
పదాదిని లక్షణ రహితముగా వచ్చిన వ్యావహారిక వకారమును పద మధ్యమందుండు సలక్షణ వకారమునకు చెల్లింప ప్రయత్నించిన యతి.

6. "చెడిచేఁదెలిపయితిని యేటి బ్రతుకు" — 11 (3)—136
రేకు పాఠమున 'తినియెడి' అని సవ్యముగానున్న దానిని పరిష్కర్తలు 'తినియేటి' అనుటవలన యతి తప్పుచున్నది.

7. మట్టుకొని వేణురవమున గొల్లెతల చీర" — 12—179
'ముట్టుకొని' అని సవరించిన యతి సరిపోవునేకాని సందర్భమునకు ఔచిత్యమునకు సరిపోదు. "గుట్టుగాను" అని దిద్దిన బాగుండును.

8. " చెలువ సూర్య తేజపుఁ బతిని మరల " 13—308

15వ శతాబ్దమున ద్రవిడ సంప్రదాయము ననుసరించి ముఖ్యముగా చకారజకారములు వ్యావహారిక భాషయందు చెకారజెకారములుగా మార్పు నొందినవి. 'తేజెపు' అనిన యతి సరిపోవును.

9. " బెడిదపుఁ బెద్దలెల్లా, బెట్టిన తిట్టములంటా
యీడుకుఁ జేనేఁగాక యుందేమి గలదు " 6—74

" చేరఁగాజేరఁగాపొందు జిగురుఁగండె వంటిది
కొరఁగొరఁ గొరికే కొండవంటిది " 18—343

ప్రాసాక్షరమునకు అక్షరమునకుగల లఘుగురునియమము భంగమై ప్రాస తప్పుచున్నది.

10. " కేశవ నారాయణ కృష్ణ గోవింద ముకుంద
మూశిన ముత్తెమువలె మొక్కేము నీకు " 7—131

ప్రాసకొఱకు సాధురూపమైన, మూసిన, అను పదమును అసాధు రూపమైన 'మూశిన' అని మార్చి ప్రయోగింపబడినది.

11. " హత్తి నిన్నుఁ గొలిచేటి యెంతవారమూ " 18—87

'యెంత,కు బదులు 'యంత, అనిన సరిపోవును.

12. " పెచ్చుకుందుల నితని నెట్టు దూరవచ్చునే." 18—235

పెచ్చుకు బదులు 'నెచ్చు, అనిన సరిపోవును. ఇట్టి లిపిదోషములును కొన్ని కలవు.

## క్షేత్రయ్య పదములందు

1. " పాపి సవతితో చెప్పి అనుభవించెనో " స్వీ—84

" సరసుడా మువ్వగోపాలు డిందువచ్చి " స్వీ—89

" నాడేమో యది తలపు లాయెన్ ,, స్వీ—151

" ప్రొద్దుపోయె చలమేటికే జాగుసేయకే " స్వీ—178

" మరుకేళివేళ——————పెదవినొక్కఁగ లేదా " స్వీ—154

పైవానిలో యతిభంగము కలదు.

2. " చెలియ ! నీ నెమ్మోము చంద్రుడందురు గాని " పత—63
చంద్రుడను పదమును చెంద్రుడను వ్యావహారిక రూపముగా మార్చిన యతిచెల్లును. అన్నమాచార్యుల యతిదోషములలో కొనిమిదవ దోషమును పోలియున్నది.

3. " మేటిచందురకావి—పావడపై పసిడి
పట్టుచేలము చాల—పసమీర గట్టి " స్వీ—77
ప్రాస తప్పినది. మొదటి పంక్తిలో యతిభంగము.

4. " చెలియలందరు గూడి—నలినాక్షి వెతజూచి
నేడు రేపనిరాక—కెదురు చూచేది " స్వీ—77
ప్రాస తప్పినది. రెండవ పంక్తిలో యతిభంగము.

5. " ఇలలో నికవేమిటికి—నిన్ను వెదకిన నాటికే
చాలమరుడు నాపై గలసి—జగడమయ్యే నమయమున స్వీ—176
మొదటి పంక్తిలో యతిభంగము.

6. " మోమున చిరుచెమటలు కారేటిసొంపులు—
ముదితరో ! చూడనంటిన? యు
రమున గుబ్బలు పోకైయున్నది చూడనే—
రచ్చలు చేసితిన? " స్వీ—122

పై రెంటియందును ప్రాసకు పూర్వమందుండు అక్షరము లఘుగురు నియమము లేక అన్నమాచార్యుల తొమ్మిదవ దోషము వలె ప్రాసలు తప్పినవి.

7. " పాలుగిరుగున నొక—సరసుడు ఉంటే
చిరుతప్రాయము నీవు—ఊరకుందువటే " స్వీ—59
రెండవ పంక్తిలోని ప్రాసయతి తప్పినది. ఊరకకు ఉరక రూపాంతరము. ఉరక అని దిద్దిన సరిపోవును. ఇట్టి లిపిదోషములున్ను కొన్ని కలవు

క్షేత్రయ్య ఒక్కపాదమున రెండుయతులను, మూడు యతుల అనుగ కల్పించెను.

కలనైన నామీఁది—కలవరమే. ఇతర—కామినుల నొల్లడే

చెలులోర్వ జాలక—చెలి! నను దూరితే—చెవి యొగ్గి వినసహించడే

అలిగి యెప్పుడైనా—తెలియక యాడితే—ఆమాట మదినెంచడే నెల

కొన్న దయతోను నెనరు నాపైనుంచి—నెమ్మదినుండేసామి యీ

వేళ." స్వీ—92

ఇందు రెండు యతులొక్కొక్క పాదమున గలవు.

శ్రీ అన్నమాచార్యులు ప్రాసయతులను పద్యధోరణిలో ప్రయోగించెనే కాని వాని యందు సారస్యము లేదు:—

" నీకు మోహించినవారు—నిన్ను మరి దూరుదురా " 18—128

" వనితలు నీకే—వలచు టేమరుదు ,, 18—86

" కొత్తకొత్త సిగ్గులతో—కోమలి నీకు మోహించి " 18—429

" చిక్కినేఁడు నాకు మోహిం—చితి వంటాను ,, 18—464

క్షేత్రయ్యయును ఇటువంటి ప్రయోగమును ప్రయోగించి యు న్నాడు.

" వానికి నేనేల వలచితి నిటువంటి—వాడని తెలియకను ,, స్వీ 146

లాక్షణిక ప్రయోగములు నున్నవి.

" నహుషుఁడు మహేంద్రపదవీ

సహితుఁడు శచికి1 వరింపఁ—జమునాతనిలో

కహితంబుగాఁగఁ బుచ్చుము

మహాత్మ! తచ్చిత్తమునయ—మర్షంబడఁగ1 భార. ఉద్యో ఆ. 156

2 తృతీయా విభక్తి ప్రత్యయములు ,, చేత, చే ,, అనునది కరణార్థ ములు, ,, తోడ, తో ,, అనునవి సహార్థములు. అర్థభేదము వలన నొకదాని కొకటి ప్రయోగింప దగియుండదు.

" పేరు కుచ్చి యాతనితో—పిలిపించుకోవలెనా,, అన్నమయ్య 14—167

అతనితో అనుటకు బదులు అతనిచే అనియుండనోపు. ఇట్టి ప్రయో గములు లక్షణ గ్రంథములందు మృగ్యములు.

## పరుషసరళ అక్షర వ్యత్యయరూపములు

పరుష సరళ అక్షర వ్యత్యయ రూపాంతరములను అన్నమాచార్యులును క్షేత్రయ్యయును ప్రయోగించియున్నారు.

1. మొకము—మొగము అను రెండు రూపము లున్నవి.

" నాకు మొకమోడి యాకె—నను పేల దాఁచేవు " 18—373

" ఎంత మొగమాయకాఁడో—యేమోకాని " 15—147

" మంకుదాన నౌదుఁగాని—మనసుమొకదాకిరి " 18—312

" నాలిమొగదాకిరైతే—నాయంతసేనుండవలె " అన్నమయ్య 13—5

" ఎనసిన మొకమాట—మెంతైన జూచేనా " స్వీ—5

" నగవు లౌనని తలచి—మొగమాటమాడినను " క్షేత్రయ్య. పర—65

2. ఇఁక—ఇఁగ అనునవి రూపాంతరములు.

" మరిగేమీ " (మరి + ఇఁగ + ఏమీ) 13—26 అన్నమయ్య

" ఇఁగ నేలనే వట్టి వలపు " స్వీ—158 క్షేత్రయ్య

3. దిద్దుబడి అనుపదమునకు రూపాంతరముగా తిద్దుబడి అని అన్నమాచార్యులు ప్రయోగించిరి.

" తిద్దుబడి నీకిచ్చినదె మాటపట్టుదొల్లి
వుద్దండాన తప్పుఁదారు వూహించినట్టుండునా" 17—285

" తిద్దుకో కస్తూరిబొట్టు—" 17—564

4. దిట్టము అను పదమునకు రూపాంతరముగా తిట్టము అను ప్రయోగము కలదు.

" బెడిదపుఁబెద్దలెల్లాఁబెట్టిన తిట్టములంటా
యీడుకుఁ జేసేఁగాక యుందే మిగలదు " 6—74

5. ఆఁడది—ఆఁటది అనునవి రూపాంతరములు.

" పువ్వువంటి యాఁటదైతేఁబొగరు ముంపుఁదనమె " 17—306

" ఆఁటదాన నిన్ను నేనేమైనాఁజేసేనా " 17—464

" ఆఁడదైతేఁ జాలునాతఁడంటుకోక మానఁడు " 17—490

6. వాటము అను పదమునకు వాకము రూపాంతరము. వాకమునకు నాగము అను రూపాంతరము కల్పించి శ్రీ అన్నమాచార్యులు ప్రయోగించి యున్నారు.

" వాకమ్మైన నీవు గుణవంతుఁడవు గనకిట్టె " 18—88

" వాగమ్మై యమరెఁగాన వన్నెలెల్లనమరె " 15—90

" వాగమ్మై యింతులకెల్ల వలపుమఁ " 15—218

మచ్చిక మచ్చిగ' చితుకు చిదుకు' చితఁ—చిద మొదలైన పరుష సరళాక్షర వ్యత్యయ రూపాంతరములున్న వైనమున శ్రీ అన్నమాచార్యులు మరి కొన్ని రూపాంతరములను కల్పించి నట్లున్నారు. మఱుగున నున్న మఱి కొన్ని రూపాంతరములను వాడెను. వైడూర్యమునకుగల వైదూర్యమును రూపాంతరమును 12—314 యందును నారికేళమునకుగల నారికడమను రూపాంతరమును 6—140 యందును ప్రయోగించియున్నారు

## గ్రామ్య పదములు

1. వస్తాడా' తెస్తాడా మొదలగునవి గ్రామ్యములు.

" గక్కున వస్తావచ్చి కౌఁగిట గూడఁగాఁ జూచి " అన్నమయ్య 19.34

" వంచనగల సఖియని వార్త చెప్పకోవస్తి " క్షేత్రయ్య పద—63

శ్రీ అన్నమాచార్యులు మరికొంతముందడుగు వేసి మరికొన్ని పదములను కల్పించెను. ' వచ్చితిని ' అను పదము గ్రామ్యమున ' వస్తిని ' అయినట్లుగా ' మెచ్చితిని ' అనుపదమును ' మెస్తిని ' అనివాడియున్నారు.

" మేలేజాణ వౌదువు మెస్తినే నిన్ను " 13—208

అదే విధముగా ' మరచితిని ' అను పదమును ' మఱ ' అని వాడియున్నారు.

" అడియాలాలు మఱస్తి నన్నఁడుగదా" 18—171

2. వచ్చిని' పొయ్యాని' మొదలగునని గ్రామ్యములు' శ్రీ అన్నమాచార్యులు ఇటువంటి పదములను విరివిగా వాడియున్నారు.

" సోదించి నీయెమ్మె నన్ను సూడువట్టీనా "

" నీ రాజసము మాపయి నెపము లేసీనా "

" కప్పినీ నేరుపు నాపై ఘాత సేసీనా"

" దిట్టనీ నవ్వులు మమ్ము దిమ్ము రేచీనా " 18—47

క్షేత్రయ్యయునిట్టి పదముల ప్రయోగించెను.

" ఎన్ని నోములు నోచిన ఫలమియ్యాక పోయునా " స్వీ—111

" ఇంటికి రానిచ్చేనా ఈమేనితో—
ఇంతివాని దరిచేనా" స్వీ—5

వచ్చీని' పొయ్యాని పదములకు వచ్చును' పోవును' అని అర్థము' వట్టీనా వేసీనా పదములకు వట్టునా' వేయునా అని అర్థము 'రానిచ్చేనా దరిచేనా పద ములకు రానిత్తునా' దరితునా అని అర్థము. ఇటువంటి ప్రయోగములు మరికొన్ని క్షేత్రయ్య—స్వీ. 46' 51' 52' 69' 87' 105' 106లలో గలవు. ప్రాచీనకవుల రచనలందీపదములు వ్యాగ్యములు. ఆధు నిక కవి శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు తమ ' శాలివాహనగాథా సప్తశతీ సార ' మందు రెండవభాగమున ౧౩వ పద్యమున నిట్టి పదమును ప్రయోగించిరి.

॥తే॥ వలదటన్నను బండువెన్నెలకు వలచి
యుంటిముంగిటనే శయనింపఁబోకఁ
బిడ్డ ! నీ మోముఁజూచి జాబిల్లి యనుచు
నీట్టిదయ్యము పట్టుకొనీనిగదవె

శ్రీ అన్నమాచార్యుల ననుకరించి శృంగారరసమును పెంపొందించుటకీ పద మును వాడియుందురు.

3\. ఉన్నవి అనుటకు మారుగా ఉండవి అను గ్రామ్య పదమును శ్రీ అన్నమాచా ర్యులు ప్రయోగించిరి.

" చేతిమీదనే వుండవి—చేకొను నామొక్కులెల్లా " 14—85

4\. నిమిత్తమును దెలుపు చతుర్థీ విభక్తి ప్రత్యయము ' కొఱకు ' నకు బదు లుగా ' కోసర , మని క్షేత్రయ్య ప్రయోగించెను. (రూ. కోసము)

" అతనికోసరమై చెలులు వేసారి స్వీ—149

ఇతర ప్రయోగము:—" ఉ॥భూసుత కోసమేఁ గనుక బొంకితి నేనియుఁ బెద్దకాలముం జేసిననాతంబురహిఁ జెందక నిష్ఫలమౌ"

ఉత్తరరామాయణం ఆ. 8—86'

## అక్షరవిలోప పదములు

అక్షర విలోపముగు పదములు గ్రామ్యము లనియు' నవి కావ్యములందు గ్రాహ్యములు కావనియు లాక్షణికుల యభిప్రాయము.

1. 'ఈకడ,అకడ, ఏకడ లేక ఇక్కడ, అక్కడ, ఎక్కడ అను పదములకు మారుగా ఈడ, ఆడ, ఏడ అను పదములను కొందరు వాడుచున్నారు.

" ఈడానాడానుండి నన్ను నెంత విచారించకున్నా "అన్నమయ్య18—34
" ఆడాడ భ్రమచెందినట్ల తిరుగవిధమేమో " స్త్రీ—63
" ఆడకాడకేమేమోతలచుక అంతరంగమీవు " పర—45
" యాడైన దనతో మోడిచేసికొంటివా" సా—35

క్షేత్రయ్య

## ఇతరకవుల ప్రయోగములు

" రగడ॥ ఈడకుఁజెలిరా కీడకుఁ గోయగ "

—యయాతి చరిత్రము ఆ. 4

" రగడ॥ అలమినను జిగురునకు నగునె కంటకమాడఁ
జులుకుమనె వేఱొక్క చోటఁ గంటకమాడ?"

" తరువోజ॥ ఏనేడ నింద్రాదు లేడ వారలకు నెప్పుడు మ్రొక్కుదునేను "
భార. అర. ఆ. 2—47

2. ఇటువంటి మఱొక్రప్రయోగము:—

" నచ్చుల నామనసెట్టు నమ్మించేవు "
" నాతో నిజాలెట్టు నడిపించేవు "
" ఏర! శ్రీవేంకటేశ! నాకెట్టు బొంకేవు " అన్నమయ్య 18—3
" నిన్నెవ్వరు తోడి తెచ్చేరు " క్షేత్రయ్య స్త్రీ—168

నమ్మించేవు, నడిపించేవు, బొంకేవు, తెచ్చేరు అనుపదములకు నమ్మించెదవు, నడపించెదవు, బొంకెదవు. తెచ్చెదరు అనునవి తొలిరూపములు. ఇచ్చట వ్యతిరేకార్థమున నమ్మించలేవు. నడపించలేవు, బొంకలేవు. తేలేరు అని భావము.

" కట్టలై తిరువాముడి ఘనులు వాడేరు " అన్నమయ్య 18—4

" ఎందుకు బొంకేవురా?" క్షేత్రయ్య స్వీ—22

పాడేరు, బొంకేవు అను పదములకు పాడెదరు, బొంకెదరు అనునవి సరియైన రూపములు.

ఇతరగ్రంథములందలి ప్రయోగములు:—

"పో, పో, నవ్వే రెవరైన విన్న" దశావతార చరిత్ర—779

"మమ్మునుగన్నమ్మ యిదేటి బుద్ధి వలదే ప్రమొక్కేము నీకాళ్ళకున్"

పార్వతీ పరిణయము. 1—119

" నవ్వులుపచరించునట్లు చనువుల్ నెరపేవది
మంచిమాటగాదు" రంగరాయ చరిత్రము 2—169

" యేమి చూచేవని నవ్వుచున్ బయట చేతడియొత్తి
శిరాము రక్షతో" రాధామాధవ సంవాదము—1

" స్వీకుంభిన్యధికారమిచ్చి కృశియిం—చే వెంచరాజత్వమే "

—షట్చక్రవర్తి చరిత్రము 3—140

3. ఇతరకవుల ప్రయోగములు లేనిపదములు:—

'ఒక' అను పదమునకు 'ఓ' అను రూపాంతరము లేదు. కానివ్యావహారిక భాషయందు రసమును పోషించుటకు క్షేత్రయ్య ప్రయోగించెను.

" ఓ మాటాడగానే" స్వీ—93

" నీకోమాట చెప్తారా " " ఓమాటు వచ్చిపో"

అనువ్యావహారిక లేక గ్రామ్యపదములందు ఒక అనుటకు ఓ అనియే గాన్పించుచున్నది.

శ్రీ అన్నమాచార్యులు ప్రయోగించిన అక్షర విలోప గ్రామ్యపదములు ఆనాడు వ్యావహారికములైనను కాకపోయిననుకొన్నివారిచే సృష్టింపబడి నట్లున్నవి. 'నిరంకుశాః కవయః, అను నుడి వారిపట్లున సార్థకమున వచ్చును.

1. 'కొను' అనుపదమునకు' 'కో' అను ప్రయోగము.

" కొంచెపు వెన్నెలవలెవె కోవయ్యకానికె " 12—35

" కప్పురమింద కోవమ్మ కాంతుడు నీకుఁ బెట్టెంపె " 13—55

" సరసమాడి విభుని చనవు చేకోరాదా " 19—322

" కోరోకోరోరాహో కోరి విడేలు " 18—61

" కోరో చల్లయనును మెరుగు—
గుచము లదర మెట్టినడవ " 12—240

(కోవయ్యా—కొనవయ్యా: కోవమ్మ—కొనవమ్మ: చేకోరాదా— చేకొనరాదా:
కోరో—కొనరో)

అందుకో, చేదుకో అను పదాంత ప్రయోగములు వ్యావహారికమందు కన్పించుచున్నవే కాని సమాస మధ్యమందు కోవయ్యా, కోవమ్మ, కోరో అను నటువంటి ప్రయోగములు మృగ్యములు.

2. 'ఉన్నదాన' ననుటకు 'ఉందాన' అని ప్రయోగము.

"ఆవలి మోవాై యుందాన వారడింతగలదా" 13—63

"అతివలూరకుండరే అతఁడేనేనై వుందాన" 18—112

"పడఁతుల నంపఁగాను బత్తినుందాన" 18—199

'ఉన్నది' వ్యావహారికముగా 'ఉంది' అయినట్లు 'ఉన్నదాన' అను పదము 'ఉందాన' అయినది.

3. 'కూరుచుండు' కు బదులు 'కూచుండు' అను ప్రయోగము.

"పీటఁమీఁదఁ గూచుండి ప్రియములు చెప్పిచెప్పి" 14—140

"యురవై శ్రీవేంకటేశ యింతివద్దఁగూచుంటివి" 17—180

"అతఁడు చెప్పినట్ల అండనే కూచుండఁగదే" 19—89

'కూచో' అను వ్యావహారిక పదమునుండి 'కూచుండు' అను పదము కలిగినది.

4. 'నిలువురా' అనుటకు 'నిలురా' ఇది వాడుకపదము.

"నేఁడు రేపు జాతుగాని—నిలరా నీవు" 15 141

"నిండు నిధానమువలె నిలవే యింకాను" 19—499

(నిలువవే—నిలవే)

5. 'తొలఁగు' పదమునందు 'గు' లోపించి 'తొల' అయిన రూపభేదములు.

'మాతో నిటు సొలయక—తొలవయ్యా' 12—61

"తొలరమ్మ! బాలులకు—దోసమందురు" 1—246

"దోసము బంటననక—తొలరా నీవు" 15—141

(తొలవయ్యా=తొలఁగవయ్యా: తొలరమ్మ=తొలఁగరమ్మ: తొలరా=తొలఁగరా).

6. 'కలిగితే' అనుపదమునకు కలితే 'కల్తే' అనియు, 'కలిగినా' అను దానికి 'కల్గా' అనియు వ్యవహారము.

"చుట్టరికముగలితే నాకుఁ—జూపఁగవలదా" 13—352

" నేరుపు నీకుఁగలితే—నీవాపెకు లో నౌట " 13—520

" ఎందరు చుట్టాలుగల్లా—నింతకు మేలే " 13—516

" సతులెందరుగల్లా—చనవులీసతివే " 14—56

7. 'విన్నవించెదను' (విన్నవించేను) అనుటకు 'విన్నవించే' యని అంత్యాక్ష రలోపముగా ప్రయోగము.

" తనకు బుద్ధి చెప్పేటి—దాననా నేను
చనవున విన్నవించే—సమ్మతించు మనవే " 13—148

8 చనుదేరవయ్య, అరుదేరవయ్య అనుపదములకు అంత్యాక్షర లోపముగా చను దేవయ్య, అరుదేవయ్య అను ప్రయోగములు.

" ఇరులై మావాకిటికి నిట్టే చనుదేవయ్య 19—324
సరసములాడుటకు చయ్యన నరుదేవయ్య "

9. 'కొనియాడు' (కొని—ఆడు) (రూ. కొండాడు కొనాడు) అను పదమును ప్రయోగించెను.

" పనిగొంటే భువిలో నేఁబదియే అక్షరములు
కొనాడితే నీ గుణాలుకోటానఁగోటి " 7—80

ఇటువంటి ప్రయోగములు మృగ్యములు

10. 'దూరమై' (దూరము + ఐ) అనుటకు మారుగా విభక్తి ప్రత్యయమును తొలగించి 'దూరై' అను ప్రయోగము. ఇదివాడుకలో లేదు.

" తుద మీఁజే దాననా దూరై యెంతదిరిగినా " 19—136

11. 'ఎదుగుగా' అనుటకు 'ఎదుగా' అను ప్రయోగము.

" యెదుగా తడవునుండి యేలనవ్వీవే" 19—48
(అధికముగా చాలసేపటినుండి యేల నవ్వేవు)

" యెదుగా సతుల దాను యేలేవాఁడు గాఁదా " 19—378
(ఎక్కువగా సతులను పెక్కుసతులను అని అర్థము)

12. 'తీరుచు' అనుటకు బదులు 'తీరు' అనువాడుక.

" జగడాలుదీరుమని సారెసారె మిమ్ముఁనంపె " 18—33

13. 'నెరిఁదేల్చు' అనుటకు 'నెరిఁదేల' అను ప్రయోగము.

'సారె నెరిఁదేలవచ్చి సాక్షి చెప్పీ నితఁడు' 19—164

14. 'భ్రమింపఁజేసి' అనుటకు 'భ్రమించి' అనుపదము.

" ముచ్చటలే యాడియాడి మొదలనను భ్రమించి " 18—24

## జాతీయములు

శ్రీ అన్నమాచార్యులును క్షేత్రయ్యయును వాడిన జాతీయములు:—

1. "అందనిపంటి కట్టు చాఁచగ" అన్న. 15—66
"అందని మ్రానిపండాయెగా" క్షేత్ర. పర—97

2. "ఇంటగెలిచికా—రచ్చగెలివేది" అన్న. 14—4
"ఇంటగెలిచి రచ్చగెలువవలెను" క్షేత్ర. స్వీ—82

3. "చెఱకు పండినపండు" అన్న. 12—75
"చెఱకున బండుబండినట్లు" క్షేత్ర. సా—62

4. "నీ చెల్లెలితోడు" అన్న. 12—103
"నాయమ్మతోడు" అన్న. 12—72
"నీతోడు" క్షేత్ర. స్వీ—80

5. "పూచిన తంగేడువలె" అన్న. 15—23: 18—177
క్షేత్ర. స్వీ—130

శ్రీ అన్నమాచార్యులు వాడిన జాతీయములు:

| | |
|---|---|
| అడుసు చొరనేల కడుగనేల | 15—69 |
| ఇనుప గుగ్గిళ్ళు | 12—195 |
| ఇరుమొన సూది | 13—596: 18—256 |
| ఈఁతకు మిక్కిలి'క లోఁతుగలదా | 13—68 |
| ఈరుదీయ పేనువచ్చీ | 12—111 |
| ఈలకూరకు వుప్పు చాలదందురు | 13—50' 272 |
| ఉప్పు చిందినుమడించె | 13—463' 17—129 |
| ఊరకున్నవారితోడ పూరోపదు | 17—229 |
| ఊరువాడెడిచెలమ | 12—75 |
| ఎండమావుల నీళ్ళు ఏరులంటా | 17—51 |
| ఎంత తొండమున్నా దోమ యేనుగవునటే | 13—191 |
| ఎచ్చిఎక్కినట్టివాని కేనుగ గుజ్జు | 15—272 |
| కట్టు వదలిన క్రేపు | 12—75 |
| కన్నవారిదెకాచా కందికుడుము | 17—30 |
| కలగన్న చోటికిని గంపయెత్తినట్లు | 12—64 |

| | |
|---|---|
| కలిముదిరి మేడిదాయెను | 14—231: 18—530 |
| కాలిన పుండ్లలోన నుప్పులుచల్లక | 12—33, 56 |
| కులికినే కొసరంగ కోమటి మేనరికమా | 17—305 |
| కూరవండి కసరవేరే గుణము | 15—69 |
| కూరాకుగాచేయు | 12—193 |
| కొంగుపై (డై వున్నది | 13—208 |
| కొంగుముడివేసి రమ్మనె | 18—471 |
| కొట్టిన పిండివంటిది | 13—204 |
| కొలిమిగూటిలో పమ్మెడిసూదులె | 12—124 |
| గతజలసేతుబంధనమిదానీం | 12—39 |
| గాలిముడియ గట్టితే గట్టిపడీనా | 18—388 |
| గొడ్డలి నానబెట్టుట | 13—477, 484 |
| గోరంబొయ్యేదానికింత గొడ్డలేలమ్మ | 15—140 |
| గోరుచుట్టుపై రోకటి పోటాయ | 12—237 |
| చాలందల దడిసితే చలివాసు ననవే | 18—367 |
| చావడి చంక బెట్టుకొన్నమాట | 15—272 |
| చిగురు గొమ్మను చేగ | 13—19, 429 |
| చెరువుముయ్య మూకుడడిగేటివారు | 13—206 17—181 |
| చేదు తిననేల పంచదారనంజనేల | 17—253 |
| జిగురుచుట్టినకండె | 12—75 |
| తంగేటిజున్ను | 12—75 |
| తినతినవేములెకా తీపులయ్యేది | 13—84 |
| తీపు నీరువట్టు గొంటె తేటనేయి మందవునా | 13—72: 15—42, 69: 18—242 |
| తీపులోంగారములేల | 18—455 |
| తెప్పలందేలవలదా | 18—284 |
| తెరువు లెసరు | 12—75 |
| తెల్లనివెల్లపాలంటా | 17—51 |
| దూల మూంతకోల | 13—466 |
| దైవకృతమెవ్వరికి దప్పింపరాదు | 12—134 |

నీటముంచు పాలముంచు 15—39
నీటికొద్దితామెర 13—256: 14—200: 18—423
నీళ్ళు పాటిగంప దెత్తురు 13—50
(యాల) నేరెడు'బండులమ్మేవే
13—206
పిండంతే నిప్పటి 13—256: 14—200: 18—423
పిండికూరలో నలుపులు యేరుట 17—449
పులుకడిగిన ముత్తెమువంటివాని 18—525
పువ్వులవేసినవారి(బూ(పల వేతురటే 14—96
17—310: 18—416
పూవువలెముడుచుక భోగించేరటే 18—532
పై(డంతే తూనిక 18—423
బట్టబయటియాత 12—75
బొంతనలె( జుట్టుక భోగించేరటే 18—532
మింగినకడికి చర్చ లెంచనేల 13—294
మీ(దెత్తుకున్నది 18—286' 364
ముంజేతవెట్టిన సొమ్ములకద్దమేల 12—84
మూసినముత్యము 12—125: 18—9; 204
మైనము సూలవౌనటే 13—191
రాతిపైనార 13—477
రొమ్ముమ(గుంపటేగాక 18—393
వసంతపునీట దైలువోసేవే 13—206
వారమిత్తును 18—281
వెన్నచేత( బట్టుకొని వేడనేలేనేతికి 14—97
వెన్నవేసినవారిని వెసరాతవెయ్యరాదు 17—58, 449
శిరముండ మోకాలికి సేసలు చల్లినట్లు 14—171
సంత తగరు 12—75
సముద్రములోనే కురియించేవు వాన 13—482


## క్షేత్రయ్య వాడిన జాతీయములు


అరటాకుముల్లుసామ్యము స్వీ—35
అరదరాతిరి గొడుగుబట్టుకొన్నట్లు సా. 27

(అల్పం) పటాభిషం సా. 27
ఆవతిన్నట్లు వేదన పర. 20
ఊరుదూరమైతే మనసుదూరమా స్వీ. 181
ఎన్నడెక్కనివాడు గుఱ్ఱమెక్కితే ముందువెనకైనట్లు సా. 27
ఏనుగనెక్కి దిద్ది ఈగ దూరగనేలే సా. 28
ఏపుట్టలో ఏమున్నదో స్వీ. 84
కంచుపదనువంటిమనసు పర. 2
కన్నీరు కావేరికాలువసుమీ పర. 2
కలిబోసిన సుట్టివంకలు చూచేవు పర. 54
కలిమిలేము లనగ కావడికుండలు సా. 15
చల్లవడిగండ్లు ముత్యమౌనా సా. 25
చిలుక బూరుగుమానుఫలములకాసించి స్వీ. 64‘ 149 పర. 52
తెల్లనివెల్లాపాలు నల్లనివి నీళ్ళనుచు స్వీ. 84
తోటకూరదొంగవలె సా. 63
నాపేరుచెప్పి పుడకద్రుంచివైచెనట సా. 54
నీటిపై వ్రాలాయె స్వీ—64
నూగింజైనవాన నియ్యదు స్వీ—98
నేనొకటి తలచితే దైవమొకటి తలచినందుకు పర. 94
పానకములోని పుడకవలె సా—56
సామాడిజోగివలె పోయె నా బ్రతుకు స్వీ—35
బావిలో నీరు వెల్లువ బోవునటే స్వీ. 31‘ 141
బోడితలకు బొండుమల్లెలె సా. 44
భూతిలో హోమము స్వీ—64
మగవాని కట్టబెట్ట మనతరముగాదె పర. 84
మేకవన్నె పులివంటి చెలులే స్వీ—98
రంకాడ నేర్చినది బొంకాడనేరదే పర. 94
వాడ బండ్లలోవచ్చు బండ్లు వాడలబోవు సా—15
వానకాలమునాటి గరిక స్వీ—64
వానిల్లు బంగారుకాను స్వీ—151
వ్రతముచెడిన సుఖము లేదాయెగా పర—84

## నానార్థ పద ప్రయోగములు

జయదేవుని ప్రయోగములు

1. 'త్వదధరమధుర మధూనిపిబంతమ్'

"త్వత్' శబ్దము 'అన్య' పర్యాయముగా మనోరమ యను వ్యాకరణ శాస్త్రమున పేర్కొనబడినది.

2. 'ధీరసమీరే యమునాతీరే'

ఇందలి ధీరశబ్దము మంద పర్యాయము. త్వత్, ధీరశబ్దములకు సామాన్యముగా నీ అని, విద్వాంసుడని అర్థములున్నను, వానికిగల ఇతర అర్థము లందు అవి ప్రయోగింప బడినవి.

## అన్నమయ్య క్షేత్రయ్యల ప్రయోగములు

అన్నమయ్య క్షేత్రయ్యల ప్రయోగములు:—

1. అంచు—కొన, చివర అనునవి సామాన్యార్థములు.

ఇచట చనుమొన, కుచాగ్రము అని అర్థములు.

| | |
|---|---|
| 'అంచుమోవనొరఁగఁగ అనుకోనై తిననేవు' | 13—17 |
| 'అలమి యంచుల బాతురాడింతురా' | 13—182 |
| 'అంచుమోవ నాకు నదే ఆనతియ్యవయ్యా' | 18—94 |
| 'అంచులచేత నప్పళించి' | క్షేత్రయ్య స్వీ—79 |

'ప్రాంచద్భూషణబాహుమూలరుచితోఁ—

బాలిండ్లు పొంగార పై యంచుల్ మోవంగ'—

మనుచరిత్రము' అల్లసానిపెద్దన

శ్రీ అన్నమాచార్యులు 15వ శతాబ్దము నాటివాడు. అల్లసానిపెద్దన 16వ శతాబ్దమువాడు. అల్లసానిపెద్దన మనుచరిత్రమునందు వర్ణించిన బాహుమూలరుచి, యంచుల్ మోవ అనునవి అంతకుముందే అన్నమాచార్యులు ఈ క్రిందివిధముగా వర్ణించిరి.

"పయ్యదబయలైన పాలిండ్లుచూచి
జక్కవదోయి మచ్చరమున మొరయ
గరమూల రుచులు బంగారుతో బెరయ,, —శృంగారమంజరి

"ఎత్తినకరమూలపు రుచులిరుగడ
మెఱుఁగులు దొలఁకఁగ" 12—163

"పాలిండ పెనుభారంబుల కర
మూలపు మెఱుఁగులు ముంచఁగను." 12—213

" చంకల బంగారు చల్లిన మెఱుఁగుల"
చింకబెదరులాఁడి శిన్నెకా " 12—260

'అంచుమోవ' పై నుదహరింపబడినది.
మోపు—ఆనించు అని పై యిరువురి అభిప్రాయము.
క్షేత్రయ్య అప్పళించు—చఱచు అని వాడినాడు. 9

" సదయా! నాపయ్యెద తొలగించి' నీ—
యెదచనుమొనలను గ్రుమ్మెద " పర—93

వీనియందు 'అంచుమోవు' అను సారస్యము లేదు.
అంచుమోపుట వలపుచేష్ట 'అప్పళించుట, కుమ్ముట రతిక్రీడ.

2. అంతరంగము—అంతఃకరణము: ఇది సామాన్యార్థము. ప్రాణమిత్రము—ప్రాణస్నేహితుడు విశేషార్థము.

" అంతరంగమైనవాఁడు ఆయమెరిఁగినవాఁడు " అన్నమయ్య 17—49

" అంతరంగులున్నారా? న న్నాదరించేరా?
అంతరంగమైన నీకే న—న్నాదరించిన నీవే " క్షేత్రయ్య స్వీ—47

" అంతరంగేషు రాజ్యభారంసమర్ప్య " దశకుమారచరిత్ర

3. అప్పటి—ఆప్రొద్దుటి: సామాన్యముగా కాలవాచకము.
మరల అను పునరర్థకము విశేషము.

" ఆనలేల పెట్టుకొనే—వప్పటి నీవు " అన్నమ. 18—3

" చేరి నీవాకె నప్పటి—చెక్కునొక్కి వేఁడుకోఁగా " 18—396

" అప్పటప్పటి నీదుకెమ్మోవి—యానిన యలవాటుచేత "
క్షేత్రయ్య స్వీ—57

"—అట్లనకా! కని యలభీమనాధునకు—నప్పటి
యుంౘబణమిల్లి వేడుకన్" రుక్మాం—1 ఆ

4. వడి—వేగము సామాన్య అర్థము. మెలి ఇతరార్థము.

" వాములాయె వలపులు—వడిఁ బెట్టకింకను " అన్న. 18—19

" వడికొన్నసరులతో " క్షేత్రయ్య (వాచస్పత్యం)

## అన్నమయ్య ప్రయోగములు

1. అందుకోలు—అందుకొనుట సామాన్యార్థము. అతిసమీపము అనునది విశేషార్థము.

" సందుసుడి వనితవు జాణవమ్మా
అందుకోలు పెండ్లాడేవౌనమ్మా " 18—160

2. దొర్లాడు—అ.క్రి.దొర్లు.స.క్రి. అనుభవించు. ఇచటి అనుభవించు అను అర్థము. దొర్లు దొరలుకు బదులుగా దొర్లాడు అను పదమును ప్రయోగించెను.
" విన్నపాలు వినేనే వీఁడు దొర్లాడేనే " 18—156

3. 1 పెంట—ఆవు (రూ. పెంటె)
" పెంట పెరుగులదొంగ పెండ్లికొడుకు భూమి 12—185

2 పెంట—అంగడి (రూ. పేఁట)
" పెంటపెట్టుకున్నవాఁడు పెండ్లికొడుకు " 12—180
" పిలువవచ్చిన నేను పెంటపెట్టుకొన్నదాన " 15—207
" పెంటపట్టు సరసాలఁ బెనఁగనేలా " 15—231
(పెంట—అంగడి: పట్టు—చోటు: పెంటపట్టు—బజారీ)
(3) పెంటలు—కుప్పలు
" పెర రేఁగిన రతులు పెంటలుగాఁజొచ్చును. 13—19
" పెంటలై బ్రహ్మాండాలు పెక్కుగాన వచ్చెను " 10—258
(4) సాంబ్రాణి—సంబరేను మాని నిర్యాసము. ధూపద్రవ్యవిశేషము. ఇది సామాన్య అర్థము. ఉత్తమాశ్వము అనునది విశేషార్థము.
" సింగారించి వాహనాలు ముంగిట నెన్నివుండినా
సంగతి నీవెక్కినదే సాంబ్రాణి " 18—202

5. కైపు—రూ. కయిపు—మదము: విజృంభణము అని సామాన్య అర్థము. కపటము, మోసము అనునవి విశేషార్థములు.
" వేశలి కైపుసడిలఁదోచెఁగారు—కాలము దళమై "
పాండురంగమహాత్మ్యం ఆ. 4

ఇచట విజృంభణము అని అర్థము.
" బత్తితోడఁగొంగువట్టి బలిమి సేసినందుకు
చిత్తిణి నంటాఁగైపు—సేయఁడుగదా " 18—229
—అన్నమయ్య

## ఇతర పద ప్రయోగ సామ్యములు

1 సేనాసేన: (సేన: బహువు)
" పలుకుఁదేనెలవారు బంతిబోజనాలవారు

చెలిమికత్తెలు నీకు సేనాసేన "

" దగ్గరఁగూచుండేవారు తమితోఁజెనకేవారు

సిగ్గులు పడేవారు సేనాసేన "

" మఱుఁగున నుండేవారు మంతన మాడేవారు —అన్నమాచార్యులు

చిఱునవ్వు నవ్వేవారు సేనాసేన " 18—282

" చెలరేఁగి చెప్పితేను సేనాసేన ప్రియములు " 18—308

" చెలిమి సేసే సతులు సేనాసేన " 18—433

" చింతించితే గోరికలు సేనాసేన " 18—235

క్షేత్రయ్య

" సొగసు లీవెనుక మెండాయె—వగలు సేనాయె " స్వీ—33

" శానాచదివినసరసజ్ఞుడే ఓ చెలియా " స్వీ 110

## ఇతర కవుల ప్రయోగములు

" సేనాగా నొనరించిన " —ప్రభులింగలీల

" ఏలా? సేనామాటలు బాలా !" —బసవపురాణము

" సింధులనుండి తీర్థములు—సేనగఁదెచ్చిరి వానరోత్తముల్

—చంపూరామాయణం 8—164

" సేనాధిపులొక కొందఱు

శ్యేనంబుల విడిచిరాజసింహుఁడు మెచ్చన్

నానావిహగోత్కరముల

సేనగఁబరిమార్చి యార్చిచెలఁగిరి నెమ్మిన్

సర్వపురమహాత్మ్యము 2—30

(కూచిమంచితిమ్మకవి)

2 తచ్చన—పరిహాసము—కపటము

" యెక్కడనైనాఁజేయి యెకసక్యాలు

తక్కినవారితోడ తచ్చన లెంచకయ్యా" అన్నమయ్య 18—1

" తలిరుబోణి ! మువ్వగోపాలుని—

తచ్చనలకే లోనైతినే " స్వీ—144

" తనువు సీదని నమ్మిక చేసిన—తచ్చనలె

కాని కొంచెకాడనా" పర—45—క్షేత్రయ్య

" తచ్చన(దమయింట(—దద్దినంబనుచు
మునులను నియమించి—ముదమొప్ప దెచ్చి " రామా.ఆర కాం

3 ఎచ్చుకుందులు—హెచ్చుకొద్దులు=హెచ్చుతక్కువలు.
" ఎచ్చుకుందులెల్ల(దీరనిదివో(ప్రియము చెప్పె "
—అన్నమయ్య 18—100

" హెచ్చుకొద్దు లెరుగవలదా? ఎవరంట ఉన్నాలే "
—క్షేత్రయ్య సా. 51

4 కుచ్చి—ప్రియపడి (కూరుచు. రూ. కుచ్చు)
" కూడినా(డు సంతోసాన కుచ్చినాకౌ(గిటనేడు " 18—112
" కుచ్చికౌ(గిలించుకొంటే గుఱుతులౌ(గాకా " 18—360
—అన్నమయ్య
" కుచ్చివా(డు కౌగిలించుకొనేదెన్నడు లేదుగా " స్వీ—52
" కుచ్చికౌగిలించుకోగకొరికిమడుపులందియ్యగ " పర—34
" వచ్చివలపించుచుగుచ్చికౌగిలించుచు " పర—70
" కుచ్చికౌగిలించిన కోమలినే గానర " సా—13 క్షేత్రయ్య

5 ఉప్పతించు—ఓర్వలేనితనముచేత నాడిపోసుకొను.
" చూచినవారెల్ల నన్నే సారిది నుప్పతింతురు
మాచనవు చెల్లించి మన్నించరాదా " 18—19 అన్నమయ్య
" ఉప్పతించివా( డుసురసురనెనేమో " సా—4 క్షేత్రయ్య

6 తగవు—న్యాయము.
" కులకాంతలకు(దమగుణములతోనేపతి
తల(పులో మెల(గుటే తగవింతేకాకా " అన్నమయ్య 18—27
" తనవంటిసామికిది తగవుకాదనే కొమ్మా " స్వీ. 135. క్షేత్రయ

7 కాంతాళము=ఈర్ష్య
" మనసుకాంతాళముతో మరియెంతసేతువో " 18—26. క్షేత్రయ్య
" కన్నెరో! నేదగ్గరలేని—కాంతాళాననైనట్టు కాబోలు " " క
స్వీ—130 క్షేత్రయ్య

" అంతట నిలువక హరిదిక్కు(జూచి
కాంతాళమున(బల్కె(గన్నుఱ(గనలి " విష్ణు అ.

8 పూచినతంగేడువలె—లక్ష్మీకరముగా—నిండుగా.

" పూచినతంగేడువలెఁబొలఁతి నిలుచున్నది
కూచుండుమనరాదా కోరినీవద్ద "  అన్నమయ్య. 18—177

" పూచినతంగేడువలెనే భూషనా భూషితురాలై ,,
స్వీ—130—క్షేత్రయ్య

9 హత్తు—కలియు—సంధించు—కూడు.

" హత్తియూసె వలపులేమని చెప్పేమిఁకను "  18—380

" హత్తి నీతో నేఁదొల్లి అలిగితినా "  18—409 అన్నమయ్య

" హత్తిదానివద్దనన్నాడుకొనేవు "  స్వీ—121 క్షేత్రయ్య

10 బయలీఁదు—బయలుగౌఁగిలించు

" వలపొకచోటనుండ వట్టిబయలీఁదనేల "  18—401

" ఏలబయలీఁది●చేరేయింతులాల "  18—426 అన్నమయ్య

" కలికి! ప్రాణేశరమ్మని బయలు గౌఁగిలించేవు "  సా—5 క్షేత్రయ్య

11 వాలాయము—అవశ్యము—అనివార్యము—నిరంతరము. వాలాయించి—
—నిర్బంధపడి.

" ఏలేపొగిలేవే యిప్పుడింతిరో నీవు
వాలాయించి నీ విభుఁడువచ్చి కూడీఁగాక "  18—130

" ఏలమమ్మువేఁడుకొనే వెంతఅట్టు సేసేవు
వాలాయించి నీ చేతిలోవారమింతేనేము "  18—211

" వాలాయమింతగలిగితే వద్దనే మానేను "  18—382
—అన్నమయ్య

" వాలాయమైనాతోలేని—వట్టివాదె
ప్రొద్దాయనె చెలియ "  స్వీ—64

" వాలాయముగానువాతెరయానుచు "  స్వీ—72 క్షేత్రయ్య

12 లక్కవంటిమనసు—త్వరగా కరుగునట్టిమనసు.

" లక్కవంటిమనసులలనకేడచలము "  18—208

" లక్కవంటిదీ మనసు చొక్కువంటిదీ వలపు"  18—347

" లక్కవంటిది మనసు లాలించీనాతఁడు నిన్ను "  18—442
అన్నమయ్య

" లక్ష్మీవంటి మనసురాయ్రై లాలించనై తిగాయని "
స్వీ—125—క్షేత్రయ్య

13 వెన్నవంటిమనసు—అతిమృదువై నమనసు.
" వెన్నవంటిమనసు వే(డివంటిదీ వలపు" 18—336
" వెన్నవంటిమనసువానికి నాపై—వెగటాయనవిందునా " స్వీ—32
" వెన్నవంటిమనసురాయిచేసికొన్నాడు " స్వీ—141 క్షేత్రయ్య

14 మందెమేలము—చనవు—పరిహాసము.
" పెంచినమందెమేళాన పెక్కువెంగేలాడుదును " 18—49
" తడిపిమందెమేళాన(దనతో నవ్వుటకంటే " 18—109
అన్నమయ్య
" మందెమేలమా నీకు మాటిమాటికి నాతో " పర—58
" మందెమేలమున నేనాడినమాట తనమదినుంచ
వలువదనెనే" స్వీ6 క్షేత్రయ్య

15 ఆముకొను' అలముకొను—పైకొను.
" ఆముకొన్నజవ్వనము అదియెంతగలిగినా " 18—83
" ఆముకొన్న తమకములటు నీకు(జూపితేను "18—89 అన్నమయ్య
" ఆముకొనిముచ్చటలాడనై తినో " స్వీ—35
" అదిమివాతెరయిచ్చి ఆముకొనెనే " స్వీ—59
" ఆముకొన్న(పేమచేనసురుసురనుచు " స్వీ—62

16 నాయకుని సంబోధనములు:
(అ) అయ్యరో! 13—50 అన్నమయ్య
అయ్యలూ! క్షేత్రయ్య
(ఆ) ఏరా! 17—223, 231 అన్నమయ్య
ఏరా! స్వీ—18 పర—50 సా. 80 క్షేత్రయ్య
(ఇ) ఓయి! 15—51: 17—114 అన్నమయ్య
ఓయి! స్వీ—3, 109 క్షేత్రయ్య
(ఈ)స్వామిగా! స్వీ—10—13: 47—148: సా 10 క్షేత్రయ్య
" ఇంతతెలిసియుండి యీగుణమేలరా?
పంతమా? మువ్వగోపాల! నాసామిగ!" స్వీ—47
" సామిగా! రారాయంటే రోసముటేనీకు " స్వీ—148

సామిగా అనుసంబోధన్నము క్షేత్రయ్య యొక్క విశేషప్రయోగము. మృదు మధురముగ, శృంగారరసభరితముగ నున్నది.

# అనుబంధము ౩

## అలర్ మేల్ మంగై

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధనాలయ పుస్తకశాలలో ఆంధ్ర పండితులగు విద్వాన్ అర్చకం శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యులుగారు కీ. శే. వేటూరి ప్రభాకరశాస్త్రిగారి శిష్యులు. తాళ్ళపాకవారి గేయరచనలందు వీరిరువురును చాల శ్రద్ధగా కలిసి పనిచేసిరి. తాళ్ళపాకవారి గేయ రచనలందు శ్రీ శ్రీనివాసాచార్యుల వారికిగల ఆదరాభిమానములు, పరిశోధనాసక్తి వారు పరిష్కరించిన "తాళ్ళపాకవారి గేయరచనలు." 16వ సంపుటమున వారు వ్రాసిన యుపోద్ఘాతము వలన స్పష్టమగు చున్నది. వారు పరిష్కరించిన 17వ సంపుటముయొక్క వారి పీఠికలో ఈ క్రింది విధముగా వ్రాసిరి.

"సంకీర్తనలు వేలకొలదిగా రచించిన అన్నమయ్య అలమేలుమంగకు ప్రత్యేకమైన దేవాలయమున్నట్లు పేర్కొనలేదు. ఆమె శ్రీ వేంకటేశ్వరుని వక్షస్థలము నందున్నట్లు పేర్కొన్నాడు. అతడేకాదు అతని కుమారుడైన పెద తిరుమలయ్య మనుమడైన చిన తిరుమలయ్యలు కూడ తిరుచానూరులోనున్న అలమేలు మంగను తమ సంకీర్తనలలో పేర్కొన లేదు. పెద తిరుమలయ్య తన శృంగార సంకీర్తనల అరువది మూడవ రేకు రెండవపాటలో "అదె వంటశాలలోన అలమేలుమంగ" అన్నాడు. కాబట్టి తిరుమలలో నేడు వకుళమాలికాదేవి పేరనున్న దేవతయే **అలమేలు మంగ** కాదగును చినతిరుమలయ్య చంద్రగిరి సమీపము మంగాపురమునందుగల దేవాలయమును జీర్ణోద్ధారణము గావించెను. కాబట్టి కూడ తిరుమలలోని దేవి యే అలమేలుమంగ యగును. వేలకొలదిగానున్న శాసనములలో కూడ ఆకాలమునకు అలమేలుమంగకు ప్రత్యేకమైన దేవాలయమున్నట్లు తెలుపబడలేదు."

శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు క్రీ.శ. 1503 వరకు రోజుకొక కీర్తన చొప్పన చెప్పి స్వామికి విన్నవించుచు జీవించియుండిరి. మొత్తము 13000 కీర్తనలున్నూ క్రీ.శ. 15వ శతాబ్దమున చెప్పబడినవే అనవచ్చును. శ్రీ శ్రీనివాసాచార్యులుగారు చెప్పినట్లు తాళ్ళపాక కవులు ముువ్వురున్ను అలమేలుమంగ పేరుతో శ్రీ వేంకటేశుని వక్షస్థలమందున్న లక్ష్మినే పేర్కొనియున్నారు. ఇతర ఏ మూర్తి ప్రసక్తిగాని వారి కీర్తనలందు లేదు.

"అలమేలు మంగనురమందిడుకొన్న దేవుడు"

అన్నమయ్య సం. 11 భా. 1. కీ. 1

" హరివురముపై సొమ్ము అరతగట్టిన తాళి
సరిలేని దేవుని సంసారఫలము
సిరులకు బుట్టినిల్లు సింగారముల విత్తు
మెరుగుబోడి యలమేలుమంగ "

అన్నమయ్య సం. 14. కీ. 81.

అలమేలుమంగ యనునది అరవపదము. లక్ష్మి అని అర్థము. అలర్: తామర పూవు: మేల్—పైనుండు: మంగై: చెలువ. పద్మావతి అని పర్యాయముగా నందురు. శ్రీ వేంకటేశ్వరుని వక్షస్థలమందు కుడివైపునగల శ్రీవత్సమను లాంఛనము చెక్కబడియున్నది. అది పద్మాకారముగాను, దానిపై లక్ష్మిన్ని కలవు. ఈ లక్ష్మి యొక్క ప్రతిమనే అరవల పరిపాలనలో అలమేలుమంగ అనిరి. ఇది కేవలం ఒక లాంఛనంగాని, మచ్చగాని, సొమ్ముగాని కాదు. ఈ విషయాన్ని శ్రీ అన్నమాచార్యులిట్లు వారికీర్తనలలో గానము చేసిరి. " అలమేలుమంగతోడి హారాలు సేవించరే వెలయు ధరించెను శ్రీవేంకటేశుడు "—14—153.

వోవల నీ సొమ్ములలో వురమున మోచువేళా దేవి యలమేలుమంగ దిష్టమన వచ్చును—15—56.

ఈ లక్ష్మియే పద్మావతి, అలమేలుమంగ అను పేర్లతో వ్యవహరింపబడి అవినాభావ సంబంధము కలిగి సదా విష్ణుమూర్తితో కలిసియే యుండును. ప్రత్యేకించి విడిగానుండదు. కలియుగ ప్రారంభమున ఈ అర్చామూర్తి ఆవిర్భవించినప్పటినుండి న్నీ ఈ సంబంధ మట్లే యున్నది.

క్రీ.శ. 16వ శతాబ్దమునకు పూర్వము శాసనములు విరివిగా లేవు. 16వ శతాబ్దమునుండియే శాసనములు రాళ్ళపై చెక్కబడినవి. రాజాశ్రయమును ఉండినది. శ్రీవైష్ణవుల పరిపాలనలో ఆశాసనములు అరవములో చెక్కబడినవి.

## శాసనముల దృష్ట్యా రెండో అలమేలుమంగ

ఈ క్రిందిగువ నుదహరింపబడిన శాసనములు అనాదిగా శ్రీవేంకటేశ్వరుని వక్షస్థలమందున్న అలమేలుమంగకు చెందినవే. మొట్టమొదటి శాసనము. క్రీ.శ. 15వ శతాబ్దమున తిరుమలకొండపై నుండు గోడలపైన చెక్కబడి యున్నది.

1. " వాల్యూం. 2. నెం. 148 (టి.టి. 677 ఎ)" తేది లేదు.

కుప్పా వెంకటయ్యరుసు (కొయిల్ కణక్కు) "తిరువెంగడముడైయార్ తిరుమార్పిల్ విళుందరుళియిరుక్కుం అలర్మేల్మంగై నాచ్చియార్ నాళ్వళి అముదు చెయ్దు రుళుంతిరుప్పొణక్కుం ఒన్ను 1."

7".వాల్యుం నెం 64. (టి.టి, 664) 11.3.1546" కుప్పా వెంకటయ్యరుసు తాను నిర్మించిన అలర్ మేల్మంగ పుష్పతోట మండపంలో ఉభయం.

8.వాల్యుం 5 నెం. 128. (జి టి, 187.ఏ) 'ఏకాంగి శ్రీవైష్ణవర్గళిల్ అవనాదన్ ఉభయం—పంగుణి ఉత్తిరత్తునాళ్ అలర్మేల్మంగై నాచ్చియార్ తోటత్తిల్ పడి1'

9.వాల్యుం 4 నెం.134. (టి టి. 508) "ఆళ్వార్ కొయిల్ తిరువెంగడ అయ్యన్ 7.6.1539. పంగుణి ఉత్తిరత్తునాళ్ అలర్మేల్మంగై నాచ్చియార్ అముదు చెయ్దరుళుం పరుప్పువియల్——" ఇంకను మఱికొన్ని శాసనములు శిధిలములై సంపూర్ణముగా లేనందున ఇందు పేర్కొనలేదు.

ఈ దిగువ నుదహరింపబడిన మూడుశాసనములున్ను తిరుచానూరులోనుండు అలర్మేల్మంగకు చెందినవి.

1. వాల్యుం 4 నెం. 3. (టి టి. 608) కందాడై రామానుజ అయ్యంగార్ 31.3.1530."

"తిరుచ్చుగనూరిల్ అళగియ పెరుమాళ్ విడాయాట్రునాళ్ (యింద) మండపత్తిల్ దోశైప్పడి 1. తిరుచ్చుగనూరిల్ ఏళురందిరునాళిల్ అలర్మేల్మంగై తిరునంద వనత్తిల్ దోశైప్పడి—!

2. వాల్యుం 4 నెం. 97. (జి.టి. 149) అచ్యుతరాయల రాణి వరదాజీ అమ్మన్—అలర్మేల్మంగై నాచ్చియార్ ఆట్టై తిరునక్షత్రం. కార్తికై ఉత్తరాడత్తు నాళ్——పారిఊట్టుక్కు——తిరుచ్చుగనూర్ పద్మసరకోనేరి కరైయిల్——

3. వాల్యుం 5 నెం. 2. (టి.టి.509) 27.1.1542. కొయిల్ కేళ్వి జీయర్. అలైమేల్మంగై నాచ్చియార్ ఆట్టై తిరునక్షత్రం. కార్తికైమాసత్తిల్

అలమేలుమంగ అనుపదము దేశానుచారమును బట్టి ఇరువురికి చెందినను ప్రస్తుతం తారతమ్య విమర్శనకు, భేదముల నెన్నుటకును కొండపైన శ్రీవేంకటేశ్వరుని వక్షస్థలమందుండు అలమేలు మంగని "లక్ష్మి" అనిన్ని తిరుచానూరులో నుండు అలమేలు మంగని "మంగ" అనిన్ని వ్యవహరింతము.

1. విభునితోడి సంబంధము:— లక్ష్మిది అవినాభావ సంబంధము—ఎడబాటు లేనిది. మంగకు స్వతంత్రలక్ష్మి అనిపేరు. విభునికి భిన్నమైన ఉనికి గలది.

2. ఊరేగింపు: లక్ష్మి దేవాలయం నాలుగుగోడల లోపలనే ఊరేగును. మంగ తన ప్రహరీ గోడలను దాటి బైట నాలుగు వీధులు ఊరేగును

3. ఉత్సవము: లక్ష్మికి అచ్యుతరాయ మహరాజులు ఏర్పాటు చేసిన ' తిరునాళ్ ' మహోత్సవం మాత్రం శ్రీవేంకటేశ్వరునితో జరుగును. మంగకు ప్రత్యేకించి బ్రహ్మోత్సవము జరుగు చున్నది. ఇటువంటి ఏర్పాటు వేరెచ్చోటను లేదు.

4. జన్మనక్షత్రం:—లక్ష్మికి (పంగుణి నెల) మీనమాసమందువచ్చు ఉత్తరా నక్షత్రమున్ను, మంగకు (కార్తికి నెల) వృశ్చికమాసమందు వచ్చు ఉత్తరాషాఢా నక్షత్రమును జన్మనక్షత్రములు. ఇది అరవ ఆచారము. తెలుగు ఆచారము ప్రకారము మంగకు మార్గశిర శుద్ధ పంచమి పుట్టిన రోజు.

5. పూజాదులు:—లక్ష్మికి వైఖానస ఆగమ ప్రకారమును, మంగకుపాంచరాత్ర ఆగమ ప్రకారమును జరుగును.

6. లక్ష్మితోటకు ' పుష్పతోట ' అనిపేరు మంగతోటకు ' నందనవనం' అనిపేరు.

7. పుట్టు పూర్వోత్తరాలు:—లక్ష్మికి లేవు. విష్ణ్వాలయాల్లో అనుసరించే విధంగా పంగుణి ఉత్తరం అనువర్తింప చేస్తారు. మంగకు ప్రత్యేకమైన గాథ ఉన్నది.

శాసనముల దృష్ట్యాగాని, ఆచారముల దృష్ట్యాగాని పరిశీలించి చూచినచో శ్రీ శ్రీనివాసాచార్యులవారిది నిరాధారమైన అపోహయని తేలుచున్నది. క్రీ.శ. 15వ శతాబ్దమున వేంకటత్తురైవర్ అనువైష్ణవ భక్తుడు కల్పించి ఊహించి వ్రాసిన శ్రీవేంకటాచల మాహాత్మ్యమందు వేంకటేశ్వరుని సాకిన తల్లిగా వర్ణింపబడిన వకుళమాలిక యొక్క విగ్రహమే వంటశాలలోనిది. పుట్టుకలేని వానిని సాకిన తల్లిని పుట్టించినాడు. వెలసిన విగ్రహాన్ని ప్రేమించి పెండ్లిచేసుకొనే మంగను పుట్టించినాడు. వేంకటత్తురైవర్ అనే గ్రంథకర్త. అందులోనివి ';కాకమ్మ పిచ్చికమ్మ కథలు.' వాస్తవికములు కావు. అందువలననే ఏశాసనములోగాని ఎపుడుగాని అచ్యుతరాయలుగాని, కృష్ణదేవరాయలుగాని తిరుచానూరు మంగమ్మను దర్శించినవైనము లేదు. తిరుమల కొండకు పెక్కుసార్లు విచ్చేసి ఆభరణాదులిచ్చిన ఆధారము లున్నవి.

## మంగమ్మ కథ

పూర్వగాథ:—తిరుచానూరులో సుమారు 12 శతాబ్దముల క్రిందట ' ఇల్లన్ కొయిల్ '' అని సుబ్రహ్మణ్యుని గుడి ఉండి శిథిలమైపోయినది. దాని తాలూక్కు రాళ్ళు వైష్ణవుల యిండ్లపునాదులకు వాడినట్లుగా Gopinath's Iconography

2. ఊరేగింపు: లక్ష్మి దేవాలయం నాలుగుగోడల లోపలనే ఊరేగును. మంగ తన ప్రహరీ గోడలను దాటి బైట నాలుగు వీధులు ఊరేగును

3. ఉత్సవము: లక్ష్మికి అచ్యుతరాయ మహరాజులు ఏర్పాటు చేసిన ' తిరునాళ్ ' మహోత్సవం మాత్రం శ్రీవేంకటేశ్వరునితో జరుగును. మంగకు ప్రత్యేకించి బ్రహ్మోత్సవము జరుగు చున్నది. ఇటువంటి ఏర్పాటు వేరెచ్చోటను లేదు.

4. జన్మనక్షత్రం:—లక్ష్మికి (పంగుణి నెల) మీనమాసమందువచ్చు ఉత్తరా నక్షత్రమున్ను, మంగకు (కార్తికి నెల) వృశ్చికమానమందు వచ్చు ఉత్తరాషాఢా నక్షత్రమును జన్మనక్షత్రములు. ఇది అరవ ఆచారము. తెలుగు ఆచారము ప్రకారము మంగకు మార్గశిర శుద్ధ పంచమి పుట్టిన రోజు.

5. పూజాదులు:—లక్ష్మికి వైఖానస ఆగమ ప్రకారమును, మంగకుపాంచరాత్ర ఆగమ ప్రకారమును జరుగును.

6. లక్ష్మితోటకు ' పుష్పతోట ' అనిపేరు మంగతోటకు ' నందనవనం' అనిపేరు.

7. పుట్టు పూర్వోత్తరాలు:—లక్ష్మికి లేవు. విష్ణ్వాలయాల్లో అనుసరించే విధంగా పంగుణి ఉత్తరం అనువర్తింప చేస్తారు. మంగకు ప్రత్యేకమైన గాథ ఉన్నది.

శాసనముల దృష్ట్యాగాని, ఆచారముల దృష్ట్యాగాని పరిశీలించి చూచినచో శ్రీ శ్రీనివాసాచార్యులవారిది నిరాధారమైన అపోహయని తెలుచున్నది. క్రీ.శ. 15వ శతాబ్దమున వేంకటత్తురైవర్ అనువైష్ణవ భక్తుడు కల్పించి ఊహించి వ్రాసిన శ్రీవేంకటాచల మాహాత్మ్యమందు వేంకటేశ్వరుని సాకిన తల్లిగా వర్ణింపబడిన వకుళ మాలిక యొక్క విగ్రహమే వంటశాలలోనిది. పుట్టుకలేని వానిని సాకిన తల్లిని పుట్టించినాడు. వెలసిన విగ్రహాన్ని ప్రేమించి పెండ్లిచేసుకొనే మంగను పుట్టించినాడు. వేంకటత్తురైవర్ అనే గ్రంథకర్త. అందులోనివి ';కాకమ్మ పిచ్చికమ్మ కథలు.' వాస్తవికములు కావు. అందువలననే ఏశాసనములోగాని ఎపుడుగాని అచ్యుతరాయలుగాని, కృష్ణదేవరాయలుగాని తిరుచానూరు మంగమ్మను దర్శించినవైనము లేదు. తిరుమల కొండకు పెక్కుసార్లు విచ్చేసి ఆభరణాదులిచ్చిన ఆధారము లున్నవి.

## మంగమ్మ కథ

పూర్వగాథ:—తిరుచానూరులో సుమారు 12 శతాబ్దముల క్రిందట ' ఇల్లన్ కొయిల్ '' అని సుబ్రహ్మణ్యుని గుడి ఉండి శిథిలమైపోయినది. దాని తాలూకు రాళ్ళు వైష్ణవుల యిండ్లపునాదులకు వాడినట్లుగా **Gopinath 's Iconography**

లో కలదు. 10 శతాబ్దముల క్రిందట " తిరువిల్లన్ కొయిల్." అను పేరుతో బాల కృష్ణాలయంఇపుడుండేది వెలసినది. అప్పటికి మంగమ్మ పుట్టలేదు.

వాల్యూం నెం.1 నెం.8 (టి.టి. 18) ఏపి 966 (?) శాసనం ప్రకారం కొప్పెట్ర మహేంద్ర పన్మార్ రాజ్యమేలేటప్పడు పల్లవప్పెర్కడైయార్ కూతురున్ను, శక్తివి టంకన్ (పల్లవులు) రాణియునైన చామవై యాగియ కాడవన్ పెరుందేవి మన వాళ పెరుమాళ్ అను వెండివిగ్రహానికి తిరుచావూరు తిరువిల్లన్ కొయిల్‌లో పూజలు చేసి తిరుమల కొండమీది శ్రీవేంకటేశ్వరుల గుడిలో ప్రతిష్ఠ చేసెను. ఆభరణములు ద్రవ్యము నిచ్చెను. అదియే ప్రస్తుతపు కౌతుక బేరము లేక భోగ శ్రీనివాసమూర్తి అని వ్యవహరింపబడుచున్నది. తిరువిల్లన్ అనే మూర్తి ముఖద్వారమునకు ఎదురుగా ముఖ్యదేవతయై యుండెను. ప్రస్తుతం ఉండే మంగమ్మ ఒక ప్రక్కన ప్రతిష్ఠింప బడియున్నది. ఈ ప్రతిష్ఠ 12:14 శతాబ్దముల మధ్య జరిగి యుండును. శిధిల మైన ఇల్లన్‌కొయిల్‌కు సంబంధించిన లక్ష్మియొక్క విగ్రహమే ఇది యనవచ్చును. ఇటీవల గణపతి విగ్రహము పునాదులలో దొరకగా దానికి నామాలువేసి తుంబి కాళ్వార్ అని ఒకచోట పెట్టి పూజిస్తున్నారు. ఇల్లన్ అనే సుబ్రహ్మణ్యుని కిన్ని అలమేలుమంగ అనే లక్ష్మికిన్ని గల సంబంధమెట్టిది? సుబ్రహ్మణ్య ఆవిర్భవ ఘట్ట మునందు భారతములో ఈ విషయం విపులంగా వివరింపబడి యున్నది.

సీ॥ అయ్యగ్ని సంభవు—నాయతోన్నత బాహు
    నాముక్తకవచు దే—జోమహిము
నాలోహితాంబరు—హారి కుండలకర్ణు
    గనక రత్నోజ్జ్వల—ఘనకిరీటు
సంపూర్ణ యౌవను—సర్వలక్షణయుక్తు
    గని యనురాగిల్లి—కమలనిలయ
సాకారయై వచ్చి—యఖిలంబు జూడంగ
    సితపద్మహస్తయై—యతనిఁ బొందె

ఆ॥ శ్రీసమేతుడై వి—శేషకాంతిస్ఫూర్తి
నొలసి పూర్ణచంద్రు—చెలువు దాల్చి
యున్నవాని జూచి—రుత్ఫుల్లలోచన
కుముదులగుచు మునులు—నమరవరులు

భారత. ఆరణ్యపర్వ 5. 221

కం॥ ఏదినము నందు షణ్ముఖు
శ్రీదేవి వరించె గమల—చిహ్నిత కరయై
యాదివసము పంచమి లో
కాదరణీయంబు లక్ష్మి—కాస్పదమయ్యెన్

భారత. ఆర. 5. 239

(సంస్కృత మూలమునకు ఆరణ్య పర్వము 156 అధ్యాయము చూడుడు)

దేవతల సేనకు తగిన సేనానిగా సుబ్రహ్మణ్యుఁడు ఆవిర్భవించగానే లక్ష్మి దేవి శరీరము దాల్చి తెలిదమ్మి పూల చేబట్టి అందరి సమక్షములోను సుబ్రహ్మణ్య సేనానిని ప్రేమించి పొందెను. ఆ దినము మార్గశిర శుద్ధపంచమి ఉత్తరాషాఢా నక్షత్రము. అది ఆమెకు పుట్టినరోజు. చాంద్రమాన రీత్యా మార్గశిర శుద్ధపంచ మినే ఉత్సవదినముగా పరిగణించుచున్నారు. ఆ సేనానికి దేవతల సేనను (దేవసేన) వశము చేసి పట్టము గట్టినరోజు మఱుసటి దినము సుబ్రహ్మణ్య షష్ఠి శ్రవణ నక్షత్రము. సుబ్రహ్మణ్య శబ్దతద్భవమగు సుబ్బ శబ్దమును శైవులు కానట్టియును వైష్ణవ సాంప్రదాయమును పాటించునట్టియును మార్ధ్వ గోలుకొండ వ్యాపారి బ్రాహ్మణుల పేర్లయందు ఉపయోగింప బడుచుండుట వలన నా సుబ్బ శబ్దము ప్రాచీన వైష్ణవ పరిభాషలో నుండెననుట నిస్సందేహము. అధునాతన శ్రీవైష్ణవ పరి భాషలో మృగ్యము. కాని సుబ్రహ్మణ్య శబ్దము విష్ణుపరముగాను స్కంద పరము గాను వాడుచున్నారు. ఈ సుబ్రహ్మణ్యుడేఁ విష్వక్సేనుఁడు. లక్ష్మియే విష్వక్సేన ప్రియ.

ఇటువంటి సందర్భములు కొన్ని కలవు. ‘ఇట్లు వివాహంబైన రుచిప్రజా పతి యా కూతియందు శ్రీవిష్ణుండు యజ్ఞరూపధరుండగు పురుషుండు గను జగదీశ్వరియగు నాదిలక్ష్మి యమ్మహాత్మునకు నిత్యానపాయిని గావున తదం శంబున దక్షిణయను కన్యకారత్నంబుగను మిధునంబు సంభవించె——అంత సకల మంత్రాధి దేవతయగు శ్రీయజ్ఞుండు దను బతిగం గోరెడు దక్షిణయను కన్యకం బరిణయమయ్యె. వారలాది మిధునంబు గావుననది నిషిద్ధంబు గాకుండె. భాగవతము. 4—4 “వేనుని బాహుమధనమున నొక మిధునము జనించెను.” అందు లోక రక్షణార్థంబుగా నారాయణాంశంబున నొక్క పురుషుఁడును, హరికి నిత్యానపాయినియై, లక్ష్మికళాకలితయై, గుణంబులను భూషణంబులక్కు నలంకార ప్రదాత్రియునగు కామినియు జనించె. అందు పృధుశ్రవుండును పృధు

యశుండు నగుట నతండు పృథు చక్రవర్తి యను పేరం బ్రసిద్ధుండయ్యె నయ్యం గనయు నర్చియను నామంబునం దనరుచు నతని వరియించె నాసమయంబున ... ... ..." భాగవతము 4—435.

ఇటువంటి లక్ష్మీనారాయణాంశ సంభూత దంపతులు లోక కల్యాణార్ధమై జనించుట వలన అవశ్యము పూజనీయులు. మత వైషమ్యము గల పౌరాణికుల దృష్టితోతప్ప పారమార్థిక దృష్టిగల సాత్త్వికుల దృష్టిలో సుబ్రహ్మణ్యుడును, అలమేలు మంగయును నారాయణ లక్ష్మి అంశ సంభూతులు.

తిరుమల తిరుపతి దేవస్థానముల ముద్రణాలయము, తిరుపతి. కా. 1000